# ...య శాస్త్రం

## ఖండం : 4

BRAOU
DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
CM0347

డా|| బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాదు
1994

రచయితల బృందం

ప్రొఫెసర్ డి అమర్ చంద్ (సంపాదకుడు)
డాక్టర్ వి నాగరాజనాయుడు (సహ సంపాదకులు)
డాక్టర్ పి. అబ్దుల్ రాజాక్
ప్రొఫెసర్ ఎస్. జానకిరామన్
డాక్టర్ కె. ఎస్. రామస్వామి
శ్రీ కె. స్వామి

CM-0347
31-3-97

కవర్ డిజైన్
చంద్ర

Dr. B.R.A.O.U. LIBRARY
Acc No. ..........
Date ..........
Call No ..........

హైదరాబాద్.
ప్రథమ ప్రచురణ 1984
పరిష్కరణ పునర్ముద్రణ 1991.
చతుర్థముద్రణ. 1994.

BRAOU

కాపీరైటు 1984 అన్ని హక్కులు విశ్వ విద్యాలయానికి ఈ పుస్తకంలోని ఏ భాగం అయినా ఉపయోగించదలచుకుంటే విశ్వ విద్యాలయం అనుమతి పొందాలి. ఈ పాఠాలు సార్వత్రిక విశ్వ విద్యాలయం పాఠ్య ప్రణాళికలో భాగం. పాఠ్య ప్రణాళిక మొత్తం వివరాలు ఈ పుస్తకం చివరలో ఉన్నాయి. ఇతర వివరాలకు డైరక్టర్ (అకాడమిక్ డా॥ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
రోడ్ నెంబర్ 46, జూబిహిల్స్ హైదరాబాద్ 500 033.

ముద్రణ - పద్మశ్రీ గ్రాఫిక్స్ 1-1-770/5, గాంధినగర్, హైదరాబాద్ 500 380.

# విషయ సూచిక


**ఖండం – I ఇండియన్ కాంట్రాక్టు చట్టం**

| | | | |
|---|---|---|---|
| భాగం : | 1. | కాంట్రాక్టు స్వభావం, ఆవశ్యకతలు | 3 |
| " | 2. | కాంట్రాక్టును నెరవేర్చడం, విమోచనం చేయడం | 29 |
| " | 3. | ఇండెమ్నిటి – గ్యారంటీ | 43 |
| " | 4. | బెయిల్‌మెంట్లు | 57 |
| " | 5. | ఏజెన్సీ కాంట్రాక్టులు | 70 |
| " | 6. | సరుకుల అమ్మకానికి కాంట్రాక్టు – షరతులు, పూచీలు | 86 |
| " | 7. | యజమాన్యపు కాంట్రాక్టు నెరవేర్చడం కాంట్రాక్టు భంగానికి నష్టపరిహారాలు | 102 |
| " | 8. | అమ్మకపు కాంట్రాక్టు నెరవేర్డం కాంట్రాక్టు భంగానికి నష్టపరిహారలు | 114 |

**ఖండం – II పారిశ్రామిక న్యాయశాస్త్రం**

| | | | |
|---|---|---|---|
| భాగం : | 9. | ఫ్యాక్టరీల చట్టం 1 | 131 |
| | 10. | ఫ్యాక్టరీల చట్టం 2 | 144 |
| | 11. | పారిశ్రామిక వివాదాల చట్టం 1 | 155 |
| | 12. | పారిశ్రామిక వివాదాల చట్టం 2 | 173 |
| | 13. | ఏకార్మికుల నష్ట పరిహార చట్టం | 185 |

**ఖండం – III కంపెనీ న్యాయాత్మక శాస్త్రం: స్థాపన**

| | | | |
|---|---|---|---|
| భాగం : | 14. | కంపెనీ న్యాయాత్మక స్వభావం | 197 |
| | 15. | కంపెనీలో రకాలు | 207 |
| | 16. | కంపెనీ వ్యవస్థాపన | 220 |
| | 17. | సంస్థాపనా పత్రం | 229 |
| | 18. | కంపెనీ నియమావళి. | 240 |
| | 19. | పరిచయ పత్రం | 248 |
| | 20. | వాటాల కేటాయింపు | 258 |
| | 21. | సభ్యత్వం, సభ్యుల హక్కులు, బాధ్యతలు | 270 |

**ఖండం – IV కంపెనీ న్యాయశాస్త్రం – నిర్వహణ**

| | | | |
|---|---|---|---|
| భాగం : | 22. | వాటాలో రకాలు, జప్తు, వదులుకోలు, వాటాలను తిరిగి జారీ చేయడం. | 280 |
| | 23. | వాటాల బదిలీ, సంక్రమణ | 295 |
| | 24. | వాటా మూల ధనంలో మార్పు, లాభాల మూలధనీకరణ. | 307 |
| | 25. | నిర్వహణ పద్ధతి, సమావేశాలు | 319 |
| | 26. | పరిసమాప్తి – పద్ధతులు. | 338 |


BRAOU

BRAOU

# పీఠిక

డా|| బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వారు రెండో సంవత్సరము బి.కాం. కోర్సుకు వ్యాపార న్యాయ శాస్త్రం క్రింద రూపొందించిన పాఠ్య ప్రణాళికలో ఈ పుస్తకం కంపెనీ న్యాయశాస్త్రానికి చెందిన అంశాలను విశదీకరిస్తుంది. వ్యాపార న్యాయశాస్త్ర ప్రణాళికను విద్యార్థుల సౌకర్యార్థం 4 ఖండాలుగా విభజించడమైంది. ఈ ఖండాలను తిరిగి భాగాలుగా విభజించడమైంది. ఈ పుస్తకంలో యిచ్చిన భాగాలను బహుముఖంగా, విస్తృతంగా చర్చించడమైంది. వివిధ చట్టాలలోని సెక్షన్లను పేర్కొంటూ, విద్యార్థులకు సులభంగా అవగాహన కావడానికి ఉదాహరణలు, సందర్భోచితంగా కేసులను ఇస్తూ స్వయంగా అధ్యయనం చేయడానికి వీలుగా ఎంతో కృషి చేశాం. ప్రతి భాగం చివర ఇచ్చిన ప్రశ్నలకు విద్యార్థులు జవాబులు వ్రాయగలిగితే, పాఠ్యాంశాలను సక్రమంగా అర్థం చేసుకొని, అధ్యయనానికి న్యాయం చేకూర్చినట్లవుతుందని భావిస్తున్నాం.

మా విశ్వవిద్యాలయం అందించే ఈ పాఠ్యాంశాలు విద్యార్థులకు ఆసక్తికరంగా, విజ్ఞాన సముపార్జనకు తోడ్పడేవిగా ఉంటాయని విశ్వసిస్తున్నాం.

BRAOU

# భాగం –I : కాంట్రాక్టు స్వభావం, ఆవశ్యకాలు

## విషయక్రమం


1.0 ఉద్దేశాలు
1.1 పరిచయం
1.2 కాంట్రాక్టు చట్టంలోని విషయాలు
1.3 కాంట్రాక్టు లోని అంశాలు
1.4 కాంట్రాక్టుల్లో రకాలు

1.4.1 అమలు యోగ్యతను బట్టి :
I క్రమబద్ధమైన కాంట్రాక్ట్
II చెల్ల కూడని కాంట్రాక్ట్
III చెల్లని కాంట్రాక్టు
IV అమలు జరుపలేని కాంట్రాక్టు
V చట్ట విరుద్ధమైన లేదా అశాసన మైన కాంట్రాక్టు

1.4.2 అమలు మేరకు :
I అమలు జరిపిన కాంట్రాక్టు
II అమలు జరుపవలిసిన కాంట్రాక్టు

1.4.3 ఏర్పడిన తీరును బట్టి :
I విస్పష్ట కాంట్రాక్టు
II ప్రచ్ఛన్న కాంట్రాక్టు
III క్వాసీ కాంట్రాక్టు

1.5 ప్రతిపాదన
1.6 స్వీకృతి
1.7 ప్రతిఫలం
1.8 పార్టీల అర్హత
1.9 స్వేచ్ఛా సమ్మతి
1.10 ఉద్దేశం, ప్రతిఫలాల న్యాయాత్మకత
1.11 చెల్లని కాంట్రాక్టులు
1.12 సారాంశం
1.13 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
1.14 మాదిరి పరీక్షా ప్రశ్నలు
1.15 సిఫార్సు చేసిన పుస్తకాలు
1.16 పదకోశం.


BRAOU

## 1.0 ఉద్దేశాలు

కాంట్రాక్టు స్వభావం, ఆవశ్యకాలకు సంబంధించిన వివిధ విషయాలను గురించి ఈ పాఠంలో చర్చించడమైనది.

ఈ యూనిట్ పూర్తి చేసిన తర్వాత మీరు :

- కాంట్రాక్టు ను నిర్వచించగలరు
- కాంట్రాక్టు అంశాలను పేర్కొనగలరు.
- కాంట్రాక్టుల్లోని వివిధ రకాలను వర్గీకరించగలరు
- ప్రతిపాదన, అంగీకారం, ప్రతిఫలం, సమ్మతి మొదలైన భావనలను వివరించగలరు.

## 1.1 పరిచయం

వ్యాపార వ్యవహారాలలో వాగ్దానాలు చేయడం, వాటిని అమలు పరచడం తరచు జరుగుతూవుంటుంది. ఒకవేళ పార్టీలు వారి వాగ్దానాల అమలులో వెనకకు పోతే చిక్కులు ఎదురై తద్వారా వర్తక, వాణిజ్యాలు, దెబ్బతినవచ్చు. ఇందువల్ల కాంట్రాక్టు చట్టంను ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఏర్పడింది. వాగ్దానాలు వాటి ఏర్పాటు, వాటిని నెరవేర్చడం, వాటి అమలు మొదలైన వాటికి సంబంధించిన న్యాయ సూత్రాలను భారత కాంట్రాక్టు చట్టం 1872 లో పొందుపరచడమైనది. ఈ చట్టం ప్రాథమికంగా ఇంగ్లీషు కామన్ న్యాయశాస్త్రం మీద ఆధారపడింది. దీన్ని జమ్ము కాశ్మీరు రాష్ట్రానికి తప్ప మిగిలిన భారతదేశంమొత్తానికి అనువర్తింప జేయడం జరిగింది. ఈ చట్టం సెప్టెంబరు 1, 1872 నాడు అమలులోకి వచ్చింది.

## 1.2 కాంట్రాక్టు చట్టం పరిధి

1930 కి ముందు ఈ చట్టంలో వస్తు విక్రయ కాంట్రాక్టుకు సంబంధించిన అంశాలుండేవి. అయితే 1930లో ఈ అంశాలను పొందుపరుస్తూ వస్తు విక్రయ చట్టాన్ని ప్రత్యేకంగా చేయడం జరిగింది. మళ్లీ 1923లో భాగస్వామ్యానికి సంబంధించి సెక్షన్లను (239 నుంచి 266 వరకు) రద్దుచేసి భారతీయ భాగస్వామ్య చట్టాన్ని చేయడం జరిగింది.

ప్రస్తుతం ఈ చట్టంలో కింది అంశాలున్నాయి.

ఎ) కాంట్రాక్టు న్యాయశాస్త్రపు సాధరణ సూత్రాలు (సెక్షన్లు 1 నుంచి 75 వరకు)

బి) ఇండెమ్నిటీ, గ్యారంటీ కాంట్రాక్టులు (సెక్షన్లు 124 నుంచి 147 వరకు)

సి) బెయిల్‌మెంట్, తాకట్టు కాంట్రాక్టులు (సెక్షన్లు 148 నుంచి 181 వరకు)

డి) ఏజెన్సీ కాంట్రాక్టులు (సెక్షన్లు 182 నుంచి 233 వరకు)

BRAOU

ఇండెమ్నిటి, గ్యారంటీ, బెయిల్‌మెంట్, తాకట్టు ఏజెన్సీ కాంట్రాక్టులను ప్రత్యేకరకపు కాంట్రాక్టులుగా వర్గీకరించడమైంది.

## కాంట్రాక్టు నిర్వచనం

ఇండియన్ కాంట్రాక్టు చట్టం సెక్షన్ 2 (h) ప్రకారం "కాంట్రాక్టు అంటే న్యాయరీత్యా అమలుజరపదగిన అగ్రిమెంట్".

ఈనిర్వచనం నుంచి కాంట్రాక్టులోని రెండు అంశాలను మనం పేర్కొవచ్చు.

(1) అగ్రిమెంట్ తప్పకుండా ఉండాలి. (2) ఆ అగ్రిమెంట్ న్యాయరీత్యా అమలు జరుపదగినదై ఉండాలి.

### 1) అగ్రిమెంట్ (Agreement)

ఒకరు లేదా అంతకంటె ఎక్కువమంది వ్యక్తులు ఒకరికి లేదా అంతకంటె ఎక్కువమంది వ్యక్తులు ఏదో ఒకటి చేయడానికి గానీ, చేయకుండా వుండటానికి గానీ వాగ్దానం చేసినప్పుడు అగ్రిమెంట్ ఉత్పన్నమవుతుంది. సెక్షన్ 2(e) ఇట్లా తెలియజేస్తుంది. "ప్రతి వాగ్దానమూ లేదాఒకదానికొకటి ప్రతిఫలం కాగల వాగ్దానాలసముదాయాన్ని అగ్రిమెంట్అంటారు."

### 2) అగ్రిమెంట్ న్యాయరీత్యా అమలు జరుపదగినదై ఉండాలి.

అన్ని అగ్రిమెంట్లనూ, కాంట్రాక్టులుగా వ్యవహరించలేం. కొన్ని అగ్రిమెంట్లను న్యాయ స్థానాల ద్వారా అమలుపరచడానికి వీల్లేదు. ఉదాహరణకు, ఒక హోటల్‌కుగానీ, సినిమాకు గానీ వెళ్లడానికి చేసుకొన్న అగ్రిమెంట్‌ను న్యాయస్థానాల్లో అమలుపరచడానికి అవకాశం లేదు. ఇది కాంట్రాక్టుగాఏర్పడజాలదు. న్యాయస్థానాల్లో అమలుపరచదగిన అగ్రిమెంట్‌నుమాత్రమే కాంట్రాక్టు అంటారు.

పై విషయం దృష్ట్యా కాంట్రాక్టు కంటె అగ్రిమెంట్ విస్తృతమైన పదమని భావించవచ్చు. "కాంట్రాక్టులన్నీ అగ్రిమెంట్లు; కాని అగ్రిమెంట్లన్నీ కాంట్రాక్టులు కావు."

మత, నైతిక, సాంఘిక స్వభావంగల అగ్రిమెంట్లు కాంట్రాక్టులు కావు. కారణమేమి టంటే, అవి న్యాయరీత్యా అమలుజరపదగిన విధినిసృష్టించలేవు. ఉదాహరణకు, ఒకరు మతసంబంధమైన సూత్రాన్ని పాటిస్తానని ఒప్పుకుంటే, అది మత ప్రాతిపదికగాగల విధియే గానీ, న్యాయాత్మకమైన విధి కాదు. అందుకు కారణం - తాము న్యాయాత్మక ఫలితాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని పార్టీలు ఎప్పుడూ కోరుకోకపోవడం.

అయితే, ఒప్పుకొన్న ధరతో వస్తువులు కొనాలనే అగ్రిమెంట్‌కాంట్రాక్టు కాగలదు. ఎందుకంటే, న్యాయరీత్యా అమలుపరచదగిన విధిని అది కల్పిస్తుంది. ఒకవేళ అట్లా చేయక పోతే, కాంట్రాక్టు భంగానికి కోర్టులో కేసుపెట్టవచ్చు.

క్లుప్తంగా చెప్పాలంటే, పార్టీలమధ్యన్యాయాత్మక బాధ్యతల్ని (legal obligations) సృష్టించే అగ్రిమెంట్లు మాత్రమే కాంట్రాక్టులుగా పరిగణ చెందుతాయి.

BRAOU

## 1.3 కాంట్రాక్టు ముఖ్యాంశాలు

కాంట్రాక్టు యొక్క ముఖ్యాంశాలను కింద పేర్కొనవచ్చు :

**1. ప్రతిపాదన – స్వీకృతి (Offer and acceptance) :** ఒక పార్టీ న్యాయోచితమైన ప్రతిపాదన చేయగా,మరో పార్టీ న్యాయోచితమైన స్వీకృతిని తెలియబరచాలి.

**2. న్యాయపూరిత సంబంధం (legal relationship) :** అగ్రిమెంట్ న్యాయాత్మక సంబంధాలు కల్పించాలి. సామాజిక , గృహ సంబంధమైన అగ్రిమెంట్లు న్యాయాత్మక సంబంధాలకు దారితీయవు కనుక అవి కాంట్రాక్టును ఏర్పరచలేవు. తన భార్య B ఒకపాట పాడితే, చీరకొనిస్తానని A వాగ్దానం చేశాడు. B పాట పాడింది. అయితే A ఆమెకు చీరకొనివ్వలేదు. అగ్రిమెంట్‌ను అమలుపరచడానికి B తన భర్తపై న్యాయస్థానంలో వ్యాజ్యం వేయటానికి వీల్లేదు. ఎందువల్లనంటే న్యాయపూరిత సంబంధాలను సృష్టించే ఉద్దేశం ఆ అగ్రిమెంట్‌కు లేదు. కాని వస్తువులను కొనడానికి, అమ్మడానికి చేసుకున్న అగ్రిమెంట్‌లో న్యాయపూరిత సంబంధాలను సృష్టించే ఉద్దేశం ఉంటుంది. అందుచేత అది కాంట్రాక్టు కాగలదు.

**3. న్యాయాత్మక ప్రతిఫలం (Lawful consideration) :** అగ్రిమెంట్ తాలూకు పార్టీలు పరస్పరం ఇచ్చిపుచ్చుకున్నప్పుడే అగ్రిమెంట్‌ను న్యాయబద్ధంగా అమలుపరవచ్చు. ఏ ప్రతిఫలం లేకుండా ఏదో చేయడానికి చేసుకొన్న అగ్రిమెంట్ సాధారణంగా న్యాయశాస్త్ర రీత్యా అమలుజరపడానికి వీల్లేదు. ఏదో కొంత ఇవ్వడమూ, పుచ్చుకోవడమూ వాగ్దానానికి చెల్లించే ధర అన్నమాట. దాన్నే ప్రతిఫలం అంటారు.

**4. పార్టీల అర్హత (Capacity of parties) :** అగ్రిమెంట్‌లో పాల్గొనే పార్టీలు అగ్రిమెంట్‌లో ప్రవేశించడానికిన్యాయసమ్మతంగా అర్హులై వుండాలి. వారు మైనర్‌గానీ, పిచ్చివాళ్లుగానీ, బుద్ధిహీనులుగానీ, తాగుబోతులు మొదలైనవారుగాగానీ ఉండరాదు. పార్టీలలో ఎవరైనా అట్లాంటి బలహీనతకు గురై ఉంటే, సాధారణంగా అగ్రిమెంట్‌ను న్యాయబద్ధంగా అమలుజరపడానికి వీలులేదు.

**5. స్వేచ్ఛా సమ్మతి (free consent) :** అన్ని పార్టీల స్వేచ్ఛా సమ్మతి మీద అగ్రిమెంట్ ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు బలప్రయోగం, అనుచిత ప్రభావానికి లోనైన వ్యక్తి అగ్రిమెంట్‌ను అమలుపరచజాలడు.

**6. న్యాయాత్మక ఉద్దేశం (Lawful object) :** ప్రవేశించిన అగ్రిమెంట్ తాలూకు ఉద్దేశం న్యాయ విరుద్ధమైనదిగానీ, అవినీతికరమైనది గానీ, ప్రభుత్వ విధానానికి విరుద్ధమైనదిగానీ అయి వుండరాదు.

**7. అసందిగ్ధత (Certainty):** అగ్రిమెంట్ అసందిగ్ధంగానూ, అనిశ్చితం గానూ ఉండరాదు. అగ్రిమెంటు అర్థాన్ని కనుక్కొనేటట్లు ఉండాలి. ఉదాహరణకు, A, B కి వంద టన్నుల ఆయిల్ అమ్మడానికి అంగీకరించాడు. అసందిగ్ధత కారణంగా ఈ అగ్రిమెంట్ చెల్లదు. ఏ రకమైన ఆయిల్ వాళ్ళదృష్టిలో ఉందో తెల్సుకోవడానికి అవకాశములేదు.

B R A O U

**8. నెరవేర్చడానికి అవకాశం (Possibility of Performance) :** అగ్రిమెంట్‌ను నెరవేర్చడానికి అవకాశం ఉండాలి. ఉదాహరణకు, మంత్రతంత్రాల ద్వారా నిధిని వెలికితీస్తానని Bతో A ఒప్పందం కుదుర్చుకుంటాడు. అట్లా నిధిని వెలికి తీయడం భౌతికంగా, న్యాయబద్ధంగా అసంభవం కాబట్టి ఆ అగ్రిమెంట్ ను అమలుపరచడానికి వీల్లేదు.

**9. లిఖిత పూర్వకం – రిజిస్ట్రేషన్ (Writing and Registration) :** మౌఖికమైన కాంట్రాక్టు సంపూర్ణంగా మంచి కాంట్రాక్టే, ఒక్కొక్కప్పుడు మౌఖిక కాంట్రాక్టు విబందనల్ని నిరూపించడం చాల కష్టం. కాబట్టి ముఖ్యమైన అగ్రిమెంట్లను సాధారణంగా వ్రాసుకొని, రిజిస్టర్ చేయించడం జరుగుతుంది.

**10. చెల్లనిదిగా స్పష్టంగా ప్రకటించినది (Not expressly declared void) :** చట్టరీత్యా అగ్రిమెంట్‌ను స్పష్టంగా చెల్లనిదిగా ప్రకటించి ఉండరాదు. ఉదాహరణకు, చట్టరీత్యా వైవాహిక నిరోధక అగ్రిమెంట్, వర్తక నిరోధక అగ్రిమెంట్, జూదపు అగ్రిమెంట్‌లను చెల్లనివిగా స్పష్టంగా ప్రకటించడమైంది.

---

**అవగాహన ప్రశ్నలు – 1**

---

ఈ క్రిందివి చెల్లే కాంట్రాక్టు లేనా?

a) మీరు రైలెక్కినప్పుడు

b) మీరు సార్వత్రిక విశ్వ విద్యాలయం బి.కాం కోర్సులో చేరినప్పుడు.

c) మీరు ఆటో రిక్షాను పిలిచినప్పుడు

d) మీరు వార్త పత్రికను కొన్నప్పుడు

BRAOU

---

## 1.4 కాంట్రాక్టులలో రకాలు

---

కాంట్రాక్టులు అమలు యోగ్యత, అమలుస్థాయి ఏర్పడినతీరును బట్టి రకరకాలుగా విభజించడమైనది.

### 1.4.1 అమలు యోగ్యత :

అమలు యోగ్యతను బట్టి కాంట్రాక్టులు క్రమ బద్ధమైన, చెల్లకూడని, చెల్లని, అమలు జరుపలేని, చట్ట విరుద్ధమైన కాంట్రాక్టులు గా విభజించడమైనది.

### I) క్రమబద్ధమైన కాంట్రాక్టు (Valid Contract)

న్యాబద్ధంగా అమలు జరపదగిన అగ్రిమెంట్, ఇంతకుముందు వివరించినట్లు క్రమ బద్ధమైన కాంట్రాక్టు యొక్క ఆవశ్యకాంశాలన్నీ ఉన్నప్పుడు అగ్రిమెంట్‌ను అమలు జరపవచ్చు.

### II) చెల్లగూడని కాంట్రాక్టు (Voidable Contract)

సెక్షన్ 2 (i) ప్రకారం పార్టీలలో ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది ఇష్టప్రకారం న్యాయశాస్త్ర రీత్యా ఒక అగ్రి మెంట్‌ను అమలు జరపడానికి వీలుండి, ఇతరుల ఇష్టప్రకారం అమల్లు జరుపడానికి వీలు లేనప్పుడు అట్లాంటి అగ్రిమెంట్‌ను చెల్లగూడని కాంట్రాక్టు అంటారు.

సర్వసాధారణంగా కాంట్రాక్టు యొక్క పార్టీలలో ఒకరి సమ్మతిని బల ప్రయోగం ద్వారా గాని, అనుచిత ప్రభావంద్వారాగాని, మోసం లేదా అసత్య వర్ణనద్వారాగాని పొందితే ఆ కాంట్రాక్టు చెల్లగూడనిది అవుతుంది.

ఉదాహరణకు, తన కొత్తస్కూటర్‌ను రూ. 2,000/-లకు అమ్మకపోతే కాల్చిచంపుతానని A, B ని భయపెట్టాడనుకోండి B ఒప్పుకొంటాడు. ఆ కాంట్రాక్టు బల ప్రయోగం ద్వారా ఏర్పడినటువంటిది. B ఇష్టాన్ని అనుసరించి ఆకాంట్రాక్టు చెల్లగూడనిదవుతుంది.

### III) చెల్లని కాంట్రాక్టు (Void Contract)

న్యాయశాస్త్ర దృష్ట్యా ఒక కాంట్రాక్టును అమలు జరపడానికి వీలులేకపోతే, అప్పటి నుంచి అది చెల్లనిదవుతుంది. చెల్లని కాంట్రాక్టు మొదటినుంచీ చెల్లనిదికాదు. మొదటగా కాంట్రాక్టు చేసుకున్నప్పుడు అది క్రమబద్ధమైనదే; పార్టీలను బాధ్యులుగాచేస్తుంది. అయితే అది ఏర్పడ్డాక అక్రమమవుతుంది. ఉదాహరణకు A,B అనేవారు పరస్పరం పెళ్ళి చేసుకోవడానికి ఒప్పందం చేసుకొంటారు. పెళ్లి నిశ్చయానికి ముందు A పిచ్చివాడవుతాడు. పెళ్లి చేసుకోవడానికి కుదుర్చుకున్న ఆ కాంట్రాక్టు చెల్లనిదవుతుంది.

### IV) అమలు జరపలేని కాంట్రాక్టు (Un enforceable Contract)

అమలు జరపలేని కాంట్రాక్టు వస్తుతహా క్రమబద్ధమైందే. అయితే న్యాయస్థానంలో దానిని అమలు జరుపశక్యంకాదు - ఏదో ఒక సాంకేతిక లోపంవల్ల. ఉదాహరణకు, లిఖిత మైన కాంట్రాక్టు కాకపోవడం, రిజిస్ట్రేషన్ చేయకపోవడం, తక్కువ స్టాంపు అంటించడం లేదా కాలదోషం చట్టప్రకారం కాలం వెళ్లిపోవడం.

### V) అవినీతికరమైన లేదా న్యాయ విరుద్ధమైన కాంట్రాక్టు (Illegal or Unlawful Contract)

అగ్రిమెంట్ ధ్యేయం లేదా ప్రతిఫలం న్యాయశాస్త్ర రీత్యా నిషిద్ధమైతే, అమలులోవున్న ఏ న్యాయశాస్త్రానికైనా దాని స్వభావం అనుకూలంగా లేకపోతే, మోసంతో కూడినదైతే, ఇతరులకుగానీ, ఇతరుల ఆస్తులకుగానీ హానీ కలిగించేదైతే, న్యాయస్థానం దానిని అవినీతికరమైన లేదా ప్రభుత్వ విధానానికి వ్యతిరేకమైనదిగా భావిస్తే ఆ అగ్రిమెంట్‌ను న్యాయ విరుద్ధమైనదిగా పరిగణిస్తారు. న్యాయవిరుద్ధమైన అగ్రిమెంట్ మొదటనుంచి చెల్లనిది.

### 1.4.2 అమలు స్థాయి :

అమలుస్థాయిని దృష్టిలో ఉంచుకొని కాంట్రాక్టులను అమలు జరిపిన, అమలుజరుపవలసిన కాంట్రాక్టులుగా విభజించడమైనది.

**I) అమలు జరిపిన కాంట్రాక్టు (Executed contract)**

కాంట్రాక్టు యొక్క ఇరుపార్టీలు తమ బాధ్యతల్ని పూర్తిగా నెరవేర్చినప్పుడు ఆ కాంట్రాక్టు కింద ఏ పార్టీ చేయవలసింది ఏమీ లేనప్పుడు దానిని అమలు జరిపిన కాంట్రాక్టు అంటారు. ఉదాహరణకు, నగదు ప్రాతిపదికమీద అమ్మకం అమలు జరిపిన కాంట్రాక్టు ఎందుకంటే ఇరు పార్టీలూ కాంట్రాక్టు కింద చేయవలసింది చేశారు.

**II) అమలు జరుపవలసిన కాంట్రాక్టు (Executory Contract)**

కాంట్రాక్టు యొక్క ఇరుపార్టీలు తమ బాధ్యతల్ని ఇంకా పూర్తిగా నెరవేర్చవలసి ఉన్నప్పుడు, ఇరుపక్షాలు తరపున ఇంకా కొంత చేయవలసి ఉన్నప్పుడు దానిని అమలు జరపవలసిన కాంట్రాక్టు అంటారు. ఉదాహరణకు X తనకారును రూ. 25,000/-ల నగదుకు Y కి అమ్ముతానని వాగ్దానం చేస్తాడు. కాని 'Y' బయానా సొమ్ముగా రూ. 10,000/- చెల్లించి మిగతా మొత్తాన్ని వచ్చే ఆదివారం చెల్లిస్తానని వాగ్దానం చేస్తాడు. దానిమీదట 'X' తన కారును 'Y' కి స్వాధీనం చేసి, మొత్తం సొమ్ము ముట్టిన తర్వాత అమ్మకపు పత్రం వ్రాసి ఇస్తానని వాగ్దానం చేస్తాడు. X,Y లమధ్య కాంట్రాక్టు అమలు జరపవలసిన కాంట్రాక్టు. ఎందుకంటే, ఇరుపక్షాలపైనా ఇంకా చేయవల్సింది ఉంది. అమలు జరపవలసిన కాంట్రాక్టులను ఉభయపక్షం కాంట్రాక్టులు (Bilateral Contracts) అని కూడ అంటారు.

### 1.4.3 ఏర్పడిన తీరు :

ఏర్పడిన తీరును బట్టి కాంట్రాక్టులను విస్పష్టమైన, ప్రచ్ఛన్నమైన, క్వాసీ కాంట్రాక్టులుగా విభజించడమైనది.

**I. విస్పష్టమైన కాంట్రాక్టు :** చట్టపరంగా ఏదేని కాంట్రాక్టును అమలు చేయటానికి కావలిసిన ఒప్పందానికి అవసరమైన ప్రతిపాదన, స్వీకృతిని వ్రాత పూర్వకంగా కాని నోటిమాటల రూపంలోకాని స్పష్టంగా చేసుకోవడం.

ఉదా: A టెలిఫోనులో B తో తనకారును రూ. 60,000/-లకు అమ్ముతానని ప్రతిపాదనను తెలియచేస్తే, అందుకు బదులుగ B తన స్వీకృతిని తెలియబరిచాడు.

**II. ప్రచ్ఛన్నమైన కాంట్రాక్టు :** చట్టపరంగా యేదేని కాంట్రాక్టును అమలుచేయటానికి కావలసిన ఒప్పందానికి అవసరమైన ప్రతిపాదన, స్వీకృతిని వ్రాతపూర్వకంగా కాని నోటి మాటలలో కాని కాకుండా వ్యక్తుల నడవడికను బట్టి ఏర్పడే కాంట్రాక్టులను ప్రచ్ఛన్న కాంట్రాక్టులు అంటారు.

ఉదాహరణ : యూనిఫారం లో ఉన్న A అనేక కూలీ రైల్వే స్టేషన్‌లో B సామానులను స్టేషన్ బయట పెట్టుటకై అతని అనుమతి లేకుండానే తీసుకుంటాడు. అప్పుడు B ఏమి మాట్లాడకుండా ఊరుకుంటాడు. B,A యొక్క సేవలకు ప్రతిఫలం చెల్లించటానికి ఒప్పుకున్నట్లుగా భావించడమైనది

**III. క్వాసీ కాంట్రాక్టు :** కొన్ని ప్రత్యేక పరిస్థితులలో పార్టీల మధ్య ఏరకమైన కాంట్రాక్టు లేనప్పటికి, వారి బాధ్యతలు చట్టము చే నిర్దేశింపబడినవిగా ఉంటాయి. ఈ విధంగా చట్టం చే నిర్దేశింపబడిన బాధ్యతలను క్వాసీ కాంట్రాకులు అంటారు.

## 1.5 ప్రతిపాదన (Offer)

ఒక వ్యక్తి మరోవ్యక్తితో అతని అంగీకారం పొందే ఉద్దేశంతో తాను ఒక పనిని చేయడానికిగానీ, చేయకుండా ఉండటానికి గానీ తన సంసిద్ధత తెలియజేస్తే అతడు ప్రతిపాదన చేశాడంటారు. సెక్షన్ 2 (a) ప్రతిపాదన

BRAOU

(Proposal), ఆఫర్ (Offer) అనే మాటలు రెండూ ఒకటే. పరస్పరం మార్పుతో ఉపయోగిస్తూ ఉంటారు. ప్రతిపాదన చేసే వ్యక్తిని ప్రామిసర్ (Promissor), లేదా ఆఫరర్ (Offerer) అని, ఎవరికైతే ఆఫర్ చేయడం జరిగిందో ఆ వ్యక్తిని ఆఫరీ (Offeree) అని, ఆఫర్‌కు ఒప్పుకున్న వ్యక్తిని ప్రామిసీ (Promisee) లేదా స్వీకర్త (Acceptor) అని అంటారు.

ప్రతిపాదనకు మూడు ఆవశ్యకాలు ఉన్నాయి :

ఎ) ఏదో చేయడానికి గానీ, చేయకుండా ఉండడానికి గానీ ఇష్టాన్ని తెలియబరిచే ప్రకటన ఉండాలి.

బి) ఇష్టాన్ని తెలియజేసే భావ ప్రకటన మరో వ్యక్తి నుద్దేశించి ఉండాలి.

సి) అట్లాంటి చర్యకు లేదా చేయకుండా ఉండటానికి (abstinence) ఇతర వ్యక్తి అంగీకారం పొందే తలంపుతో ఇష్టాన్ని తెలియజేసే భావ ప్రకటన చేయాలి.

క్రమబద్ధమైన ప్రతిపాదనకు సంబంధించిన సూత్రాలు :

1. ప్రతిపాదన స్పష్టంగానూ లేదా ప్రచ్ఛన్నంగానూ ఉండవచ్చు.

మౌఖికమైన లేదా లిఖిత పూర్వకమైన మాటలద్వారా ప్రకటించే ప్రతిపాదనను స్పష్టమైన (express offer) ప్రతిపాదన అంటారు. వ్యక్తి చేష్టలద్వారా గ్రహించేదాన్ని ప్రచ్ఛన్న ప్రతిపాదన (implied offer) అంటారు.

ఉదాహరణకు, తాను తన స్కూటర్‌ను రూ. 4,000 /- లకు అమ్ముతానని 'M', 'N' తో అంటే, అది స్పష్టమైన ప్రతిపాదన. అట్లాగే, నిర్ణీత ఛార్జీలతో ప్రయాణీకులకోసం ఒక రవాణా కార్పొరేషన్ వివిధ మార్గాలలో బస్సులను నడిపితే, అది రవాణా కార్పొరేషన్ యొక్క ప్రచ్ఛన్న ప్రతిపాదన.

2. ప్రతిపాదనాంశాలు న్యాయపూరిత పరిణామాలకు దారితీసేవిగా, న్యాయాత్మక సంబంధాలు కలిగించేవిగా ఉండాలి. తన ఇంట్లో ఒక మిత్రుడ్ని భోజనానికి పిలిచే ప్రతిపాదన క్రమబద్ధమైన ప్రతిపాదన కాదు. అది ఒప్పందానికి (binding ageement) దారి తీయదు. వ్యాపారపు ఒప్పందాలలో న్యాయపూరిత పరిణామాలకు దారితీసే విధంగా పార్టీలు భావిస్తారు.

3. ప్రతిపాదన నిబంధనలు కచ్చితంగా, అసందిగ్ధంగా కట్టుదిట్టంగాను ఉండాలి.

టైలర్ Vs పోర్టింగ్‌టన్ (Taylor Vs Portington) 'A' వ్యక్తి 'B' అనే ఇంటి యజమానితో ఆ ఇంటిని బాగా మరమ్మతుచేసి, ఆ ఇంటి డ్రాయింగ్ రూమ్‌లు అత్యాధునిక పద్ధతులలో అలంకరిస్తే సంవత్సరానికి £ 85 ల చొప్పున మూడేళ్ళకు అద్దెకు తీసుకోవడానికి వాగ్దానం జరిగింది. ఆ వాగ్దానంలో ప్రతివాది నిబంధనలు నిర్దిష్టంగా, కచ్చితంగా లేకపోవడాన, దానిని అమలు జరపవీలులేదని కోర్టువారు తీర్పు యిచ్చారు.

4. ప్రతిపాదనకు ఆహ్వానం (on invitation to offer) ప్రతిపాదనకాదు. ప్రతిపాదన స్వీకరించడానికి ఆహ్వానించడంలో, ఆహ్వానం పంపించే వ్యక్తి ప్రతిపాదన చేయడు. కేవలం ఇతరపార్టీని ప్రతిపాదన చేయమని మాత్రమే కోరతాడు. ఉదాహరణకు, కొటేషన్లు, ధరల కేటాలాగ్‌లు, ధరలు వ్రాసి వస్తువుల్ని ప్రదర్శించడం ప్రతిపాదన కిందికి రావు. అవి ప్రతిపాదనల్ని కోరడం లాంటివే. కాబట్టి వినియోగదారు వస్తువులకోసం అడిగినా, ప్రతిపాదన చేసినా, ఆ ప్రతిపాదనను షాపు యజమాని ఒప్పుకోవచ్చు; లేదా ఒప్పుకోకపోవచ్చు.

5. ప్రతిపాదన నిర్దిష్టమైందికావచ్చు; సాధారణమైంది కావచ్చు. నిర్దిష్టమైన వ్యక్తికి ప్రతిపాదన చేస్తే అది నిర్దిష్టమైన ప్రతిపాదన (specific offer) అవుతుంది. ఉదాహరణకు, 'X' తన స్కూటర్ని రూ. 4,000/- లకు అమ్ముతానని 'Y'కి ప్రతిపాదన చేస్తే, అది నిర్దిష్ట ప్రతిపాదన కాగలదు. 'Y' మాత్రమే దానికి అంగీకరించాలి. సాధారణ ప్రతిపాదన అంటే ప్రపంచంలోని ప్రజలందర్నీ ఉద్దేశించి చేసేది.

ఒక కేసులో కార్బాలిక్ స్మోక్‌బాక్స్ కంపెనీ ఒక వ్యాపార ప్రకటనను జారీ చేసింది. అందులో ప్రకటిత సూచనల ప్రకారం స్మోక్‌బాక్స్‌ను రోజుకు మూడుసార్లు చొప్పున రెండువారాల పాటు ఉపయోగించిన తర్వాత

BRAOU

ఎవరికైనా ఇన్ఫ్లుయాంజా వస్తే కంపెనీవారు £100 బహుమానం ఇస్తామని ప్రకటించడం జరిగింది. ఆ వ్యాపార ప్రకటనను విశ్వసించి శ్రీమతి కార్లిక్ బాక్స్‌కొని, ప్రకటిత సూచనల ప్రకారం ఉపయోగించింది. అయితే ఆమెకు ఇన్ఫ్లుయంజా వచ్చింది. ప్రకటించిన బహుమతి కోసం కంపెనీపై ఆమె వ్యాజ్యం వేసింది. ఆ బహుమతిని ఇవ్వాలని కోర్టు తీర్పు చెప్పింది. (కార్లిన్ Vs కార్బాలిక్ స్మోక్ బాక్స్ కంపెనీ).

కొన్ని సేవలు అందిస్తామనీ, పోయిన వస్తువుల్ని తిరిగి యిస్తామని ప్రజల్ని ఉద్దేశించి బహుమతులు యిస్తామని వ్యాపార ప్రకటనల ద్వారా చేసే ప్రతిపాదనలు కూడా సాధారణ ప్రతిపాదనలకు ఉదాహరణలే.

6. ప్రతిపాదన కర్త తన ప్రతిపాదనను స్వీకర్తకు తెలియజేయాలి.

ఒక కేసులో ప్రతివాది మేనల్లుడు ఇంటినుంచి పారిపోయాడు. ఆ పిల్లవాడిని వెతకడం కోసం వాది అయిన తన పనిమనిషిని ప్రతివాది పంపించాడు. పనిమనిషి వెతకటానికి పోయిన తర్వాత ఆ పిల్లవాని సమాచారం తెలియజేసే ఎవరికైనా రూ. 501/- బహుమతి ఇస్తానని ప్రతివాది ప్రకటించాడు. ఆప్రకటనను చూడకముందు పనిమనిషి ఆ పిల్లవాని ఆచూకీని ప్రతివాదికి తెలియజేశాడు. తర్వాత బహుమతి ప్రకటనను చదువుకొని పనిమనిషి ఆ మొత్తాన్ని, క్లెయిమ్ చేశాడు. అతను ప్రతిపాదనకు స్వీకృతి తెలియజేయలేదని దాని విషయం అతనికి తెలియదని కోర్టువారు ఆవ్యాజ్యాన్ని కొట్టివేశారు. (లాల్‌మాన్ Vs గౌరీదత్)

ఈ పరిస్థితిలో ప్రతిపాదనను తెలియచేసే ఉత్తరంను పోస్టుచేయడం తోనే ఆఫరర్ బాధ్యత తీరిపోతుంది. అలాగే స్వీకృతిదారుడు ఆ ప్రతిపాదనను అందుకున్నప్పుడే ఆ ప్రతిపాదన పూర్తవుతుంది.

7. కొన్ని నిబంధనలు, షరతుల మేరకు ప్రతిపాదనను చేయవచ్చు. తానుచేసే ప్రతిపాదనకు ప్రతిపాదనకర్త ఏవైనా షరతులు, నిబంధనలు విధించవచ్చు. స్వీకృతి పద్ధతినికూడా (mode of acceptance) అతను నిర్ణయించవచ్చు.

8. ఒకే రకమైన రెండు ఎదురు ప్రతిపాదనలు కాంట్రాక్టు కిందికిరావు. ఇరువురు పార్టీలు పరస్పరం ఒకే రకమైన ప్రతిపాదనలు ఒకరికొకరు తెలుసుకోకుండా చేసినప్పుడు ఆ ప్రతిపాదనలు ఎదురు ప్రతిపాదనలు అవుతాయి. ఎదురు ప్రతిపాదనలు(cross offers) ఒకరి ప్రతిపాదనకు మరొకరి స్వీకృతి కిందకు రావు. కాబట్టి వాటిలో పూర్తి అగ్రిమెంట్ ఉండదు.

ప్రతిపాదన కాలదోషం - ఉపసంహరణ

ఈ క్రింది పరిస్థితులలో ప్రతిపాదన గడువుతీరడం వలన చెల్లనిదవుతుంది.

I. నిర్దిష్టమైన లేదా సముచితమైన కాలపరిమితి ముగియగానే ప్రతిపాదన చెల్లనిదవుతుంది.

II. నిర్ణీతమైన పద్ధతిలో స్వీకరించనందుకు

III. తిరస్కరించటం వలన

IV. కాంట్రాక్టులోని ఏ పార్టీకైన మరణం లేదా మతిస్థిమితం లేకుండపోవడం వలన

V. ఉపసంహరించుకోవడం వలన.

VI. స్వీకృతికి ముందు ఉన్న షరతులను పూర్తి చేయకపోవడం వలన.

VII. కాంట్రాక్టులోని ఏ విషయమైన చట్టవిరుద్ధమైతే.

## 1.6 స్వీకృతి (Acceptance)

ప్రతిపాదన ఎవరిని ఉద్దేశించి చేయడం జరిగిందో అట్లాంటి వ్యక్తి ఆ ప్రతిపాదనకు సమ్మతిస్తే ఆ ప్రతిపాదనకు అతడు స్వీకృతి చేసినట్లు, స్వీకృతి అనేది ప్రతిపాదనాంశానికి ప్రతిపాదన స్వీకర్త తన అంగీకారాన్ని వ్యక్తంచేసే ప్రకటన.

BRAOU

### క్రమబద్ధమైన స్వీకృతికి సంబంధించిన సూత్రాలు :

(1) స్వీకృతి అనేది ఎవరికైతే ప్రతిపాదన చేస్తారో వారే తెలియజేయవలసి ఉంటుంది. ప్రతిపాదనకర్త అనుమతి లేనిదే మరోవ్యక్తి స్వీకృతి తెలియజేయడానికి వీల్లేదు.

X తన ఖాతాదార్లకు తెలియజేయకుండా తన వ్యాపారాన్ని Y అనే తన మేనేజరుకు అమ్మివేశాడు. X తో ఖాతాగల C అనే ఖాతాదారు వస్తువుల సప్లయ్‌కోసం X పేరుమీద ఒక ఆర్డరు పంపించాడు. ఆ ఆర్డరును Y తీసుకొని అమలు జరిపాడు. C, Y కి ప్రతిపాదన ఏమీ చేయలేదు కాబట్టి Y, C ల మధ్య కాంట్రాక్టు ఏమీలేదని న్యాయస్థానం నిర్ణయించింది. (బౌల్టిన్ Vs జోన్స్)

(2) స్వీకృతి సమగ్రంగాను, బేషరతుగాను ఉండాలి. ప్రతిపాదన నిబంధనలలో ఏ మాత్రం మార్పు ఉన్నప్పటికీ స్వీకృతి చెల్లదు. ఉదాహరణకు, X తన స్కూటర్ని రూ. 4000/-లకు Y కి అమ్మడానికి ప్రతిపాదించాడు. Y ఆ ప్రతిపాదనకు స్వీకృతి తెల్పి రూ. 3900/- ఇచ్చి, సాయంత్రానికి మిగతా రూ. 100/-లు చెల్లిస్తానని వాగ్దానం చేశాడు. స్వీకృతి సమగ్రంగాను, బేషరతుగాను లేదు కాబట్టి వారిమధ్య కాంట్రాక్టు లేదు.

(3) ఫలానా పద్ధతిలో స్వీకృతి చేయాలని ప్రతిపాదన సూచించకపోతే స్వీకృతి సాధారణమైన, సముచితమైన పద్ధతిలో తెలియజేయాలి. ప్రతిపాదనకర్త స్వీకృతి పద్ధతిని నిర్ణయించకపోతే, సాధారణమైన, సముచితమైన పద్ధతిలో స్వీకృతిని తెలియజేయాలి. అయితే ప్రతిపాదనకర్త ఫలానా పద్ధతిలో స్వీకృతిని తెలియజేయాలని నిర్ణయిస్తే ఆ పద్ధతి హాస్యాస్పదమైనదైనప్పటికీ ఆ విధంగా ఇచ్చిన స్వీకృతి సక్రమమైన స్వీకృతి అనడంలో సందేహమేమాత్రం లేదు. ఉదాహరణకు, ప్రతిపాదనకర్త టెలిగ్రాం ద్వారా స్వీకృతి తెలియజేయాలని నిర్ణయిస్తే స్వీకృతికర్త తన స్వీకృతిని ఉత్తరంద్వారా తెలియజేస్తే ఆ ప్రతిపాదనకు అది స్వీకృతికాదు.

(4) స్వీకృతిని స్వీకృతికర్త తెలియజేయాలి. ఒక కేసులో P అనే వ్యక్తి ఒక స్కూల్లో హెడ్‌మాస్టరు ఉద్యోగానికి అభ్యర్థి. ఆ పదవికి అతనిని ఎంపికచేసే స్కూలు మేనేజింగ్ కమిటీవారు ఒక తీర్మానం చేశారు. ఆ మేనేజింగ్ కమిటీలో ఒక సభ్యుడు అతను ఎంపికైనట్లు P కి స్వంతంగా తెలియజేశాడు. అయితే P కి అధికారికంగా సమాచారం ఏమీ అందలేదు. ఆ తర్వాత ఆ తీర్మానం రద్దయింది. ఆ పదవిలో P నియమించబడలేదు. కాంట్రాక్టు భంగానికిగాను మేనేజింగ్ కమిటీమీద P దావా వేశాడు. కమిటీవారినుంచి అధికారిక సమాచారం ఏమీలేదు కాబట్టి బాధ్యతాయుతమైన కాంట్రాక్టు ఏర్పడలేదని కోర్టుతీర్పు ఇచ్చింది.

BRAOU

(5) స్వీకృతిని సముచితకాలంలో, ప్రతిపాదన కాలాతీతం కాకముందు, ఉపసంహరించుకోకముందు ఇవ్వాలి. స్వీకృతిని నిర్దిష్టమైన పరిమితకాలంలో తెలియజేయాలి. కాలవ్యవధిని నిర్ణయించకపోతే సముచితమైన కాలవ్యవధిలో స్వీకృతిని తెలియజేయాలి.

(6) స్వీకృతిని ప్రతిపాదన తర్వాతనే తెలియజేయాలి. ప్రతిపాదనకు ముందు దానిని తెలియజేయరాదు. ఉదాహరణకు, ఒక కంపెనీలో వాటాల కోసం దరఖాస్తు పెట్టని ఒక వ్యక్తికి వాటాలు కేటాయించడం జరిగింది. ఆ తర్వాత పాత స్వీకృతి విషయం తెలియకుండా అతను వాటాలకోసం దరఖాస్తు పెట్టాడు. దరఖాస్తుకు ముందు వాటాల కేటాయింపు చెల్లనేరదని కోర్టు తీర్పు నిచ్చింది.

(7) నవీకరణ అయితేనే తిరస్కరింపబడిన ప్రతిపాదనకు స్వీకృతి తెలియజేయవచ్చు. తాజా ప్రతిపాదన (fresh offer) చేస్తేనేగాని ఒకసారి తిరస్కరించిన ప్రతిపాదనకు మళ్ళీ స్వీకృతి చెల్లదు. (హైడ్ Vs రెంచి)

## అవగాహన ప్రశ్న – 2

A అనే వ్యక్తి B కి ఒక రేడియోను రూ. 500/– లకు అమ్ముతానంటాడు. B ఆ రేడియోకు రూ. 400/ చెల్లిస్తానంటాడు. ఆ ధరకు అమ్మడానికి A నిరాకరిస్తాడు. అప్పుడుB రూ. 500/– A కు యిస్తాడు. నేను రేడియోను అమ్మనని A సమాధానం చేస్తాడు. A, B ల మధ్య కాంట్రాక్టు ఏర్పడిందా ?

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

## 1.7 ప్రతిఫలం (Consideration)

క్రమబద్ధమైన కాంటాక్టుకు ప్రతిఫలమనేది ముఖ్యాంశాలలో ఒకటి. మీరు ఒక వ్యక్తికి వూరికినే రూ. 100/- చెల్లిస్తానని వాగ్దానం చేస్తే, అతను బదులుగా ఏదయినా పనిచేయటానికిగాని, చేయకుండా వుండటానికిగానీ మీరు ఇచ్చిన డబ్బును మళ్లీ తిరిగి ఇవ్వడానికిగానీ వాగ్దానం చేయకపోతే; మీరిచ్చిన వాగ్దానాన్ని న్యాయరీత్యా అమలులో పెట్టడానికి వీల్లేదు.

ప్రామిసర్ కోరికపైన ప్రామిసీగాని, మరెవరైనాగానీ చేసినపనిలేదా మానివేసిన పని గాని, చేసే పని లేదా మానివేసే పనిగాని, చేస్తానని లేదా మానివేస్తాననే పనిగాని ప్రామిసర్ వాగ్దానానికి ప్రతిఫలం (సెక్షన్ 2 d ).

ఉదాహరణకు A తన ఇంటిని B కి రూ. 10,000/– లకు అమ్మడానికి ఒప్పుకొన్నాడు. ఇక్కడ A తన ఇంటిని అమ్ముతాననే వాగ్దానం B రూ. 10,000/– చెల్లిస్తాననే వాగ్దానానికి ప్రతిఫలం రూ. 10,000/– చెల్లిస్తానని B చేసిన వాగ్దానం ఇల్లు అమ్ముతానని A చేసిన వాగ్దానానికి ప్రతిఫలం.

అదేవిధంగా A తన బాకీదారైన B మీద ఒక సంవత్సరంపాటు, B రూ. 100/– చెల్లిస్తే దావా వేయనని వాగ్దానం చేస్తాడు. ఇక్కడ A దావా వేయకుండడం అనేది B చెల్లిస్తాననే వాగ్దానానికి ప్రతిఫలం.

### క్రమబద్ధమైన ప్రతిఫలానికి ముఖ్యాంశాలు

క్రమబద్ధమైన ప్రతిఫలానికి నాలుగు ముఖ్యాంశాలు ఉన్నాయి. వాటిని గురించి కింద చర్చించడమైంది.

1. ప్రామిసర్ కోర్కెపైన ప్రతిఫలం చెల్లించడమవుతుంది. వాగ్దానానికి ప్రతిఫలంలో భాగంగా ఏర్పడే చర్య లేదా ప్రతిచర్య ప్రామిసర్ కోర్కెపైన గాని, అభ్యర్థనపై గాని చేయవలసి ఉంటుంది. అందువల్ల స్వచ్ఛందంగా చేసిన పనులు లేదా సేవలు క్రమబద్ధమైన ప్రతిఫలం కిందికిరావు.

ఉదాహరణకు, B ఇల్లు తగలబడటాన్ని A చూసి మంటలార్పటానికి సహాయం చేస్తాడు. అతను తానుచేసిన సేవలకు ప్రతిఫలాన్ని డిమాండ్ చేయడానికి వీల్లేదు. ఎందుకంటే B అతన్ని తనకు సహాయం చేయమని అడిగి ఉండలేదు.

అదే విధంగా మరోకేసులో D అనే వ్యక్తి తన సొంత ఖర్చుమీద జిల్లా కలెక్టరుగారి అభ్యర్థన మేరకు మార్కెట్‌ను నిర్మించాడు. మార్కెట్‌లో తాను అమ్మిన వస్తువులపై కొంత కమీషన్‌ను చెల్లించడానికి మార్కెట్‌లోని షాపు యజమానులు D కి వాగ్దానం చేశారు. కమీషన్‌కోసం షాపు యజమానులపై D దావా వేయగా, కమీషన్ చెల్లించడానికి వారు చేసిన వాగ్దానానికి ప్రతిఫలం లేకపోవడంచేత కాంట్రాక్టు కానేరదని కోర్టు తీర్పునిచ్చింది. ఎందుకంటే D (ప్రామిసీ) షాపు యజమానుల (ప్రామిసర్లు) కోర్కెపైన కాకుండా కలెక్టరు గార్ని సంతోషపెట్టే ఉద్దేశంతో మార్కెట్‌ను నిర్మించారు (దుర్గాప్రసాద్ Vs బలదేవ్)

2. ప్రామిసీగానీ లేదా మరే ఇతర వ్యక్తిగానీ ప్రతిఫలాన్ని చెల్లిస్తానని చెప్పవచ్చు. దీని అర్థమేమిటంటే, కాంట్రాక్టుమీద ప్రతిఫలానికి పార్టీకాని వ్యక్తికూడా (stranger to the consideration) దావా వేయవచ్చు. దీనిని ఒక ప్రముఖమైన కేసు (చిన్నయ్య Vs రామయ్య) వివరిస్తుంది. A అనే ముసలామె బహుమతి దస్తావేజుద్వారా తన ఆస్తిలో కొంతభాగాన్ని R అనే కూతురుకు దాఖలు పర్చింది. అప్పుడు తన కూతురు ప్రతిసంవత్సరమూ C అనే తన సోదరునకు భరణాన్ని తాను చెల్లించేవిధంగా చెల్లించాలని A నిర్దేశించింది. దాని ప్రకారం అదేరోజున ఆమె కూతురు R తన మేనమామ అయిన C కి భరణాన్ని చెల్లించడానికి లిఖితపూర్వకంగా ఒప్పుకుంది. ఆతర్వాత తన మేనమామనుంచి (ప్రామిసీ) ప్రతిఫలం ఏమీలేదుకాబట్టి వాగ్దానం ప్రకారం చెల్లించడానికి నిరాకరించింది. సెక్షన్ 2 (డి) ప్రకారం "ప్రామిసీ గాని మరే ఇతర వ్యక్తిగానీ" అనే మాటలు ప్రతిఫలానికి పార్టీకాని వారు దావా వేయవచ్చునని స్పష్టంగా తెలియజెప్పుతూన్నదని కోర్టు తీర్పునిచ్చింది. కాబట్టి ఆమె మేనమామ ప్రతిఫలానికి కొత్తవాడైనప్పటికీ (ప్రతిఫలాన్ని పరోక్షంగా అతని సోదరిద్వారా రావడంవల్ల) దావా వేయడానికి అర్హత ఉంది.

అయితే ప్రతిఫలానికి పార్టీకాని, వ్యక్తికి, కాంట్రాక్టుకు పార్టీకాని వ్యక్తికి (stranger to contract) తేడా వుంది. పైన పేర్కొన్న కేసులో మేనమామ C ప్రతిఫలానికి కొత్త వ్యక్తి. ఆతను కాంట్రాక్టుకు కొత్త వ్యక్తికాదు. ఎందువల్లనంటే అతనికి R కు మధ్య వేరే కాంట్రాక్టు ఉంది. మేనమామ R పేర, A వ్రాసిన బహుమతి దస్తావేజు పరంగా దావా వేయడానికి వీలుండేదికాదు. ఎందుకంటే ఆతడు దానికి పార్టీకాదు.

కాంట్రాక్టుకు పార్టీకాని వ్యక్తి దావా వేయడానికి వీలులేదు. దీని అర్థమేమిటంటే కాంట్రాక్టుకు పార్టీ అయినవ్యక్తే దావా వేయడానికి వీలుంటుంది. ఈశ్వరన్ పిళ్ళే Vs సొన్ని వాలేరు అనే కేసులో A తన ఆస్తిని B కి తాకట్టుపెడతాడు. C కి A చెల్లించాల్సిన అప్పును B చెల్లిస్తానని వాగ్దానం చేస్తాడు. ఆ వాగ్దానాన్ని అమలుపర్చడానికిB మీద A దావా వేయలేడు. ఎందుకంటే A, B ల మధ్య కాంట్రాక్టుకు C పార్టీకాదు.

దీనికి కారణమేమిటంటే, కాంట్రాక్టువల్ల ఉత్పన్నమయ్యే ఏ హక్కులనైనా అమలు పరచడానికి కాంట్రాక్టు లావాదేవీ సంబంధం (Privity of contract) అవసరం. అయితే "కాంట్రాక్టుకు పార్టీకాని వ్యక్తి దావా వేయడానికి వీల్లేదు" అనే సాధారణ సూత్రానికి కొన్ని మినహాయింపులున్నాయి.

*I. ట్రస్టులు :*

విస్పష్టమైన, ప్రచ్ఛన్నమైన ట్రస్టను సృష్టించినప్పుడు. ఉదాహరణకు, A కొన్ని ఆస్తులను B కి బదిలీచేస్తాడు. B ఆ ఆస్తులను ట్రస్టీగా M ఉపయోగార్థం తన దగ్గర్నే ఉంచుకోవాలి. ఈ అగ్రిమెంటును M అమలు జరపవచ్చు. ఇట్లాంటి కేసుల్లో లాభానుభోక్త (beneficiary) తన హక్కును కాపాడుకోవడానికి ట్రస్ట్ కింద తన హక్కుల్ని తాను కాంట్రాక్టుకు పార్టీ కానప్పటికిన్నీ దావా వేయవచ్చు.

*II. కుటుంబ ఏర్పాటాట్లు :*

స్త్రీల భరణం కోసంగానీ, వైవాహిక ఖర్చులకోసంగానీ, కుటుంబ ఏర్పాట్లలో గానీ, ఆస్తులు పంచుకొన్నప్పుడుగానీ ఏర్పాటు అవకాశముంటే, అట్లాంటి సభ్యులు అగ్రిమెంట్‌కు పార్టీలు కానప్పటికీ దావావేయవచ్చు. ఉదాహరణకు ఒక కేసులో కూతురూ, అల్లుడూ కలిసి తండ్రితో ఒక కాంట్రాక్టు చేసుకొన్నారు. దాని ప్రకారం కూతురు తల్లిని పోషించాలి తండ్రి తన ఆస్తిని కూతురుకు, అల్లునికి బదిలీచేయాలి. ఒక దావాలో, తల్లి కాంట్రాక్టుకు పార్టీకానప్పటికీ ఆమెను పోషించాలనే బాధ్యత కూతురుపై ఉందని కోర్టు తీర్పునిచ్చింది. (వీరమ్మ Vs అప్పయ్య).

*III. ఏజన్సీ :*

మూడో పార్టీకి ఏజంట్‌గా ప్రతివాది ఉన్నప్పుడు ఉదాహరణకుB నుంచి కొంతడబ్బును C కి చెల్లించడానికి A స్వీకరించాడు. దీనిని C కి చెల్లించడానికి A ఒప్పుకున్నాడు. అప్పుడు A నుంచి C తన మొత్తాన్ని రాబట్టుకోవచ్చు. A అనేవ్యక్తిని C కి ఏజెంట్‌గా ఈ కేసులో పరిగణించడమైంది (మూర్గాన్ Vs నావల్).

B R A O U

*V. కాంట్రాక్టు అసైన్‌మెంట్ :*

స్వచ్ఛందంగాగానీ, న్యాయరీత్యాగానీ కాంట్రాక్టు కింద మూడో పార్టీకి అనుకూలంగా హక్కులను సంక్రమింపజేసినప్పుడు, ఆ కాంటాక్టుయొక్క ప్రయోజనాలకోసం అసైనీ దావా వేయవచ్చు. ఉదాహరణకు, బిల్లుగల వ్యక్తి తానుకోరిన ఏ వ్యక్తికైనా బిల్లును బదిలీచేయవచ్చు. అట్లాంటి సందర్భాలలో బదిలీ పొందిన వ్యక్తి తాను కాంట్రాక్టుకు పార్టీకానప్పటికి తన కాంట్రాక్టుమీద దావా తీసుకురావచ్చు. న్యాయశాస్త్రరీత్యా హక్కులు సంక్రమించవచ్చు. ఉదాహరణకు, ఒక వ్యక్తి దివాలా తీసినప్పుడు అతని ఆస్తులు, హక్కులు అఫీషియల్ అసైనీ (Official Assignee) కి చెందుతాయి. అతను కాంట్రాక్టుల పైన దావాలు తీసుకురావచ్చు.

*V. మైనరు వివాహ విక్రయం :*

మైనరుకు వివాహము జరుపటానికి ఏదైనా కాంట్రాక్టులోకి తల్లితండ్రులు దిగితే, మహమ్మదీయులవలెనే, మైనరు కాంట్రాక్టుకు పార్టీ కాకపోయినప్పటికీ లాభాన్ని పొందటానికి అర్హుడవుతాడు.

*VI. శ్రమ వివాద విక్రయం.*

3. ప్రతిఫలం భూత, వర్తమాన, భవిష్యత్తుకు సంబంధించి ఉండొచ్చు.

***ఎ) పూర్వ ప్రతిఫలం*** (Past Consideration) : అగ్రిమెంట్ తేదీకి ముందు ఏమీ చేయకపోతే, ఏ మాత్రం వ్యధచెందకపోతే, దానిని పూర్వ ప్రతిఫలమంటారు. ఉదాహరణకు,B అభ్యర్థనమీద B యొక్క కుమారునికి ఏప్రిల్ మాసంలో A బోధిస్తాడు. అతని సేవలకుగాను జులై మాసంలో Aకు రూ. 200/- చెల్లిస్తానని B వాగ్దానం చేస్తాడు. A అందించిన సేవలు పూర్వ ప్రతిఫలం కిందికి వస్తాయి.

***బి) వర్తమాన ప్రతిఫలం*** (Present Consideration) : ఇందులో వాగ్దానంతో పాటు ప్రతిఫలాన్ని పేర్కొనడం జరుగుతుంది. ఉదాహరణకు, A ఒక పుస్తకాన్ని B కి అమ్మి డెలివరీ చేస్తాడు. కొంతకాలం తర్వాత దాని వెలను చెల్లిస్తానని B వాగ్దానం చేస్తాడు. A నుంచి వచ్చే ప్రతిఫలం వర్తమానమైంది. అది అమలు జరిపిన ప్రతిఫలం (executed consideration) ఇక్కడ B ఇచ్చిన వాగ్దానంతో పాటు A తన పుస్తకాన్ని డెలివరీ చేశాడు.

***సి) భావి ప్రతిఫలం*** (Future Consideration) : ఇందులో రెండు వైపులా ప్రతిఫలం భవిష్యత్తులో చెల్లించడమవుతుంది. ఉదాహరణకు, A ఇరవై బస్తాల బియ్యాన్ని B కి రూ. 4,000/- లకు అమ్మి, ఒక వారం రోజుల తర్వాత డెలివరీ చేస్తానని B కి వాగ్దానం చేస్తాడు. డెలివరీ చేసినప్పుడు డబ్బు చెల్లిస్తానని B వాగ్దానం చేస్తాడు

4. కొంతవిలువగలది ఏదైనా ప్రతిఫలమవుతుంది. అది వాగ్దానానికి తగినట్లుగా ఉండనక్కర్లేదు. ఉదాహరణకు, రూ. 5000/- ఖరీదుచేసే తన స్కూటర్ని A రూ. 1,500/-లకు అమ్మడానికి అంగీకరిస్తాడు. ప్రతిఫలం తగినంతగా లేకపోయినప్పటికీ ఈ అగ్రిమెంట్ సక్రమమైనదే, అయితే ప్రతిఫలం వాస్తవమైనదిగా ఉండాలి. ఉదాహరణకు ప్రతిఫలం భౌతికంగా అసాధ్యమైందిగా, న్యాయవిరుద్ధమైందిగానూ, అనిశ్చితమైందిగానూ భ్రాంతికరమైందిగానూ ఉండరాదు.

**ప్రతిఫలం అవసరంలేదు.**

ప్రతిఫలం లేని ఒప్పందం చెల్లదు. కాని ఈ క్రింది మినహాయింపులలో ప్రతిఫలము అవసరములేదు.

1. సహజమైన ప్రేమ అనురాగాలతో ఒప్పందం ఏర్పర్చుకున్నప్పుడు ఏదైన ఒప్పందము సహజమైన ప్రేమ అనురాగాలతో మున్నపుడు కుదుర్చుకుంటే, దానిని అమలు చేయటానికి ప్రతిఫలం అవసరంలేదు.

   **ఉదా :** సహజమైన ప్రేమ అనురాగాలతో A తన కుమారుడైన B కి రూ. 10,000/- ఇస్తానని వాగ్దానం చేసి దానిని వ్రాతపూర్వకంగా రిజిష్టరు చేస్తాడు.

2. గడచిపోయిన స్వచ్ఛందసేవలకు ప్రతిఫలంగా ఇస్తానన్న ఒప్పందము. B అనే వ్యక్తి నదిలో కొట్టుకుపోతు ఉన్నప్పుడు A రక్షిస్తాడు. B,A చేసిన సేవలను పొగుడుతూ అతను చేసిన సేవలకు 1000/- రూ. ఇస్తానని వాగ్దానం చేస్తాడు. అప్పుడు A,B ల మధ్యలో కాంట్రాక్టు ఏర్పడుతుంది.

Dr. BRAOU LIBRARY
Acc. No: CM 0347
Class No: 380

3. గడువుతీరిన ఋణాలను తిరిగి ఇస్తానన్న ఒప్పందం. గడువుతీరిన ఋణాన్ని తిరిగి చెల్లిస్తానని ఋణగ్రస్తుడు వ్రాతపూర్వకంగా సంతకం చేసిస్తే, ఆ కాంట్రాక్టు ప్రతిఫలము లేకున్నప్పటికి చెల్లుతుంది.

4. పూర్తిచేసిన కానుక (Gift) ఏదైన కానుక ఇచ్చినప్పుడు ప్రతిఫలము లేకున్ననూ ఆ కాంట్రాక్టు సక్రమమైనదే.

## 1.8 పార్టీల అర్హత

సక్రమమైన కాంట్రాక్టు ముఖ్యాంశాలలో కాంట్రాక్టు చేసుకొనే పార్టీలకు తగిన అర్హత వుండాలి. సెక్షన్ 11 ప్రకారం కింద పేర్కొన్న వ్యక్తులు కాంట్రాక్టు చేసుకోవడానికి అనర్హులు.

ఎ) మైనర్

బి) అవివేకి

సి) న్యాయశాస్త్ర ప్రకారం కాంట్రాక్టు చేసుకోవడానికి అర్హతలేని వ్యక్తి.

### ఎ) మైనర్

ఇండియన్ మెజారిటీ చట్టం 1876 సెక్షన్ 3 ప్రకారం భారతదేశంలో నివసించే, 18 సంవత్సరాలకంటే తక్కువ వయస్సు గల వ్యక్తి మైనర్. దాని ప్రకారం 18 సంవత్సరాల వయస్సు పూర్తిచేసిన వ్యక్తి మేజర్ అవుతాడు. అయితే ఈ సూత్రానికి రెండు మినహాయింపులున్నాయి. కింద పేర్కొన్న రెండు కేసుల్లోనూ 21 వ సంవత్సరం పూర్తి అయ్యే వరకూ మైనారిటీ పొడిగించబడుతుంది.

ఎ) మైనర్ ఆస్తికి గార్డియన్‌నుగానీ, కోర్టువారు ఒక వ్యక్తినిగానీ నియమించినప్పుడు;

బి) మైనర్ ఆస్తిని మేనేజ్‌మెంట్ నిమిత్తం కోర్టు వార్డులు తీసుకొన్నప్పుడు.

కాంట్రాక్టులో న్యాయాత్మక స్థితిని కింది విధంగా పేర్కొనవచ్చు:

#### మైనర్ అగ్రిమెంట్ చెల్లదు

మైనర్‌తో చేసుకున్న అగ్రిమెంట్ ఏ మాత్రం చెల్లదు. అమలు జరపడానికి వీల్లేదు. వారి మానసిక సామర్థ్యాలు పరిపక్వదశకు రావు కాబట్టి, తమకు ఏది మంచో, ఏది చెడో తెలుసుకొనే విచక్షణాజ్ఞానం వారికుండదు. మొహిరి బీబీ Vs ధర్మాదాస్‌ఘోష్ అనే సుప్రసిద్ధమైన కేసులో ఈ అంశాన్ని స్పష్టీకరించడం జరిగింది. ఈ కేసులో ఒక మైనర్ రూ. 20,000/- ల మేరకు తాకట్టుపెట్టి, తాకట్టు పెట్టించుకున్న వాని దగ్గర్నుంచి రూ. 8000/- మాత్రమే స్వీకరించాడు. తాకట్టు సొమ్ముకోసం, దాన్ని చెల్లించని పక్షంలో ఆస్తి అమ్మకానికి తాకట్టు పెట్టించుకొన్న వ్యక్తి వ్యాజ్యం వేశాడు. మైనర్‌తో చేసుకొన్న అగ్రిమెంట్ ఏ మాత్రం చెల్లదని కోర్టు తీర్పు ఇచ్చింది. తాకట్టు సొమ్మును రాబట్టుకోవడంలోనూ, ఆస్తిని అమ్మించి సొమ్ము చేసుకోవడంలోనూ తాకట్టు పెట్టించుకొన్న వ్యక్తి పూర్తిగా విఫలుడయ్యాడు.

#### మైనర్ ప్రామిసీ కావచ్చు

ఒక అగ్రిమెంట్ కింద మైనర్ ప్రయోజనాన్ని స్వీకరిస్తే, ఎదురు పార్టీమీద ఆ అగ్రిమెంట్‌ను మైనర్ అమలు జరపవచ్చు. మైనర్‌కు అనుకూలంగా తాకట్టువుంటే, ఆ తాకట్టు ఆరులు ద్వారా మైనర్ డిక్రీ పొందవచ్చు. రాఘవాచారియార్ Vs శ్రీనివాస అనే కేసులో A అనే వ్యక్తి మైనరు దగ్గర మొత్తం ప్రతిఫలం సొమ్మును స్వీకరించి అమ్మకం లేదా తాకట్టు బదిలీ పత్రాన్ని మైనరుకు అనుకూలంగా దాఖలు పరిచినప్పుడు ఆ కాంట్రాక్టును మైనరుకాని, అతని తరుపున మరెవరైనాగాని అమలు పరచవచ్చునని కోర్టు తీర్పు ఇచ్చింది.

#### ధ్రువపరచడానికి వీలులేకపోవడం

మైనరుతో చేసుకొన్న అగ్రిమెంట్ మొదటినుంచి చెల్లనిది కాబట్టి మెజారిటీ వచ్చిన తర్వాత దానికి మైనరు ధ్రువపరచడానికి వీలులేదు.

BRAOU

**అవశ్యాలంకోసం మైనరు బాధ్యత**

మైనరుకు సప్లయ్‌చేసిన ఆవశ్యకాల సొమ్మును సముచితంగా చెల్లించడానికి మైనరు ఆస్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఉదాహరణకు, ఒక వర్తకుడు మైనరు అవసరాలకోసం బియ్యాన్ని సప్లయ్‌చేస్తాడు. మైనరు ఆస్తినుంచి ఆ బియ్యం ఖరీదుమ ఆ వర్తకుడు రాబట్టుకోవచ్చు.

ఏది అవసరమైన వస్తువు అనే విషయాన్ని మైనరు హోదాపైన, సామాజిక స్థితిపైన ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు, నాష్ Vs ఇన్‌మాన్ కేసులో, ఇన్‌మాన్ అనే కేంబ్రిడ్జి అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థి నాష్ దగ్గర్నుంచి 11 ఫ్యాన్సీ వెయిస్ట్ కోట్‌లు కొన్నాడు. అప్పుడు అతని దగ్గర చాలినన్ని దుస్తులున్నాయి. అతనికి వెయిస్ట్‌కోట్‌లు ఆవశ్యకాలు కాదని, వాటి ధరమ రాబట్టుకోవడానికి వీలులేదని కోర్టు తీర్పునిచ్చింది.

**ఎస్టొపెల్ లేదు**

మైనరుకు ఎస్టొపెల్ (వాదనిషేధం) ఉండదు. మైనరు తాను మేజరుగా తప్పుగా చెప్పుకొన్నప్పటికీ, తద్వారా మరో వ్యక్తిని అగ్రిమెంట్‌లో ప్రవేశించడానికి ప్రోత్సహించినప్పటికీ ఆ అగ్రిమెంట్‌మీద కోర్టులో దావా పడినప్పుడు ప్రతివాదంగా మైనారిటీని అడ్డుపెట్టుకోవచ్చు.

ఖాన్‌గుల్ Vs లఖాసింగ్ అనే కేసులో అట్లాంటి సందర్భాలలో ఎదురు పార్టీకి నష్ట పరిహారం చెల్లించమని మైనర్‌ను కోర్టువారు ఆదేశించవచ్చునని కోర్టు తీర్పునిచ్చింది.

**భాగస్థునిగా మైనర్**

భాగస్వామ్య ఒప్పందంలో మైనరు ప్రవేశించడానికి వీలులేదు. అయితే అందరు భాగస్థుల అంగీకారంతో భాగస్వామ్య ప్రయోజనాలకోసం అతనిని చేర్చుకోవచ్చు. కాని వ్యాపార నిర్వహణలో అతను పాల్గొనడానికి వీల్లేదు. అతను నష్టాలలో భాగం పంచుకోడు.

**ఏజెంట్‌గా మైనర్**

మైనర్ ఏజెంటుగా ఉండొచ్చు. ఏజన్సీ నిర్వహణలో తన చర్యలద్వారా ప్రిన్సిపాల్‌ను బాధ్యునిగా చేయవచ్చు. అయితే నిర్లక్ష్యానికిగాని, కర్తవ్య ఉల్లంఘనకుగాని అతను వ్యక్తిగతంగా బాధ్యుడుకాదు.

**వాటాదారునిగా మైనర్**

వాటాల కోసం మైనరు దరఖాస్తు చేయరాదు. కంపెనీలో సభ్యునిగా ఉండరాదు. పూర్తిగా చెల్లించిన వాటాలు అయితే తప్ప మైనరుకు అనుకూలంగా వాటాల బదిలీ, సంక్రమణలను రిజిస్టరు చేసుకోవడానికి కంపెనీ తిరస్కరించవచ్చు.

**బి) అస్వస్థ చిత్తులైన వ్యక్తులు (Persons of unsound mind)**

అస్వస్థ చిత్తం అనేది పిచ్చితనంవల్లగాని, అవివేకంవల్లగాని, తాగుబోతుతనంవల్లగాని ఇతరత్రా కారణాలవల్లగాని పేర్కొనవచ్చు. చట్టంయొక్క 12వ సెక్షన్ స్వస్థ చిత్తమంటే ఏమిటో నిర్దేశిస్తుంది. పిచ్చివాడు అంటే చిత్తం లేనివాడు. పిచ్చివాడు పిచ్చితనం లేనప్పుడు తప్ప కాంట్రాక్టులో ప్రవేశించడానికి వీల్లేదు. కమల Vs కౌర అనే కేసులో పేర్కొన్నట్లు సాధారణంగా స్వస్థ చిత్తంకల వ్యక్తి, అయితే అప్పుడప్పుడూ అస్వస్థ చిత్తంతో ఉండే వ్యక్తి అస్వస్థచిత్తంతో వున్నప్పుడు కాంట్రాక్టులో ప్రవేశించడానికి వీల్లేదు. ఇందర్‌సింగ్ Vs పి. సింగ్‌లో పేర్కొన్నట్లు సాధారణంగా అస్వస్థచిత్తంతో వున్న వ్యక్తి అందుకుభిన్నంగా నిరూపితమైతే తప్ప అస్వస్థ చిత్తునిగానే పరిగణించడం జరుగుతుంది. జుగాల్ కిశోర్ Vs చెద్దూలో తీర్పు ఇచ్చినట్లు ఒక పిచ్చివాడుగాని, అస్వస్థ చిత్తుడుగాని తమ ప్రయోజనాల కోసం కాంట్రాక్టులో ప్రవేశిస్తే, ఎదుటి కాంట్రాక్టింగ్ పార్టీమీద అమలు జరపవచ్చు. ఆవశ్యకాలను సప్లయ్ చేసినందుకుగాను పిచ్చి వాని ఆస్తియే బాధ్యతగాని, పిచ్చివాడు మాత్రం బాధ్యుడు కాడు.

## సి) అనర్హులైన వ్యక్తులు (Disqualified Persons)

కింద పేర్కొన్న వ్యక్తులు ఏ న్యాయశాస్త్రం ప్రకారం కాంట్రాక్టు చేసుకోవడానికి అర్హులుకారని సెక్షన్ 11 చెబుతున్నది. సూత్రాలు కింది విధంగా వున్నాయి.

**1) విదేశీయులు (Aliens) :** సాధారణంగా విదేశీయులతో కాంట్రాక్టు సక్రమమైంది. అయితే ప్రభుత్వం కొన్ని ఆంక్షలను విధించవచ్చు. విదేశీయుడు నివసించే దేశంతో యుద్ధం వస్తే ఆ కాంట్రాక్టు అమలు జరపనిది అవుతుంది.

**2) విదేశీ రాజ్యాధినేతలు (Foreign Soverigns) :** విదేశ రాజ్యాధినేతలు, ప్రభుత్వాలు భారతదేశంలో నివసించే ఏజంట్లద్వారా కాంట్రాక్టులలో ప్రవేశించవచ్చు. అట్లాంటి సందర్భాలలో కాంట్రాక్టుల నిర్వహణకు ఏజెంటు వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి ఉంటుంది.

**3) కార్పోరేషన్లు (Corporations) :** కార్పోరేషన్ అనేది కల్పిత వ్యక్తి . అది దావా వేయవచ్చు. దాని మీద ఎవరైనా దావా వేయవచ్చు. సంస్థాపన పత్రంలోగానీ, చట్టంలోగానీ నిర్దేశించిన అధికార పరిధిని అతిక్రమించి ఉన్నట్లయితే కాంట్రాక్టులో కార్పోరేషన్ ప్రవేశించడానికి వీల్లేదు.

**4) వివాహిత స్త్రీలు (Married Women) :** వివాహిత స్త్రీలు మేజర్లు అయినప్పుడు స్వస్థచిత్తులైనప్పుడు వారి ప్రత్యేకమైన ఆస్తులకు (స్త్రీధనం) సంబంధించి కాంట్రాక్టులలో ప్రవేశించవచ్చు. వివాహిత స్త్రీ తన భర్తకు ఏజెంటుగా వ్యవహరించవచ్చు. భర్త దైనందిన ఆవశ్యకాలను సప్లయ్ చేయకపోతే వాటి నిమిత్తం భర్త ఆస్తిని ఆమె బాధ్యతగా చేయవచ్చు.

**5) దివాలా (Insolvent) :** తీర్పువివ్వబడిన దివాలాదారు కొన్ని కాంట్రాక్టులలో ప్రవేశించవచ్చు. అతను అప్పులు చేయవచ్చు. ఆస్తులు కొనవచ్చు. ఉద్యోగం చేయవచ్చు. అయితే అఫీషియల్ రిసీవర్ కిందవున్న ఆస్తిని అతను అమ్మడానికి వీల్లేదు. దివాలా నుంచి విముక్తి పొందేముందు అతనికి కొన్ని అనర్హతలుంటాయి. అతను మేజిస్ట్రేటు కాలేడు. కంపెనీకి డైరక్టరు కాలేడు. స్థానిక సంస్థకు సభ్యునిగా ఉండలేడు. తన ఆస్తులకు సంబంధించి తప్ప కాంట్రాక్టుచేసుకొనే సామర్థ్యం అతనికి ఉంది. అయితే దివాలా విముక్తి ఉత్తర్వులు వచ్చిన తర్వాత అతను సాధారణమైన వ్యక్తే.

---

## అవగాహన ప్రశ్నలు – 3

X అనే మైనరు ప్రామిసరీ నోటు రాయించుకొని Y కి రూ. 1000/- మార్కెట్‌లో చెలామణి అవుతున్న వడ్డీ రేటుకు అప్పుగా యిస్తాడు. ఒక సంవత్సరం గడచిన తరువాత అంటే X మేజరు అయిన తరువాత ఇచ్చిన డబ్బును తిరిగి పొందడానికి Y పైన కోర్టుకు వెళ్తాడు. డబ్బును అప్పుగా ఇచ్చినప్పుడు X మైనరు కాబట్టి ఆ కాంట్రాక్టు చెల్లదు. అని Y భావిస్తాడు. దావాలో Y గెలుస్తాడా ?

.................................................................................................................

.................................................................................................................

.................................................................................................................

.................................................................................................................

B R A O U

## 1.9 స్వేచ్ఛాసమ్మతి (Free consent)

స్వేచ్ఛా సమ్మతితో ప్రవేశించిన అగ్రిమెంట్ మాత్రమే సక్రమమైంది. ఇద్దరుగాని అంతకంటె ఎక్కువమందిగాని ఒకే విషయాన్ని, ఒకే అర్థంలో ఒప్పుకొంటే వారిమధ్య సమ్మతి ఉందంటారు. (సెక్షన్ 13) సమ్మతిలో ఇష్టాల సమైక్యత, పార్టీల మనస్సుల్లో సమ్మతి చేరి వుంటాయి. బలప్రయోగం వల్లగాని, అనుచిత ప్రభావం వల్లగాని, మోసంవల్లగాని, అసత్యవర్ణన వల్లగాని, పొరపాటువల్లగాని సమ్మతిని పొందితే అది స్వేచ్ఛాసమ్మతి కాదు.

### బలప్రయోగం (Coercion)

ఒక వ్యక్తి ఇండియన్‌పీనల్‌కోడ్‌లో నిషేధించిన ఏదైనా ఒకపనిని చేయడంవల్ల గాని, చేస్తానని బెదిరించడంవల్లగాని, లేదా మరో వ్యక్తికి కష్టనష్టాలు కలిగే విధంగా గాని ఆస్తిని అక్రమంగాను, అన్యాయంగాను ఉంచి వేసుకోవడంవల్లగాని, తీసుకోవడంవల్లగాని లేదా అట్లాచేస్తానని బెదిరించడంవల్లగాని అతని సమ్మతిని అగ్రిమెంటుకు సంపాదిస్తే ఆ చర్యను బల ప్రయోగమంటారు (సెక్షన్ 15).

ఉదాహరణకు, తనకు ఇల్లు అద్దెకివ్వకపోతే Q ను కాల్చివేస్తానని P భయపెడతాడు. ఇంటిని అద్దెకివ్వడానికి Q ఒప్పుకుంటాడు. ఈ అగ్రిమెంట్ బలప్రయోగం వల్ల జరిగింది.

రంగనాయకమ్మ Vs. ఆల్వార్ చెట్టి అనే వ్యాజ్యంలో భర్తచనిపోయిన 13 సంవత్సరాల వయస్సుగల భార్య ఏడుస్తూ వుంటే ఒక బంధువు తన కుమారుడ్ని దత్తత చేసుకోవడానికి ఆమె సమ్మతిస్తే తప్ప శవాన్ని శ్మశానానికి తీసుకువెళ్లనివ్వనన్నాడు. దత్తత చేసుకొనే అగ్రిమెంట్ చెల్లనేరదని కోర్టు తీర్పునిచ్చింది.

బలప్రయోగం జరిగిన ప్రదేశంలో ఇండియన్ పీనల్‌కోడ్ అమలులో ఉండటం , ఉండకపోవడం అనేది ప్రధాన అంశం కాదు. ఉదాహరణకు, నడిసముద్రంలో వున్న ఒక ఇంగ్లీషు ఓడలో X అనే వ్యక్తి ఇండియన్‌పీనల్‌కోడ్ 506 ప్రకారం క్రిమినల్ బెదిరింపు (Criminal intimidation) అనే నేరంచేసి Y యొక్క సమ్మతి సంపాదించి కాంట్రాక్టు చేసుకొన్నాడు. తర్వాత కాంట్రాక్టు అమలుకోసం X, Y మీద దావా కలకత్తాలో వేశాడు. X చేసిన చర్య తాలూకు స్థల సమయాలు ఇండియన్ పీనల్‌కోడ్ ప్రమేయంలోకి రాకపోయినా X చేసిన పని ఇండియన్ కాంట్రాక్టు చట్టం కింద వివరించిన బలప్రయోగం అవుతుంది.

### ఆత్మహత్య (Suicide)

ఆత్మహత్య గాని, ఆత్మహత్య చేసుకోవడానికి బెదిరింపుగాని ఇండియన్ పీనల్ కోడ్ కింద శిక్షార్హంకాదు. అయితే దాని కింద ఆత్మహత్య ప్రయత్నం మాత్రం శిక్షార్హం అవుతుంది. ఆత్మహత్యా ప్రయత్నం బలప్రయోగం కిందకు వస్తుంది.

### నిర్బంధం (Duress)

నిర్బంధం అనే పదాన్ని ఇంగ్లీషు న్యాయశాస్త్రంలో ఉపయోగిస్తారు. ఇందులో చేసే చర్య లేదా బెదిరింపు కాంట్రాక్టు చేసుకొన్న పార్టీకి, అతని కుటుంబ సభ్యుల జీవితాలకు, స్వాతంత్ర్యానికి ఉద్దేశించి ఉండాలి. దీని అర్థమేమిటంటే ఒక ఆస్తిని నాశనం చేయడానికి లేదా నిలుపుదల చేయడానికి కలిగించే బెదిరింపు నిర్బంధం కిందికి రాదు. బలప్రయోగం పరిధి విస్తృతమైంది. అందులో ఆస్తి మీద బెదిరింపు కూడా చేరి ఉంటుంది.

### అనుచిత ప్రభావం (Undue Influence)

కింది సందర్భాలలో అనుచిత ప్రభావం వల్ల కాంట్రాక్టు ఏర్పడినదని అంటారు.

ఎ) పార్టీలలో ఒకరికి, మరొకరికి ఇష్టానిష్టాలపై ఆధిక్యతను చెలాయించే పరిస్థితి ఉన్నప్పుడు,

B R A O U

బి) అతను ఆ పరిస్థితిని అనుచిత ప్రయోజనాన్ని పొందడానికి ఇతరుల మీద ఉపయోగించినప్పుడు.

కింద పేర్కొన్న సందర్భాలలో ఇతర్ల ఇష్టానిష్టాలపై ఆదిక్యతను కనబరిచే పద్ధతిలో ఒక వ్యక్తి ఉంటాడని భావించడమైంది.

ఎ) ఒక వ్యక్తికి రెండో వానిపై ప్రత్యక్ష (apparent) లేదా వాస్తవిక (real) అధికారమున్నా లేదా విశ్వాసాశ్రితమైన సంబంధం (fiduciary relation) ఉన్నప్పుడు.

బి) ఒక వ్యక్తి తన వృద్ధాప్యంవల్లగాని, అనారోగ్యంవల్లగాని, మానసిక లేదా భౌతిక దురవస్థవల్లగాని, తాత్కాలికంగాగాని, శాశ్వతంగాగాని, మానసిక వైకల్యం ఉన్నప్పుడు, వానితో ఎవరైనా కాంట్రాక్టు చేసుకొంటే.

ఉదాహరణకు, Y తన ప్రభావంచేత వైద్య సేవలకుగాను X అనే రోగిని ఎక్కువ డబ్బులు చెల్లించమని డిమాండ్ చేస్తాడు. Y అనుచిత ప్రభావాన్ని ప్రయోగించాడు.

అదే విధంగా ఇంబోనోవియా Vs షేర్ ఓమర్ అనే కేసులో వృద్ధురాలైన, పూర్తిగా చదువు రానటువంటి ఒక మలయాళ స్త్రీ తన ఆస్తినంతటినీ, తన ఆస్తులుచూసే మేనల్లునికి బహుమతిగా ఇచ్చింది. అనుచిత ప్రభావంవల్లనే అది జరిగిందని ఆ బహుమతిని రద్దు చేయడమైంది.

కాంట్రాక్టు అనుచిత ప్రభావానికి లోనుకాలేదని నిరూపించుకోవాల్సిన బాధ్యత ఇతర వ్యక్తి ఇష్టానిష్టాలపై ఆధిక్యత చూపే స్థితిలో వున్న పార్టీపై ఉంటుంది.

కింద పేర్కొన్న వ్యక్తుల మధ్య అంతరంగిక సంబంధాలు లేదా ఒకరి మనసుపై మరొకరు ఆధిక్యత చూపెట్టే సంబంధాలు ఉండగలవని భావించవచ్చు. తండ్రి – కొడుకూ, గార్డియన్ – వార్డు, వైద్యుడూ – రోగి మొదలైన వారు; భార్యాభర్తల సంబంధం సాధారణంగా ఒకరిపై మరొకరి ఆదిక్యతకు దారితీయదని భావించవచ్చు.

**అసత్య వర్ణన (Misrepresentation)**

అమాయకంగా గాని, ఉద్దేశపూర్వకంగాగాని, ఒక విషయాన్ని తప్పుగా నివేదిస్తే దానిని అసత్య వర్ణన అంటారు. మూడురకాల అసత్యవర్ణనలున్నాయి.

1. **అవాంఛనీయమైన ధృవీకరణ (Unwarranted Assertions) :** తనకున్న సమాచారం నుంచి ధ్రువీకరించలేని నిజంకాని విషయాన్ని తాను నిజమని నమ్మినా, అట్లాంటి అంశాన్ని ఖచ్చితంగా నిజమని చెప్పలేక ధ్రువపరచడం. ఉదాహరణకు, తన కారు కొనదల్చుకొన్న Y తో X ఇట్లా అంటారు. "నా కారు గ్యాలన్ పెట్రోల్‌తో 30 మైళ్లు నడుస్తుంది" ఇది సత్యమని నమ్మడానికి ఆధారాలు లేకపోయినప్పటికీ, Y నమ్ముతాడు. ఆ తర్వాత కారు గ్యాలన్ పెట్రోలుతో 30 మైళ్లు నడవదని తెలియవస్తుంది. ఇది అసత్యవర్ణన.

2. **కర్తవ్య ఉల్లంఘన (Breach of Duty):** మోసం చేసే ఉద్దేశం లేకుండా ఎదురు పార్టీని దారితప్పించి ప్రతికూల పరిస్థితిలో ఉంచడానికి తాను కర్తవ్య ఉల్లంఘన చేసి, తద్వారా తనకు లాభాన్ని చేకూర్చుకోవడం.

ఉదాహరణకు, ఒక వ్యాపారాన్ని Y కి అమ్మడానికి కాంట్రాక్టు మీద సంతకం పెట్టే ముందు X దాని నెలసరి అమ్మకాలు రూ. 50,000/– అని ఖచ్చితంగా చెపుతాడు. అమ్మకం కాంట్రాక్టు పూర్తికావడానికి సంప్రదింపులు అయిదు మాసాలు జరిగాయి. ఈ కాలంలో నెలకు రూ. 5,000/– ల మేరకు అమ్మకాలు తగ్గిపోయాయి. X ఉద్దేశరహితంగా మౌనంగా ఉన్నాడు. ఇందులో అసత్యవర్ణన ఉన్నట్లు Y కాంట్రాక్టును రద్దుచేసుకోవచ్చునని కోర్టు తీర్పు నిచ్చింది (విత్ Vs ఓప్లెంగాన్).

3. **అమాయకపు పొరపాటు (Innocent Mistake):** పార్టీలలో ఒకరు అమాయకంగా ప్రేరేపించినప్పటికీ వస్తువు యొక్క స్వభావంలోగానీ, నాణ్యతలోగానీ, ఎదురు పార్టీని పొరపాటు చేయడానికి ప్రోత్సహిస్తే అది అసత్యవర్ణన అవుతుంది. ఉదాహరణకు, 500 బస్తాల గోధుమ కొనుగోలు కాంట్రాక్టులో గోధుమ పండించడంలో సల్ఫర్‌ను ఉపయోగించలేదని అమ్మకందారు నివేదించాడు. అయితే 200 ఎకరాలలో 5 ఎకరాల భూమిలో మాత్రం

సల్ఫర్ ఉపయోగించబడింది. అమ్మకందారు అట్లా చెప్పకపోతే, కొనుగోలుదారు కొనుగోలుచేసి వుండేవాడుకాదు. ఇందులో అసత్యవర్ణన ఉంది.

**అసత్యవర్ణన ముఖ్యాంశాలు**

ఎ) నిజాన్ని గురించిన శుద్ధ నమ్మకంతో ఎదిరి పార్టీని స్పష్టంగాగానీ, స్వచ్ఛందంగాగానీ మోసంచేసే ఉద్దేశం లేకుండా అమాయకమైన వ్యక్తీకరణ ఉండాలి.

బి) కాంట్రాక్టుకు చెందిన భౌతిక విషయాలకు సంబంధించే వ్యక్తీకరణ ఉండాలి. కానీ కేవలం అభిప్రాయంగా, వినికిడిగా ఉండరాదు.

సి) చేసిన వ్యక్తీకరణ అసత్యంగానూ, అసత్యమైనదిగానూ ఉండాలి.

**అసత్యవర్ణణ ప్రభావం**

అసత్యవర్ణన జరిగిన పక్షంలో మోసపోయిన వ్యక్తి

I) చెల్లకూడనిదిగా పరిగణిస్తూ కాంట్రాక్టును వెనక్కి తీసుకోవచ్చును.

II) అసత్య వర్ణన జరగకపోతే తాను ఏ పరిస్థితిలో ఉండేవాడో, అదే పరిస్థితిలో తనను ఉంచమని కోరవచ్చు.

**మోసం (Fraud)**

మరో వ్యక్తిని మోసంచేసే ఉద్దేశంతో చేసిన పనులన్నీ మోసం కిందికి వస్తాయి.

(1) ఉద్దేశపూర్వకంగా చేసిన అబద్ధపు ప్రకటన మోసమవుతుంది. చేసిన ప్రకటనలో నిజంపట్ల శుద్ధనమ్మకం లోపించడం అనేది మోసంగా పరిగణించడానికి ముఖ్యాంశం.

(2) ఒక నిజమైన అంశాన్ని అది నిజమని నమ్మి కూడా చెప్పకుండా దాచడం మోసం కిందకు వస్తుంది. ఉదాహరణకు, గుర్రాలతో వ్యాపారంచేసే X అనే వ్యక్తి ఒక ఆడగుర్రాన్ని Y కి అమ్మాడు. ఆ ఆడ గుర్రానికి ఒక గిట్ట చిట్లిందని X కు తెలుసు. కాని దాన్ని కనబడనీయకుండా X చేశాడు. పైగా ఆ గుర్రం మంచి ఆరోగ్యంగా ఉందని X నిర్ధారించాడు. ఆ లోపాన్ని తర్వాత Y కనిపెట్టాడు. X చేసిన దానిలో మోసముంది. Y సమ్మతిని మోసం ద్వారా గ్రహించడం జరిగింది కాబట్టి ఈ అగ్రిమెంట్‌ను Y తిరస్కరించవచ్చు.

అయితే వెల్లడి చేయాల్సిన అవసరం లేనప్పుడు వెల్లడి చేయకపోవడం మోసం కిందికి రాదు. ఉదాహరణకు, X వేలంపాట ద్వారా B కి, ఒక గుర్రాన్ని అమ్ముతాడు. ఆ గుర్రం ఆరోగ్యవంతమైంది కాదని X కు తెలుసు. గుర్రం ఆరోగ్యాన్ని గురించి B కి X ఏమీ చెప్పడు. ఇది మోసం కాదు. ఎందుకంటే ఈ వాస్తవాన్ని B కి తెలియజేయాల్సిన బాధ్యత X కు లేదు. ఇట్లాంటి కేసుల్లో 'కొనుగోలు దారే తెలుసుకోవాలి' అనే సాధారణ న్యాయసూత్రం వర్తిస్తుంది

3) నెరవేర్చే ఉద్దేశం లేని ప్రామిస్ మోసం అనిపించుకుంటుంది. ఉదాహరణకు, డబ్బు చెల్లించే ఉద్దేశం లేకుండా సరుకులు కొనడం.

4) మోసం చేయడానికి ఏదైనా చేసిన ఇతరపని మోసమే అవుతుంది.

5) ఏదైనా పనిచేయడం గాని, మానివేయడం గాని న్యాయసూత్రాల ప్రకారం మోసమని నిర్దుష్టంగా చెప్పబడినప్పుడు అది మోసం కిందికే వస్తుంది. ఉదాహరణకు, ఆస్తుల బదిలీ చట్టం (Transfer of Property Act) సెక్షన్ 55 ప్రకారం స్థిరాస్తుల అమ్మకందారు అట్లావెల్లడి చేయకపోవడం మోసం కిందికే వస్తుంది.

**మోసం ప్రభావం**

మోసంతో కాంట్రాక్టులోకి ఏ వ్యక్తి ప్రేరేపించబడ్డాడో అతనికి ఈ క్రింది పరిహారాలు అందుబాటులో ఉంటాయి.

BRAOU

I. అతను కాంట్రాక్టును వెనిక్కి తీసుకోవచ్చును.

II. ఆ కాంట్రాక్టును నిర్వర్తించమని అడుగుతూ ఒక వేళ ఆ కాంట్రాక్టు సరియైనదే, నిజమైనదే అయితే అతను ఏ పరిస్థితిలో ఉండేవాడో, ఆ పరిస్థితిలో తనను ఉంచమని అడుగుతూ ఏదైనా నష్టం వాటిల్లితే దానిని తిరిగి ఇవ్వమని అడగవచ్చును.

ఉదా : A మోసంతో కూడుకున్న ఉద్దేశంతో తన ఎస్టేట్‌కు ఏ తనఖాలేదని B కి అమ్మటానికి ఒప్పందము కుదుర్చుకుంటాడు. B ఒప్పుకున్న ధరను చెల్లించేముందు చూడగా అది ఎవరికో తాకట్టు పెట్టబడి ఉండెను. అప్పుడు B ఆ కాంట్రాక్టును వెనిక్కి తీసుకోవచ్చును లేదా ఆ తనఖా అప్పును తీర్చమని A ను కోరవచ్చును.

III. మోసపోయిన వ్యక్తి నష్ట పరిహారాలకు దావా వేయవచ్చు.

## మోసంతో కూడిన మౌనం (Silence)

మౌనాన్ని మోసంగా పరిగణించవచ్చునా అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. అందునిమిత్తం కింది అంశాలను అవగాహన చేసుకోవాలి.

కేవలం మౌనంగా ఉండటం మోసం కాదని సాధారణ న్యాయసూత్రం చెబుతుంది. అయితే మాట్లాడాల్సిన బాధ్యత గల వ్యక్తి మౌనంగా వుంటే అది మోసమవుతుంది. ఉదాహరణకు, ఇన్సూరెన్స్ కాంట్రాక్టులో పూర్తి వివరాలను వెల్లడి చేయాల్సిన బాధ్యత ఉంటుంది. అంతేకాకుండా 'మౌనం మాటలకు సమానం' అనే పరిస్థితులలో మౌనంగా ఉండటం మోసం కిందికే వస్తుంది. ఉదాహరణకు, "మీరు అవునంటే, గుర్రం ఆరోగ్యంగా వుందని నేను భావిస్తాను" అని B తో A అంటాడు. B ఏమీ మాట్లాడడు. ఇక్కడ B మౌనం నోటి మాటలతో సమానం. గుర్రం అనారోగ్యంగా వుంటే B మౌనం మోసంతో కూడుకున్నదవుతుంది.

## పొరపాటు (Mistake)

ఏదో ఒక దానికి సంబంధించి తప్పుడు నమ్మకం పొరపాటు కిందికి వస్తుంది. ఒకే విషయాన్ని, ఒకే అర్థంలో (పొరపాటు లేకుండా) పార్టీలు ఒప్పుకుంటేనే అది సక్రమమైన అగ్రిమెంట్ అవుతుంది.

పొరపాటు రెండు రకాలు i) వృత్త విషయకమైన పొరపాటు (Mistake of fact) ii) న్యాయవిషయకమైన పొరపాటు (Mistake of law).

## వృత్త విషయకమైన పొరపాటు

వృత్త విషయకమైన పొరపాటు ప్రేరణతో జరిగిన అగ్రిమెంట్ చెల్లనిదవుతుంది. అయితే కింద పేర్కొన్న రెండు షరతులను పూర్తి చేయాలి.

ఎ) అగ్రిమెంట్‌కు ఉన్న రెండు పార్టీలు పొరపాటు పడి ఉండాలి.

బి) అగ్రిమెంట్‌కు అతిముఖ్యమైన విషయానికి సంబంధించి పొరపాటు జరిగి ఉండాలి.

ఉదాహరణకు, B నుంచి ఓ గుర్రాన్ని కొనడానికి A అంగీకరిస్తాడు. ఆ అంగీకారం జరిగినప్పుడు ఆ గుర్రం చనిపోయి ఉంటుంది. అయితే ఆ విషయం ఇద్దరిలో ఎవరికీ తెలియదు. అగ్రిమెంట్ చెల్లనిదవుతుంది.

## న్యాయవిషయకమైన పొరపాటు

న్యాయవిషయకమైన పొరపాటు మూడురకాలు : i) దేశం సాధారణ న్యాయానికి సంబంధించిన పొరపాటు ii) విదేశీ న్యాయానికి సంబంధించిన పొరపాటు iii) ఆస్తులకు, వస్తువులకు సంబంధించి ఒక పార్టీ యొక్క వ్యక్తిగత హక్కులకు సంబంధించిన పొరపాటు.

B R A O U

i) **దేశం సాధరణ న్యాయానికి సంబంధించిన పొరపాటు :** న్యాయసూత్రాలు తెలియదంటే అది క్షమార్హంకాదు. తన దేశం న్యాయసూత్రాలు ప్రతిఒక్కరూ తెలుసుకొని ఉండాలని భావించడమవుతుంది. మనదేశంలో అమలులో ఉన్న న్యాయసూత్రాల విషయమైన పొరపాటువల్ల కాంట్రాక్టుకు సమ్మతి ఇచ్చినాడన్నంత మాత్రం చేత కాంట్రాక్టు చెల్లిగూడనిదికాదు. ఉదాహరణకు, ఫలనా బాకీ, ఇండియన్ లిమిటేషన్ చట్టం ప్రకారం కాలదోషం పట్టిపోయిందనే తప్పుడు నమ్మకంతో A, B లు కాంట్రాక్టు చేసుకొంటారు. ఆ కాంట్రాక్టు చెల్లిగూడనిది కాదు. అది సక్రమమైన కాంట్రాక్టు.

ii) విదేశీ న్యాయానికి సంబంధించిన పొరపాటు iii) ఆస్తులకు, వస్తువులకు సంబంధించి ఒక పార్టీయొక్క వ్యక్తిగత హక్కులకు సంబంధించిన పొరపాటు అనేవి వృత్త విషయకపొరపాటు వంటివే. ద్విపక్ష అగ్రిమెంట్ (bilateral agreement) లో లాగానే అగ్రిమెంటు చెల్లనిది అవుతుంది. కాంట్రాక్టు యొక్క ఇరుపార్టీలూ పొరపాట్లు చేస్తే ద్విపక్ష పొరపాట్లు ఉత్పన్నమవుతాయి.

కింది వాటిల్లో కూడా పొరపాట్లు దొర్లవచ్చు.

ఏ) ఆస్తిహక్కు మూలం

బి) విషయ వస్తువు నాణ్యత

సి) వస్తువులరాశి

డి) వస్తువు ధర

పొరపాట్లు ఏకపక్ష పొరపాట్లు, ఉభయపక్షపొరపాట్లు అని రెండురకాలు.

## 1.10. న్యాయ సమ్మతమైన ఉద్దేశం, ప్రతిఫలం

అగ్రిమెంట్‌ను సక్రమమైన కాంట్రాక్టుగా చేయడానికి అగ్రిమెంట్ ఉద్దేశం, ప్రతిఫలాలు న్యాయసమ్మతమైనవిగా ఉండాలి.

**న్యాయసమ్మతంకాని ప్రతిఫలము, ఉద్దేశాలు**

కింది పరిస్థితులలో ఉద్దేశం, ప్రతిఫలాలు న్యాయసమ్మతమైనవి కావు.

1) న్యాయసూత్రాలు నిషేధిస్తే, న్యాయసూత్రం నిషేధించినటువంటి ఉద్దేశంగాని, ప్రతిఫలంగాని అగ్రిమెంట్‌లో ఉంటే, అది చెల్లనిదవుతుంది.

2) న్యాయశాస్త్ర సంబంధమైన అంశాలకు విరుద్ధమైన స్వభావంతో అగ్రిమెంట్ ఉంటే అది చెల్లనిది అవుతుంది.

అలెగ్జాండర్ Vs. రేసన్ (Alexander Vs. Rayson) అనే కేసులో P అనే వ్యక్తి R కు సంవత్సరానికి £1,200 లకు తన ఇంటిని అద్దెకిచ్చాడు. మునిసిపల్ పన్నులను తగ్గించడానికి అతను R తో రెండు అగ్రిమెంట్లు చేసుకున్నాడు. ఒక అగ్రిమెంటు ప్రకారం అద్దెను £ 450 లుగా చెప్పాలి. రెండో అగ్రిమెంటు ప్రకారం ఇంటికి సంబంధించిన సౌకర్యాల నిమిత్తం £ 750 లు చెల్లించాలి. £ 750 లు రాబట్టుకోవడానికి R మీద వేసిన దావాలో మునిసిపల్ కార్పోరేషన్‌ను మోసం చేసే తలంపుతో అగ్రిమెంట్ చేసుకోవడమైంది కాబట్టి అది చెల్లదు. ఆ మొత్తాన్ని P రాబట్టుకోలేడు.

(3) మోసంతో కూడుకున్నదైతే, ఆ అగ్రిమెంట్ చెల్లదు.

BRAOU

(4) ఇతరుల ఆస్తికిగానీ, ఇతరులకుగానీ హాని కలిగించేదైతే, ఆ అగ్రిమెంట్ చెల్లదు.

(5) కోర్టు అవినీతికరమైనదిగా పరిగణిస్తే, ఆ అగ్రిమెంట్ చెల్లదు.

ఉదాహరణకు, ఒక వ్యక్తి తనకు తెలిసిన ఇంటిని జూదం ఆడటానికి అద్దెకిస్తే, ఆ అద్దెను రాబట్టుకోలేడు (జూదం ఆడటం న్యాయశాస్త్రరీత్యా నిషిద్ధం).

(6) ప్రభుత్వ విధానానికి విరుద్ధమని కోర్టు భావిస్తే, ఆ అగ్రిమెంట్ చెల్లదు. ఉదాహరణకు, శత్రువుతో వర్తకంచేయడం, ప్రభుత్వ ఉద్యోగాల అమ్మకం, న్యాయవిచారణలో జోక్యం కలుగజేసుకోవడం, విధి నిర్వహణకు విరుద్ధమైన ఆసక్తుల్ని రేకెత్తించే అగ్రిమెంట్లు, వ్యక్తి స్వాతంత్ర్యాన్ని నిరోధించే అగ్రిమెంట్లు, తల్లిదండ్రుల హక్కుల నిరోధక అగ్రిమెంట్లు, వైవాహిక నిరోధక అగ్రిమెంట్లు, వైవాహిక బ్రోకరేజి అగ్రిమెంట్లు ప్రభుత్వ విధానానికి విరుద్ధమైన ఉద్దేశాలుగల అగ్రిమెంట్లు (agreements opposed to public policy)

## 1.11 చెల్లని అగ్రిమెంట్లు (Void Agreements)

పొరపాటు వల్ల గానీ, ప్రతిఫలం లేకపోవడంవల్లగానీ, అనర్హత మొదలైన కారణాలవల్లగానీ అగ్రిమెంట్ చెల్లనిదవుతుంది. కింద పేర్కొన్నవి చెల్లని అగ్రిమెంట్లు.

ఎ) వైవాహిక నిరోధక అగ్రిమెంట్లు (Agreements in restraint of marriage)
బి) వర్తక నిరోధక అగ్రిమెంట్లు (Agreements in restraint of trade)
సి) న్యాయవ్యవహారాల నిరోధక అగ్రిమెంట్లు (Agreements in restriant of legal proceedings)
డి) అనిశ్చితమైన అగ్రిమెంట్లు (Uncertain agreements)
ఇ) జూదపు అగ్రిమెంట్లు
ఎఫ్) అసాధ్యమైన పనులు
జి) అవినీతికరమైన ఒప్పందాలు
హెచ్) ప్రజాపాలసీకి విరుద్ధమైన ఒప్పందాలు.

### ఎ) వైవాహిక నిరోధక అగ్రిమెంట్లు

వైవాహిక నిరోధమంటే పెళ్లి చేసుకొనే వ్యక్తి హక్కుకు ఆంక్షను విధించడం.

### బి) వర్తక నిరోధక అగ్రిమెంట్లు

ఉదాహరణకు, X,Y అనే వారు కలకత్తాలో ఒక ప్రదేశంలో బట్టల వ్యాపారాన్ని చేస్తున్నారు. తన వ్యాపారాన్ని ఆ ప్రదేశంలో Y రూ. 900/- లు చెల్లించినట్లయితే నిలుపుదల చేస్తానని X ప్రామిస్ చేస్తాడు. ఆమొత్తాన్ని X ముందుగానే తన కార్మికులకు చెల్లించాడు. X తన వ్యాపారాన్ని నిలిపి వేశాడు. అయితే Y వాగ్దానం చేసిన సొమ్మును చెల్లించలేదు. రూ. 900/- లు రాబట్టుకోవడానికి X వ్యాజ్యం వేశాడు. ఆ అగ్రిమెంట్ చెల్లనేరదనీ, దాని ఆధారంగా ఏమీ రాబట్టుకోడానికి వీలు లేదని కోర్టు తీర్పు ఇచ్చింది.

### సి) న్యాయవ్యవహారాల నిరోధక అగ్రిమెంట్లు

కాంట్రాక్టువల్ల ఉత్పన్నమయ్యే ఏదైనా హక్కుకు సంబంధించి న్యాయవ్యవహారాల్లో పాల్గొనడానికి వ్యక్తిని నిరోధించే ఏ అగ్రిమెంట్ అయినా చెల్లనిదవుతుంది. ఇది కాంట్రాక్టువల్ల ఉత్పన్నమయ్యే హక్కులకు మాత్రమే వర్తిస్తుంది. ఇది సివిల్ నేరాలకు (civil wrongs) వర్తించదు.

BRAOU

**డి) అనిశ్చితమైన అగ్రిమెంట్లు**

అగ్రిమెంట్ సృష్టించే బాధ్యతలు స్పష్టంగా అవగాహన అయితేనే తప్ప అగ్రిమెంట్‌ను అమలుపరచడానికి వీల్లేదు. ఉదాహరణకు, గటింగ్ Vs లిన్ (Gutting Vs Lynn) అనే కేసులో గుర్రం అదృష్టవంతమైందని నిరూపితమైతే, దాన్ని కొన్న తర్వాత అయిదు పౌండ్లు ఎక్కువ చెల్లిస్తానని L ప్రామిస్ చేస్తాడు. ఆ ప్రామిస్‌ను అమలుపరచడానికి చాల అనిశ్చితంగా వుందనీ, గుర్రం అదృష్టాన్ని నిర్ణయించడం కోర్టులకు సాధ్యపడదని కోర్టు తీర్పు నిచ్చింది.

**ఇ) జూదపు అగ్రిమెంట్లు**

జూదపు అగ్రిమెంట్ అంటే భవిష్యత్తులో జరిగే, జరగకుండ వుండే ఒక అనిశ్చితమైన మౌన సంఘటనపై ఒక వ్యక్తి మరో వ్యక్తికి డబ్బు చెల్లించే ఏర్పాటు. ఉదాహరణకు, ఫలానా రోజున వర్షంవస్తే రూ. 50/- చెల్లిస్తానని Q తో P ఒప్పుకుంటాడు. ఆ రోజు వర్షం పడక పోతే Q రూ. 50/- చెల్లిస్తాడు. ఇది జూదపు కాంట్రాక్టు.

జూదం భావంతో చేసుకొన్న అగ్రిమెంట్ చెల్లదు.

**ఎఫ్) అసాధ్యమైన చర్యలు**

అసాధ్యమైన పనులు చేయడానికి ఏర్పడిన అగ్రిమెంట్ చెల్లదు. ఉదాహరణకు, మంత్ర తంత్రాలద్వారా నిధిని వెలికితీయడానికి B తో A అంగీకరిస్తాడు. ఆ అగ్రిమెంట్ చెల్లదు.

**జి) అవినీతికరమైన ఒప్పందాలు**

ఏదైనా ఒప్పందము ఉద్దేశం అవినీతికరమైనది అయితే అది చట్టవిరుద్ధమే కాక చెల్లకూడనిదవుతుంది.

**హెచ్) ప్రజాపాలసీకి విరుద్ధమైన ఒప్పందాలు**

చట్టము ఏదైనా ఒప్పందాన్ని చట్టవిరుద్ధమని భావిస్తే అది ప్రజాపాలసీకి విరుద్ధమవుతుంది. ప్రజాపాలసీ సూత్రము అంటే ఏ నాగరికుడు కూడ ఇతరులకు హాని, నష్టము కలిగించే పని చేయకపోవడం.

---

## అవగాహన ప్రశ్నలు - 4

---

ఈ కింది అంశాలు న్యాయపరంగా చెల్లుతాయో లేదో తెలియజేయండి.

i) ప్రభుత్వం వారిచే గుర్తింపుపొందిన లాటరీ టికెట్‌ను కొనడం

ii) లిమిటేషన్‌ను కోరకుండా ఉండటానికి అగ్రిమెంట్

iii) లిమిటేషన్ న్యాయంద్వారా అప్పుకు కాలదోషం పడుతుందనే నమ్మకంపై ఏర్పడిన అగ్రిమెంటు

iv) స్వచ్ఛందంగా సహాయం చేసిన వ్యక్తికి ప్రతిఫలం ఇవ్వడానికి జరిగిన మౌఖిక అగ్రిమెంటు.

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

BRAOU

## 1.12 సారాంశం

కాంట్రాక్టులోని షరతులు కాంట్రాక్టు పార్టీలను ఏవి పరిస్థితులలో కాంట్రాక్టుకు బద్ధులను చేస్తాయో తెలిపే న్యాయశాస్త్రాల కోవకు కాంట్రాక్టు చట్టం చెందినది. కాంట్రాక్టు పార్టీలు వారి కాంట్రాక్టు బాధ్యతలను నెరవేర్చడంలో విఫలులైనప్పుడు వారికి న్యాయశాస్త్రంలో లభించే నష్టపరిహారాలకు సంబంధించిన సూత్రాలు, నష్టపరిహారాలు లభించే పరిస్థితులను కాంట్రాక్టు చట్టం లో పొందు పరచడమైనది.

భారత కాంట్రాక్టు చట్టం సెక్షను 2 (4) ప్రకారం చట్టంచే అమలుపరచదగిన ఒప్పందం కాంట్రాక్టు. "కాంట్రాక్టులో రెండు అంశాలు ఉన్నాయి.

i) ఒకే ఒప్పందం

ii) చట్టం ద్వారా దాని అమలు

### కాంట్రాక్టు ఆవశ్యకాలు

i) ఒకే ఒప్పందం ఉండాలి.

ii) తమ మధ్య న్యాయాత్మక సంబంధం ఉండాలనే ఉద్దేశం పార్టీలకు ఉండాలి.

iii) చట్టంలోని రూల్సు ననుసరించి పార్టీలకు ఒప్పందం చేసుకొనే అర్హత ఉండాలి.

iv) ఒప్పందం లో రెండు వైపులనుంచీ ప్రతిఫలం వుండేటట్లు చూడాలి.

v) పార్టీల మధ్య స్వేచ్ఛాపూరితమైన, స్వచ్ఛమైన సమ్మతి ఉండాలి.

vi) ఒప్పందం ఉద్దేశం న్యాయసమ్మతమైనదిగా ఉండాలి.

vii) ఒప్పందాలు అమలు పరచేటట్లుగా ఉండాలి.

viii) ఆ ఒప్పందాలు చెల్లవు అని బహిర్గతంగా స్పష్టపరిచి ఉండకూడదు.

కాంట్రాకుల్టను ఈ క్రింది విధంగా వర్గీకరించవచ్చును.(i) క్రమబద్ధమైనవి. (ii) చెల్లనివి (iii) చెల్లగూడనివి (iv) అమలు పరచలేనివి (v) చట్టవిరుద్ధమైనవి (vi) అమలు జరిపినవి (vii) అమలు జరపవలసినవి (viii) విస్పష్టమైనవి (ix) ప్రచ్ఛన్నమైనవి (x) క్వాసీకాంట్రాక్టులు.

B R A O U

## 1.13 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. అన్నీ కాంట్రాక్టులే.

2. కాంట్రాక్టు ఏర్పడలేదు. కాంట్రాక్టు ఏర్పడని కారణంగా A, B లకు ఒకరిమీద ఒకరికి ఎటువంటి హక్కులూ లేవు.

3. Y గెలవడు. మైనరుకు ప్రయోజనమైన కాంట్రాక్టును అతను అమలు పరచవచ్చును.

4. i) జూదపు అగ్రిమెంటు కాబట్టి చెల్లదు.

   ii) లిమిటేషన్ చట్టం అంశాలకు భిన్నం కాబట్టి చెల్లదు.

   iii) న్యాయశాస్త్రపు అజ్ఞానం ఒక సాకు కాదు కాబట్టి చెల్లుతుంది.

   iv) ప్రతిఫలానికి సంబంధించి సెక్షను 25 (2) ప్రకారం న్యాయసమ్మతమైనదే.

## 1.14 మాదిరి పరీక్షా ప్రశ్నలు

A. ఈ క్రింది వాటికి 15 పంక్తులలో జవాబులు వ్రాయండి.

1. ప్రతిపాదన అనే పదాన్ని నిర్వచించండి. సక్రమమైన ప్రతిపాదనకు సంబంధించి న్యాయ సూత్రాలను వివరించండి.
2. 'స్వీకృతి' అంటే ఏమిటి ? సక్రమమైన స్వీకృతి ముఖ్యాంశాలేమిటి ?
3. 'ప్రతిఫలానికి పార్టీకాని వ్యక్తి దావా వేయవచ్చు. కాని కాంట్రాక్టుకు పార్టీకాని వ్యక్తి దావా వేయడానికి వీల్లేదు ' వివరించండి.
4. B గురించి A అనే బాలుడు అప్పుపుచ్చుకున్నాడు. ఆ డబ్బులు చెల్లించమని A ని అడగవచ్చునా?
5. తాను C ని పెళ్ళి చేసుకోనని B తో A ఒప్పుకొంటాడు. అది సక్రమమేనా ?
6. తాను B ని మాత్రమే పెళ్ళి చేసుకొంటానని A ఒప్పుకుంటుంది. ఇది సక్రమమైన వైవాహిక కాంట్రాక్టేనా?
7. గుర్రం మంచిది కాదని తెలిసి B కి A గుర్రాన్ని అమ్ముతాడు. గుర్రం స్వభావాన్ని గురించి, A, B తో వెల్లడించడు. ఆ అమ్మకం సక్రమమైనదేనా ?
8. M అనే చత్వారంగల వృద్ధుడు, గ్యారంటీ అనే ఉద్దేశంతో రూ. 3000/- లకు ఒక బిల్లును ఎండార్స్ చేశారు. ఆ మొత్తం చెల్లించే బాధ్యత M పైన వుందా.
9. తన భార్య B బ్రతికుండగా, ఆమె చనిపోయిన పక్షంలో C ని పెళ్ళి చేసుకొంటానని A ప్రామిస్ చేస్తాడు. ఆ తర్వాత B చనిపోయింది. అయితే C ని చేసుకోవడానికి A నిరాకరిస్తాడు. వాగ్దాన భంగానికి నష్ట పరిహారానికి గాను A పై C దావా వేసింది. నిర్ణయించండి.

B. ఈ క్రింది వాటికి 30 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.

10. న్యాయరీత్యా అమలుపరచ దగిన అగ్రిమెంటు కాంట్రాక్టు అవుతుంది. సక్రమమైన కాంట్రాక్టు నిర్వచనాన్ని తెలియజేసి దాన్ని ముఖ్యాంశాలను వివరించండి.
11. "అన్ని కాంట్రాక్టులు అగ్రిమెంట్లే, అయితే అన్ని అగ్రిమెంట్లు మాత్రం కాంట్రాక్టులు కావు" కాంట్రాక్టు ముఖ్యాంశాలను విశదీకరిస్తూ, పైన పేర్కొన్న దాన్ని చర్చించండి.
12. మైనర్లు చేసుకొన్న కాంట్రాక్టులు సక్రమమైనవేనా ? సముచితమైన ఉదాహరణలు ఇస్తూ చర్చించండి.
13. 'అసత్యవర్ణన' ను నిర్వచించండి. కాంట్రాక్టుల సక్రమత్వంపై దాని ప్రభావమేమిటి? దానికి, మోసానికి గల వ్యత్యాసమేమిటి ?
14. కాంట్రాక్టులపై పొరపాటు ప్రభావానికి సంబంధించిన న్యాయాంశాలను చర్చించండి.
15. కాంట్రాక్టు చట్టం కింద ఏయే కేసుల్లో అగ్రిమెంట్లు ఉద్దేశం, ప్రతిఫలాలు చట్ట విరుద్ధమని తెల్పడమైనది? ఉదాహరణలతో వ్రాయండి.

BRAOU

## 1.15. సిఫార్సు చేసిన పుస్తకాలు


1. Mulla, D.P. The Indian Contract Act 1872 N.M. Tripathi PST LTD, Bombay, 1958.
2. Bhar B.K. A Hand Book of Industrial and commercial Law. Academic Publishers, Calcutta, 1972.
3. Shukla M.C. A Mannual of Mercantile Law. S. Chand & Co. New Delhi, 1974.


## 1.16. పదకోశం

1. **ఒప్పందం :** పరస్పర పార్టీలకు ప్రతిఫలంగా చేసిన ప్రతి వాగ్దానం ప్రతి వాగ్దానాల సమూహాల ఒకే ఒప్పందం.
2. **ప్రతిపాదన :** ఇంకొక పార్టీతో చట్టపరమైన ఒప్పందాన్ని చేసుకోవడానికి ఒకే పార్టీ ప్రతిపాదన చేయడం.
3. **అంగీకారం :** ప్రతిపాదనలోని షరతులకు ప్రతిపాదన చేసిన వ్యక్తి తెలిపే దృఢ నిశ్చయం.
4. **సమ్మతి :** ఒప్పందానికి పార్టీల మనస్సాక్షి, ఉద్దేశాల సమూహం.

BRAOU

# భాగం – 2 : కాంట్రాక్టు నెరవేర్చడం – విమోచన

## విషయక్రమం

2.0 ఉద్దేశాలు
2.1 పరిచయం
2.2 కాంట్రాక్టులు నెరవేర్చడం
2.2.1 నెరవేర్చడాన్ని ఎవరు డిమాండు చేయాలి ?
2.2.2 కాంట్రాక్టు నెరవేర్చడానికి సంబంధించిన వ్యక్తులు
2.2.3 పరస్పర వాగ్దానాలు
2.2.4 నెరవేర్చే సమయం, ప్రదేశం
2.2.5 చెల్లింపుల పంపిణీ
2.3 కాంట్రాక్టుల విమోచన విధులు
2.4 కాంట్రాక్టు భంగానికి నష్టపరిహారాలు
2.5 సారాంశం
2.6 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
2.7 మాదిరిపరీక్షా ప్రశ్నలు
2.8 సిఫారసు చేసిన పుస్తకాలు
2.9 పదకోశం

## 2.0 ఉద్దేశాలు

ఇండియన్ కాంట్రాక్టు చట్టంలోని కాంట్రాక్టులు నెరవేర్చడం, విమోచనలకు సంబంధించిన విషయాలు ఈ భాగంలో చెప్పడం జరిగింది.

ఈ భాగం కింది విషయాలను అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది.

- కాంట్రాక్టులు నెరవేర్చడం
- పరస్పర వాగ్దానాలు
- చెల్లింపుల పంపిణీ
- కాంట్రాక్టుల విమోచన

BRAOU

## 2.1 పరిచయం

కాంట్రాక్టు పార్టీలు తమ తమ బాధ్యతలను నెరవేర్చినట్లయితే కాంట్రాక్టు నెరవెర్చడం సాధ్యమవుతుంది. పార్టీలు తమ వాగ్దానాలను అమలు చేయడం గాని లేదా అమలు ప్రతిపాదించడంగాని చేయడం వారి చట్టపరమైన బాధ్యత. సెక్షన్ 37 ప్రకారం పార్టీలు తప్పనిసరిగా తమ వాగ్దానాలను అమలు చేయడం గాని లేదా అమలును ప్రతిపాదించడం గాని చేయాలి. అటువంటి అమలును వదిలి వేయడం గాని, లేదా పట్టించుకోకుండా ఉండడం గాని చట్టం ప్రకారం చేయవచ్చు.

## 2.2 కాంట్రాక్టులు నెరవేర్చడం

కాంట్రాక్టు అమలుకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన విషయాలను మనం ఇపుడు పరిశీలిద్దాం.

### 2.2.1 నెరవేర్చమని ఎవరు డిమాండ్ చేయాలి ?

కాంట్రాక్టు కింద వాగ్దానాన్ని నెరవేర్చమని ప్రామిసీ ఒక్కరే డిమాండ్ చేయవచ్చు. ఉదాహరణకు, A తన భూమిని B కి తాకట్టు పెట్టాడు. అట్లా పెట్టడానికి కొంతమేరకు ప్రతిఫలం C కి A ఇవ్వాల్సిన బాకీని తీరుస్తాననే వాగ్దానం B చేయడం C కి A చెల్లించలేదు. కాంట్రాక్టుకు C పార్టీ కాదనీ, ఆ బాకీ చెల్లింపునకు B మీద దావా తీసుకురాలేడనీ కోర్టు తీర్పు నిచ్చింది (బాబూరామ్ Vs. ధన్‌సింగ్). అయితే ప్రామిసీలు మరణించిన సందర్భాలలో వారి న్యాయాత్మక ప్రతినిధులు (legal representatives) కాంట్రాక్టు బాధ్యతల్ని నెరవేర్చడానికి ప్రామిసర్ల మీద చర్యతీసుకోవచ్చు. ఉదాహరణకు, తాను C కి రూ.1,000/- చెల్లిస్తానని B కి A వాగ్దానం చేస్తాడు. కాంట్రాక్టు బాధ్యతల్ని నెరవేర్చమని డిమాండ్ చేయాల్సింది B గానీ, C కాదు. C కి A డబ్బు చెల్లించకపోతే, A మీద C చర్య ఏమీ తీసుకోలేడు. B మాత్రమే A పైన చర్య తీసుకోవాలి. B చనిపోయాక, B న్యాయాత్మక ప్రతినిధులు A మీద వాగ్దానాన్ని అమలు జరపడానికి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

### 2.2.2 కాంట్రాక్టు నెరవేర్చడానికి సంబంధించిన వ్యక్తులు

ఈ కింది వ్యక్తులు కాంట్రాక్టును నెరవేర్చవచ్చును.

**1. ప్రామిసర్ :**

వైయుక్తికమైన నైపుణ్యాలు, అభిరుచులు, గొప్పలు కాంట్రాక్టులో ఇమిడి ఉన్నప్పుడు ప్రామిసర్ తనకు తానుగానే కాంట్రాక్టు బాధ్యతల్ని నెరవేర్చాల్సి ఉంటుంది. ఉదాహరణకు, ఒక బొమ్మకు పెయింటింగ్ వేయాల్సిన కాంట్రాక్టు; ఏజెన్సీ లేదా సేవలు అందించే కాంట్రాక్టు.

**2. ప్రామిసర్‌గానీ, అతని ఏజెంట్‌గానీ :**

వైయుక్తికం కాని స్వభావంగల కాంట్రాక్టులను ప్రామిసర్‌గానీ, అతని ఏజెంట్‌గానీ నెరవేర్చవచ్చు. ఉదాహరణకు, A, B కి కొంత డబ్బు చెల్లిస్తానని వాగ్దానం చేస్తాడు. ఈ వాగ్దానాన్ని A సొంతంగా డబ్బు చెల్లించడం ద్వారా నెరవేర్చవచ్చు; లేదా మరెవరిచేతనైనా డబ్బు B కి అందేటట్లు చేయవచ్చు.

**3. న్యాయాత్మక ప్రతినిధులవల్ల :**

ప్రామిసీ చనిపోయినప్పుడు, బాధ్యతల్ని నెరవేర్చే బరువు అతని న్యాయాత్మక ప్రతినిధులపైన పడుతుంది. ఉదాహరణకు, B కి ఫలానా రోజున రూ. 1,000/- చెల్లింపుపై సరుకుల్ని డెలివరీ చేస్తానని A ప్రామిస్ చేస్తాడు. ఆ రోజుకు ముందు A చనిపోతాడు. B కి A ప్రతినిధులు సరుకుల్ని డెలివరీ చేయాల్సి ఉంటుంది. B రూ1000/- లను A ప్రతినిధులకు చెల్లించాల్సి ఉంటుంది.

అయితే వైయుక్తిక నైపుణ్యాలు గల కాంట్రాక్టుల విషయంలో, చనిపోయిన ప్రామిసర్ వారసులుగానీ, న్యాయాత్మక ప్రతినిధులు గానీ కాంట్రాక్టు బాధ్యతల్ని నెరవేర్చనక్కర్లేదు. ఉదాహరణకు B కి ఒక బొమ్మకు ఫలానా రోజున సొమ్ముకు పెయింట్ వేసి యిస్తానని A వాగ్దానం చేస్తాడు. ఆ రోజుకు ముందుగా A చనిపోతాడు. ఈ కాంట్రాక్టును B గానీ, A ప్రతినిధులుగానీ అమలు జరుపలేరు.

**4. మూడో వ్యక్తి చేత :**

వాగ్దానం బాధ్యతల్ని మూడో వ్యక్తి నెరవేర్చడానికి ప్రామిసీ అంగీకరిస్తే, అతను తర్వాత ప్రామిసర్ మీద వ్యాజ్యం ద్వారా అమలుపరచడానికి వీల్లేదు. లాలాకపూర్ చంద్ vs నవాబ్ అసంబా అనే కేసులో తన క్లెయిమ్‌కు పూర్తి సంతృప్తిగా ప్రామిసీ మూడో పార్టీ నుంచి తక్కువ సొమ్ము స్వీకరించడానికి అంగీకరిస్తే, ప్రామిసర్ మీద వ్యాజ్యం వేసేహక్కు ప్రామిసీకి లేదని కోర్టు తీర్పు చెప్పింది.

BRAOU

### 5. జాయింట్ ప్రామిస్ బాధ్యతల్ని నెరవేర్చడం :

ఇందులో ఇద్దరూ లేదా అంతకంటె ఎక్కువ మంది ఒకరూ, లేదా అంతకంటె ఎక్కువమందితో జాయింట్ అగ్రిమెంట్‌లో ప్రవేశించవచ్చు. ఉదాహరణకు A, B లు రూ. 1,000/- లకు C, D లకు జాయింట్‌గా చెల్లించడానికి ప్రామిస్ చేస్తారు. సమిష్టి హక్కులు (joint rights), సమిష్టి బాధ్యతల్ని (joint liabilities) గురించి సెక్షన్ 42 నుంచి 44 వరకూ పేర్కొనడం జరిగింది. జాయింట్ ప్రామిస్‌కింద సంక్రమించే ప్రయోజనాల, బాధ్యతలపరంగా ఇంగ్లీషు న్యాయ శాస్త్రాంశాలకూ, భారతీయ న్యాయశాస్త్రాంశాలకు తేడా ఉంది. ఇండియన్ కాంట్రాక్టు చట్టంకింద, జాయింట్ ప్రామిసరీ చనిపోయాక; మొత్తం బాధ్యతంతా జీవించి వున్న జాయింట్ ప్రామిసర్లపైన పడదు. అయితే ఈ చట్టం చనిపోయిన ప్రామిసర్ లేదా ప్రామిసర్ల న్యాయాత్మక ప్రతినిధులు ( చనిపోయినవారు వదిలివెళ్ళిన ఆస్తుల మేరకు) జీవించి వున్న వారితో సమానంగా బాధ్యులవుతారు. సెక్షన్ 45 ప్రకారం, ఒక వ్యక్తి కొంతమంది వ్యక్తులకు సమిష్టిగా (jointly) వాగ్దానం చేసినప్పుడు, అందరూ బ్రతికి ఉన్నంతకాలమూ అందరి ప్రామిసీలపైనా వాగ్దానాన్ని నెరవేర్చమని అడిగే హక్కు సమిష్టిగా ఉంటుంది. ప్రామిసీలలో ఒకరు చనిపోయినప్పుడు, జీవించివున్న ప్రామిసీలతో పాటు వాగ్దానాన్ని నెరవేర్చమని అడిగే హక్కు న్యాయాత్మక ప్రతినిధులకు ఉంటుంది. ప్రామిసీలందరూ చనిపోయినప్పుడు, వాగ్దానాన్ని నెరవేర్చమని అడిగే హక్కు న్యాయాత్మక ప్రతినిధులందరికీ సమిష్టిగా ఉంటుంది.

ఉదాహరణకు, B, Cలు రూ.1,000/-లు అప్పుగా ఇవ్వడం వల్ల, A నిర్దిష్ట తేదీన B, Cలకు వడ్డీతో సహా ఆ మొత్తాన్ని చెల్లిస్తానని వాగ్దానం చేస్తాడు. B చనిపోతాడు. వాగ్దానాన్ని నెరవేర్చమని అడిగేహక్కు Cతో పాటు సమిష్టిగా B యొక్క న్యాయాత్మక ప్రతినిధులకుంటుంది. C చనిపోయాక B, Cల న్యాయాత్మక ప్రతినిధులకు సమిష్టిగా ఆ హక్కు ఉంటుంది.

### 2.2.3 *పరస్పర వాగ్దానాలు (Reciprocal Promises)*

రెండు పార్టీలు పరస్పర వాగ్దానాలు చేసుకొంటే, దాన్ని పరస్పర ప్రామిస్‌లు అంటారు. అట్లాంటి కాంట్రాక్టు ప్రామిస్‌ల ఎక్స్‌ఛేంజ్ వంటిది. ఇండియన్ కాంట్రాక్టు చట్టం సెక్షన్లు 51 నుంచి 54, 57, 58లు పరస్పర వాగ్దానాల బాధ్యతలను నెరవేర్చడానికి సంబంధించిన సూత్రాలు వివరిస్తాయి.

#### 1. ఒకదానిపై మరొకటి ఆధారపడని స్వతంత్రమైన పరస్పర వాగ్దానాలు (mutual and independent Promises)

ప్రతి పార్టీ తన ప్రామిస్‌ను స్వతంత్రంగా, ఇతరపార్టీ బాధ్యతలను నెరవేర్చడానికి, అంగీకారానికి ప్రసక్తిలేకుండా నెరవేర్చవలసి ఉంటుందో, అట్లాంటి వాగ్దానాలను స్వతంత్రమైనవనీ, పరస్పరమైనవనీ అంటారు. అట్లాంటి వాగ్దానాలను గురించి చట్టంలో ప్రసక్తి లేదు.

ఉదాహరణకు, బ్రహ్మస్వరూప్ vs దివాన్‌చంద్ అనే కేసులో మధ్యవర్తిత్వపు అవార్డు వల్ల Dకి B రూ.2,000/-లను చెల్లించాలి; 200 సాధారణ వాటాలను D, B కి బదిలీచేయాలి పక్షం రోజుల్లో చెల్లించకపోతే, దానిమీద వడ్డీ చెల్లించాలి. ఇక్కడ వాటాలు బదిలీచేసే D యొక్క బాధ్యత, చెల్లిస్తాననే B ప్రామిస్ రెండూ స్వతంత్రమైనవే.

అట్లాంటి వాగ్దానాలలో ఏదైనా ఒక పార్టీ భంగంకలిగిస్తే, నష్టపరిహారం నిమిత్తం ఎదురు పార్టీ దావా వేయవచ్చు. అంతేగానీ అవతల పార్టీ నెరవేర్చలేదనే సాకుతో తాను కూడా నెరవేర్చడంలేదని చెప్పడానికి వీల్లేదు. ఉదాహరణకు, Bకి మార్చి 15వ తేదీకి కొన్ని వస్తువులను సప్లయ్ చేయడానికి A అంగీకరిస్తాడు. ఆ వస్తువుల ధరను అడ్వాన్సుగా ఫిబ్రవరి 15వ తేదీకి చెల్లించడానికి B వాగ్దానం చేస్తాడు. ఒక వేళ చెల్లించలేకపోతే, అదే తేదీ నుంచి చెల్లించే వరకు సంవత్సరానికి 12 శాతం రేటు చొప్పున వడ్డీ చెల్లిస్తానని ఒప్పుకొంటాడు. B డబ్బు చెల్లించకపోతే, 15 మార్చిన వస్తువులు డెలివరీ చేయనని A తిరస్కరించడానికి వీలేదు. అతను చేయాల్సినదల్లా B మీద దావావేసి, డబ్బునూ, నష్టపరిహారాలను రాబట్టుకోవడం.

#### 2. ఏకకాలిక, పరస్పరమైనవి (Mutual and Concurrent)

రెండు వాగ్దానాలు ఒకే సమయంలో నెరవేర్చవలసినప్పుడు, అవి ఏకకాలికమైనవి, పరస్పరమైనవి.

BRAOU

ఉదాహరణకు Bకి కొన్ని వస్తువులను అమ్మడానికి A ఒప్పుకొంటాడు. వస్తువుల డెలివరీ మీద ధర చెల్లించాల్సి ఉంటుంది. ఆ వాగ్దానాలు ఏక కాలికమైనవీ, పరస్పరమైనవి.

ఒక కాంట్రాక్టులో ఏకకాలంలో వారి వారి బాధ్యతలను నిర్వర్తించవల్సిన పరస్పర వాగ్దానాలుంటే, ఏ ప్రామిసర్ అయినా తన వాగ్దానం అతని బాధ్యతను నిర్వర్తించడానికి సంసిద్ధుడుగా లేకపోతే, తన వాగ్దానాన్ని తాను కూడా నెరవేర్చనక్కర్లేదు.

ఉదాహరణకు, A, Bలు కాంట్రాక్టులో ప్రవేశిస్తారు. దాని ప్రకారం A వస్తువులను డెలివరీ చేయాలి. అప్పుడు B ధర చెల్లించాలి. డెలివరీ చేసినప్పుడు B డబ్బు చెల్లించడానికి సంసిద్ధుడుగా లేకపోతే, A వస్తువులను డెలివరీ చేయనక్కర్లేదు. A వస్తువులను డెలివరీ చేయడానికి సంసిద్ధంగా లేకపోతే B డబ్బు చెల్లించనక్కర్లేదు.

**3. ఒకదానిపై ఇంకొకటి ఆధారపడని, పరస్పర కాంట్రాక్టులు (Mutual and dependent)**

వాగ్దానాన్ని ఒక పార్టీ నిర్వర్తించడమనేది మరో పార్టీ ముందుగా వాగ్దానాన్ని నిర్వర్తించడంపై, ఆధారపడి వుంటే, ఆ వాగ్దానాలు ఒకదానిపై ఇంకొకటి ఆధారపడనివి, పరస్పరమైనవి. ఉదాహరణకు, B కోసం ఒక గృహాన్ని నిర్మించడానికి A ఒప్పుకొంటాడు. గృహ నిర్మాణానికి అవసరమైన మెటీరియల్‌ను సప్లయ్ చేయడానికి B అంగీకరిస్తాడు. ఈ వాగ్దానాలు స్వతంత్రమైనవి, పరస్పరమైనవి.

అట్లాంటి కేసుల్లో, మొదటగా ప్రామిస్‌ను నెరవేర్చాల్సిన పార్టీ నెరవేర్చడంలో విఫలమైతే, ఆ ప్రామిసర్ పరస్పర ప్రామిస్‌ను నెరవేర్చాలని క్లెయిమ్ చేయడానికి వీల్లేదు. అంతేకాకుండా కాంట్రాక్టు బాధ్యతల్ని నెరవేర్చక పోవడం వల్ల ఎదురుపార్టీకి ఏమైనా నష్టం సంభవిస్తే, ఆ నష్టానికి పరిహారాన్ని చెల్లించాల్సి ఉంటుంది. ఉదాహరణకు, Bకి 100 బేళ్ల సరుకును అమ్ముతానని, తరువాత రోజున డెలివరీ చేస్తానని A వాగ్దానం చేస్తాడు. ఒక నెల రోజుల లోపల డబ్బు చెల్లిస్తానని B వాగ్దానం చేస్తాడు. తన వాగ్దానం ప్రకారం A సరుకుల్ని డెలివరీ చేయడు. B తాను చెల్లిస్తాననే వాగ్దానాన్ని నెరవేర్చనక్కర్లేదు. A నష్టపరిహారాన్ని చెల్లించాలి.

పరస్పర వాగ్దానాలు స్వతంత్రమైనవా, అస్వతంత్రమైనవా, ఏకకాలికమైనవా అనే విషయం అగ్రిమెంట్ చేసుకొన్న పార్టీల ఉద్దేశంపై ఆధారపడి ఉంటుంది. సాంకేతిక వ్యక్తీకరణలను కోర్టు పరిగణనలోకి తీసుకోదు. కాంట్రాక్టు సారాంశాన్నే పరిగణనలోకి తీసుకొంటుంది.

పరస్పర వాగ్దానాల విషయంలో, ఒక పార్టీ ఎదురుపార్టీ బాధ్యత నిర్వర్తించకుండా అడ్డు తగిలితే, అట్లా నివారించబడడం వల్ల ఆ పార్టీ ఏదైనా నష్టానికి గురైతే ఆ నివారించిన పార్టీ నుంచి నష్టపరిహారం కోరవచ్చు. ఉదాహరణకు, A, B లు కాంట్రాక్టు చేసి ఉంటారు. దాని ప్రకారం B పనిచేయాలి. అయితే అతను పనిచేయడానికి A అడ్డుతగులుతాడు. ఆ కాంట్రాక్టు B ఇష్టప్రకారం చెల్లగూడనిదవుతుంది. అతను కాంట్రాక్టు రద్దు చేసుకోదలిస్తే, ఆ కాంట్రాక్టును నెరవేర్చకపోవడం వల్ల సంభవించిన నష్టాన్ని A నుంచి రాబట్టుకోవచ్చు.

BRAOU

---

## అవగాహన ప్రశ్న – 1

---

P అనే వ్యక్తి Qకు 100 క్వింటాల బియ్యంను అమ్మి ఒకరోజు తర్వాత పంపిస్తానని వాగ్దానం చేస్తాడు. ఆ బియ్యాన్ని కొన్నందుకు చెల్లించాల్సిన మొత్తాన్ని నెల రోజులలోపు చెల్లిస్తానని Q చెబుతాడు. వాగ్దానం ప్రకారం P బియ్యాన్ని పంపలేదు. Q కు తన వాగ్దానాన్ని నెరవేర్చవలసిన ఆవశ్యకత ఉందా ?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

### 2.2.4 కాంట్రాక్టు బాధ్యతల్ని నెరవేర్చే స్థలం, కాలం

కాంట్రాక్టు బాధ్యతలు నెరవేర్చే కాలాన్ని నిర్ణయించకపోతే ఆ బాధ్యతల్ని సముచితమైన కాలంలో నెరవేర్చాలి. అయితే ప్రామిసీ అడగకుండానే ప్రామిసర్ తన బాధ్యతను కాంట్రాక్టు ప్రకారం ఒక నిర్ణీతమైన రోజున చేయాల్సి ఉంటే, ప్రామిసర్ ఆ రోజున ఆ బాధ్యతను ఎక్కడ నిర్వర్తించాలో అక్కడ సాధారణంగా వ్యాపారం జరిగే సమయంలో నిర్వర్తించవచ్చు. ఉదాహరణకు B గోదాం వద్ద జనవరి 1వ తేదీన సరుకుల్ని డెలివరీ చేయడానికి A వాగ్దానం చేస్తాడు. అదే రోజున B గోదాముకు A వస్తువుల్ని తీసుకొస్తాడు. అయితే మామూలుగా మూసివేసే వేళల తర్వాత తీసుకొస్తాడు. అయితే వాటిని స్వీకరించడం జరగదు. ఐనా A తన వాగ్దానాన్ని నెరవేర్చినట్లే అవుతుంది.

ప్రామిసర్ తన బాధ్యతను ప్రామిసీ అడిగినప్పుడు చేయవలసి ఉండి, దానిని నెరవేర్చడానికి ఒక రోజు నిర్ణయించుకొన్నప్పుడు, ఆ నిర్ణయించిన రోజున సాధారణంగా వ్యాపారం జరిగే కాలంలో, యుక్తమైన స్థలంలో నెరవేర్చమని ప్రామిసీ అడిగే సందర్భాలు కూడా ఉంటాయి. అయితే ప్రామిసరీ అడగకుండానే ప్రామిసర్ తన బాధ్యత తానై నెరవేర్చవలసి ఉండి, ఎక్కడ నెరవేర్చాలో కాంట్రాక్టులో లేనప్పుడు, ప్రామిసీని ప్రామిసర్ ఎక్కడ నెరవేర్చుకుంటాడో అడిగి, అక్కడ నెరవేర్చాలి. ఉదాహరణకు, వెయ్యి కిలోల జనపనారను నిర్ణీతమైన తేదీన డెలివరీ చేస్తానని, B కి A ప్రామిస్ చేస్తాడు. ఆ వస్తువులను ఫలానా స్థలంలో డెలివరీ చేస్తానని B కి A చెప్పాల్సి; ఆ స్థలంలో డెలివరీ చేయాలి.

### కాంట్రాక్టులో నిర్ణయించిన కాలం కాంట్రాక్టుకు ప్రధానం

కాంట్రాక్టులో నిర్ణయించిన కాలం కాంట్రాక్టుకు ప్రధానమయ్యే సందర్భాలు ఉండవచ్చు. నిర్ణీతమైన కాలంలో తన ప్రామిస్‌ను నెరవేర్చడంలో ఏ పార్టీ అయినా విఫలమయితే, ఎదురు పార్టీ ఇష్టానిష్టాలపై కాంట్రాక్టు చెల్లగూడనిదవుతుంది. అయితే కొంతకాలానికి లేదా కొంత కాలం ముందు ఫలానాది చేస్తానని కేవలం వాగ్దానం చేయడం కాంట్రాక్టుకు ప్రధానమైన కాలం కాకపోవచ్చు.

కాంట్రాక్టు అమలుకు సంబంధించి కాలం, స్థలాల్లో కింద పేర్కొన్న సూత్రాలు అన్వయిస్తాయి :

1. ప్రామిసీ అడగకుండానే ప్రామిసర్ తన బాధ్యత నెరవేర్చవలసి ఉండి. కాంట్రాక్టుకు కాల నియమం లేనప్పుడు ఆ ప్రామిసర్ యుక్తమైన కాలంలో కాంట్రాక్టు బాధ్యత నెరవేర్చాలి.

2. ప్రామిసీతో నిమిత్తంలేకుండానే ప్రామిసర్ తన బాధ్యతను నెరవేర్చడానికి స్వీకరించి ఉంటే, ప్రామిసర్ ఆ రోజున ఆ బాధ్యతను ఎక్కడ నిర్వర్తించాలో అక్కడ సాధారణంగా వ్యాపారం జరిగే వేళలో నిర్వర్తించవలసి ఉంటుంది. ఉదాహరణకు, B గోదాం దగ్గర జనవరి 1వ తేదీన సరుకుల్ని డెలివరీ చేయడానికి A వాగ్దానం చేస్తాడు. అదే రోజున B గోదాంకు A వస్తువుల్ని మామూలుగా మూసివేసే వేళ తర్వాత తీసుకొస్తాడు. అయితే వాటిని స్వీకరించడం జరగదు. A తన వాగ్దానం నెరవేర్చినట్లే అవుతుంది.

3. ప్రామిసీతో నిమిత్తం లేకుండా ప్రామిసర్ తన బాధ్యతను నెరవేర్చడానికి పూనుకోనప్పుడు, బాధ్యతను యుక్తమైన స్థలంలో, మామూలుగా వ్యాపారం జరిగే కాలంలో నెరవేర్చమని అడిగే విధి ప్రామిసీపై ఉంటుంది.

4. ప్రామిసీ అడగకుండానే ప్రామిసర్ తన బాధ్యతను తానై నెరవేర్చాల్సి ఉన్న సందర్భాలు కొన్ని ఉండవచ్చు. ఆ బాధ్యతను ఎక్కడ నెరవేర్చాలో కాంట్రాక్టులో లేనప్పుడు, ఎక్కడ నెరవేర్చుకుంటాడో ప్రామిసీని ప్రామిసర్ అడిగి, అక్కడే నెరవేర్చాలి. ఉదాహరణకు, వెయ్యి కిలోల జనపనారను నిర్ణీతమైన తేదీన డెలివరీ చేస్తానని B కి A వాగ్దానం చేస్తాడు. ఆ సరుకును ఫలానా స్థలంలో డెలివరీ చేస్తానని B కి A చెప్పాలి. ఆ స్థలంలో డెలివరీ చేయాలి.

5. సర్వసాధారణంగా ఏ ప్రామిస్‌నైనా ఏ పద్ధతిలోనైనా, లేదా ఏ సమయంలోనైనా ప్రామిసీ నిర్ణయించినట్లు చేయవచ్చు. ఉదాహరణకు B కి A రూ. 1,000/- బాకీ ఉన్నాడు. ఆ సొమ్మును C కి (B యొక్క బాంకర్) చెల్లించమని B కోరతాడు. A కు బ్యాంకులో ఖాతా ఉంది. తన ఖాతానుంచి ఆ మొత్తాన్ని B ఖాతాకు జమకట్టమని C కి A ఉత్తర్వులు జారీ చేస్తాడు. తర్వాత, ఈ బదిలీ గురించి B తెలుసుకొనే ముందు, విఫలుడవుతాడు. A సదుద్దేశ్యంతో చెల్లించినట్లే అవుతుంది.

B కి A రూ. 2,000/- లు బాకీ ఉన్నాడు. అప్పును తగ్గించుకోవడానికి కొన్ని వస్తువులను B స్వీకరిస్తాడు. అట్లా వస్తువుల్ని డెలివరీ చేయడం పాక్షిక చెల్లింపుగా వ్యవహరించబడుతుంది. అదే విధంగా A కు B రూ. 500/-లు బాకీ ఉన్నాడు. తనకు పోస్టుద్వారా ప్రామిసరీ నోట్ పంపమని A కోరతాడు. ఆ నోట్‌ను పోస్టుద్వారా B పంపిస్తే, ఆ అప్పునుంచి విముక్తుడైనట్లే.

సాధారణంగా వ్యాపారసంబంధమైన కాంట్రాక్టులలో సరుకుల్ని డెలివరీ చేయడానికి గాను ప్రామిస్‌ను నెరవేర్చేందుకు కాలాన్ని గురించిన షరతుల్ని ప్రధానమైన షరతులుగా పరిగణిస్తారు. మరోరకంగా అంగీకారానికి వస్తే తప్ప, డబ్బు చెల్లింపుకోసం కాలాన్నిగానీ, ధర చెల్లింపు విషయంలోగానీ కాంట్రాక్టులో ప్రధానమైన అంశంగా భావించరు. అట్లాగే తాకట్టు అప్పును ఎప్పుడైనా చెల్లించవచ్చు. అప్పుగడువు తీరినప్పటికీ తాకట్టు పెట్టిన ఆస్తిని చేజిక్కించుకోవచ్చు. అయినప్పటికీ, కాంట్రాక్టులో నిర్ణయించిన కాలం కాంట్రాక్టుకు ప్రధానం కాని సందర్భాలలో కూడా, కాంట్రాక్టు బాధ్యతల్ని నిర్ణీతమైన తేదీలోపల నెరవేర్చకపోతే, ఎదురుపార్టీ ఆ కాంట్రాక్టును రద్దు చేయవచ్చు కాని స్పష్టంగా అంగీకారానికి వచ్చే అవకాశం లేకపోలేదు.

---

## అవగాహన ప్రశ్న - 2

---

జూలై షిప్‌మెంటులో 25 బస్తాల పంచదారను B కు అమ్ముతానని A అంటాడు. బిల్ ఆఫ్ లేడింగ్ అయిన తరువాత 60 రోజులలో సంబంధిత వివరాలు Bకు తెలియజేస్తానని కూడా అంగీకరిస్తాడు. అయితే 60 రోజులలోపు 20 బస్తాలు మాత్రమే డెలివర్ చేసి, ఆ తరువాత మిగిలిన 5 బస్తాలను పంపిస్తాడు. B ఆ సరుకును తిరస్కరించవచ్చా?

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

### 2.2.5 చెల్లింపుల పంపిణీ (Appropration of payments)

ఒకే ఋణదాతకు ఒక ఋణగ్రస్తుడు రకరకాల మొత్తాల్లో అప్పులుండవచ్చు. ఆ మొత్తాలను ఋణదాతకు చెల్లించవచ్చు. అట్లాంటి సందర్భాలలో ఏ అప్పుకు ఏ మొత్తాన్ని వినియోగించాలి అనే ప్రశ్న ఉదయించవచ్చు. దీనికి సంబంధించిన న్యాయసూత్రాన్ని క్లేటన్స్ కేసు (clayton's case) లో పొందుపరచడం జరిగింది. చెల్లింపుల వినియోగానికి సంబంధించిన న్యాయశాస్త్ర అంశాలు ఇండియన్ కాంట్రాక్టు చట్టం సెక్షన్లు 59 నుంచి 61లో పొందపరచబడ్డాయి.

కింద పేర్కొన్న సూత్రాలు అన్వయిస్తాయి :

1. చెల్లింపు చేసే సమయంలో ఋణగ్రస్తుడు (debtor) ఫలానా అప్పుకు ఆ మొత్తాన్ని జమకట్టుకోవాలని స్పష్టంగా తెలియజేస్తే, ఆ చెల్లింపును ఆ విధంగానే వినియోగించాల్సి ఉంటుంది.

2. విస్పష్టమైన వినియోగం ఏమీలేకపోతే, ఋణగ్రస్తుని కోర్కెను మన్నించాలి. ఉదాహరణకు B కి A కొన్ని బాకీలు ఉన్నాడు. వాటిల్లో జనవరి 1న గడువు తేదీగల రూ. 1,000/-ల ప్రామిసరీ నోటు బాకీ ఒకటుంది. ఆ మొత్తానికి సంబంధించి మరో అప్పుఏమీ లేదు. జనవరి 1న A, B కి రూ. 1,000/- చెల్లిస్తాడు. ఆ చెల్లింపును ప్రామిసరీ నోటు చెల్లింపు విముక్తి నిమిత్తం ఉపయోగించాలి.

3. నిర్దిష్టమైన అగ్రిమెంట్ లేనప్పుడు మొదటగా చెల్లింపును వడ్డీకింద జమకట్టుకోవాలి. ఆ తర్వాత అసలు

మొత్తానికి అన్వయింప జేయాలి. అయితే తాను చెల్లించిన ప్రత్యేకమైన సొమ్మును అసలు మొత్తానికి వినియోగించాలని, వడ్డీని చెల్లించాల్సిన మొత్తంగా ఉంచాలనే ఋణగ్రస్తుడు నియమాన్ని పెట్టవచ్చు.

4. ఋణగ్రస్తుడు డబ్బు వినియోగాన్ని గురించి ఏమీ చెప్పనప్పుడు, ఋణగ్రస్తుడు చట్టబద్ధంగా చెల్లించాల్సిన, గడువు తేదీకి దగ్గరపడ్డ ఏ అప్పుకైనా వచ్చిన మొత్తాన్ని వినియోగించవచ్చు. సేమర్ Vs. పికెట్ (Seymour Vs. Pickett) కేసులో S అనే వ్యక్తి రిజిస్టర్ చేసుకోని దంతవైద్యుడు. ఇంగ్లాండులో అమలులో ఉన్న న్యాయశాస్త్రం ప్రకారం అతను దంతాల శస్త్రచికిత్స చేసినందుకు దావా వేయరాదు. కాని మెటీరియల్స్ సప్లయ్ చేసినందుకు దావా వేయవచ్చు. S కు P £ 45 చెల్లించాలి. £ 20లు ఆపరేషన్ చేసినందుకు, £ 25 మెటీరియల్స్ సప్లయ్ చేసినందుకు. దేనికి వినియోగించమని చెప్పకుండా P £ 20 లు చెల్లించాడు. S వేసిన వ్యాజ్యంలో £ 20లను వృత్తి సేవలకు S వినియోగించవచ్చుననీ, తిరిగి రాబట్టుకోడానికి వీలులేనిదైనప్పటికి అది న్యాయబద్ధమైన అప్పుఅనీ కోర్టు తీర్పు నిచ్చింది. తన దావాలో సాక్ష్యమిస్తూ అతను మొదటిసారిగా వినియోగం చేయవచ్చునని కూడా చెప్పడమైంది.

5. వినియోగానికి ఏ పార్టీ సూచనలివ్వకపోతే, కాలం వారీగా అప్పుల విముక్తికి చెల్లింపును అన్వయింప జేయాలి. ఇక్కడ ఆ అప్పు కాలదోషం పట్టిందా లేదా అన్న మీమాంస అనవసరం. ఒకవేళ అప్పులన్నీ ఒకేరోజున తీసుకొన్నవైతే, ఆ అప్పులన్నింటికింద చెల్లింపు దామాషాగా (proportionately) వినియోగపర్చాలి.

6. హాలెట్స్ ఎస్టేట్ (Hallett's Estate) కేసులో సూత్రం

తమ సొంత డబ్బునూ, ట్రస్ట్ యొక్క డబ్బునూ ఒకే బ్యాంకు ఖాతాలో ఉంచే ట్రస్టీల వ్యాయస్థితిని హాలెట్స్ ఎస్టేట్ కేసు వివరిస్తుంది. ఈ కేసులో బ్యాంకు అకౌంట్‌లో ఎన్నో డిపాజిట్లను, విత్‌డ్రాయల్స్‌ను ఒక ట్రస్టీ చేయడం జరిగింది. ఆ సందర్భంలో ట్రస్టీ నిధులను దుర్వినియోగం చేయడం జరిగింది. డిపాజిట్లను మొదటగా ట్రస్ట్ నిధులకు జమకట్టాలి. ఆ తర్వాత సొంత నిధులకు జమకట్టాలి. విత్‌డ్రాయల్స్‌ను మొదటగా సొంత డబ్బుకు డెబిట్ చేయాలి. ఆ తర్వాత ట్రస్టీనిధులకు జమచేయాలి. ఈ ఉద్దేశం నిమిత్తం డిపాజిట్ల, విత్‌డ్రాయల్స్ ఆర్డరు అంత ముఖ్యం కాదు.

అయితే సెక్షన్ 61 సాధారణంగా ఇరువురు పార్టీల మధ్య నడిచే ఖాతాలకు వర్తిస్తుంది. ఉదాహరణకు, బ్యాంక్ ఖాతాదారు విషయంలో, అకౌంట్‌లోకి డబ్బు డిపాజిట్ చేయడం, అకౌంట్ నుంచి డబ్బు తీసుకోవడం తరుచూ జరుగుతూ వుంటుంది. ఏ చెల్లింపుకు ఎదురుగా ఏ మొత్తాన్ని విత్‌డ్రా చేయడం జరుగుతుందో నిర్దిష్టమైన సూచన ఏమీ ఉండదు. అట్లాంటి సందర్భంలో ముగింపు ఖాతాలు తయారు చేసేటప్పుడు తేదీల వారీగా క్రెడిట్లు, డెబిట్లు కొట్టుకుపోతాయి. చివరకు ఋణగ్రస్తుడి నుంచి ఋణదాత రాబట్టుకోవాల్సిన ఆఖరి మొత్తమే మిగులుతుంది (క్లేటన్స్ కేసులో సూత్రం).

## 2.3 కాంట్రాక్టుల విమోచన విధాలు

కాంట్రాక్టువల్ల సృష్టించబడిన బాధ్యతలు నెరవేరినప్పుడు ఆ కాంట్రాక్టు బాధ్యతా విమోచనమైందనిగానీ, రద్దు అయిందనిగానీ అంటారు.

కింద పేర్కొన్న పద్ధతుల్లో దేనివల్లనైనా కాంట్రాక్టు బాధ్యతా విమోచన జరగవచ్చు;

### 1. వాగ్దానాన్ని నెరవేర్చడం ద్వారా

కాంట్రాక్టుకు పార్టీ అయిన వ్యక్తియొక్క బాధ్యతలు తన ప్రామిస్‌ను నెరవేర్చగానే విముక్తి చెందుతాయి. ఇది సాధారణమైన, సహజమైన కాంట్రాక్టు బాధ్యతల విమోచనా పద్ధతి.

BRAOU

**2. కాంట్రాక్టును రద్దు చేయడంలోగానీ, పాతదాని స్థానే కొత్త అగ్రిమెంటును ఏర్పరుచుకోవడంలోగానీ, పరస్పర సమ్మతి ద్వారా**

అన్ని పార్టీల అంగీకారం ద్వారా ఒక కాంట్రాక్టును రద్దుపరచవచ్చు; లేదా దాని షరతుల్ని మార్చవచ్చు; లేదా ఓ కొత్త అగ్రిమెంట్‌ను పాతదాని స్థానే చేసుకోవచ్చు. అట్లాంటి సందర్భాలలో పాత కాంట్రాక్టు రద్దయిపోతుంది. (సెక్షన్ 62). కింద పేర్కొన్న ఏదేని మార్గాల ద్వారా పరస్పర సమ్మతితో కాంట్రాక్టుల రద్దు సంభవమవుతుంది.

**ఏ) పాతకాంట్రాక్టు స్థానే కొత్త కాంట్రాక్టు (Novation)**: వివిధ పార్టీల మధ్యగానీ, అదే పార్టీల మధ్యగానీ అమలులో ఉన్న కాంట్రాక్టు స్థానంలో కొత్త కాంట్రాక్టు ఏర్పడవచ్చు.

ఉదాహరణకు,B కి A బాకీదారు. C కి Bబాకీదారు. పరస్పర అంగీకారంద్వారా C కి B వున్న బాకీ,B కి A వున్న బాకీ రద్దవుతుంది. A ను తన బాకీదారుగా C ఒప్పుకొంటాడు. పాత కాంట్రాక్టు స్థానే కొత్త కాంట్రాక్టు ఏర్పడుతుంది.

పాతదాని స్థానే కొత్త కాంట్రాక్టు చేసుకోవడంద్వారా కూడా కొత్త కాంట్రాక్టు చేసుకోవచ్చు. ఉదాహరణకు, రెండు కంపెనీలు సమ్మేళనం చెంది ఒక కొత్త కంపెనీగా ఏర్పడటం. పాత కంపెనీల ఋణదాతలు తమ క్లెయిమ్‌లను కొత్త కంపెనీ ద్వారా అమలు పరచవచ్చు. పాత కంపెనీలకు కొత్త కంపెనీ ప్రతిస్థాపితం.

**బి) మార్పు (Alteration)**: కాంట్రాక్టు మార్పు అంటే కాంట్రాక్టు షరతుల్లో ఒక దాన్ని గానీ, అంతకంటె ఎక్కువ వాటిని గానీ మార్చడం, కాంట్రాక్టు సంబంధించిన అన్ని పార్టీల సమ్మతితో చేస్తే మార్పు సక్రమమవుతుంది. ఉదాహరణకు, చెల్లించాల్సిన మొత్తం సొమ్ములో మార్పు.

**సి) పరిష్కరణ (Revision)**: ప్రామిసీ తన క్లెయిమ్‌లో కొంత భాగాన్ని వదులుకోవచ్చు. అట్లా చేయడానికి ప్రతిఫలం లేకపోయినప్పటికీ, అది సక్రమమే కాగలదు. (సెక్షన్ 63.). ఉదాహరణకు, B కి A రూ. 1000/- బాకీ ఉన్నాడు. A, B కి రూ. 500/- చెల్లిస్తాడు. మొత్తం బాకీకి పూర్తి సంతృప్తిగా ఆ మొత్తాన్ని B అంగీకరిస్తాడు. పాత బాకీ చెల్లిపోతుంది. అదే విధంగా, B కి ఒక బొమ్మకు పెయింట్ వేయడానికి A అంగీకరిస్తాడు. తర్వాత B అట్లా చేయనివ్వకుండా అడ్డు తగులుతాడు. తన వాగ్దానాన్ని A ఏ మాత్రం నెరవేర్చనక్కర్లేదు.

**డి) అంగీకారం – పరిష్కారం (Accord and Satisfaction)**: అంగీకారం – పరిష్కారం అనే సిద్ధాంతం భారతదేశానికి వర్తించదు. అంగీకారమంటే పాత కాంట్రాక్టు కింద ఉన్న దాని కంటె తక్కువ ఉన్నదాన్ని అంగీకరించడానికి వాగ్దానం, పరిష్కారమంటే తక్కువ బాధ్యతను పూర్తి చేయడంలేదా తక్కువ మొత్తాన్ని చెల్లించడం.

సెక్షన్ 63 ప్రకారం, ప్రామిసీ, ప్రామిసర్‌కు చెందిన కాంట్రాక్టు బాధ్యత అంతాగానీ, కొంతగానీ మాఫు చేయడం.

**ఇ) రద్దు (Recession)**: రద్దు అంటే కాంట్రాక్టు యొక్క కొన్ని షరతుల రద్దు. ప్రతిపాదన ఉపసంహరణ (revocation), సమాచారాన్ని చేరవేయడానికి వర్తించే నిబంధనలకు లోబడి, అదే పద్ధతిలో చెల్లిగూడని కాంట్రాక్టు రద్దును గానీ, ఉపసంహరణను గానీ అందజేయాలి. (సెక్షన్ 66)పార్టీ ప్రవర్తనవల్ల రద్దు జరగవచ్చు. ఉదాహరణకు, Q కు నిర్ణీతమైన తేదీన సరుకుల్ని డెలివరీ చేస్తానని P వాగ్దానం చేస్తాడు. కాంట్రాక్టు నెరవేర్చే ముందు ఆ కాంట్రాక్టును నెరవేర్చడం జరగదని P, Q పరస్పరం అంగీకరిస్తారు. అంటే పార్టీలు కాంట్రాక్టును రద్దు చేసుకున్నారన్న మాట. అదేవిధంగా, బలప్రయోగం ద్వారా X ఒక అగ్రిమెంటులో ప్రవేశిస్తాడు. అతను ఆ అగ్రిమెంట్‌ను రద్దుచేసుకోవచ్చు.

**ఎఫ్) వదులుకోలు (Waiver)**: వదులుకోలు అంటే హక్కును పరిత్యజించడం, కాంట్రాక్టుకు పార్టీ అయిన వ్యక్తి ఆ కాంట్రాక్టు హక్కుల్ని వదులుకోవచ్చు. తద్వారా ఎదుటి పార్టీ తన బాధ్యతల నుంచి విముక్తుడవుతాడు.

BRAOU

**ఇ) సంలీనం(Merger) :** అధిక్యతగల హక్కు, అల్పమైన హక్కు తటస్థపడి, ఒకే వ్యక్తిలో లీనమైతే, అల్పమైన హక్కు, ఆధిక్యతగల హక్కులో లీనమై, అదృశ్యమై పోతుంది. దీనినే సంలీనమంటారు. ఉదాహరణకు, లీజుహక్కు కింద ఆస్తిగల వ్యక్తి, ఆ ఆస్తిని కొంటాడు. లీజుకు తీసుకొన్న అతని హక్కులు అదృశ్యమైపోతాయి. ఇప్పుడు ఆర్జించిన యాజమాన్యపు హక్కుల్లో అవి లీనమైపోతాయి.

### 3. కాంట్రాక్టు చేసుకొన్న తర్వాత నెరవేర్చడం అసంభవం కావడం. (Subsequent or supervening impossibility)

కాంట్రాక్టు ప్రవేశించే సమయంలో అది నెరవేర్చదగినదిగా ఉన్నప్పటికీ, ఆ తర్వాతే దానిని నెరవేర్చడం అసంభవం కావచ్చు. చట్టవిరుద్ధంగా కావచ్చు. అట్లాంటప్పుడు ఆ కాంట్రాక్టు చెల్లనిదవుతుంది. దానిని ఆశాభంగ సిద్ధాంతం (Doctrine of frustation) అంటారు.

ఆశాభంగానికి కింద పేర్కొన్నవి కారణాలు :

**ఎ) కాంట్రాక్టు విషయం నాశనం కావడం (Destruction of an object)**

ఉదాహరణకు, నిర్దిష్టమైన తేదీలలో కొన్ని పాట కచేరీలు చేయడానికి ఒక మ్యూజిక్ హాలును అద్దెకు తీసుకోవడం జరిగింది. మొదటి కచేరీ చేసే తేదీకి ముందే ఆ హాలు తగలబడింది. ఆ కాంట్రాక్టు చెల్లని దవుతుంది. (టెయిలర్ Vs. కాల్డ్‌వెల్ .(Taylor Vs. Caldwell)

**బి) న్యాయశాస్త్రంలో మార్పు (Change of law)**

న్యాయశాస్త్రంలో కొన్ని మార్పులు కాంట్రాక్టు చేసుకొన్న తర్వాత జరిగితే, కాంట్రాక్టు బాధ్యతలను నెరవేర్చడం చట్ట విరుద్ధం కావచ్చు. ఉదాహరణకు, రి : షిప్టన్, ఏండర్సన్ & కంపెనీ (Re : Shipton, Anderson & Co) అనే కేసులో M అనే వ్యక్తి గోదాంలో వున్న నిర్దిష్టమైన గోధుమ బస్తాల పార్సిల్‌ను N అనే వ్యక్తికి అమ్మాడు. ఆ పార్సిల్ డెలివరీకి ముందు చట్టబద్ధమైన అధికారాల కింద ప్రభుత్వం గోధుమ అమ్మకాన్ని నిషేధించింది. చట్టరీత్యా గోధుమ పార్సిల్ డెలివరీ అసంభవం కాబట్టి , కాంట్రాక్టు బాధ్యతం విమోచనం జరిగింది.

**సి) పూర్వ పరిస్థితుల వైఫల్యం (Failure of Pre-conditions)**

పరిస్థితుల స్థితిగతుల్లో మార్పుంటే ఆ కాంట్రాక్టు విమోచనం చెందుతుంది. కాంట్రాక్టును నెరవేర్చడానికి పరిస్థితులు అదేవిధంగా కొనసాగడమనేది పూర్వనిర్ధారిత షరతు. అట్లాంటి షరతులో వైఫల్యం జరిగితే ఆ కాంట్రాక్టు విఫలమవుతుంది. ఉదాహరణకు, క్రెల్ Vs. హెన్రీ (Krell Vs. Henory) అనే కేసులో M అనే వ్యక్తి వద్దనుంచి రెండు రోజులపాటు ఒక గదిని అద్దెకు తీసుకున్నాడు. గదిని అద్దెకు తీసుకోవడంలోని ఉద్దేశం 7వ ఎడ్వర్డ్ పట్టాభిషేకపు ఉత్సవపు ఊరేగింపును ఆగదిలో ఉండి చూడటం. అయితే ఊరేగింపు ఉత్సవం ప్రస్తావన కాంట్రాక్టులో లేదు. రాజుగారికి అస్వస్థతగా ఉండడంవల్ల ఊరేగింపు రద్దయింది. కాంట్రాక్టుకు ఊరేగింపు ఉత్సవం ప్రాతిపదిక కాబట్టి ఆ గదికి M అద్దె చెల్లించనక్కర్లేదని,కాంట్రాక్టు విమోచనమైందని కోర్టు తీర్పునిచ్చింది.

**డి) వైయుక్తిక సేవలకు పార్టీ మరణించడం లేదా అశక్తుడుకావడం (Death or Incapacity for personal services)**

పార్టీ వ్యక్తిగత అర్హత కాంట్రాక్టుకు ప్రాతిపదిక అయినప్పుడు, ఆ పార్టీ మరణించినా, అశక్తుడైనా కాంట్రాక్టు విమోచనం చెందుతుంది. రాబిన్సన్ Vs. డేవిసన్ అనే కేసులో ప్రమాదకరమైన జబ్బువల్ల ఒక పియానో వాయిద్యగాడు పాట కచేరీని చేయలేకపోయాడు. వాయిద్యగాడు కచేరీచేసే పరిస్థితులో లేడు కాబట్టి ఆ కాంట్రాక్టు విమోచనమైందని కోర్టు తీర్పునిచ్చింది.

**ఇ) యుద్ధం చెలరేగడం (Outbreak of War)** విదేశీ శత్రువుతో యుద్ధం జరుగుతున్నప్పుడు చేసుకొన్న కాంట్రాక్టు మొదటినుంచీ చెల్లదు. యుద్ధం చెలరేగక ముందు ఇరుదేశాల పౌరుల మధ్య జరిగిన కాంట్రాక్టు యుద్ధకాలంలో అమలులో ఉండదు. అయితే భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అనుమతియిస్తే,విదేశీ

BRAOU

పౌరునితో చేసుకొన్న కాంట్రాక్టు కూడా క్రమబద్ధమైన కాంట్రాక్టు అవుతుంది. అదేవిధంగా యుద్ధ ప్రకటనకు ముందు ఇరుదేశాల పౌరులు చేసుకొన్న కాంట్రాక్టులను, ఆ పౌరులు యుద్ధానికి దోహద పడినప్పుడుగాని, తాత్కాలికంగా నిలిపివేయడానికి వీలులేనప్పుడుగాని రద్దుచేయడం జరుగుతుంది. అంతేగాని కేవలం నిలిపివేయరు.

అయితే కింద పేర్కొన్నవి ఆశాభంగం సిద్ధాంతం(లేదా ఆకస్మాత్తుగా ఏర్పడే అసంభావ్యతా సూత్రం) కిందికి రావు :

1. నెరవేర్చడంలో కష్టం
2. వాణిజ్య రీత్యా అసంభావ్యత
3. సమ్మెలు, లాకౌట్లు, పౌరజీవన భంగం, కొట్లాటలు.
4. ఉద్దేశాలలో ఏదైనా ఒకటి విఫలం కావడం

**4. శాసన కార్యవర్తన ముగింపువల్ల విమోచన (Operation of Law)**

మరణం, దివాలా, సంలీనం సందర్భాలలో శాసన కార్యవర్తనవల్ల కాంట్రాక్టు ముగింపుకు వస్తుంది. ఉదాహరణకు, ఒకవ్యక్తి కౌలుదారీ కాంట్రాక్టు కింద కొంత ఆస్తిని తీసుకొని, తర్వాత ఆ ఆస్తిని కొన్నాడనుకోండి. కౌలుదారీగా అతని హక్కులు యాజమాన్యం కింద లీనమవుతాయి. శాసన కార్యవర్తనవల్ల కౌలుదారీ కాంట్రాక్టు విమోచనం చెందుతుంది.

**5. కాలాతీతంవల్ల విమోచన (Discharge by lapse of time)**

కాలాతీతంవల్ల కాంట్రాక్టు ముగింపుకు వస్తుంది. కాంట్రాక్టులోని బాధ్యతలు, ధర్మ విధులూ కాలపరిమితికి లోబడి ఉంటాయి. కాలపరిమితి చట్టం కింద సామాన్య కాంట్రాక్టులకు (Simple contracts) కాలపరిమితి మూడుసంవత్సరాలు. కాబట్టి ఋణగ్రస్తుడు డబ్బు చెల్లించకపోతే, మూడు సంవత్సరాల కాలవ్యవధిలోపల సొమ్మును రాబట్టుకోవడానికి ఋణదాత వ్యాజ్యం వేయకపోతే, మూడు సంవత్సరాలకాలం ముగియగానే ఆ అప్పుకు కాలదోషం పడుతుంది. న్యాయశాస్త్ర రీత్యా ఋణగ్రస్తుడు సొమ్ము రాబట్టుకొనే హక్కును కోల్పోతాడు. ఇది కాంట్రాక్టు విమోచన కిందికే వస్తుంది.

BRAOU

**6. ముఖ్యమైన మార్పువల్ల విమోచన (Discharge by Breach of contract)**

కాంట్రాక్టు పార్టీ అయిన వ్యక్తి కాంట్రాక్టు షరతులుగల పత్రాన్ని ఇతర పార్టీల అనుమతి లేకుండా మార్పుచేస్తే, కాంట్రాక్టు విమోచనం చెందుతుంది. దానిని అమలుపరచడానికి వీలులేదు. ముఖ్యమైన మార్పు అంటే ఆ మార్పువల్ల పార్టీల హక్కులు, బాధ్యతలు గణనీయంగా మార్పు చెందడం, ఉదాహరణకు, చెల్లించాల్సిన మొత్తం సొమ్ములో మార్పు; చెల్లింపుస్థలంలో, కాలంలో మార్పు పార్టీల పేర్లలో మార్పు మొదలైనవి. అట్లాంటి మార్పు ప్రభావం కాంట్రాక్టు రద్దు చేయడం వల్ల సంభవించే ప్రభావం వంటిదే (గౌరీసుందర్ Vs. ప్రసన్న) అయినప్పటికీ, మార్పుచేసిన పత్రాన్ని వ్యవహారం జరిగిన సాక్ష్యంగా ఉపయోగించుకోవచ్చు. ఇండియన్ కాంట్రాక్టు చట్టం సెక్షన్ 65 కింద తాను వాస్తవంగా అడ్వాన్సుగా ఇచ్చిన సొమ్మును వాపసుగా క్లెయిమ్ చేసుకొనే హక్కు ఋణదాతకు ఉంటుంది. అనంతరావు Vs. కందికంద అనే కేసులో తీర్పునిచ్చినట్లు అట్లా క్లెయిమ్ చేసుకొనే హక్కు తిరిగి ఇచ్చివేయడం (restitution) అనే న్యాయోచిత సిద్ధాంతం ప్రాతిపదికగా ఉంటుంది.

**7. కాంట్రాక్టు భంగం ద్వారా విమోచన (Discharge by Breach of Contract)**

కాంట్రాక్టుకు ఒక పార్టీ భంగం కలిగిస్తే, కాంట్రాక్టు నెరవేర్చే బాధ్యత నుంచి ఎదురు పార్టీగాని, పార్టీలు గాని విముక్తులవుతారు. వారు తగిన నివారణ చర్యలను కూడా తీసుకోవచ్చు.

కాంట్రాక్టు భంగం రెండు రకాలుగా ఉంటుంది. 1. నిరీక్షిత కాంట్రాక్టు భంగం (anticipatory breach of contract) 2. వాస్తవిక లేదా వర్తమాన కాంట్రాక్టు భంగం (actual or present breach of contract)

ఒక పార్టీ కాంట్రాక్టు బాధ్యతల్ని నెరవేర్చే గడువుముందు తన బాధ్యతను నెరవేర్చడానికి నిరాకరించినా, కాంట్రాక్టును నెరవేర్చడానికి తన చర్యవల్ల తనకు తానే అశక్తుడైనా, నిర్దేశిత కాంట్రాక్టుభంగమేర్పడుతుంది.

ఉదాహరణకు, కొన్ని వస్తువులను జూన్ 1న సప్లయ్ చేయడానికి B తో C కాంట్రాక్టులో ప్రవేశిస్తాడు. జూన్ 1కి ముందు ఆ వస్తువులను తానుసప్లయ్ చేయనని B కి C తెలియ జేస్తాడు. అదే విధంగా Y ని పెళ్ళి చేసుకోడానికి X అంగీకరిస్తాడు. ఒప్పుకొన్న పెళ్ళి తేదీకి ముందు అతను Z ను పెళ్ళి చేసుకొంటాడు. ఈ కేసులన్నింటిలోనూ నిర్దేశిత కాంట్రాక్టు భంగముంది.

ఒకపార్టీ కాంట్రాక్టు నెరవేర్చే సమయంలోగానీ, కాంట్రాక్టు నెరవేర్చే గడువు సమయం ఆసన్నమైనప్పుడుగానీ కాంట్రాక్టు కింద తన బాధ్యతలను నెరవేర్చడానికి విఫలమైనప్పుడు లేదా నిరాకరించినప్పుడు వాస్తవిక కాంట్రాక్టు భంగమేర్పడుతుంది.

ఉదాహరణకు జూన్ 1న 5 టన్నుల పంచదార డెలివరీ చేస్తానని Y తో X ఒప్పుకొంటాడు. జూన్ 1న అట్లా డెలివరీ చేయడంలో X విఫలమవుతాడు. X కాంట్రాక్టు భంగం చేస్తాడు. అదేవిధంగా జూన్ 1న 10 టన్నుల పంచదారును Q కి డెలివరీ చేయడానికి P అంగీకరిస్తాడు. జూన్ 1న P పంచదారను డెలివరీ చేస్తాడు. కాని ఆ డెలివరీని తీసుకోవడానికి (సరైన కారణాలు ఏమీలేకుండా) Q నిరాకరిస్తాడు. ఇక్కడ Q కాంట్రాక్టు భంగం చేస్తాడు.

---

**అవగాహన ప్రశ్న – 3**

---

A, B కి రూ 300లు రుణపడి ఉన్నాడు. A స్నేహితుడైన C, B కి రూ. 1,500 చెల్లిస్తాడు. A నుంచి రావలసిన మొత్తం కింద B దాన్నిఅంగీకరిస్తాడు. A పూర్తిగా రుణవిముక్తుడవుతాడా?

...........................................................................................................................

...........................................................................................................................

...........................................................................................................................

...........................................................................................................................

B R A O U

## 2.4 కాంట్రాక్టు భంగానికి పరిహారాలు

ఏ పార్టీ అయిన కాంట్రాక్టును భంగపరిస్తే ఈ కింది పరిహారాలు అందుబాటులో ఉంటాయి.

**1. కాంట్రాక్టు రద్దు!** కాంట్రాక్టు లోని ఏ వ్యక్తి అయినను కాంట్రాక్టుకు భంగం కలిగిస్తే వేరొక వ్యక్తి తన వంతును చేయకపోగా, కాంట్రాక్టును వెనిక్కి తీసుకోవచ్చును అతను ఎదుటి వ్యక్తి పై యేదైన చర్య తీసుకోదలిస్తే కోర్టులో నష్టపరిహారాల కోసం దావా పెట్టుకోవాలి. ఒకసారి కోర్టు కాంట్రాక్టు రద్దును మంజూరు చేస్తే అతను ఎదుటి పార్టీ నుండి నష్ట పరిహారాలను పొందటానికి అర్హుడవుతాడు.

ఉదా: A అనే వ్యక్తి 15 ఏప్రిల్‌కు 100 కిలో గ్రాముల తేయాకును రూ. 1500/–లకు B అనే వ్యక్తికి సప్లయ్ చేస్తానని కాంట్రాక్టు ఏర్పర్చుకుంటాడు. ఒకవేళ A ఆ తేదీనాడు సప్లయ్ చేయని పక్షంలో B ఆ కాంట్రాక్టును వెనిక్కి తీసకోవచ్చును లేదా కాంట్రాక్టు రద్దు కింద నష్టపరిహాలకై దావా వేయవచ్చును.

**2. నష్టపరిహారాలకై దావా !** నష్టపరిహరమనేది ద్రవ్యరూపంలో నష్టం పొందిన వ్యక్తికి కాంట్రాక్టు భంగం వలన వాటిల్లిన నష్టానికి బదులుగా చెల్లించే సొమ్ము.

**నష్ట పరిహారాలలో రకాలు**

**I సాధారణ నష్టపరిహారాలు :** ఎప్పుడైతే కాంట్రాక్టుకు భంగం కలుగుతుందో, అప్పుడు కాంట్రాక్టు భంగం వలన ప్రత్యక్షంగా కాని సహజంగా కాని ఏదైతే నష్టం ఒక పార్టీకి సంభవిస్తే అట్టి నష్టాన్ని మాత్రమే వేరే పార్టీనుంచి వసూలు చేసుకునే అధికారం ఉంటుంది.

ఉదా : A అనే వ్యక్తి B అనే వ్యక్తికి కొంత సొమ్ము బాకీ ఉండి ఒక నిర్దిష్టమైన రోజు చెల్లిస్తానని, ఆ నిర్దిష్టమైన రోజు చెల్లించలేకపోతాడు. ఫలితంగా B తనకున్న అప్పులను తీర్చలేక ఆర్థిక పరిస్థితి పూర్తిగా దెబ్బతింటుంది. అలాంటి పరిస్థితిలో A బాధ్యత తాను చెల్లించవలసిన సొమ్మును చెల్లించటం వరకే.

**II ప్రత్యే నష్ట పరిహారాలు :** కొన్ని సమాయాలలో ఒక కాంట్రాక్టు ఏర్పర్చుకునే దానికి ముందే కాంట్రాక్టు ఉద్దేశాన్ని గురించి ఇతర పార్టీకి తెలియ చేసి కాంట్రాక్టులోకి దిగి, ఆ పిదప ఏదైన కారణం వలన ఆ కాంట్రాక్టుకు భంగం వాటిల్లితే, నష్టపోయిన వ్యక్తి ప్రత్యేక నష్టపరిహారాన్ని క్లెయిమ్ చేసే హక్కును పొందుతాడు.

ఉదా : A అనే వ్యక్తి 100 టన్నుల ఇనుమును టన్ను ఒకటికి రూ 100/- చొప్పున ఒక నిర్దిష్టమైన తేదికి సప్లయ్ చేస్తానని B అనే వ్యక్తితో అమ్మకానికి కాంట్రాక్టు ఏర్పర్చుకుంటాడు. అలాగే A ఇనుము కొనుగోలుకై నిర్దిష్టమైన రోజు 100టన్నులు టన్ను ఒక్కటికి రూ. 80/- చొప్పున కొనుగోలు చేస్తానని C తో కాంట్రాక్టు ఏర్పర్చుకుంటాడు. C తో ఇనుము కొనుగోలు చేస్తున్న ఉద్దేశాన్ని కూడ తెలియచేస్తాడు. ఆ తరువాత నిర్దిష్టమైన తేదీలోగా C ఆ సరుకుల్ని సప్లయ్ చేయలేక పోతాడు. ఫలితంగా A తన కాంట్రాక్టును B తో నెరవేర్చ లేక పోగా B ఆ కాంట్రాక్టును ఉప సంహరించుకుంటాడు. అట్టి పరిస్థితిలో C అనేవ్యక్తి B కి రూ 20,000 ఏదైతే లాభం కాంట్రాక్టును నెరవేర్చడం వలన చేకూరేదో దానిని చెల్లించవలిసి ఉంటుంది.

**III బుద్ధి చెప్పు నష్టపరిహారాలు :** కక్షతో కూడిన నష్టపరిహారాలు ఏదైన కాంట్రాక్టు భంగం వలన ఒకపార్టీకి జరిగిన మానసిక సంక్షోభ, నిరాశ, నిస్పృతి మొదలగు విషయాలను దృష్టిలో పెట్టుకొని ఒక్కొక్క సారి కోర్టు ఈ బుద్ధి చెప్పు నష్టపరిహారాలు చెల్లించమని ఆదేశాలు జారీ చేయవచ్చు.

ఉదా : - బాంకరు ఒక ఖాతాదారుని ఖాతాలో తగినంత నిల్వ ఉండి కూడ చెక్కుని నిరాకరిస్తే కలిగే పరిణామాలు.

**IV నామమాత్రపు నష్టపరిహారాల :** ఒక కాంట్రాక్టు భంగానికి నామమాత్రంగా వేసే వాటిని నామమాత్రపు నష్టపరిహారాలు అంటారు.

### 3. షరతుల ప్రకారం కాంట్రాక్టును అమలుచేయమని దావా !

కోర్టు కాంట్రాక్టును నెరవేర్చమని కాంట్రాక్టు భంగానికి పాల్పడిన వ్యక్తిని ఆదేశించవచ్చును.

**4. యోగ్యతను బట్టి ఇవ్వవలసినదానికి దావా :** అర్హతను బట్టి ప్రతిఫలం పొందే హక్కు. ఒక వ్యక్తి ఎప్పుడైనా ఒక పనిలో కొంత భాగాన్ని మాత్రమే పూర్తి చేస్తే, అతడు పూర్తి చేసినంత మేరకే ప్రతి ఫలాన్ని పొందడానికి అర్హుడు యేదైన కారణము చేత కాంట్రాక్టుకు భంగము జరిగితే నష్ట పరిహారాలను అతడు చేసిన పనిని బట్టి సముచితమైన పరిహారాన్ని నిర్ణయించడం జరుగుతుంది. ఉదా: D అనే వ్యక్తి C అనే పత్రికా సంపాదకునితో అతని మాసపత్రికలో ప్రచురించుకోవడానికి పురాతన రక్షణ కవచములపై ఒక వ్యాసాన్ని రూ. 20,000 లకు రాసి ఇస్తానని ఒప్పుకున్నాడు. అందులో కొంత భాగాన్ని పూర్తి చేసే సరికి ఆ పత్రికను C మూసి వేశాడు. అప్పుడు P తాను చేసిన పనికికి నష్టపరిహారాన్ని పొందే హక్కు పొందుతాడు.

**5. ఇంజక్షన్ కైదావా :** కాంట్రాక్టులోని విషయానికి సంబంధించి ఒకపనిని చేయమని కాని లేదా ఆ పనిని చేయకుండ ఉండమని కాని కోర్టు ఆదేశాన్ని జారీ చేయడమే ఇంజక్షన్ ఇది తాత్కాలికంగా కాని, నిరవధికంగా కాని జారీ చేయవచ్చును.

## 2.5 సారాంశం

వారి వారి వాగ్దానాలను అమలు చేయడంగాని లేదా అమలును ప్రతిపాదించడం కాంట్రాక్టు పార్టీలపట్ల ఆవశ్యకం. కాంట్రాక్టు ద్వారా ఉద్భవించిన బాధ్యతలను నెరవేర్చడం ద్వారా కాంట్రాక్టు అమలు జరుగుతుంది. కాంట్రాక్టు అమలుకు సంబంధించిన విషయాలన్నీ ఇండియన్ కాంట్రాక్టు చట్టం సెక్షన్ 37లో పొందు పరచడమైనది.

ప్రామిసరు, లేదా ప్రామిసరు ఏజెంటు, లేదా ప్రామిసరు ప్రతినిధి లేదా ఉమ్మడి ప్రామిసర్లు తప్పని సరిగా కాంట్రాక్టును అమలుపరచాలి. ప్రామిసీ మాత్రమే కాంట్రాక్టు అమలుకు డిమాండు చేయగలడు. అతను చనిపోయినట్లయితే, అతని చట్టపరమైన ప్రతినిధులు అమలుకు డిమాండు చేయవచ్చు.

ఎదుటి పార్టీ వాగ్దానానికి ప్రతిఫలంగా అటువంటి వాగ్దానాన్నే ఇంకొక పార్టీ చేసినట్లయితే దానిని పరస్పర వాగ్దానం అంటారు.

ఇండియన్ కాంట్రాక్టు చట్టం సెక్షన్ 54 నుంచి 57 వరకు ఈ పరస్పర వాగ్దానాలకు సంబంధించిన నిబంధనలను తెలుపుతాయి. కాంట్రాక్టు నెరవేర్చే ప్రదేశం పార్టీల మధ్య ఒప్పందం ప్రకారం నిర్ణయింపబడుతుంది. నెరవేర్చడానికి సమయం నిర్దేశించి ఉండకపోతే ప్రామిసరు తగు సమయంలో కాంట్రాక్టును అమలుపరచాలి. కాంట్రాక్టు ద్వారా ఉత్పన్నమయిన బాధ్యతలు నెరవేర్చినట్లయితే కాంట్రాక్టు విమోచన చెంది నట్లవుతుంది. నెరవేర్చడం ద్వారా విమోచన, ఒప్పందం, అంగీకారం ద్వారా విమోచన కాంట్రాక్టు రద్దు ద్వారా విమోచన, సమయం మించిపోవడం ద్వారా విమోచన, ముఖ్య విషయాన్ని మార్చడం ద్వారా విమోచన, ఒప్పంద భంగం ద్వారా విమోచన మొదలైనవి కాంట్రాక్టు విమోచన చేసే వివిధ మార్గాలు.

## 2.6 అవగాహనప్రశ్నలకు మాదిరి జవాబులు

1. P తన వాగ్దానాన్ని అమలుపరచడంలో విఫలుడైన కారణంగా తన వాగ్దానాన్ని నెరవేర్చ వలసిన అవసరం లేదు.

2. B సరుకులను తిరస్కరించవచ్చును. కాంట్రాక్టుకు కాలం చాలా ముఖ్యమైన అంశం.

3. రెమిషన్ కారణంగా A విముక్తుడవుతాడు.

B R A O U

## 2.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

A **ఈ కిందివాటికి 15 పంక్తులలో జవాబులు వ్రాయండి.**

1. చెల్లింపుల వినియోగానికి సంబంధించిన సూత్రాలను పేర్కొనండి.
2. మార్పుకూ, కొత్తదనానికీ గల వ్యత్యాసమేమిటి?
3. కాంట్రాక్టు ఆశాభంగ సూత్రాన్ని వివరించండి
4. కాంట్రాక్టు నెరవేర్చడమంటే ఏమిటి?
5. పరస్పర వాగ్దానాలు అంటే ఏమిటి?
6. P,Q,R లు Z కు రూ. 3000/-లు చెల్లించడానికి జాయింట్‌గా వాగ్దానం చేస్తారు. P,Q లు అదృశ్యమయ్యారు. ఆ మొత్తాన్ని చెల్లించమని R ను Z నిర్బంధించవచ్చా?

7. కొత్త కాంట్రాక్టు అంటే ఏమిటి? నిర్దేశిత కాంట్రాక్టు భంగమంటే ఏమిటి?

8. X, Y లకు రూ. 4,000/- లకు A,B లు ఒక ప్రామిసరీ నోట్ వ్రాస్తారు. ఆ ప్రామిసరీ నోట్‌మీద A మీద X ఒక్కడే దావావేస్తే, గెలవగలడా?

B. **ఈ క్రిందివాటికి 30 పంక్తులకు తగ్గకుండా జవాబులు వ్రాయండి.**

9. పరస్పర వాగ్దానాలు నెరవేర్చే క్రమాన్ని తెలియజేసే ఇండియన్ కాంట్రాక్టు చట్టం అంశాలను వివరించండి.

10. కాంట్రాక్టు ఏయే పరిస్థితుల్లో విమోచనం చెందుతుందో పేర్కొనండి.

11. కాంట్రాక్టును నెరవేర్చడంలో ఆకస్మాత్తుగా ఏర్పడే అసంభావ్యత ప్రభావాన్ని చర్చించండి.

12. చెల్లింపుల వినియోగానికి సంబంధించినసూత్రాలను వివరించడండి.

## 2.8 సిఫారసు చేసిన పుస్తకాలు


| | | |
|---|---|---|
| 1. | Redmond, P.W.D., | Mercantile Law, M & E Hand Books, London 1972. |
| 2. | Shukla, M.C, | A Manual of Mercantile Law, S.Chand & Co, New Delhi, 1974. |


## 2.9 పదకోశం

1. **పరస్పర ప్రామిసులు :** పార్టీలలో ఒకరి వాగ్దానం ఇంకొకరి వాగ్దానానికి ప్రతిఫలం లేదా ప్రతిఫల భాగం కావడం.

2. **నొవేషను :** ప్రస్తుత కాంట్రాక్టు బదులుగా క్రొత్త కాంట్రాక్టును చేసుకోవడం.

3. **రెషిషను :** కాంట్రాక్టులోని కొన్ని షరతులను రద్దు చేయడం.

B R A O U

# భాగం – 3 : ఇండెమ్నిటీ, గ్యారంటీ

## విషయక్రమం


3.0 ఉద్దేశాలు
3.1 పరిచయం
3.2 ఇండెమ్నిటీ , గ్యారంటీ కాంట్రాక్టు
3.3 గ్యారంటీ కాంట్రాక్టు
3.4 ఇండెమ్నిటీ, గ్యారంటీ కాంట్రాక్టుల మధ్య తేడాలు
3.5 గ్యారంటీ కాంట్రాక్టు చెల్లకుండా పోయే సందర్భాలు
3.6 కొనసాగే గ్యారంటీ
3.7 పూచీదారు బాధ్యత
3.8 పూచీదారు బాధ్యత విమోచన
3.9 పూచీదారు హక్కులు
3.9.1 ప్రధాన రుణగ్రస్తునిపై హక్కులు
3.9.2 రుణదాతపై హక్కులు
3.9.3 సహ పూచీదారులపై హక్కులు
3.10 ఇండెమ్నిటీ హోల్డరు బాధ్యత
3.11 సారాంశం
3.12 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
3.13 మాదిరి పరీక్షా ప్రశ్నలు
3.14 సిఫార్సు చేసిన పుస్తకాలు
3.15 పదకోశం.


## 3.0 ఉద్దేశాలు

ఇండెమ్నిటీ, గ్యారంటీ కాంట్రాక్టుల గురించిచర్చించడంఈ భాగం ఉద్దేశం. ఈ భాగం చదవడం పూర్తి చేసిన తరువాత మీరు :

- ఇండెమ్నిటీ, గ్యారంటీ కాంట్రాక్టులమధ్య తేడాలను గుర్తించగలరు.
- గ్యారంటీ కాంట్రాక్టులు చెల్ల కుండాపోయే సందర్భాలను పేర్కొనగలరు.
- పూచీదారు బాధ్యత విమోచనకు సంబంధించిన వివిధ ఏర్పాటులను గురించి తెలుసుకోగలరు.
- పూచీదారుల హక్కులను గుర్తించగలరు.

## 3.1 పరిచయం

ఇండెమ్నిటీ, గ్యారంటీ కాంట్రాక్టులు, సాధారణ కాంట్రాక్టుల కోవకు చెందినవే కొన్ని సాధారణ కాంట్రాక్టుల సూత్రాలన్నీ వీటికి వర్తిస్తాయి. ఇండెమ్నిటీ, గ్యారంటీ కాంట్రాక్టులకు సంబంధించిన సూత్రాలు ఇండియన్ కాంట్రాక్టు చట్టంలోని 8వ చాప్టరు (124 నుంచి 147 సెక్షనులు) లో పేర్కొనడం జరిగింది.

BRAOU

ఇండెమ్నిటీ, గ్యారంటీ కాంట్రాక్టులకు సంబంధించిన వివిధ న్యాయాత్మక విషయాలను గురించి చర్చిద్దాం.

## 3.2 ఇండెమ్నిటీ కాంట్రాక్టులు (Contracts of Indemnity)

ఒక పార్టీ, తన నడవడిక వల్లగానీ, మరే ఇతర వ్యక్తి నడవడిక వల్లగానీ, మరొకరికి కలిగే నష్టాన్ని తాను పూర్తి చేయగలనని చేసిన వాగ్దానం ద్వారా ఏర్పడిన కాంట్రాక్టును ఇండెమ్నిటీ (నష్టపూర్తి) కాంట్రాక్టు అంటారు. కాంట్రాక్టు చట్టం సెక్షన్ 124లో ఆ నిర్వచనం ఇవ్వడం జరిగింది ఉదాహరణకు, C కి B అనే వ్యక్తి రూ.1,000/- రుణపడి ఉన్నాడనుకోండి. ఆ రుణాన్ని రాబట్టుకోవడానికి C,B పై తీసుకొనే అన్ని న్యాయశాస్త్ర చర్యల పర్యవసానాలకు, వచ్చే యావత్తు నష్టానికి తాను బాధ్యత వహిస్తానని A,B తో కాంట్రాక్టు చేసుకొంటే, దానిని ఇండెమ్నిటీ కాంట్రాక్టు అంటారు. A ని ఇండెమ్నిఫైయర్ (Indemnifier) (నష్టపరిహర్త) అంటారు. B ని ఇండెమ్నిటీ హోల్డర్ (indeminity Holder) (నష్టపూర్తి పొందినవాడు) అంటారు.

ఈ సెక్షన్ నష్టపూర్తి చేయడానికి ప్రచ్ఛన్నమైన వాగ్దానాన్ని ఏమీ చేర్చలేదు. అయితే చాలా కేసుల్లో భారతీయ న్యాయస్థానాలు ఇండెమ్నిటీ కాంట్రాక్టులలో ఇండెమ్నిటీకి ప్రచ్ఛన్నమైన వాగ్దానాలు చేరి ఉన్నాయని గమనించడమైంది. ఉదాహరణకు, A ఒక వస్తువు యజమాని . ఆ వస్తువుపోయింది దానిని B కనుక్కొన్నాడు. దానిని అమ్మడం కోసం B ఒక వేలం పాటదారుకు (Auctioneer) పంపించాడు. ఆ వేలంపాటదారు దానిని అమ్మివేశాడు. ఆ వేలం పాటదారునుంచి తన వస్తువును అమ్మినందుకు A నష్టపరిహారాన్ని రాబట్టుకొంటాడు. వేలం పాటదారు ఆ నష్టాన్ని B నుంచి రాబట్టుకోవచ్చు ఆవస్తువును అమ్మడంలో B కి గల అధికారంలో ఉన్న లోపం వల్ల వేలంపాటదారుకు ఏదైనా నష్టం సంభవిస్తే, ఆ నష్టం నుంచి వేలం పాటదారును B రక్షించే ప్రచ్ఛన్నమైన వాగ్దానం ఇమిడి ఉంది.

సక్రమైన కాంట్రాక్టుకు ఉండాల్సిన ముఖ్యాంశాలన్నీ ఇండెమ్నిటీ కాంట్రాక్టుకు ఉండాలి. బలప్రయోగం కిందగానీ, న్యాయవిరుద్ధమైన ఉద్దేశంకోసంగానీ ఇచ్చిన ఇండెమ్నిటీ చెల్లదు. ఇండెమ్నిటీ కాంట్రాక్టు స్పష్టమైంది కావచ్చు; లేదా ప్రచ్ఛన్నమైంది కావచ్చు. ఉదాహరణకు, ఏజెన్సీ కాంట్రాక్టులో ఏజెంట్‌కు నష్టపూర్తి చేస్తానని ప్రచ్ఛన్నమైన వాగ్దానాన్ని ప్రిన్సిపల్ చేస్తాడు. అదే విధంగా వాటాలు బదిలీ అయినప్పుడు ఆ బదిలీ రిజిస్ట్రేషన్ ముందు భవిష్యత్తులో చేసే పిలుపులకు (Calls) బదిలీచేసిన వ్యక్తికి నష్టపూర్తికి ప్రచ్ఛన్నంగా వాగ్దానం చేయాల్సిన బాధ్యత బదిలీ పొందిన వ్యక్తిపై ఉంది.

BRAOU

## 3.3 గ్యారంటీ కాంట్రాక్టులు (Contracts of Guarantee)

ప్రధాన ఋణగ్రస్తుడు తాను చేసిన ప్రామిస్‌ను నెరవేర్చకపోయినా, తీసుకొన్న బాధ్యతను నిర్వర్తించకపోయినా ఆ ప్రామిస్‌ను తానే నెరవేరుస్తానని, ఆ బాధ్యతను తానే నిర్వర్తిస్తానని చేసిన ప్రామిస్‌ద్వారా ఏర్పడిన కాంట్రాక్టును గ్యారంటీ కాంట్రాక్టు అంటారు. అట్లా హామీ ఇచ్చిన వ్యక్తిని హామీదారు (Surity) అనీ, ఎవరి తరపున తాను బాధ్యత వహిస్తానని హామీ ఇచ్చాడో అతనిని ప్రధాన ఋణగ్రస్తుడనీ, (Principal Debtor) ఎవరికైతే హామీ ఇవ్వడం జరిగిందో అతనిని ఋణదాత (Creditor) అంటారు. గ్యారంటీ వ్రాతపూర్వకంగా ఉండవచ్చు; లేదా మాటలద్వారా చేయవచ్చు.

ఒక వ్యక్తి ఋణాన్ని పొందడానికిగానీ, అరువుమీద సరుకుల్ని పొందడానికిగానీ, ఉద్యోగాన్ని పొందడానికిగానీ గ్యారంటీ కాంట్రాక్టులో ప్రవేశించడం జరుగుతుంది. ఉదాహరణకు, B కి A రూ. 1000/-లు అప్పుగా ఇస్తాడు. B ఆ అప్పును తిరిగి చెల్లించకపోతే, తాను చెల్లిస్తానని C,A కు ప్రామిస్ చేస్తాడు. ఇది గ్యారంటీ కాంట్రాక్టు. అదే విధంగా B అభ్యర్థన మీద B యొక్క యజమానికి ఏదైనా B నష్టాన్ని చేస్తే తాను భరిస్తానని A వాగ్దానం చేస్తాడు. ఇది గ్యారంటీ కాంట్రాక్టు.

గ్యారంటీ కాంట్రాక్టులో మూడు ప్రత్యేక కాంట్రాక్టులున్నాయి. అవి :

1. ప్రధాన ఋణగ్రస్తుడూ, ఋణదాతమధ్య.

2. ఋణదాత, హామీదారు మధ్య

3. హామీదారు, ప్రధాన ఋణగ్రస్తుని మధ్య. ఇందులో ప్రధానఋణగ్రస్తుడు, హామీదారుగా వ్యవహరించమని హామీదారుని అర్థిస్తాడు. హామీదారు ఏదైనా బాధ్యత వహించవలసి వస్తే , ఆ నష్టాన్ని భర్తీచేయడానికి అతను ప్రచ్ఛన్నంగా వాగ్దానం చేస్తాడు.

గ్యారంటీ కాంట్రాక్టుకు న్యాయస్థానంలో అమలుజరపదగిన బాధ్యత తప్పకుండా ఉండాలి. ఆ బాధ్యత వర్తమానంలో ఉండవచ్చు; లేదా భవిష్యత్తులో ఉండవచ్చు. ఉదాహరణకు, కాలదోషం పట్టిన అప్పు అమలుపరడానికి వీలులేని బాధ్యత. దానికిచ్చిన గ్యారంటీ వ్యమైందికాదు. అయితే మైనర్‌చేసిన అప్పుకు ఇచ్చిన గ్యారంటీ దీనికొక మినహాయింపు. కాశీబీ Vs. శ్రీపత్ (Kashi Be Vs. Shripat) అనే కేసులో ఒక మైనర్ చేసిన అప్పుకు గ్యారంటీ ఇవ్వడమైంది. ఆ అప్పు వ్యవహారం చెల్లనిదీ, న్యాయస్థానంలో అమలు జరుపరానిదీ అయినప్పటికీ హామీదారుని ప్రధాన రుణగ్రస్తునిగా బాధ్యుడ్ని చేయడమైంది.

## 3.4 ఇండెమ్నిటీ కాంట్రాక్టుకూ, గ్యారంటీ కాంట్రాక్టుకూ మధ్యగల తేడాలు

1. ఇండెమ్నిటీ కాంట్రాక్టులో రెండు పార్టీలుంటాయి – ఇండెమ్నిఫైయర్ ఇండెమ్నిటీ హోల్డర్. గ్యారంటీ కాంట్రాక్టులో మూడ పార్టీలుంటాయి. రుణదాత, ప్రధాన రుణగ్రస్తుడు, హామీదారు..

2. ఇండెమ్నిటీ కాంట్రాక్టులో ఇండెమ్నిఫైయర్ బాధ్యత ప్రధానమైంది. గ్యారంటీ కాంట్రాక్టులో హామీదారు బాధ్యత అనుషంగికమైంది. ప్రధాన ఋణగ్రస్తుడు తన బాధ్యతల్ని నెరవేర్చడంలో విఫలమైతే హామీదారు బాధ్యుడవుతాడు.

3. గ్యారంటీ కాంట్రాక్టులో ప్రస్తుతం తీర్చవలసిన అప్పుని నెరవేర్చడానికి గానీ నెరవేర్చవలసినవి గానీ ఉంటుంది. వాటిని నెరవేర్చేందుకుహామీదారు గ్యారంటీ ఇస్తాడు. ఇండెమ్నిటీ కాంట్రాక్టులో ఇండెమ్నిఫైయర్ బాధ్యత భవిష్యత్తులో ఉత్పన్నమయ్యే ఆగంతుక నష్టభయం పైనేఉంటుంది.

4. గ్యారంటీ కాంట్రాక్టులో, హామీదారు రుణదాతకు ఇవ్వాల్సిన సొమ్మంతా ఇచ్చిన తర్వాత తన పేరుతోనే ప్రధాన రుణగ్రస్తునిపై చర్యతీసుకోవచ్చు. ఇండెమ్నిటీ కాంట్రాక్టులో కొన్ని ప్రత్యేకమైన సందర్భాల్లో తప్ప, నష్టం ఇండెమ్నిఫైయర్ పైనే పడుతుంది.

5. కాంట్రాక్టు ఆఫ్ గ్యారంటీలో హామీదారుడు ఋణగ్రస్తుని అభ్యర్థనపై హామీ ఇవ్వడం జరుగుతుంది. కాని కాంట్రాక్ట్ ఆఫ్ ఇండెమ్నిటీలో ఇండెమ్నిఫయర్ ఋణగ్రస్తుని అభ్యర్థన లేకుండానే వ్యవహరించడం జరుగుతుంది.

6. ఇండెమ్నిటీ కాంట్రాక్టు నష్ట పరిహారాన్ని పూరించడానికి ఏర్పడేది. కాని గ్యారంటీ కాంట్రాక్టు ఒక వ్యక్తి చెల్లించవలసిన ఋణానికి కాని ఒక ఉద్యోగి యొక్క సత్ప్రవర్తనకు కాని ఇచ్చే హామీ మాత్రమే.

7. ఇండెమ్నిటీ కాంట్రాక్టులో ఒక కాంట్రాక్టు మాత్రమే కలదు. అది ఇండెమ్నిఫైయిడ్ మరియు ఇండెమ్నిఫైయర్ మధ్యలో కాని గ్యారంటీ కాంట్రాక్టులో మూడు కాంట్రాక్టులు కలవు. అవి ఋణగ్రస్తుడు – ఋణదాతల మధ్య, ఋణదాత – హామీదారు మధ్య హామీదారుడు – ఋణగ్రస్తుని మధ్య ఉంటాయి.

BRAOU

## 3.5 గ్యారంటీ కాంట్రాక్టులు చెల్లకుండా పోయే పరిస్థితులు

కింద పేర్కొన్నసందర్భాలలో గ్యారంటీ కాంట్రాక్టు చెల్లకుండా పోతుంది.

**1. అసత్యవర్ణన :** రుణదాత అసత్య వర్ణన చేయడం వల్ల, లేదా అతనికి తెలిసి ముఖ్యమైన సమాచారాన్ని తప్పుగా తిప్పి చెప్పడం వల్ల గ్యారంటీ కాంట్రాక్టు ఏర్పరిస్తే, ఆ కాంట్రాక్టు చెల్లదు ( సె. 142)

**2. దాయడం :** ముఖ్య విషయాలపై, మౌనం వహించడం ద్వారా రుణదాత గ్యారంటీని పొందితే, అది చెల్లనిదవుతుంది. (సె. 143)

1,000 టన్నుల ఇనుము B కి సప్లయ్ చేయడానికి, చెల్లింపునకుగాను C కి G గ్యారంటీ ఉంటాడు. మార్కెట్ ధరపైన టన్నుకు రూ. 5 లు B చెల్లించడానికీ, ఆహెచ్చు మొత్తాన్ని పాత అప్పును తీర్చడానికి B, C లు రహస్యంగా ఒప్పందానికి వస్తారు. ఈ రహస్య ఒప్పందం విషయం G కి తెలియదు. G హామీదారుగా బాధ్యుడుకాడు.

**3. సహహామీదారు (Co-surety) చేరనప్పుడు :** ఒకరు గ్యారంటీ ఇచ్చేటప్పుడు, మరొక హామీదారు కూడా చేరితే గానీ, రుణదాత గ్యారంటీ ఆధారంగా వ్యవహరించగూడదనే షరతు మీద కాంట్రాక్టు చేసుకొంటే, తరవాత చేరతాడనుకొన్న సహ హామీదారు చేరకపోతే, గ్యారంటీ కాంట్రాక్టు రద్దయిపోతుంది. (సె. 144)

**4. ముఖ్యాంశాలు లోపించడం:** కాంట్రాక్టుకు ఉండాల్సిన ముఖ్యాంశాల్లో ఒకటిగానీ అంతకంటే ఎక్కువగానీ లోపించినప్పుడు గ్యారంటీ కాంట్రాక్టు చెల్లనిదవుతుంది. (ఉదా: స్వేచ్ఛా సమ్మతి లేనప్పుడు లేదా ఉద్దేశం న్యాయవిరుద్ధమైనప్పుడు )

## అవగాహన ప్రశ్న – 1

C,B దగ్గర తీసుకుంటున్న రూ 1000/-ల అప్పుకు D హామీదారుగా ఉంటే తాను కూడా హామీదారుగా ఉంటానని A చెప్తాడు. హామీదారుగా ఉండటానికి D నిరాకరిస్తాడు. A హామీదారుగా బాధ్యత వహించాలా?

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

## 3.6 అవిచ్ఛిన్నమైన గ్యారంటీ (Continuing Guarantee)

వ్యవహారాల శ్రేణికి సంబంధించిన గ్యారంటీని అవిచ్ఛిన్నమైన గ్యారంటీ అంటారు. (సె.129). ఒకే ఒక వ్యవహారానికి సంబంధించిన గ్యారంటీని సామాన్య గ్యారంటీ (Simple guarantee) లేదా నిర్దిష్టమైన గ్యారంటీ (Specific guarantee) అంటారు.

ఉదాహరణకు, తన జమీందారీ తాలూకు అద్దెల వసూలునిమిత్తం B అనేవ్యక్తి C ని గుమాస్తాగా వేసుకొంటాడనే ఉద్దేశంతో, D అనే వ్యక్తి రూ. 5000/- మేరకు అద్దెల వసూలు, చెల్లింపునకు బాధ్యునిగా ఉంటానని వాగ్దానం చేస్తాడు. ఇది అవిచ్ఛిన్నమైన కాంట్రాక్టు.



BRAOU

**అవిచ్ఛిన్నమైన గ్యారంటీ ఉపసంహరణ**

కింద పేర్కొన్న పరిస్థితుల్లో అవిచ్ఛిన్నమైన గ్యారంటీ ఉపసంహరణ చెందుతుంది.

**1. హామీదారు ఇచ్చే ఉపసంహరణ నోటీసువల్ల :** నోటీసు ఇచ్చిన తర్వాత జరిగే వ్యవహారాలకు సంబంధించి హామీదారు బాధ్యతల ఉపసంహరణకు ఆ నోటీసు పని చేస్తుంది. ఆ నోటీసుకు ముందు వ్యవహారాలకు అతను బాధ్యుడు అవుతాడు. (సె. 130)

**2. హామీదారు మరణం వల్ల :** అందుకుభిన్నంగాకాంట్రాక్టులో వ్రాసివుంటే తప్ప. హామీదారు మరణం భవిష్యత్తులో జరిగే వ్యవహారాలకు సంబంధించి అవిచ్ఛిన్నమైన గ్యారంటీ ఉపసంహరణకు దారితీస్తుంది.

భిన్నంగా కాంట్రాక్టులో వ్రాసి ఉంటేతప్ప, హామీదారు మరణానికి ముందు ప్రవేశించిన వ్యహారాలన్నింటికిహామీదారు ఆస్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది. హామీదారు మరణం గురించి రుణదాతకు నోటీసు అందాల్సిన అవసరంలేదు.

హామీదారు బాధ్యత ఏ పరిస్థితుల్లో విమోచన చెందుతుందో అవిచ్ఛిన్నమైన గ్యారంటీ కూడా ఇదే పరిస్థితుల్లో ముగింపుకు వస్తుంది.

## 3.7 పూచీదారు బాధ్యత (Sureties Liability)

హామీదారు బాధ్యత గురించి ప్రాథమిక సూత్రం, సెక్షన్ 128 లో పేర్కొన్నట్లు, ఏమిటంటే హామీదారుకు ఉండే బాధ్యత ప్రధాన రుణగ్రస్తుని బాధ్యతతో సమంగా ఉంటుంది. అయితే అగ్రిమెంట్ ద్వారా హామీదారు తన బాధ్యతకు ఒక పరిమితిని ఏర్పరచుకోవచ్చు.

ఉదాహరణకు, C స్వీకృతి ఇచ్చిన బిల్లు చెల్లింపునకు B కి A గ్యారంటీ ఇస్తాడు. ఆ బిల్లును C అనాదరణ చేశాడు. బిల్లు మొత్తానికేకాకుండా, ఆ బిల్లుమీద అయ్యే వడ్డీకి, ఇతరత్రా ఖర్చులకు కూడా A బాధ్యుడవుతాడు.

**ఏ) సహ వ్యాప్తి (Co - extensive)**

హామీదారు బాధ్యతకు సంబంధించి మొదటి సూత్రం హామీదారు బాధ్యత ప్రధాన రుణగ్రస్తుని బాధ్యతతో సహవ్యాప్తి చెంది ఉంటుంది. 'ప్రధాన రుణగ్రస్తునితో సహవ్యాప్తి చెంది ఉండటం' అనేది హామీదారు గరిష్ఠ బాధ్యతను తెలియజేస్తుంది. ప్రధాన రుణగ్రస్తుడు ఏ మొత్తానికి బాధ్యత వహిస్తాడో అంత మొత్తానికి హామీదారు కూడా బాధ్యత వహిస్తాడు. అంతకుమించి కాదు. ఉదాహరణకు, నందలాల్ Vs. సూరజ్‌మల్ కేసులో అప్పు కుదువ పత్రం చెల్లింపునకు గ్యారంటీ ఉంటే, అప్పు మొత్తం సొమ్ముకే కాకుండా, దానిమీద అయ్యే వడ్డీకి, ఇతరత్రా ఖర్చులకు కూడా హామీదారు బాధ్యుడవుతాడని తీర్పు ఇవ్వడమైంది.

హామీదారు బాధ్యతకు పూర్వపు షరతు ఉన్నట్లయితే, ఆ షరతు పూర్తయ్యే వరకు అతను బాధ్యుడుకాడు. ఉదహరణకు, నేషనల్ ప్రొవిన్షియల్ బ్యాంకు, ఇంగ్లాండ్ Vs బ్రాకస్‌బరీ అనే కేసులో ప్రతివాది ఒక గ్యారంటీపైన సంతకంచేశాడు. ఆ గ్యారంటీ అసలు సమిష్టిది. దానిపై మరో ముగ్గురు సంతకంచేయాలి. అయితే ఒకరు సంతకం చేయలేదు. అతని సంతకం తొలగింపునకు సహ హామీదార్లకూ, బ్యాంకుకూ మధ్య అగ్రిమెంట్ ఏమీలేదు. కాబట్టి, ప్రతివాది బాధ్యత ఏమీలేదని తీర్పు ఇవ్వడమైంది. బాధ్యత బేషరతుగా ఉంటే, కోర్టు తనంతటతాను షరతను కొత్తగా విధించలేదు

ఉదాహరణకు, బ్యాంక్ ఆఫ్ బీహార్ Vs. దామోదర్ ప్రసాద్ అనే కేసులో ప్రతివాది ఒక బ్యాంకు అప్పుకు గ్యారంటీ ఇచ్చాడు. డబ్బు చెల్లింపు జరక్కపోవడంతో ప్రతి వాదిపై దావావేయడం జరిగింది. ప్రధాన ఋణగ్రస్తునినుంచి సొమ్మురాబట్టుకోవడానికి చర్యలన్నింటినీ ముగించిన తర్వాత బ్యాంకువారు గ్యారంటీని

అమలులో పెట్టవచ్చునని విచారణ కోర్టువారు డిక్రీ ఇవ్వడం జరిగింది. ఆ డిక్రీని పాట్నా హైకోర్టు ఖాయపరిచింది. అయితే సుప్రీంకోర్టువారు తోసివేయడం జరిగింది.

**బి) తన బాధ్యతకు పరిమితి ఏర్పరుచుకోవడానికి హామీదారు హక్కు**

హామీదారు మొత్తం అప్పుకు బాధ్యత వహించినప్పుడు పై సూత్రం అన్వయిస్తుంది. అయితే తన బాధ్యతను పరిమితం చేసుకొనే అవకాశం హామీదారుకుంది. ఉదాహరణకు, హాబ్సన్ Vs. బాస్ (Abson Vs. Boss) అనే కేసులో "ఈ గ్యారంటీకింద నా బాధ్యత ఎప్పటికైనా £ 250 లకు మించడానికి వీల్లేదు." అని హామీదారు స్పష్టంగా ప్రకటించడం జరిగింది. అట్లాంటప్పుడు, ప్రధాన ఋణగ్రస్తుడు ఎంతబాకీ ఉన్నప్పటికీ, హామీదారు బాధ్యత నిర్దిష్టమైన మొత్తానికి మించి ఉండదు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఉన్న ఒకకేసులో (యార్లగడ్డ బాపన్న దేవత Vs.చిన వెంకయ్య) హామీ కాంట్రాక్టులో హామీదారు రూ. 15,000/-వరకు బాధ్యుడనే క్లాజు ఉన్నప్పటికీ, తుదిసారిగా డిక్రీ అయ్యే మొత్తానికి అతను బాధ్యత వహించాల్సి ఉంటుందని మళ్లీ ప్రకటించడమైంది. ఆ క్లాజు రూ. 15,000/-లకు మించకుండా అనే అర్థాన్ని తెలియజేస్తుందని కోర్టు తీర్పునిచ్చింది.

## 3.8 బాధ్యతనుంచి హామీదారు విమోచన

హామీదారు అతని బాధ్యతల నుంచి విముక్తి పొందడానికి సంబంధించిన న్యాయాంశాలను 131 నుంచి 144 వ సెక్షన్లలో ఈ కింది విధంగా పొందుపరడమైంది.

### 1. ఉపసంహరణ (revocation) ద్వారా (సెం. 130)

సాధారణంగా ఇచ్చిన గ్యారంటీని ఉపసంహరించుకోవడానికి వీలులేదు. అయితే సెక్షన్ 130 కిందివిధంగా పేర్కొంటున్నది.

"ఋణదాతకు నోటీసు ఇవ్వడం ద్వారా భవిష్యత్తులోని వ్యవహారాలకు సంబంధించి హామీదారు ఎప్పుడైనా అవిచ్ఛిన్నమైన గ్యారంటీని ఉపసంహరించుకోవచ్చు.

ఉదాహరణకు C కోసం A అభ్యర్థన మీద B బిల్లులను డిస్కౌంట్ చేయడానికి ఒప్పుకుంటాడు. అందుకు B కి A హామీగా ఉంటాడు. ఆ హామీ 12 మాసాలకుగాను రూ. 5,000/- మేరకు ఉంటుంది. C కోసం B రూ. 2000/-లకు బిల్లులను డిస్కౌంట్ చేస్తాడు. మూడు నెలలు తర్వాత A తన గ్యారంటీని ఉపసంహరించుకొంటాడు. ఈ ఉపసంహరణ B చేసే తర్వాత డిస్కౌంట్ బాధ్యతగురించి A ను విముక్తునిగా చేస్తుంది. C చెల్లించకపోతే, రూ. 2000/-ల మేరకు B కి A బాధ్యుడవుతాడు.

### 2. హామీదారు మరణంవల్ల (సె. 131)

మరోవిధంగా కాంట్రాక్టు లేనిపక్షంలో, అవిచ్ఛిన్నమైన గ్యారంటీ హామీదారు మరణం వల్ల కూడా విమోచనం చెందుతుంది. ఆ విమోచన భావి వ్యవహారాలకే పరిమితమవుతుంది. అంతకుముందు గల బాధ్యతకు హామీదారు వారసులమీద వ్యాజ్యం తీసుకురావచ్చు.

### 3. మార్పువల్ల (సె. 133)

న్యాయస్థానాలు ఎల్లప్పుడూ హామీదారు ఆసక్తిపట్ల పక్షపాతంతో కూడిన శ్రద్ధ కనబరిచి నట్లు తెలియవస్తోంది. "హామీదారు అభిమానించిన ఋణగ్రస్తునిగా పరిగణించబడతాడు. అతని బాధ్యత ధర్మబద్ధమైంది." ప్రాథమికంగా గ్యారంటీ కాంట్రాక్టు అత్యంత విశ్వాసపాత్ర మైంది కాకపోవచ్చు. కాని ఒకసారి గ్యారంటీ ఇచ్చిన తర్వాత అత్యంత విశ్వాస పాత్రతను ఏర్పరుచుకోవాల్సిన బాధ్యత ఋణదాతపైన ఉంటుంది. ఋణదాత తాను ప్రధాన ఋణగ్రస్తునితో చేసుకొన్న కాంట్రాక్టులోని షరతులనుగాని, స్వభావ స్వరూపాల్నిగాని హామీదారు అంగీకారంలేకుండా మార్పుచేస్తే హామీదారు విముక్తుడవుతాడని న్యాయస్థానాలు భావించడమైంది.

BRAOU

**ఉదాహరణలు :** ఎ) C యొక్క బ్యాంకులో మేనేజరుగా B ప్రవర్తనకు A హామీదారుగా ఉంటాడు. తర్వాత A అంగీకారం లేకుండా B,C లు ఒక కాంట్రాక్టు ఏర్పరుచుకుంటారు. దాని ప్రకారం B జీతాన్ని పెంచేటట్లు, ఓవర్‌డ్రాఫ్టుపై వచ్చే నష్టాలకు నాలుగోవంతు మేరకు అతను బాధ్యత వహించాలి. B ఒక ఖాతాదారుకు ఓవర్‌డ్రాఫ్ట్ సదుపాయాన్ని కలిగిస్తాడు. తత్ఫలితంగా బ్యాంకుకొంత సొమ్మును కోల్పోతుంది. తన అంగీకారం లేకుండా కాంట్రాక్టులో జరిగిన మార్పుకు A తన బాధ్యత నుంచి విముక్తడవుతాడు. ఆ నష్టాన్ని భర్తీచేసే బాధ్యత A కు ఉండదు.

బి) C తన ఆఫీసులో B ని ఉద్యోగస్తునిగా నియమిస్తాడు. B ప్రవర్తనకు C కి A గ్యారంటీ ఇస్తాడు. B చెయ్యాల్సిన విధులను విధాన సభ చట్టం నిర్దేశిస్తుంది. ఆ తర్వాత ఒక చట్టం ద్వారా ఆఫీసు స్వరూప స్వభావాలను పూర్తిగా మార్చివేయడం జరుగుతుంది. ఆ పైన B చెడుగా ప్రవర్తిస్తాడు. కొత్తగా సవరించిన చట్టం వల్ల విధి నిర్వహణలో B ప్రవర్తనకు సంబంధంలేకపోయినా భావిబాధ్యత నుంచి చట్టంలో మార్పువల్ల A తన గ్యారంటీ కాంట్రాక్టు నుంచి విముక్తి పొందుతాడు.

సి) B ని సరుకులమ్మే గుమాస్తాగా సాలుసరి జీతం మీద నియమించడానికి C అంగీకరిస్తాడు. ఎప్పుడు వసూలైన డబ్బు అప్పుడు B విధిగా జమకట్టడానికి A,C కి హామీదారుగా ఉంటాడు. తర్వాత A కి తెలియకుండా, అతని అంగీకారాన్ని పొందకుండా B,C లు ఒక కాంట్రాక్టు చేసుకొంటారు. దాని ప్రకారం నిర్ణీతమైన జీతం లేకుండా అమ్మిన వస్తువులపై B కి కమీషన్ చెల్లించడమవుతుంది. ఆ తర్వాత B దుష్ప్రవర్తనపై A కు ఎట్లాంటి బాధ్యత ఉండదు.

డి) A,C కి ఒక అవిచ్ఛిన్నమైన గ్యారంటీ ఇస్తాడు. ఈ గ్యారంటీ B కి అరువుమీద C ఆయిల్ సప్లయ్ చేసినందుకు గ్యారంటీ పరిమితి రూ. 3,000/–లు. ఆ తర్వాత B,C లు ఒకఅగ్రిమెంట్ చేసుకొంటారు. దాని ప్రకారం C,B కి ఆయిల్ సప్లయ్ చేయాలి. B నగదు చెల్లించాలి. ఆ నగదు B,C ల మధ్య ఉన్న అప్పులకు అన్వయింప జేయాలి. ఈ కొత్త అగ్రిమెంట్ తర్వాత సప్లయ్ చేసిన ఆయిల్‌కు A బాధ్యుడు కాడు.

ఇ) మార్చి 1 వ తేదీన B కి రూ. 5000/–లు ఇవ్వడానికి C ఒప్పుకుంటాడు. ఆ చెల్లింపునకు A గ్యారంటీ ఇస్తాడు. C జనవరి 1వ తేదీన రూ. 5000/–లు B కి చెల్లిస్తాడు. కాంట్రాక్టులో మార్పు ఉంది కాబట్టి A తన బాధ్యతనుంచి విముక్తుడవుతాడు. ఆ డబ్బుకోసం మార్చి 1వ తేదీ ముందు B మీద C దావా వేయవచ్చు.

**4. ప్రధాన ఋణగ్రస్తుని విమోచన లేదా విడుదల**

ఋణదాత, హామీదారుకు తెలియకుండా, ప్రధాన ఋణగ్రస్తుని, అతని బాధ్యతనుంచి విడుదలచేస్తే, లేదా ఋణదాత చేసిన పొరపాటువల్ల, తీసుకొన్న చర్యవల్ల ప్రధాన ఋణగ్రస్తుడు తన బాధ్యత నుంచి తప్పుకొనే స్థితి ఏర్పడితే, హామీదారుని హామీ బాధ్యత రద్దయిపోతుంది. (సె. 134)

A భూమి మీద చెరకును పండించి నిర్ణీతమైన ధరకు B కి డెలివరీ చేసేటట్లు A, B లు కాంట్రాక్టు చేసుకుంటారు. ఈ కాంట్రాక్టును A నెరవేర్చడానికి C గ్యారంటీ ఇస్తాడు. A భూమిని సాగుచేయడానికి నీరు అవసరమవుతుంది. ఆ నీటిని మళ్లించి పంట పండించడానికి B ఆటంకాన్ని కలిగిస్తాడు. తాను ఇచ్చిన గ్యారంటీకి C బాధ్యుడు కాడు.

**5. ప్రధాన ఋణగ్రస్తునితో ఏర్పాటు**

ప్రధాన ఋణగ్రస్తునితో ఋణదాత రాజీపడడంగాని, ఎక్కువ కాలవ్యవధి ఇవ్వడానికి ఒప్పుకోవడం గాని, అసలు దావా వేయనని వాగ్దానమివ్వడం గానిహామీదారుకు తెలియపరచకుండా చేస్తే, హామీదారుని బాధ్యత రద్దయిపోతుంది. ఒక వేళ హామీదారు ఒప్పుకొంటే అందుకు హామీదారు బాధ్యత వహించాల్సి ఉంటుంది.(సె. 135)

**మూడోపార్టీతో :** ప్రధాన ఋణగ్రస్తుని అదనపు కాలవ్యవధి ఇవ్వడమనేది ఋణదాత నేరుగా, ప్రధాన ఋణగ్రస్తునితో చేసుకొన్న కాంట్రాక్టు ద్వారా కాక, మూడో పార్టీతో చేసుకొన్న కాంట్రాక్టు ద్వారా జరిగితే, హామీదారు బాధ్యతరద్దుకాదు. (సె. 136)

ఉదాహరణకు B మీద వ్రాయబడిన D చేత గ్యారంటీ ఇవ్వబడిన బిల్లు చెల్లించాల్సిన కాలం వచ్చిన తర్వాత కూడా, దానికి హోల్డర్ గా ఉన్న C,M తో B కి మరికొంత కాలవ్యవధి ఇవ్వటానికి అంగీకరించాడు.దీనివల్ల D హామీ బాధ్యత రద్దుకాదు.

**6. దావా వేయడానికి ఋణదాత సహనం హామీదారుని విమోచనం చేయదు.**

ప్రధాన రుణగ్రస్తునిపై దావా వేయడానికి నిశ్చయించుకొని కూడా ఋణదాత కొంత కాలవ్యవధి ఇచ్చినంత మాత్రంచేత, ఇంకా తనకున్న ఇతర హక్కులను వెంటనే అమలు పరచనంత మాత్రంచేత , అట్లాంటి పరిస్థితుల్లో హామీ బాధ్యత రద్దవుతుందని మొదట్లోనే కాంట్రాక్టులో వ్రాసి ఉంటేతప్ప, హామీ బాధ్యత రద్దుకాదు. (సె.137)

**ఉదాహరణలు :** 1) G హామీదారునిగా ఉన్న అప్పు B,C కి ఇవ్వవలిసి ఉన్నాడు. అప్పు తీర్చాల్సిన కాలంవచ్చింది. C, B పై దావా వేయకుండా సంవత్సరం ఆగాడు. అందువల్ల G హామీబాధ్యత రద్దుకాదు.

2) అప్పుకాలదోషం పట్టకముందు రుణదాత, ప్రధాన రుణగ్రస్తునిపై దావా తీసుకురానంత మాత్రంచేత హామీదారు బాధ్యత రద్దుకాదు. (మొహంతో సింగ్ Vs. యు. బాయి)

**7. ఒక సహ హామీదారుని (Co-Surety) విడుదల**

ఒకరికంటె ఎక్కువమంది సహ హామీదార్లు ఉన్నప్పుడు, వారిలో ఒకరిని రుణదాత విడుదల చేసినంత మాత్రాన మిగతా హామీదార్ల బాధ్యత రద్దుకాదు. అట్లా విడుదలైనప్పటిక మిగతా సహ హామీదార్లపట్ల బాధ్యతనుంచి ఆ విడుదలైన హామీదారు విడుదలకాడు. (సె. 138)

**8. హామీదారుకు చెందిన ఆఖరి నివారణ చర్యను బలహీనపరుస్తూ చేసే పొర పాటు లేదా వ్యవహారం**

రుణదాత చేసిన వ్యవహారంవల్లగాని, వ్యవహారం చేయకపోవడంవల్లగాని హామీ దారుకు నష్టం వాటిల్లితే, ఆఖరుకు తనకు రావాల్సిన దానిని హామీదారు రాబట్టుకోవడానికి వీలులేని పరిస్థితి ఏర్పడితే, అప్పుడు కూడా హామీదారుని హామీబాధ్యత రద్దయిపోతుంది. (సె. 139)

**ఉదాహరణలు** ఎ) C,B కి అప్పుగా కొంత డబ్బు ఇస్తాడు. దీనికిగాను సెక్యూరిటీగా C కి అనుకూలంగా B,S లు వ్రాసిన జాయింట్ప్రామిసరీ నోటు హామీగాఇవ్వడం జరుగుతుంది. దానితోపాటు B ఫర్నిచర్తాలూకు అమ్మకపు బిల్లుకూడా జతచేస్తారు. ప్రామిసరీ నోటుకింద ఆ ఫర్నిచర్ అమ్మిన సొమ్ముని జమకట్టుకొనే అధికారం C కి ఉంటుంది. ఆ తర్వాత C ఆ ఫర్నిచర్ను అమ్ముతాడు. అయితే అతని చెడు ప్రవర్తనవల్ల బుద్ధిపూర్వక నిర్లక్ష్యంవల్ల ఆ ఫర్నిచర్కు చాలా తక్కువ ధర వస్తుంది. ఆ ప్రామిసరీ నోటుకు సంబంధించి S బాధ్యత తీరిపోతుంది.

బి) B దగ్గర M ను తర్పీదుగా S ఉంచుతూ, M నమ్మకాన్ని గురించి తాను హామీఇస్తాడు. B నెలకొకసారైనా M చేస్తున్న పనిని పరిశీలించి, డబ్బు ఎప్పటికప్పుడు కట్టేటట్లుగా చూస్తూ ఉండటానికి అంగీకరిస్తాడు. అట్లాచేసిన వాగ్దానం ప్రకారం B,M ప్రవర్తనపై నిఘా ఉంచక అశ్రద్ధచేస్తాడు. ఆ అవకాశం చూసుకొని M ద్రవ్యాన్ని అపహరిస్తాడు. ఆనష్టానికి S,B కి బాధ్యుడు కాడు.

**9. సెక్యూరిటీ పోతే**

హామీదారు సమ్మతి లేకుండా రుణదాత సెక్యూరిటీ పోగొట్టుకున్నా, తిరిగి ఇచ్చేసినా, ఆ సెక్యూరిటీ విడుదలకు హామీదారు ఒప్పుకుంటే తప్ప, పోయిన సెక్యూరిటీ విలువ మేరకు హామీదారు బాధ్యత రద్దయిపోతుంది. (సె. 141)

**10. ఇతరాలు**

అసత్య వర్ణన ద్వారా గ్యారంటీ కాంట్రాక్టును పొందితే అది చెల్లదు. (సె. 142); వ్యవహారానికి సంబంధించిన ముఖ్య విషయాలపై మౌనం వహించడం (సె. 143); కాంట్రాక్టు షరతుల ప్రకారం సహ హామీదారు చేరకపోవడం (సె. 144)

BRAOU

## అవగాహన ప్రశ్న – 2

B, A కు ప్రధాన రుణగ్రస్తుడు ఈ అప్పుకు C హామీదారుగా ఉంటాడు. B కి పరిచయమున్నదైన ఒక వ్యక్తితో అప్పు చెల్లించడానికి B కి కొంత సమయాన్ని ఇస్తానని A వాగ్దానం చేస్తాడు. ఈ వాగ్దానం ప్రభావం గ్యారంటీ కాంట్రాక్టుపై ఏ విధంగా ఉంటుందో తెల్పండి.

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

## 3.9 పూచీదారు హక్కులు (Rights of Surety)

హామీదారుకు ప్రధాన రుణగ్రస్తునికి, రుణదాతకు, సహహామీదార్లకు సంబంధించిన కొన్ని హక్కులున్నాయి.

### 3.9.1 ప్రధాన రుణగ్రస్తునికి సంబంధించిన హక్కులు

ప్రధాన రుణగ్రస్తునికి సంబంధించినా హామీదారుకు రెండు రకాలైన హక్కులున్నాయి : i) ప్రతినివేశనహక్కు (Right of subrogation) ii) ఇండెమ్నిటీ హక్కు.

ప్రతినివేశన హక్కును గురిం చి సెక్షన్ 140 ఇట్లా తెలియజేస్తుంది.

చెల్లింపు లేదా నెరవేర్పు మీద హామీదారు హక్కులూ–గ్యారంటీ ఇచ్చిన రుణాన్ని చెల్లించాల్సిన తరుణం వచ్చినప్పుడు, లేదా గ్యారంటీ ఇచ్చిన మరే బాధ్యతనైనా ప్రధాన రుణగ్రస్తుడు నిర్వర్తించక మానినప్పుడు హామీదారు ఆ సొమ్మును చెల్లించిగాని, ఆ బాధ్యతను నిర్వర్తించడంగాని జరిగిన వెంటనే రుణదాతకు ప్రధాన రుణగ్రస్తునిపై ఉన్న అన్ని హక్కులూ సక్రమిస్తాయి.

తాను చెల్లించాల్సిందంతా హామీదారు చెల్లిస్తే, ప్రధాన రుణగ్రస్తునికి సంబంధించి రుణదాతకు ఉన్న హక్కులన్నీ హామీదారుకు సంక్రమిస్తాయి. "రుణదాత చెప్పుల్లో హామీదారు కాళ్లు పెడతాడు." ప్రధాన రుణగ్రస్తుని మీద దావా వేయడానికి రుణదాతకు హక్కు ఉంటుంది. రుణదాతహక్కుల ఒరవడిలోనే హామీదారు కూడా ప్రధాన రుణగ్రస్తునిపై వ్యాజ్యం వేయవచ్చు. ఉదాహరణకు, రీ : లాంప్లే ఐరన్ ఓర్ కంపెనీ లిమిటెడ్ (Re : Lampleigh iron ore Co. Ltd.,) అనే కేసుల్లో –

పరిసమాప్తిలో ఉన్న ఒక కంపెనీ డైరెక్టరు గ్యారంటీ ఇచ్చి, కంపెనీ చెల్లించాల్సిన అద్దెలను పరిసమాప్తికి ముందే చెల్లించాడు. రుణదాత స్థానాన్ని అతను ఆక్రమించుకోవచ్చుననీ, జరిగిన నష్టాన్ని భర్తీచేసుకోవడానికి అవసరమైతే రుణదాతపేరు మీదుగానే చర్యలన్నింటినీ తీసుకోవచ్చుననీ కోర్టు తీర్పునిచ్చింది.

ఇండెమ్నిటీ హక్కును గురించి సెక్షన్ 145లో తెలియజేయడం జరిగింది.

**నష్టపరిహారాన్ని చెల్లించడానికి ప్రచ్ఛన్నమైన వాగ్దానం**

ప్రతి గ్యారంటీ కాంట్రాక్టులోనూ హామీదారు నష్టపూర్తి చేస్తానని ప్రధాన ఋణగ్రస్తుడిచ్చిన వాగ్దానం ప్రచ్ఛన్నంగా ఉంటుంది. కాబట్టి హామీదారు గ్యారంటీ కాంట్రాక్టు కింద తాను చేసిన సక్రమ చెల్లింపులన్నీ, ప్రధాన రుణగ్రస్తుని దగ్గరనుంచి రాబట్టుకొనే హక్కుతో ఉంటాడు. అక్రమ చెల్లింపులు మాత్రం రాబట్టుకోలేడు.

ఉదాహరణలు : ఎ) B C, కి బాకీ ఉన్నాడు. ఆ బాకీకి A హామీదారుగా వున్నాడు. C డబ్బు అడగ్గా . A ఇవ్వకపోగా, దావావేయడం జరిగింది. ఆ దావాలో A కొన్ని సక్రమ మైన కారణాల్ని పురస్కరించుకొని ప్రతివాదం చేశాడు. చివరికి కోర్టువారు A మీద ఖర్చులతో సహ డిక్రీ ఇచ్చారు. ఆ తర్వాత A కి B నుంచి అసలు సొమ్ము, కోర్టు ఖర్చులు అన్నీ రాబట్టుకొనే హక్కు ఏర్పడుతుంది.

బి) B కి C కొంత డబ్బు అప్పుగా ఇచ్చాడు. ఆమొత్తాన్ని సెక్యూరిటీగా B అభ్యర్థన మీద, B వ్రాసిన బిల్లుకు A స్వీకృతి తెలుపుతాడు. బిల్లుదారైన C చెల్లింపు కోసం A ను డిమాండ్ చేయగా, A తిరస్కరించగా, కోర్టులో దావా వేయడం జరిగింది. తనకు సరైన కారణాలు లేకపోయినా A ప్రతివాదం చేస్తాడు. చివరకు బిల్లుపై మొత్తాన్ని కోర్టు ఖర్చులు A చెల్లిస్తాడు. కోర్టులో దావాను ప్రతిగా వాదించడానికి వాస్తవకారణాలు ఏమీ లేవు కాబట్టి కోర్టుకైన ఖర్చులు B నుంచి A రాబట్టుకోజాలడు. అయితే అసలు సొమ్మును రాబట్టుకోగలడు.

ప్రతి గ్యారంటీ కాంట్రాక్టులో హామీదారుకు ప్రధాన రుణగ్రస్తుడు నష్టపూర్తిచేసే ప్రచ్ఛన్న వాగ్దానం (implied promise) ఇమిడి ఉంటుంది. ఈ హక్కువల్ల ప్రధాన రుణగ్రస్తుని నుంచి హామీదారు తాను న్యాయంగా గ్యారంటీ కింద చెల్లించిన మొత్తాన్ని రాబట్టుకోవచ్చు. పొరపాటున గానీ, తప్పిదంగా గానీ చెల్లించిన మొత్తాన్ని రాబట్టుకొనే అవకాశంలేదు.

### 3.9.2 ఋణదాతకు సంబంధించి హక్కులు

రుణదాతకు సంబంధించి కింద పేర్కొన్న హక్కులు హామీదారుకు ఉంటాయి. :

**1. సెక్యూరిటీలకు హక్కు**

రుణదాత యొక్క సెక్యూరిటీల ప్రయోజనాన్నిపొందడానికి హామీదారు హక్కు.

గ్యారంటీ కాంట్రాక్టు చేసుకొన్నప్పుడు, ప్రధాన రుణగ్రస్తునికి సంబంధించి ఏయే సెక్యూరిటీ పత్రాలు రుణదాత దగ్గర ఉన్నాయో, అవన్నీ ఉన్నాయని తెలిసినా, తెలియక పోయినా, వాటినన్నిటినీ పొందే హక్కు హామీదారుకేర్పడుతుంది. ఒకవేళ పొరపాటువల్లనో అజాగ్రత్తవల్లనో, రుణదాత అన్ని సెక్యూరిటీ పత్రాలనుగానీ, కొన్నింటినిగానీ పోగొడితే, వాటి విలువమేరకు హామీదారుని బాధ్యత రద్దయిపోతుంది.

**ఉదాహరణలు :** ఎ) C తన అద్దెదారైన B కి రూ. 2000/–లు అప్పు ఇస్తాడు. దీనికి A హామీదారుగా ఉంటాడు. అదే సొమ్ముకు B ఫర్నిచర్‌ను C తాకట్టు పెట్టించుకొని, తాకట్టు పత్రం వ్రాయించుకొంటాడు. తర్వాత C ఆ తాకట్టును రద్దుచేస్తాడు. అప్పుతీర్చకుండా B దివాలా తీస్తాడు. A ఇచ్చిన గ్యారంటీ ప్రాతిపదికగా C, A పై దావా వేస్తాడు. హామీదారుగా A కి ఉన్నబాధ్యత, B తాలూకు తాకట్టు పెట్టిన ఫర్నిచర్ ఖరీదు మేరకు తగ్గిపోతుంది.

బి) C,B కి కొంతడబ్బు ఇస్తాడు. దానికి డిక్రీ సెక్యూరిటీగావున్నది. అంతేకాకుండా ఆ డబ్బుకు A హామీదారుగా ఉంటాడు. డిక్రీ అమలుకింద తర్వాత C,B సరుకుల్ని తీసుకొంటాడు. A కు తెలియజెప్పకుండా B పై అసలు చర్యను C విరమించుకొంటాడు. A బాధ్యత రద్దయిపోతుంది.

రుణదాతకు చెల్లించగానే, రుణదాత స్థానాన్ని హామీదారు ఆక్రమిస్తాడు. ప్రధాన రుణగ్రస్తుని సెక్యూరిటీలు రుణదాతవద్ద ఏమైనా ఉంటే వాటిపై హామీదారుకు హక్కులు సంక్రమిస్తాయి. ఆ సెక్యూరిటీలు ఉన్నదీ, లేనిదీకూడా హామీదారుకు తెలియక పోయినా వాటిమీద హక్కు హామీదారుకు ఉంటుంది. "సెక్యూరిటీలను పదిలంగా ఉంచాల్సిన బాధ్యత రుణదాతపై ఉంటుంది. వాటిని తిరిగి ఇవ్వరాదు; మరే ఇతర అప్పులకు తాకట్టు పెట్టరాదు.

**2. తగ్గింపును పంచుకొనే హక్కు**

ఎప్పుడైతే ప్రధాన రుణగ్రస్తుని ఋణబాధ్యత ఏ అనుపాతంలో తగ్గుతుందో , అదే అనుపాతంలో హామీదారుని బాధ్యతకూడ తగ్గుతుంది.

BRAOU

**3. ముదారా హక్కు (Right of Setoff)**

ఏదైన ఒక వ్యవహారానికి సంబంధించి ఋణగ్రస్తుడు ఋణదాత నుంచి పొందే ఏదైన తగ్గింపు లేదా ప్రయోజనాన్ని, హామీదారుడు కూడా పొందే హక్కు కలిగి ఉండును.

### 3.9.3 సహ – హామీదార్లకు సంబంధించి హక్కులు

ఒక అప్పుకు ఒకరికిమించి ఎక్కువ మంది గ్యారంటీ ఇస్తే, వారిని సహ-హామీదార్లంటారు.

**హామీదారును విడుదలచేయడం ద్వారా ప్రభావం (సె. 138)**

ఒక సహ – హామీదారుని విడుదల చేయడం వల్ల మిగతావారు విముక్తులుకారు.

ఒకరికంటె ఎక్కువ మంది సహ హామీదారులున్నపుడు, వారిలో ఒకరిని రుణదాత విడుదల చేసినంత మాత్రాన, మిగతా హామీదార్ల బాధ్యత రద్దుకాదు. అట్లా విడుదల అయినప్పటికీ, మిగతా సహ, హామీదార్ల పట్ల ఉన్న బాధ్యత నుంచి ఆ విడుదలైన హామీదారు విడుదల కాడు.

రుణదాత తన ఇష్టంతో సహ హామీదార్లలో ఎవరినైనా బాధ్యతనుంచి విడుదలచేయవచ్చు. అయితే మిగతా సహ హామీదార్లను అది విముక్తులను చేయదు. ఏమైనప్పటికీ డబ్బు చెల్లించని పరిస్థితులలో తమ వంతు సొమ్ము చెల్లించడానికి ఇతర సహ హామీదార్లకు విడుదలైన హామీదారు బాధ్యుడుగా ఉంటాడు.

**వంతుపైకం చెల్లించే హక్కు (Right to contribution)**

ఒకే అప్పుకు చాలా మంది హామీదార్లు ఉన్నప్పుడు ప్రధాన రుణగ్రస్తుడు డబ్బు చెల్లించకపోతే, ఆ మేరకు ప్రతి హామీదారు సమానంగా డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. ఉదాహరణకు, ముగ్గురు హామీదార్లు ఉన్నారు. మూడు వేల రూపాయలు చెల్లించాల్సి ఉంది. ప్రతి హామీదారు బాధ్యుడుగా ఉంటాడు.

హామీదార్ల బాధ్యత సమిష్టిదైనప్పుడు, ఒకే లేదా వివిధ కాంట్రాక్టుల కింద ఉన్నప్పుడు, పరస్పరం తెల్సినా, తెలియకపోయినా ఈ సూత్రం వర్తిస్తుంది.

సమానంగా వంతుపైకాన్ని చెల్లించాల్సిన సూత్రం (Principle of equal contribution) హామీదారు తన బాధ్యతను గరిష్ఠ పరిమితి నిర్ణయించుకొంటే, దానికి ఆ సూత్రం లోబడి ఉంటుంది. వివిధ మొత్తాలలో చెల్లించాల్సిన సహ హామీదార్లు తమ తమ బాధ్యతల అనుమతి హద్దుల మేరకు సమానంగా చెల్లించాల్సి ఉంటుంది. ఉదాహరణకు ఒక అప్పుకు A,B,C లు అనే ముగ్గురు హామీదార్లు. A తాను రూ. 200/–ల మేరకు B తాను రూ. 400/–ల మేరకు C తాను రూ. 600/–లు మేరకు బాధ్యులమని గ్యారంటీ ఇస్తారు. ప్రధాన రుణగ్రస్తుడు రూ. 600/–లు బాకీ పడతాడు. ప్రతిహామీదారూ రూ. 200/–లు వంతు పైకం చెల్లించాలి. ఒక వేళ చెల్లించాల్సిన బాకీ రూ. 900/–లు అయితే సమానవంతు పైకం సూత్రం ప్రకారం ప్రతిఒక్కరూ రూ. 300/–లు చెల్లించాలి. ఇది A బాధ్యత పరిమితికి హెచ్చుగా ఉంది. అతను రూ. 200/–లు మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన రూ. 700/–లను B,C ల మధ్య సమానంగా పంచుతారు.

కింద పేర్కొన్న ఉదాహరణలు పై సూత్రాన్ని స్పష్టంగా విశదీకరిస్తాయి.

ఎ) D కి A,B,C లు హామీదార్లు, వారు వివిధ అపరాధ సొమ్ములను చెల్లించడానికి మూడు రకాల బాండ్లు వ్రాసుకొంటారు. E కి D సరిగా లెక్కలు అప్పగించకపోతే A రూ. 10,000/–లు B రూ.20,000/–లు C రూ. 40,000/–లు అపరాధపు సొమ్ముగా చెల్లించాలి. D రూ. 30,000/–లు బాకీ పడతాడు. A,B,C లు ఒక్కొక్కరు రూ. 10,000/–లు చెల్లించాలి.

బి) D కి A,B,C లు హామీదార్లు వారు వివిధ అపరాధ సొమ్ములను చెల్లించడానికి మూడురకాల బాండ్లు వ్రాసుకొంటారు. E కి D సరిగ్గా లెక్కలు అప్పగించకపోతే A రూ. 10,000/–లు B రూ. 20,000/–లు C రూ.

BRAOU

40,000/-లు అపరాధపు సొమ్ముగా చెల్లించాలి. D రూ. 70,000/-లు బాకీపడతాడు. A,B,C లు ముగ్గురూ తమతమ అపరాధపు సొమ్ములను పూర్తిగా చెల్లించాలి.

ఇప్పుడు మనం ఇండెమ్నిటీ కాంట్రాక్టుకు వద్దాం. దావా వేసినప్పుడు ఇండెమ్నిటీ హోల్డర్ హక్కులేమిటో, ఇండెమ్నిఫైయర్ బాధ్యత ప్రారంభం కావడం తెలుసుకొందాం.

## 3.10 ఇండెమ్నిటీ హోల్డర్ హక్కులు, బాధ్యతలు

ఇండెమ్నిటీ హోల్డర్‌కు కిందపేర్కొన్న హక్కులుంటాయి. ఇండెమ్నిటీ హోల్డర్ తన అధికార పరిధినిమించి వ్యవహరించినప్పుడు, ఇండెమ్నిఫైయర్ ఇచ్చిన నిర్దిష్టమైన ఆదేశాలను ఉల్లఘించినప్పుడు ఆ హక్కుల్ని అమలు జరపవచ్చు.

1. ఇండెమ్నిటీ హోల్డర్ కాంట్రాక్టు పరంగా ఏదైనా దావాలో విధిగా చెల్లించాల్సిన నష్టపరిహారాలను రాబట్టుకొనే హక్కు ఉంటుంది.

2. ఇండెమ్నిటీ హోల్డర్ దావా వేయడానికి లేదా దావాకు సంబంధించి ప్రతివాదం చేయడానికి అయిన ఖర్చులన్నింటినీ రాబట్టుకోవచ్చు. అయితే ఇండెమ్నిటీ ఫైయర్(నష్టపూర్తి పొందినవాడు.) అయిన వ్యక్తి తనపై వచ్చిన దావాలో తెలివిగా ప్రతివాదం చేయక పోతే, లేదా దావాలో ప్రతివాదం చేయడానికి ఇండెమ్ని ఫైయర్ ద్వారా అధికారం పొంది ఉండకపోతే, లేదా ఆయిన ఖర్చులు సముచితంగా లేకపోతే ఆ ఖర్చుల్ని రాబట్టుకోలేడు.

3. ఇండెమ్నిటీ హోల్డర్ ఏ దావాలోనైనా రాజీ జరిగితే, దానికింద చెల్లించిన మొత్తాలన్నింటినీ రాబట్టుకోవచ్చు. అయితే ఇండెమ్నిటీ ఫైయర్ ఆదేశాలకు భిన్నంగా రాజీ జరిగి ఉండరాదు. ఆ రాజీ అందుబాటులో ఉన్న మంచి షరతులపై జరిగి ఉండాలి. ఆ రాజీ చేయడంలో ఇండెమ్నిటీ హోల్డర్ తెలివిగా ప్రవర్తించి ఉండాలి. (సె. 125)

ఇండెమ్నిటీ కాంట్రాక్టు సాధారణ కాంట్రాక్టు జాతికి చెందింది. కాబట్టి సక్రమమైన కాంట్రాక్టుకుండే ముఖ్యాంశాలన్నీ దానికుండాలి. అంటే అర్హతగలిగిన పార్టీలు, స్వేచ్ఛా సమ్మతి, న్యాయబద్ధమైన ఉద్దేశం మొదలైనవి. లేనిపక్షంలో ఆ కాంట్రాక్టు చెల్లదు. ఉదాహరణకు,

C ని B కొట్టడంవల్లవచ్చే దుష్ఫలితాలనుంచి B కి నష్టపూర్తి కలిగిస్తానని A ఒప్పుకొంటాడు. ఇక్కడ ఉద్దేశం న్యాయవిరుద్ధం కాబట్టి అగ్రిమెంట్ చెల్లదు.

### ఇండిమ్ని ఫైయర్ బాధ్యత ప్రారంభం

ఇండెమ్నిటీ హోల్డర్ పూర్తి బాధ్యతలో మునిగితే, ఆ బాధ్యతనుంచి రక్షించమని,ఆ సొమ్ము చెల్లించమని, ఇండిమ్ని ఫైయర్‌ను అడిగే హక్కు ఉంటుంది. ఉదాహరణకు,

సరుకులు కొనుగోలు నిమిత్తం P కి A Ltd. కమీషన్ ఏజంట్లుగా వ్యవహరిస్తున్నారు. P కోసం A Ltd కొన్నిసరుకుల్ని కొన్నది. ఆ సరుకుల్ని p తీసుకోలేదు. అందువల్ల సప్లయర్ కంపెనీమీద దావావేసి, కంపెనీ నుంచి నష్టపరిహారాన్ని రాబట్టుకొనే హక్కును సంపాదిస్తాడు. - సప్లయర్‌కు చెల్లించేముందు A Ltd కంపెనీ పరిసమాప్తిలోకి వచ్చింది. A Ltd యొక్క ఆఫీషియల్ లిక్విడేటర్ తాను సప్లయర్‌కు చెల్లించాల్సిన నష్టపరిహారాలను p నుంచి రాబట్టుకోవచ్చునని కోర్టు తీర్పునిచ్చింది.



BRAOU

## 3.11 సారాంశం

ఒక పార్టీ తన వల్లగాని లేదా ఇంకెవరివల్లగాని, వేరొక పార్టీకి జరిగిన నష్టాన్ని భర్తీచేస్తాననిచేసిన వాగ్దానాన్నే ఇండెమ్నిటీ కాంట్రాక్టు అంటారు.

నష్టాన్ని భర్తీ చేస్తానని వాగ్దానం చేసిన వ్యక్తిని భర్తీదారు లేదా ప్రామిసర్ అని ఎవరి నష్టాన్ని భర్తీ చేయడం జరుగుతుందో వారిని "ఇండెమ్నిఫైడ్ లేదా ప్రామిసీ అంటారు.

మూడో వ్యక్తి పొరపాటు చేసినపుడు అతని వాగ్దానాన్ని అమలుపరచాలని లేదా అతని బాధ్యతను నెరవేర్చాలని ఇద్దరిమధ్యా కుదిరిన ఒప్పందాన్నే గ్యారంటీ కాంట్రాక్టు అంటారు. గ్యారంటీ ఇచ్చేవ్యక్తిని పూచీదారు అని, ఎవరి తరుపున పూచీ ఇవ్వడం జరిగిందో అతనిని ప్రధాన రుణగ్రస్తుడని ఎవరికి పూచీ ఇవ్వడంజరిగిందో వారిని రుణదాత, అని అంటారు.

ఇండెమ్నిటీ, గ్యారంటీ కాంట్రాక్టులు సాధారణ కాంట్రాక్టుల కోవకు చెందినవే అందువల్ల చెల్లే కాంట్రాక్టు కున్నటువంటి అన్ని ముఖ్యాంశాలు వీటికి ఉంటాయి.

ఇండెమ్నిటీ, గ్యారంటీ కాంట్రాక్టుల మధ్య తేడాలు

1. ఇండెమ్నిటీ కాంట్రాక్టులో రెండు పార్టీలు గ్యారంటీ కాంట్రాక్టులో మూడు పార్టీలు ఉంటాయి.

2. ఇండెమ్నిటీ కాంట్రాక్టులో భర్తీదారు బాధ్యత ప్రధమం, గ్యారంటీ కాంట్రాక్టులో పూచీదారు బాధ్యత ద్వితీయం అంటే ప్రధాన ఋణగ్రస్తుడు తన బాధ్యతను నెరవేర్చలేనపుడే పూచీదారు బాధ్యత వహించాలి.

3. గ్యారంటీ కాంట్రాక్టులో ప్రస్తుతం ఉన్నటు వంటి అప్పునుగాని, బాధ్యతనుగాని నెరవేరుస్తానని పూచీదారు గ్యారంటీ ఉంటుంది. ఇండెమ్నిటీ కాంట్రాక్టులో సందర్భం వచ్చినపుడే భర్తీదారు బాధ్యుడవుతాడు.

4. గ్యారంటీ కాంట్రాక్టులో పూచీదారు రుణదాత బాకీ తీర్చిన తర్వాత తిరిగి రుణగ్రస్తుని నుంచి రాబట్టుకోవచ్చు. ఇండెమ్నిటీ కాంట్రాక్టులో కొన్ని ప్రత్యేక సందర్భాలలో తప్ప, భర్తీదారే నష్టాన్ని భరించవలసి ఉంటుంది.

పూచీని విరమించు కొన్నపుడు, పూచీదారు చనిపోయినపుడు రుణగ్రస్తుడు ఋణ విమోచను డయినపుడు,రుణగ్రస్తునితో ఒప్పందం ఏర్పాటు చేసుకొన్నపుడు, ఒక సహ పూచీదారుని వదిలి వేసినపుడు లేదా హామీని నష్టపోయినపుడు పూచీదారు బాధ్యతనుంచి విముక్తుడవుతాడు.

BRAOU

## 3.12 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. Dసహ హామీదారుగా ఉండటానికి నిరాకరించిన కారణంగా A కి హామీదారుగా ఉండవలసిన బాధ్యత లేదు.

2. రుణగ్రస్తునితో కాకుండా వేరే వ్యక్తితో కాంట్రాక్టు ఏర్పరుచుకోవడం వల్ల హామీదారు తన బాధ్యతనుంచి విముక్తి కాలేదు.

## 3.13 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**A. ఈ క్రిందివాటిని 15 పంక్తులలో జవాబులు వ్రాయండి.**

1. E కి అప్పుగా ఇచ్చిన రూ. 3000/-లకు D కి ABC లుహామీదార్లు చెల్లింపులో E బకాయి పడతాడు. కేసును నిర్ణయించండి.

2. ఒక క్లెయిమ్‌కు సంబంధించి B మీద C తీసుకొనే చర్యల పర్యవసానాలకు నష్టపరిహారం ఇవ్వడానికి B తో A కాంట్రాక్టు చేసుకొంటాడు. ఇది ఇండెమ్నిటీ కాంట్రాక్టా లేదా గ్యారంటీ కాంట్రాక్టా?

3. B, C కి అప్పు ఉన్నాడు. దానికి A గ్యారంటీ ఇచ్చాడు. ఆ అప్పు చెల్లించాల్సిన గడువు తేది వచ్చింది. సంవత్సరం వరకు C దావా వేయడు. తన గ్యారంటీ నుంచి A విముక్తి పొందుతాడా.

4. ఇండెమ్నిటీ కాంట్రాక్టు అంటే ఏమిటి? ఉదాహరణ పూర్వకంగా సమాధానం వ్రాయండి.

5. హామీదారు అధికార స్వభావమేమిటి?

6. "హామీదారు బాధ్యత అనుషంగికమైనది" చర్చించండి.

7. హామీదారు బాధ్యత ప్రధాన రుణగ్రస్తుని బాధ్యతలో సహవ్యాప్తి చెందినది. వ్యాఖ్యానించండి.

**B ఈ క్రిందివాటికి 30 పంక్తులకు తగ్గకుండా జవాబు వ్రాయండి.**

8. ప్రచ్ఛన్నమైన గ్యారంటీకి సంబంధించిన న్యాయశాస్త్రపరమైన అంశాలను వివరించండి.

9. దావా వేసినపుడు ఇండెమ్నిటీ హోల్డర్ హక్కులను చర్చించండి.

10. హామీదారు తన బాధ్యతనుంచి ఏయే పరిస్థితుల్లో విముక్తి చెందుతాడో వివరించండి.

## 3.14 సిఫార్సు చేసిన పుస్తకాలు


1. Bhar B.K. — A Hand Book of Industrial and Commercial law, Academic publishers Calcutta - 1972.

2. Shukla M.C. — A Manual of Mercantile law, S. Chand & Sons New Delhi, 1974.

3. Redmond P.W.D, — Mercantile Law, M & E Hand Book Landon - 1972.


## 3.15 పదకోశం.

1. **ఇండెమ్నిటీ కాంట్రాక్టు** : ఒక పార్టీ తనవల్ల గాని ఇంకెవరివల్లగాని, వేరొక పార్టీకి జరిగిన నష్టాన్ని భర్తీచేస్తానని చేసుకున్న కాంట్రాక్టునే ఇండెమ్నిటీ కాంట్రాక్టు అంటారు.

2. **గ్యారంటీ కాంట్రాక్టు** : మూడో వ్యక్తి చేసిన పొరపాటువల్ల అతని వాగ్దానాన్ని లేదా బాధ్యతను నెరవేరుస్తానని ఇద్దరిమధ్య ఏర్పడిన కాంట్రాక్టునే గ్యారంటీ కాంట్రాక్టు అంటారు.

3. **కొనసాగే గ్యారంటీ** : వివిధ వ్యవహారాలకు అనువర్తించే గ్యారంటీ

4. **భర్తీదారు** : జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తానని వాగ్దానం చేసిన వ్యక్తి

5. **ఇండెమ్నిఫైయర్** : నష్టం భర్తీ కావలసిన వ్యక్తి.

B R A O U

# భాగం – 4 : బెయిల్ మెంట్

విషయక్రమం

4.0 ఉద్దేశాలు
4.1 పరిచయం
4.2 బెయిల్ మెంట్
4.3 బెయిల్ మెంట్ లక్షణాలు
4.4 బెయిలర్ హక్కులు
4.5 బెయిలీ హక్కులు
4.6 బెయిలర్ విధులు
4.7 బెయిలీ విధులు
4.8 బెయిల్‌మెంటు రద్దు
4.9 యజమాని కానివారిచే తాకట్టు
4.10 సారాంశం
4.11 అవగాహనప్రశ్నలకు మాదిరి జవాబులు
4.12 మాదిరి పరీక్షా ప్రశ్నలు
4.13 సిఫార్సు చేసిన పుస్తకాలు
4.14 పదకోశం.

## 4.0 ఉద్దేశాలు

ఈ భాగంలో ఇండియన్ కాంట్రాక్టు చట్టంలోని బెయిల్‌మెంట్ కాంట్రాక్టు, బెయిలర్, బెయిలీ హక్కులు, బాధ్యతలకు సంబంధించిన ఏర్పాట్లను గురించి చర్చించడం జరిగింది.

ఈ భాగం చదివిన తర్వాత మీరు :

- బెయిల్ మెంటును నిర్వచించగలరు.
- బెయిల్ మెంటు లక్షణాలను పేర్కొనగలరు.
- బెయిలీ హక్కులను వివరించగలరు.
- బెయిలర్, బెయిలీల విధులను పేర్కొనగలరు.
- బెయిల్‌మెంటు కాంట్రాక్టు రద్దుకు దారి తీసే పరిస్థితులను తెలుసుకో గలరు.

BRAOU

## 4.1 పరిచయం

బెయిల్ మెంటు కాంట్రాక్టు ప్రత్యేక కోవకు చెందిన ఇంకొక కాంట్రాక్టు. బెయిల్‌మెంటుకు సంబంధించిన వివిధ విషయాలు ఇండియన్ కాంట్రాక్టు చట్టంలోని చాప్టర్ 9 లో పొందు పరచడమైనది. ప్రత్యేక బెయిల్ మెంటుకు సంబంధించి వేరువేరు చట్టాలు ఉన్నాయి. కనుక కాంట్రాక్టు చట్టం అన్ని రకాల బెయిల్ మెంట్లకు సంబంధించిన అన్ని సాధారణ సూత్రాలను గురించి ఇండియన్ కాంట్రాక్టు చట్టంలో వర్ణించడమైంది.

## 4.2 బెయిల్ మెంట్ నిర్వచనం

కాంట్రాక్టు ద్వారా వస్తువులను ఏదో ఒక ప్రయోజనానికి, ఆ ప్రయోజనం పూర్తి కాగానే తిరిగి అప్పగించే పద్ధతిమీద లేదా అప్పగించినవారి ఆదేశానుసారం మరో విధంగా ఉపయోగించే షరతులమీద అప్పగించడాన్ని బెయిల్‌మెంటు అంటారు. సె. 148.

వస్తువులను అప్పగించే వ్యక్తిని బెయిలర్ (bailor) అంటారు. స్వీకరించే వ్యక్తిని బెయిలీ (bailee) అంటారు. ఆ వ్యవహారాలను బెయిల్‌మెంట్ అంటారు.

ఉదాహరణలు : ఎ) A తన పుస్తకాన్ని B కి అద్దెకు ఇస్తాడు.

బి) A తన కలాన్ని రిపేరుకోసం B కి ఇస్తాడు.

సి) ఒక రుణం నిమిత్తం A తన గడియారాన్ని B కి సెక్యూరిటీగా ఇస్తాడు. ఈ కేసులన్నిటిలోనూ A బెయిలర్; B బెయిలీ.

## 4.3 బెయిల్‌మెంట్ లక్షణాలు

1. బెయిల్‌మెంట్ ముఖ్యమైన లక్షణం ఒక వ్యక్తి మరో వ్యక్తికి స్వాధీనతను ఇవ్వడం. (delivery of possession). ఈ ఉద్దేశంకోసం స్వాధీనతను ఇవ్వడానికి కేవలం సంరక్షించడానికి (custody) భేదముంది. "స్వాధీనతలేకుండా సంరక్షణ చేసే వ్యక్తి అభ్యాగతుని వస్తువుల్ని ఉపయోగించే అతిథిలాంటివాడే గానీ బెయిలీ కాదు". బెయిల్‌మెంట్ ఉద్దేశం ఏమైనప్పటికీ, వస్తువుల్ని బెయిలీకి అప్పగించాలి. అట్లా జరిగినప్పుడు, బెయిల్‌మెంట్ ఉత్పన్నమవుతుంది.

ఉల్జిజన్ Vs నికోల్స్ (Ultzen Vs. Nicolles) అనే కేసులో వాది ఒక హోటల్‌కు భోజనం చేయడానికి వెళ్లాడు. అతను పాత కస్టమర్. అతను గదిలోకి ప్రవేశించగానే, వెయిటర్ నిశ్శబ్దంగా అతని కోట్‌ను తీసుకొని అతని వెనకే ఒక హుక్కు తగిలించాడు. వాది భోజనం చేసి బయటికి వెళదామని లేచిచూసే సరికి కోటు అక్కడ లేదు.

వెయిటర్ చేసింది కేవలం ఆ ఖాతాదారు పట్ల మర్యాద భావంతో స్వచ్ఛందంగానైనప్పటికీ, హోటల్ ప్రొప్రైటరీ బెయిలీగా బాధ్యత వహించాల్సి ఉంటుందని తీర్పు ఇవ్వడమైంది. వెయిటర్ ఆ కోటును తన స్వాధీనంలోకి తీసుకోగానే, దాన్ని గురించి పట్టించుకోవాల్సిన శ్రద్ధ వాదికి లేకుండా పోయింది. వెయిటర్ బెయిల్‌గా మారిపోయాడన్న మాట. కోటును ఫలానా చోట ఉంచింది అతనే.

ఆ ఖాతాదారు ఆ కోటును ఎక్కడ, ఎట్లా పెట్టాలని వెయిటర్‌తో చెప్పి వుండి ఉంటే, బహుశా ఫలితం మరో విధంగా ఉండిఉండేది. మద్రాసు హైకోర్టు తీర్పు దీనిని విశదీకరిస్తుంది.

ఒక స్త్రీ కొన్ని నగల్ని ఓ స్వర్ణకారునికిచ్చి వాటిని కరిగించి, కొత్తనగలుగా చేయమంది. ప్రతిసాయంకాలమూ ఆ రోజుకు స్వర్ణకారుని పని అయిపోగానే, అంతవరకు తయారైన ఆ నగల్ని ఆ స్త్రీ స్వీకరించి, ఒక పెట్టెలో పెట్టి, ఆ పెట్టెను స్వర్ణకారుని గదిలోనే వుంచి, పెట్టె తాళాన్ని మాత్రం తాను తీసుకెళుతూ ఉండేది. ఒక రోజు రాత్రి ఆ బంగారు నగలు పోయాయి. అయితే స్వర్ణకారుని మీద ఆ స్త్రీ వేసిన వ్యాజ్యం వీగిపోయింది. కోర్టు ఇట్లా చెప్పింది : కరిగించిన బంగారాన్ని వాది తన స్వాధీనంలో ఉంచుకున్నప్పుడే బెయిల్‌మెంట్ రద్దయి పోయినట్లవుతుంది. బెయిల్‌మెంట్‌కు డెలివరీ ముఖ్యమైంది. ప్రతివాది ఇంట్లో కేవలం పెట్టె ఉంచినంత మాత్రాన వాది ఆ తాళం చెవిని తాను తీసుకెళ్ళినప్పుడు "సెక్షన్ 149 పరిధిలో డెలివరీ కిందకు రాదు.".

B R A O U

స్వాధీనం చేయడం రెండు రకాలు i) వాస్తవిక డెలివరీ ii) నిర్మాణాత్మక డెలివరీ. బెయిలర్ భౌతికంగా వస్తువుల్ని బెయిలీకి అప్పగించినప్పుడు, దానిని వాస్తవిక డెలివరీ అంటారు. నిర్మాణాత్మక డెలివరీలో వస్తువుల్ని భౌతికంగా స్వాధీనం చేయడం జరగదు. వస్తువులు ఎక్కడ ఉండేవి అక్కడే వుంటాయి. బెయిలీ స్వాధీనంలో ఉండేట్టు చేయడానికి, ఆ ప్రభావాన్ని కలిగించడానికి ఏదో చేయడం జరుగుతుంది. ఉదాహరణకు రైల్వే రసీదును డెలివరీ చేయడం వస్తువుల్ని డెలివరీ చేయడమే అవుతుంది.

### 2. కాంట్రాక్టు పైనే డెలివరీ జరగాలి

ఒక ప్రయోజనం కోసం వస్తువుల డెలివరీ జరగాలి. ఆ ప్రయోజనం తీరిపోగానే ఆ వస్తువుల్ని బెయిలర్‌కు వాపసు చేయడమవుతుందనే కాంట్రాక్టు ఉండాలి. ఒక వ్యక్తికి సంబంధించిన వస్తువులు కాంట్రాక్టు లేకుండా మరో వ్యక్తి స్వాధీనంలోకి వెళ్లితే సెక్షన్ 148 లో ఇచ్చిన నిర్వచన ప్రకారం బెయిల్‌మెంట్ ఉండదు.

ఉదాహరణకు రామ్‌గులామ్ Vs గవర్నమెంట్ ఆఫ్ యు.పి అనే కేసులో వాది ఆభరణాలు పోయినాయి. వాటిని పోలీసువారు కనుక్కొన్నారు. అయితే పోలీసు సంరక్షణలో ఉండగా మళ్ళీ వాటిని దొంగిలించడం జరిగింది. జరిగిన నష్టాన్ని వాది వేసిన దావాను కొట్టివేయడం జరిగింది. ఈ కేసులో బెయిలీ బాధ్యత కాంట్రాక్టుపరమైంది. బెయిల్‌మెంట్ కాంట్రాక్టు ద్వారానే ఉత్పన్నమవుతుంది. కాంట్రాక్టుతో సంబంధం లేకుండా అది ఉత్పన్నంకాదు. ఈ కేసులో ఆభరణాలను ఏ కాంట్రాక్టు కింద ప్రభుత్వానికి అప్పగించలేదు. అందుచేత ప్రభుత్వం బెయిలీ స్థానాన్ని ఎప్పుడూ ఆక్రమించలేదు. తత్ఫలితంగా వాదికి నష్టపూర్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదు.

### 3. ఏదో ఒక షరతుమీదనే డెలివరీ చేయడం జరుగుతుంది

ఏదో ఒక ప్రయోజనంకోసమే ఎల్లప్పుడూ వస్తువుల్ని బెయిల్‌మెంట్ చేయడం జరుగుతుంది. ఆ ప్రయోజనం నెరవేరగానే వస్తువుల్ని వాపసు చేయాలని లేదా బెయిలర్ ఉత్తర్వుల ప్రకారం వాటిని వినియోగించాలనే షరతు అందులో ఉంటుంది. వస్తువుల్ని అప్పగించుకున్న వ్యక్తి ఆ వస్తువుల్ని అప్పగించిన వ్యక్తికి తిరిగి అప్పగించకపోతే, లేదా అతని ఆదేశాల ప్రకారం నడుచుకోకపోతే, వారిద్దరిమధ్య సంబంధం బెయిలర్, బెయిలీకి మధ్య ఉండే సంబంధం లాగా ఉండదు. ఉదాహరణకు, సెక్రెటరీ ఆఫ స్టేట్ Vs షియోసింగ్ రామ్ అనే కేసులో మీరట్‌లో వున్న ట్రెజరీ ఆఫీసర్‌కు తొమ్మిది ప్రభుత్వ ప్రామిసరీ నోట్లను వాది డెలివరీ చేశాడు. వాటిని రద్దుచేసి, రూ. 48,000/-ల మేరకు ఒకే నోటుగా తయారు చేయాల్సి ఉంది. ఆ నోట్లను ప్రతివాది సేవకులు దుర్వినియోగం చేశారు. ఆ సేవకుల్ని బెయిలీలుగా బాధ్యుల్ని చేయాల్సిందిగా ప్రభుత్వంపై వాది దావా తీసుకొచ్చాడు. దావా వీగిపోయింది. వస్తువుల డెలివరీ, వాటిని వాపస్ చేస్తాననే వాగ్దానం లేకపోతే బెయిల్‌మెంట్ ఏమీ ఉండదు. అవే నోట్లను వాపసు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన లేదు. అంతేకాకుండా వాది ఆదేశాల ప్రకారం నోట్లను వినియోగ పర్చాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపైన లేదు.

బెయిల్‌మెంట్‌కు గల ఈ ప్రత్యేక అంశానికి, అదే తరహాకు చెందిన ఇతర వ్యవహారాలకూ తేడా ఉంది.

## 4.4 బెయిలర్ హక్కులు

బెయిలర్ హక్కుల్ని కింద పేర్కొనడం జరిగింది.

1. రద్దుచేసే హక్కు (Right of Termination) : బెయిల్‌మెంట్ షరతుల్ని బెయిలీ మన్నించకపోతే ఆ బెయిల్‌మెంట్ రద్దుచేసి, నష్ట పరిహారాల్ని పొందేహక్కు బెయిలర్‌కు ఉంది. ఉదాహరణకు, తన దగ్గర ఉంచిన వస్తువుల్ని బెయిల్‌మెంట్ షరతులకు భిన్నంగా బెయిలీ ఉపయోగించడం.

ఉదాహరణకు, A, B కి స్వారీ చేయడానికిగాను ఒక గుర్రాన్ని అద్దెకిస్తాడు. B ఆ గుర్రాన్ని బండికి కడతాడు. ఆ బెయిల్‌మెంట్ కాంట్రాక్టును A రద్దు చేయవచ్చు.

BRAOU

**బెయిలీగా వాహనం (Carrier as Bailee) :** అద్దెపై నడిచే వాహనాలు సముచితమైన లేదా మామూలు రేట్లు ప్రకారం అద్దె చెల్లింపు చేస్తే ఎవరికి సంబంధించిన వస్తువునైనా చేరవేయడం కద్దు. అవి జాగ్రత్తగా సరుకుల్ని చేరవేస్తాయి. దైవఘటనవల్లగాని, ప్రభుత్వ శత్రువులవల్లగాని నష్టాలు జరిగితే తప్ప సాధారణంగా జరిగే నష్టాలకు పరిహారాలు కూడా చెల్లిస్తాయి. రైల్వేలు, పడవులు, వీటిని సాధారణ వాహనాలుగా పరిగణిస్తారు. సముద్రంలోని ఓడలు సాధారణ వాహనాలు కావు. అవి తమ బాధ్యతను పరిమితం చేసుకోవచ్చు. భారతదేశంలోని రైల్వేలు ఇప్పుడు సాధారణ వాహనాలు.

**హోటల్ యజమానులు :** భారతదేశంలో అతిథులకు సంబంధించి వస్తువులను దాయటంలో హోటల్ యజమానుల, సత్రాల యజమానుల బాధ్యత బెయిలీ బాధ్యతగా పరిగణించడం అవుతున్నది.

**తాకట్టులు (Pledges) :** అప్పు పుచ్చుకోటానికి హామీగా గాని, చేసిన ప్రామిస్‌ను నెరవేర్చుకోవడానికి హామీగా గాని, వస్తువులను ఒకరు మరొకరికి స్వాధీనపరిచినప్పుడు దానిని తాకట్టు అంటారు. వస్తువులను స్వాధీనపరిచిన వ్యక్తిని తాకట్టుపెట్టిన వ్యక్తి (pledger or pawnor) అంటారు. వస్తువులను స్వాధీనంలో ఉంచుకొన్నవారిని తాకట్టు పెట్టించుకొన్న వ్యక్తి (pledgee or pawnee) అంటారు.

తాకట్టు పెట్టించుకొన్న వ్యక్తి తన దగ్గర వుంచిన వస్తువులపై తగిన జాగ్రత్త తీసుకోవాలి. తన దగ్గర ఉంచిన వస్తువులను అతను ఉపయోగించరాదు. అట్లా ఉపయోగిస్తే తద్వారా ఏమైనా నష్టం జరిగితే అందుకు అతడే బాధ్యుడౌతాడు.

**తాకట్టు పెట్టించుకున్న వ్యక్తి హక్కులు :** తాకట్టు పెట్టించుకొన్న వ్యక్తి ఆ వస్తువులపై ప్రత్యేకాధికారాలను పొందుతాడు. తాను ఇచ్చిన అసలు సొమ్ము, దానిపై వడ్డీ ఇతర ఖర్చులు చెల్లింపు జరిగే వరకు ఆ వస్తువులను ఉంచుకోవచ్చు. బాకీదారు నిర్ణీతమైన తేదీన సొమ్ము చెల్లించకపోతే, తగిన నోటీసు ఇచ్చిన తర్వాత కుదువ పెట్టిన వస్తువుల్ని అతను అమ్మివేయవచ్చు. ఇంకా తనకు ఏదైనా సొమ్ము రావాల్సి వుంటే, దానికోసం దావా వేయవచ్చు. ఏమైనా సొమ్ము మిగిలితే దానిని బాకీదారుకు వాపసుచేయాలి.

## 4.9 యజమాని కాని వారిచే తాకట్టు

### 1. వ్యాపారపు ఏజెంటు :

యజమాని అనుమతితో తన స్వాధీనంలో ఉన్న వస్తువుల్ని వ్యాపారపు ఏజెంటు (Mercantile agent) తాకట్టు పెట్టవచ్చు. వస్తువులు స్వాధీనంలో ఉన్న అమ్మకందారు సదుద్దేశంతో వ్యవహరిస్తే తాకట్టు పెట్టిన వ్యక్తికి (Pawnee) తాకట్టు పెట్టవచ్చు. వస్తువులు స్వాధీనంలో ఉన్న కొనుగోలుదారు అమ్మకందారు అనుమతితో, వాటి ధరను చెల్లించకముందు తాకట్టు పెట్టవచ్చు. వస్తువులలో పరిమితమైన స్వామ్యంగల వ్యక్తి (ఉదా : తాకట్టుదారు) చెల్లకూడని కాంట్రాక్టు క్రింద వస్తువులు స్వాధీనంలో ఉంచుకొన్న వ్యక్తి వస్తువుల్ని తాకట్టు పెట్టవచ్చు. దొంగిలించిన వస్తువులకు దొంగ సక్రమమైన తాకట్టు సృష్టించలేడు. ఎందుకంటే ఆ వస్తువులపై అతనికి హక్కు మూలంలేదు. హక్కుమూలాన్ని ఎవరికీ ఇవ్వలేడు.

### 2. చెల్లకూడని కాంట్రాక్టులో వస్తువులు స్వాధీనం లో ఉన్న వ్యక్తి :

చెల్లనికూడని కాంట్రాక్టు క్రింద వస్తువులు స్వాధీనంలోనున్న వ్యక్తి ఆ వస్తువులను చెల్లే తాకట్టు కింద పెట్టవచ్చు. కాకపోతే తాకట్టు పెట్టుకున్నవ్యక్తి నమ్మకంతో, తాకట్టు పెట్టిన వ్యక్తికి సరియైన యాజమాన్యపు హక్కులేదన్న విషయం తెలియకుండా వ్యవహరించి ఉండాలి. అంతేకాక ఆ సమయంలో కాంట్రాక్టును ఉపసంహరించుకొని ఉండరాదు.

ఉదా : B ని భయపెట్టి బలవంతంగా A ఒక ఉంగరాన్ని తక్కువ ధరకు కొని C అనే వ్యక్తి దగ్గర తాకట్టు పెడతాడు. B ఉపసంహరించుకునేటంతవరకు, తాకట్టు సరియైనదే, C సరిమైన అధికారాలు పొందుతాడు. B నష్టపరిహారాలను మాత్రమే A నుంచి కోరవచ్చు.

3. తనఖాదారునికి పరిమితమైన ఆసక్తి ఉన్నప్పుడు :

యేవైన వస్తువులపై వ్యక్తికి పరిమిత ఆసక్తి ఉండి వాటిని తనఖా పెట్టినట్లయితే, ఆ తనఖా వ్యక్తి యొక్క ఆసక్తి ఉన్నంత వరకే చెల్లుతుంది.

4. వస్తువులు అమ్మిన తరువాత స్వాధీనంలో ఉన్న అమ్మకందారు:

ఒక్కొసారి వస్తువులను అమ్మిన తరువాత అమ్మకందారు యజమాని ఏ మాత్రం కాడు. కాని అతను ఆ వస్తువులను తనఖా పెట్టితే, ఆ తనఖా సరియైనదే అవుతుంది. కాకపోతే తనఖా పెట్టుకున్న వ్యక్తి నమ్మకంతో వ్యవహరించి, వస్తువుల అమ్మకం గురించి ఏమి తెలియకుండా ఉండాలి.

5. కొనుగోలుదారుని స్వాధీనంలో సరుకులు "అమ్మకం కోసం ఒప్పందం" కాంట్రాక్టులో ఉన్నప్పుడు :

అమ్మకం కోసం ఒప్పందం కాంట్రాక్టులో వస్తువులు కొనుగోలుదారుని స్వాధీనంలో ఉండి, యాజమాన్యం బదిలీ అవడానికి కొన్ని షరతులను నెరవేర్చవలసి ఉండి, అమ్మకందారుని సమ్మతితో, ధర చెల్లింపుకు పూర్వము కొనుగోలుదారుడు ఆ వస్తువులను తనఖా పెడితే అది కూడ సరియైనదే అవుతుంది. పోతే తనఖా పెట్టుకున్న వ్యక్తి నమ్మకం తో వ్యవహరించి, ఆ వస్తువులపై యాజమాన్యం హక్కు బదిలీ అవ్వని విషయము తెలియకుండా ఉండాలి.

6. స్వాధీనంలో ఉన్న సహ యజమాని :

ఇతర యజమానుల అనుమతితో వస్తువులు స్వాధీనంలో ఉన్న సహ - యజమాని తనఖా పెట్టవచ్చును.

## 4.10 సారాంశం

ఒక వ్యక్తి కాంట్రాక్టు ప్రకారం వస్తువులను ఇంకొకవ్యక్తికి ఒక పనికి ఇచ్చినప్పుడు, ఆ పని అయిపోయిన తర్వాత వాటిని తిరిగి ఇవ్వాలని లేదా ఇచ్చిన వాని ఆదేశానుసారం వాటిని వదులుకోవాలని చెప్పడమే. "బెయిల్‌మెంట్" అంటారు (సెక్షన్ 148).

బెయిల్‌మెంట్ ముఖ్య లక్షణాలు

1. వస్తువులను ఇవ్వడం
2. కాంట్రాక్టు పూర్వకంగానే ఇవ్వడం
3. షరతులమీదనే ఇవ్వడం.

బెయిలర్, బెయిలీల హక్కులు

బెయిలర్ హక్కులు ఈ క్రింది విధంగా ఉంటాయి.

i) రద్దు హక్కు ii) ఉచిత బెయిల్‌మెంట్‌లో ఎప్పుడైనా వస్తువులను వాపసు చేయమని డిమాండు చేసే హక్కు. iii) హక్కుల ఆచరణ

బెయిలీ హక్కులు ఏవంటే :

i) మూడోవ్యక్తి పట్ల హక్కు
ii) సేవల కోసం చెల్లింపుకై ప్రత్యేక చెల్లింపు

BRAOU

iii) సాధారణ లీను హక్కు.

iv) ఇండెమ్నిటీ హక్కు.

v) చెడిపోయిన వస్తువులకు నష్టపరిహారాన్ని కోరడం

vi) అవసరమైన ఖర్చులను కోరడం.

vii) సహ బెయిలర్‌లలో ఎవ్వరికైనా వస్తువులను డెలివరీ చేసే హక్కు.

బెయిలర్, బెయిలీ విధులు :

1. బెయిలర్ విధులు

1. వస్తువులలోని లోపాలను తెలియచేయడం.
2. ఉచిత బెయిల్‌మెంట్‌లో సాధారణ ఖర్చులను భరించడం.
3. ప్రతిఫలంకోసం బెయిల్‌మెంట్‌లో అసాధారణ ఖర్చులను భరించడం.
4. బెయిలీని ఇండిమ్నిఫయ్ చేయడం.
5. తిరిగి వస్తువులను తీసుకోవడం.

2. బెయిలీ విధులు

a) తగిన శ్రద్ధ తీసుకోవడం.
b) బెయిల్‌మెంట్ షరతుల ప్రకారం వస్తువులను వాడటం.
c) తన వస్తువులతో కలుపుకోకపోవడం.
d) వస్తువులను వాపసు చేయడం
e) వస్తువుల విలువతో ఏదైనా పెరుగుదలను, లాభాన్ని వాపసు చేయడం.
f) వస్తువుల యజమాన్యాన్ని మార్చకుండా ఉండటం.

**బెయిల్‌మెంట్ రద్దు**

బెయిల్‌మెంటు కాంట్రాక్టు ఈ క్రింద సందర్భాలలో రద్దవుతుంది.

1. అనుకొన్న సమయం మించినపుడు
2. ఉద్దేశాన్ని సాధించినపుడు
3. వస్తువులను వేరొక విధంగా వాడుతున్నపుడు. ఉచిత బెయిల్‌మెంటును బెయిలరు సమయం, ఉద్దేశాలతో సంబంధం లేకుండా ఎపుడైనను రద్దుచేయవచ్చు.

BRAOU

## 4.11 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. గాయపడ్డందుకు B, A నుంచి నష్టపరిహారాన్ని పొందవచ్చును. సెక్షను 150 ప్రకారం గుర్రం మంచిదికాదని బెయిలీ అయిన B కి చెప్పాల్సిన బాధ్యత బెయిలర్‌గా A పై ఉన్నది.

2. సెక్షను 151 ప్రకారం తగిన జాగ్రత్త తీసుకోలేదు కాబట్టి హొటల్ యజమాని బాధ్యుడే.

## 4.12 మాదిరి పరీక్షా ప్రశ్నలు

A. ఈ క్రింది వాటికి 15 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.

1. R అనే వ్యక్తి ఖరీదైన గడియారాన్ని రోడ్డుమీద కనుక్కొంటాడు, దాని యజమానిని తెలుసుకోవడానికి తగిన ఆచూకీ చేసి, దాని P కి అమ్ముతాడు. P దానిని సదుద్దేశంతోనే కొంటాడు. దాని అసలు యజమాని P కాదని అతనికి తెలియదు. అసలు యజమాని దానిని P నుంచి రాబట్టుకోవచ్చా ?
2. X అనే వ్యక్తి Y అనే బెయిలర్‌కు కోట్‌ను తయారుచేయడానికి కొంత గుడ్డ ఇస్తాడు. అది తయారుకాగానే డెలివరీ చేస్తానని, మజూరుఖర్చులకు మూడు మాసాల అరువు ఇస్తాననీ Y ప్రామిస్ చేస్తాడు. ఆ డబ్బు చెల్లించేదాకా Y కోట్‌ను తన దగ్గర ఉంచుకోవచ్చా ? వివరించండి.
3. R వాహనాన్ని P కిరాయికి తీసుకొంటాడు. ఆ వాహనం భద్రమైంది కాదు. ఆ విషయం R కు తెలియదు. P గాయపడతాడు. ఆ గాయానికి R బాధ్యుడవుతాడా ? నిర్ణయించండి
4. తాకట్టుకూ, బెయిల్‌మెంటుకు తేడా ఏమిటి ?
5. యజమాని కానివారు సృష్టించిన తాకట్టు ఎప్పుడు సక్రమమైంది అవుతుంది ?
6. తనకు అప్పగించిన వస్తువులపై బెయిలీ తగిన శ్రద్ధ తీసుకొన్నాడా, లేదా అని నిర్ధారణ చేయడానికి బెయిల్‌మెంట్లలో ఏ అంశాలను పరిశీలిస్తారు ?
7. బెయిల్‌మెంట్‌ను నిర్వచించండి.

B ఈ క్రింది వాటికి 30 పంక్తులకు తగ్గకుండా జవాబులు వ్రాయండి.

8. బెయిలర్, బెయిలీల హక్కులు, విధులు ఏమిటి ?
9. వస్తువులు కనుక్కొన్నవాని హక్కులు, బాధ్యతలు ఏమిటి ?
10. తనకు అప్పగించిన వస్తువులతో సొంతవస్తువులను బెయిలీ కలిపినప్పుడు బెయిలర్ హక్కులను వివరించండి.

## 4.13 సిఫారుసు చేసిన పుస్తకాలు


1. Redmond, P.W.D. Mercantile Law Macdonald & Evans, & London.
2. Bhar E.K. A Hand Book of Industrial and Comercial Law, Academic Publications, Calcutta - 1972.


## 4.14 పదకోశం

1. **బెయిల్‌మెంట్ :** ఒక వ్యక్తి కాంట్రాక్టు పూర్వకంగా వస్తువులను ఇంకొకవ్యక్తికి ఒక పనికి ఇచ్చినపుడు ఆ పని అయిపోయిన తర్వాత వాటిని తిరిగి ఇవ్వాలని లేదా ఇచ్చినవాని ఆదేశానుసారం వాటిని వదులుకోవాలని చెప్పడమే 'బెయిల్‌మెంటు'.
2. **బెయిలి :** వస్తువుల డెలివరీ తీసుకునే వ్యక్తి.
3. **తాకట్టు :** కాంట్రాక్టుద్వారా ఒక వస్తువును రుణదాత దగ్గర జమచేయడం.

BRAOU

# భాగం – 5 : ఏజెన్సీ చట్టం

## విషయ క్రమం


5.0. ఉద్దేశాలు
5.1 పరిచయం
5.2 ఏజెన్సీ నిర్వచనం, స్వభావం.
5.3 ఏజెన్సీ లోని ముఖ్యాంశాలు
5.4 ఏజెంటుకు, సేవకునికి మధ్యగల తేడాలు
5.5 ఏజెంట్లలో రకాలు
5.6 ఏజెన్సీ ఏర్పాటు
5.7 ఆమోదం ప్రభావం
5.8 ఏజెంటు సహ ఏజెంటు
5.9 ఏజెంటు విధులు
5.10 ఏజెంటు హక్కులు
5.11 లీను హక్కు
5.12 ఏజెన్సీ రద్దు
5.13 సారాంశం
5.14 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
5.15 మాదిరి పరీక్షా ప్రశ్నలు
5.16 సిఫార్సు చేసిన పుస్తకాలు
5.17 పదకోశం.


## 5.0. ఉద్దేశాలు

ఏజెన్సీ చట్టానికి సంబంధించి ముఖ్య విషయాలను, ఏజెన్సీ రకాలు, ఏజెన్సీ విధులు, హక్కులను గురించి ఈ భాగం లో చర్చించడం జరిగింది.

ఈ భాగాన్ని చదివిన తర్వాత మీరు :

- ఏజెంటు ను నిర్వచించి, ఏజెన్సీ స్వభావాన్ని విపులీకరించగలరు.
- ఏజెన్సీ లోని ముఖ్యాంశాలను పేర్కొనగలరు.
- ఏజెంటుకూ, సర్వెంటుకు మధ్య భేదాలను గుర్తించగలరు.
- ఏజెంట్లలోని రకాలను, ఏజెన్సీ ఏర్పాటు పద్ధతులను వివరించగలరు.
- ఏజెంటు విధులు, హక్కులను వివరించగలరు.

## 5.1. పరిచయం

ఆధునిక వ్యాపారం ఎంతో జటిలమైనది. ఏ ఒక్కవ్యక్తి అన్ని వ్యాపార వ్యవహారాలను నిర్వహించలేడు. ఇందుమూలంగా తన వ్యాపారాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి వ్యాపారి ఇంకొకరి సేవలమీద ఆధారపడవలసి

వస్తుంది. వ్యాపారుల తరఫున ఈ విధంగా వ్యవహరించే వారిని 'ఏజెంట్లు' అంటారు. ఇండియన్ కాంట్రాక్టు చట్టం 189 లో ఏజెన్సీకి సంబంధించిన విషయాలు సెక్షను 182 నుంచి 238 వరకు పొందుపరచడమైంది.

## 5.2. ఏజెన్సీ నిర్వచనం, స్వభావం

ఒకరి తరఫున ఒక పనిచేయడానికి గాని, ఏదైనా వ్యవహారం జరపడానికి గాని, లేదా ప్రతినిధిగా వ్యవహరించడానికి గాని, నియమితుడైన మరొక వ్యక్తిని ఏజెంట్ అంటారు. (సె. 182).

ఎవరికోసమైతే ఆ వ్యవహారం చేస్తాడో, ఎవరి తరఫున ప్రాతినిధ్యం వహిస్తాడో, అతనిని ప్రిన్సిపల్ అంటారు. P అనే వ్యక్తి తన తరఫున 50 బేళ్ళ మాలును కొనటానికి X అనే వ్యక్తిని నియమిస్తాడు. P ప్రిన్సిపల్, X అతని ఏజెంట్. P, X ల మధ్య ఉన్న సంబంధాన్ని ఏజెన్సీ అంటారు.

## 5.3. ఏజెన్సీ ముఖ్యాంశాలు

ఏజెన్సీ అనేది మూడో పార్టీతో న్యాయబద్ధమైన సంబంధాలతో ప్రిన్సిపల్‌ను ముడి పెట్టడానికి చేసుకొనే ఉపాధి కల్పన లేదా కాంట్రాక్టు వంటిది. కాబట్టి, ప్రిన్సిపల్‌కు కాంట్రాక్టు చేసుకొనే అర్హత ఉండాలనేది అతి ముఖ్యమైన అంశం. సె. 183 స్పష్టంగా కింది విధంగా చెబుతున్నది :

"మేజర్‌గా ఉండి మనస్థిమితంగల వ్యక్తి మాత్రమే ఏజెంటును నియమించే సమర్థుడు."

పైదానిని బట్టి మైనరు ఏజెంటును నియమించలేడు. ఏజెంట్‌నియామకంలో కాంట్రాక్టు ఇమిడి ఉంది. మైనరుతో అగ్రిమెంటు చెల్లనిది. అయితే మైనరు కాంట్రాక్టుద్వారా తనను తాను బాధ్యునిగా చేసుకొనే సందర్భాలలో, తన తరఫున కాంట్రాక్టు చెయ్యడానికి మైనరు ఏజెంటును నియమించవచ్చు. 'ఒకవ్యక్తి వ్యక్తిగతంగా ఏం చేయగలడో ఏజెంట్ ద్వారా కూడా అదే చేయగలడు." అంతే కాకుండా, "మైనరుయొక్క గార్డియన్ మైనరుకోసం ఏజెంటును నియమించడానికి నిషేధించే అంశం చట్టంలో ఏమీలేదు". అయితే ఏజెంటుకు కాంట్రాక్టు చేసుకొనే సామర్థ్యం ఉండనక్కరలేదు. సె. 184 "ప్రిన్సిపల్‌కు బయటివారికి మధ్య ఎవరైనా ఏజెంట్ కావచ్చు" అని స్పష్టంగా తెలియచేస్తున్నది. సాధారణంగా తన ప్రిన్సిపల్ తరఫున వ్యవహరిస్తూ ఏజెంటు వ్యక్తిగతమైన బాధ్యతకు గురికాడు. అందువల్ల అతనికి కాంట్రాక్టు చేసుకొనే సామర్థ్యం ఉండాల్సినఅవసరంలేదు. కాబట్టి మైనరు ఏజెంట్ ద్వారా ఒక వ్యక్తి కాంట్రాక్టులో ప్రవేశించవచ్చు. అయితే మైనరు తన ప్రిన్సిపల్‌కు బాధ్యుడు కాడు.

ఏజెన్సీ ఏర్పడటానికి ప్రతిఫలం అవసరంలేదు.. సాధారణంగా చేసిన సేవలకుగాను, ఏజెంటుకు కమీషన్ రూపంలో ప్రతిఫలం లభిస్తుంది. అంతేగాని నియామకం సమయంలో ప్రతిఫలం వెంటనే అవసరంలేదు (సె. 185).

## 5.4. ఏజెంట్‌కు, సేవకునికి మధ్యగల తేడాలు

ఏజెంటుకు, సేవకునికి ఈ కింది తేడాలు కలవు.

1. ఏజెంటు తన అధికారాన్ని ప్రిన్సిపల్, సూచనల మేరకు వినియోగించాలి. అయితే అతనిపై కంట్రోల్‌గాని, పర్యవేక్షణగాని, ప్రత్యక్షంగా ఉండదు. సేవకుడు తన యజమాని ఉత్తర్వుల ప్రకారం నడుచుకోవాల్సి ఉంటుంది.

2. బయటివారితో ప్రిన్సిపల్‌ను బాధ్యునిగా ఏజెంట్ చేయవచ్చు. సేవకుడు అట్లా చేయలేడు.

BRAOU

3. బయటివారితో ప్రిన్సిపల్‌కు కాంట్రాక్టు సంబంధాన్ని ఏర్పరచడానికి ఏజెంటు నియమితుడవుతాడు. సేవకుడు అట్లా చేయలేడు.

4. ఏజెంట్‌కిచ్చే పారితోషికం పద్ధతిలో తేడాలుండవచ్చు. చేసిన పనిని బట్టి కమీషన్‌ను చెల్లించవచ్చు. సేవకునికి మామూలుగా వేతనాలు చెల్లిస్తారు.

5. ఏజెంటు తన అధికార పరిధిలో ఏదైనా తప్పుచేస్తే అందుకు బాధ్యుడవుతాడు. సేవకుడు ఉద్యోగంలో వుండగా ఏదైనా తప్పుచేస్తే అందుకు యజమాని బాధ్యుడవుతాడు.

6. ఒక ఏజెంటు అనేకమంది ప్రిన్సిపల్‌లకు పనిచేయవచ్చు. పూర్తికాలపు సేవకుడు ఒక యజమాని వద్దనే పనిచేస్తాడు.

7. ఏదో ఒక ప్రయోజనం నిమిత్తం సేవకుడు ఏజెంటుగా నియమితుడు కావచ్చు.

## 5.5. ఏజెంట్లలో రకాలు

ప్రిన్సిపల్, ఏజెంట్ మధ్య సంబంధం, ఏజెంట్ అధికార పరిధి అనేవి పార్టీల మధ్యగల అగ్రిమెంటు ద్వారా నిర్ణయించవలసి ఉంది.

అయినప్పటికీ అందరికీ తెలిసిన ఏజెన్సీ కాంట్రాక్టులు కొన్ని ఉన్నాయి. వాటిల్లోనే ఏజెంట్ అధికారాలను విధులను వ్యాపారపు ఆచారాల, సంప్రదాయాల ప్రకారం నిర్ణీతమై న్యాయస్థానాల చేత గుర్తింపు పొందడం జరిగింది. ఏజెన్సీ కాంట్రాక్టులలో కొన్నింటిని, వాటి న్యాయాత్మక సంఘటనలతోపాటు కింద వివరించడం జరిగింది.

1. **బ్రోకర్ (Broker) :** కొనుగోలుదార్లకు, అమ్మకందార్లకు మధ్య పరస్పరం పరిచయాన్ని కలిగించే వ్యక్తిని బ్రోకర్ అంటారు. ఇరువురు పార్టీలు కాంట్రాక్టుకు వచ్చినప్పుడు అతని విధులు ముగుస్తాయి. అమ్మకం, కొనుగోలు కాంట్రాక్టు పార్టీల మధ్య ప్రత్యక్షంగా జరుగుతుంది. ప్రిన్సిపల్ వస్తువుల్ని గాని, ఆస్తిని గాని బ్రోకర్ తన స్వాధీనంలో ఉంచుకోడు.

2. **ఫాక్టర్ (Factor) :** ఫాక్టర్ అనే వ్యక్తి వర్తకపు ఏజెంట్. అతని దగ్గర వస్తువుల్ని అమ్మకానికి ఉంచుతారు. బయటివారితో అమ్మకపు కాంట్రాక్టులలో ప్రవేశించడానికి అతనికి విచక్షణాధికారాలున్నాయి. తనకి రావలసిన డబ్బును పొందడానికి ఏజెంటులాగా అతనికి వస్తువులపై సాధారణ లీన్ ఉంటుంది.

3. **కమీషన్ ఏజెంటు (Commission agent) :** అమ్మకందారుకు, కొనుగోలుదారులను, కొనుగోలుదారులకు అమ్మకం దారును సమకూర్చే వ్యక్తిని కమీషన్ ఏజెంట్ అంటారు. అతనికి అమ్మకం మీద కమీషన్ వస్తుంది. అతని స్వాధీనంలో వస్తువులు ఉండవచ్చు; లేకపోనూవచ్చు. అతను బ్రోకర్‌వంటివాడు.

4. **వేలందారు (Auctioneer) :** ప్రిన్సిపల్‌కి చెందిన వస్తువుల్ని వేలంపాటద్వారా అమ్మే అధికారం గల వ్యక్తి. తన పారితోషికం కోసం వస్తువులపై అతనికి ప్రత్యేకమైన లీన్ హక్కు ఉంటుంది. అతని స్వాధీనంలో వస్తువులుంటాయి. కొనుగోలు ధర నిమిత్తం తన పేరు మీద గానే కొనుగోలుదారుపై దావా వేయవచ్చు. అతను రెండు రకాలుగా వ్యవహరిస్తాడు. అమ్మకం జరిగే వరకు అతను అమ్మకందారు ఏజెంట్. అమ్మకం జరిగిన తర్వాత అతను కొనుగోలుదారు ఏజెంట్. వేలందారుకు ఏ ఆంక్షా లేకుండా వస్తువుల్ని అమ్మే ప్రచ్ఛన్నాధికారం ఉంటుంది. కాబట్టి సూచనలను ఉల్లంఘించి అతను చేసిన అమ్మకం యజమానిని బంధిస్తుంది. యజమాని నిర్ణీతమైన ధరకు తక్కువగా వస్తువుల్ని అమ్మరాదని నిర్దేశిస్తే ఆ ధరకంటే తక్కువగా వేలందారు వస్తువులను అమ్మితే ఆ అమ్మకం యజమానిని బాధ్యునిగా చేస్తుంది. అయితే వేలందారు అధికారంపై పరిమితి ఉన్నదని కొనుగోలుదారుకు తెలిసిన సందర్భాలలో యజమానిపై అట్లాంటి బాధ్యత ఉండదు.

BRAOU

5. **డెల్ క్రెడెరి ఏజెంట్ (Delcreder Agent) :** ఇతర పార్టీ కాంట్రాక్టు నెరవేర్చడానికి అదనపు పారితోషికాన్ని తీసుకొంటూ గ్యారంటీ ఇచ్చిన వ్యక్తిని డెల్‌క్రెడెరీ ఏజెంట్ అంటారు. ఎదురు పార్టీ డబ్బు చెల్లించకపోయినా, ప్రిన్సిపల్‌కు నష్టాన్ని కలగ జేసినా డెల్‌క్రెడెరీ ఏజెంట్ ప్రిన్సిపల్‌కు నష్టపరిహారాన్ని చెల్లించాలి.

6. **సాధారణ ఏజెంటు – ప్రత్యేకమైన ఏజెంటు (General agent and particular agent) :** ప్రిన్సిపల్‌కు ఒక వ్యాపారానికి సంబంధించి అన్ని వ్యవహారాలలో ప్రాతినిధ్యం వహించే వ్యక్తిని సాధారణ ఏజెంట్ అంటారు. నిర్దిష్టమైన పనికి నియమితుడైన వ్యక్తిని ప్రత్యేకమైన ఏజెంట్ అంటారు. ఉదాహరణకు – ఫలానా వస్తువును అమ్మడానికి నియమితడయ్యే ఏజెంటు. సాధారణంగా ఫాక్టర్ల, కమీషన్ ఏజెంట్ల సాధారణ ఏజెంట్లు.

## 5.6. ఏజెన్సీ ఏర్పాటు

కింద పేర్కొన్న మార్గాలలో దేని వల్లనైనా ఏజెన్సీ ఏర్పడవచ్చు.

1. **స్పష్టమైన అగ్రిమెంటుద్వారా ఏజెన్సీ :** ఏజెన్సీ కాంట్రాక్టు స్పష్టమైన అగ్రిమెంటు ద్వారా ఏర్పడవచ్చు. ఆ అగ్రిమెంటు మౌఖికమైనది కావచ్చు. లిఖితమైనది కావచ్చు. చాలా సందర్భాలలో లిఖితమైన, స్టాంపు అంటించిన పత్రం ద్వారా ఏజెంటును నియమించడం జరుగుతుంది.

2. **ప్రచ్ఛన్నమైన అగ్రిమెంటు ద్వారా ఏజెన్సీ :** పార్టీల ప్రవర్తన వల్లగాని, వారి మధ్యగల సంబంధం వల్లగాని, ఏర్పడిన కొన్ని పరిస్థితుల వల్ల ఏజెన్సీ అగ్రిమెంటు ఏర్పడవచ్చు. ఎస్టోపెల్ సూత్రం ద్వారా, అవసరాన్నిబట్టి ఏర్పడే ఏజెన్సీలు ప్రచ్ఛన్నమైన ఏజెన్సీలకు ఉదాహరణలు.

3. **ఎస్టోపెల్ సూత్రం ద్వారా లేదా హోల్డింగ్‌అవుటు సూత్రం ద్వారా ఏర్పడిన ఏజెన్సీ (Agency by Estopell or by Holding out) :** ఎస్టోపెల్ సూత్రం ద్వారా ఏజెన్సీ ఏర్పడవచ్చు. ఒక వ్యక్తి తన ప్రవర్తన ద్వారాగాని, ప్రకటన ద్వారా గాని ఫలానా వ్యక్తి తన ఏజెంట్ అని ఇతరులు నమ్మే విధంగా తెలియజేస్తే, తరువాత ఆ విషయాన్ని తిరస్కరించడానికి వీలు ఉండదు. న్యాయసూత్రాల చిక్కులవల్ల ఆ విధంగా ఏజెన్సీ ఏర్పడుతుంది.

ఉదాహరణలు : (1) Y అనే వ్యక్తి X అనే సేవకుడ్ని తన తరఫున ఎప్పుడూ వస్తువుల్ని అరువుమీద కొనమంటాడు. ఒకసారి తన యజమాని చెప్పకపోయినా సేవకుడు అరువుమీద వస్తువుల్ని కొంటాడు. ఆ అరువు సొమ్ము షాపువానికి చెల్లించడానికి Y బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఎందుకంటే ఎస్టోపెల్ సూత్రం ద్వారా X అతని ఏజెంటుగా భావించబడతాడు.

(2) P అనే వ్యక్తి X అనే బ్రోకర్‌ని తనకోసం జనపనారని కొనమని నియమిస్తాడు. P అభ్యర్థన మేరకే దానిని X పేరుమీద ఒక గొడాంలో భద్రపరుస్తాడు. ఆ జనపనారను P అధికారం లేకుండానే X దాన్ని అమ్మతాడు. ఆ అమ్మకానికి P బాధ్యత వహించాల్సి ఉంటుందని కోర్టు తీర్పునిచ్చింది. ఎందుకంటే మామూలు వ్యాపార వ్యవహారంలో దాన్ని అమ్మే హక్కును X కు Y అప్పగించాడు. (పైకెరింగ్ Vs బుష్)

ఎస్టోపెల్ సూత్రం ద్వారా ఏజెన్సీ ఏర్పడటానికి మూడు సందర్భాలలో అవకాశముంది.

(a) ఒక వ్యక్తి వాస్తవంగా ఏజెంట్ కాకపోయినప్పటికి ఏజెంటుగా మారిపోయే అవకాశం – ఉదాహరణ, పైన పేర్కొన్న దాంట్లో (1)

(b) ఏజెంటుగా వ్యవహరించే ఒక వ్యక్తికి వాస్తవంగా అతనికున్న అధికారం కంటే ఎక్కువ అధికారాలున్నాయని ఆపాదించే అవకాశం – ఉదాహరణ పైన పేర్కొన్న దాంట్లో (2)

(c) ఒక వ్యక్తి తాను ఏజెంటుగా మానుకున్నా ఏజెంటేనని భావించే అవకాశం.

BRAOU

సె. 237 ఇట్లా చెబుతున్నది. "అధికారాలు లేకుండా, ఒక ఏజెంటు, తన ప్రిన్సిపల్ తరఫున ఇతరులతో వ్యవహరించడం, బాధ్యతలు తీసుకోవడం చేసినప్పుడు, ఆ ప్రిన్సిపల్ తన మాటలవల్లగాని, నడవడిక వల్లగాని ఏజెంటుకు అట్లాంటి వ్యవహారాలు చేయడానికి, బాధ్యతలు తీసుకోవడానికి అధికారమున్నదని విశ్వాసం ఆ ఇతరులకు కల్గిస్తే వాటన్నిటికి ప్రిన్సిపల్ బాధ్యుడవుతాడు.

ఉదాహరణలు : (a) A, B కి అమ్మకం నిమిత్తం కొన్ని వస్తువులను కన్‌సైన్‌మెంట్ మీద పంపుతాడు. ఒక నిర్ణీతమైన ధరకు తక్కువగా అమ్మవద్దని సూచనలిస్తాడు. B ఇచ్చిన సూచనలు తెలుసుకోకుండా ఆ వస్తువుల్ని నిర్ణీతమైన ధరకంటే తక్కువగా కొనడానికి C, B తో కాంట్రాక్టులో ప్రవేశిస్తాడు. ఆ కాంట్రాక్టుకు A బాధ్యుడవుతాడు.

(b) ఖాళీగా ఎండార్స్ చేసిన కొన్ని బదలాయింపు పత్రాలను B కి A ఇస్తాడు. A ఇచ్చిన ఉత్తర్వులను ఉల్లంఘించి వాటిని C కి B అమ్ముతాడు. ఆ అమ్మకం సక్రమమైనదే.

**అవసరాన్ని బట్టి ఏజెన్సీ (Agency of necessity) :** ఒక్కొక్కప్పుడు విస్పష్టమైన అధికారం లేకుండానే ఒక వ్యక్తి మరో వ్యక్తి తరఫున వ్యవహరించే పరిస్థితులు ఏర్పడతాయి. అట్లాంటి సందర్భాలలో అవసరాన్నిబట్టి ఏజెన్సీ ఏర్పడుతుంది.

అవసరాన్ని బట్టి ఏజెన్సీ ఏర్పడేముందు మూడు షరతులను సంతృప్తిపరచాలి. (a) ప్రిన్సిపల్ సూచనలను పొందడం అసాధ్యం కావాలి. (b) మరోవ్యక్తి తరఫున వ్యవహరించు ఆవశ్యకత వాస్తవంగా ఉండాలి. (c) పార్టీలకు సంబంధించి అవసరపడే ఏజెంట్ చిత్తశుద్ధితో వ్యవహరించాలి.

ఉదాహరణలు

(1) ఒక ఓడ కెప్టెన్‌కు దూరంగా ఉన్న రేవులో డబ్బులేమీ ఉండవు. యజమానికి వర్తమానం పంపడం సాధ్యపడదు. డబ్బులు పొందడానికి ఆ కెప్టెన్ ఓడను తాకట్టు పెట్టవచ్చు. అతను అవసరం ద్వారా యజమాని ఏజెంటుగా పరిగణించబడతాడు.

(2) ఒక గుర్రాన్ని ట్రెయిన్ ద్వారా పంపుతారు. దానిని స్టేషన్‌లో తీసుకోవడానికి ఎవరూ ఉండరు. రైల్వే కంపెనీ దానికి దానా పెడుతుంది. రైల్వే కంపెనీయే అవసరపడిన ఏజెంట్‌గా పరిగణించి ఆ ఖర్చుల్ని యజమాని వద్దనుంచి రాబట్టుకోవచ్చునని కోర్టు తీర్పునిచ్చింది. (జి. యన్. రైల్వేస్ Vs. శ్వాఫీల్డ్, G.N. Railways Vs Swaffeld )

## భార్య – భర్త

భార్య అవసరపడిన ఏజెంట్. భర్త భార్యను వదిలివేసినప్పుడుగాని, అవసరాలను సముచితంగా సమకూర్చనప్పుడుగాని, జీవితావసరాల నిమిత్తం భర్త పరపతిని తాకట్టు పెట్టే అధికారాలు భార్యకుంటాయి. అయితే భర్త ఆమెకు తగిన భరణాన్ని ఇచ్చినప్పుడు భర్త పరపతిని తాకట్టు పెట్టే అధికారం ఆమెకుండదు. అవసరపడిన ఏజెంటుగా ఆమె వ్యవహరించజాలదు.

భర్తకు భార్య, భార్యకు భర్త ఏజెంటు కాదనేది సాధారణమైన సూత్రం. అయితే స్పష్టమైన నియామకం వల్లగాని, హోల్డింగ్ అవుట్ వల్లగాని, ధ్రువీకరణ వల్లగాని, అవసరం ద్వారాగాని ఒకరికి మరొకరు ఏజెంటు కావచ్చు.

5. **ధ్రువీకరణ ద్వారా ఏజెన్సీ :** ధ్రువీకరణ అంటే అధికారంగాని, సూచనలు గాని లేకుండా చేసిన ఒక చర్యను తర్వాత ఆమోదించడం లేదా స్వీకరించడం P అనే వ్యక్తి. Q తరఫున పదిమణుగుల గోధుమను**కొంటాడు.** Q, P ని తన ఏజెంటుగా నియమించలేదు. తన కోసం గోధుమను కొనమని సూచించలేదు. ఆ వ్యవహారాన్ని వినగానే Q ఆమోదించవచ్చు. అట్లా ఆమోదిస్తే అతని చర్య ధ్రువీకరించబడినట్లే. P పూర్వానువర్తన నుంచి (Retrospective effect) అతని ఏజెంట్ అవుతాడు.

B R A O U

## 5.7. ఆమోదం ప్రభావం

ఒక వ్యక్తికి తెలియకుండా అతని అధికారం లేకుండా మరో వ్యక్తి కొన్ని పనులు చేస్తే అట్లాంటి పనులను ఆ వ్యక్తి ఆమోదించి ధ్రువీకరించవచ్చు. లేదా తృణీకరించవచ్చు. అతను ఆ పనులను ధ్రువీకరిస్తే, అతని అధికారం పొంది చేసిన పనులుగానే అవి చెల్లుబడతాయి - సె. 196.

ధ్రువీకరణ స్పష్టమైంది కావచ్చు. లేదా ప్రచ్ఛన్నమైంది కావచ్చు. అంటే అది స్పష్టమైన మాటల ద్వారా కావచ్చు. లేదా ప్రవర్తన వల్ల కావచ్చు. - సె. 197.

**ప్రచ్ఛన్నమైన ధ్రువీకరణకు ఉదాహరణలు**

1) D అనే వ్యక్తి అధికారం లేకుండా B కోసం వస్తువులు కొంటాడు. తర్వాత B వాటిని తన ఖాతా మీద C కు అమ్ముతాడు. D చేసిన కొనుగోలుకు B ప్రవర్తన ప్రచ్ఛన్నంగా ధ్రువీకరిస్తున్నది.

2) B యొక్క అధికారం లేకుండా అతని సొమ్మును D అనే వ్యక్తి C కి అప్పుగా ఇస్తాడు. తర్వాత ఆ సొమ్ము మీద వడ్డీని B స్వీకరిస్తాడు. ఇక్కడ B ప్రవర్తన అప్పుకు ధ్రువీకరణ ఇచ్చినట్లు అవుతుంది.

ధ్రువీకరణ సక్రమంగా చేసినప్పుడు అమలులో దానికి పూర్వానువర్తన ప్రభావం ఉంటుంది. అంటే ఏజెంట్ కాంట్రాక్టులో ప్రవేశించనప్పటి నుంచి దాని ప్రభావం ఉంటుంది.

**షరతులు :** సక్రమమైన ధ్రువీకరణకు కింద పేర్కొన్న షరతులను పూరించాల్సి ఉంటుంది.

1) ఏజెంటు ఏజెంటుగానే స్పష్టంగా కాంట్రాక్టు చేసుకోవాలి. ఒక వ్యక్తి తన సొంత పేరుతో కాంట్రాక్టులో ప్రవేశించి ఆ తర్వాత మూడో పార్టీ పేరు మీద బదలాయించరాదు.

2) ధ్రువీకరించాల్సిన చర్య న్యాయబద్ధమై ఉండాలి. చట్ట విరుద్ధమైనా చెల్లని చర్యలకు ధ్రువీకరణ ఉండదు.

3) ధ్రువీకరణ సముచిత కాలంలోపలే చేయాలి.

4) సమగ్రమైన సమాచారం లేకుండా ఏజెంటు చర్యను ప్రిన్సిపల్ ధ్రువీకరిస్తే ఆ ధ్రువీకరణ చెల్లదు. సె. 198.

5) మొత్తం కాంట్రాక్టునంతా ధ్రువీకరించాలి. కొంత భాగాన్ని ధ్రువీకరించి, మరి కొంతభాగాన్ని తిరస్కరించటానికి వీలులేదు. సె. 199.

6) కాంట్రాక్టు జరిగే తేదీనాటికి ప్రిన్సిపల్ ఉండాలి. ఉదాహరణకు కంపెనీ వ్యవస్థాపకులు చేసుకొన్న కాంట్రాక్టులను (కంపెనీ స్థాపనకు పూర్వం) ఆ తర్వాత ఆవిర్భవించిన కంపెనీ ధ్రువీకరించటానికి వీలులేదు.

7) కాంట్రాక్టు చేసుకొనే తేదీకీ, ధ్రువీకరణ చేసే తేదీ నాటికి ప్రిన్సిపల్‌కు కాంట్రాక్టులో ప్రవేశించే అర్హత ఉండాలి.

8) ధ్రువీకరణ బయటివారి హక్కులను భంగం చేసేదిగాను, వారికున్న హక్కులను సంకుచిత పరిచేదిగాను ఉండరాదు. సె. 200.

**ఉదాహరణలు**

(1) B యొక్క కొంత ఆస్తి C స్వాధీనంలో ఉంది. B ఏమీ అధికారం ఇవ్వకుండానే A అనే వ్యక్తి B తరఫున ఆ ఆస్తి హక్కును C నుంచి డిమాండ్ చేస్తాడు. C డెలివరీ చేయకపోతే అతనిని బాధ్యునిగా చేయడానికి A చేసే డిమాండ్‌ను B ధ్రువీకరించలేదు.

Dr. BRAOU LIBRARY Acc. No: CM 0347
Class No: 380 వ్యాపార

(2) B నుంచి A కౌలుకు తీసుకొంటాడు. మూడు మాసాల నోటీసు ద్వారా ఆ కౌలును రద్దు చేయవచ్చు. C అనే అధికారం పొందని వ్యక్తి రద్దు నోటీసును A కిస్తాడు. ఈ నోటీసును B ధ్రువీకరించలేడు.

## అవగాహన ప్రశ్న – 1

Y, Z యజమానులుగా ఉన్న ఆస్తిని X లీజుకు తీసుకుంటాడు. Z కు తెలియకుండా Y, X కు నోటీసు ఇస్తాడు. X ని బద్దునిగా చేయటానికి Z ఈ నోటీసును అంగీకరించవచ్చా?

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

## 5.9. సబ్ ఏజెంటు, సహ ఏజెంటు

**సబ్ ఏజెంటు :** ఏజెంటు చేత నియమితుడైన ఏజెంటును సబ్ ఏజెంట్ అంటారు. అసలు ఏజెంటు చేత నియమితుడై అతని కంట్రోల్ కింద ఏజెన్సీ వ్యాపారంలో వ్యవహరించే వ్యక్తిని సబ్ ఏజెంట్ అంటారు. – సె. 191.

సబ్ ఏజెంట్ నియామకంవల్ల ఉత్పన్నమయ్యే పర్యవసానాలను కింద ఉదాహరించడమైనది.

1) అసలు ఏజెంటు చేత నియమించబడి అతని అధికారానికి లోబడి సబ్ఏజెంట్ వ్యవహరిస్తాడు. – సె. 191.

2) సబ్ ఏజెంట్ ప్రిన్సిపల్‌కు ప్రాతినిధ్యం వహిస్తాడు. అతడు ఇతరులతో చేసుకొన్న కాంట్రాక్టులు ఏజెంటు చేసుకొన్న కాంట్రాక్టు వలె ప్రిన్సిపల్‌ను బాధ్యుడిని చేస్తాయి. సె. 192.

3) సబ్ ఏజెంట్ చర్యలకు ప్రిన్సిపల్‌కు ఏజెంటు బాధ్యుడౌతాడు– సె192.

4) తన చర్యలకు ఏజెంటుకు సబ్ ఏజెంటు బాధ్యుడవుతాడు. ప్రిన్సిపల్‌కు సబ్ ఏజెంట్ బాధ్యుడుకాడు. అయితే మోసం చేసినప్పుడు, కావాలని తప్పుచేసినప్పుడు అతను ప్రిన్సిపల్‌కి బాధ్యుడవుతాడు.

5) ఏజెంటు, సబ్ ఏజెంటుని అక్రమంగా నియమించినప్పుడు, సబ్ ఏజెంట్ చర్యలకు అటు ప్రిన్సిపలకూ ఇటు బయటి వారికి ఏజెంట్ బాధ్యుడవుతాడు. అట్లాంటప్పుడు సబ్ ఏజెంట్ ప్రిన్సిపల్ కు ప్రతినిధి కాడు. సబ్ ఏజెంట్ చర్యలకు ప్రిన్సిపాల్ బాధ్యుడుకాడు.

**సహ ఏజెంటు :** స్పష్టమైన లేదా ప్రచ్ఛన్నమైన ప్రిన్సిపల్ అధికారంతో ఏజెన్సీ వ్యాపారంలో ప్రిన్సిపల్ తరఫున వ్యవహరించటానికి ఏజెంటు నియమించిన వ్యక్తిని సహ ఏజెంటు అంటారు. సె. 194.

అట్లాంటి వ్యక్తి ప్రిన్సిపల్‌కు ఏజెంట్. అతనికి బాధ్యుడు. ఒకొక్కప్పుడు సహ ఏజెంటును ప్రతిస్థాపిత ఏజెంట్ అని కూడా అంటారు.

సహ ఏజెంట్ విషయంలో ప్రిన్సిపల్‌కు, సహ ఏజెంటుకు మధ్య ప్రత్యక్షమైన కాంట్రాక్టు లావాదేవి సంబంధం ఉంటుంది. ప్రిన్సిపల్‌కు సబ్ ఏజెంట్‌కు మధ్య మోసం చేసినప్పుడు, కావాలని తప్పు చేసినప్పుడు తప్ప, ప్రత్యక్షమైన కాంట్రాక్టు లావాదేవి సంబంధం ఉండదు.

BRAOU

ఉదాహరణలు : 1) B అనే తన లాయర్‌కు వేలం పాటద్వారా తన ఆస్తిని అమ్మమని అందుకోసం ఒక వేలందారుని నియమించమని A చెబుతాడు. అమ్మకం వ్యవహారాన్ని నిర్వహించటానికి C అనే వేలందారు పేరుని D చెబుతాడు. C సబ్ ఏజెంట్ కాదు. అమ్మకం వ్యవహారాన్ని నిర్వహించటానికి అతను A యొక్క ఏజెంట్.

2) కలకత్తాలో వున్న B అనే వర్తకుడిని తనకు C & కో నుంచి రావాల్సిన సొమ్ము కోసం A నియమిస్తాడు. C & కో. మీద న్యాయాత్మక చర్యలను తీసుకోవటానికి D అనే లాయర్‌ను B నియమిస్తాడు. D సబ్ ఏజెంట్ కాదు. A కు లాయర్ మాత్రమే.

సహ ఏజెంటును నియమించినప్పుడు తన సొంత విషయంలో తెలివిగల వ్యక్తి ఏ మాత్రం విచక్షణ కనబరుస్తాడో అట్లాంటి విచక్షణను ఏజెంట్ కనబరచాలి. అట్లా కనబరిచినప్పుడు సహ ఏజెంట్ నిర్లక్ష్య చర్యలకు అతడు ప్రిన్సిపల్‌కు బాధ్యుడుకాడు.

ఉదాహరణలు : 1) B అనే వర్తకుడిని తనకోసం ఒక ఓడను కొనమని A నియమిస్తాడు. A కోసం ఓడను కొనడానికి మంచి పేరుగల ఓడ సర్వేయర్‌ను B నియమిస్తాడు. సర్వేయరు నిర్లక్ష్యంగా ఒక ఓడను ఎంపిక చేస్తాడు. ఆ ఓడ తగలబడి సముద్రయానానికి పనికిరాకుండా పోతుంది. A కు ఆ సర్వేయర్ బాధ్యుడు కాని B మాత్రం కాదు.

2) B అనే వర్తకునికి అమ్మకం కోసం A కన్‌సైన్‌మెంట్ మీద వస్తువులు పంపుతాడు. B, A వస్తువులమ్మటానికి మంచి పేరుగల ఒక వేలందారును నియమించి ఆ అమ్మకపు సొమ్మును అతనినే స్వీకరించమంటాడు. తర్వాత ఆ వేలందారు దివాలా తీస్తాడు. అమ్మకపు సొమ్మును జమకట్టడు. అమ్మకపు సొమ్ముకు B బాధ్యుడు కాదు.

---

## 5.9. ఏజెంటు విధులు

---

ప్రిన్సిపల్, ఏజెంటు మధ్య ఉండే పరస్పరమైన హక్కులు, బాధ్యతలను పూర్తిగా కాంట్రాక్టులో ఏర్పాటు చేసుకోవచ్చు. అయితే కింద పేర్కొన్న సహజస్వభావంగల విధులను, ప్రత్యేక కాంట్రాక్టు ద్వారా మార్చిస్తేను, తొలగిస్తేను తప్ప, న్యాయశాస్త్రం ప్రతీ ఏజెంటుపైన విధిస్తుంది.

### (1) ఆదేశాలను అమలుపరిచే విధి (Duty to execute mandate)

ప్రిన్సిపల్ ఇచ్చిన ఆదేశాలను అమలుపరచడమనేది ప్రతీ ఏజెంటు ముఖ్యమైన విధి. తాను ఎందుకోసమై నియమించబడినాడో ఆ పనిని తప్పకుండా చేయాలి. అట్లా చేయకపోతే ప్రిన్సిపల్‌కు వచ్చే నష్టానికి ఏజెంటు పూర్తిగా బాధ్యుడవుతాడు.

వస్తువులను ఇన్సూర్ చేసినట్లయితే ఏమాత్రం రాబట్టుకోవచ్చునో ఆ మేరకు ఏజెంటు, ప్రిన్సిపాల్‌కు బాధ్యుడవుతాడు. పన్నాలాల్ జానకిలాల్ Vs మోహన్‌లాల్ అనే కేసులో, ఒక కమీషన్ ఏజెంటు తమ ప్రిన్సిపల్ కోసం వస్తువుల్ని కొని ఒక గోదాంలో భద్రపరుస్తాడు. ఆ ఏజెంటును ఆ వస్తువుల్ని భీమా చేయమని ప్రిన్సిపల్ చెబుతాడు. వాస్తవంగా ఏజెంటు ఇన్సూరెన్స్ ప్రీమియం ఛార్జీలు తీసుకొంటాడు. కాని వస్తువుల్ని భీమా చేయడు. బొంబాయి హార్బర్‌లో జరిగిన అగ్ని ప్రమాదానికి ఆ వస్తువులు నశించిపోతాయి.

### (2) సూచనలను లేదా ఆచారాలను పాటించాల్సిన విధి

సె. 216 ప్రకారం ప్రిన్సిపల్ ఇచ్చిన సూచనలను తూ.చా. తప్పకుండా ఏజెంటు పాటించాలి. ఒకవేళ అట్లాంటి స్పష్టమైన సూచనలేమీ లేని పక్షంలో, తాను వ్యవహరిస్తున్న వ్యాపార రంగంలో ఉన్న ఆచారాన్ని అనుసరించి ఏజెంటు వ్యవహరించాలి. అందుకు భిన్నంగా అతడు వ్యవహరిస్తే, అందువల్ల ప్రిన్సిపల్‌కు వచ్చే నష్టాన్ని తాను భర్తీచేయాలి. లాభం ఏదైనా వస్తే అది ప్రిన్సిపల్‌కు ఇచ్చివేయాలి. ఉదాహరణకు లిల్లీ Vs డబుల్ డే (Lilly Vs Double day) అనే కేసులో ఫలానా ప్రదేశంలో ప్రిన్సిపల్‌కు చెందిన వస్తువులను గొదాంలో ఉంచాలని ఏజెంటుకు సూచనలు ఇవ్వడం జరిగింది. అయితే అతను వేరే గోదాంలో వస్తువుల్ని భద్రపరిచాడు.

గోదాంకూడా సురక్షితమైనదే. కాని ఏజెంటు నిర్లక్ష్యం లేకపోయిన వస్తువులు ధ్వంసమయ్యాయి. ఆ నష్టానికి ఏజెంటు బాధ్యుడని కోర్టు తీర్పు నిచ్చింది. ప్రిన్సిపల్ ఇచ్చిన సూచనలపట్ల ఏమాత్రం అవిధేయత కనబరచినా, ఆ సూచనలు పాటించకపోయినా ఏజెంటు పూర్తిగా బాధ్యుడౌతాడు.

### (3) సముచితమైన జాగ్రత్త, నైపుణ్యం చూపించాల్సిన విధి

ఏజెంటు తీసుకోవాల్సిన జాగ్రత్త, నైపుణ్యం ఏస్థాయిలో ఉండాలో సె. 212 తెలియజేస్తుంది. ప్రిన్సిపల్ తనకు అప్పగించిన పనిని ఏజెంటు అత్యంత జాగ్రత్తతో, శ్రద్ధతో, నైపుణ్యంతో నిర్వహించాలి. సాధారణంగా అట్లాంటి నైపుణ్యం ఏజెంటుకు లేదని తెలిసికూడా అతనికే ప్రిన్సిపల్ పని అప్పగిస్తే, అప్పుడు ఆ నేర్పరితనం లోపంవల్ల కలిగే నష్టానికి ఏజెంటు బాధ్యుడు కాడు. అట్లాగాక తగిన నేర్పు, సామర్థ్యం ఉండికూడా. అజాగ్రత్తతో, అశ్రద్ధతో వ్యవహరించి ప్రిన్సిపల్‌కు నష్టాన్ని ఏజెంట్ కలిగిస్తే, ఆ నష్టానికి అతడు ప్రిన్సిపల్‌కు బాధ్యుడవుతాడు. అతని అజాగ్రత్తవల్లగాని, నైపుణ్య లోపంవల్ల గాని, తప్పుడు ప్రవర్తనవల్లగాని పరోక్షంగా, సుదూరంగా ఏదైనా పిన్సిపల్‌కు నష్టం సంభవిస్తే అందుకు ఏజెంటు బాధ్యుడుకాడు.

కాబట్టి ఏజెంటు ఏజెన్సీ వ్యాపారాన్ని సముచితమైన జాగ్రత్తతో, నైపుణ్యంతో నిర్వహించాలి. ఉదాహరణకు – ఒక వాది కొంత సొమ్మును తన తరుపున వసూలు చేసి తనకు పంపించమని ఒక బ్యాంకుకు సూచనలివ్వడం జరిగింది. సొమ్ము ఎట్లా పంపించాలో నిర్దిష్టంగా సూచనలు ఇవ్వలేదు. బ్యాంకు ఆ సొమ్మును డ్రాఫ్ట్ ద్వారా ఒక ఉత్తరానికి జతపరిచి మామూలు పోస్టు ద్వారా పంపించింది. ఆ విధంగా పంపించడం బ్యాంకు నిర్లక్ష్యానికి నిదర్శమని కోర్టు తీర్పునిచ్చింది. కింది ఉదాహరణలు గమనించండి.

(b) A అనే వ్యక్తి వస్తువుల అమ్మకానికి ఏజెంట్ అరువుమీద వస్తువును అమ్మే అధికారం అతనికుంది. B ఆర్థిక పరిస్థితిని గురించి విచారణ చేయకుండా అతను B కి అరువుమీద వస్తువుల్ని అమ్ముతాడు. ఆ అమ్మకం జరిగే నాటికే B దివాలా తీసి ఉంటాడు. తత్ఫలితంగా వచ్చిన నష్టానికి ప్రిన్సిపల్‌కు పరిహారం చెల్లించాల్సి బాధ్యత A పైన ఉంటుంది.

ఏజెంటు శ్రద్ధ, నైపుణ్యం లోపంవల్ల ప్రిన్సిపల్ ఏదైనా కష్టానికి గురైతే ఆ నష్టానికి ఏజెంటు పరిహారాన్ని చెల్లించాలి. సె. 212 ఏజెంట్ బాధ్యతను ప్రత్యక్ష పర్యవసానాలకు మాత్రమే పరిమితం చేస్తుంది. ఏజెంటు తన నిర్లక్ష్యం వల్లగాని, నైపుణ్యలోపం వల్లగాని, చెడు ప్రవర్తనవల్లగాని, ప్రత్యక్షంగా ప్రిన్సిపల్‌కు నష్టం కలిగింపజేస్తే పరిహారానికి బాధ్యత వహించాలి గాని ఆ నిర్లక్ష్యం, నైపుణ్యలోపం చెడు ప్రవర్తనవల్ల పరోక్షంగా సుదూరంగా ప్రిన్సిపల్‌కు నష్టం వాటిల్లితే ఆ మేరకు ఏజెంటు బాధ్యుడు కాడు. ఉదాహరణకు సకాలంలో ఏజెంటు ప్రిన్సిపల్‌కు డబ్బు పంపలేదనుకోండి. అతను డబ్బుకు వడ్డీ నష్టానికి బాధ్యుడవుతాడు గాని ప్రిన్సిపల్ దివాలా తీసినందుకు బాధ్యుడుకాదు.

### (4) ఆసక్తుల సంఘర్షణను తొలగించే విధి ( సె. 215)

ఏజెంటు విశ్వాసపాత్రమైన స్థితిలో ఉంటాడు. అందువల్ల తన సొంత ఆసక్తికి ప్రిన్సిపల్ పట్ల నిర్వహించాల్సిన విధికి సంఘర్షణ ఏర్పడకుండా చూసుకోవాలి. ప్రిన్సిపల్ వ్యవహారాలలో ఏజెంటు వ్యక్తిగతమైన ఆసక్తిని చూపెట్టినప్పుడు ఈ సంఘర్షణ అనివార్యంగా ఉత్పన్నమౌతుంది. ఉదాహరణకు తనని ప్రిన్సిపల్ ఒక ఆస్తిని అమ్మమన్నప్పుడు ఆ ఆస్తిని తానే కొన్నప్పుడు, ప్రిన్సిపల్ తనను వస్తువులను కొనమన్నప్పుడు ఏజెంటు తన దగ్గరున్న వస్తువులను డెలివరీ చేసినప్పుడు ఆసక్తుల సంఘర్షణ ఏర్పడుతుంది.

### (5) రహస్య లాభాలను పొందకుండా ఉండే విధి (సె. 216)

ఏజెన్సీ వ్యాపారంలో ఏజెంటు రహస్య లాభాలను పొందరాదు. ప్రిన్సిపల్‌తో అతని సంబంధం విశ్వాసబద్ధమైంది. అందువల్ల ఏజెన్సీ వ్యవహారాలలో సద్భావం నెలకొని ఉండాలి.రహస్య లాభమంటే ఏమిటి ? రహస్య లాభమంటే ఒప్పుకున్న పారితోషికం కంటే అదనంగా ఏజెంటు సంపాదించే ప్రయోజనం, అట్లాంటి ప్రయోజనాన్ని తాను ఏజెంటుగా ఉండటంవల్లనే పొందడం జరుగుతుంది గాని మరో విధంగా కాదు. లంచం పుచ్చుకోవడం ఈ తరహాకు

BRAOU

చెందినదే. "యజమానులకు వాస్తవంగా నష్టమేమీ జరగనప్పటికీ ఆశించిన ప్రభావాన్ని లంచం కలిగించకపోయినప్పటికీ లంచం అనేది లాభం కిందకే వస్తుంది".

(హారింగ్టన్ Vs విక్టోరియా గ్రేవింగ్ డాగ్ కంపెనీ) ఒక మిలటరీ ఆఫీసరు లంచం తీసుకొని వస్తువులను తరలింపజేయటానికి అనుమతినిచ్చాడు. ఆ లంచాన్ని రాజుకు వాపసు చేయాలని కోర్టు తీర్పునిచ్చింది. (రీడింగ్ Vs దకింగ్) అదే విధంగా ఒక వేలందారు ప్రిన్సిపల్ చెల్లించినదానికి అదనంగా కొనుగోలు దారునుంచి కమీషన్ పొందితే, ఆ కమీషన్‌ను ప్రిన్సిపల్‌కు వాపసు చేయాలని కోర్టు తీర్పు నిచ్చింది. ఒక ఏజెంటు తన సొంతవస్తువుల్ని ఆ విషయాన్ని వెల్లడి చేయకుండా ప్రిన్సిపల్‌కు అమ్మి లాభాన్ని పొందితే ఆ లాభాన్ని ప్రిన్సిపల్‌కు ఏజెంటు వాపసు చేయాల్సి ఉంటుంది. ఏజెంటు మార్కెట్ రేటులోనే అమ్మిన విషయం అసంగతం.

**(6) సొమ్ము పంపించాల్సిన విధి (సె. 218)**

ప్రిన్సిపల్ తరపున వసూలు చేసిన సొమ్మునంతా ఏజెంటు అతనికి పంపించాలి. తాను వ్యవహారాన్ని నడుపుతూ, ప్రిన్సిపల్ తరుపున పెట్టిన ఖర్చులుగాని, తనకు రావాలసిఉన్న కమీషన్‌గాని, న్యాయసమ్మతంగా మినహాయించుకోవచ్చు. చట్ట విరుద్ధమైన, న్యాయబద్ధంకాని కాంట్రాక్టుల కింద వచ్చిన సొమ్మును కూడా ప్రిన్సిపల్‌కు వాపసు చేయాలి. ప్రిన్సిపల్‌కుసంబంధించిన డబ్బు, ఆస్తి వ్యవహారాలకు చెందిన ఖాతాను సముచితమైన రీతిలో ఏజెంటు తయారుచేసి, ప్రిన్సిపల్ అడిగినప్పుడు సమర్పించాలి.

**(7) అధికార దత్తం చేయకూడని విధి (సె. 190)**

ఏజెన్సీ న్యాయశాస్త్రానికి సంబంధించి 'Delegaters non Poster delegare' అనేది సుప్రసిద్ధమైన సూత్రం. ప్రిన్సిపల్ ఫలానా వ్యక్తిని తమకు ఏజెంటుగా ఎన్నుకుంటాడు. ఎందుకంటే అతని చిత్తశుద్ధిపై, సామర్థ్యంపై ప్రిన్సిపల్‌కు నమ్మకం ఉంటుంది. అందువల్ల సాధారణంగా ప్రిన్సిపల్ తనకు అప్పగించిన పనిని తాను స్వయంగా చేయాలిగాని ఆ పనిని మరొకరికి అప్పగించరాదు. అయితే దీనికి కొన్ని మినహాయింపులున్నాయి. కింద పేర్కొన్న సందర్భాలలో ఏజెంటు తాను చేయాల్సిన పనిని ఇతరులకు అప్పగించవచ్చు.

**(1) పని స్వభావం :** ఒక్కొక్కప్పుడు పని స్వభావాన్ని బట్టి ఏజెంటు, మరో వ్యక్తిని సబ్ ఏజెంటుగా నియమించాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుంది. ఉదాహరణకు : ఒక ఆస్తిని అమ్మడానికి నియమించబడిన ఏజెంటు అందు నిమిత్తమై వేలందారు సేవలను కోరవచ్చు. దావా వేయటానికి అధికారంగల ఏజెంటు ఒక లాయర్‌ను నియమించవచ్చు. ఫలానా వ్యక్తికి ఫలానా ప్రదేశంలో డబ్బు చెల్లించమని ఒక బ్యాంకర్‌కు సూచనలిస్తే అతను ఆ ప్రదేశంలో ఉన్న మరో బ్యాంకరును పనికి నియమించవచ్చు. ఒక ఇంటిని అద్దెకిచ్చి అద్దెలు వసూలుచేయమని ఒక బ్యాంకర్‌కు అధికారమిస్తే ఆ బ్యాంకరు ఆ పనిని ఒక ఎస్టేట్ ఏజెంటుకు అప్పగించవచ్చు.

**(2) వర్తకపు ఆచారం :** వర్తకపు ఆచారం అనుమతిస్తే ఆ మేరకు సబ్ ఏజెంటును నియమించి, ఆ పనిని అతనికి అప్పగించవచ్చు. ఆర్కిటెక్టులు సాధారణంగా సర్వేయర్‌లను నియమిస్తారు.

**(3) సేవకుల చర్య :** తాను వ్యక్తిగతంగా చేయాలని స్పష్టంగా, ప్రచ్ఛన్నంగా పేర్కొనబడిన పనులను ఏజెంటు ఇతరులకు అప్పగించజాలడు. ఉదాహరణకు, వైయుక్తికమైన, వృత్తిపరమైన నైపుణ్యాలు అవసరమైన పనులు. అయితే స్వభావ రీత్యా కేవలం సేవలకు సంబంధించిన పనులను ఇతరులకు ఏజెంటు అప్పగించవచ్చు.

**(4) ప్రిన్సిపల్ అంగీకారం :** సబ్ ఏజెంటును నియమించడానికి ప్రిన్సిపల్ తన ఏజెంటుకు స్పష్టంగా అధికారాన్ని ఇవ్వవచ్చు. పార్టీల ప్రవర్తనవల్ల ప్రిన్సిపల్ అంగీకారం ప్రచ్ఛన్నమైంది కావచ్చు. ఏజెంటు యొక్క అధికార దత్తతను ప్రిన్సిపల్ ధ్రువీకరించవచ్చు.

BRAOU

## 5.10. ఏజెంటు హక్కులు

కింద పేర్కొన్నవి ఏజెంటు హక్కులలో ముఖ్యమైనవి

**(1) ప్రతిఫలం కోరే హక్కు (సె. 219)**

ప్రతి ఏజెంటు అంగీకరించిన ప్రతిఫలానికి అర్హుడు. అగ్రిమెంట్ లేకపోతే అతనికి సముచితమైన పారితోషికాన్ని చెల్లించాలి. ఎప్పుడు ప్రతిఫలాన్ని చెల్లించాలి అనేది ప్రశ్న. సె. 219 ప్రకారం "ప్రత్యేకమైన కాంట్రాక్టు లేకపోతే ఒక పని చేయడానికి చెల్లించాల్సిన పారితోషికం ఆ పని పూర్తి అయిన తర్వాతనే చెల్లించవల్సి ఉంటుంది".

**(2) సొమ్ము ఉంచుకునే హక్కు (సె. 217)**

ప్రిన్సిపల్‌కు సంబంధించిన తనవద్దకు వచ్చే సొమ్ములోంచి తాను చేసిన అడ్వాన్సులు, ఖర్చులు తనకు రావలసిన పారితోషికం మినహాయించుకొనే హక్కు ఏజెంటుకుంది. అయితే ఈక్విటబుల్ లీను హక్కు అతనికి లేదు. అంటే తన స్వాధీనంలో లేని ప్రిన్సిపల్‌కు చెందిన సొమ్మునుంచి మిగతా రుణదాతలపై ఆధిక్యంగా తన క్లెయిమ్‌ను తీర్చుకొనే హక్కు. అయితే తన ఖర్చులు చెల్లించబడేవరకు దావా వల్ల సక్రమించిన సొమ్ముపై లాయర్‌కు ఈక్విటబుల్ లీను ఉంటుంది. అట్లాంటి సొమ్ముపై లాయర్‌కు మొదటి చార్జీ ఉంటుంది. ఇందు నిమిత్తమై అట్లాంటి దావా సొమ్ము ముందుగా తన చేతికే రావాలని కూడా లాయరు కోరవచ్చు.

## 5.11 లీన్ హక్కు (సె. 221)

పైన పేర్కొన్న సొమ్ము ఉంచుకునే హక్కుతో బాటు ఏజెంటుకు వస్తువులపై లీను హక్కుంటుంది. తనకు రావాలసిన కమీషను, తాను పెట్టిన ఇతర ఖర్చులు రాబట్టుకొనేంతవరకు, తత్ సంబంధమైన ప్రిన్సిపల్ తాలూకు స్థిరాస్తి, లేదా చరాస్తి పత్రాలను తన వద్దనే ఉంచుకొనే లీను హక్కు ఏజెంట్ వినియోగించుకోవచ్చు ; ఈ హక్కుకు గల షరతులివి.

(1) పొందిన కమీషన్ ద్వారా గాని, చేసిన చెల్లింపులవల్లగాని, అందించిన సేవలవల్లగాని ఏజెన్సీ వ్యాపార సరళిలో ఏజెంట్‌కు న్యాయ సమ్మతంగా ప్రిన్సిపల్ దగ్గరినుంచి కొంత సొమ్ము రావలసి ఉండాలి.

(2) లీను హక్కును వినియోగించు ఆస్తి ప్రిన్సిపల్‌కు చెంది ఉండాలి. తాను ఏజెంటుగా సాధారణ విధులు నిర్వహించేటప్పుడు ఆ ఆస్తి ఏజెంటు దగ్గర ఉండి ఉండాలి. ఉదాహరణకు, యజమాని ఇంటిదగ్గర ఒక వేలందారు ఫర్నీచర్ అమ్మకానికి నియమించబడినాడనుకోండి. అతను తన కమీషన్ నిమిత్తం లీను హక్కును వినియోగిస్తే ఆ ఆస్తి అతని స్వాధీనంలో ఉన్నట్లే. ఏజెంటు స్వాధీనంలో ఒక ఆస్తి ప్రత్యేకమైన ప్రయోజనంలో ఉంటే దానికి లీను హక్కు ఉండదు. ఆ ప్రత్యేక ప్రయోజనం అనేది ఆ హక్కును తొలగింపజేస్తున్నది. అదే విధంగా ప్రిన్సిపల్ అధికారం లేకుండాగాని, మోసంవల్లగాని, అసత్యవర్ణనవల్లగాని ఆస్తి స్వాధీనంలో ఉంటే దానిమీద లీను హక్కు ఉండదు.

(3) ఏజెంటుకు ప్రత్యేకమైన లీను మాత్రమే ఉంటుంది. ఏ ఆస్తి తాలుకు చార్జీలు రావాల్సి ఉంటాయో ఆ ఆస్తిపైనే లీన్ హక్కు ఉంటుంది. ఇతరేతర ఆస్తులను ఉంచుకోవడానిక వీలులేదు. ఉదాహరణకు, రీ బాంబే సామిల్ కంపెనీ అనే కేసులో కంపెనీ సెక్రటరీలు, మేనేజర్లతో తాము ఇచ్చిన అడ్వాన్సులకోసం కంపెనీ ఆస్తిపై లీన్ హక్కును క్లెయిమ్ చేశాడు. జస్టిస్ స్కాట్ ఆ క్లెయిమ్‌ను కింది కారణంవల్ల తోసిపుచ్చటం జరిగింది. కంపెనీ వారు ఇచ్చిన అడ్వాన్సులు, పెట్టిన ఖర్చులు కంపెనీ మొత్తానికి సంబంధించినవే గాని సె 221 కోరినట్లు లీను హక్కు క్లెయిమ్ చేసిన చెల్లింపులు, సేవలకు సంబంధించిన ఆస్తిమీద కాదు.

BRAOU

కింద పేర్కొన్న సందర్భాలలో ఏజెంట్ లీను రద్దు అయిపోతుంది.

1) లీన్ అనేది స్వాధీనపు హక్కు. ఆ స్వాధీనం పోగానే ఆ హక్కు పోతుంది. ఏజెంటు వస్తువులను ప్రిన్సిపల్‌కు డెలివరీ చేసినప్పుడు గాని, ప్రిన్సిపల్‌కు పంపడానికి ఏదైనా వాహనానికి అప్పజెప్పినప్పుడు గాని, వస్తువులపై స్వాధీనం పోతుంది. వస్తువులను వాహనాల ద్వారా రవాణా చేసినప్పుడు రవాణాలో వున్న వస్తువులను నిలుపుదల చేయటం ద్వారా ఏజెంటు తన లీను హక్కును తిరిగి పొందలేడు. అయితే ప్రత్యేకమైన ప్రయోజనం కోసం ఆస్తిని అప్పగించినప్పుడు (ఉదా. సంరక్షణ కోసం) లీను హక్కు రద్దు కాదు.

ఆస్తి ఏజెంటు స్వాధీనంలో ఉన్నంతకాలం లీను హక్కు సార్థకంగానే ఉంటుంది. ఆ ఆస్తికి సంబంధించిన కంపెనీ పరిసమాప్తి చెందుతున్న, ప్రిన్సిపల్ దివాలా తీసినా ఏజెంటు లీను హక్కుకు భంగం వాటిల్లదు. అతని దగ్గరినుంచి ఆస్తిని మోసం ద్వారాగాని, అసత్య వర్ణన ద్వారా గాని అన్యాయంగా లాక్కొన్నా ఏజెంటు లీన్ హక్కు రద్దు కాదు.

2) ఏజెంటు తన హక్కును వదులుకుంటే లీను రద్దు అవుతుంది. ఆ వదులుకోవడం అనేది స్పష్టమైన, లేదా ప్రచ్ఛన్నమైన అగ్రిమెంటు ద్వారా జరగవచ్చు లేదా హక్కుకు సంబంధించిన పార్టీల ప్రవర్తన వల్ల ఏర్పడవచ్చు. ఏజెంటు హక్కు భిన్నమైన కాంట్రాక్టుకు లోబడి ఉంటుంది. ఏజెంటు ప్రిన్సిపల్‌తో ఆ హక్కును తొలగిస్తూ అగ్రిమెంటు చేసుకొంటే లీన్‌హక్కు ఉండదు.

**4) నష్టపూర్తి పొందే హక్కు (సె. 222, 223)**

నష్టపూర్తి పొందే హక్కును గురించి ఇండియన్ కాంట్రాక్టు చట్టం సె. 222లో స్పష్టంగా తెలియజేయడం జరిగింది. ఏజెంటు తనకున్న అధికార పరిమితికి లోబడి, తాను చేసిన న్యాయ సమ్మతమైన చర్యల వల్ల ఏర్పడే పర్యవసానాలను, నష్టాలను ప్రిన్సిపల్‌నుంచి రాబట్టుకోవచ్చు. వ్యాపార నిర్వహణలో ఏజెంట్ చేసిన ఖర్చులకు, పొందిన నష్టాలకు నష్టపూర్తి పొందే హక్కును వర్తింపచేయవచ్చు. ఉదాహరణకు ఒక స్టాక్ బ్రోకరు, లాయర్ ఇచ్చిన సూచనల మేరకు కొన్ని వాటాలను అమ్మటానికి కాంట్రాక్టులో ప్రవేశిస్తాడు. ఆ అమ్మకం పూర్తి కావడానికి యజమాని తిరస్కరించడం వల్ల కొనుగోలుదారుకు స్టాక్ బ్రోకర్ కొంత డబ్బు చెల్లించాల్సి వస్తుంది. ప్రిన్సిపల్ దగ్గరి నుంచి నష్టపూర్తిని పొందడానికి స్టాక్ బ్రోకర్‌కు హక్కు ఉందని కోర్టు తీర్పునిచ్చింది.

**5) నష్టపరిహారానికి హక్కు (సె. 225)**

ఈ హక్కును గురించి సె. 225 ఇట్లా నివేదిస్తున్నది. "ప్రిన్సిపల్ అజాగ్రత్త వల్ల గాని, నైపుణ్య లోపం వల్ల గాని ఏజెంటుకు గాయాలు తగిలితే, అందుకు నష్టపరిహారం ఏజెంటుకు ప్రిన్సిపల్ చెల్లించాలి."

ఏజెంటును అనుచితమైన నష్టభయాలకు గురికాకుండా చేయాల్సిన జాగ్రత్తను ప్రతి ప్రిన్సిపల్ తీసుకోవాలి. ఈ సెక్షన్‌కు అనుబంధంగా ఇచ్చిన ఉదాహరణ ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నది.

A అనే తాపీ మేస్త్రీ B అనే కూలీని నియమించి రాళ్ళు మోయిస్తున్నాడు. ఒక మేడకడుతూ, కట్టడానికి అవసరమైన పరంజా A స్వయంగా నిర్మిస్తాడు. ప్రిన్సిపల్ సమర్థత లోపం వల్ల పరంజా బలంగా లేక దాని మీద నడిచి నీళ్ళు తెస్తూన్న B పడిపోతాడు. B కి గాయాలు తగులుతాయి. B కి A నష్టపరిహారాన్ని చెల్లించాలి.

## 5.12. ఏజెన్సీ రద్దు (Termination of Agency)

పార్టీలు తీసుకొన్న చర్యలవల్లగాని, న్యాయసూత్రాలు, అమలుకు రావడంవల్లగాని (Operation of Law) ఏజెన్సీ రద్దుకావచ్చు. ఏజెన్సీ రద్దుకు సంబంధించి వివిధ పరిస్థితులను కింద వివరించడం జరిగింది. సె.లు.221-210.

**1. పార్టీలు తీసుకునే చర్యల వల్ల రద్దు**

ఉపసంహరణ - త్యజించడం : ఏజెంటు అధికారాన్ని నోటీసు ఇవ్వడం ద్వారా ప్రిన్సిపల్ ఉపసంహరించవచ్చు. అదే విధంగా నోటీసు ఇవ్వడం ద్వారా ఏజెంటు తన ఏజెన్సీని త్యజించవచ్చు.

ఉపసంహరణ - త్యజించడం అనేవి స్పష్టమైనవి కావచ్చు. లేదా పార్టీల ప్రవర్తనవల్ల ప్రచ్ఛన్నమైనవి కావచ్చు.

ఉదాహరణ : తన ఇంటిని అద్దెకిచ్చే అధికారాన్ని A, B కి యిస్తాడు. తర్వాత A తనే స్వయంగా తన యింటిని అద్దెకిచ్చుకుంటాడు. అధికారాన్ని ప్రచ్ఛన్నంగా ఉపసంహరించటం జరిగింది.

**ఉపసంహరణకు లేదా త్యజించటానికి నష్టపరిహారం :** ఎంత కాలానికైనా ఏజెన్సీను పొడిగించటానికి స్పష్టమైన లేదా ప్రచ్ఛన్నమైన అగ్రిమెంటు ఉన్నప్పుడు, తగిన కారణం లేకుండా ఏజెన్సీ కాంట్రాక్టును ఉపసంహరించినప్పుడు లేదా త్యజించినప్పుడు బాధితుడైన పార్టీకి నష్టపరిహారం చెల్లించాలి - సె. 205

BRAOU

**ఉపసంహరణకు వీలులేని ఏజెన్సీ (Irrevocable agency) :** కింద పేర్కొన్న కేసులో అధికారాన్ని ప్రిన్సిపల్ ఉపసంహరించలేడు. కాంట్రాక్టులో ఏజెంటుకు ఆసక్తి ఉన్నప్పుడు, ఆసక్తికి భంగం వాటిల్లే విధంగా ఏజెంటు అధికారాన్ని ఉపసంహరించటానికి వీలులేదు. దీనినే స్వలాభంతో కూడుకున్న ఏజెన్సీ (Agency coupled with interest) అంటారు.

ఉదాహరణలు : (1) A భూమిని అమ్మటానికి, అమ్మగా వచ్చిన సొమ్ముతో తన అప్పు తీర్చడానికి A, B కి అధికారం ఇస్తాడు. ఈ అధికారాన్ని A ఉపసంహరించుకోలేడు. అతని మరణంవల్లగాని, అతనికి పిచ్చి ఎక్కడంవల్లగాని ఈ అధికారం రద్దుకాదు.

(1) A, 1,000 బేళ్ళ నూలును కన్‌సైన్‌మెంట్ మీద B కి పంపుతాడు. ఆ నూలు మీద B అడ్వాన్సులు ఇస్తాడు. ఆ నూలును అమ్మి తన సొమ్ము తీసుకోమని B తో A చెపుతాడు. ఈ అధికారాన్ని A ఉపసంహరించుకోలేడు. ఈ అధికారం A చనిపోయినాగాని, A కి పిచ్చి ఎక్కినగాని రద్దు కాదు..

(2) ప్రిన్సిపాల్‌ని బద్ధునిగా చేయటానికి ఒకసారి ఏజెంట్ తన అధికారాన్ని వినియోగిస్తే దాన్ని ఉపసంహరించుకోడానికి వీలులేదు.

(3) ఏజెంటు తన అధికారాన్ని పాక్షికంగా వినియోగిస్తే ఆ వినియోగించిన అధికారాన్ని ఉపసంహరణ ద్వారా ప్రిన్సిపల్ ఏమీ చేయలేడు.

**2. న్యాయసూత్రాలు అమలుకు రావడం ద్వారా ఏజెన్సీ రద్దు**

కింద పేర్కొన్న ఏదైనా మార్గం ద్వారా న్యాయ సూత్రాలు అమలుకు రావడం ద్వారా ఏజెన్సీ రద్దు కావచ్చు.

1. **కాలవ్యవధి ముగియడం :** నిర్ణీతమైన కాలానికి ఏజెన్సీ ఏర్పడినప్పుడు ఆ కాలవ్యవది పూర్తికాగానే ఏజెన్సీ రద్దు అవుతుంది.

2. **ఉద్దేశం పూర్తి అయినప్పుడు :** ప్రత్యేకమైన ఉద్దేశం కోసం ఏజెన్సీ ఏర్పడినప్పుడు ఆ ఉద్దేశం పూర్తి అయినా, పూర్తి కావడం అసంభవమైనా ఏజెన్సీ రద్దవుతుంది.

3. **కాంట్రాక్టు విషయం నశింపు :** కాంట్రాక్టు విషయం నశిస్తే, ఏజెన్సీ రద్దయిపోతుంది.

4. **ప్రిన్సిపల్ లేదా ఏజెంటు మరణం లేదా ఉన్మాదం :** ప్రిన్సిపల్‌గాని ఏజెంట్ గాని, మరణించినా ఉన్మత్తులైనా ఈ ఏజెన్సీ రద్దయిపోతుంది. కంపెనీ విషయంలో దాని పరిసమాప్తి, భాగస్వామ్య సంస్థ విషయంలో దాని రద్దు ఒకే ప్రభావాన్ని కలిగి ఉంటాయి.

5. **ప్రిన్సిపల్ దివాలా తీయడం :** ప్రిన్సిపల్ దివాలా తీస్తే ఏజెన్సీ రద్దవుతుంది. అయితే ఏజెంట్ దివాలా తీస్తే ఏజెన్సీ రద్దుకాదు.

6. **ప్రిన్సిపల్ విదేశీయ శత్రువైనప్పుడు :** ప్రిన్సిపల్, ఏజెంట్ ఇద్దరు విభిన్న దేశాలకు చెందిన వారైనప్పుడు, ఆ రెండు దేశాల మధ్య యుద్ధం చెలరేగితే ఆ ఏజెన్సీ రద్దయిపోతుంది.

7. **సబ్ ఏజెంట్ అధికారం రద్దు :** ఏజెంటు అధికారం రద్దయినప్పుడు సబ్ ఏజెంటు అధికారం కూడా రద్దయిపోతుంది.

**ఏజెన్సీ రద్దు అమలుకు రావడం :** ఏజెంటుకు సంబంధించినంత వరకు, ఏజెన్సీ రద్దయినట్లు అతనికి తెలిసిన వెంటనే ఏజెన్సీ రద్దు అమలుకు వస్తుంది. బయటి వారికి సంబంధించినంత వరకు, వారికి ఏజెన్సీ రద్దయినట్లు తెలిసేటంత వరకు, వారు మామూలుగా ఏజెంటుతో చేసే అన్ని వ్యవహారాలకు ప్రిన్సిపల్ బాధ్యుడవుతాడు. - సె. 208.

BRAOU

ఉదాహరణలు : (1) A తన కోసం వస్తువులమ్మమని Bతో చెబుతాడు. వస్తువుల అమ్మకం మీద 5 శాతం కమీషన్ Bకి ఇవ్వటానికి A ఒప్పుకుంటాడు. తరువాత అధికారాన్ని ఉత్తరం ద్వారా A ఉపసంహరిస్తాడు. ఆ ఉత్తరం Bకి చేరకముందే B రూ. 100/- మేరకు వస్తువులమ్ముతాడు. ఈ అమ్మకం A ను బాధ్యుడ్ని చేస్తుంది. B తనకు రావాల్సిన 5 శాతం కమీషన్‌కు అర్హుడవుతాడు.

**వెల్లడి కాని ప్రిన్సిపల్ :** ప్రిన్సిపల్ పేరును వెల్లడి చేయకుండా ఏజెంటు ఒక వ్యక్తితో కాంట్రాక్టులో ప్రవేశించవచ్చు. వెల్లడి కాని ప్రిన్సిపల్‌తో చేసుకొన్న కాంట్రాక్టు న్యాయాత్మక పర్యవసానాలు కింది విధంగా ఉంటాయి.

(1) బయిటివారు ఒక ఏజెంటుతో అతను ఏజెంటు కాడని తెలిసిగాని, కాడేమోనని అనుమానంగాని లేకుండా కాంట్రాక్టు చేసుకొంటే, ఆ ఏజెంటు తాలూకు ప్రిన్సిపల్ ఆ కాంట్రాక్టు అమలు చేయవచ్చు. అయితే అట్లాంటప్పుడు, బయటివారికి ఏజెంటుపై ఎట్లాంటి హక్కులుంటాయో, ఆ హక్కులన్ని పిన్సిపల్ మీద ఉంటాయి. - సె. 231 (పేరా 1)

(2) ఎదుటి పార్టీ కాంట్రాక్టును నెరవేర్చడానికి తిరస్కరించవచ్చు. కాంట్రక్టు పూర్తి కాకముందే ప్రిన్సిపల్ స్పష్టపరిచినా, లేదా అవతలివారు ఏజెంటుతో తాము వ్యవహరిస్తున్నామని, మరొకరు ప్రిన్సిపల్ ఉన్నారని తెలిస్తే తాము అసలే కాంట్రాక్టులోకి వచ్చేవారం కామని రుజువే చేయగలిగినా ఈ హక్కు ప్రిన్సిపల్‌కు ఉండదు. కాంట్రాక్టు చేసుకొనే ఎదురు పార్టీ కాంట్రాక్టును నెరవేర్చడానికి తిరస్కరించవచ్చు.

(3) ఏజెంటు ఎదురు పార్టీకి మధ్యగల హక్కులు, బాధ్యతలకు లోబడి కాంట్రాక్టు నెరవేర్చడమనేది ఉంటుంది. ఒక వ్యక్తి ఏజెంట్ అని తెలియక, ఏజెంట్ అని అనుకోవడానికి తగిన పరిస్థితులు కూడ లేక, మరొకరు అతనితో కాంట్రాక్టు కుదుర్చుకుంటే, ఆ కాంట్రాక్టును ప్రిన్సిపల్ అమలుపరిచేటప్పుడు, ఆ ఏజెంటుకు బయటి వ్యక్తికి మధ్య ఉన్న హక్కులు, బాధ్యతలకు లోబడి వ్యవహరించాల్సి ఉంటుంది. - సె. 232 (పేరా 2)

ఉదాహరణ : B కి A 500/- రూ. బాకీ ఉన్నాడు. B కి 1000/- రూ. విలువగల బియ్యం A అమ్ముతాడు. ఈ వ్యవహారంలో C కి ఏజెంట్‌గా A ఉన్నాడు. అతను C కి ఏజెంటని B కి తెలియదు. A అప్పును మినహాయించుకొని మిగతా డబ్బు B ఇస్తానంటే C ఒప్పుకోవాలి;

(4) ఏజెంటు వ్యక్తిగతంగా బాధ్యుడు : వెల్లడి కాని ప్రిన్సిపల్‌తో చేసుకొన్న కాంట్రాక్టులో, కాంట్రాక్టు భిన్నంగా ఉంటే నే ఏజెంట్ వ్యక్తిగతంగా బాధ్యుడవుతాడు. ఎదుటి పార్టీ ఏజెంటును గాని, ప్రిన్సిపల్‌ను గాని లేదా ఇద్దర్నీ గాని బాధ్యులుగా చేయవచ్చు.

B R A O U

---

## అవగాహన ప్రశ్న - 2

---

A తన ఇంటిని అద్దెకివ్వడానికి B కి హక్కు ఇస్తాడు. తర్వాత A తనంత తానే ఆ ఇంటిని అద్దెకు ఇస్తాడు. ఈ విషయంలో B కి ఇచ్చిన హక్కును రద్దు చేసుకున్నట్లుగా పరిగణించవచ్చా?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 5.14. సారాంశం

ఒకరి కోసం పని చేయడానికిగాని ఇంకొకరితో వ్యవహారాలకు ఒకరి తరపున ప్రాతినిధ్యం వహించడానికిగాని నియమితుడయిన వ్యక్తిని 'ఏజెంటు' అంటారు. ఎవరి కోసం ఆ పని చేయాలనో, లేదా ఎవరి తరపున ప్రాతినిధ్యం వహించాలో వారిని 'యజమాని' అంటారు. (సె. 182)

ఈ కింది వాటిలో ఏ విధంగానైనా ఏజెన్సీని ఏర్పాటు చేయవచ్చు.

(1) బాహ్య ఒప్పందం ద్వారా ఏజెన్సీ

(2) ఒప్పందం ఉన్నదని అనుకోవడం ద్వారా ఏజెన్సీ

(3) ఏ స్టాపెల్ ద్వారా ఏజెన్సీ హోల్డింగ్ అవుట్ ద్వారా ఏజెన్సీ

(4) అవసరం కోసం ఏజెన్సీ

(5) ఆమోదం ద్వారా ఏజెన్సీ

**ఏజెంటు విధులు, హక్కులు**

విధులు

1. ఇచ్చిన ఆనతిని అమలు పరచడం.
2. ఆర్డర్లను లేదా సాంప్రదాయాలను అనుసరించడం.
3. తగు జాగ్రత్తను, చతురతను ప్రదర్శించడం. (సె. 212).
4. రహస్య లాభాలను పొందకుండా ఉండటం
5. విధులను మరొకరికి అప్పగించకుండా ఉండటం

హక్కులు

1. ప్రతిఫలం పొందే హక్కు.

**ఏజెన్సీ రద్దు**

పార్టీ ప్రవర్తన వల్లగాని లేదా చట్టం ద్వారా గాని ఏజెన్సీ రద్దు కావచ్చు. సెక్షను 201 నుంచి 210 వరకు ఏజెన్సీ రద్దయిన సందర్భాలు పేర్కొన్నాయి.

## 5.14. అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1) అంగీకరించ కూడదు.

2) హక్కును రద్దు చేసుకున్నట్లుగా పరిగణించవచ్చును.

B R A O U

## 5.15 మాదిరి పరీక్షా ప్రశ్నలు.

**A. ఈ క్రింది వాటికి 15 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.**

1) A, B యొక్క ఏజెంటు A కు B తరపున సొమ్ము పుచ్చుకొనే అధికారమున్నది. అతను C నుంచి సొమ్ము స్వీకరిస్తాడు. సొమ్ము చెల్లించే బాధ్యత నుంచి C విముక్తుడవుతాడా ?
2) 500 గొర్రెలను తన కోసం కొనమని A, B కి అధికారమిస్తాడు. B 500 గొర్రెలను 200 గొర్రెపిల్లను రూ. 6,000/- కు కొంటాడు. A మొత్తం వ్యవహారాన్ని తిరస్కరించవచ్చునా ?
3) A తన ఇంటిని అద్దెకిచ్చే అధికారం B కి ఇస్తాడు. తర్వాత A సొంతంగానే అద్దెకిచ్చుకుంటాడు. B అధికారాన్ని ప్రచ్ఛన్నంగా ఉపసంహరించడం జరిగిందా ?
4) సబ్ ఏజంట్‌ను నిర్వచించండి.
5) ఏ పరిస్థితుల్లో ఏజెన్సీని ఉపసంహరించుకోవడానికి వీలుపడదు ?
6) ఎన్ని విధాలుగా ఏజెన్సీ ఏర్పడవచ్చు ?
7) వెల్లడి కాని ప్రిన్సిపల్ అంటే ఎవరు ?
8) ఏజెంటుకు సేవకునికి మధ్యగల వ్యత్యాసమేమిటి?

**B ఈ క్రింది వాటికి ముప్పై పంక్తులకు తగ్గకుండా జవాబు వ్రాయండి.**

9) ఏజెన్సీలో వివిధ రకాలను వివరించండి.
10) ఏజెంట్ విధులను విశదీకరించండి.
11) ఏజెంట్ హక్కులను వివరించండి.
12) ఏయే పరిస్థితులలో ఏజెన్సీ రద్దవుతుందో చర్చించండి.

BRAOU

## 5.16 సిఫారసు చేసిన పుస్తకాలు

1. Kapoor, N.D. Elements of Mercantule Law Sultan Chand & Sons, New Delhi, 1982.

## 5.17 పదకోశం

1. **ఏజెంటు :** ఒకరి కోసం పనిచేయడానికిగాని ఇంకొకరి తరపున వ్యవహారాలకు ఒకరి తరపున ప్రాతినిధ్యం వహించడానికిగాని నియమింపబడినవాడు.
2. **యజమాని :** ఏజెంటు ఎవరికోసమైతే పనిచేస్తాడో లేదా ప్రాతినిధ్యం వహిస్తాడో ఆ వ్యక్తి.
3. **డెల్‌క్రెడర్ ఏజెంటు :** అదనపు ప్రతిఫలానికి ఇంకొకరి వల్ల కాంట్రాక్టు అమలును ఖచ్చితపరిచే ఏజెంటు.
4. **దళారి :** కొనుగోలు, అమ్మకందార్లను ముఖాముఖి కలిపే వ్యక్తి.
5. **సాధారణ ఏజెంటు :** ఒక వ్యాపారంలోని అన్ని విషయాలలో యజమాన్యానికి ప్రాతినిధ్యం వహించే వ్యక్తి.
6. **సబ్ ఏజంటు :** ఏజెంటు ద్వారా నియమితుడయిన ఏజెంటు.
7. **సహ ఏజెంటు :** యజమాని ఇచ్చిన అధికారం వల్లగాని, లేదా యజమానికి తెలిసిగాని యజమాని తరపున పని చేయడానికి ఏజంటు ద్వారా నియమితుడైన వ్యక్తి.

# భాగం – 6 : వస్తువుల అమ్మకానికి కాంట్రాక్టు

## విషయ క్రమం


6.1 ఉద్దేశం
6.2 పరిచయం
6.3 వస్తువులు
6.4 అమ్మకం, అమ్మకపు ఒప్పందం
6.5 అరువు కొనుగోలు ఒప్పందాలు
6.6 ధర
6.7 షరతులు, పూచీలు
6.8 ఇడిమి ఉన్న షరతులు
6.9 ఇమిడి ఉన్న పూచీలు
6.10 సారాంశం
6.11 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
6.12 మాదిరి పరీక్షా ప్రశ్నలు
6.13 సిఫారసు చేసిన పుస్తకాలు
6.14 పదకోశం


BRAOU

## 6.0 ఉద్దేశాలు

వస్తువుల అమ్మకాల కాంట్రాక్టులకు సంబంధించిన విషయాలు ఈ భాగంలో చెప్పడం జరిగింది.

ఈ భాగం పూర్తి అయిన తరువాత మీరు

- అమ్మకం, కొనుగోలుదారు, అమ్మకందారు, వస్తువు మొదలైన వాటిని నిర్వచించగలరు.
- వస్తువుల అమ్మకాల కాంట్రాక్టుకు సంబంధించిన ముఖ్యమైన విషయాలను తెలుసుకోగలుగుతారు.
- ధర నిర్ణయం పద్ధతిని కనుక్కోగలరు.
- వస్తువుల అమ్మకాలకు సంబంధించిన షరతులను, వారంటీలను అర్థం చేసుకోగలరు.

## 6.1 పరిచయం

వస్తువుల అమ్మకం చట్టం 1930లో వస్తువుల అమ్మకాలకు సంబంధించినటువంటి శాసనం చెప్పడం జరిగింది. ఈ చట్టం ఇంగ్లీషు అమ్మకాల చట్టం 1893 మీద ఆధారపడింది. మనదేశ అవసరాలకనుగుణంగా కొద్ది మార్పులతో ఇంగ్లీషు చట్టాన్నే ఆమోదించారు.

వస్తువుల అమ్మకాల చట్టంలోని సెక్షను 4లో వస్తువుల అమ్మకాల కాంట్రాక్టును ఈ విధంగా నిర్వచించడం జరిగింది.

అమ్మకందారు కొంతధరకు వస్తువుల మీద యాజమాన్యాన్ని బదిలీ చేయడానికి గాని లేదా బదిలీ చేయడానికి అంగీకరించిన సందర్భంలో కొనుగోలుదారులు ఏర్పరుచుకొన్న కాంట్రాక్టు వస్తువుల అమ్మకాల కాంట్రాక్టు.

## 6.2 వస్తువులు (Goods)

కాంట్రాక్టు విషయం సరుకులు లేదా వస్తువులు, చట్టంలో సెక్షన్ 2(7) కింద 'సరుకులు' అనే దాన్ని ఇట్లా నిర్వచించడం జరిగింది.

"వ్యాజ్యం ద్వారా సంపాదించిన హక్కులు, ద్రవ్యం మినహాయించి, స్టాకులు, వాటాలు, పెరుగుతూన్న పంటలు, గడ్డి, అమ్మకానికి ముందుగాని, అమ్మకపు కాంట్రాక్టు కిందగాని భూమి నుంచి వేరు చేసి అమ్మటానికి వీలై, భూమికి అంటుకొని గాని, భూమిలో భాగంగా గాని ఉన్న వస్తువులతో సహా అన్ని రకాలైన చరాస్తులు."

అంటే వ్యాజ్యం ద్వారా సంపాదించిన హక్కులు, ద్రవ్యం మినహా ప్రతి చరాస్తి సరుకుల్లో చేరి ఉంటాయి. గుడ్‌విల్, కాపీరైట; ట్రేడ్ మార్క్, పేటెంట్లు, నీరు, గ్యాస్, విద్యుచ్ఛక్తి, ఓడలు మొదలైనవన్నీ వస్తువులే. అమ్మకపు కాంట్రాక్టులో విషయంగా చేరవచ్చు. భూమిని అంటుకొనిగాని, భూమిలో భాగంగాగాని కాంట్రాక్టు కింద వేరు చేయగలిగితే, సరుకుల కిందనే అమ్మవచ్చు. చెట్లను వస్తువులుగానే అమ్మవచ్చు. అయితే వాటిని సముచిత కాలంలో భూమి నుంచి వేరు చేయాల్సి ఉంటుంది. కోర్టు ఇచ్చిన డిక్రీని వస్తువుగా అమ్మవచ్చు. వస్తువుల్లో వాటాలు, స్టాకులు కూడా చేరతాయి. ఈవిషయంలో మన చట్టం ఇచ్చిన నిర్వచనం ఇంగ్లీషు సరుకుల చట్టం. 1893 ఇచ్చిన నిర్వచనం కంటె విస్తృతమైంది. అందులో వాటాలు, స్టాకులను స్పష్టంగా చేర్చడం జరగలేదు.

వస్తువుల నిర్వచనంలో ద్రవ్యం, వ్యాజ్య సంపాదన హక్కులను తొలగించడం జరిగింది. ద్రవ్యం చట్టబద్ధమైంది. ప్రతి అమ్మకానికి ద్రవ్యమే ప్రధానాంశం. ఎందుకంటే వస్తువుల ధరల్ని ద్రవ్య రూపంలోనే చెప్పాల్సి ఉంటుంది. అందుచేత ద్రవ్యం దానంతట అదే అమ్మకపు విషయం కాజాలదు. అయితే చట్టబద్ధం కాని నాణేలు, నోట్లు; పురాతన కాలానికి చెందిన ఆసక్తికరమైనవైతే, వాటిని వస్తువుల్లాగానే అమ్మవచ్చు. వాటిని ఒక దొంగ అమ్మితే, కొనుగోలుదారు సక్రమమైన హక్కు మూలాన్ని పొందలేడు. విదేశీద్రవ్యాన్ని కొనవచ్చు; అమ్మవచ్చు.

వస్తువులను మూడు రకాలుగా వర్గీకరించవచ్చు; అమలులో ఉన్న వస్తువులు, భవిష్యత్తులో ఉత్పత్తి అయ్యే వస్తువులు, అగంతక వస్తువులు.

**అమలులో ఉన్న వస్తువులు (Existing Goods)**

అమలులో ఉన్న వస్తువులంటే వ్యక్తుల స్వాధీనంలోగానీ, యాజమాన్యంలోగానీ ఉన్న వస్తువులు–సెక్షన్ 6(1).

అమలులో ఉన్న వస్తువుల్ని i) నిర్దిష్టమైన (specific), నిశ్చితమైన (ascertained) వస్తువులుగానూ, ii) సాధారణమైన (generic), అనిశ్చితమైన (unascertained) వస్తువులుగానూ విభజించవచ్చు. స్పష్టంగా కనుక్కోగలిగిన, గుర్తించగలిగిన, వస్తువుల్ని నిర్దిష్టమైన వస్తువులంటారు. ఉదా : ఒక పెయింటర్ వేసిన ఒక ప్రత్యేకమైన బొమ్మ : ప్రత్యేకాంశాలుగల ఒక ఉంగరం; అమ్మకం కాంట్రాక్టు చేసుకొనేటప్పుడు ఒప్పుకొన్న, గుర్తించిన వస్తువులు, నిశ్చితమైన వస్తువులంటే నిర్దిష్టమైన వస్తువులే.

సాధారణమైన, అనిశ్చితమైన వస్తువులంటే వర్ణన ద్వారా గుర్తించబడే వస్తువులు; ప్రత్యేకంగా వాటిని గుర్తించడానికి వీల్లేదు. తన గోదాం నుంచి ఒక బస్తా గోధుమను కొనుగోలుదారుకు సప్లయ్ చేయడానికి వర్తకుడు ఒప్పుకొంటే,అది అనిశ్చితమైనవస్తువుల అమ్మకం అవుతుంది. గోదాంలో వున్న అనేకమైన బస్తాల్లో ఏ బస్తాను డెలివరీ చేయడం జరుగుతుందో తెలియదు. ఫలానా బస్తాను వేరుచేసి, డెలివరీ కోసం మార్కువేసి, గుర్తింపు చేస్తే అది నిర్దిష్టమైన వస్తువు అవుతుంది.

**భవిష్యత్తులో ఉత్పత్తి అయ్యే వస్తువులు (Future Goods)**

అమ్మకపు కాంట్రాక్టు చేసుకొన్న తర్వాత అమ్మకందారు తయారుచేసే, ఉత్పత్తి చేసే సేకరించే వస్తువులు – సెక్షన్ 2 (6)

**ఉదాహరణ**

వచ్చే సంవత్సరం తన తోటలో పండే మామిడి పండ్లనన్నింటినీ O కు P అమ్ముతానని ఒప్పుకొంటాడు. భవిష్యత్తులో ఉత్పత్తి అయ్యే సరుకులు అమ్మకం కోసం చేసుకొనే అగ్రిమెంట్ ఇది.

**అగంతుక వస్తువులు (Contingent Goods)**

వస్తువుల సేకరణ అగంతుక సంఘటనపై ఆధారపడి అమ్మకపు కాంట్రాక్టు చేసుకోవచ్చు. అమ్మకందారు ఆవస్తువుల్ని సేకరించవచ్చు. సేకరించలేకపోవచ్చు సెక్షన్ 6(2). అట్లాంటి సందర్భాలలో అమ్మిన వస్తువులను అగంతుక వస్తువులంటారు. అగంతుక వస్తువులు భావి వస్తువుల తరగతిలోకి వస్తాయి.

ప్రస్తుతపు యజమాని నుంచి తాను కొనగలిగితే ఒక ఉంగరాన్ని Y కి X అమ్ముతానని ఒప్పుకొంటాడు. అగంతుక వస్తువు అమ్మకానికి చేసుకొన్న అగ్రిమెంట్ ఇది.

## 6.3 వస్తువుల అమ్మకాల కాంట్రాక్టు ముఖ్యాంశాలు

సరుకుల అమ్మకానికి చేసుకొనే కాంట్రాక్టు ముఖ్యాంశాలను కింద పేర్కొనడం జరిగింది.

**1. డబ్బుకోసం సరుకుల చేరవేత**

డబ్బు కోసం సరుకుల్ని ఒకరి నుంచి మరొకరికి చేరవేయడానికి కాంట్రాక్టు ఉండాలి. అందుచేత దానికి డబ్బు ప్రతిఫలంగా ఉండాలి. సరుకుల కోసం సరుకుల్ని మార్పిడి చేయడం అమ్మకం కిందికి రాదు. అయితే కొంతభాగం సరుకుల కోసం, మరికొంత భాగం డబ్బుకోసం మార్పిడి జరిగితే అది అమ్మకపు కాంట్రాక్టు కిందికే వస్తుందని కోర్టు తీర్పునిచ్చింది. ఆల్డ్రిడ్జ్ V. జాన్సన్ (Aldridge V. Johnson)

**2. రెండు పార్టీలు**

అమ్మకపు కాంట్రాక్టులో యాజమాన్యం యొక్క మార్పు ఇమిడి ఉంటుంది. కాబట్టి అమ్మకందారు, కొనుగోలుదారు వేర్వేరు వ్యక్తులై ఉండాలి. అమ్మకమనేది ఉభయ పక్షపు కాంట్రాక్టు. ఒక వ్యక్తి తనకు తానే సరుకుల్ని అమ్మలేడు, కొనలేడు. ఈ సూత్రానికి సంబంధించి సరుకుల అమ్మకం చట్టంలో సెక్షన్ 4(1) కింద ఒక మినహాయింపును ఇవ్వడం జరిగింది. పాక్షికంగా యజమాని అయిన వ్యక్తి పాక్షికంగా యజమాని అయిన మరోవ్యక్తికే సరుకుల్ని అమ్మవచ్చు. కాబట్టి భాగస్థుడు తన భాగస్వామ్య సంస్థకు సరుకుల్ని అమ్మవచ్చు. భాగస్వామ్య సంస్థ భాగస్థునికి సరుకుల్ని అమ్మవచ్చు. రి మాస్లారెన్ (Re Maslaren).

**ఉదాహరణలు**

i) P, Q అనేవారు కొంత చరాస్తికి ఒక్కొక్కరు 1/4 వంతు యజమానులు, P తన హక్కులను Q కి అమ్మవచ్చు. ఆ అమ్మకం తర్వాత Q 1/2 వాటాకు యజమాని అవుతాడు.

ii) ఒక క్లబ్ తన సభ్యులకు ఆహార పదార్థాలు సప్లయ్ చేస్తుంది. ఆ పదార్థాలను స్వీకరించే క్లబ్ సభ్యుడు వాటి ఖరీదును క్లబ్‌కు చెల్లించాలి. ఒక క్లబ్ సభ్యుడు సభ్యులకు సమిష్టిగా చెల్లిస్తాడు. (అంటే క్లబ్‌కు), ఈ వ్యవహారం క్లబ్ ఇతర సభ్యుల సమిష్టి ఆసక్తిని విడుదల చేస్తుంది. క్లబ్ సభ్యులను లేదా స్వచ్ఛంద సంస్థ సభ్యుల అవిభాజ్యమైన సమిష్టి యజమానులే గాని పాక్షిక యజమానులు కారు. కాబట్టి అది అమ్మకం కాదు. గ్రాఫ్ V. ఈవెన్స్ (Graff V. Evans)

BRAOU

3. అమ్మకపు కాంట్రాక్టు నిర్మాణం

అమ్మకపు కాంట్రాక్టు సరుకుల్ని నిర్ణీతమైన ధరకోసం కొనడానికిగాని, అమ్మడానికి గాని చేసుకొన్న ప్రతిపాదన, స్వీకృతితో ఏర్పడుతుంది. సరుకుల్ని వెంటనే డెలివరీ చేయడానికిగాని, ధరను వెంటనే చెల్లించడానికి గాని, లేదా రెండింటికీ, వాయిదాల ద్వారా చెల్లింపుకు డెలివరీకిగాని, లేదా డెలివరీకిగాని, చెల్లింపుగాని, రెండూగాని వాయిదా వేయడానికి కాంట్రాక్టు అవకాశాన్ని కల్పించవచ్చు - సెక్షన్ 5 (1)

4. కాంట్రాక్టు ఏర్పాటయ్యే పద్ధతి

ప్రస్తుతం అమలులో ఉన్న ఏ న్యాయశాస్త్ర అంశాలకు లోబడి అమ్మకపు కాంట్రాక్టు లిఖిత పూర్వకంగా ఉండవచ్చు; లేదా పార్టీల ప్రవర్తన ద్వారా ప్రచ్ఛన్నమైందిగా ఉండవచ్చు సెక్షన్ 5 (2).

5. కాంట్రాక్టు షరతులు

కాలం, స్థలం, డెలివరీ పద్ధతికి సంబంధించి ఏవైనా షరతులకు పార్టీలు అంగీకరించవచ్చు. షరతులు రెండు రకాలు : ముఖ్యమైన షరతులు, అంత ముఖ్యంకాని షరతులు. ముఖ్యమైన షరతులను షరతులు (conditions) అంటారు.. అంత ముఖ్యం కాని షరతులను పూచీలు (warratines) అంటారు. భిన్నంగా కాంట్రాక్టు లేకపోతే అమ్మకపు కాంట్రాక్టులన్నింటిలోనూ కొన్ని షరతులు, పూచీలు ప్రచ్ఛన్నంగా ఉంటాయని సరుకుల అమ్మకం చట్టం తెలియజేస్తున్నది.

6. ఇతరత్రా ముఖ్యాంశాలు

సక్రమమైన కాంట్రాక్టు ఏర్పడటానికి అవసరమైన ముఖ్యాంశాలన్నింటినీ సరుకుల కొనుగోలుకు చేసుకొనే కాంట్రాక్టు కూడా సంతృప్తి పరచవలసి ఉంది. ఉదా: పార్టీలకు కాంట్రాక్టు చేసుకొనే సామర్థ్యముండాలి, స్వేచ్ఛా సమ్మతి ఉండాలి, ప్రతిఫలం ఉండాలి, ఉద్దేశం న్యాయసమ్మతమై ఉండాలి మొదలైనవి.

---

## 6.4 అమ్మకం – అమ్మకపు ఒప్పందం

---

**అమ్మకం (Sale)**

సరుకుల అమ్మకపు కాంట్రాక్టు అమ్మకం గురించి కావచ్చు; అమ్మకం కోసం అగ్రిమెంటు కావచ్చు (సె.4). అమ్మకం కాంట్రాక్టు కింద సరుకుల్లో స్వామ్యం (అంటే యాజమాన్యం) అమ్మకందారు నుంచి కొనగోలుదారుకు బదిలీ అవుతుంది. అమ్మకందారు నుంచి కొనుగోలుదారుకు సరుకుల యజమాన్యం బదిలీ అయినప్పుడు చెల్లింపు తర్వాత జరిగినా, డెలివరీ భవిష్యత్తులో జరిగినా ఆ వ్యవహారం అమ్మకంగానే పరిగణించడం జరుగుతుంది.

**అమ్మకం కోసం ఒప్పందం (Agreement to Sale )**

సరుకులలోని, స్వామ్యం వెంటనే అమ్మకందారునుంచి కొనుగోలుదారుకు బదిలీ కాకుండా భవిష్యత్తులో బదిలీ అయితే, లేదా అనుకొన్న షరతులు అమలు తర్వాతనే ఆ బదిలీ జరగాలనుకొన్నప్పుడు దానిని అమ్మకం కోసం ఒప్పందం అంటారు.

సరుకుల్లోని స్వామ్యం బదిలీ కావడానికి అనుకొన్న కాలవ్యవధి తీరిపోతే గాని, అనుకొన్న షరతులు అమలు జరిగితే గాని అప్పుడు అమ్మకం కోసం ఒప్పందం అమ్మకపు కాంట్రాక్టు అవుతుంది.

అమ్మకందారు అమ్మకం కాంట్రాక్టు ద్వారా భవిష్యత్తులో ఉత్పత్తి అయ్యే సరుకులను వర్తమానపు అమ్మకం ద్వారా అమ్మదలిస్తే ఆ కాంట్రాక్టు అమ్మకం కోసం ఒప్పందం లాగా చెలామణీ కాగలదు.

ఉదాహరణలు

i) B భూమి మీదున్న గడ్డివామిని కొనడానికి P అంగీకరిస్తాడు. P,Bయొక్క స్థలం దగ్గరకెళ్లి గడ్డిని తీసుకోవచ్చు. ఇది అమ్మకం, ఇందులో ఆస్తి స్వామ్యం అమ్మకందారు నుంచి కొనుగోలుదారుకు బదిలీ అవుతుంది.

ii) ఒక ఓడ ద్వారా రావలసిన కొంత సోడాను కొనడానికి P ఒప్పుకొంటాడు. ఇది అమ్మకం కోసం అగ్రిమెంటు. ఎందుకంటే, సరకు వచ్చినప్పుడే సరుకు స్వామ్యం కొనుగోలుదారుకు బదిలీ అవుతుంది. ఆ సరుకుతో ఓడ రేవుకు చేరడమనే షరతు ఈ అగ్రిమెంట్‌లో ఇమిడి ఉంది.

B R A O U

అమ్మకానికీ, అమ్మకం కోసం అగ్రిమెంట్‌కూ తేడా ఉంది. రెండింటి న్యాయాత్మక సంఘటనల్లో ఎంతో వ్యత్యాసముంది. కింద పేర్కొన్న మాటల్లో వాటి మధ్య గల ప్రాథమిక వ్యత్యాసాన్ని సెక్షన్ 4(3) తెలియజేస్తున్నది.

## అమ్మకం మరియు అమ్మకం కోసం అగ్రిమెంట్

అమ్మకంలో ఆస్తి బదిలీ వెంటనే జరుగుతుంది. కాని అమ్మకం కోసం అగ్రిమెంట్‌లో భవిష్యత్తులోగాని, షరతులో గాని ఆస్తి బదిలీ అవుతుంది. అమ్మకందారుని పొలం నుంచి మొత్తం గడ్డిని అమ్మితే కొనుగోలుదార్లు తన ఇష్టం వచ్చినప్పుడు దాన్ని తీసుకెళ్లే స్వేచ్ఛ ఉంటే అది వెంటనే అమ్మకంగా పరిగణిస్తాడు. అయితే అమ్మకందారు వైపు నుంచి కొంత అయినా అమ్మడమనేది అమ్మకం కోసం చేసుకొన్న ఒప్పందం అవుతుంది. ఆ రెండింటి మధ్యగల వ్యత్యాసాలను కింద ఇవ్వడమైంది.

(1) అమ్మకం వల్ల కొనుగోలుదారు సరుకులకు యజమాని అవుతాడు. వాటికి సంబంధించి యాజమాన్యపు హక్కులన్నింటినీ, మార్పిడికి సంబంధించిన చర్య మొదలైనవి, అతను వినియోగించవచ్చు. సర్వాన్వయ హక్కులు (Rights in Rem) అంటే సరుకులకు సంబంధించిన అన్ని హక్కులూ అతనికి లభిస్తాయి. దీని ఫలితమేమిటంటే, అమ్మకందారు సరుకుల్ని డెలివరీ చేయడానికి తిరస్కరిస్తే నిర్దిష్టమైన కాంట్రాక్టు నెరవేర్చే చర్య ద్వారా సరుకుల్ని రాబట్టుకోవడానికి కొనుగోలుదారు దావా వేయవచ్చు. అమ్మకందారు సరుకుల్ని మరో వ్యక్తికి అమ్మినట్లయితే, అట్లాంటి మరో వ్యక్తి సదుద్దేశంతోనూ, నోటీసు లేకుండానూ కొంటేనూ తప్ప, కొనుగోలుదారు అవే వస్తువుల్ని స్వాధీనం చేసుకోవచ్చు. అయితే అమ్మకం కోసం ఒప్పందం శుద్ధమైంది, సామాన్యమైంది. అది అన్యాక్రాంత పత్రం కాదు. అమ్మకం దారుపట్ల కొనుగోలుదారు హక్కులు వ్యక్తిగతమైనవి మాత్రమే. అవి వ్యక్తి అన్వయ హక్కులు (Rights in Personal) కాంట్రాక్టు భంగానికి నష్టపరిహారాలకోసం అతను దావా వేయాల్సిందే గానీ, వస్తువుల్ని రాబట్టుకోవడానికి దావా వేయడానికి వీల్లేదు.

(2) అమ్మకంలో, సరుకుల నష్ట భయం ఏమైనా ఉంటే, అది కొనుగోలుదారుకు సంబంధించినదే. అయితే అమ్మకం కోసం ఒప్పందం లో అమ్మకందారు సరుకులకు యజమాని కాబట్టి అన్ని నష్టభయాల్ని అతనే భరించాలి.

(3) అమ్మకంలో కొనుగోలుదారు డబ్బు చెల్లించడంలో విఫలమైతే, డబ్బుకోసం అమ్మకందారు దావా వేయవచ్చు, అంటే కాంట్రాక్టు షరతులను నిర్దిష్టంగా అమలుపరచడానికన్నమాట.

అమ్మకం కోసం ఒప్పందం అమ్మకమైనప్పుడు : సెక్షన్ 4 (4) ప్రకారం :

"సరుకుల్లోని స్వామ్యం బదిలీకావడానికి అనుకొన్న కాల వ్యవధి తీరిపోతే గాని, అనుకొన్న షరతులు అమలుజరిగితే గాని అప్పుడు అమ్మకం కోసం ఒప్పందం, అమ్మకపు కాంట్రాక్టు అవుతుంది".

అమ్మకం కోసం ఒప్పందం భవిష్యత్తులో ఆస్తి స్వామ్యాన్ని బదిలీచేయ తలపెడితే, భవిష్యత్తు తేదీ వచ్చిన తర్వాత అది అమ్మకంగా మారుతుంది. ఒక వేళ అది కొన్ని షరతుల్ని నెరవేర్చడానికి ఉద్దేశించినదైతే ఆ షరతులు పూర్తి కాగానే అమ్మకంగా మారుతుంది.

---

### అవగాహన ప్రశ్న – 1

---

i) బస్తా ఒక్కింటికి రూ. 150/–ల చొప్పున 10 బస్తాల వడ్లకు ఒక్కొక్క గొర్రె 200రూ.ల చొప్పున 5 గొర్రెల నిచ్చి మిగిలిన సొమ్మును నగదు రూపంలో చెల్లిస్తానని x, y తో అంగీకరిస్తాడు. ఇది సరుకుల అమ్మకాల కాంట్రాక్టేనా ?

.................................................................................................................

.................................................................................................................

.................................................................................................................

.................................................................................................................

BRAOU

ii) ఈ కింది వ్యవహారాల ప్రభావం వివరణలో తెల్పండి

a) A తన సొంత వస్తువులనుపయోగించి కట్టుడు పళ్ల తయారు చేసి Bకి ఇస్తానని వాగ్దానం చేస్తాడు. వాటిని ఎప్పుడు తయారు చేస్తే అప్పుడు డబ్బు చెల్లిస్తానని B చెప్తాడు.

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

b) ఒక క్లబ్ సభ్యుడు క్లబ్ స్టోర్‌లో లభించే వస్తువులకు డబ్బు చెల్లించి ఆ వస్తువులను ఇంటి దగ్గర ఉపయోగించుకోడానికి తీసుకొని వెళ్తాడు.

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

## 6.5 అద్దె కొనుగోలు ఒప్పందాలు (Hire Purchase Agreements)

### నిర్వచనం

అద్దె కొనుగోలు ఒప్పందం కింద ఒక వ్యక్తి వస్తువులను కొన్ని వాయిదాల ద్వారా డబ్బు చెల్లిస్తాననే వాగ్దానంతో తీసుకొంటే, పూర్తిగా డబ్బు చెల్లించనిదే వస్తువుల్లో స్వామ్యం బదిలీ కాదు. పైన పేర్కొన్న నిర్వచనం ద్వారా అద్దె కొనుగోలు ఒప్పందం బెయిల్‌మెంట్ అనీ, అమ్మకం కోసం ఒప్పందం అనీ అంటారు.

పూర్వం అద్దె కొనుగోలు ఒప్పందాలలో ఉపయోగించే భాష అసందిగ్ధంగా, అగమ్యగోచరంగా ఉండేది. ఫలానా వ్యవహారం అమ్మకమో, అద్దె కొనుగోలు ఒప్పందమో తెలుసుకోవడం కష్టసాధ్యంగా ఉండేది. ఈ అంశానికి సంబంధించిన న్యాయశాస్త్రాన్ని 1972లో పార్లమెంట్ క్రోడీకరించడం జరిగింది. అద్దె కొనుగోలు చట్టాన్ని (1972 యొక్క 25) రూపొందించడం జరిగింది. తర్వాత అమలులోకి వచ్చింది.

### అద్దె కొనుగోలు ఒప్పందం

i) వస్తువుల అద్దె కొనుగోలు ధర

ii) వస్తువుల నగదు ధర అంటే అద్దెకు తీసుకొనే వ్యక్తి డబ్బు ఇచ్చి ఎంతకు తీసుకొంటాడో ఆ ధర.

iii) అగ్రిమెంట్ మొదలైనట్లు భావించబడే తేదీ

iv) అద్దె కొనుగోలు సొమ్ము చెల్లించే వాయిదాలు, ప్రతి వాయిదా సొమ్ము మొత్తం, వాయిదా తేదీ, లేదా చెల్లింపు తేదీ నిర్ణయం పద్ధతి, ఎవరికి చెల్లించాలి, ఎక్కడ చెల్లించాలి అనే విషయాలు.

v) ఒప్పందానికి సంబంధించిన వస్తువులు, వాటిని గుర్తించటానికి చాలినంత పద్ధతి.

vi) అద్దె కొనుగోలు సొమ్ములో కొంత భాగాన్ని నగదు ద్వారాగానీ, చెక్కు ద్వారా గానీ చెల్లించనప్పుడు, చెల్లించనని పేర్కొన్నప్పుడు, ఆ కొంత భాగం ఎట్లాంటిదో తగిన వర్ణన అద్దె కొనుగోలు ఒప్పందంలో ఉండాలి.

BRAOU

vii) పైన పేర్కొన్న ఆపేక్షితాల్లో ఏదైనా ఒక దాన్ని పూర్తి చేయనప్పుడు, అద్దె కొనుగోలు ఒప్పందం రద్దుకు అద్దెకు తీసుకొన్న వ్యక్తి దావా వేయవచ్చు. అట్లాంటి ఆపేక్షితాన్ని పూర్తి చేయకపోవడం వల్ల అద్దెకు తీసుకొన్న వ్యక్తికి ఇబ్బంది కలిగించినట్టు కోర్టు భావిస్తే న్యాయంగా భావించిన షరతుల మేరకు ఒప్పందాన్ని రద్దు చేయవచ్చు, లేదా కేసు సందర్భాన్ని బట్టి మరో విధంగా ఉత్తర్వును జారీ చేయవచ్చు.

### అమ్మకం కోసం అగ్రిమెంట్ అద్దె కొనుగోలు

అద్దె కొనుగోలు కాంట్రాక్టుకూ–అమ్మకం, అమ్మకం కోసం ఒప్పందానికీ వ్యత్యాసాలున్నాయి. వాటి న్యాయాత్మక సంఘటనల్లో తేడాలున్నాయి. అద్దె కొనుగోలు ఒప్పందం వల్ల అద్దెకు తీసుకొనే వ్యక్తి వస్తువుల్ని స్వాధీనంలో ఉంచుకోవచ్చు. ఆ విధంగా తన దగ్గరి మంచి కొనే వానికి మంచి హక్కు మూలాన్ని సంక్రమింపజేయలేడు. ఒక ఒప్పందం ద్వారా వస్తువుల్ని క్రొన్న వ్యక్తి వస్తువుల్ని స్వాధీనం చేసుకొన్నప్పుడు యథార్థమైన కొనుగోలుదారుకు మంచి హక్కు మూలాన్ని సంక్రమింపజేయగలడు. రెండోది, అమ్మకంగా మారితే తప్ప, చట్టం వల్ల ఉత్పన్నమైన ప్రచ్ఛన్న షరతుల, పూచీల ప్రయోజనాన్ని అద్దెకు తీసుకొన్న వ్యక్తి క్లెయిమ్ చేయలేడు. అయితే అద్దె కొనుగోలు చట్టం 1972 కింద ప్రచ్ఛన్నంగా ఉన్న షరతులు వర్తిస్తాయి. మూడోది, అద్దె కొనుగోలు చట్టం కేవలం అద్దె కొనుగోలు కాంట్రాక్టులకు మాత్రమే వర్తిస్తుంది. ఆఖరుగా, అమ్మకంగా మారే వరకూ అద్దె కొనుగోలు మీద అమ్మకపు పన్నును విధించడానికి వీల్లేదు.

### జస్టిస్ యించూ ప్రకారం

"అమ్మకం సారాంశమనేది సొమ్ము వెంటనే చెల్లించినా, తర్వాత వాయిదాల్లో చెల్లించినా ఆస్తి హక్కు అమ్మకందారు నుంచి కొనుగోలుదారుకు బదిలీ అవుతుంది. కాని అద్దె కొనుగోలు అగ్రిమెంట్‌కు రెండు అంశాలున్నాయి. మొదటిది, అద్దె కొనుగోలు ఒప్పందానికి లోబడి వస్తువుల బెయిల్‌మెంట్ ఉంటుంది. ఆ తర్వాత అమ్మకం అనే అంశం. ఉద్దేశించిన కొనుగోలుదారు వస్తువులు కొన్నప్పుడు అది అమ్మకంగా మారుతుంది."

## 6.6 ధర

సెక్షన్ 2(10) ప్రకారం అమ్మకపు సొమ్ము అంటే "వస్తువు అమ్మడానికి ప్రతి ఫలంగా పుచ్చుకొనే నగదు". సొమ్ము అంటే చెలామణిలో వున్న చట్టబద్ధమైన ద్రవ్యం. పాత, అపురూపమైన నాణేలు 'ద్రవ్యం' నిర్వచనంలోకి రావు.

### ధర కనుక్కోవడం

1. ఎంత అమ్మకపు సొమ్ము చెల్లించాలనేది అమ్మపు కాంట్రాక్టులోనే నిర్ణీతంగా ఉండవచ్చు, లేదా అది ఎంతో నిర్ణయించడానికి తగిన పద్ధతి ఒకటి అమ్మకందారు, కొనుగోలుదారు అంగీకరించి ఉండవచ్చు. (సెక్షన్ 9 11)

2. పైన పేర్కొన్న పద్ధతిలో ధర నిర్ణయం జరిగి ఉండకపోతే అమ్మకందారుకు కొనుగోలుదారు సముచితమైన ధరను చెల్లించాలి. ఏది సముచితమైన ధరో ఆయా కాంట్రాక్టులోని వస్తువులు ఇతరత్రా పరిస్థితుల్ని బట్టి నిర్ణయించవలసి ఉంటుంది.

3. మూడో వ్యక్తి నిర్ణయించిన ధర ప్రకారం ఇద్దరు వ్యక్తులు అమ్మకపు సొమ్మును నిర్ణయించుకొని ఉంటే ఆ మూడో వ్యక్తి ధర నిర్ణయించకపోయినా, నిర్ణయించే వీలు కలగకపోయినా కాంట్రాక్టు రద్దయిపోతుంది. (సెక్షన్ 10 (1).

అయితే ఆ పరిస్థితుల్లో ఇంకా ధర తెలియకముందే, కొన్ని వస్తువుల్ని కొనుగోలు దారుకు అమ్మకందారు అప్పగించి వుంటే, వాటికి సముచితమైన ధర కొనుగోలుదారు చెల్లించాల్సి ఉంటుంది.

B R A O U

4. ఆ మూడోవ్యక్తి ధర నిర్ణయించడానికి అమ్మకపు, కొనుగోలుదార్లలో ఎవరైనా అడ్డుతగిలితే, అట్లా అడ్డు తగిలినవారు రెండో వారికి నష్ట పరిహారాన్ని చెల్లించవలసి ఉంటుంది (సెక్షన్ 10 (2)).

ఉదాహరణకు, A అనే వ్యక్తి 10 డబ్బాల ఆయిల్‌ను B కి అమ్మడానికి ఒప్పుకొన్నాడు. దీనికి C ధరను నిర్ణయించాలి. ఒకవేళ ధరను నిర్ణయించటానికి C నిరాకరిస్తే, A, B ల మధ్య కాంట్రాక్టు చెల్లనిదవుతుంది. C ధరను నిర్ణయించడానికి ఇష్టపడినా, అట్లా చేయడానికి A గానీ B గానీ అడ్డుపడితే, బాధిత పార్టీ బకాయిపడిన పార్టీ మీద నష్ట పరిహారానికి దావా వేయవచ్చు.

## 6.7 షరతులు – పూచీలు (Conditions And Warranties)

అమ్మకపు కాంట్రాక్టు కుదుర్చుకోక ముందు తన వస్తువుల్ని గురించి కొన్ని వ్యాఖ్యానాల్ని చేయడం అమ్మకందారుకు సర్వసాధారణం. ఈ వ్యాఖ్యానాలు కాంట్రాక్టు షరతుల్లో భాగాలుగా ఉండవచ్చు, ఉండకపోనూ వచ్చు. అమ్మకందారు చెప్పిన మాటల్ని అవి వాస్తవంగా ఉంటే, కొనుగోలుదారుకు తెలియని విషయాలైతే వాటిని నిబంధనలుగా (stipulations) పరిగణించవచ్చు. అయితే తనకు ప్రత్యేక పరిజ్ఞానం లేని విషయాలపై అమ్మకందారు కేవలం మాట్లాడితే, అది అభిప్రాయం కిందికే వస్తుంది. నిబంధనను అమ్మకపు కాంట్రాక్టులో భాగంగా పరిగణిస్తారు. ఆ నిబంధనకు భంగం వాటిల్లితే అమ్మకందారు పైన కొనుగోలుదారు చర్య తీసుకోవచ్చు. ఆ చర్య స్వభావం ఆ నిబంధన షరతుకు సంబంధించిందా, పూచీకి సంబంధించిందా అనే దానిపై ఆధారపడి ఉంటుంది. అభిప్రాయ ప్రకటన అనేది కాంట్రాక్టు నిబంధనల్లో భాగం కాజాలదు; అది అమ్మకందారుపై బాధ్యతను సృష్టించలేదు.

**ఉదాహరణలు**

i) A తన గుర్రాన్ని అమ్మాలని అనుకొంటున్నాడు. అతను సంభావ్య కొనుగోలుదారైన Bతో అంటాడు: "నా గుర్రం అందమైంది, దాని ఖరీదు రూ. 1,000/-" ఇందులో A తన వస్తువును గురించి చెప్పుకొంటున్నాడు. అది అతని అభిప్రాయ ప్రకటన కాగలదు. అట్లాంటప్పుడు కొనుగోలుదారుకు అమ్మకంపై చర్య తీసుకొనే అవకాశం ఉండదు. ఒకవేళ అమ్మకందారు అభిప్రాయం తప్పుడుదైతే.

ii) పై కేసులో Bతో A ఇట్లా అన్నాడనుకోండి. " నా గుర్రం అందమైంది. నిన్ననే దాన్ని రూ.1,000/-లకు కొన్నాను." ఇక్కడ కొనుగోలుదారుకు తెలియని ఒక విషయాన్ని గురించి అమ్మకందారు గట్టిగా చెప్పడం జరిగింది. అది నిబంధన అవుతుంది. ఆ నిబంధన అబద్ధమైతే, కొనుగోలుదారు చర్య తీసుకోవచ్చు, ఆ నిబంధన షరతా, పూచీయా అనే దానిపై ఆ చర్య ఆధారపడి ఉంటుంది.

సెక్షన్ 1291) ప్రకారం వస్తువులకు సంబంధించి అమ్మకపు కాంట్రాక్టులో నిర్ణయించుకొన్న నిబంధన షరతు కావచ్చు; పూచీ కావచ్చు. ఆ రెండింటికీ ఉన్న తేడాను ఆ సెక్షన్ వివరిస్తుంది. షరతు అంటే ఏమిటో ఆ సెక్షన్ ఇట్లా వివరిస్తున్నది.

"కాంట్రాక్టు మూల ప్రయోజనానికి ముఖ్యమైన నిబంధన షరతు. ఆ షరతు ఉల్లంఘన జరిగితే కాంట్రాక్టు రద్దయినట్లు భావించడానికి పార్టీలకు హక్కు ఏర్పడుతుంది" (సె. 12(2)).

పూచీని నిర్వచిస్తూ, సెక్షన్ ఇట్లా తెలియజేస్తున్నది:

"పూచీ అనే నిబంధన కాంట్రాక్టు మూల ప్రయోజనానికి అనుబంధ ప్రాధాన్యంతో ఉంటుంది. ఈ పూచీని ఉల్లంఘిస్తే పార్టీకి నష్టపరిహారం కోరే హక్కు ఏర్పడుతుంది గానీ, కాంట్రాక్టు రద్దు చేసుకొనే హక్కు ఉండదు". (సె 12 (3)).

హారిసన్ V. నోల్స్ ఫాస్టర్ (Harrison V. Knowles and Foster) అనే కేసు పూచీకి చక్కని ఉదాహరణ.

BRAOU

వాది రెండు చిన్న నౌకలను ప్రతివాదుల నుంచికొన్నాడు. ప్రతి నౌక యొక్క సామర్థ్యం 460 టన్నులని ప్రతివాదులు చెప్పడం వల్ల ఆ నమ్మకం మీద నౌకల్ని కొన్నాడు. అయితే నౌక సామర్థ్యం వాస్తవంగా 360 టన్నులే. ఆ నౌకలను తిరస్కరించడానికి ప్రతివాది కోర్టులో దావా వేశాడు. నౌక సామర్థ్యాన్ని గురించి చెప్పడమనేది షరతు కిందికి రాదనీ, అది పూచీయేననీ, ఆ పూచీ నిమిత్తం నష్టపరిహారాలకు వాది దావా వేయవచ్చుననీ కోర్టు తీర్పు నిచ్చింది. అదే విధంగా మరో కేసులో ఓడలో ఎక్కించడం కోసం బాగా ఆరబెట్టిన కలప అమ్మకంలో, ఆ ఆరబెట్టడమనేది పూచీయేగానీ షరతుగాదని కోర్టు తీర్పు నివ్వడమైంది.

## 6.8 యిమిడి ఉన్న షరతులు (Implied Conditions)

పార్టీలు తమ కాంట్రాక్టులో స్పష్టమైన షరతులను, పూచీలను ఎన్నింటినైనా చేర్చుకోవచ్చు. అయితే వాటిలో పాటుగా ప్రతి సరుకుల అమ్మకంలోనూ న్యాయశాస్త్రం కొన్ని షరతులను, పూచీలను ప్రచ్ఛన్నంగా ఏర్పరుస్తుంది. వాటిని తొలగిస్తే తప్ప అవి ప్రచ్ఛన్నమైన షరతులు, పూచీలుగానే చెలామణి అవుతాయి. ప్రచ్ఛన్నమైన షరతులు, పూచీలను సెక్షన్లు 14 నుంచి 17 వరకు చట్టంలో పొందుపరచడమైంది.

సరుకుల అమ్మకం కాంట్రాక్టులో ఉన్న నిబంధన స్పష్టమైంది కావచ్చు లేదా ప్రచ్ఛన్నమైంది కావచ్చు. పార్టీల చేత స్పష్టంగా ఒప్పుదల అయిన నిబంధనలను స్పష్టమైన నిబంధనలంటారు. ప్రచ్ఛన్నమైన నిబంధనలనేవి సరుకుల అమ్మకం చట్టంలో పొందుపరచబడినవి. చట్టంలో 14 నుంచి 17 వరకు ప్రచ్ఛన్నమైన షరతుల, పూచీల జాబితా ఉంది. కాంట్రాక్టు యొక్క పరిస్థితులు భిన్నమైన అభిప్రాయాన్ని చూపకపోతే అవి ప్రచ్ఛన్నమైన షరతులు పూచీలు అవుతాయి. ప్రచ్ఛన్నమైన షరతులను, పూచీలను కింద పేర్కొనడం జరిగింది.

### 1. స్వామ్యానికి సంబంధించిన షరతులు

అమ్మకపు కాంట్రాక్టు చేసుకొన్నప్పుడు అమ్మిన వస్తువులపై స్వామ్యం అమ్మకందారుకు ఉన్నదనేది ప్రచ్ఛన్నమైన షరతు. అట్లాగే అమ్మకం కోసం అగ్రిమెంట్ విషయంలో వస్తువులపై స్వామ్యం కొనుగోలుదారుకు బదిలీ అయ్యేనాటికి అమ్మకందారుకు ఆస్వామ్యం సంక్రమించి ఉంటుందనేది ప్రచ్ఛన్నమైన షరతు - సెక్షన్ 14 (ఎ).

i) D అనే వ్యక్తి నుంచి R ఒక కారును కొన్నాడు. నాలుగు మాసాల పాటు దాన్ని ఉపయోగించాడు. ఆ కారుపై D కి స్వామ్యం లేదు. అసలు యజమానికి R ఆ కారును విధిగా వాపసు చేయాల్సి వచ్చింది. స్వామ్యానికి సంబంధించి ప్రచ్ఛన్నమైన షరతుకు భంగం కలిగిందని ఆ కారును నాలుగు నెలల పాటు వాడుకొన్నా చెల్లించిన డబ్బును తిరిగి పొందే హక్కు R కు ఉందని కోర్టు తీర్పు నిచ్చింది. రోలాండ్ V.డివెల్ (Rowland V. Divell)

ii) డెలివరీ చేసిన వస్తువులను ట్రేడ్ మార్క్‌కు భిన్నంగా అమ్మితే స్వామ్యానికి సంబంధించిన ప్రచ్ఛన్నమైన షరతును ఉల్లంఘించినట్లవుతుంది. కొనుగోలుదారు నష్టపరిహారాన్నిరాబట్టుకోవచ్చు. (నిబ్లెట్ లిమిటెడ్ V. కాన్‌ఫెక్షనర్స్ మెటీరియల్స్ కం.) (Niblett Ltdc V. Confectioner's Materials Co)

iii) వాటాల అమ్మకపు కాంట్రాక్టులో మూడో పార్టీకి సుముఖంగా వాటాల మీద ఎన్‌కంబరెన్స్ చార్జీ ఏమీలేదని ప్రచ్ఛన్నమైన షరతు ఉంటుంది. (కిషన్‌చంద్ V. రామ్ ప్రతాప్)

### 2. వర్ణనద్వారా అమ్మకం (Sale by Description)

సరుకులు ఇట్లా ఉంటాయని వర్ణించి అమ్మినప్పుడు సరుకులు ఆ వర్ణనకు సరిపోయేటట్లు ఉంటాయనేది ప్రచ్ఛన్నమైన షరతు. సెక్షన్ (5).

కాంట్రాక్టులో సప్లయి చేసే సరుకుల వర్ణన ఉన్నప్పుడు ఆ వర్ణన ప్రకారం సరుకుల్ని అమ్మవలసి ఉంటుంది. ఆ వర్ణన సరుకుల భౌతిక లక్షణాలను తెలియజేయవచ్చు. లేకపోతే మామూలుగా అమ్మకం జరిగే

ట్రేడ్ మార్కునుగాని, పేరునుగాని, బ్రాండ్‌ను గాని, లేబుల్‌ను గాని పేర్కొనవచ్చు. X బ్రాండ్ సోప్ యొక్క 50 పెట్టెల అమ్మకం, Y బ్రాండ్ ఆవనూనె 10 టన్నుల అమ్మకం - వర్ణన ద్వారా సరుకుల అమ్మకానికి ఉదాహరణలు ఇట్లాంటి కేసుల్లో సప్లయ్ చేసిన సరుకులు వర్ణించిన విధంగా ఉండాలి.

**ఉదాహరణలు**

కొంత కొబ్బరి చెక్కను అమ్మడం జరిగింది. అయితే దాని లోపాలకు పూచీ ఇవ్వలేదు. ఆ కొబ్బరి చెక్కలో కల్తీ కలిసింది. ఆ కల్తీవల్ల దాన్ని కొబ్బరి చెక్కగా వర్ణించడానికి వీలులేకపోయింది. ప్రచ్ఛన్నమైన షరతును ఉల్లంఘించడం జరిగిందని కొనుగోలుదారుకు నష్ట పరిహారాలు చెల్లించమని కోర్టు తీర్పు నిచ్చింది. పినాక్ బ్రదర్స్ V.లెవిస్ & పేట్ లిమిటెడ్. (Pinnock Bros. V. Lewis Peat Ltd.)

**3. నమూనా ద్వారా అమ్మకం (Sale by Sample)**

అంగీకరించిన నమూనా ప్రకారం సరుకుల్ని సప్లయి చేయాల్సి వచ్చినప్పుడు కింద పేర్కొన్న షరతులు ప్రచ్ఛన్నంగా ఉంటాయి. - సెక్షన్ 17.

ఎ) నమూనాతో ప్రకారం ఉన్న నాణ్యతతో మొత్తం సరుకు సరిపోవాలి.

బి) నమూనాతో సరుకుల్ని సరిచూసుకొనే సబబైన అవకాశాన్ని కొనుగోలుదారుకివ్వాలి.

సి) సరుకును సముచితమైన రీతిలో పరీక్షించగా విక్రయార్హత కోల్పోయేటంతగా వాటికి లోపాలేమీ సరుకులో ఉండరాదు. తనిఖీ ద్వారా లోపాన్ని సులభంగా కనిపెట్టగలిగితే తనిఖీ చేసిన తర్వాత కొనుగోలుదారు సరుకుల్ని తీసుకొనకపోతే అతనికి తర్వాత చర్య తీసుకొనే అవకాశముండదు.

**విక్రయార్హత**

విక్రయార్హతను ఇట్లా నిర్వచించడమైంది. "సముచితమైన వ్యక్తి సముచితమైన రీతిలో వ్యవహరిస్తూ పూర్తిగా తనిఖీ చేసిన తర్వాత వస్తువును, దానికి గల నాణ్యతను, స్థితిని చూసి కొనుగోలు చేసే కాంట్రాక్టు కింద సొంతానికి గానీ, తిరిగి అమ్మడానికిగానీ స్వీకరించేదై ఉండటం". బ్రిస్టల్ ట్రామ్‌వేస్ కం.V. ఫియట్ మోటార్స్ లిమిటెడ్ (Bristol Transways Co V. Fiat Motors Ltd).

**ఉదాహరణ**

కొన్ని మిశ్రమ ఉన్ని కోట్లను నమూనా ద్వారా అమ్మడం జరిగింది. గుడ్డలో వున్న అంతర్గత లోపంవల్ల మామూలుగా ధరించడానికి అది పనికి రాకుండా పోయింది. ఆ లోపాన్ని సముచితమైన తనిఖీ ద్వారా కనిపెట్టలేకపోవడమైంది. అందుచేత ఆ కోట్లు అమ్మకానికి పనికి రాకుండా పోయాయి. నష్ట పరిహారాలను పొందడానికి కొనుగోలుదారు అర్హుడని కోర్టు తీర్పు నిచ్చింది. జేమ్ డ్రమండ్ & సన్స్ V. ఇ. హెచ్. వాన్ ఇన్జన్ & కో (James Drammond & Sons V.E.H. Van Ingen & co).

**4. నమూనా ద్వారా, వర్ణన ద్వారా అమ్మకం**

నమూనా ద్వారా, వర్ణన ద్వారా సరుకుల్ని అమ్మినప్పుడు అటు నమూనాతోనూ, ఇటు వర్ణనతోనూ సరిపోయినట్లుగా ఉండాలి - సెక్షన్ 15.

**ఉదాహరణ**

N అనే వ్యక్తి విదేశీ రిఫైన్డ్ ఆయిల్‌గా వర్ణించిన నూనెను G కి అమ్మడానికి ఒప్పుకొన్నాడు. ఆ నూనె నమూనాతో సమానంగా ఉంటుందని పూచీ ఇవ్వబడింది. నమూనాతో చూపిన ఆయిల్ హెంప్ ఆయిల్‌తో కలిసి ఉంది. అదే రకంగా డెలివరీ చేసిన నూనె కూడా కల్తీగా ఉంది. సప్లయ్ చేసిన నూనె వర్ణించిన నూనె ప్రకారం లేదని, కొనుగోలుదారు దాన్ని తిరస్కరించవచ్చుననీ కోర్టు తీర్పు నిచ్చింది. నికోల్ V. గోల్ట్స్.(Nichol V. Golts)

### 4. ప్రమాదకరమైన సరుకులు

సరుకులు ప్రమాదకరమైనవి అయినప్పుడు, కొనుగోలుదారుకు సరుకుల స్వభావం తెలియదని అమ్మకందారు గ్రహించినప్పుడు, ఆ సరుకుల ప్రమాదకర స్థితిని గురించి కొనుగోలుదారుకు అమ్మకందారు హెచ్చరించాలి. అట్లా హెచ్చరించకపోతే సరుకుల ప్రమాదకర స్వభావరీత్యా కొనుగోలుదారు గాయపడితే అందుకు అమ్మకందారు నష్టపరిహారాన్ని చెల్లించాలి.

**ఉదాహరణ**

A అనే వ్యక్తి C కి ప్రమాదకరమైన పొడిగల డబ్బాను అమ్మాడు. ఆ డబ్బాను అత్యంత జాగ్రత్తగా తెరవాలని, లేకపోతే ప్రమాదం సంభవిస్తుందని A కు తెలుసు. ఆ విషయం C కి తెలియదని కూడా A కు తెలుసు. అయితే అతను C ని ఏమాత్రం హెచ్చరించలేదు. C ఆ డబ్బాను తెరిచాడు. ఆ పొడివల్ల అతని కళ్లు దెబ్బతిన్నాయి. రానున్న ప్రమాదాన్ని C కి తెలియజెప్పనందుకు A బాధ్యుడవుతాడని కోర్టు తీర్పునిచ్చింది.

### 'కొనుగోలుదారు జాగ్రత్తపడాలి' అనే సిద్ధాంతం (Doctrine of Caveat Emptor)

ఈ సిద్ధాంతం ప్రకారం వస్తువులు కొనేటప్పుడు కొనుగోలుదారు జాగ్రత్తగా ఉండాలి. నిర్దిష్టమైన వస్తువులు కొనుగోలు కాంట్రాక్టులో వస్తువుల నాణ్యతకు, యోగ్యతకు సంబంధించి కొనుగోలుదారు సొంత బాధ్యతతో కొంటాడు. మోసంచేస్తే, ఆ విషయం వేరు. వస్తువులలో లోపాలున్నప్పుడు గాని ఉపయోగంలో పనికిరాకుండా పోవడానికిగాని, వస్తువుల నాణ్యతను నిర్ణయించడంలో కొనుగోలుదారు పొరపాటు పడినప్పుడు గాని కొనుగోలదారు అమ్మకందారుని బాధ్యునిగా చేయలేడు. వస్తువుల్ని కొనేటప్పుడు తన అవసరాలకు తగినట్లుగా ఆ వస్తువులు ఉన్నాయో లేదోనని కొనుగోలుదారే చూసుకోవాలి.

భారతీయ సరుకుల అమ్మకం చట్టం సెక్షన్ 16 ఈ సిద్ధాంతాన్ని కింది మాటల్లో వివరిస్తున్నది. " ఈ చట్టం అంశాలకు, అమలులో ఉన్న మరేఇతర న్యాయశాస్త్ర అంశాలకు లోబడి అమ్మకపు కాంట్రాక్టు కింద సప్లయ్ చేసిన వస్తువుల నాణ్యతకు ప్రత్యేక ప్రయోజనానికి తగినట్లుగాను ఉండే ప్రచ్ఛన్నమైన పూచీగాని, షరతుగాని ఏమీ లేదు"

ఒక వ్యక్తి వస్తువులను అమ్మినప్పుడు ఆ వస్తువులు ఏదైనా ప్రయోజనానికి తగినట్లుగా ఉంటాయని మాత్రమే అతను చెప్పగలడు. కాంట్రాక్టు మరోవిధంగా చేసుకొంటే తప్ప. కొనుగోలుదారు వస్తువుల్లో ఏదో లోపాలున్నాయని తిరస్కరించడానికి వీల్లేదు. ఆ లోపాల వల్ల వస్తువులకు విక్రయార్హతలు లేకపోయినా, లేదా ఆ లోపాలను అమ్మకందారు బుద్ధిపూర్వకంగా దాచిపెట్టినా కొనుగోలుదారు ఆ వస్తువుల్ని తిరస్కరించవచ్చు.

ఈ సాధారణ సూత్రానికి కొన్ని ముఖ్యమైన మినహాయింపులున్నాయి.

### 1. నాణ్యత లేదా యోగ్యత గురించిన ప్రచ్ఛన్నమైన షరతు

కొనుగోలుదారు తాను కొనే వస్తువులు ఫలానా ఉపయోగానికి అనువుగా ఉండాలని అమ్మకందారుకు తెలియబరిచినప్పుడు అమ్మకందారు నైపుణ్యం, విచక్షణా జ్ఞానంపై ఆధారపడినప్పుడు కొనుగోలుదారు కోరిన ఉపయోగానికి తగినట్లుగా వస్తువులుండాలనే ప్రచ్ఛన్నమైన షరతు ఉంది. వస్తువులను పేటెంట్ మార్కుద్వారా గాని, వ్యాపారనామంద్వారా గాని అమ్మినప్పుడు ఈ షరతు వర్తించదు.

### 2. వర్ణనద్వారా వస్తువుల అమ్మకం

వస్తువుల అమ్మకందారునుంచి వర్ణనద్వారా కొన్నప్పుడు వస్తువులు విక్రయార్హత నాణ్యతతో ఉండాలనే ప్రచ్ఛన్నమైన షరతు ఉంది.

BRAOU

3. **వర్తకపు ఆచారం**

వర్తకానికి సంబంధించి సముచితమైన ఆచారాన్ని గాని, సంప్రదాయాన్ని గాని నిరూపించడం ద్వారా కూడా ప్రత్యేక ప్రయోజనంకోసం వస్తువు నాణ్యత, యోగ్యత ఉండాలనే ప్రచ్ఛన్నమైన షరతును నెలకొల్పడం జరుగుతుంది.

4. **మోసంద్వారా సమ్మతి**

'కొనుగోలు దారే జాగ్రత్త పడాలి' అనే సూత్రం కొనుగోలుదారును మోసంచేసి అమ్మకందారు సమ్మతి పొందిన కాంట్రాక్టులకు వర్తించదు. అంటే అమ్మకందారు అసత్యవర్ణనకు లోబడి వస్తువులు కొని కొనుగోలుదారు నష్టాలు పొందినప్పుడు మోసంచేసిన అమ్మకందారుకు ఈ సూత్రం కింద రక్షణ లేదు.

**అవగాహన ప్రశ్న –2**

A తన టైపురైటర్‌ను అమ్మాలనుకుంటాడు. దాన్ని కొనాలనుకున్న B తో ఆ టైపురైటరు కొత్తది అని చెప్తాడు. B దానిని చూడ కుండానే కొంటానని అంగీకరిస్తాడు. టైపురైటర్‌ను B కు డెలివరీ చేసిన తరువాత అది పాతది, మరమ్మత్తు పొందినదని B గమనిస్తాడు. B ఆ కాంట్రాక్టును తిరస్కరించవచ్చా ?

....................................................................................................................................

....................................................................................................................................

....................................................................................................................................

....................................................................................................................................

## 6.10. సారాంశం

వస్తువుల అమ్మకాల కాంట్రాక్టులో అమ్మకందారు కొంతధరకు వస్తువులమీద యాజమాన్యాన్నీ బదిలీకిగాని బదిలీచేయడానికి అంగీకారాన్ని తెలపడానికిగాని కొనుగోలుదారుతో ఏర్పాటు చేసుకునే కాంట్రాక్టు.

వస్తువుల అమ్మకపు కాంట్రాక్టు అమ్మడానికిగాని లేదా అమ్మకపు ఒప్పందంగాని కావచ్చు.

అమ్మకపు కాంట్రాక్టులో అమ్మకందారు నుంచి కొనుగోలుదారుకు వస్తు యాజమాన్యం బదిలీ కావటమే అమ్మకం. వస్తువులమీద యాజమాన్యం కొన్ని షరతులకు లోబడి భవిష్యత్తులో కాంట్రాక్టు జరిగేటట్లయితే ఆ కాంట్రాక్టును అమ్మకం ఒప్పందం అంటారు.

అమ్మకపు కాంట్రాక్టులో అసలు విషయం వస్తువులు అని ఉండాలి. వస్తువులంటే అన్ని రకాల చరాస్తులు. వస్తువులు ఈ కింది రకాలుగా ఉండవచ్చు.

1. **ప్రస్తుత వస్తువులు :** ఒక వ్యక్తి ఆధీనంలో యాజమాన్యంలో ఉన్నటువంటి వస్తువులు.
2. **భవిష్యత్ వస్తువులు :** అమ్మకపు ఒప్పందకుదుర్చుకొన్న తర్వాత అమ్మకందారు తయారుచేసే ఉత్పత్తి చేసే లేదా సేకరించే వస్తువులు.
3. **సంభవించే వస్తువులు :** అమ్మకందారుచే ఈ వస్తువుల సేకరణ కొన్ని సందిగ్ధ పరిస్థితులపై ఆధారపడి వుంటుంది.

ధర :

అమ్మకపు కాంట్రాక్టులో ధర ధనరూపంలో చెప్పబడి ఉండాలి. ధర(1) కాంట్రాక్టు చేతనే నిర్ణీతం కావచ్చు లేదా(2) ఒప్పుకున్న విధంగా నిర్ణయించడానికి వదిలివేయవచ్చు. లేదా(3) పార్టీల మధ్య వ్యవహారాలసరళిని బట్టి నిర్ణీతం కావచ్చు. ఎప్పుడైతే పై విధంగా నిర్ణీతమైందో కొనుగోలుదారు సముచితమైన ధరను చెల్లించాలి.

## 6.11. అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. i) ప్రతిఫలాన్ని ద్రవ్యం విలువలో నిర్ణయించారు కాబట్టి ఈ కాంట్రాక్టు సరుకుల అమ్మకపు కాంట్రాక్టే.

   ii) సరుకుల యాజమాన్యం మారింది కాబట్టి అవి కాంట్రాక్టులే.

2. B కాంట్రాక్టును రెప్యూడియేట్ చేయవచ్చు.

## 6.12 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**A ఈ కింది వాటికి 15 పంక్తులలో సమాధానాలువ్రాయండి.**

1. 'ఆగంతుక సరుకులు' అంటే ఏమిటి?
2. B ఇచ్చిన స్క్రిప్టును 500 ప్రతులుగా అచ్చువేసి డెలివరీ చేయడానికి B కి A వాగ్దానం చేస్తాడు. అందునిమిత్తమై A పేపర్ను, ఇంకునూ సప్లయ్ చేస్తాడు. ఇది అమ్మకపు కాంట్రాక్టేనా?
3. X కు 10 ఆవులున్నాయి. అతను ఒకదాన్ని Y కి అమ్మడానికి వాగ్దానం చేస్తాడు. ఆ వాగ్దానం చేసినప్పుడు అది ఏ ఆవో Y కి చూపుతాడు. అమ్మకం సమయంలో ఆవును గుర్తించడం జరిగింది. ఇది నిర్దిష్టమైన అమ్మకపు కాంట్రాక్టేనా?
4. సరుకులను నిర్వచించండి.
5. సరుకుల్లో వివిధ రకాలను పేర్కొనండి.
6. 'కొనుగోలుదారే జాగ్రత్త పడాలి' అంటే ఏమిటి ?
7. 'భవిష్యత్తులో ఉత్పత్తి అయ్యే సరుకులు' అంటే ఏమిటి?
8. అమ్మకానికి, అమ్మకంకోసం ఒప్పందానికి మధ్యగల వ్యత్యాసాలను తెలియచేయండి.
9. 'ధర' ను నిర్వచించండి.

**B. ఈ కింది వాటికి 30 పంక్తులకు తగ్గకుండా జవాబు వ్రాయండి.**

10. సరుకుల అమ్మకపు కాంట్రాక్టులో ప్రచ్ఛన్నమైన షరతులను గురించి వివరించండి.
11. ప్రచ్ఛన్నమైన పూచీ ముఖ్యాంశాలను తెలియజేయండి.
12. నిర్దిష్టమైన, అనిర్దిష్టమైన వస్తువులంటే ఏమిటి?
13. ఏయే పరిస్థితుల్లో షరతు భంగాన్ని పూచీ భంగంగా పరిగణిస్తారు?

BRAOU

## 6.13 సిఫార్సు చేసిన పుస్తకాలు


| | | |
|---|---|---|
| 1. | Redmond, P.W.D., | Mercantile Law, Mac Donald & Evans Ltd., London, 1972. |
| 2. | Bahr, B.K, | A Hand Book of Industrial and Commercial Law, Academic Publishers, Calcutta, 1972. |
| 3. | Maheswari, | Mercantile Law, National, Delhi, 1977. |


## 6.14. పదకోశం

1. **వస్తువుల అమ్మకాల కాంట్రాక్టు :** దీనిద్వారా అమ్మకందారు వస్తువుల మీద యాజమాన్యాన్ని కొంత ధరకు బదిలీగాని లేదా బదిలీ చేయడానికి ఒప్పందాన్ని కొనుగోలు దారుతో కుదుర్చుకొంటాడు.
2. **కొనుగోలుదారు :** వస్తువులను కొనే లేదా కొనటానికి అంగీకరించే వ్యక్తి.
3. **అమ్మకందారు :** వస్తువులను అమ్మే లేదా అమ్మడానికి అంగీకరించిన వ్యక్తి.
4. **వస్తువులు :** అన్ని రకాలయిన చరాస్తులు కాని య్యాక్షనబుల్‌క్లైములు దీని కిందికి రావు.
5. **ధర :** వస్తువుల అమ్మకానికి ధన రూపేణా ఇచ్చేప్రతిఫలం.
6. **కవీట్ ఎంప్టార్ :** కొనుగోలుదారు వస్తువులను కొనేటపుడు జాగ్రత్త వహించవలసిన బాధ్యత అతనిదే.

BRAOU

# భాగం – 7 : యాజమాన్యం బదిలీ

## విషయక్రమం


7.0 ఉద్దేశాలు

7.1 పరిచయం

7.2 యాజమాన్యం బదిలీ

7.2.1 నిర్దిష్టమైన లేదా నిర్ణయింప బడిన వస్తువుల యాజమాన్యం బదిలీ

7.2.2 నిర్ణయింపబడని వస్తువుల యాజమాన్యం బదిలీ

7.3 వస్తువుల విభజన

7.4 సొంతదారులు కాని వారిచే అమ్మకం

7.5 సారాంశం

7.6 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

7.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

7.8 సిఫారసు చేసిన పుస్తకాలు

7.9 పదకోశం


## 7.0 ఉద్దేశం

వస్తువులు యాజమాన్యాన్నిబదిలీ చేయటానికి సంబందించిన అన్ని శాసనాత్మకవిషయాలను మీకు పరిచయంచేయడమే ఈభాగం ఉద్దేశం

ఈ భాగం పూర్తి అయిన తర్వాత మీరు :

- యాజమాన్యం బదిలీ అంటే ఏమిటో తెలుసుకోగలరు.
- వస్తువుల విభజన పద్దతులను వివరించగలరు.
- సొంతదారుగాని వారిచే అమ్మకం విషయంలో పాటించే వివిధ, నియమాలను గమనించగలరు.

## 7.1 పరిచయం

వస్తువు అమ్మకందారు అమ్మకపు కాంట్రాక్టును అమలుపరిచేటపుడు మూడు దశలలో అమ్మకం జరుగుతుంది. అవి:

i) వస్తువుల యాజమాన్యం బదిలీ

ii) వస్తువుల స్వాధీనం బదిలీ

ii) ఆపద బదిలీ

అమ్మకందారు నుంచి వస్తువుల యాజమాన్యం కొనుగోలు దారుకు బదిలీచేసే సరి అయిన సమయాన్ని తెలుసుకోవటం చాలా ముఖ్యం ఎందుకంటే యాజమాన్యం బదిలీ వస్తువుల బదిలీ అవుతుంది. కనుక యాజమాన్యం బదిలీ, వస్తువుల విభజనకు సంబంధించిన అన్ని విషయాలు ఈ భాగంలో చర్చిండమైనది.

BRAOU

## 7.2 యాజమాన్యం బదిలీ

సరుకుల అమ్మకపు కాంట్రాక్టులో అమ్మకందారునుంచి కొనుగోలుదారుకు యాజమాన్యం బదిలీ ఇమిడి ఉంది. సరుకుల్లో యాజమాన్యం లేదా స్వామ్యం అనేది వాస్తవంగా అమ్మకపు కాంట్రాక్టులో అత్యంత ప్రధానమైంది. అమ్మకందారు నుంచి కొనుగోలుదారుకు ఎప్పుడు ఆస్తి యాజమాన్యం బదిలీ అవుతుందో నిర్ణయించే సూత్రాలు సరుకుల అమ్మకం చట్టం సెక్షన్లు 18 నుంచి 25 వరకు తెలియజేస్తాయి.

అమ్మకందారు నుంచి కొనుగోలుదారుకు సరుకుల్లో స్వామ్యం ఎప్పుడు నిర్దిష్టంగా బదిలీ అవుతుందో ఆ కాలానికి సంబంధించిన నిబంధనల్ని కింద పేర్కొన్న కారణాలవల్ల అవగాహన చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

1. యాజమాన్యంతోపాటు నష్ట భయం ప్రాథమికంగా బదిలీ అవుతుంది. వస్తువులు చెడిపోయినప్పుడు గాని, నశించినప్పుడుగాని వాటి యజమాని ఆ నష్టాన్ని భరించాలి. ఎందుకంటే సాధారణ సూత్రం యాజమాన్యంతోపాటు నష్టభయం (risk) ఉంటుంది. ఎవరు యజమాని అయితే వారే నష్టాన్ని భరించాలి. సొమ్ము చెల్లించడం, వస్తువులు స్వాధీనంలో ఉండటం అనేది ముఖ్యంకాదు.

**ఉదాహరణలు**

i) A, B నుంచి సరుకుల్ని కొంటాడు. సరుకులు B గోదాంలో ఉంటాయి. A కి సరుకుల్ని డెలివరీ చేసే ముందు B యొక్క గోదాంలో అగ్ని ప్రమాదం జరుగుతుంది. సరుకులన్నీ నశించిపోతాయి వాటికి సొమ్ము A చెల్లించకపోతే, తప్పకుండా B కి చెల్లించాలి.

ii) B యొక్క కారును రూ. 10,000/-లకు కొనటానికి A ఒప్పుకొంటాడు. B నుంచి A కి యాజమాన్యం 15-1-1990 న మారాలి. 10-1-1990 న అడ్వాన్సుగా సొమ్ము చెల్లించడమైంది. 11-1-1990 న ఒక యాక్సిడెంట్‌లో కారు దెబ్బతింది. B ఆ నష్టాన్ని భరించాల్సి ఉంది.

భిన్నమైన కాంట్రాక్టుగాని, వర్తకపు సాంప్రదాయంగాని లేనప్పుడు పైన పేర్కొన్న నిబంధన వర్తిస్తుంది. ఉదాహరణకు, జంతువుల బొచ్చు వ్యాపారంలో ఆమోదం మీద వస్తువులు ఉన్నప్పటికీ అవి ఉద్దేశించిన కొనుగోలుదారు రిస్క్‌లోనే ఉంటాయి.

2. బయటివారి మీద చర్య. మూడో పార్టీవల్ల వస్తువులు చెడిపోతే, అతని మీద యజమాని మాత్రమే చర్య తీసుకోగలడు.

3. అమ్మకందారు లేదా కొనుగోలుదారు దివాలా తీయడం, అమ్మకందారు గానీ, కొనుగోలుదారు గానీ దివాలా తీసినప్పుడుఆఫీషియల్ రిసీవర్ గాని, అసైనీ గాని వస్తువులను తీసుకోవచ్చునా, లేదా అనేది నిర్ణయించడానికి వస్తువుల స్వామ్యం కొనుగోలుదారు దగ్గరున్నదా, అమ్మకందారు దగ్గరున్నదా అనేది ముఖ్యం. అమ్మకమూ, అమ్మకం కోసం అగ్రిమెంట్‌కూ మధ్య గల వ్యత్యాసాన్ని చర్చించేటప్పుడు ఈ విషయాన్ని ఇదివరకే విపులంగా వివరించడం జరిగింది.

యాజమాన్యం బదిలీకి సంబంధించి కింద పేర్కొన్ననిబంధనలు వర్తిస్తాయి.

వస్తువుల అమ్మకపు కాంట్రాక్టులో వస్తువుల్లోని యాజమాన్యం గాని, స్వామ్యంగాని అమ్మకందారు నుంచి కొనుగోలుదారుకు పార్టీల ఉద్దేశం ప్రకారం బదిలీ అవుతుంది. స్వామ్యం బదిలీకి సంబంధించి పార్టీలు ఎట్లాంటి ఏర్పాటునైనా స్వేచ్ఛగా చేసుకోవచ్చు. పార్టీల ఉద్దేశం తెలియనప్పుడే సరుకుల అమ్మకం చట్టం సెక్షన్లు 18 నుంచి 25 వరకు పేర్కొన్న అంశాలు వర్తిస్తాయి.

BRAOU

## 7.2.1 నిర్దిష్టమైన లేదా నిశ్చితమైన సరుకుల బదిలీ

నిర్దిష్టమైన వస్తువుల అమ్మకం జరిగినప్పుడు పార్టీలు వ్యక్తంచేసిన అభీష్టాన్ని అనురించి వస్తువుల స్వామ్యం కొనుగోలుదారుకు బదిలీ అవుతుంది. పార్టీల అభీష్టాన్ని తెలుసుకోవడానికి కాంట్రాక్టు షరతులు, వారి ప్రవర్తన, ఇతర సంబంధిత విషయాల ఆధారంగా తీసుకోవాలి. (సె. 19). పార్టీల అభీష్టాన్ని నిర్ణయించడానికి కింద పేర్కొన్న నిబంధనలు ఉపకరిస్తాయి.

### 1. సరుకులు డెలివరీ చేసేటందుకు అనువైన స్థితిలో ఉన్నప్పుడు

1. నిర్దిష్టమైన సరుకుల బేషరతు అమ్మకపు కాంట్రాక్టులో సరుకులుడెలివరీకి సిద్ధంగా ఉన్నప్పుడు, అమ్మకపు కాంట్రాక్టు చేసుకోగానే సరుకులస్వామ్యం కొనుగోలుదారుకు బదిలీ అవుతుంది. ఇరువురి పార్టీల అభీష్టానికి వ్యతిరేకంగా వ్యవహారాలు ఉండరాదు. అమ్మకపు సొమ్ము వెంటనే చెల్లించినా, చెల్లించకపోయినా, డెలివరీ వెంటనే జరిగినా, జరక్కపోయినా స్వామ్యపు బదిలీకి అభ్యంతరమేమీ ఉండదు. (సె. 20)

డెలివరీ చేయడానికి అనువైన స్థితి (Deliverable state) అంటే కాంట్రాక్టులో ఆదేశించి ఉన్న ప్రకారం వాటిని డెలివరీ తీసుకొనే బాధ్యత కొనుగోలుదారు మీద ఉంచే స్థితిలో వస్తువులు ఉండటం (సె. 2 (2).

i) A గుర్రం కోసం రూ. 1,000/-లు చెల్లిస్తానని B చెబుతాడు. నిర్ణీత మైన రోజున B కి ఆ గుర్రాన్ని డెలివరీ చేయాలి. మరో నిర్ణీతమైన తేదీన దాని సొమ్మును చెల్లించాలి. ఆ ప్రతిపాదనను A ఒప్పుకొంటాడు. ప్రతిపాదనకు స్వీకృతి లభించగానే ఆ గుర్రం B ఆస్తి అవుతుంది.

ii) జనవరి 4 వ తేదీన తన భూమి మీదున్న గడ్డికుప్పను A, B కి అమ్మాడు. ఒప్పందం షరతుల ప్రకారం సొమ్ము నెల తర్వాత చెల్లించాలి. మే వరకూ గడ్డి కుప్ప A భూమిపైన ఉండాలి. సొమ్ము చెల్లించే వరకూ గడ్డిని కదిలించరాదు. సొమ్ము చెల్లించకముందే అగ్ని ప్రమాదానికి గురై గడ్డి కుప్ప ధ్వంసమై పోయింది. ఆ నష్టానికి కొనుగోలుదారైన B బాధ్యుడని కోర్టు తీర్పు చెప్పింది. ఎందువల్లనంటే కాంట్రాక్టులో ప్రవేశించిన రోజునే గడ్డికుప్ప స్వామ్యం B కి బదిలీ అయింది. (క్లార్క్ Vs. ఆర్మీ నావీ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్.

iii) A అనే వ్యక్తి తన యంత్రాన్ని నిర్ణీతమైన ధరకు B కి అమ్ముతానన్నాడు. దాన్ని కొనడానికి B ఒప్పుకున్నాడు. అయితే ఒక షరతు పెట్టాడు. అది పనిచేసే విధంగా A రిపేరు చేయించాలి. B దాన్ని రిపేరు చేయించి, ఆ ఖర్చును యంత్రం ఖరీదు నుంచి తగ్గించుకోమని A చెప్పాడు. దాన్ని రిపేరు చేస్తూండగా మెకానిక్ తప్పు ఏమీ లేకుండానే అది పూర్తిగా నాశనమైంది. అమ్మకపు కాంట్రాక్టు షరతులో కూడుకున్నదనీ, యంత్రపు యాజమాన్యం B కి బదిలీ కాలేదనీ, అందుచేత ఆ నష్టాన్ని A భరించాలనీ కోర్టు తీర్పు చెప్పింది. అప్పెల్‌బి Vs. మేయర్స్. (Appeleby V. Myers).

B R A O U

### 2. అమ్మకందారు కొంత చేయాల్సి ఉన్నప్పుడు

నిర్దిష్టంగా ఉన్న సరుకులే అయినా, వాటిని డెలివరీ స్థితిలో పెట్టేందుకు, అమ్మకందారు ఆ సరుకుల విషయంలో ఇంకా చేయాల్సింది ఏమైనా ఉంటే, ఆ పనిచేసి, కొనుగోలుదారుకు నోటీసు ఇచ్చేవరకు ఆ సరుకుల్లోని స్వామ్యం కొనుగోలుదారుకు బదిలీ కాదు. (సె.-21) .

**ఉదాహరణలు**

1) సింధూర వృక్షాల కలపను Y నుంచి X కొనడానికి ఒప్పందంచేసుకొన్నాడు. కొన్ని చెట్లను ఎంపికచేసి గుర్తు పెట్టాడు. X వ్యాపార ఆచార ప్రకారం చెట్లనుంచి తిరస్కృత భాగాలను Y తొలగించాల్సి ఉంది. ఇది చేసేటందు Y దివాలాతీశాడు. సరుకులు డెలివరీ స్థితిలో ఉన్నప్పుడే స్వామ్యం బదిలీ అవుతుంది. కాబట్టి X తాను ఎంపిక చేసిన భాగాల కలపను తీసుకోలేక పోయాడని కోర్టు తీర్పు ఇచ్చింది. (అక్రమాన్ Vs. మోర్రి Acraman V. Morriee) .

### 3. సరుకుల్ని తూయవలసి వచ్చినప్పుడు

డెలివరీ స్థితిలో ఉన్న నిర్దిష్టమైన సరుకుల అమ్మకపు కాంట్రాక్టులో వాటి ధర, మొత్తం అమ్మకపు సొమ్ము నిర్ణయించేందుకు అమ్మకందారు వాటిని తూయడం, కొలవడం, పరీక్షించడం మొదలైన పనులు చేయాల్సి ఉన్నప్పుడు, ఆయా పనులుచేసి, అట్లా చేసినట్లుగా కొనుగోలుదారుకు నోటీసు ఇవ్వనంత వరకు ఆ సరుకుల్లోని స్వామ్యం కొనుగోలుదారుకు బదిలీ కాదు. (సె. 22).

ధరను నిశ్చయించడానికి సరుకులకు చేయాల్సింది ఏమీ లేనప్పుడు, కొనుగోలుదారు వాటిని తూయక పోయినప్పటికీ హక్కు మూలం కొనుగోలుదారుకు బదిలీ అవుతుంది.

### 4. ఆమోదం మీద సరుకుల అమ్మకం

సరుకులను కొనుగోలుదారుకు 'ఆమోదం' మీదగాని 'అమ్మకం లేదా వాపసు' ప్రాతిపదిక మీదగాని డెలివరీ చేసినప్పుడు ఆసరుకుల్లోని స్వామ్యం అమ్మకందారునుంచి కొనుగోలుదారుకు కింద పేర్కొన్న షరతుల్లో ఏదైనా ఒకటి పూరించినప్పుడు బదిలీ అవుతుంది.

ఎ) సరుకుల్ని కొనుగోలుదారు అంగీకరించినప్పుడు

బి) కొనుగోలుదారు తన ఆమోదాన్ని తెలియజేసే మరే చర్య అయినా తీసుకొన్నప్పుడు, ఉదా : సరుకుల్ని తాకట్టు పెట్టినప్పుడు లేదా అమ్మి వేసినప్పుడు.

సి) కొనుగోలుదారు ఆమోదాన్ని తెలియజేయకుండా, సరుకుల్ని తిప్పి పంపకుండా, నోటీసు ఇవ్వకుండా, కాలవ్యవధి నిర్ణయమై ఉన్నచోట, ఆ కాలవ్యవధి అయిపోగానే లేదా యుక్తమైన కాలవ్యవధి కాగానే సరుకుల్ని ఉంచుకొన్నప్పుడు. (సె. 24).

**ఉదాహరణలు**

i) A అనే వ్యక్తి B కి ఆమోదం లేదా వాపసు ప్రాతిపదికమీద ఒక గ్యాస్ మీటరును మార్చి 1970లో పంపించాడు. B ఆగ్యాస్ మీటరును పరీక్షించుకొని డిసెంబరు 1970లో వాపసుచేశాడు. ఆమీటరును సముచితమైన కాలంలో వాపసుచేయలేదు. అందువల్ల దానిని A మళ్లీ స్వీకరించనక్కర్లేదు. దాని సొమ్ముకోసం B మీద దావా తీసుకురావచ్చు.

ii) కొన్ని బంగారు నగలను అమ్మకం లేదా వాపసు ప్రాతిపదికమీద A, B కి పంపించాడు. B ఆ నగలను C కి తాకట్టు పెట్టాడు. ఆ నగలసొమ్మును B నుంచి A రాబట్టుకోవచ్చు. కిర్‌ఖాన్ V. అటెన్‌బరో. (Kirkhan V. Attonborough)

iii) G అనే వ్యక్తి కొన్ని వజ్రాలను W కి అమ్మకం లేదా వాపసు ప్రాతిపదికపై అమ్మాడు. ఆ వజ్రాలను W,X కు, X,Y కి అమ్మకం లేదా వాపసు ప్రతిపదికపై అమ్మడం జరిగింది. Y దగ్గర ఉన్నప్పుడు వజ్రాలు పోయాయి. G కి సొమ్ము చెల్లించాల్సిన బాధ్యత W కి ఉందని, W ఆ వజ్రాలను మళ్లీ అమ్మడంవల్ల వాపసుచేసే హక్కును కోల్పోయాడని కోర్టు తీర్పునిచ్చింది. జెన్ V. వింకెల్ (Genn V. Winkell)

'అమ్మకం లేదా వాపసు' ప్రాతిపదికమీద అమ్మకపు కాంట్రాక్టుకు, 'నగదుకోసం అమ్మకం లేదా వాపసు' అనే కాంట్రాక్టుకు వ్యత్యాసముంది. సొమ్ము చెల్లించగానే సరుకుల్లో స్వామ్యం బదిలీ అవుతుంది. ఉదాహరణకు,

A, అనే వ్యక్తి ఒకనెక్లెస్‌ను B కి అమ్మకం లేదా వాపసు పద్ధతిమీద పంపుతాడు. B నిర్ణీతమైన తేదీన డబ్బు చెల్లించినప్పుడే స్వామ్యం బదిలీ అవుతుందని ఒప్పుకోవడం జరిగింది. ఆతేదికిముందే C దగ్గర B తాకట్టు పెట్టాడు. ఆనెక్లెస్‌ను C నుంచి రాబట్టుకోవడానికి A దావావేసినప్పుడు C కి ఆనెక్లెసు తాకట్టు పెట్టినప్పుడు, దానిస్వామ్యం B కి బదిలీ కాలేదని, కాబట్టి A రాబట్టుకోవచ్చునని కోర్టు తీర్పునిచ్చింది. (ఎడ్వర్డు Vs. వర్గాన్ (Edward V. Varghan)

BRAOU

### 7.2.2 నిర్ణయింపబడని వస్తువుల యాజమాన్యం బదిలీ

అనిర్దిష్టమైన సరుకుల విషయంలో ఆసరుకులు నిర్దిష్టమయ్యేంత వరకు అమ్మకం దారునుంచి కొనుగోలుదారుకు స్వామ్యం బదిలీకాదు. అనిర్దిష్టమైన లేదా భవిష్యత్తులో ఉత్పత్తి అయ్యే సరుకులను వాటివర్ణన ద్వారా అమ్మినప్పుడు ఆవర్ణనకుసరిపోయే వస్తువులను డెలివరీ చేసే స్థితిలో కొనుగోలుదారు సమ్మతితో అమ్మకందారుగానీ, అమ్మకందారు సమ్మతితో కొనుగోలుదారుగానీ బేషరతుగా కాంట్రాక్టుకు అనుగుణంగా వినియోగపరిస్తే, ఆ సరుకుల్లోని స్వామ్యం ఆవెంటనే కొనుగోలుదారుకు బదిలీ అవుతుంది. (లూన్‌కరన్ Vs. జాన్ & కో)

---

### అవగాహన ప్రశ్న – 1

---

C తన గుర్రాన్ని ఒక వారం రోజుల పాటు ట్రయిల్ చూడ్డానికై B కి ఇస్తాడు. ట్రయిల్ పూర్తయిన తర్వాత ఆ గుర్రం నచ్చితే దాన్ని రూ. 1000/–లకు కొంటానని చెప్తాడు. కానీ ఆ గుర్రం మూడో రోజునే మరణిస్తుంది. గుర్రం ధరను చెల్లించాల్సిన బాధ్యత B పైన ఉందా?

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

---

### 7.3 వస్తువుల విభజన

---

i) కొనుగోలుదారు సమ్మతితో అమ్మకందారుగాని

ii) అమ్మకందారు సమ్మతితో కొనుగోలుదారు గాని చేయవచ్చు.

సాధారణంగా సరుకులు అమ్మకందారు స్వాధీనంలో ఉంటాయి. కాబట్టి అతను సరుకుల్ని కేటాయిస్తాడు. అయితే కొనుగోలుదారు, అమ్మకందారు సరుకులకు గోదాం కర్తగా గాని, గోడౌన్ కీపర్‌గా గాని వ్యవహరిస్తే, అమ్మకందారు సమ్మతితో అతను సరుకుల్ని కేటాయించవచ్చు.

కింద పేర్కొన్న మార్గాలలో దేనిద్వారానైనా సరుకుల్ని కేటాయించవచ్చు.

1. ఇతర సరుకుల్నించి కాంట్రాక్టు చేసుకొన్న సరుకుల్ని వేరుచేయడం. ఉదాహరణకు,

A కి గోదాంలో 100 డబ్బాల నూనె ఉంది. వాటిల్లో 10 డబ్బాలను B కి అమ్మడానికి ఒప్పుకొంటాడు. వాటిల్లో కొనుగోలుదారుకుగాను 10 డబ్బాలు వేరుగా తీసిపెట్టి, ఆ విషయం కొనుగోలుదారుకు తెలియజేస్తే సరుకుల్ని కేటాయించినట్టు చెప్పడం జరుగుతుంది.

2. కాంట్రాక్టు చేసుకొన్న మొత్తం సరుకుల్ని తగిన పెట్టెలలో ఉంచడం. ఉదాహరణకు,

A. 10 టన్నుల పంచదారను B కి అమ్మడానికి అంగీకరించాడు. అమ్మకందారు తగిన సంచుల్లో అవసరమైన పంచదారను నింపి, కొనుగోలుదారుకు తెలియజేసినప్పుడు కేటాయించడం జరుగుతుంది.

3. సరుకులను రవాణా చేసేవారికి గాని, బెయిలీకిగాని కొనుగోలుదారుకు అప్పగించటానికి స్వాధీనపరిచి తనకోసం ఏ హక్కును అమ్మకందారు ఉంచుకోనప్పుడు, అమ్మకందారు తన సరుకుల మీద కొన్ని షరతులను సంతృప్తిపరిచే వరకు హక్కులను వదలు కోవడానికి ఇష్టపడేటట్లు చర్యలద్వారా కనబరిస్తే వినియోగించే హక్కును అమ్మకందారు ఉంచుకొన్నట్టు తెలియవస్తుంది.

BRAOU

## 7.4 యాజమానులు కానివారు సరుకులు అమ్మడం (Sale by Non-Owners)

### సాధారణ సూత్రం

సరుకుల యాజమానిమాత్రమే ఆ సరుకుల్ని అమ్మగలడు అనేది సాధారణమైన సూత్రం తనకున్న హక్కుకంటే ఎక్కువ హక్కును ఎవరూ సంక్రమింపజేయరు. ఒక వ్యక్తి తనకు చెందని వస్తువులను మరొకరికి బదిలీ చేస్తే, బదిలీ పొందిన వ్యక్తి హక్కు మూలాన్ని పొందలేడు. ఈ సూత్రాన్ని లాటిన్‌లో ఇట్లా తెలియజేయడం జరిగింది. "Nemo quod qui non habet". దీని అర్థమేమిటంటే తనకు లేనిదాన్ని ఎవరూ ఇవ్వలేరు.

సాధారణంగా తనకు లేని మంచి హక్కు మూలాన్ని అమ్మకందారు, కొనుగోలుదారుకు అందివ్వలేడు. "తనకు లేనిదాన్ని ఎవ్వరూ ఇవ్వజాలరు." మరో విధంగా చెప్పాలంటే అమ్మకందారుకున్న హక్కుమూలం కంటె కొనుగోలుదారు మంచి హక్కు మూలాన్ని ఆర్జించలేడు.

ఒక దొంగనుంచి వస్తువుల్ని కొన్న కొనుగోలుదారు అసలు యజమానికంటె ఏమాత్రం హక్కు మూలాన్ని పొందలేడు. కొనుగోలుదారు డబ్బులిచ్చి చిత్తశుద్ధితో వస్తువులను కొన్నప్పటికి పరిస్థితి అంతే, వస్తువుల అసలు యజమాని ఆ కొనుగోలుదారు నుంచి సొమ్మును ఏమీ వాపసు చేయకుండానే వస్తువులను రాబట్టుకోవచ్చు. (కండీV లిండ్సె) .

అందుచేత వస్తువుల యజమాని దగ్గరనుంచి గాని, అమ్మకందారునుంచే సముచితమైన అధికారం పొందిన వారి నుంచి గాని వస్తువుల్ని కొంటే తప్ప కొనుగోలుదారు సక్రమమైన హక్కు మూలాన్ని పొందలేడు. కొనుగోలుదారు సద్భావంతో సొమ్ము చెల్లించి వస్తువుల్ని కొన్నప్పటికీ అమ్మకందారు హక్కుమూలం లోపభూయిష్టమైతే కొనుగోలుదారు హక్కు మూలం కూడా లోపభూయిష్టం అవుతుంది.

పై సాధారణ సూత్రానికి కింది మినహాయింపులున్నాయి. ఈ సందర్భాలలో యజమానులు కాని వారు సద్భావంతో సొమ్ము చెల్లించిన కొనుగోలుదారుకు మంచి హక్కు మూలాన్ని సంక్రమింపచేయగలరు.

### 1. ఎస్టోపెల్ (Estoppel)

కొన్నిసందర్భాలలో అసలు యజమాని తన ప్రవర్తనవల్ల అమ్మినవారి అధికారాన్ని కాదనలేకపోవచ్చు ఉదాహరణకు, X కొన్నివస్తువులకు యజమాని అనుకోండి. ఆ వస్తువులు Z కుసంబంధించినవేనని Y నమ్మేట్టు X వ్యవహరిస్తాడు. దానిమీదట Z నుంచి Y వస్తువులు కొంటాడు. ఈ పరిస్థితుల్లో తన యాజమాన్యాన్ని నిరూపించుకోవడానికి X కు కోర్టు అనుమతి ఇవ్వదు.Z యజమాని కాకపోయినప్పటికీ అతని నుంచి కొన్న వస్తువులకు మంచి హక్కు మూలాన్ని Y పొందుతాడు.

#### ఉదాహరణ

P కి కొన్నియంత్రాలున్నాయి. వాటిని Q స్వాధీనంలో ఉంచాడు. R అనే వక్తి Q మీద డిక్రీ తీసికొని, డిక్రీ అమలులో ఆ యంత్రాలను తన స్వాధీనంలోకి తీసుకొన్నాడు. ఆ వస్తువులను క్లెయిమ్ చేయడానికి P కొన్ని నెలలుగా ఏమీ చర్యలు తీసుకోలేదు. R లాయరుతో డిక్రీ అమలు గురించి P మాట్లాడతాడుగాని ఆ యంత్రాలపై తనకు హక్కులున్న సంగతులు చెప్పలేదు. R యంత్రాలను అమ్మివేశాడు. ఆ యంత్రాలు Q కు సంబంధించినవి కావని P చెప్పడానికివేల్లేక పోయింది పికార్డ్ V. వీ సీర్స్. (Prcard V Sears)

#### వర్తకపు ఏజెంటు ద్వారా అమ్మకం

అసలు యజామాని సమ్మతి పొంది వస్తువులు తన స్వాధీనంలో ఉంచుకొని, లేదా హక్కు మూల పత్రాన్ని తన దగ్గరున్న వ్యాపారపు ఏజెంట్ వస్తువుల్ని అమ్మినప్పుడు,కొనుగోలుదారు సద్భావంతో వ్యవహరిస్తే అతను మంచి హక్కు మూలాన్ని పొందుతాడు. (సె. 27) ఈ మినహాయింపుకుగల ముఖ్యాంశాలు :

BRAOU

i) వస్తువులు వ్యాపారపు ఏజంట్ అమ్మి ఉండాలి. మామూలు ఏజెంట్ అమ్మి ఉండరాద.

ii) అసలు యజమాని అనుమతితో వ్యాపారపు ఏజంట్ ఆ వస్తువుల్ని తన స్వాధీనంలో ఉంచుకోవాలి. లేదా వాటికి సంబంధించిన హక్కు పత్రాల్ని తన దగ్గరపెట్టుకోవాలి.

iii) వస్తువుల్ని అమ్మే వ్యాపారపు ఏజెంట్ మామూలు వ్యాపార సరళిలోనే వస్తువుల్ని అమ్మాలి.

iv) కొనుగోలుదార్లు సదుద్దేశంతో కొనాలి. అమ్మేవానికి హక్కులేదన్న సంగతి కొనుగోలుదారుకు తెలిసి ఉండరాదు.

**ఉదాహరణలు**

i) A అనే వ్యక్తి తనకారును అమ్మడానికి తన ఏజంట్ అయిన B కి అప్పగించాడు. ఆ కారును రూ. 10,000/-లకు తక్కువగాకుండ అమ్మాలని అతను B కి సూచనలిచ్చాడు. ఆ కారును రూ. 8,000/-లకే C కి అమ్మి ఆడబ్బుతో పరారవుతాడు. C నుంచి A ఆకారును తిరిగి రాబట్టుకోలేడు. ఎందుకంటే సక్రమమైన హక్కుమూలాన్ని వ్యాపారపు ఏజంట్ C కి బదిలీ చేయడం జరిగింది.

**3. సహ – యజమాని ద్వారా అమ్మడం**

కింద పేర్కొన్న షరతులన్నింటినీ సంతృప్తిపరిస్తే సహ యజమాని నుంచి కొన్న వస్తువులకు కొనుగోలుదారు సక్రమమైన హక్కు మూలాన్ని పొందడం జరుగుతుంది.

i) ఇతరత్రా యజమానుల సమ్మతితో వస్తువులను సహయజమాని పూర్తిగా తన స్వాధీనంలో ఉంచుకోవాలి.

ii కొనుగోలుదారు వస్తువులకు సొమ్ము చెల్లించి, సద్భావంతో కొని ఉండాలి.

iii) అమ్మకందారు అమ్మే అధికారంనుంచి అనుమానం కలిగించే నోటీసుగాని, అనుమానం గాని వస్తువులు అమ్మేటప్పుడు కొనుగోలుదారుకు ఉండరాదు. (సె. 28)

**ఉదాహరణలు**

A,B అనేవారు ఒక లాంతరు ప్రొజెక్టర్‌కు యజమానులు. అందులో చాలా స్లైడులు కూడా ఉన్నాయి. వాళ్లు ఒకరి వెంట మరొకరు ప్రొజెక్టరును ఉపయోగిస్తారు. ఆ ప్రొజెక్టర్ A దగ్గర ఉన్నప్పుడు B సమ్మతితో అతను తప్పుగా C కి అమ్మాడు. C సద్భావంతో డబ్బు చెల్లించి కొన్నాడు. C కి మంచి హక్కు మూలం లభిస్తుంది

BRAOU

**4. చెల్లగూడని అగ్రిమెంట్ కింద వస్తువుల అమ్మకాన్ని పొందటం (Sale of goods obtained under a voidable agreement)**

చెల్లగూడని అగ్రిమెంట్ ద్వారా వస్తువుల్ని స్వాధీనపరుచుకున్న వ్యక్తి కొనుగోలుదారు సదుద్దేశంతో వ్యవహరించి ఉండి అమ్మకందారుకు గల హక్కు లోపభూయిష్టమైందని నోటీసు లేనప్పుడు, చెల్లగూడని ఆ కాంట్రాక్టు తోసివేసేలోగా అమ్మకం జరిగి ఉన్నట్లయితే, కొనుగోలుదారుకు సక్రమమైన హక్కు బదిలీ చేయగలడు.(సెక్షన్ 29)

**ఉదాహరణ**

Y నుంచి X ఒక ఉంగరాన్ని బలప్రయోగంద్వారా తక్కువ ధరకు కొని, Z కు అమ్ముతాడు. X కు గల లోపభూయిష్టమైన హక్కు మూలం గురించి Z కు తెలియదు. అతను అమాయకుడైన కొనుగోలుదారు. Z కు మంచిహక్కు మూలముంది. X తో గల అగ్రిమెంట్ తదుపరి రద్దు అయినప్పటికీ Y ఆ ఉంగరాన్ని రాబట్టుకోలేడు.

వస్తువులు చెల్లగూడని అగ్రిమెంట్ కింద పొందినప్పుడే పై సెక్షన్ వర్తిస్తుంది. గానీ వస్తువులు చెల్లని, న్యాయ విరుద్ధమైన అగ్రిమెంట్ కింద పొందినప్పుడు వర్తించదు. అసలు అగ్రిమెంట్‌కు న్యాయాత్మక ఫలితం లేకపోతే (మొదట్నుంచీ చెల్లనిదైతే) వస్తువుల హక్కు మూలం అసలు యజమానికే చెంది ఉంటుంది. ఇతరుల కెవ్వరికీ బదిలీ చేయడానికి వీల్లేదు.

**ఉదాహరణ**

కండే V. లిండోస్ కేసులో వస్తువులు చెల్లని అగ్రిమెంట్ ద్వారా పొందడం జరిగింది. డబ్బులిచ్చి అమాయకంగా వస్తువుల్ని కొన్నప్పటికీ, అమ్మకందారుకు హక్కు మూలం లోపభూయిష్టమని తెలియనప్పటికీ, హక్కు మూలం కొనుగోలుదారుకు బదిలీ కాదని కోర్టు తీర్పు నిచ్చింది.

**5. అమ్మకమైపోయిన వస్తువులు స్వాధీనంలో ఉన్న అమ్మకందారు తిరిగి విక్రయించినప్పుడు**

ఒకసారి అమ్మకమై పోయిన వస్తువులు ఇంకా అమ్మకందారు స్వాధీనంలోనే ఉన్నప్పుడు లేదా వాటికి సంబంధించిన హక్కు పత్రాలు అతని వద్దనే ఉన్నప్పుడు మళ్లీ అమ్మితే ఆ కొనుగోలుదారుకు ఆ వస్తువులపై సక్రమమైన హక్కు మూలం సంక్రమిస్తుంది. అయితే అతను i) సదుద్దేశంతో వ్యవహరించి ఉండాలి. ii) అంతకుముందు అమ్మిన సమాచారం తెలిసి ఉండరాదు. iii) వస్తువులు గానీ, వాటికి సంబంధించిన హక్కు పత్రాలు గానీ అతడి స్వాధీనంలో ఉండాలి సె. 30 (1). ఉదాహరణకు,

B అనే ఫర్నిచర్ తయారు చేసే వాని దగ్గర్నుంచి A ఒక బీరువాను రూ. 300/-లకు కొని, సొమ్మును చెల్లించాడు. పక్షం రోజుల తర్వాత ఆ బీరువాను తీసుకెళతానని B తో A చెప్పాడు. ఆ తర్వాత అదే బీరువాను B.C కి అమ్మాడు C దానిని సదుద్దేశంతో డబ్బు చెల్లించి కొన్నాడు. అంతకు ముందు A కు అమ్మిన విషయం అతనికి తెలియదు. C కి మంచి హక్కు మూలం లభిస్తుంది. B యొక్క ప్రవర్తనవల్ల కలిగిన నష్టానికి A దావావేసి నష్టపరిహారాలను పొందవచ్చు.

మంచి హక్కు మూలాన్ని అమ్మకందారు బదిలీ చేయాలంటే, అమ్మకందారు దగ్గర వస్తువులుగానీ, వాటికి సంబంధించిన హక్కు పత్రాలుగానీ ఉండాలి. ఒకవేళ వస్తువులు అమ్మకందారు ఆధీనంలో, బెయిలీ హోదాలోగానీ, అద్దెను పుచ్చుకొన్నవాని హోదాలోగానీ ఉన్నప్పుడు కొనుగోలుదారు సదుద్దేశంతో కొన్నప్పటికీ, కొనుగోలుదారుకు హక్కులు సంక్రమించవు (స్టాఫ్ మోటార్ గ్యారంటీ లిమిటెడ్ V. బ్రిటిష్ వాగన్ & కో ). ఉదాహరణకు,

మోటారు లారీల డీలరైన B నుంచి A ఒక లారీని కొన్నాడు. దానిని డెలివరీ తీసుకొన్నాడు. తర్వాత A తన లారీని అద్దె కొనుగోలు అగ్రిమెంట్ మీద B కి ఇచ్చాడు. ఆ తర్వాత B దానిని C కి అమ్మివేశాడు. C సదుద్దేశంతో కొన్నాడు. ఆలారీని అమ్మకందారు నుంచి కాకుండా బెయిలీ స్వాధీనంలో నుంచి తీసుకోవడం జరిగింది. కాబట్టి C కి చేసిన అమ్మకం సక్రమమైంది కాదని కోర్టు తీర్పు నిచ్చింది.

**6. సరుకు స్వాధీనంలో ఉన్న కొనుగోలుదారు చేసే అమ్మకం**

లీన్‌కు గానీ, అమ్మకందారు హక్కుకు (ఉదా : చెల్లించని సొమ్ము) గానీ లోబడి వస్తువులను అమ్మినప్పుడు, కొనుగోలుదారు వాటిని అమ్మవచ్చు, తాకట్టు పెట్టవచ్చు; లేదా మూడో పార్టీకి అమ్మవచ్చు. తద్వారా సక్రమమైన హక్కు మూలాన్ని సంక్రమింపజేయవచ్చు. అయితే కింది షరతులను సంతృప్తి పరచవలసి ఉంది. సె. 830 (2)).

i) అమ్మకందారు అనుమతితో మొదటి కొనుగోలుదారు స్వాధీనంలో వస్తువులుగాని, వాటి హక్కు మూలం పత్రాలుగాని ఉండాలి.

ii) కొనుగోలుదారుగానీ, అతని తరుపున వ్యవహరించే వ్యాపార ఏజెంట్‌గానీ బదిలీ చేయాలి.

iii) వస్తువులు స్వీకరించే వ్యక్తి సదుద్దేశంతో వ్యవహరించాలి; ఆ వస్తువులపై అసలు అమ్మకందారుకు గల లీన్ హక్కు విషయమై నోటీసు ఉండరాదు.



BRAOU

**ఉదాహరణ**

సొమ్ము రెండు వాయిదాలలో చెల్లించాలని, రెండో వాయిదా చెల్లించిన మీదట ఫర్నిచర్ X కు చెందుతుందనేఒప్పందం కింద X కు ఫర్నిచర్ డెలివరీ చేయడమైంది. రెండో వాయిదా చెల్లింకముందు ఆ ఫర్నిచర్‌ను X అమ్మివేశాడు. వస్తువులు కొనడానికి X మీద బాధ్యత గల ఒప్పందం ఉంది. కాబట్టి ఆతను సదుద్దేశం గల కొనుగోలుదారు చేసిన బదిలీ సక్రమమైందని కోర్టు తీర్పునిచ్చింది. (లీ. V, బట్లర్)

**7. చెల్లింపు జరగని అమ్మకందారుకు తిరిగి అమ్మే హక్కు**

చెల్లింపు జరగని అమ్మకందారు తన లీన్ హక్కును, రవాణాలో ఉన్న సరుకును నిలుపుదలచేసే హక్కును వినియోగించి అదే సరుకును తిరిగి వేరొకరికి అమ్మితే అప్పుడు కొనుగోలు చేసిన వ్యక్తికి సక్రమమైన స్వామ్యం హక్కు లభిస్తుంది. తిరిగి అమ్మకం కొన్ని పరిస్థితులలో సమర్థనీయం కాకపోయినప్పటికీ ఈ హక్కు సంక్రమిస్తుంది. (సె. 54).

**8. ఇతర చట్టాల కింద అమ్మకం**

ఎ) తాకట్టు పెట్టించుకున్న వ్యక్తి తాకట్టు పెట్టిన వ్యక్తి సొమ్ము చెల్లించనప్పుడు సరుకులు అమ్ముతూండగా వాటిని కొనుగోలు చేసిన వ్యక్తి సక్రమమైన హక్కును పొందుతాడు. (ఇండియన్ కాంట్రాక్టు చట్టం సెక్షన్ 176).

బి) పోయిన వస్తువులు కనుక్కొన్న వ్యక్తి నుంచి కొన్న వ్యక్తికి అమ్మకం సక్రమమైనప్పుడు, సక్రమమైన హక్కు మూలం లభిస్తుంది. (ఇండియన్ కాంట్రాక్టు చట్టం సెక్షన్ 169).

సి) వీలునామాను అమలు పరిచే ఎగ్జిక్యూటర్లు, అడ్మినిస్ట్రేటర్లు, కంపెనీ ఆఫీషియల్ రిసీవర్, అసైనీ, లిక్విడేటర్లు చేసిన అమ్మకం వీటి ద్వారా కొనుగోలుదారుకు సక్రమమైన హక్కు మూలం లభిస్తుంది.

---

## అవగాహన ప్రశ్న – 2

---

అసలు యజమానైన రిసమక్షంలో వస్తువుల యజమాని తానేనని A, B తో చెప్తాడు. C మౌనంగా ఉంటాడు. ఆ తర్వాత A ఆ వస్తువలును B కి అమ్ముతాడు. C ఆ వస్తువులను B నుంచి తిరిగి పొందగలడా?

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

---

## 7.5 సారాంశం

---

వస్తువుల మీద అధికారాన్ని బదిలీ చేయడమే అమ్మకం కాంట్రాక్టు ముఖ్యోద్దేశం. అమ్మకందారునుంచి వస్తువుల మీద అధికారం కొనుగోలుదారుకు బదిలీ అయ్యే సందర్భాన్ని తెలుసుకోవడం ఈ కింది కారణాల వల్ల చాలా ముఖ్యమైనది.

**1) ప్రమాదం యాజమాన్యాన్ని వెంబడిస్తుంది.**

యజమాన్యం వెంబడే ప్రమాదం ఉంటుందన్నది ప్రాథమిక నియమం. ధర చెల్లించడం, వస్తువుల స్వాధీనం అప్రస్తుతం.

BRAOU

ఉదాహరణకు వస్తువులు నాశనమయినా, చెడిపోయినా లేదా ప్రమాదం వల్ల నష్టం సంభవించినపుడు యాజమాన్యం ఎవరిదైతే వారే నష్టాన్ని భరిస్తారు.

**2) మూడో పార్టీ పైన చర్య**

ఒక వేళ మూడో పార్టీ వస్తువులను నాశనం చేసినట్లయితే యజమాని మాత్రమే వారిపైన చర్య తీసుకోగలడు.

**3) అమ్మకందారు లేదా కొనుగోలు దారు దివాలా**

కొనుగోలుదారుగాని లేదా అమ్మకందారుగాని దివాలా తీసినపుడు అధికారిక రిసీవరు లేదా అసైనీ వస్తువులను స్వాధీనం చేసుకొనే విషయం అమ్మకందారునుంచి కొనుగోలుదారుకు ఆవస్తువులపైన యాజమాన్యం బదిలీపై ఆధారపడి వుంటుంది.

**4) నిర్దిష్టమైన లేదా గుర్తింప బడిన వస్తువుల బదిలీ**

నిర్దిష్టమైన లేదా గుర్తింపబడిన వస్తువుల యాజమాన్యం బదిలీ కాంట్రాక్టులో పార్టీలు అనుకొన్నపుడు బదిలీ జరుగుతుంది. పార్టీల ఉద్దేశాన్ని తెలుసుకోవడానికి కాంట్రాక్టు షరతుల పార్టీల ప్రవర్తన ఇతర పరిస్థితులను పరిగణలోకి తీసుకోవాలి.

**వస్తువుల విభజన :** అంటే అమ్మిన వస్తువులను గుర్తించుకోవడానికి వీలుగా వాటిని మిగిలిన వస్తువులనుంచి వేరు చేసి స్వాధీనానికి సిద్ధం చేయటం. విభజన షరతులతో ముడి పెట్టరాదు. దీనిని అమ్మకందారు సమ్మతితో కొనుగోలుదారుగాని, కొనుగోలుదారు సమ్మతితో అమ్మకందారుగాని చేయవచ్చు.

విభజనను ఈ క్రిందివిధంగా చేయవచ్చు.

1) మొత్తం వస్తువులనుంచి కాంట్రాక్టు చేసిన వస్తువులను వేరుచేయడం ద్వారా

i) కాంట్రాక్టు చేసుకొన్న వస్తువులను సరిఅయిన కంటైనర్లలో అమర్చుట ద్వారా

ii) బైలికిగాని లేదా సాధారణ రవాణాదారు కుగాని డెలివరీ చేయడంద్వారా

**యజమాని కాని వారిచే అమ్మకం**

వస్తువుల యజమానే వస్తువులను అమ్మటం సాధారణనియమం. ఏ బదిలీవారు కూడా తను కున్న అధికారం కంటె ఎక్కువ అధికారాన్ని గ్రహీతకు ఇవ్వలేడు.

అంటే ఎవరైనా తనవి కానివస్తువులను బదిలీ చేసినపుడు గ్రహీత ఏ అధికారాన్ని పొందలేడు.

పై నియమానికి ఈ కింది మినహాయింపులు ఉన్నాయి.

i) ఎస్టాపెల్ ద్వారా అమ్మకం

ii) వ్యాపార ఏజెంటు ద్వార అమ్మకం

iii) సహ - యజమానిచే అమ్మకం

iv) నిరుపయోగంకాగల ఒప్పందం ద్వారా అమ్మకం

v) వస్తువులు లేకుండా అమ్మి తర్వాత వస్తువులను సేకరించే అమ్మకందారు విషయం

vi) కొనుగోలు దారు స్వాధీనంలో ఉన్న వస్తువులపై కొన్ని అధికారాలు కలిగిన అమ్మకందారు చే అమ్మకం.

BRAOU

vii) చెల్లింపు జరగని అమ్మకంచేసిన అమ్మకందారుని తిరిగి వస్తువులను అమ్మే హక్కు.

viii) ఇతర చట్టాల క్రింద అమ్మకం.

## 7.6 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. యాజమాన్యం మారని కారణంగా B కి గుర్రం ధరను చెల్లించాల్సిన అవసరం లేదు.

2. తన ప్రవర్తన ద్వారా వస్తువులకు యజమాని A ని C అంగీకరించిన కారణంగా C తన సరుకులను B వద్దనుండి తిరిగి పొందలేడు.

## 7.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**A. ఈ కిందివాటికి 30 పంక్తులకు తగ్గకుండా జవాబు వ్రాయండి.**

1. నిర్దిష్టమైన, అనిర్దిష్టమైన వస్తువుల్లో కొనుగోలుదారుకు స్వామ్యం ఎప్పుడు బదిలీ అవుతుందో పార్టీల అభీష్టాన్ని తెలుసుకోవడానికి గల నిబంధనల్ని పేర్కొనండి.

2. వస్తువుల అమ్మకపు కాంట్రాక్టులో అమ్మకందారు నుంచి కొనుగోలుదారుకు ఎ) ఆస్తి స్వామ్యం బి) రిస్క్ - ఎప్పుడు బదిలీ అవుతుందో వివరించడండి.

**B. ఈ కింది వాటికి 15 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.**

4. నిర్దిష్టమైన వస్తువులంటే ఏమిటి?

5. A నుంచి B రూ. 500/- చెల్లించి ఒక బీరువా కొన్నాడు. వారం రోజుల తర్వాత ఆ బీరువాను తాను తీసుకు వెళతానని B చెప్పాడు. ఆ మధ్యలో A ఆ బీరువాను C కి అమ్మి డబ్బు పుచ్చుకున్నాడు. C కి ఆ బీరువామీద ఉండే హక్కు మూలం స్వభవమేమిటి?

6. M,N వద్దనుంచి ఒక కారు కొని ఉపయోగించుకొంటున్నాడు. అయితే N అమ్మినకారు దొంగిలించబడిన కారు అని తెలియ వచ్చింది. దానిని అసలు యజమానికి వాపసు చేయవలసి వచ్చింది. డబ్బు వాపసు కోసం N మీద M దావా తెచ్చాడు. ఫలితమేమిటి?

7. A అనే వ్యక్తి తన కారు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను కారులో వదిలేశాడు. అది హక్కు మూలం పత్రంతో సమానం. ఆ కారు డ్రైవరైన B ఫోర్జరీ ద్వారా ఆ సర్టిఫికెట్‌ను తన పేర బదిలీ చేయించుకొని ఆ కారును Z కు అమ్ముతాడు. Z సదుద్దేశంతో సొమ్ము చెల్లించి, కొన్న వ్యక్తి కారు అమ్మే B అధికారాన్ని కాదనడానికి A ను ఆటంకపరచవచ్చునా? మీ జవాబును సహేతుకంగా వ్రాయండి.

8. "తనకు లేని దానిని ఎవ్వరూ ఎవ్వరూ ఇవ్వలేరు." వస్తువుల అమ్మకంలో ఈ సూత్రం ఏ విధంగా అన్వయిస్తుందో వివరించడండి.

9. జూలై 1న రూ. 5,000/-లకు ఒక నిర్దిష్టమైన గుర్రాన్ని B కి అమ్మడానికి A అంగీకరిస్తాడు. అగ్రిమెంట్ షరతుల ప్రకారం ఆగష్టు 8న గుర్రాన్ని డెలివరీ చేయాలి. అదే రోజున చెల్లింపు జరుగుతుంది. గుర్రానికి సంబంధించిన స్వామ్యం అమ్మకందారు నుంచి కొనుగోలుదారుకు ఎప్పుడు బదిలీ అవుతుంది?

BRAOU

10. A అనే వ్యక్తి B కి తన గుర్రాన్ని వారం రోజుల పాటు పరీక్ష కోసం డెలివరీ చేశాడు. ఆ గుర్రం తగినట్లుగా వుంటే దాన్ని రూ. 1,000/- లకు కొనే షరతు ఉంది. మూడో రోజున ఆ గుర్రం చనిపోయింది దాని సొమ్ము చెల్లించడానికి B బాధ్యుడా?

## 7.8 సిఫార్సు చేసిన పుస్తకాలు


1. Bhar Bk., A Handbook of Industrial and Commercial Law, Academic Publishers, Calcutta1972.
2. Redmond P.W.D., Mercantile Law, M & E, Handbooks, London, 1972.
3. Shukla, M.C., A Manual of Mercantile Law, S Chand & Co., New Delhi, 1974.


## 7.9 పదకోశం

1. విభజన : అమ్మిన వస్తువులను మొత్తం వస్తువులనుంచి వేరుచేయడం
2. నెమోక్వాడ్ క్వినాన్ హబెట్ (Nemo quod quinon habet) తనకు లేనిదానిని ఎవ్వరూ ఇవ్వలేరు.

BRAOU

# భాగం – 8 : అమ్మకపు కాంట్రాక్టును నెరవేర్చడం, కాంట్రాక్టు భంగానికి చర్యలు

## విషయక్రమం


8.0 ఉద్దేశాలు

8.1 పరిచయం

8.2 డెలివరీకి సంబందించిన నిబంధనలు

8.3 వస్తువు అమ్మకందారు విధులు

8.4 వస్తువు కొనుగోలు దారు విధులు

8.5 అమ్మకందారు హక్కులు

8.6 చెల్లింపు జరుగని అమ్మకందారుని హక్కులు

8.7 అమ్మకందారునిపై కొనుగోలు దారుని హక్కులు

8.8 వేలంపాట అమ్మకాలు

8.9 సారాంశం

8.10 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

8.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు

8.12 సిఫారసుచేసిన పుస్తకాలు

8.13 పదకోశం.


## 8.0 ఉద్దేశాలు

ఈ భాగంలో అమ్మకాల కాంట్రాక్టు అమలు, కాంట్రాక్టు భంగానికి నిర్బంధకాల గురించి చెప్పడమైనది.

ఈ భాగం పూర్తిఅయిన తర్వాత మీరు

- వస్తువుల డెలివరీకి సంబంధించిన నియమావలిని అర్థం చేసుకోగలరు.
- అమ్మకందారు, కొనుగోలుదారుల విధులను వర్ణించగలరు.
- వస్తువుల అమ్మకందారు హక్కులను పేర్కొనగలరు.
- లీన్ సూత్రాన్ని నిర్వచించి లీన్ హక్కుకు, రవాణాలో నిలుపుదలకు గల భేదంను చెప్పగలరు.
- చెల్లింపు జరగని అమ్మకం దారు తిరిగి అమ్మే సందర్భాలను తెలుసుకోగలరు.
- వేలంపాట అమ్మకాలు గురించిన నియమాలను పేర్కొనగలరు.

## 8.1 పరిచయం

అమ్మకపు కాంట్రాక్టు నెరవేర్చడమంటే కొనుగోలుదారుకు సరుకుల్ని డెలివరీ చేయడమే. సరుకుల డెలివరీ, వాటికి ధరను చెల్లించడమనేది ఏకకాలంలో పూర్తయ్యే షరతులు, వాటికి భిన్నంగా పార్టీలు ఒప్పుకోవచ్చు.

BRAOU

అట్లాచేయకపోతే అమ్మకందారు అమ్మకం సొమ్మును కొనుగోలుదారు దగ్గరినుంచి పొంది సరుకు డెలివరీ చేయడానికి సిద్ధపడిఉండాలి. అట్లాగే కొనుగోలుదారు సరుకుపొంది వాటి సొమ్మును చెల్లించడానికి సిద్ధపడి ఉండాలి. (సె. 32) అమ్మకందారు విధి కొనుగోలుదారుకు సరుకుల్ని డెలివరీ చేయడానికి సిద్ధంగా ఉండటం. అయితే డెలివరీ కోసం కొనుగోలుదారు అడగనిదే అమ్మకందారు డెలివరీ చేయనక్కర్లేదు అయితే అందుకు కాంట్రాక్టుకు భిన్నంగా ఉంటే దీనిని మార్చుకోవచ్చు. (సె. 35).

డెలివరీ అంటే " ఒకవ్యక్తి బుద్ధిపూర్వకంగా వస్తువులను వేరొకరికి స్వాధీనం చేయడం ". సెక్షన్ 2 (2). సర్ ఫ్రెడరిక్ పొల్లాక్ "మరోవ్యక్తికి సుముఖంగా స్వచ్ఛందంగా స్వాధీనపరచడం" అని నిర్వచించాడు. (పొల్లాక్ ముల్లా, సరుకుల అమ్మకం చట్టం,పేజీ 7).

డెలివరీ పద్ధతిని గురించి సెక్షన్ 33లో ఇట్లా చెప్పడమైంది. పార్టీలు డెలివరీ చేయడంగానీ అంగీకరించిన పనిని ఏదైనా చేయడం ద్వారాగానీ, లేదా సరుకుల్ని కొన్న వ్యక్తికో, అతని దగ్గర అధికారం పొందిన వ్యక్తికో సరుకు స్వాధీనం చేసిన ఫలితం ఉండే పనిని ఏదైనా చేయడంగాని, అమ్మిన సరుకు డెలివరీ చేయడంగా పరిగణిస్తారు.

పార్టీలు డెలివరీ చేసినట్లు అంగీకరించిన ఏ పనినైనా నా సరుకుల డెలివరీగా పరిగణించడం జరుగుతుంది. అమ్మకందారు డెలివరీకి ఒక ప్రదేశంలో ఒక గుర్రాన్ని ఉంచినప్పుడు ఆ ప్రదేశం నుంచి ఆ గుర్రాన్ని లాంగిస్తే అది డెలివరీ అవుతుంది.

సరుకుల్ని స్వాధీనం పరిచే పద్ధతిని పార్టీలు నిర్ణయించడం జరుగుతుంది. డెలివరీ వాస్తవికం కావచ్చు; సూచనప్రాయం కావచ్చు; సంభావితం కావచ్చు.

1. సరుకుల్ని డెలివరీ చేసినప్పుడు అది వాస్తవికమైన డెలివరీ (Actual delivery) అవుతుంది. కొనుగోలుదారుకు గానీ, అతని ఏజెంట్‌కుగానీ, వస్తువుల్ని భౌతికంగా అప్పగించడం జరుగుతుంది.

2. కొనుగోలుదారు వస్తువుల స్వాధీనానికి సంబంచిన సాధనాన్ని పొందినప్పుడు సూచన ప్రాయమైన డెలివరీ జరుగుతుంది. ఉదా ఒక గోదాంలో కొన్ని నిర్దిష్టమైన సరుకుల్ని ఉంచి తాళం వేయడం జరిగింది. అమ్మకందారు ఆ గోదాం తాళం చెవిని కొనుగోలుదారు కిస్తాడు. అట్లా జరిగినప్పుడు వస్తువుల బదిలీ జరిగి ఆ ప్రదేశంపై వాస్తవికంగా కంట్రోల్ లభిస్తుంది.

3. వస్తువుల వాస్తవిక ఆధీనంలో మార్పు జరగకుండా వాటి స్వాధీనంలో మార్పు జరిగినప్పుడు సంభావిత డెలివరీ (Constructive delivery) . ఉదాహరణకు, లేడింగ్ బిల్లు (Bill of Lading) డెలివరీ చేయడం, తద్వారా వస్తువుల్ని పొందడం (హర్రె V. మాంగ్లెస్).

## 8.2 డెలివరీకి సంబంధించిన నిబంధనలు

1. కొనుగోలుదారు వస్తువులపై కంట్రోల్ చేసే స్థితిలో ఉండాలి. పార్టీలు డెలివరీ చేయడంగా అంగీకరించిన పనిని ఏదైనా చేయడం ద్వారాగానీ, లేదా సరుకుల్ని కొన్న వ్యక్తికిగాని, అతని దగ్గర అధికారం పొందిన వ్యక్తికి గాని, సరుకు స్వాధీనం చేసినట్లు ఉండే పనిని ఏదైనా చేయడంగాని,అమ్మిన సరుకుమ డెలివరీ చేయడంగా పరిగణిస్తారు. (సె. 33) ఉదాహరణకు,

పడిపోయిన కొన్ని చెట్ల కలపను A, B కి అమ్ముతాడు ఆచెట్లను నరికి కలపను B తీసుకెళ్లుతూండగా C అతనిని ఆటంకపరుస్తాడు. కొనుగోలు సొమ్ము వాపసుకు A మీద B దావా వేస్తాడు. B కి సరుకు డెలివరీ కాలేదు. కాబట్టి అతనికి సొమ్ము వాపసు చేయమని కోర్టు తీర్పు నిచ్చింది. కొనుగోలుదా. చెట్లను నరికినంత మాత్రాన వాటిని బళ్లల్లో తీసుకెళ్లే వరకు వాటిమీద అతనికి అధికారం లేదనే దానివల్ల ఆ విధంగా తీర్పు చెప్పడం జరిగింది.

B R A O U

**2. పాక్షిక డెలివరీ ప్రభావం**

సరుకుల్లో స్వామ్యం బదిలీకి సంబంధించి అన్ని సరుకులను డెలివరీ చేసే ప్రగతిలో కొన్ని సరుకులను డెలివరీ చేయడానికి అన్ని సరుకులను డెలివరీ చేసిన ప్రభావముంటుంది. అయితే అన్ని సరుకులను డెలివరీ చేసే ఉద్దేశం లేనప్పుడు కొన్ని సరుకులను డెలివరీ చేస్తే, మొత్తం సరుకులను డెలివరీ చేసిన ప్రభావముండదు. (సె. 34). ఉదాహరణకు,

i) ఒక హార్బర్‌లోకి A అనే కొనుగోలుదారుకు కన్‌సైన్‌మెంట్ ద్వారా పంపించిన సరుకుతో ఒక ఓడ వచ్చింది. దాని కెప్టెన్ మొత్తం సరుకుల్ని డెలివరీ చేయడంలో ఒక భాగంగా కొంత సరుకును A కు డెలివరీ చేస్తాడు. సరుకులో పాక్షికంగా డెలివరీ చేసింది మొత్తం సరుకు డెలివరీతో సమానం. మొత్తం సరుకు యాజమాన్యం కొనుగోలుదారుకు బదిలీ అవుతుంది.

**3. కొనుగోలుదారు డెలివరీకోసం ధరఖాస్తు పెట్టుకోవడం**

ఏదైనా స్పష్టమైన కాంట్రాక్టు మినహా డెలివరీకోసం కొనుగోలుదారు అడగనిదే సరుకుల్ని అమ్మకందారు డెలివరీ చేయనక్కర్లేదు. (సె. 35)

డెలివరీకి డిమాండ్‌ను సరైన పనికాలంలో చేయాలి. కాంట్రాక్టు షరతుల ప్రకారం అమ్మకందారు సరుకుల్ని డెలివరీ చేయవలసి ఉంటే, అందుకు కూడా డిమాండ్‌ను సరైన పనికాలంలో (reasonable hour) చేయవలసి ఉంటుంది. సరైన పనికాలం అనేది వృత్త విషయకమైంది. (సె. 36 (4).

సరుకు కొనుగోలుదారుకు పంపాల్సిన బాధ్యత అమ్మకందారు మీద ఉండి, వాటిని పంపడానికి కాల నిర్ణయం లేనప్పుడు, అమ్మకందారు వాటిని సమంజసమైన కాలంలోగా పంపాలి. (సె 36 (2)).

**4. డెలివరీ ఖర్చులు**

ఇంకో విధంగా అంగీకారమై ఉంటే తప్ప సరుకును డెలివరీ చేసే స్థితిలోకి తెచ్చేటందుకు అయ్యే ఖర్చు అమ్మకందారు భరించాలి. (సె. 36 (5)).

**5. డెలివరీ స్థలం**

i) మరో విధంగా ఒప్పుకొంటే తప్ప అమ్మకందారు సరుకుల్ని కొనుగోలుదారు వ్యాపార స్థలానికిగానీ, ఇంటికి గానీ తీసుకెళ్లి డెలివరీ చేయనక్కర్లేదు. కొనుగోలుదారు అందుబాటులో అమ్మకందారు సరుకుల్ని ఉంచాలి.

ii) వ్యతిరేకంగా కాంట్రాక్టు లేకపోతే, అమ్మకపు అగ్రిమెంట్ జరిగేసమయానికి సరుకు ఉన్న ప్రదేశంలోను, లేదా అప్పటికి సరుకు తయారీ జరిగి ఉండకపోతే ఆ సరుకు ఉత్పత్తి అయ్యే ప్రదేశంలోను అమ్మకందారు ఆసరుకును డెలివరీ చేయాల్సి ఉంటుంది.

iii) సరుకు అమ్మిన సమయంలో అవి ఉన్న ప్రదేశంలో కాకుండా వేరేచోట అమ్మకందారు తన బాధ్యతమీద వాటిని డెలివరీ చేయడానికి అంగీకరించి ఉంటే, ఇంకో విధంగా ఒప్పందం జరిగి ఉంటే తప్ప,రవాణా జరుగుతున్న సమయంలో దానికి సంబంధించిన తరుగుదల ఏదైనా సరుకులో వస్తే దానిని కొనుగోలుదారు భరించాలి (సె. 40).

**6. మూడో వ్యక్తి దగ్గర సరుకులు ఉన్నప్పుడు**

సరుకులు మూడో వ్యక్తి ఆధీనంలో ఉన్నప్పుడు, ఆ మూడో వ్యక్తి కొనుగోలుదారు తరుపున తన దగ్గర సరుకులు ఉన్నాయని ఒప్పుకొంటే తప్ప కొనుగోలుదారుకు డెలివరీ జరగదు సె. 36 (3).

**7. తప్పుగా రాశిని డెలివరీ చేయడం**

i) నిర్దేశించినదానికంటె తక్కువ పరిమాణంలో అమ్మకందారు సరుకుల్ని పంపి ఉంటే, కొనుగోలుదారు వాటిని నిరాకరించవచ్చు. ఒకవేళ వాటిని ఆమోదిస్తే, వాటికి కాంట్రాక్టులో సూచించిన రేటు ప్రకారం చెల్లించాలి.

BRAOU

ii) కాంట్రాక్టులో నిర్దేశించిన పరిమాణానికి మించి అమ్మకందారు సరుకు డెలివరీ చేసిఉంటే, కొనుగోలుదారు కాంట్రాక్టులో సూచించిన మేరకు వాటిని ఆమోదించి, మిగతా వాటిని నిరాకరించవచ్చు. లేదా మొత్తం సరుకునంతా నిరాకరించవచ్చు. అయితే ఆ విధంగాడెలివరీ చేసిన సరుకు మొత్తాన్ని కొనుగోలుదారు ఆమోదిస్తే, అతను వాటికి కాంట్రాక్టులో పేర్కొన్న రేటు ప్రకారం చెల్లించాలి.

iii) అమ్మకందారు అమ్మకానికి కాంట్రాక్టు జరిగిన సరుకుతో వేరొక రకమైన సరుకు కూడా కలిపి డెలివరీ చేసి ఉంటే కొనుగోలుదారు కాంట్రాక్టు ప్రకారం అందిన వాటిని ఆమోదించి మిగతా వాటిని నిరాకరించవచ్చు. లేదా మొత్తం సరుకు నిరాకరించవచ్చు.

iv) ఈ సెక్షన్‌లోని అంశాలు వ్యాపార ఆచారానికి, పార్టీల మధ్య ప్రత్యేక ఒప్పందానికి లోబడి ఉంటాయి. (సె. 37). కింద పేర్కొన్న ఉదాహరణలు నిబంధనను స్పష్టంగా అవగాహన చేసుకోవడానికి ఉపకరిస్తాయి.

a) 200 గజాల రీళ్ల దారాన్ని 2, 000 గ్రోసులను A,B కి అమ్ముతాడు. డెలివరీ తీసుకొన్నాక రీలు పొడవు సగటున 6% తక్కువగా ఉన్నట్టు B కనుక్కొన్నాడు. ఆ సరుకును B నిరాకరించవచ్చు. ఒకవేళ అతను ఒప్పుకొంటే, కాంట్రాక్టు రేటు ప్రకారం రీళ్లలో వున్న అసలు రాశికి అతను సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది.

## 8. వాయిదా డెలివరీలు

i) ఇంకో విధంగా ఒప్పుకొంటే తప్ప, కొనుగోలుదారు సరుకులను వాయిదాల ప్రకారం డెలివరీకి అంగీకరించనక్కర్లేదు.

ii) సరుకును వాయిదాలలో డెలివరీ చేయవలసి ఉండి, కొనుగోలుదారు ఒక వాయిదా సొమ్ముగాని, కొన్ని వాయిదాల సొమ్ముగాని చెల్లించకపోతే, లేదా అమ్మకందారు ఒక వాయిదా సరుకుగాని, కొన్ని వాయిదాల సరుకుగాని డెలివరీ చేయకపోతేను, దీనివల్ల మొత్తం కాంట్రాక్టునే రెండో పార్టీ తోసివేయవచ్చునా లేదా ఇందువల్ల నష్టపరిహారం కోరేహక్కు మాత్రమే సంక్రమిస్తుందా అన్న విషయం కాంట్రాక్టులోని షరతులమీద, ఆ కేసులోని సంగతి సందర్భాల మీద ఆధారపడి ఉంటుంది.( సెక్షన్ 38).

**ఉదాహరణలు**

i) B నుంచి A మార్చి – ఏప్రిల్ ఓడ సరుకు కింద 25 టన్నుల మిరియాల కారాన్ని కొన్నాడు. B ఏప్రిల్‌లో 20 టన్నులనూ, నవంబరులో 5 టన్నులను పంపించాడు. సరుకులను వాయిదాలమీద పంపించే పద్ధతి కాంట్రాక్టులో లేదనీ, కాబట్టి మొత్తం కన్‌సైన్ మెంట్‌ను A తిరస్కరించవచ్చునని కోర్టు తీర్పు ఇచ్చింది. (రెంటర్ V. హాలా).

## 9. రవాణా సంస్థకుగాని, వార్ఫ్ యజమానికిగాని డెలివరి

i) అమ్మకపు కాంట్రాక్టు ననుసరించి అమ్మకందారు సరుకులను కొనుగోలుదారుకు పంపవలసి ఉన్నప్పుడు కొనుగోలుదారుకు పంపడానికి సరుకులను ఒక వాహనానికిగానీ, భద్రత కోసం ఒక వార్ఫ్ యజమానికి గాని అమ్మకందారు పంపితే కొనుగోలుదారుకు పంపినట్లుగానే ప్రథమ దృష్ట్యా పరిగణించడమవుతుంది.

ii) కొనుగోలుదారు నుంచి భిన్నమైన సూచనలేమి లేనప్పుడు సరుకులనుచేరవేసే వారితో, సరుకులను జాగ్రత్తగా చేరవేసే విషయమై, అమ్మకందారు తగిన కచ్చితమైన కాంట్రాక్టు చేసుకోవాలి. అట్లా అమ్మకందారు చేయకపోతే, అది సరైన డెలివరీగా కొనుగోలుదారు భావించకపోవచ్చు. లేదా అందువల్ల తనకు వచ్చిన నష్టానికి అమ్మకందారును జవాబుదారీ చేయవచ్చు. ఉదాహరణకు,

ఆగ్రాకు చెందిన A అనే వ్యక్తి బొంబాయికి చెందిన B కి మూడు పీపాల ఆయిల్‌ను రైల్వేద్వారా పంపించమని ఆర్డరు పెడతాడు. A మూడు పీపాల ఆయిల్‌ను రైల్వే కంపెనీకి డెలివరీ చేస్తాడు. అయితే వాటి భద్రతకు రైల్వేకంపెనీని బాధ్యత వహించేటట్లు చేయవలసిన నిబంధనలను, ఆచారాలను A పూర్తిచేయడు. సరుకు B కి చేరదు. సరుకు డెలివరీ కాలేదు కాబట్టి సొమ్ము చెల్లించడానికి B బాధ్యుడు కాడు.

BRAOU

iii) సముద్రంపై ఓడల్లో సరుకును పంపేటప్పుడు సాధారణంగా అట్లాంటి సరుకును బీమా చేసే అలవాటు ఉన్నప్పుడు, అట్లా బీమా చేయించవలసిందిగా తెలుపుతూ అమ్మకందారు కొనుగోలుదారుకు నోటీసు ఇవ్వాలి. అట్లా ఇవ్వకపోతే సరుకుల విషయంలో ఏర్పడే నష్టభయాన్ని అమ్మకందారే భరించాలి. ఇందుకు భిన్నంగా కాంట్రాక్టు షరతులుంటే ఆ షరతులు అమలుకు వస్తాయి. (సె. 39) ఉదాహరణకు,

కొన్ని సరుకుల్ని F.O.B మీద B కి A అమ్మాడు. B సూచనల ప్రకారం సరుకుల్ని ఓడమీద పంపించాలి తర్వాత సరుకుల్ని 'ఒడెస్సా' ఓడమీద పంపించమని, B ఖాతామీద ఫ్రైట్ చెల్లించమని B, A కి సూచనలిచ్చాడు. ఏ ఓడమేద సరుకుల్ని పంపిచాల్సింది A ఇష్టానికి వదిలివేయడమైంది. సరుకులు బీమా చేయాలని, అట్లా బీమాచేయడానికి తగిన సమాచారమంతా తన దగ్గర ఉన్నప్పటికీ B సరుకులకు బీమా చేయలేదు. సరుకుల్ని ఓడలో ఎక్కించడం జరిగింది కాని రవాణాలో అవి నాశనమయ్యాయి బీమాఆచారాన్ని గురించి తనకు A నోటీసు ఇవ్వలేదని B సొమ్ము చెల్లించడానికి తిరస్కరించాడు. సరుకులకు బీమా చేయాల్సిన విషయం తెల్సినప్పటికీ B బీమా చేయలదు. కాబట్టి సాంకేతికంగా కొనుగోలుదారుకు అమ్మకందారునోటీసు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ కొనుగోలుదారే బాధ్యత వహించాలని కోర్టు తీర్పునిచ్చింది. ( వింబల్ V. రోజెన్‌బర్గ్).

## 10. సరుకుల్ని తనిఖీచేయడానికి కొనుగోలుదారు హక్కు

i) సరుకులను కొనుగోలుదారుకు డెలివరీ చేసినప్పుడు వాటిని కొనుగోలుదారు తనిఖీ చేసి ఉండకపోతే అవి కాంట్రాక్టులో వ్రాసుకున్న పద్ధతిలో ఉన్నాయా లేదా అని నిర్ధారణ చేసుకొనే వీలుగా పరీక్షించే అవకాశం ఇవ్వవలసిందిగా కొనుగోలుదారు కోరవచ్చు

ii) ఇతరత్రా ఒప్పుకుంటే తప్ప అమ్మకందారు సరుకుల్ని కొనుగోలుదారుకు డెలివరీ చేసినప్పుడు కొనుగోలుదారు అభ్యర్థన మీద సరుకులు కాంట్రాక్టులో వ్రాసుకున్న పద్ధతిలో ఉన్నాయోలేదోనని నిర్ధారణ చేసుకోవడానికి వీలుగా సరుకుల్ని పరీక్షించే అవకాశాన్ని కొనుగోలుదారుకు ఇవ్వాల్సి ఉంటుంది. (సె. 41).

## 8.3 సరుకుల అమ్మకందారు విధులు

**డెలివరి**

1. అమ్మకపు కాంట్రాక్టు షరతులననుసరించి సరుకులను డెలివరీ చేయడం అమ్మకపుదారు విధి. వాటిని స్వీకరించి కొనుగోలుదారు సొమ్ము చెల్లించాలి. (సె. 31).

ఇందుకు భిన్నంగా కాంట్రాక్టులో ఉంటే తప్ప సరుకుల అమ్మకపు సొమ్ము అందడం, సరుకుల అప్పగింత ఒకే సమయంలో జరగాలి. ఆ సొమ్ము పుచ్చుకోగానే సరుకులను అప్పగించడానికి అమ్మకందారు సిద్ధంగా ఉండాలి. అట్లాగే సరుకులను అప్పగించగానే అమ్మకపు సొమ్ము ఇవ్వడానికి కొనుగోలుదారు సిద్ధంగా ఉండాలి. (సె. 32)

కాంట్రాక్టు షరతుల ప్రకారం, సరుకుల అమ్మకపు చట్టం నిబంధనల ప్రకారం సరుకుల అమ్మకందారుకు సరుకులను డెలివరీ చేయవలసిన విధి ఉంది.

**2. సరుకుల్లో తరుగుదల రిస్క్**

సరుకు అమ్మిన సమయంలో అవి ఉన్న ప్రదేశంలో కాకుండా వేరే చోట అమ్మకం దారు తన బాధ్యత మీద వాటిని డెలివరీ చేయడానికి అంగీకరించి ఉంటే, ఇంకో విధంగా ఒప్పందం జరిగి ఉంటే తప్ప, రవాణా జరుగుతున్న సమయంలో దానికి సంబంధించిన తరుగుదల ఏదైనా సరుకులో వస్తే దానిని కొనుగోలుదారు భరించాలి. (సె. 40)

BRAOU

**3. డెలివరీ చేయకపోవడానికి నష్టపరిహారాలు**

సరుకు డెలివరీ చేయడం అక్రమంగా ఉపేక్ష చేసినందుకు లేదా నిరాకరించినందుకు కొనుగోలుదారు అమ్మకందారు మీద నష్టపరిహారానికి దావా వెయ్యవచ్చు.

**4. నిర్దిష్టమైన అమలు**

స్పెసిఫిక్ రిలీఫ్ చట్టంలోని నిబంధనలకు లోబడి, తగిన సందర్భాలలో, నిర్దిష్టమైన లేదా ప్రత్యేకించిన సరుకు డెలివరీ కాంట్రాక్టు విషయంలో కాంట్రాక్టు షరతుల ననుసరించి దానిని అమలు చేయమని కోర్టు ఆదేశించవచ్చు. (సె. 58).

## 8.4 సరుకుల కొనుగోలుదారు విధులు

సరుకుల కొనుగోలుదారుకు కింద పేర్కొన్న విధులున్నాయి.

**1. సొమ్ము చెల్లింపు**

కాంట్రాక్టు షరతుల ప్రకారం అతను సరుకులకు సొమ్ము చెల్లించాలి.

**2. నష్టపరిహారం**

డెలివరీని స్వీకరించడానికి తప్పుగా తిరస్కరిస్తే, అతను అమ్మకందారుకు నష్ట పరిహారం చెల్లించాలి. (సెక్షన్లు 32, 42, 56)

**3. డెలివరీ**

ఇతర విధంగా అంగీకరిస్తే తప్ప, డెలివరీ నిమిత్తం కొనుగోలుదారు దరఖాస్తు పెట్టుకోనిదే సరుకులను అమ్మకందారు డెలివరీ చేయనక్కర్లేదు. (సె. 35)

**4. కొనుగోలుదారు బాధ్యత**

అమ్మకందారు కోరిన తర్వాత కూడా సరైన కాలవ్యవధిలో సరుకుల్ని కొనుగోలుదారు డెలివరీ తీసుకోకపోతే, అందువల్ల అమ్మకందారుకు కలిగే యావత్తు నష్టానికి కొనుగోలుదారు బాధ్యత తీసుకోవాలి. అంతేగాక సరుకుల్ని జాగ్రత్త పెడుతూన్నందుకు తగిన ప్రతిఫలంకూడా అమ్మకందారుకు చెల్లించాలి. (సె. 44)

**5. వడ్డీ – ప్రత్యేక నష్ట పరిహారాలు**

అమ్మకందారుగానీ, కొనుగోలుదారుగానీ, న్యాయబద్ధంగా వడ్డీనిగాని, నష్టపరిహారాలను గాని, రాబట్టుకోవడానికి అవకాశమున్నప్పుడు రాబట్టుకోవచ్చు. చెల్లించిన సొమ్ముకు, ప్రతిఫలం విఫలమైనపుడు కొనుగోలుదారు చెల్లించిన సొమ్మును రాబట్టుకోవచ్చు.

భిన్నంగా కాంట్రాక్టు లేకపోతే, సరుకుల సొమ్ము మీద తనకు సమంజసంగా తోచిన రేటుతో కోర్టు వడ్డీని విధించవచ్చు.

ఎ) అమ్మకందారుకు - తాను వేసిన దావా మీద సరుకుల్ని డెలివరీ చేసిన తేదీనుంచిగాని, సొమ్ము చెల్లించాలని అంగీకరించిన తేదీనుంచి గాని

బి) కొనుగోలుదారుకు అమ్మకందారు కాంట్రాక్టు భంగం చేసినందుకుగాను సొమ్మును వాపసు రాబట్టుకోవడానికి చెల్లింపు జరిగిన తేదీనుంచి.

BRAOU

## 8.5 అమ్మకందారు హక్కులు

**1. నివారణోపాయాలు**

చెల్లింపు జరగని అమ్మకందారుకు (Unpaid seller) కొన్ని నివారణోపాయాలు ఉన్నాయి. అవి అమ్మకందారు లీన్ హక్కు, రవాణాలో నిలుపుదల చేసే హక్కు, తిరిగి అమ్మేహక్కు, సొమ్ముకోసం దావా వేసే హక్కు.

**2. కొనుగోలుదారు బాధ్యతల్ని అమలుచేయడం**

డెలివరీ తీసుకోనందుకు కొనుగోలుదారు బాధ్యతలను అమ్మకందారు అమలు పరచవచ్చు.

**3. ఇతర హక్కులు**

అమ్మకందారుకు ఇతరత్రా కొన్ని హక్కులున్నాయి. డెలివరీ చేయనందుకు నష్టపరిహారాలు (సె. 57) పూచీ భాగానికి నివారణ చర్యకాంట్రాక్టు రద్దు (సె. 60 ) వడ్డీ - ప్రత్యేక నష్టపరిహారాలు (సె. 61) విధించిన లేదా పెంచిన సుంకం మొత్తం పెరుగుదల (సె. 64).

## 8.6 చెల్లింపు జరగని అమ్మకందారుని హక్కులు

చెల్లింపుజరగని అమ్మకందారు అంటే -

i) అమ్మకపు సొమ్ము మొత్తం చెల్లింపు జరగకుండా లేదా దానిని చెల్లించే ప్రయత్నమన్నా జరగకుండా ఉన్న వ్యక్తి.

ii) బిల్లు లేదా ఏ ఇతర నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్ఐనా ఏదైనా షరతుకు లోబడి చెల్లింపుగా పొంది, అది అనాదరణ చెందటం ద్వారాగాని మరి ఏ ఇతర కారణాలవల్లగాని అనుకున్న షరతు అమలు జరగకుండా ఉన్న వ్యక్తి.

ఇందులో 'అమ్మకందారు' అనే పదం అమ్మకందారు స్థితిలో ఉన్న వ్యక్తికి వర్తిస్తుంది. ఉదా : లేడింగ్ బిల్లు ఎండార్స్ అయిన అమ్మకందారు ఏజెంట్, సొమ్ముకు ప్రత్యక్షంగా బాధ్యుడైన, చెల్లింపబడిన ఏజంట్ లేదాకన్సైనర్ (సె.45). ఉదాహరణకు,

A అనే వ్యక్తి తన ప్రిన్సిపల్ B తరపున తన సొంత పేరు మీదగా కొన్ని సరుకులు కొన్నాడు. ఆ సరుకులకు సొమ్మును చెల్లించడానికి B నిరాకరిస్తాడు. A తన సొంత బాధ్యత మీద వస్తువులు కొన్నాడు కాబట్టి అతనికీ, అతని ప్రిన్సిపల్కూ మధ్యగల సంబంధాన్ని అమ్మకందారు, కొనుగోలుదారు మధ్యగల సంబంధంగా పరిగణించడం జరుగుతుంది. సెక్షన్ 45 అంశాల కిందA ను చెల్లింపు జరగని అమ్మకందారుగా పరిగణిస్తారు. (హీరాలాల్ చమన్ లా V. మెహల్రాదయి & కో).

అయితే చెల్లింపు జరగని అమ్మకందారు అనే పదంలో సొమ్ము చెల్లించి, సరుకుల్ని తిరస్కరించిన కొనుగోలుదారు చేరడు. కాబట్టి చెల్లింపు జరగని అమ్మకందారువలె అతనికి తిరస్కరించబడిన సరుకులమీద లీన్ హక్కు అందుబాటులో ఉండదు. (షా తిలక్ చంద్ పూసాజి V. క్రిస్టల్ & కో).

**చెల్లింపుజరగని అమ్మకందారు హక్కులు**

చెల్లింపు జరగని అమ్మకందారు హక్కులను కింద పేర్కొనడం జరిగింది :

A సరుకులకు సంబంధించి - అమ్మకందారు లీన్, రవాణాలో నిలుపుదల, తిరిగి అమ్మకం.

BRAOU

B కొనుగోలుదారుకు సంబంధించి – సొమ్ముకోసం దావా, నష్టపరిహారాలు, వడ్డీ హక్కులను కింద వివరించడమైంది.

**సరుకులకు సంబంధించి**

**A 1. లీన్ హక్కు** – హస్తగతంగా తనస్వాధీనంలో ఉన్న సరుకుల స్వామ్యాన్ని తనకు సొమ్మువచ్చే వరకూ A నిల్పుకొనేందుకు చెల్లింపు జరగని అమ్మకందారు హక్కు లీన్. సరుకులు అమ్మకందారు వాస్తవిక స్వాధీనంలో ఉంటే, ఆ సరుకులమీద చెల్లింపు జరగని అమ్మకందారు లీన్ హక్కును వినియోగించటానికి ఆ సరుకుల్లోని స్వామ్యం లేదా హక్కు మూలం లేదా యాజమాన్యం బదిలీ అయిందనే విషయం అసంగతం. సరుకుల అమ్మకందారు వాస్తవిక స్వాధీనంలో ఉన్నప్పుడు హక్కు మూలాన్ని బదిలీచేసే పత్రం అతని దగ్గర లేకపోయినప్పటికీ, ఉదా : లేడింగ్ బిల్లు, ఇతరత్రా ఏదైనా డెలివరీ ఆర్డర్, లీన్ హక్కుకు ఆటంకమేమీ ఏర్పడదు. చెల్లింపు జరగని అమ్మకందారు సరుకుల్ని కొనుగోలుదారు సమ్మతితో ఏజెంటుగాగాని, బెయిలీగాగాని తన దగ్గర ఉంచుకొన్నప్పటికీ లీన్ హక్కును వినియోగించుకోవచ్చు.

చెల్లింపు జరగని అమ్మకందారు లీన్ హక్కు అతని స్వాధీనంలో ఉన్న సరుకుల మొత్తానికి వర్తిస్తుంది. కొనుగోలుదారు దామాషాగా కొంత డబ్బును చెల్లిస్తే ఆమేరకు సరుకులను డెలివరీ చేయడానికి చెల్లింపు జరగని అమ్మకందారు తిరస్కరించవచ్చు.

చెల్లింపు జరగని అమ్మకందారు లీన్ హక్కు సరుకుసొమ్ముకు మాత్రమే వర్తిస్తుంది. గానీ సంరక్షణ ఖర్చులకు, ఇతరత్రా నిర్వహణ ఖర్చులకు వర్తించదు. లీన్ హక్కును వినియోగించడంలో గోదాంలో సరుకుల్ని భద్రపరిచినందుకు అయిన గోదాం ఖర్చులను అనుమతించరు.

సరుకును పాక్షికంగా డెలివరీ చేసి ఉన్నప్పటికీ అట్లా కొంత భాగాన్ని డెలివరీ చేయడం అమ్మకందారు తన లీన్ హక్కును వదులుకొనేటందుకు ఒప్పందం ఉన్నట్లు సూచించే సందర్భాలలో తప్ప, చెల్లింపు జరగని అమ్మకందారుకు లీన్ హక్కు కొనసాగుతుంది. (సె. 48).

**లీన్ హక్కును ఎప్పుడు వినియోగించుకోవచ్చు?**

అమ్మిన సరుకుల మీద సొమ్మువచ్చే వరకు చెల్లింపు జరగని అమ్మకందారు కింద పేర్కొన్న కేసుల్లో లీన్ హక్కును వినియోగించుకోవచ్చు :

i) సరుకులను అరువుమీద అమ్మినప్పుడు వాటి మీద డబ్బు చెల్లించకముందే, అరువుకి తెచ్చిన గడువు పూర్తయ్యేటప్పుడు.

ii) కొనుగోలుదారు దివాలా తీసినప్పుడు.

చెల్లింపు జరగని అమ్మకందారు అరువుగడువు కాలంలో కొనుగోలుదారు దివాలాతీస్తే లీన్ హక్కును వినియోగించుకోవచ్చు (సె. 45).

**లీన్హక్కు ఎప్పుడు రద్దవుతుంది.?**

కింద పేర్కొన్న సందర్భాలలో సరుకులమీద చెల్లింపు జరగని అమ్మకందారు లీన్ హక్కును కోల్పోతాడు.

1. సరుకులు తన ఇష్టం వచ్చినట్లు వినియోగించే హక్కు ఉంచుకోకుండా కొనుగోలుదారుకు రవాణా చేసే నిమిత్తం రవాణా సంస్థకుగాని, బెయిలీకిగాని సరుకు డెలివరీ చేసినప్పుడు.

2. కొనుగోలుదారుగాని, అతని ఏజెంట్గాని, న్యాయబద్ధంగా సరుకులను స్వాధీనపరుచుకున్నప్పుడు నిర్దిష్టమైన ప్రయోజన కోసం ఉదా : రిపేర్లు మొదలైన వాటికి, సరుకులను అమ్మకందారుకు మళ్లీ డెలివరీ చేస్తే, చెల్లింపు జరగని అమ్మకందారు లీన్ను పునరుద్ధరించడం జరగదు. (ఎడుల్జీ V. జాన్ బ్రదర్స్).



B R A O U

3. అమ్మకందారు స్పష్టంగాగాని, ప్రచ్ఛన్నంగాగాని లీన్‌హక్కును వదులుకున్నప్పుడు ఉదా : గడువుకాలాన్ని తాజాగా పొడిగించడం, సరుకుల ధరకు కొనుగోలుదారు గురించి బిల్లును స్వీకరించడం (సె. 49).

లీన్ హక్కును చెల్లింపు జరిగేవరకు అమ్మకందారు వినియోగించుకోవచ్చు. సరుకుల సొమ్ముకోసం కోర్టు డిక్రీ ఇచ్చినంతమాత్రాన లీన్ హక్కు పోదు. రావలసిన సొమ్ము చెల్లింపుజరగాలి. అమ్మకందారు నగదు స్వీకరించడానికి ఇష్టపడకపోయినప్పటికీ నగదు చెల్లిస్తే లీన్ హక్కు పోతుంది. ఒకసారి లీన్‌హక్కుపోయినప్పుడు కొనుగోలుదారు ఏదైనా ప్రయోజనం కోసం సరుకుల్ని మళ్లీ డెలివరీ చేసినప్పటికీ లీన్ హక్కును పునరుద్ధరించడం జరగదు.

## 2. రవాణాలో నిలుపుదల హక్కు (సె. 50 – 52)

వివరణ : సరుకుల కొనుగోలుదారు దివాలా తీసినప్పుడు ఆ సరుకుల కొనుగోలుదారుకు సరుకులు రవాణా అవుతూండగా, రవాణా అయ్యే వాహనం నుంచి అమ్మకందారు ఆ సరుకుల్ని స్వాధీనం చేసుకోవచ్చు దీనినే రవాణాలు నిలుపుదల చేసే హక్కు అంటారు.

### రవాణా వరళికి సంబంధించిన నిబంధనలు

రవాణాలో నిలుపుదలకు సంబంధించిన అంశాలను కింద పేర్కొనడం జరిగింది.

1. కొనుగోలుదారుకు అందించడానికి ఒక రవాణా కంపెనీకి సరుకుల అప్పగించగానే సరుకుల రవాణా ప్రారంభమై, కొనుగోలుదారుగాని, అతని ఏజంట్‌గాని ఆ సరుకులను స్వాధీనపరుచుకునే వరకు రవాణా కొనసాగుతూనే ఉంటుంది.

2. కొనుగోలుదారుకుగాని, అతని ఏజంట్‌కుగాని సరుకులు డెలివరీ అయిన వెంటనే రవాణాలో నిలుపుదల చేసే హక్కు అంతమవుతుంది. కొన్ని పరిస్థితుల్లో రవాణా వాహనం కొనుగోలుదారు ఏజంట్‌గా మారవచ్చు. ఉదాహరణకు నిర్ణీతమైన ప్రదేశానికి సరుకులు చేరినప్పుడు రవాణాదారు కొనుగోలుదారు తరుపున సరుకుల్ని ఉంచుతున్నట్లు చెప్పవచ్చు. అట్లాంటప్పుడు సరుకుల్ని స్వాధీనం చేసుకోవడానికి అమ్మకందారుకు హక్కు ఉండదు. పరిస్థితులపరంగా సరుకుల్ని చేరవేస్తున్న నౌక యజమాని కొనుగోలుదారు ఏజెంటుగా వ్యవహరించవచ్చు.

3. రవాణాదారు కొనుగోలుదారుకు సరుకు డెలివరీ చేయడానికి అక్రమంగా నిరాకరిస్తే రవాణా కాలం ముగిసినట్లు అవుతుంది. అమ్మకందారు తన హక్కును కోల్పోతాడు.

4. సరుకును పాక్షికంగా డెలివరీ చేసి ఉంటే మిగతా సరుకును రవాణాలో నిల్పుదల చేసే అవకాశముంటుంది. అయితే పాక్షికంగా సరుకు డెలివరీ చేయడం, మొత్తం సరుకును స్వాధీనం చేసే ఉద్దేశాన్ని సూచించే పరిస్థితుల్లో జరిగి ఉంటే మాత్రం ఇది వర్తించదు.

### దివాలాదారు ఎవరు?

దావాలాదారు అనే పదాన్ని ఇక్కడ ఆర్థికంగా దెబ్బతిన్న వ్యక్తిని సూచిస్తుంది. రవాణాలో నిలుపుదల చేసే హక్కును వినియోగించకముందు కోర్టువారు కొనుగోలుదారును దివాలాదారుగా ప్రకటించనక్కర్లేదు.

### సరుకును స్వాధీనం చేసుకొనే పద్ధతి

అమ్మకందారు సరుకులను వాస్తవంగా స్వాధీనపరుచుకోవడం ద్వారా గాని, లేదా తనకు మళ్లీ డెలివరీ చేయమని రవాణాదారుకు నోటీసు ఇవ్వడం ద్వారాగాని సరుకుల్ని స్వాధీనం చేసుకోవచ్చు. అట్లాంటి నోటీసును అందుకొన్న తర్వాత రవాణాదారు అమ్మకం దారుకుగాని, అతని ఏజెంటుకుగాని సరుకులను మళ్లీ డెలివరీ చేయాల్సి ఉంటుంది. మళ్లీ డెలివరీ చేయడంలో అయిన ఖర్చుల్ని అమ్మకందారే భరించాలి.

BRAOU

**లీన్ హక్కుకూ, రవాణాలో నిలుపుదల హక్కుకూ వ్యత్యాసం**

ఎ) రెండు హక్కులూ సరుకుల్లో స్వామ్యం బదిలీ అయినప్పుడే తలెత్తుతాయి. లీన్ హక్కును అమ్మకందారు వాస్తవిక స్వాధీనంలో సరుకులు ఉన్నప్పుడే వినియోగించడానికి వీలుంది. రవాణాలో నిలుపుదల హక్కును అమ్మకందారు స్వాధీనంలో సరుకులు లేకపోయినప్పటికీ కొనుగోలుదారు స్వాధీనంలోకి సరుకులు రాకముందే వినియోగించాల్సి ఉంది. కొనుగోలుదారు స్వాధీనంలోకి సరుకులు వస్తే రెండు రకాల హక్కులను కోల్పోవడం జరుగుతుంది.

బి) రవాణాలో నిలుపుదల హక్కు కొనుగోలుదారు దివాలా తీస్తేనే వినియోగించడానికి వీలవుతుంది.కొనుగోలుదారు సరుకును డబ్బు చెల్లించనంత కాలం లీన్ హక్కును వినియోగించవచ్చు. కొనుగోలుదారు దివాలా తీశాడా? తీయలేదా? అనే విషయం ఇందులో అసంగతం.

సి) లీన్ హక్కును సరుకుల స్వాధీనాన్ని ఉంచుకోవడానికి వినియోగిస్తారు. సరుకులను చేరవేసే రవాణా సాధనం నుంచి సరుకులను మళ్లీ పొందడానికి రవాణాలో నిలుపుదల హక్కును వినియోగించడం జరుగుతుంది.

## 3. తిరిగి అమ్మే హక్కు (RIGHT OF RESALE)

సరుకులను తన స్వాధీనంలో ఉంచుకొన్న చెల్లింపు జరగని అమ్మకందారు కింద పేర్కొన్న పరిస్థితుల్లో వాటిని తిరిగి అమ్మవచ్చు :

ఎ) సరుకులకునశ్వర స్వభావమున్నప్పుడు (Perishable nature) నశ్వరమంటే ఏమిటో చట్టంలో నిర్వచించడం జరగలేదు. నశ్వరమంటే భౌతికంగానే కాకుండా వాణిజ్య పరంగా కూడాను. ఉదాహరణకు, ఆలస్యంవల్ల మార్కెట్ విలువలో తరుగుదల. ఇట్లాంటి వస్తువులలో తిరిగి అమ్ముతున్న నోటీసును కొనుగోలుదారుకు ఇవ్వనక్కర్లేదు.

బి) తిరిగి అమ్మే కోర్కెను తెలియజేసే నోటీసు ఇచ్చినప్పుడు : చెల్లింపు జరుగని అమ్మకందారు లీన్ హక్కు వినియోగించుకున్నప్పుడుగాని, రవాణా మధ్యలో నిలిపివేసినప్పుడుగాని, కొనుగోలుదారుకు నోటీసుద్వారా తాను తిరిగి ఆ సరుకులను అమ్మబోతున్నానని తెలియజేయాలి. అట్లా నోటీసుద్వారా తెలియబరిచి కొనుగోలుదారు డబ్బు చెల్లించకపోతే సముచిత కాల వ్యవధిలో చెల్లింపు జరగని అమ్మకందారు ఆ సరుకుల్ని అమ్మివేయాలి. ఆ అమ్మకంలో అమ్మకందారుకు మొదట అమ్మకంలో వచ్చినంత సొమ్ము రాక నష్టం వస్తే ఆ నష్టాన్ని మొదటి కొనుగోలుదారు నుంచి రాబట్టుకోవచ్చు. అట్లాకాక తిరిగి చేసిన అమ్మకంలో అమ్మకందారుకు లాభాలువస్తే దానిని మొదటి కొనుగోలుదారు తనకు రావాలని కోరే హక్కు లేదు. రెండోసారి అమ్మేటప్పుడు, మొదటి కొనుగోలుదారుకు అమ్మకందారు నోటీసు ఇవ్వకుండా అమ్మితే, తద్వారా సంభవించిన నష్టాన్ని కొనుగోలుదారు ఇవ్వనక్కర్లేదు. లాభంవస్తే అతడు కావాలని కోరవచ్చు.

రెండు కారణాలవల్ల కొనుగోలుదారుకు నోటీసు ఇవ్వడం ముఖ్యమని చెప్పవచ్చు :

i) చివరి క్షణంలో డబ్బు చెల్లించి కంట్రాక్టు షరతులను నెరవేర్చే మరో అవకాశం కొనుగోలుదారుకులభిస్తుంది.

ii) తాను డబ్బు చెల్లించలేని స్థితిలో ఉంటే సరుకులను సముచితమైన ధరలో అమ్మకమయ్యేట్టు కొనుగోలుదారు చూడవచ్చు.

అయితే అసలు కొనుగోలుదారుకుచెల్లింపు జరగని అమ్మకందారు నోటీసు ఇవ్వక పోయినంత మాత్రాన తిరిగి కొన్న కొనుగోలుదారుకు ఆ సరుకులపై హక్కులు, స్వామ్యం ఏమీ దెబ్బ తినవు.

(స) అమ్మకందారు తిరిగి అమ్మే హక్కును రిజర్వు చేసుకొన్నప్పుడు : కొనుగోలు దారు చెల్లింపులో విఫలమైనప్పుడు సరుకుల్ని తిరిగి అమ్మే హక్కును అమ్మకందారు రిజర్వు చేసుకొన్నప్పుడు, అట్లా విఫలమైన సందర్భంలో అమ్మకందారు సరుకుల్ని తిరిగి అమ్మవచ్చు. కొనుగోలుదారుకు నోటీసు ఇవ్వనక్కర్లేదు. అసలు

BRAOU

అమ్మకపు కాంట్రాక్టు రద్దవుతుంది. జరిగిన నష్టానికి కొనుగోలుదారుపై అమ్మకందారుదావావేసి నష్టపరిహారాలను రాబట్టుకోవచ్చు.

(డి) సరుకుల్లో స్వామ్యం బదిలీకానప్పుడు :

**డెలివరీ నిలిపివేసే హక్కు**

కొనుగోలుదారుకు సరుకుల్లో స్వామ్యం బదిలీ కానప్పుడు చెల్లింపు జరగని అమ్మకందారు లీన్ హక్కును వినియోగించ జాలడు. అయితే లీన్ హక్కుతో సమానంగా సరుకుల్ని డెలివరీ చేయకుండా నిలిపి వేయవచ్చు.

**B. కొనుగోలుదారుకు సంబంధించి వ్యక్తిగత మైన హక్కులు**

కొనుగోలుదాయికు సంబంధించి కింద పేర్కొన్న వ్యక్తిగతమైన హక్కులు చెల్లింపు జరగమని అమ్మకందారుకు ఉంటాయి.:

i) సొమ్ముకోసం దావా వేసే హక్కు (సె. 55)

ii) నష్టపరిహారాలకోసం దావా వేసే హక్కు (సె. 56)

iii) వడ్డీకోసం దావా వేసే హక్కు (సె. 61).

**1. సొమ్ము కోసం దావా (సె 55) :**

i) అమ్మకపు కాంట్రాక్టు క్రింద సరుకుల్లో స్వామ్యం కొనుగోలుదారుకు బదిలీ అయినప్పుడు కాంట్రాక్టు షరతుల ప్రకారం కొనుగోలు దారు డబ్బు చెల్లించకపోతే లేదా నిర్లక్ష్యం చేసినా సరుకుల సొమ్ము కోసం అమ్మకందారు దావా వేయవచ్చును.

ii) అమ్మకపు కాంట్రాక్టు కింద సరుకుల స్వామ్యం కొనుగోలుదారుకు సంక్రమించకపోయినా, డెలివరీతో సంబంధం లేకుండ, అమ్మకపు సొమ్ము చెల్లించడానికి కొనుగోలుదారు అంగీకరించి, అట్లా చెల్లించనప్పుడు, అమ్మకపు దారు సరుకులు అప్పగించకుండానే సొమ్ము చెల్లింపుకై దావా తీసుకు రావచ్చును

**2. స్వీకరించనందుకు నష్టపరిహారాలు ( సె. 56)**

కొనుగోలుదారు సరుకుల్ని స్వీకరించటానికి, సొమ్ము చెల్లించడానికి అక్రమంగా నిర్లక్ష్యం చేస్తే, అమ్మకందారు నష్టపరిహారాలకు దావా వేయవచ్చు.

అస్వీకృతికి నష్టపరిహారాలు కాంట్రాక్టు భంగం జరిగిన దగ్గర్నుంచీ ప్రత్యక్షంగా, సహజంగా సంఘటనల నుంచి ఉత్పన్నమైనట్లుగా ఉంటాయి. సరుకుల అందుబాటులో మార్కెట్ ఉన్నట్లయితే , నష్టపరిహారాలకు మదింపుకు కాంట్రాక్టు ధరకూ, సరుకులను స్వీకరించాల్సిన కాలపు మార్కెట్ ధరకూ మధ్యగల వ్యత్యాసాన్ని తీసుకోని సరసమైన ధరను నిర్ణయించవలసి ఉంటుంది.

**3. వడ్డీలేదా ప్రత్యేక నష్ట పరిహారాలు( సె 61 )**

అమ్మకపు దారుకు కాంట్రాక్టు భంగం వలన ఏదైన నష్టం సంభవిస్తే, అందుకై కొనుగోలుదారుని పైదావావేయవచ్చు. అంతేకాక చెల్లింపు జరగని అమ్మకపు సొమ్ముపైన సముచితమైన వడ్డీని కూడ వసూలు చేసుకోవచ్చును.

BRAOU

## 8.7 అమ్మకపుదారునిపై కొనుగోలుదారుని హక్కులు

కొనుగోలుదారునికి అమ్మకందారునిపై ఈ కింది హక్కులు లభించును.

**1. డెలివరీ చేయకపోవడానికి నష్టపరిహారాలు (సె. 57)**

కొనుగోలుదారుకు సరుకుల్ని డెలివరీ చేయడానికి అమ్మకందారు అక్రమంగా నిర్లక్ష్యం చేసినా, నిరాకరించినా, అట్లా డెలివరీ చేయకపోవడానికి కొనుగోలుదారు, అమ్మకందారుపై నష్టపరిహారాలకోసం దావా వేయవచ్చు.

A అనే వ్యక్తి B కి కొన్ని విత్తనాలను అమ్మాడు. అవి మంచివనీ, కొత్తవనీ పూచీ ఇవ్వడం జరిగింది వెంటనే ఆ విత్తనాలు పూచీతో సమానంగాలేవని B కొనుక్కొన్నాడు. అతను తర్వాత కొన్ని విత్తనాలను భూమిలో వేసి, మిగతా వాటిని అమ్మివేశాడు. విత్తనాల డబ్బును రాబట్టుకోవడానికి A తెచ్చిన దావాలో పూచీతో విత్తనాలు ఎట్లా సరిపోయినట్లుగా లేవో చూపెట్టాల్సిన బాధ్యత B పైన ఉందని కోర్టు తీర్పు ఇచ్చింది. వాటిని ఉపయోగించకుండా B విత్తనాలను వాపసు చేయడానికి వీలులేదు. పూచీ భంగానికి దావావేయడానికి ఎవ్వరూ అడ్డు చెప్పలేరు. అమ్మకందారు చూపెట్టిన దానికంటే విత్తనాలు తక్కువ విలువతో ఉన్నాయని చూపడానికి B కి అవకాశం ఉంది. (పౌల్టన్ V. లాటిమోర్)

**2. నిర్దిష్టమైన అమలు (Specific Prformence) (సె. 58)**

నిర్దిష్టమైన సరుకుల్ని డెలివరీ చేయడానికి జరిగిన కాంట్రాక్టు భంగం తాలూకు ఏదావాలోనైనా, డిక్రీదారైన వాది పెట్టుకున్న దరఖాస్తుమీద భావ్యమని తలిస్తే, ఆ కాంట్రాక్టును నిర్దిష్టంగా అమలుచేయాలని కోర్టు ఆదేశించవచ్చు. నష్టపరిహారాలను చెల్లించిన తర్వాత సరుకుల్ని ఉంచుకోవడానికి ప్రతివాదికి అనుమతిని కోర్టు ఇవ్వకపోవచ్చు డిక్రీ బేషరతుగా ఉండవచ్చు. లేదా సొమ్ము చెల్లించడం, చెల్లించకపోవడం, డిక్రీకి ముందే వాది దరఖాస్తు పెట్టుకోవడం మొదలైన వాటిని నష్టపరిహారాలకు సంబంధించి కోర్టు సమంజసమని భావించిన షరతుల, నిబంధనమేరకు ఉండవచ్చు. అట్లాంటి సందర్భంలో నిర్దిష్టమైన అమలు ఉత్తర్వుకుకోర్టు గల అధికారాల్ని కాంట్రాక్టుకు సంబంధించి స్పెసిఫిక్ రిలీఫ్ చట్టం షరతులకు లోబడి వినియోగించాల్సి ఉంటుంది.

**3.పూచీభంగానికి ప్రత్యుపాయం (Remedy for Breach of Warranty) (సె. 59)**

అమ్మకందారువల్ల పూచీ భంగమైతే, తత్కారణంగా కొనుగోలుదారు సరుకుల్ని నిరాకరించరాదు. అయితే అతను –

(ఏ) ధరను తగ్గించడానికిగాని, అసలు చెల్లించక పోవడానికిగాని అమ్మకందారుపై పూచీ భంగానికి దావా వేయవచ్చు.

(బి) పూచీ భంగానికి అమ్మకందారుపై దావా వేయవచ్చు.

**4. గడువుతేదీకి ముందు కాంట్రాక్టురద్దు : (సె. 60)**

అమ్మకం కాంట్రాక్టు ఏ పార్టీ అయినా డెలివరీ తేదీకి ముందు కాంట్రాక్టును రద్దు పరుచుకుంటే, ఎదుటి పార్టీ ఆ కాంట్రాక్టు అమలులో ఉన్నట్లుగానే భావించవచ్చు; లేదా డెలివరీ తేదీ వరకు నిరీక్షించవచ్చు. లేదా కాంట్రాక్టు రద్దయినట్లుగా భావించి, కాంట్రాక్టు భంగానికి గాను నష్టపరిహారాలకు దావా వేయవచ్చు.

**5. వడ్డీ లేదా ప్రత్యేక నష్టపరిహారాలు (సె. 61)**

అమ్మకందారుగానీ, కొనుగోలుదారుగానీ న్యాయబద్ధంగా వడ్డీనిగాని, నష్టపరిహారాలనుగాని రాబట్టుకోవడానికి అవకాశమున్నపుడు రాబట్టుకోవచ్చు. చెల్లించిన సొమ్ముకు ప్రతిఫలం విఫలమైనప్పుడు కొనుగోలుదారు చెల్లించిన సొమ్మును రాబట్టుకోవచ్చు.

BRAOU

భిన్నంగా కాంట్రాక్టు లేకపోతే, సరుకుల సొమ్ముమీద తనకు సమంజసంగా తోచిన రేటుతో కోర్టు వడ్డీని విధించవచ్చు.

ఎ) అమ్మకందారుకు – తాను వేసిన దావా మీద సరుకుల్ని డెలివరీ చేసిన తేదీను గాని, సొమ్ము చెల్లించాలని అంగీకరించిన తేదీ నుంచిగాని.

బి) కొనుగోలుదారుకు – అమ్మకందారు కాంట్రాక్టు భంగం చేసినందుకుగాను సొమ్మును వాపసు రాబట్టుకోవడానికి, చెల్లింపుజరిగిన తేదీ నుంచిగాని.

**కొనుగోలుదారు హక్కులు**

ఎ) కాంట్రాక్టు షరతులననుసరించి కొనుగోలుదారుకు సరుకుల డెలివరీ అందే హక్కు ఉంది.

బి) వాయిదాల పద్ధతిమీద కొనుగోలుదారు డెలివరీని స్వీకరించనక్కర్లేదు.

**సి) సరుకులను తనిఖీచేసే కొనుగోలు హక్కు**

1) సరుకులను కొనుగోలుదారు డెలివరీ చేసినప్పుడు వాటిని కొనుగోలుదారు తనిఖీ చేసి ఉండకపోతే అవి కాంట్రాక్టులో వ్రాసుకొన్న పద్ధతిలో ఉన్నాయా లేదా అని నిర్ధారణ చేసుకొనే వీలుగా పరీక్షించే అవకాశం ఇవ్వవలసిందిగా కొనుగోలుదారు కోరవచ్చు. సె 41 (1).

2) ఇతరత్రా ఒప్పుకొంటే తప్ప అమ్మకందారు సరుకుల్ని కొనుగోలుదారుకు డెలివరీ చేసినప్పుడు కొనుగోలుదారు అభ్యర్థనమీద సరుకుల కాంట్రాక్టులో వ్రాసుకొన్న పద్ధతిలో ఉన్నాయో లేదో నని నిర్ధారణ చేసుకోవడానికి వీలుగా సరుకుల్ని పరీక్షించే అవకాశాన్ని కొనుగోలుదారుకు ఇవ్వాల్సి ఉంటుంది. సెక్షన్ 41 (2).

డి) కొనుగోలుదారు తిరస్కరించిన సరుకుల్ని వాపసు చేయనక్కర్లేదు.

---

## అవగాహన ప్రశ్న – 1

---

కాంట్రాక్టు భంగం వల్ల నష్టపోయిన వ్యక్తికి న్యాయపూర్వక మైన ప్రత్యుపాయోలేమిటి.

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

---

## 8.8 వేలం అమ్మకాలు

---

వేలం అమ్మకాలకు సంబంధించిన సూత్రాలను సెక్షన్ 64 తెలియజెబుతూన్నది. వేలందారు పాట పూర్తి అయినట్లు పాటను కొట్టివేయడంద్వారాగాని (సుత్తిని కొట్టడం), ఏ ఇతర మార్గంలో గాని ప్రకటించవచ్చు. అట్లా ప్రకటించేవరకు ఏ పాటదారైనా (Bidder) తన పాటను ఉపసంహరించుకోవచ్చు. (సెక్షన్ 64 (2)).

వేలంలో పాడే హక్కు అమ్మకందారుకు ఉండదు. తన తరుపున పాట పాడటానికి అతను ఎవర్నీ నియమించకూడదు. అమ్మకందారు నుంచిగానీ, అతని ఏజెంట్ నుంచిగాని తెలిసి ఏ పాటనూ వేలందారు ఒప్పుకోవడం సమంజసం కాదు. ఈ నిబంధనలను అతిక్రమించి ప్రవర్తిస్తే అది మోసం కిందికే వస్తుంది. ధరను

BRAOU

పెంచడానికి అమ్మకందారు పాటను పెంచుతూన్నట్టు నటిస్తే కొనుగోలుదారు అభీష్టం ప్రకారం ఆ అమ్మకం చెల్లకూడనిది అవుతుంది. (సెక్షన్ 64 (4) & (6).

అయితే అమ్మకందారు పాటపాడే హక్కును తనకు రిజర్వు చేసుకోవచ్చు. అట్లాస్పష్టంగా ఆ హక్కును రిజర్వు చేసుకొన్నప్పుడు అదిమోసం కిందకుగాని, చెల్లగూడనిది కాని కాదు. (సె. 64 (3)). అయితే అతనుఒక పాటదారునే నియమించాలి. ఒకరికంటె ఎక్కువ మంది పాటదార్లను నియమిస్తే, అతని అభీష్టం తన ఆసక్తిని రక్షించడానికి కాకుండా ధరను పెంచడానికి అవుతుంది. అందువల్ల అది మోసానికి దారి తీస్తుంది. (ధార్నెట్ & హెయిన్స్).

అమ్మకం సర్కారు పాటకు(reserved or upset price) లోబడి జరుగుతుందని ప్రకటించే హక్కు అమ్మకందారుకు ఉంది. (సె. 64 (5)). అట్లాంటపుడు హెచ్చు పాటను అతను అంగీకరించనక్కర్లేదు. ఏ ధరనూ అతను రిజర్వు చేయనప్పటికీ హెచ్చుధర పాడిన వ్యక్తిని అతను కాదనవచ్చు. అంతేకాకుండా, తన ఇష్టం వచ్చిన షరతులను వేలానికి వేలందారు నిర్ణయించవచ్చు. కాఫీ బోర్డు V. ఫేమస్ కాఫీ టీ వర్క్సు అనే కేసులో దీనిని మద్రాసు హైకోర్టు గుర్తించడం జరిగింది.

కింద పేర్కొన్న కేసులు వేలం అమ్మకాల స్థితిని గురించి స్పష్టంగా తెలియజేస్తాయి. :

(1) కొనదలచి కొనుగోలుదారు పాట ప్రతిపాదనగా అన్వయమవుతుంది. ప్రతిపాదనగా స్వీకృతికి ముందు దానిని ఎప్పుడైనా ఉపసంహరించుకోవచ్చు. ఇక్కడ స్వీకృతి సుత్తికొట్టడం వల్లగాని, ఇతరత్రా సాంప్రదాయ పద్ధతిలోగాని జరుగుతుంది. ఈ దేశంలో తుదిప్రతిపాదనను మూడుపార్లు అనటం ద్వారా ఆచారమని కోర్టు తీర్పు చెప్పింది. (ఆగ్రా బ్యాంకు V. హామ్లిన్)

(2) ఉద్దేశించిన కొనుగోలుదార్ల మధ్య ఒకరికొకరు పాటపాడవద్దనుకొనే సమ్మేళనాన్ని వేలం పాటలో కొట్టివేసే (Knockout) అగ్రిమెంట్ అంటారు. అట్లాంటి అగ్రిమెంట్లు న్యాయవిరుద్ధమైనవి కావు (జ్యోతి V. జాన్మల్).

(3) వేలంలో పెట్టిన ఆస్తికి సరసమైన ధర రాకుండా ఆటంకపరిచే అగ్రిమెంట్లు ప్రజాహితానికి వ్యతిరేకమైనవి. అయితే ఇరువురు లేదా అంతకంటె ఎక్కువ మంది మధ్య ఒకరికి ఎదురుగా మరొకరు వేలంలో పాడుకోవద్దని అగ్రిమెంట్ ప్రజాహిత్యానికి వ్యతిరేకమైంది కాదు. న్యాయవిరుద్ధమైంది కాదు. (లచ్మన్దాస్, ఇతరులు V. హకీమ్ సీతారామ్, ఇతరులు).

(4) వేలంపాటను నిర్వహించడానికి వేలందారు సొంతంగా షరతులను, నిబంధనల్ని ఏర్పాటుచేయవచ్చు. అట్లా అతను చేస్తే ఆ నిబంధనలకు పార్టీలు బద్ధులై ఉండాలి. హెచ్చు పాటకు ఒప్పుకోవాల్సిన విధి అమ్మకందారుపై లేదు. ఏదైనా తక్కువ పాటను కూడా అతను ఒప్పుకోవచ్చునవేది ప్రచ్ఛన్నంగా ఉంది హెచ్చు పాటను స్వీకరించడంలో లోపాలు, ఏదైనా కారణం చేత హెచ్చు పాటను ఒప్పుకోకపోతే, వేలాన్నిరద్దుచేసి, మళ్లీ వేలాన్ని తాజాగా నిర్వహించవలసి ఉంటుంది. (ఎం. లచ్చయ్య సెట్టి సన్స్ లిమిటెడ్ V. దికాఫీబోర్డు, బెంగుళూరు).

## 8.9 సారాంశం

అమ్మకాల కాంట్రాక్టు అమలుపరచడం అంటే కొనుగోలుదారుకు వస్తువులను డెలివరీ ఇవ్వడం వస్తువులను డెలివరీ ఇవ్వడం అమ్మకందారు విధి. అంతేగాక కొనుగోలుదారు అమ్మకం కాంట్రాక్టులోని షరతులకు లోబడి సొమ్ము చెల్లించాలి.

వస్తువుల డెలివరీ

డెలివరీ అంటే ఒక వ్యక్తి నుంచి ఇంకొక వ్యక్తికి జరిగే ఇష్టపూర్వకమైన బదిలీ (Sec. 2. (2))

BRAOU

డెలివరి మూడు రకాలుగా ఉండవచ్చు. అవి

(i) వాస్తవం (ii) నామమాత్రం (iii) నిర్మాణాత్మకం.

కానీ అవి కింది నియమాలను బట్టి ఉంటాయి.

1. కొనుగోలుదారు కొన్న వస్తువుల మీద నియంత్రణ చేసే స్థితి ఉండాలి.

2. అమ్మిన వస్తువులలో కొంతభాగం బదిలీ చేసిన ప్రభావ మొత్తం బదిలీచేసినప్పటి ప్రభావమంత ఉంటుంది.

3. కొనుగోలుదారు వస్తువుల స్వాధీనాన్ని కోరనపుడు అమ్మకందారు తనంతట తాను స్వాధీనపరచవలసిన బాధ్యతలేదు.

4. వేరే విధంగా ఒప్పందం చేసుకొన్నపుడు వస్తువుల స్వాధీనం సిద్ధం చేయటానికి అయిన ఖర్చులన్నింటిని అమ్మకందారు భరించాలి (Se. 36 (5)).

5. అమ్మకం జరిగే ప్రదేశమే స్వాధీన పరచే ప్రదేశం.

6. ఒకవేళ వస్తువులు మూడో పార్టీ ఆధీనంలో ఉన్నపుడు, కొనుగోలుదారుకు బదులుగా ఆ వస్తువులను అధీనంలో ఉంచుకొన్నట్లు ఆ పార్టీ చెప్పనంతకాలం డెలివరీ లేదు.

7. స్వాధీన పరిచే ఖర్చులను అమ్మకందారు, స్వాధీనం చేసుకొనే ఖర్చులను కొనుగోలుదారు భరించాలి.

8. వేరే విధంగా అంగీకరించనపుడు కొనుగోలుదారు వాయిదాల ప్రకారం వస్తువుల స్వాధీనాన్ని గ్రహించవలసిన అగత్యంలేదు.

9. అమ్మకపు కాంట్రాక్టులో షరతు లేనపుడు, కాంట్రాక్టు మొత్తాన్ని ఒకేసారి అమలుపరచాలి. గాని విభజించడానికి కొనుగోలుదారుకుగానీ, అమ్మకందారుకుగానీ వీలులేదు.

10. వేరే విధంగా అంగీకారం లేనపుడు, అమ్మకందారు వస్తువులను డెలివరీకి పంపినపుడు కొనుగోలుదారు కోరినమీదట, వస్తువులను పరీక్షించి అవి కాంట్రాక్టులో ఉన్న ప్రకారమే ఉన్నాయని నిశ్చితపరచుకొనే అవకాశం కొనుగోలుదారుకు ఇవ్వాలి.

**వస్తు అమ్మకందారు విధులు**

1. అమ్మకపు కాంట్రాక్టు ననుసరించి వస్తువులను డెలివరీ చేయవలసిన బాధ్యత అమ్మకందారునిది.

2. రవాణాలో వస్తువులకు సాధారణంగా జరిగే ప్రమాదాలవల్ల సంబంధించిన నష్టాలకు అమ్మకందారే బాధ్యత వహించాలి.

3. వస్తువుల డెలివరీని నిర్లక్ష్యం చేసినట్లయితే లేదా నిరాకరించినట్లయితే అమ్మకందారు నష్టపరిహారాన్ని చెల్లించాలి.

**కొనుగోలు దారు విధులు**

1. కాంట్రాక్టు షరతులను అనుసరించివస్తువుల ధరలను చెల్లించాలి.

2. అతను అనవసరంగా డెలివరీని గ్రహించక నిరాకరించినపుడు అమ్మకందారుకు ప్రతిఫలాన్ని చెల్లించాలి.

B R A O U

3. తన నిర్లక్ష్యంవల్లగాని, డెలివరీని నిరాకరించినపుడు గాని అమ్మకందారుకు నష్టం జరిగితే దానికి తనే బాధ్యుడవుతాడు.

కాంట్రాక్టు భంగానికి దావాలు :

i) ధరకు దావా

ii) అంగీకరించనపుడు నష్టపరిహారం (Sec. 56)

iii) డెలివరీ చేయనపుడు నష్టపరిహారం (Sec. 57)

iv) ప్రత్యేక అమలు (Sec. 58)

v) వారంటు భంగానికి నిర్బంధకాలు (Sec 59)

vi) గడువు తేదీ కంటే ముందు కాంట్రాక్టును నిర్వీర్యం చెయ్యడం (Sec. 60)

వడ్డీ వసూలు లేదా ప్రత్యేక నష్టపరిహారం మొదలైన హక్కులను మోసపోయిన పార్టీకి అమ్మకపు కాంట్రాక్టు చట్టం ద్వారా ప్రాప్తించడం జరిగింది. ఇవి చెల్లించని అమ్మకందారుకు ఉన్న హక్కులకు అదనం.

## 8.10 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

నష్టపోయిన వ్యక్తి

i) సొమ్ముకోసం దావా వేయవచ్చు.

ii) స్వీకరించనందుకు నష్టపరిహారం కోరవచ్చు.

iii) డెలివరీ చేయక పోవడానికి నష్ట పరిహారలకు దావా చేయవచ్చు.

iv) నిర్దిష్టమైన అమలుకు కోర్టు ఆదేశాన్ని పొందవచ్చు.

v) కాంట్రాక్టు భంగం కాకుండా ఉండటానికి కోర్టు ఆర్డరును పొందవచ్చు.

## 8.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**A. ఈ కింది వాటికి 15 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.**

1. తప్పుగా సరుకుల్ని డెలివరీ చేయడానికి సంబంధించిన అంశాలేమిటి?

2. సరుకుల డెలివరీని తిరస్కరించడంలో, అలక్ష్యం చేయడంలో తీసుకోవడానికి విముఖత చూపడంలో కొనుగోలుదారు బాధ్యతలేమిటి?

3. A అనే వ్యక్తి B కి 100 బేళ్ళ జనపనారను అమ్ముతాడు. 50 బేళ్లను లారీమీద, 50 బేళ్లను రైల్వే వాగన్‌మీద పంపుతాడు. లారీ మీద పంపిన 50 బేళ్లను B స్వీకరిస్తాడు.అయితే రైల్వేవాగన్ ద్వారా పంపినబేళ్లను స్వీకరించేముందు B దివాలా తీస్తాడు. చెల్లింపు జరగని అమ్మకందారైన A ఆ సరుకును రవాణాలో ఆపివేస్తాడు. B అఫీషియల్ రిసీవర్ ఆ సరుకులను క్లెయిమ్ చేస్తాడు. కేసును నిర్ణయించండి.

4. X,Y కి సరుకులు అమ్మి, ఖాళీ లేడింగ్ బిల్లును కొనుగోలుదారుకుపంపాడు. దానితో పాటు సరుకు సొమ్ముకుగాను డ్రాఫ్టను స్వీకృతి నిమిత్తం పంపాడు. దివాలా తీసిన Y ఆ డ్రాఫ్టుకు స్వీకృతి తెలియజేయలేదు. పైగా లేడింగ్ బిల్లును అతను Z కు బదిలీ చేశాడు. Z దానికి సొమ్ము చెల్లించి,

BRAOU

సద్భావంతో తీసుకున్నాడు. రవాణాలో ఉన్న సరుకుల్ని అమ్మకందారు నిలుపుదల చేశాడు. సరుకులకు సంబంధించి Z హక్కుల్ని చర్చించండి.

**B. ఈ కింది వాటికి 30 పంక్తులకు తగ్గకుండా జవాబు వ్రాయండి.**

5) డెలివరీకి సంబంధించిన నిబంధనల్ని భారతీయ సరుకుల అమ్మకం చట్టం రూపొందిస్తుందా ? అయితే ఆ నిబంధనలేమిటి ?

6) చెల్లింపు జరగని అమ్మకందారు అంటే ఎవరు ? సరుకులకు సంబంధించి చెల్లింపు జరగని అమ్మకందారు హక్కులేమిటి?

7) అమ్మకపు కాంట్రాక్టు భంగానికి గల ప్రత్యుపాయాలను చర్చించండి?

8) వేలంద్వారా అమ్మకానికి సంబంధించిన నిబంధనలకు పేర్కొనండి.

9) కొనుగోలుదారు హక్కుల్ని వివరించండి.

10) అమ్మకందారు విధులేమిటి?

11) సరుకుల్ని తనిఖీ చేసే కొనుగోలుదారు హక్కును విశదీకరించండి.

12) లీన్ హక్కుకూ, రవాణాలో నిలుపుదల హక్కుకూ వ్యత్యాసమేమిటి?

13) "రవాణాలో నిలుపుదల అనే హక్కు చెల్లింపు జరగని అమ్మకందారు లీన్ హక్కు విస్తరణమే" వ్యాఖ్యానించండి.

## 8.12 సిఫార్సు చేసిన పుస్తకాలు


1. Bhar, B.K. A Hand book of Industrial and Commercial Law, Academic Publishers, Calcutta, 1972.
2. Redmond, P.W.D., Mercantile Law, Macdonald & Evans Let., London, 1972.
3. Kappor N.D. Elements of Mercantile Law, Sultan Chand & Sons, New Delhi, 1982.


BRAOU

## 8.13 పదకోశం

1. **డెలివరీ :** ఒకరినుంచి ఇంకొకరికి వస్తువులను ఇచ్ఛాపూర్వకంగా బదిలీ చేయడం.
2. **చెల్లించని అమ్మకందారు :** వస్తువుల ధర పూర్తిగా చెల్లించని అమ్మకందారు.
3. **లీను :** చెల్లించేవరకు వస్తువులను స్వాధీనంలో ఉంచుకునే చెల్లించని అమ్మకందారు హక్కు.

# ఖండం : 2 పారిశ్రామిక న్యాయశాస్త్రం

# భాగం 9 : ఫ్యాక్టరీల చట్టం – 1948 – 1

## విషయ క్రమం


9.0 ఉద్దేశాలు

9.1 పరిచయం

9.2 ఫ్యాక్టరీల చట్టం 1948 ఉద్దేశాలు

9.3 ముఖ్యమైన నిర్వచనాలు

9.4 తనిఖీ, సిబ్బంది అధికారాలు

9.5 కార్మికుల ఆరోగ్యానికి సంబంధించిన అంశాలు

9.6 కార్మికుల భద్రతకు సంబంధించిన అంశాలు

9.7 కార్మికుల సంక్షేమానికి సంబంధించిన అంశాలు

9.8 సారాంశం

9.9 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

9.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు

9.11 సిఫార్సు చేసిన పుస్తకాలు

9.12 పదకోశం


## 9.0 ఉద్దేశాలు

కార్మికుల ఆరోగ్యం, భద్రత, సంక్షేమాలకు సంబంధించిన ఫ్యాక్టరీల చట్టం 1948 లో పొందుపరచబడిన న్యాయసూత్రాలు ఈ భాగంలో చెప్పడం జరిగింది.

ఈ భాగం చదివిన తర్వాత మీరు

- ఫ్యాక్టరీల చట్టం 1948 గురించి క్లుప్తంగా తెలుసుకోగలుగుతారు.
- ఉత్పత్తి ప్రక్రియ, ఫ్యాక్టరి, కార్మికులు మొదలైన ముఖ్యమైన పదాలకు నిర్వచనాలను తెలుసుకోగలుగుతారు.
- తనిఖీ సిబ్బంది అధికారాలను తెలుసుకోగలుగుతారు.
- కార్మికుల ఆరోగ్యం భద్రత, సంక్షేమాలకు సంబంధించిన అంశాలను అర్థంచేసుకోగలరు.

## 9.1. పరిచయం

పరిశ్రమ ఒక వ్యవస్థగా రూపుదిద్దుకోవడమే మనదేశంలో పరిశ్రమల చట్టం ఏర్పాటుకు దారి తీసింది.

పరిశ్రమలో పనిచేసే వ్యక్తుల ఉద్యోగిత, నిరుద్యోగిత విషయాలు, పనిపరిస్థితులు, పరిశ్రమలోని సంబంధాలు, సాంఘిక భద్రత, కార్మిక సంక్షేమంలాంటి విషయాలకు సంబంధించిన న్యాయసూత్రాల సమూహామే పరిశ్రమల చట్టం. యాజమాన్యం, కార్మికుల మధ్య మంచి సంబంధాలు, పారిశ్రామిక శాంతి నెలకొనేటట్లు చూడడానికి ప్రభుత్వం కొన్ని శాసనాత్మక బాధ్యతలను ఏర్పరచడం అభిలషణీయం. మంచిపని పరిస్థితులు, కనీసవేతనాలు ఉండేటట్లు చూడటానికి, ప్రమాదానికి గురి అయిన కార్మికులకు నష్టపరిహారం చెల్లించడానికి ఇది అవసరం.

## 9.2 ఫ్యాక్టరీల చట్టం 1948 ఉద్దేశాలు

ఫ్యాక్టరీల చట్టం, 1948, ఏప్రిల్ 1, 1949 అమలులోకి వచ్చింది. ఇది జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రంతోపాటు మొత్తం భారతదేశానికి వర్తిస్తుంది. ఫ్యాక్టరీల చట్టం ముఖ్యోద్దేశాలు ఇవి :

1) పరిశ్రమలద్వారా, వృత్తిరీత్యా వచ్చే రోగాలనుంచి ఫ్యాక్టరీలలో నియమితులైన కార్మికుల్ని రక్షించడం; పనికి,జీవనానికి సంబంధించి ఆరోగ్యకరమైన, భద్రతగల పరిస్థితుల్ని కల్పించడం.

2) పనిగంటలను గురించి కొన్ని ఆంక్షలను విధించడం, విశ్రాంతి కోసం, సెలవులకోసం కొన్ని ఏర్పాట్లు చేయడం.

3) స్త్రీలకు, యువకులకు సుదీర్ఘమైన పనిగంటల దృష్ట్యా కఠినమైన అంశాలను ఏర్పాటు చేయడం.

## 9.3 ముఖ్యమైన నిర్వచనాలు

ఫ్యాక్టరీల చట్టం కింద కొన్ని పదాలకు నిర్వచనాలు ఇవ్వడమైంది.

**కిశోరుడు (Adolescent)**

అంటే - 15 సంవత్సరాలు నిండి, 18 సంవత్సరాలు వయస్సు పూర్తిచేయని వ్యక్తి అని అర్థం.

**వయోజనుడు (Adult)**

అంటే - 18 సంవత్సరాల వయస్సు నిండిన వ్యక్తి అని అర్థం.

**బాలుడు (Child)**

అటే - 15 సంవత్సరాల వయస్సు నిండని వ్యక్తి అని అర్థం

**చిన్నవాడు (Young Person)**

అంటే - బాలుడుగానీ, కిశోరుడుగానీ కానటువంటి వ్యక్తి అని అర్థం.

**శక్తి (Power)**

అంటే - విద్యుచ్ఛక్తితోను, మానవకారకత్వం వల్లగాని, జంతువుల కారకత్వం వల్లగాని ఉత్పత్తి అయి, యంత్ర ప్రసారితమైన ఇతర విధమైన ఏదైనా శక్తి అని అర్థం

B R A O U

**తయారీ ప్రక్రియ (Manufaacturing Process)**

అంటే–

i) ఏదైనా ఒక వస్తువునుగాని, పదార్థాన్ని గాని దాని ఉపయోగార్థమై నా, అమ్మకానికైనా, రవాణాకోసమై నా డెలివరీ చేయడానికి గాని లేదా వినియోగానికి అయినా, తయారుచేయడం, మార్పు చేయడం, మరమ్మతులు చేయడం; అలంకరించడం, తుదిమెరుగులు పెట్టడం, ప్యాకింగ్ చేయడం, ఆయిలింగ్ చేయడం మొదలైన పనులుగాని లేదా ఏదైనా వేరే విధంగా బాగుచేసే లేదా అనుకూలం చేసే;

ii) నూనె, నీరు లేదా మురికి నీటిని పంపుతో తోడే;

iii) శక్తిని ఉత్పాదన చేసే, రూపాంతరం గావించే, లేదా ప్రసారం చేసే;

iv) ప్రింటింగ్ కంపోజింగ్ టైపులు, లెటర్‌ప్రెస్ ద్వారా ముద్రణ, లితోగ్రఫీ ఫొటోగ్రావర్, అట్లాంటి ఇతరత్రా ప్రక్రియ లేదా బుక్‌బైండింగ్;

v) ఓడలను లేదా నౌకలను నిర్మించే, పునర్మించే, మరమ్మత్తు చేసే, తిరిగి బిగించే, తుది మెరుగు పెట్టే లేదా విడదీసే ప్రక్రియ అని అర్థం. (సెక్షన్ 2 (కె).)

vi) ఏవైనా వస్తువులను కోల్డ్ స్టోరేజి లో పరిరక్షించడం లేదా నిల్వచేయడం.

**ఫ్యాక్టరీ (Factory)**

అంటే –

i) దాని ఏ భాగంలోనైనా శక్తి సహాయంతో తయారీ ప్రక్రియ జరుగుతుందో లేదా సాధారణంగా జరుగుతుందో, అందులో 10, అంతకు మించిన కార్మికులు గత 12 నెలల్లో ఏ దినమై నా పనిచేసిన లేదా పనిచేస్తున్న లేదా

ii) దాని ఏ భాగంలోనైనా శక్తి సహాయం లేకుండా తయారీ ప్రక్రియ జరుగుతుందో లేదా సాధారణంగా జరుగుతుందో, అందులో 20, అంతకు మించిన కార్మికులు గత 12 నెలల్లో ఏ దినమై నా పనిచేస్తున్న లేదా కట్టడం స్థలం, దాని ఆవరణతో సహా అని అర్థం. (సెక్షన్ 2 (ఎమ్). కాని ఇందులో భారతీయ గనుల చట్టం, 1952 అన్వయించే గనులు, లేదా రైల్వే రన్నింగ్ షెడ్, లేదా రక్షణ సైన్యానికి చెందిన మొబైల్ యూనిట్, హోటల్, రెస్టారెంటు, ఆహారపదార్థాలు తినే స్థలం చేరవు. క్లుప్తంగా చెప్పాలంటే శక్తి సహాయం లేకుండా 20 అంతకంటె ఎక్కువమంది పనిచేసే, శక్తి సహాయంతో 10, అంతకుమించి ఎక్కువమంది పనిచేసే తయారీ ప్రక్రియ జరిగే కట్టడ స్థలాన్ని ఫ్యాక్టరీ అంటారు. కట్టడ స్థలంలో ఆవరణ కూడా కలిసి ఉంటుంది. అందులో బావుల స్థలం కూడా చేరి ఉంటుంది. తయారీ ప్రక్రియ రెండు వేర్వేరు ప్రదేశాల్లో జరుగుతూ ఉంటే, రెండింటినీ ఫ్యాక్టరీలుగా పరిగణిస్తారు.

BRAOU

కార్మికుల సంఖ్యను లెక్కించేటప్పుడు తాత్కాలిక, పాక్షిక కాలపు పనిని బట్టి కార్మికులను చేర్చాల్సి ఉంటుంది. ఏడుగురు కార్మికులు శాశ్వతంగా నియమించబడితే, యంత్రాల రిపేర్లకు గాను ముగ్గురు వ్యక్తుల్ని తాత్కాలికంగా నియమించడం జరిగితే (యంత్రాలు చెడిపోయి, తయారీ ప్రక్రియ కొనసాగుతూంటే) కట్టడం స్థలంలో 10 మంది పనిచేస్తూన్నట్టు పరిగణించి, దానిని ఫ్యాక్టరీగా భావిస్తారు. ఆహార పానీయాలకు సంబంధించిన సంస్థలలో, వాటిని సందర్శించే వారికి వాటిని ఇస్తూ వుంటే, వాటిల్లో అవసరమైన కనిష్ఠ సంఖ్య కంటె ఎక్కువ మంది కార్మికులున్నప్పుడు – అవి ఫ్యాక్టరీల కిందకే వస్తాయి. (AIR 1959 Mad 542) –ఉప్పు కొఠార్లలో తాత్కాలికమైన షెల్టర్లు ఉంటాయి; బహిరంగ ప్రదేశాలలో ముళ్లు ఉంటాయి. అయి నప్పటికీ అవి 'ఫ్యాక్టరీ' నిర్వచన పరిధిలోకి వస్తాయి. (ఆర్దేషిర్ హెచ్ భూవాందివాలా Vs. స్టేట్ ఆఫ్ బాంబే, 20 FJR 113).

ఉ

**కార్మికుడు (Worker)(సె. 2) (ఎల్) ఫ్యాక్టరీల (సవరణ) చట్టం 1976 ప్రకారం**

అంటే ఏదైనా తయారీ ప్రక్రియలోగాని లేదా తయారీ ప్రక్రియలో ఉపయోగించే యంత్రాల లేదా ప్రదేశంలోని ఏ భాగాన్నయినా పరిశుభ్రం చేయించడంలోగాని, తయారీ ప్రక్రియకు పరిణామం విషయంగా లేదా దానికి సంబంధించి లేదా ఆ తయారీ విధానానికి లోబడిన ఏదైనా ఇతర పనిలోగాని నేరుగా లేదా ఏజన్సీద్వారాగాని, వేతనానికి లేదా వేతనాలు లేకుండాగాని నియమితుడైన వ్యక్తి అని అర్థం. అయితే ఇందులో సాయుధ బలాల్లో ఏ సభ్యుడూ చేరడు.

అయితే ఈ చట్టంలోని ఈ నిర్వచనం కింద కార్మికులు అందరూ ఉద్యోగులైనప్పుడు ఉద్యోగులందరూ కార్మికులు కారు. ఈ చట్టం 103 సెక్షన్ ప్రకారం ఒక వ్యక్తి ఫ్యాక్టరీలో నియమితుడైనంత మాత్రాన కార్మికునిగా భావించడానికి వీలులేదు. (ఎస్. హర్‌బన్సలాల్ V. స్టేట్ ఆఫ్ కర్నాటక - 50 FJR 1977-92).

కింద పేర్కొన్న వారిని కార్మికునిగా తీర్పు ఇవ్వడమైంది.

ఎ) తయారీ ప్రక్రియలో నియమితుడైన ఏ వ్యక్తి అయినా, వేతనాల కోసం పనిచేస్తున్నా, వేతనాలు పొందకుండా పనిచేస్తున్నా, అతను కార్మికుడే(స్టేట్ ఆఫ్ బాంబే Vs. వి.ఏ.ఎస్.కె.- తాంబోలి 1955 -11- LLJ - 182 H.C. )

బి) అప్రెంటిస్ లేదా గౌరవంగా పనిచేసే ఎవరైనా ఉద్యోగి (కె.వి.వి. సరళ AIR 1959- Mad 269)

సి) నిర్వచనంలో ఇచ్చిన పరీక్షకు నిల్చినగుమస్తా కార్మికుడు (సెంట్రల్ రైల్వే వర్క్‌షాపు V.విశ్వనాథ్ AIR - 1970 - SC 488).

డి) పనినిబట్టి పనిచేసే కార్మికుడు - రెగ్యులర్‌గా పనిచేసేవాడు - సర్వీసు కాంట్రాక్టు ప్రకారం నిర్ణీత కాలానికిగానీ, నిర్ణీత వేళల్లో పనిచేయాల్సిన వ్యక్తి (శంకర బాలాజీ వాజి. V. స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర - )

ఇ) ఫ్యాక్టరీ ఆవరణలో తయారైన వస్తువుల్ని అమ్మే వ్యక్తి (లోకల్ గవర్నమెంటుV నూసేమాన్‌జీ 1933- Nag- 283).

ఎఫ్) వర్క్‌షాపులోని టైం ఆఫీసు క్లర్క్, టైంకీపర్ (గ్రాంఫోన్ కం. లిమిటెడ్, కలకత్తా V కార్మికులు -1956 -66-27 FJR 186, సెంట్రల్ రైల్వే వర్క్‌షాప్ జాన్సీ V విశ్వనాథ్, ఇతరులు 1966-1 LLJ - 717).

కింద పేర్కొన్నవారిని కార్మికులుగా పరిగణించరు.

ఎ) తన ఇష్టం వచ్చినప్పుడు ఫ్యాక్టరీకి వచ్చే పనినిబట్టి వేతనం పొందే కార్మికుడు (శంకర్ బాలాజీ వాజి V స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర - 1961-82 - 21 -FJR - 293)

బి) క్యాంటిన్‌లో పనిచేసేభాగస్థులు (స్టేట్ ఆఫ్ బాంబే ఎం.ఎం.పింకు) AIR 1960- Bom - 236)

సి) ఫ్యాక్టరీలో ఒక గదిలో ఉండే సెల్లింగ్ ఏజంట్లు (ప్రాగ్ నారాయన్ V. క్రౌన్) 1922 - Lab-78).

డి) ఉద్యోగస్తులు చేసే పనిమీద యజమానికి కంట్రోల్ లేకపోయినప్పుడు వాళ్లు కార్మికులు కారు. చింతామణిరావు V. మధ్యప్రదేశ్ ప్రభుత్వం కేసులో, నేరుగా గానీ, లేదా మరో ఏజెన్సీ ద్వారా గానీ నియమితుడైన కార్మికుడంటే, పాలక వర్గంచే జరిగిన నియామకం అనే భావాన్ని సూచిస్తుంది. పైన తెలిపినట్లు ఏ విధంగా నియామకం జరిగినప్పటికీ, రెండు సందర్భాలలో కూడా కార్మికునికి, పాలక వర్గానికి మధ్య కాంట్రాక్టు మాత్రం ఉండి తీరాలని తీర్పు ఇవ్వడం జరిగింది. కార్మికుల్ని ఒక బీడి కాంట్రాక్టరు కంట్రోల్ చేయలేనప్పుడు, కాంట్రాక్టరు స్వతంత్రుడైన వ్యక్తి కాబట్టి ఈ చట్టం కింద కార్మికులు కారు.

ఒక వ్యక్తి కార్మికుడా, కాదా అనేది తుదిగా కార్మికునికి, యజమానికీ మధ్యగల కాంట్రాక్టు షరతులపై ఆధారపడి ఉంటుందని గ్రహించాలి. యజమాని, సేవకుని సంబంధం తప్పకుండా ఉండాలి.

B R A O U

**కార్మికుల బాధ్యతలు (సె.III)**

ఫ్యాక్టరీలో ఏ కార్మికుడూ -

i) కార్మికుల శ్రేయస్సు కోసం, భద్రత కోసం, ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన అంశాలతో ఏ పనిముట్టుతోనూ, సౌకర్యంతోనూ బుద్ధిపూర్వకంగా జోక్యం చేసుకోరాదు.

ii) బుద్ధిపూర్వకంగానూ, తగిన కారణం లేకుండానూ తనకి ప్రమాదం జరిగే పనినిచేయరాదు.

iii) ఫ్యాక్టరీకి ఏ పనిముట్టుతోగానీ, పరికరంతోగానీ ఫ్యాక్టరీ కార్మికులు తమకుగానీ ఇతరులకు గానీ ఆరోగ్యానికి, భద్రతకూ, శ్రేయస్సుకూ భంగం కలిగించేటట్లు బుద్ధిపూర్వకమైన నిర్లక్ష్యంతో వ్యవహరించరాదు.

ఫ్యాక్టరీలో నియమితుడైన ఎవరైనా కార్మికుడు ఈ సెక్షన్ లోని అంశాలను, ఆజ్ఞలను అతిక్రమిస్తూ, ప్రవర్తిస్తే అతను 3 నెలల జైలు శిక్షగానీ, 100 రూ. ల జరిమానాకు గానీ లేదా రెండింటికీ గానీ బాధ్యుడవుతాడు.

**ఆకుపైయర్ (Occupier) (సె. 2 m)**

అంటే ఫ్యాక్టరీకి సంబంధించిన వ్యవహారాలపై తుది ఆధిపత్యాన్ని కలిగి ఉండే వ్యక్తి అని అర్థం. అట్లాంటి వ్యవహారాలను ఒక వేళ మేనేజింగ్ ఏజెంట్‌కు అప్పగిస్తే అట్లాంటి ఏజంట్‌ను ఆకుపైయర్‌గా పరిగణిస్తారు. మామూలు అర్థంలో ఆకుపైయర్ అంటే తానుగా గానీ, ఏజంట్‌ద్వారా గానీ ఫ్యాక్టరీని ఆక్రమించే వ్యక్తి. అతను యజమాని కావచ్చు; లీజుకు తీసుకోవచ్చు ; లేదా కేవలం లైసెన్సీ కావచ్చు. అయితే అతనికి ఫ్యాక్టరీని ఆక్రమించే హక్కు ఉండి ఉండాలి. నిర్వాహక షరతుల్ని శాసించేట్టు ఉండాలి. ఆకుపైయర్‌గా పరిగణింపబడే వ్యక్తి యజమాని అయి ఉండాలి. లేదా కనీసం ఫ్యాక్టరీని స్వాధీనంలో ఉంచుకొని, దాని వ్యవహారాలను అజమాయిషీ చేస్తూ ఉండాలి. కాబట్టి యంత్రాలను కార్మికులను, ఆఫీసును అజమాయిషీ చేయమని నిర్దిష్టమైన విధులను అప్పగించబడిన సేవకుడు ఆకుపైయర్ కాజాలడు. ఫ్యాక్టరీ ఆకుపైయర్ ఒక సంస్థ కావచ్చు; వ్యక్తుల సమూహం కావచ్చు.

ఫ్యాక్టరీల రిజిస్ట్రేషన్‌కు, లైసెన్సులు ఇవ్వడానికి, ఆమోదానికి సంబంధించిన పద్ధతిని రూపొందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను చేయవచ్చు (సె.6)

ఇంతవరకు కొన్ని పదాల నిర్వచనాలను మనం చూశాం. కార్మికుల ఆరోగ్యం, భద్రత, శ్రేయస్సుకు సంబంధించిన అంశాలను పరిశీలించే ముందు, అమలు జరిపే అధికారుల విధులను (అంటే తనిఖీ సిబ్బంది) పరిశీలిద్దాం.

B R A O U

---

## అవగాహన ప్రశ్నలు – 1

---

ఫ్యాక్టరీల చట్టం 1948 ప్రకారం ఈ కింద ఉదాహరించినవారు కార్మికులేనా?

a) రైల్వేరన్నింగ్ షెడ్‌లో పనిచేస్తున్న క్లీనరు.

b) క్యాంటీన్‌లో పనిచేస్తున్న భాగస్వాములు

c) రక్షణాదళంలోని సభ్యుడు.

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

## 9.4. తనిఖీ సిబ్బంది అధికారాలు

చట్టం అంశాలను అమలు జరపడానికి ఇన్‌స్పెక్టర్లను, చీఫ్ ఇన్‌స్పెక్టరునూ నియమించే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి ఈ చట్టం కట్టబెట్టింది.

### చీఫ్ ఇన్‌స్పెక్టర్

అఫీషియల్ గెజిట్‌లో ప్రకటించడంద్వారా ఎవరినైనా ఒక వ్యక్తిని రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ ఇన్‌స్పెక్టరును నియమించవచ్చు. చీఫ్ ఇన్‌స్పెక్టరుగా తనకు అప్పగించిన అధికారాలే కాకుండా ఇనస్పెక్టరుకు గల అధికారాలు కూడా అతను చలాయిస్తాడు.

### ఇన్‌స్పెక్టర్

ఈ చట్టంకోసం రాష్ట్ర ప్రభుత్వం అధికార గెజిట్‌లో ప్రకటించడం ద్వారా ఇన్‌స్పెక్టర్లను నియమిస్తుంది. ప్రతి జిల్లా మేజిస్ట్రేట్ ఉద్యోగ రీత్యా ఆ జిల్లాకు ఇన్‌స్పెక్టరు అవుతాడు. ఇన్‌స్పెక్టరుకు కింది అధికారాలున్నాయి : i) ఫ్యాక్టరీ అయినా, ఫ్యాక్టరీ అని భావించిన ఏదైనా స్థలంలో ప్రవేశించడం, ii) ఆవరణను, ప్లాంట్‌ను, నిర్ణీతమైన రిజిస్టర్లను తనిఖీ చేయడం, చట్ట నిర్వహణకు సంబంధించిన ఉద్దేశాలకోసం ఎవరినుంచి అయినా సాక్ష్యం తీసుకోవడం. iii) ఈ చట్టం లక్ష్యాలను కొనసాగించడానికి పేర్కొన్న ఇతర అధికారాలను వినియోగించడం.

### సర్టిఫైయింగ్ సర్జన్లు (Certifying Surgeons)

ఈ చట్టం ప్రయోజనాలకోసం రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్లను సర్టిఫైయింగ్ సర్జన్లుగా నియమించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది.

#### సర్టిఫైయింగ్ సర్జన్ విధులు

కింద పేర్కొన్న వాటికి సంబంధించిన విధులను సర్టిఫైయింగ్ సర్జన్ నిర్వర్తించవలసి ఉంది.

ఎ) యువకులను పరీక్షించడం, ధ్రువీకరణ పత్రాలను జారీచేయడం,

బి) ప్రమాదకరమైన వృత్తులలో, ప్రక్రియల్లో ఫ్యాక్టరీలో పనిచేస్తూన్న కార్మికులను పరీక్షించడం.

సి) ఏ ఫ్యాక్టరీకైనా కింది సందర్భాలలో ప్రత్యేకంగా పేర్కొన్న వైద్య పర్యవేక్షణను జరపడం.

i) ఫ్యాక్టరీలో ఉన్న పని పరిస్థితులవల్లగానీ లేదా అక్కడ జరిగే ఉత్పత్తి ప్రక్రియ స్వభావంవల్లగానీ అస్వస్థత సంభవించడం జరిగిందని నమ్మకం కుదిరినప్పుడు;

ii) ఫ్యాక్టరీలో జరుగుతున్న ఉత్పత్తి ప్రక్రియలో వచ్చినమార్పువల్లగానీ, అందులో వినియోగించు పదార్థాలలోని మార్పువల్లగానీ, ఒక నూతన ఉత్పత్తి ప్రక్రియను ప్రవేశపెట్టడం వల్లగానీ లేదా ఉత్పత్తి ప్రక్రియలో వినియోగించటానికి ఒక కొత్త పదార్థాన్ని వాడటంవల్లగానీ, ఉత్పత్తి ప్రక్రియలో నియమించిన పనివారి ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఏర్పడినప్పుడు,

iii) తమ ఆరోగ్యానికి భంగపరిచే అవకాశముండే పనిలో యువకులను నియమించినప్పుడు లేదా నియమించబోయేటప్పుడు.

కార్మికుల సంక్షేమం, భద్రత, ఆరోగ్యాలకు సంబంధించి ఈ చట్టం విస్తృతమైన అంశాలను కల్పించింది. ఈ అంశాలు ఆకుపైయర్లు లేదా మేనేజర్లపై కొన్ని బాధ్యతలను ఏర్పరిచాయి. ప్రమాదాలనుంచి, నిర్లక్ష్యాలనుంచి కార్మికులను కాపాడటానికి, తమ ఆరోగ్యానికి, భద్రతకు, సంక్షేమానికి అనువుగా ఉండే ఉద్యోగ పరిస్థితులను కల్పించుకోడానికి ఈ అంశాలు రక్షణ కల్పిస్తాయి.

BRAOU

## 9.5. కార్మికుని ఆరోగ్యానికి సంబంధించినఅంశాలు

ఫ్యాక్టరీలోని కార్మికే ఆరోగ్యాన్ని కాపాడటానికి చట్టంలోని III అధ్యాయంలో కింది అంశాలున్నాయి.

1. **పరిశుభ్రత (సె. 11 అండ్ 12)**

ప్రతి ఫ్యాక్టరీని పరిశుభ్రంగా ఉంచాలి. ఇందుకోసం ఫ్యాక్టరీ అన్ని మూలలనుంచి చెత్త, మురికిని ప్రతిరోజూ తీసివేసి. నేలను శుభ్రంగా కడగాలి. ఫ్యాక్టరీలో ఉత్పత్తి ప్రక్రియలను నిర్వహించడం వల్ల ఏర్పడే చెత్తచెదారం, తదితర వ్యర్థ పదార్థాలన్నింటినీ తీసివేయటానికి సరైనఏర్పాట్లు చేయాలి.

2. **వెలుతురు, ఉష్ణోగ్రత (సె. 13)**

ప్రతి పని గదిలోనూ శుభ్రమైన గాలి ప్రసరింపచేయటం ద్వారా కార్మికులకు సముచితమైన, సుఖవంతమైన పరిస్థితులు ఏర్పర్చడం, కార్మికులకు ఆరోగ్యభంగం కాకుండా ఉండేటట్లు అవసరమైన ఉష్ణోగ్రత కల్పించడానికి, దానిని నిలిపి ఉంచడానికి తగిన ఏర్పాట్లు చేయడం ప్రతిఫ్యాక్టరీలో జరగాలి.

3. **దుమ్ము, పొగ – ఆవిరి (సె. 14)**

జరుగుతున్న తయారీ విధానం వల్ల కార్మికులకు హానికరం, అసహ్యకరం కాగల దుమ్ముగాని, పొగగాని ఇతర అపరిశుద్ధ పదార్థాలుగాని వదిలే ప్రతిఫ్యాక్టరీ లోనూ అట్లాంటి వాటిని కార్మికులు పీల్చే అవకాశం లేకుండా లేదా అవి పనిచేసే గదిలో కమ్ముకోకుండా నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలి.

4. **కృత్రిమ చెమ్మదనం (Artificial humidiation) (సె.15)**

గాలిలోని తేమను కృత్రిమంగా పెంచడం జరిగేట్టయితే, దానికి ఉపయోగించే నీరు పరిశుభ్రంగా ఉండాలి. అందుకు చేసే పనులు కార్మికుల ఆరోగ్యం దెబ్బతినకుండా ఉండేటట్లు ఉండాలి. దీని నిమిత్తం నియమాలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికుంది.

5. **జనసమ్మర్దం (సె.16)**

ఫ్యాక్టరీ ఎక్కువ జనసమ్మర్దంతో ఉండరాదు. ఈ చట్టం అమలులోకి రాకముందే ఉన్న ఫ్యాక్టరీలలో, ఆ గది నేల మట్టం నుంచి 14 అడుగుల ఎత్తుకు మించని చోట ప్రతి కార్మికునికి 350 ఘనపుటడుగుల జాగా ఉండాలి. ఈ చట్టం అమలులోకి వచ్చినతర్వాత కట్టిన ఫ్యాక్టరీ విషయంలో కార్మికుడు 500 ఘనపుటడుగుల జాగాకు అర్హుడై ఉంటాడు.

6. **లైటింగ్ (సె.17)**

కార్మికులు పనిచేసే లేదా తిరిగే ఫ్యాక్టరీ ప్రతి భాగంలోనూ తగినంతగా ప్రకృతి సిద్ధమైన వెలుతురు గాని, కృత్రిమమైన వెలుతురుగాని, రెండూ కలిసిన వెలుతరు గాని ఉండాలి. కంటికి నొప్పిని కలిగించేది లేదా కార్మికులకు ప్రమాదాన్ని కలిగించేది ఎట్లాంటి నీడ ఏర్పడటంగాని, మెరుపుతో కూడిన కాంతి (Glare) ఏర్పడటాన్ని గాని నివారించేటందుకు తగిన చర్యలు తీసుకోవాలి.

7. **త్రాగేనీరు (సె. 18)**

సరైన చోట కార్మికులందరికీ సౌకర్యంగా చాలినంత పరిశుభ్రమైన నీరు సరఫరా చేయడానికి, నిల్వ చేడానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి.

BRAOU

8. మరుగుదొడ్లు (సె.19)

ప్రతిఫ్యాక్టరీలోనూ అన్ని వేళలా కార్మికులకు అందుబాటులో ఉండేటట్లు మరుగుదొడ్లు, మూత్ర విసర్జన శాలలు ఏర్పాటు చేయాలి. స్త్రీలకు, పురుషులకు వేర్వేరుగా ఏర్పాట్లు ఉండాలి. వాటికి తగినంత వెలుతురు, గాలి ఉండాలి. అవి పరిశుభ్రంగా, ఆరోగ్యప్రదంగా ఉండాలి.

9. ఉమ్మిపాత్రలు (Spittoons) (సె.20)

ప్రతిఫ్యాక్టరీలోనూ అనువైన ప్రదేశాల్లో చాలినన్ని ఉమ్మి పాత్రలు శుభ్రంగా, ఆరోగ్యదాయకంగా ఉంచాలి.

## 9.6 కార్మికుని భద్రతకు సంబంధించిన అంశాలు

కార్మికులకు భద్రత ఉండేటట్లు చూడటానికి IV వ అధ్యాయంలో నిబంధనలున్నాయి.

1. యంత్రం చుట్టూ కంచె ఏర్పాటు చేయడం (సె.21)

అన్ని రకాల యంత్రాలకు విధిగా కంచె ఉండాలనే విషయాన్ని ఈ సెక్షన్ ధ్రువపరుస్తుంది. ప్రతి ఫ్యాక్టరీలోనూ యంత్రాల ప్రతి ప్రమాదకరమైన భాగానికీ, గట్టికట్టడాలతో రక్షణ కల్పించాలి.

2. నడుస్తున్న యంత్రాలపైగాని, లేదా దాని సమీపంలోగానీ పనిచేయటం (సె.22)

కార్మికుల భద్రతను కాపాడేందుకు నడుస్తున్న యంత్రాలను పరీక్షించడం, ఆయిల్‌వేయడం మొదలైన పనులను బిగువుగా ఉన్న దుస్తుల్ని ధరించిన వయోజనులైన పురుషకార్మికులు మాత్రమే చేయవలసి ఉంటుంది. అట్లా పనిలో నిమగ్నమై ఉన్నప్పుడు తిరిగే 'పుల్లీ' దగ్గరున్న బెల్ట్‌ను అతను కదిలించరాదు. తన భద్రతకోసం ఇతరత్రా జాగ్రత్తలు కూడా తీసుకోవాలి.

3. ప్రమాదకరమైన యంత్రాలపైన యువకుల నియామకం (సె.23)

ప్రభుత్వం ప్రమాదకరమని ప్రత్యేకంగా పేర్కొన్న యంత్రాలపై యువకులు పనిచేయరాదు. అయితే ఆ యంత్రాలనుంచి ఉత్పన్నమయ్యే ప్రమాదాల వివరాలు, అందుపైన అతను తీసుకోవాల్సిన జాగ్రత్తలను అతనికి వివరించి, సరైన తర్ఫీదును చాలినంతగా ఆ యంత్రం పని విషయంలో ఇచ్చిగానీ లేదా ఆ యంత్రాన్ని నడిపే విషయంలో సంపూర్ణ పరిజ్ఞానాన్ని, అనుభవాన్ని గడించిన మరో వ్యక్తి అజమాయిషీలో ఉంచిగానీ, అతనిని అనుమతించవచ్చు.

4. స్ట్రయికింగ్ గేర్, విద్యుచ్ఛక్తిని నిలుపుదలచేసే పద్ధతులు (సె. 24)

ప్రతి ఫ్యాక్టరీలోనూ స్ట్రియికింగ్ గేర్, లేదా పటిష్ఠమైన ఇతరత్రా యాంత్రిక సాధనాలను అమలుపరచాలి. ఉపయోగంలో లేనప్పుడు డ్రైవింగ్ బెల్ట్‌లను షాఫ్ట్‌లమీద తిరగనివ్వరాదు. ప్రతి పని గదిలోనూ అత్యయిక పరిస్థితుల్లో యంత్రాలు నడుస్తున్నప్పుడు విద్యుచ్ఛక్తిని నిలిపి వేసే తగిన సాధనాలను అమర్చి, అవి పని చేసేటట్లు చూడాలి.

5. స్వయంచలిత యంత్రాలు (సె. 25)

ఈ యంత్రాలలో ఉన్న అడ్డంగా పోయే భాగం ఏదీ కూడా, అది మోసే పదార్థాలూ, స్థిరమైన కట్టడానికి దేనికి కూడా 18 అంగుళాల తక్కువ దూరంలో నడిచేటట్లు అనుమతించరాదు.

6. **కొత్త యంత్రాల కేసింగ్ (సె.26)**

విద్యుచ్ఛక్తితో నడిపే ప్రమాదకరమైన యంత్రాలకు గేరింగ్, గార్డింగ్, సింకింగ్ మొదలైన వాటికి సంబంధించి చట్టం ప్రకారం ప్రమాదాల నివారణకు కేసింగ్ అమర్చాలి. 1949 ఏప్రెల్ 1 తర్వాత అమర్చిన ఈ యంత్రాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. ఈ సెక్షన్ అంశాలను అమలుపరచకుండా ఎవరైనా యంత్రాలను ప్రత్యక్షంగా గానీ, ఏజంట్ ద్వారా గానీ అమ్మినా, అద్దెకిచ్చినా 3 నెలల శిక్షకు గానీ, రూ.500/– జరిమానాకు గానీ, రెండింటికి గానీ పాత్రుడవుతాడు. సె. 26 (2)

7. **కాటన్ ఓపెనర్ల దగ్గర స్త్రీల, పిల్లల నియామకం నిషేధం (సెక్షన్ 27)**

(1) కాటన్ ఓపెనర్ పనిచేస్తున్నప్పుడు కాటన్‌ను ప్రెస్ చేయడానికి స్త్రీని గానీ, పిల్లవాడ్ని గానీ ఫ్యాక్టరీలో ఏ భాగంలోనూ నియమించరాదు. (2) కాటన్ ఓపెనర్ యొక్క ఫీడ్ ఎండ్ (feed end) ను డెలివరీ ఎండ్ (delivery end) ను నిర్ణీతమైన ఎత్తువరకు ప్రత్యేకించినట్లయితే, ఫీడ్ ఎండ్ గల భాగంలో స్త్రీలను, పిల్లలను నియమించవచ్చు.

8. **బరువును పైకెత్తే సాధనాలు, పైకి తీసుకొనిపోయే సాధనాలు**

ఈ సాధనాలను గట్టి వస్తువులు, పదార్థాలతో కట్టి, చక్కటి యంత్ర సాధనాలుగా తయారుచేసి, సక్రమంగా నిర్వహిస్తూ ఉండాలి. వీటి చుట్టూ కంచె ఏర్పాటు చేసి గేట్ల ద్వారా లోపలికిదారులను ఏర్పర్చాలి. ప్రతి ఆరు నెలలకొకసారైనా తగిన వ్యక్తి చేత పరీక్ష చేయించి వాటి వివరాలను ఇందు నిమిత్తమై నిర్వహిస్తున్న ఒక రిజిస్టరులో ఎక్కించాలి. బరువు పైకెత్తే, పైకి తీసుకొనిపోయే సాధనాల మార్గాలను తగిన బందోబస్తుతో రక్షణ కల్పించాలి. భద్రంగా పైకెత్తే, తీసుకొనిపోయే గరిష్ట బరువుల్ని నిర్ణయించాలి. అంతకు మించి హెచ్చు బరువుల్ని తీసుకొని పోరాదు.

9. **పైకెత్తే యంత్రాల కొనుగోలు, తాళ్లు మొదలయినవి (సెక్షన్ 29)**

క్రేన్ల భాగాలు, పైకెత్తే ఇతర యంత్రాల భాగాలు తరుచుగా పని చేయడంవల్ల ప్రమాదాలు సంభవించవచ్చు. ఈ పరిస్థితినుంచి రక్షణ ఏర్పాటుగా ఇట్లాంటి యంత్రాల భాగాలన్నీ గట్టి వస్తువులతో పటిష్టంగా నిర్మించాలి. కనీసం సంవత్సరానికొకసారైనా వాటిని తగిన అర్హత ఉన్న వ్యక్తి చేత పరీక్ష చేయించాలి. అట్లాంటి పరీక్ష వివరాలను తెలిపే ఒక రిజిస్టరును ఉంచాలి.

10. **తిరిగే యంత్రాలు (Revolving machinery) (సెక్షన్ 30)**

గ్రైండింగ్ కార్యకలాపం జరిగే ఫ్యాక్టరీలోని ప్రతి గదిలోనూ, గ్రైండింగ్ స్టోన్ లేదా ఎబ్రెసివ్ వీల్ తిరిగే వేగాన్ని తెలియజేస్తూ నోటీసును విధిగా ఉంచాలి. నోటీసులో తెలిపిన వేగాలు ఎట్టి పరిస్థితుల్లోనూ దాటిపోరాదు.

11. **ప్రెజర్‌ప్లాంట్ Plessure Plant (సెక్షన్ 31)**

ప్రెజర్‌ప్లాంట్ వాతావరణ ఒత్తిడికి మించి ఎక్కువ ఒత్తిడితో పనిచేయకుండా ఉండటానికి అవసరమైన చర్యలను సమర్థవంతంగా తీసుకోవాలి.

12. **నేలలు, మెట్లు, దారులు (స .32)**

ప్రతి ఫ్యాక్టరీలోనూ నేలలు, మెట్లు, దారులు మొదలైన వాటిని గట్టిగా నిర్మించి, పరిశుభ్రంగా ఉంచాలి. భద్రత కల్పించాల్సి వచ్చినప్పుడు హాండ్ రెయిల్స్ పెట్టాలి. ఎవరైనా పనిచేడానికి వీలుగా ప్రవేశ మార్గాలను సురక్షితంగా ఉంచాలి.

13. **గోతులు, మురుగు కాలవలు, నేల ఆవరణలు కంచెలతో భద్రపరచాలి (సె. 33)**

**14. అపరిమితమైన బరువులు (సె.34)**

గాయాన్ని కలిగించే విధంగా ఏ ఫ్యాక్టరీలోనూ హెచ్చు బరువుగా ఉన్న వస్తువుల్ని ఎత్తటానికి, మోయటానికి ఏ కార్మికుణ్నీ నియమించరాదు.

**15. కళ్లకు రక్షణ ఏర్పాట్లు (సె. 35)**

అపరిమిత కాంతికి గురిచేసే పనుల వల్లగానీ, ఉత్పత్తి ప్రక్రియ నుంచి వెలువడే ద్రవ్యాలవల్లగానీ కంటికి గాయాలూ కాకుండా ఉండే నిమిత్తమై, ఇట్లాంటి ప్రక్రియల దగ్గర పనిచేసే వారికి స్క్రీన్లుగానీ, కళ్ళజోళ్లుగానీ అందజేయాలి. ప్రతి కార్మికుడూ ఈ సాధనాలను తప్పనిసరిగా ఉపయోగిస్తూ ఉండాలి.

**16. ప్రమాదకరమైన పొగల గురించి రక్షణ జాగ్రత్తలు (సె.36)**

ప్రమాదకరమైన పొగలు వచ్చే గదులలోకి, గోతుల్లోకి టాంకుల్లోకి లేదా పైపులు మొదలైన వాటిల్లోకి అవసరమైన సైజులో మనిషి పనిచేయటానికి ఏర్పాటు చేసిన మార్గముంటే తప్ప. ప్రమాదంలో ఇరుక్కోవటానికి అవకాశమున్నంత దూరంలోకి ఏ కార్మికుడినీ పోనివ్వరాదు.

**17. దుమ్ము, గ్యాస్, ప్రేలుళ్లు మొదలైన వాటి నుంచి రక్షణ ఏర్పాట్లు (సె. 37)**

ఏ ఫ్యాక్టరీలో నైనా ఏ తయారీ ప్రక్రియ అయినా దుమ్ముగానీ, గ్యాస్‌గానీ, లేదా ఆవిరిగానీ, కలిగిస్తే, వాటి నివారణకు కింద పేర్కొన్న చర్యలను తీసుకోవాలి. ఎ) తయారీలో ఉపయోగించే ప్లాంట్ లేదా యంత్రాలకు సమర్థవంతంగా కంచె వేయడం (బి) అట్లాంటి పొగను, ఆవిరిని, దుమ్మును, తొలగించడం లేదా అరికట్టడం (సి) నిప్పు చెలరేగటానికి వీల్లేకుండా గట్టిగా మూత వేసే ఏర్పాట్లు చేయడం.

**18. అగ్నిప్రమాదాల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు (సె. 38)**

అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తప్పించుకోవడానికి ఫ్యాక్టరీలోనూ మార్గాలను ఏర్పరచాలి. ప్రతి ఫ్యాక్టరీలోను బయటికి దారి చూపు తలుపులను తాళం వేసి ఉంచరాదు. అట్లావేసి ఉంచితే అవసరమైన సమయాల్లో వాటిని తియ్యడానికి వీలుండదు. తలుపులన్నిటినీ బయటికి తెరవడానికి వీలుగా నిర్మించి ఉండాలి.

19. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తప్పించుకొనే మార్గాలను నిర్దేశిస్తూ, అగ్నిని ఆర్పి వేసే సాధనాలను ఏట్లా ఏర్పాటు చేయాలో తెలి యజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను చేయవచ్చు. భవనాలను భద్రంగా ఉపయోగించుకోవచ్చునో లేదో అనే విషయాన్ని తెలుసుకోడానికి వాటికి సంబంధించిన డ్రాయింగులను, స్పెసిఫికేషన్లను, ఇతర వివరాలను ఫ్యాక్టరీ మేనేజరు నుంచి తెప్పించవచ్చు. లేదా కొన్ని పరీక్షలు జరిపి వాటి ఫలితాలను తనకు తెలుపవలసిందని మేనేజరును ఇన్‌స్పెక్టరు కోరవచ్చు.

**20. భవనాలు, యంత్రాల భద్రత (సె. 40)**

భవనాల, యంత్రాల భద్రత కోసం నిర్ణీతమైన తేదీకి ముందుగానే ఎట్లాంటి చర్యలు తీసుకోవాలో ఇన్‌స్పెక్టరు ఫ్యాక్టరీ మేనేజరుకు లిఖిత పూర్వకంగా తెలియజేయవచ్చు. ఒక ప్రమాదం వెంటనే సంభవించనున్నట్లయితే ఆ భవనాలకు చేయవలసిన మరమ్మత్తులను లేదా మార్పులను చేసేటంత వరకు ఆ భవనాలను ఉపయోగించకుండా నిషేధిస్తూ వ్రాత పూర్వకంగా ఉత్తర్వును మేనేజరుకు జారీ చేయవచ్చు.

## 9.7 కార్మికుల సంక్షేమానికి సంబంధించిన అంశాలు

ఫ్యాక్టరీల్లోని కార్మికుల సంక్షేమాన్ని మెరుగుపరచడానికి ఉద్దేశించిన నిబంధనలు V వ అధ్యాయంలో ఉన్నాయి. ప్రతి ఫ్యాక్టరీలోను.

BRAOU

**1. కడుక్కునే సదుపాయాలు (సె. 2)**

1. ప్రతి ఫ్యాక్టరీలో కార్మికుల కోసం కడుక్కునే నిమిత్తం (washing) తగిన, చాలినన్ని సౌకర్యాలను కల్పించాలి.

2. స్త్రీల, పురుషుల కోసం వేర్వేరు సదుపాయాలను కల్పించాలి.

3. అట్లాంటి సౌకర్యాలను సులభంగా అందుబాటులో ఉంచాలి. అంతేకాకుండా ఆ సౌకర్యాలు పరిశుభ్రంగా ఉండాలి.

**2. విడిచిన బట్టల్ని నిల్వ ఉంచుకోవటానికి, ఆర్చుకోవటానికి సదుపాయాలు (సె.43)**

ప్రతి ఫ్యాక్టరీలోను పనిచేసే వేళల్లో ధరించని దుస్తులను ఉంచుకోడానికి, తడిసిన దుస్తులను ఆరబెట్టుకోడానికి తగిన ఏర్పాట్లు చెయ్యాలి.

**3. కూర్చోవడానికి సదుపాయాలు (సె.44)**

ఫ్యాక్టరీలో తప్పని సరిగా నిలబడి మాత్రమే పనిచేసే కార్మికులు, విశ్రాంతి తీసుకునే అవకాశాలు వచ్చినప్పుడు వారు కూర్చోవడానికి అనువైన ఏర్పాట్లు చేయాలి. (సె.44)

**4. ప్రథమ చికిత్స (సె.45)**

ప్రథమ చికిత్స సాధనాలను ప్రతి ఫ్యాక్టరీలోను అందుబాటులో ఉంచాలి.

**5. క్యాంటీను (సె.46)**

250 మందికి మించి కార్మికులు పనిచేస్తున్న ఫ్యాక్టరీలలో కార్మికుల కోసం ఫ్యాక్టరీ యజమాని క్యాంటీన్‌లను ఏర్పాటు చేయాలి. అంతేకాకుండా తగిన సంఖ్యలో విశ్రాంతి గదులను, భోజన గదులను, ఫలహారశాలలను, మంచినీటి సదుపాయంతో ఏర్పాటు చేయాలి. విశ్రాంతి గదులను, భోజనం చేసే గదులను తగినంత వెలుతురుతో, గాలి ధారాళంగా వీచేటట్లు, పరిశుభ్రంగా నిర్వహిస్తుండాలి.

**6. ఆశ్రయములు, విశ్రాంతి, మరియు భోజన గదులు (సె. 47)**

ఎక్కడైతే 150 మంది కాని అంతకంటే ఎక్కువ కార్మికులు నియమించబడుతారో అక్కడ వారికి తగినన్ని మంచినీటి వసతితో సహా విశ్రాంతి గదులు, భోజన గదులు ఏర్పాటు చేయాలి.

**7. క్రీచెస్ (Creches)(సె.48)**

50 మందికి మించిన స్త్రీ కార్మికులు ఉన్న ప్రతి ఫ్యాక్టరీలోను ఆ కార్మికుల ఆరుసంవత్సరాల లోపుగల పిల్లల ఉపయోగార్థమై అనువైన గదులను ఏర్పాటు చేసి నిర్వహించాలి. ఆ గదులకు తగినంత వసతి, గాలి, వెలుతురు ఉండి, అవి పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉండాలి. పిల్లలను జాగ్రత్తగా పరిరక్షించడంలో శిక్షణ పొందిన స్త్రీలు ఆ గదులకు బాధ్యత వహించాలి. పసిపిల్లలకు ఉచితంగా పాలు, తినుబండారాలు ఇచ్చే ఏర్పాట్లు చెయ్యాలి. అవసరమైన విరామ సమయాల్లో తల్లులు వారి వారి పిల్లలకు పాలు పట్టే ఏర్పాట్లు చేయించాలి.

**8. వెల్‌ఫేర్ ఆఫీసరు**

ప్రతి ఫ్యాక్టరీలోను 500, అంతకుమించి కార్మికులను నియమించినప్పుడు ఆ ఫ్యాక్టరీ యజమాని నిర్ణీతమైన సంఖ్యలో సంక్షేమ అధికారులను నియమించాలి. అట్లాంటి అధికారుల విధులను, అర్హతలను సర్వీసు నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించవచ్చు.

BRAOU

పైన పేర్కొన్న సంక్షేమ కార్యకలాపాలను అమలు పరచకుండా ఏ ఫ్యాక్టరీనైనా, ఏ తరగతులకు చెందిన ఫ్యాక్టరీలనైనా మినహాయింపు చేసే అధికారాన్ని సె. 50 రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తున్నది. అయితే కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లను ఆ ఫ్యాక్టరీలు జరిపి ఉండాలి. కార్మికుల సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడంలో కార్మికుల ప్రతినిధుల జోక్యం ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం కోరవచ్చు.

## 9.8. సారాంశం

ఏప్రిల్ 1, 1949 నాడు ఫ్యాక్టరీల చట్టం 1948 అమలులోకి వచ్చింది. ఈ చట్టం ముఖ్య ఉద్దేశాలు

i) పనిలోని ప్రమాదాలు, ఉద్యోగానికి సంబంధించిన ప్రమాదాలనుంచి కార్మికులను సంరక్షించడం.

ii) పనిగంటలకు సంబంధించి కొన్ని నిబంధనలను విధించడం.

iii) కార్మికుని ఆరోగ్య సంరక్షణకు సంబంధించి 11 నుంచి 20 సెక్షన్‌లలో చేయడం జరిగింది.

**ఈ సెక్షన్‌లలోని విషయాలు**

i) పరిశుభ్రత (సె. 11,12)

ii) గాలి వెలుతురు, ఉష్ణోగ్రత (సె. 13)

iii) దుమ్ము, ధూళి, ఆవిరి (సె. 14)

iv) గాలిలోని కృత్రిమ వెచ్చదనం (సెక్షన్ 15)

v) సంకులం (సెక్షన్ 16)

vi) క్రాంతి (సె. 17)

vii) త్రాగే నీరు ఏర్పాటు అధికారి (సె. 18)

viii) మరుగుదొడ్లు, మూత్రశాలలు (సె. 19)

ix) ఉమ్మితొట్లు (సె. 20)

సెక్షన్‌లో 21 నుంచి 40 వరకు (అధ్యాయంIV) కార్మిక భద్రతకు సంబంధించిన ఏర్పాట్లు పొందుపరచడం జరిగింది.

ఈ సెక్షన్లు యంత్రాల చుట్టూ కంచె (సె.21) పనిచేస్తున్న యంత్రం మీద లేదా దాని పరిసరాలలో ఆవి (సెక్షను - 22), ప్రమాదకరమైన యంత్రాలమీద యువకులను నియమించడం (సె. 23) శక్తిని నిలిపి వేసే సాధనాలు (సె. 24) స్వతహాగా పనిచేసేయంత్రాలు (సెక్షన్ 25), క్రొత్త యంత్రాలకు భద్రత (సె. 26) మొదలైన వాటిని గురించి చెబుతున్నవి.

కార్మికుల సంక్షేమం గురించిన ఏర్పాట్లు చాప్టరు V లో సెక్షను 42 నుంచి 50 వరకు పొందు పరచడం జరిగింది.

సెక్షను 42 ప్రకారం ప్రతిఫ్యాక్టరిలో

i) శుభ్రపరుచుకోడానికి తగిన సదుపాయం ఏర్పాటు చేసి నిర్వహించాలి.

ii) పురుషులకు, స్త్రీలకు ప్రత్యేకంగా, విడివిడిగా సదుపాయాలు ఏర్పాటు చేయాలి.

iii) అటువంటి సదుపాయాలు శుభ్రంగా ఉండి, అందరికీ అందుబాటులో ఉండాలి.



BRAOU

## 9.9 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

a) కార్మికుడు కాదు

b) కార్మికుడు కాదు.

c) కార్మికుడు కాదు.

## 9.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**A. ఈ కింది వాటికి 15 పంక్తులలో జవాబు వ్రాయండి.**

1. ఫ్యాక్టరీ, ఆకుపైయర్ వీటిని నిర్వచించండి.
2. ఫ్యాక్టరీలో స్త్రీలకు, పిల్లలకు పనిగంటలేమిటి?
3. కార్మికుల భద్రత నిమిత్తం ఫ్యాక్టరీ చట్టంలోని అంశాలను విశదీకరించండి.
4. ఫ్యాక్టరీల చట్టం 1948 రూపొందించడంలో ఉద్దేశమేమిటి ?
5. ఫ్యాక్టరీల చట్టం 1948 ప్రకారం 'కార్మికుడు' తయారీ ప్రక్రియ అనే పదాలను వివరించండి.
6. కింద పేర్కొన్నవారు కార్మికులు అవునో కాదో తెలియజేయండి.
   ఎ) రైల్వే రన్నింగ్ షెడ్ క్లీనర్
   బి) సంస్థలో పనిచేసే కార్మికులు
   సి) ఫిల్మ్ స్టూడియోలో పనిచేసే ఆర్టిస్టులు
7. ఫ్యాక్టరీల చట్టం 1948 కింద ఇన్‌స్పెక్టర్ల నియామకం పద్ధతిని వివరించండి.
8. ఫ్యాక్టరీల చట్టంలో నిర్వచించినట్లు 'వయోజనుడు' కిశోరుడు' మధ్య వ్యత్యాసమేమిటి?

**B. ఈ క్రింది వాటికి 30 పంక్తులలో జవాబు వ్రాయండి.**

9. ఫ్యాక్టరీని ప్రారంభించేముందు, దానిని ఆక్రమించే ముందు చట్టం ప్రకారం ఆకుపైయర్ ఇచ్చే నోటీసును పేర్కొంటూ ఫ్యాక్టరీల ఆమోదం, లైసెన్సింగ్, రిజిస్ట్రేషన్‌లకు సంబంధించి నియమాలను చర్చించండి.
10. ఫ్యాక్టరీల చట్టం, 1948 కింద ఇన్‌స్పెక్టర్ల అధికారాలు, విధులేమిటి?
11. సంక్షేమ అధికారుల అర్హతలు, విధులకు సంబంధించి ఫ్యాక్టరీల చట్టం అంశాలేమిటి?
12. సర్టిఫైయింగ్ సర్జన్లు ఎవరు ? వారి విధులను వివరించండి.
13. భవనాలకు అగ్ని ప్రమాదం నుంచి రక్షణ కల్పించేందుకు ఫ్యాక్టరీల చట్టంలో రూపొందించిన అంశాలేమిటి ?

## 9.12 పదకోశం

I) **కిశోరుడు :** 15 వ ఏడు పూర్తి అయి 18 వ సంవత్సరం పూర్తికాని వ్యక్తి

II) **వయోజనుడు :** 18 వ ఏడు పూర్తి అయిన వ్యక్తి

III) **బాలుడు :** 15 సంవత్సరాల వయస్సు పూర్తికాని వ్యక్తి.

BRAOU

# భాగం – 10 : ఫ్యాక్టరీల చట్టం – 1948 –II

## విషయక్రమం


10.0 ఉద్దేశాలు
10.1 పరిచయం
10.2 వయోజనుల పనిగంటలు
10.3 అదనపు పనికి అదనపు వేతనం
10.4 వయోజన కార్మికుల రిజిష్టరు
10.5 స్త్రీలను నియమించడం
10.6 యువకులను నియమించడం
10.7 సంవత్సరంలో వేతన సెలవు
10.8 కొన్ని ప్రత్యేక అంశాలు
10.9 జరిమానా విధింపు విధానాలు
10.10 సారాంశం
10.11 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
10.12 మాదిరి పరీక్షా ప్రశ్నలు
10.13 సిఫారసు చేసిన పుస్తకాలు


## 10.0 ఉద్దేశాలు

ఈ భాగంలో వయోజనుల పనివేళలు, స్త్రీలను, యువకులను నియమించడం, సంవత్సరంలో వేతనం సెలవు మొదలైన వాటికి సంబంధించిన న్యాయ పరమైన అంశాలను గురించి చర్చించడమైనది.

ఈ భాగం పూర్తి అయిన తరువాత మీరు

- వయోజన కార్మికుల పనివేళలను క్రమబద్దం చేయడం లోని అంశాలను తెలుసుకోగలరు.
- అదనపు పనికి అదనపు వేతనం ఇచ్చే అంశాలను గురించి అర్థం చేసుకోగలరు.
- వయోజన కార్మికుల రిజిష్టరును నిర్వహించు అంశాలను చర్చించగలరు.
- స్త్రీలను, యువకులను పనిలో నియమించుటకు సంబంధించిన అంశాలను విశదీకరించగలరు.
- సంవత్సరానికి జీతంతో సెలవు జరిమానాల విధింపులకు సంబంధించిన ప్రత్యేక అంశాలను వివరించగలరు.

## 10.1 పరిచయం

కార్మికుల సంక్షేమం, ఆరోగ్యం, భద్రతలకు సంబంధించిన అంశాలను గురించి ఫ్యాక్టరీల చట్టం, 1948 (12 వభాగం) లో చర్చించడమైనది. తయారీ విధానం, ఫ్యాక్టరీ కార్మికుడు మొదలైన ముఖ్యమైన పదాల నిర్వచనాలను కూడా చెప్పడమైనది. వయోజనుల పనివేళలు, రిజిష్టర్ల నిర్వహణ, స్త్రీలు, యువకులను పనిలో నియమించడం సంవత్సరంలో వేతనంతో సెలవు మొదలైన వాటికి సంబంధించిన న్యాయపరమైన అంశాలను గురించి ఈ భాగంలో చర్చించడం జరిగింది.

BRAOU

## 10.2 వయోజనుల పనిగంటలు (Working hours of adults)

ఫ్యాక్టరీలో వయోజన కార్మికుల పని గంటలు క్రమబద్ధీకరణ గురించిన నిబంధనలు ఇట్లా ఉన్నాయి.

**1. వారం వారీ పనిగంటలు (సె. 51)**

ఏ వారంలో గాని 48 గంటలు మించి ఏ ఫ్యాక్టరీలోనూ వయోజన కార్మికుని పనిచేయమని కోరకూడదు. పనిచేయ నివ్వరాదు.

**2. రోజువారీ గంటలు (సె. 54)**

సెక్షన్ 51 లో పేర్కొన్న నిబంధనకు లోబడి ఏ రోజున వయోజన కార్మికుని 9 గంటలకు మించి పని చేయమని కోరరాదు; పని చేయ నివ్వరాదు. అయితే చీఫ్ ఇన్‌స్పెక్టరు నుంచి ముందుగా అనుమతి పొంది, షిఫ్టుల మార్పును సులభం చేయడానికి ఈ పరిమితిని పెంచవచ్చు.

**3. విశ్రాంతికోసం విరామ సమయాలు (సె. 55)**

ఏ కాలమైనా 5 గంటలకు మించకుండా ఉండేటట్లుగాను, కనీసం అరగంట విశ్రాంతి వ్యవధి లేకుండా ఏ కార్మికుడూ వరసగా 5 గంటలకు మించి పని చేయకుండా ఉండేటట్లుగానూ చూస్తూ ఫ్యాక్టరీలోని వయోజన కార్మికుల దైనిక పనికాలం ఏర్పాటు కావాలి. రాష్ట్ర ప్రభుత్వంగాని, దాని నియంత్రణకు లోబడి చీఫ్ ఇన్‌స్పెక్టరుగాని ఏదైనా ఒక ఫ్యాక్టరీని ఈ నియమాల నుంచి నిర్దిష్టమైన కారణాలను వ్రాతపూర్వకమైన ఉత్తర్వుద్వారా మినహాయించవచ్చు. కాని ఏ పరిస్థితులలోనూ, కార్మికుడు వ్యవధి లేకుండా పనిచేసే మొత్తం పని గంటలు ఆరుకుమించరాదు (సె. 55. (1) (2) ).

**విస్తరణ, రాత్రి షిఫ్టులు, అతివ్యాపన షిఫ్టులు విస్తరణ (సె. 56)**

వయోజన కార్మికుని విశ్రాంతి వ్యవధితో కలిసి పదిన్నర గంటలకు మించి పోకుండా ఉండేటట్లు వయోజన కార్మికుని పని గంటలు ఏర్పాటు చేయాలి. కాని చీఫ్ ఇన్‌స్పెక్టరు వ్రాతపూర్వకంగా నిర్దిష్టం చేసిన కారణాలకు పెరుగుదల కాలాన్ని 12 గంటలకు పెంచవచ్చు.

**రాత్రి షిఫ్టులు (సె. 57)**

ఫ్యాక్టరీలో అర్ధరాత్రి దాటాక కార్మికుడు షిఫ్టుమీద పనిచేస్తే –

ఎ) పూర్తి రోజుకుగాను వారపు లేదా పరిహారపు సెలవు రోజు అంటే, షిఫ్టు పూర్తయిన తర్వాత ప్రారంభమై వరుసగా వచ్చే 24 గంటల కాలమని అర్థం.

బి) తరువాత వచ్చే రోజు (Following day) అంటే, షిఫ్టు సమాప్తమైన తర్వాత ప్రారంభమై వచ్చే 24 గంటలని అర్థం. అర్థరాత్రి తర్వాత అతడు పనిచేసిన పని గంటలను గత దినం (Previous day) కిందే లెక్కిస్తారు.

**అతివ్యాపన షిఫ్టు నిషేధం (సె. 58)**

ఒకే సమయంలో అదే రకమైన పనిచేయడంలో ఒకనికి మించిన పని వారి రిలేలను నియమించే విధంగా షిఫ్టుల పద్ధతిని ఏ ఫ్యాక్టరీలోనూ ఏర్పాటు చేసి పని జరపరాదు. రాష్ట్ర ప్రభుత్వంగాని, దాని నియంత్రణకు లోబడి చీఫ్ ఇన్‌స్పెక్టర్‌గాని, స్పష్టంగా పేర్కొన్న షరతుల మీద ఏదైనా ఫ్యాక్టరీగాని, లేదా ఒక తరగతికి చెందిన ఫ్యాక్టరీలను గాని, ఫ్యాక్టరీలలో ఒక డిపార్ట్‌మెంట్‌ను లేదా సెక్షన్‌ను గాని, లేదా ఏదైనా తరగతికి లేదా వర్ణనకు చెందిన కార్మికులను గాని రాష్ట్ర ప్రభుత్వం లేదా దాని నియంత్రణకు లోబడి చీఫ్ ఇన్‌స్పెక్టర్‌గాని వ్రాతపూర్వకమైన ఉత్తర్వుద్వారా లేదా నిర్దిష్ట కారణాల ననుసరించి మినహాయించవచ్చు.

BRAOU

## 10.3 అదనపుపనికి అదనపు వేతనాలు (సె. 59)

1. ఏరోజు నైనా 9 గంటలకు మించి గానీ లేదా ఏ వారంలోనైనా 48 గంటలు మించిగాని ఒక కార్మికుడు పనిచేస్తే, అతనికి మామూలుగా చెల్లించే వేతనాల రేటుకు రెండింతల రేటు చొప్పున అతను పని చేసిన ఓవర్‌టైమ్‌కు హెచ్చు వేతనాన్ని చెల్లించాలి.

2. 'వేతనాల సాధారణ రేటు' అంటే, మామూలు వేతనం + కార్మికునికి హక్కుద్వారా తక్కువ ధరలకు ఆహార ధాన్యాలు, తదితర వస్తువుల్ని అమ్మే సౌకర్యాన్ని, నగదు రూపంలో మదింపు చేయగా వచ్చిన విలువతో సహా, ఇతర భత్యాలు అని అర్థం. అయితే బోనస్, ఓవర్‌టైంకు వేతనాలు ఇందులో చేరవు.

3. ఫ్యాక్టరీ కార్మికునికి పనినిబట్టి వేతనం (Piece rate basis) ప్రాతిపదికపైన వేతనాలు చెల్లిస్తుంటే, గత కాలెండర్ నెలలో అదే రకమైన గానీ, అట్లాంటి పనిమీద గానీ వారు వాస్తవంగా పని చేసిన రోజుల సంపూర్ణమైన ఆర్జనకు రోజువారి సగటుకు సమానంగా కాలాన్ని బట్టి వేతనం చెల్లించే రేటు ఉంటుందని భావించడమవుతుంది. అయితే ఆ నెలలో ఓవర్‌టైం పని జరిగి ఉండాలి. అట్లాంటి టైం రేట్లను ఆ కార్మికుల సాధారణ వేతనాల రేట్లుగా పరిగణిస్తారు. (సెక్షన్ 59(3) అయితే గత కాలెండర్ నెలలో అదే రకమైన గానీ, అట్లాంటి పనిమీద గానీ పని చేయని కార్మికుని విషయంలో, వారం రోజుల్లో అతను వాస్తవంగా పనిచేసి ఆర్జించిన మొత్తానికి రోజువారీ సగటు లెక్కించి, దానిని టైం రేటుగా భావించడమవుతుంది. ఆ వారంలో ఓవర్‌టైం పని జరిగి ఉండాలి.

4. ఆహార ధాన్యాలను, ఇతర వస్తువులను రాయితీ ధరకు అమ్మడం ద్వారా కార్మికులకు కలిగిన ప్రయోజనంతో సమానంగా ఉండే వ్యయాన్ని ఒక ప్రామాణిక కుటుంబానికి అవసరమయ్యే ఆహార ధాన్యాలు తదితర వస్తువుల గరిష్ట పరిమాణం ప్రాతిపదికపైన నగదు రూపంలో సమమైన విలువను మదింపు చేస్తారు. ప్రామాణిక కుటుంబం (standard family) అంటే కార్మికుడూ, అతని భార్యా, 14 సంవత్సరాల లోపుగల ఇద్దరు పిల్లలు. అంటే మొత్తం మీద ముగ్గురు వయోజన వినిమయ యూనిట్లు. వయోజన వినిమయ యూనిట్లు అంటే 14 సంవత్సరాలకు పైబడి వున్న పురుషుడు,14 సంవత్సరాల లోపుగల పిల్లవాని యొక్క వినిమయ యూనిట్‌ను 0.8, 0.6 రేటు చొప్పున ఒక వినిమయ యూనిట్‌గా లెక్కించడం.

5. రాష్ట్ర ప్రభుత్వం కింది నియమాల్నిచేయవచ్చు :

ఎ) ఆహార ధాన్యాలు, ఇతరత్రా వస్తువులను రాయితీ ధరలకు అమ్మడం ద్వారా కార్మికునికి కలిగే నగదు రూపంలో సమమైన ప్రయోజనాన్ని మదింపు చేసే పద్ధతి.

బి) పై అంశాలు అమలు జరపటానికి ఫ్యాక్టరీలో ఉంచాల్సిన రిజిస్టర్లు.

**రెండుపార్లు చేసే ఉద్యోగం (double employment) పైన ఆంక్షలు (సె. 60)**

ఇందునిమిత్తమై పేర్కొన్నకొన్ని పరిస్థితులలో తప్ప, ఒకరోజున ఒక ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికుడు అదే రోజున మరో ఫ్యాక్టరీలో పని చేయటాన్ని అనుమతించడంగానీ, కోరడం గానీ జరుగరాదు.

**వయోజనుల పని గంటల నోటీసు (సె. 61)**

వయోజనకార్మికులకు పనిచేసే కాలవ్యధుల నోటీసును ప్రతిఫ్యాక్టరీలో ప్రదర్శించాలి. ఈ ఆచారాన్ని తూచ తప్పకుండా పాటించాలి. ఆ నోటీసు ప్రతిరోజూ వయోజన కార్మికులు ఏయే కాలవ్యవధుల్లో పని చేస్తారో స్పష్టంగా చూపెట్టాలి.

రాష్ట్ర ప్రభుత్వం వయోజనులు పనిచేసే కాలవ్యవధుల నోటీసు రూపాలను, వాటిని నిర్వహించాల్సిన తీరును నిర్ణయించవచ్చు. ఫ్యాక్టరీలో పని వ్యవస్థలో మార్పువల్ల నోటీసులో కూడా మార్పు చేయాల్సి వస్తే, ఆ మార్పును జరపబోయే ముందుగా దానిని రెండు నమూనాలలో ఇనస్పెక్టరుకు తెలపవచ్చు.

BRAOU

## 10.4 వయోజన కార్మికుల రిజిష్టరు (సె. 62)

ప్రతి ఫ్యాక్టరీ యొక్క మేనేజరు కింది అంశాలను చూపుతూ వయోజన కార్మికుల రిజిష్టరును మెయింటెయిన్ చేయాలి:

ఎ) ఫ్యాక్టరీలో పనిచేసే ప్రతి వయోజన కార్మికుని పేరు;

బి) అతని పని స్వభావం;

సి) అతను చేరివున్న గ్రూపు, ఒకవేళ ఉంటే;

డి) అతని గ్రూపు షిఫ్టులపైన పని చేస్తుంటే, అతను ఏ రిలే (relay) కు చెందినది.

ఇ) ఇందు నిమిత్తమై నిర్దేశించిన ఇతర వివరాలు.

ఈ రిజిష్టరు పని గంటల కాలంలో అన్ని వేళలా, లేదా ఫ్యాక్టరీలో ఏపనైనా జరుగుతూన్న కాలంలో ఇనస్పెక్టరుకు లభ్యమయ్యే విధంగా ఉండాలి. ఒకవేళ మేనేజరు గైరుహాజరైతే, ఇనస్పెక్టరు ఉత్తర్వును మన్నిస్తూ సముచితమైన ఏర్పాట్లను చేయాలి. అయితే ఈ సెక్షన్ లో కోరుతున్న వివరాలను ఫ్యాక్టరీ దైనందిన కార్యక్రమంలో ఒక భాగంగా నిర్వహిస్తున్న హాజరు పట్టి (master roll) లోగానీ, రిజిష్టరులో గానీ చూపుతున్నట్టు ఇనస్పెక్టరు సంతృప్తిపడితే, అతను అట్లాంటి హాజరు పట్టీని లేదా రిజిష్టరును కార్మికులకుసంబంధించి అందులో చూపిన వివరాల మేరకు వయోజన కార్మికుల రిజిష్టరుగా పరిగణించవచ్చు. ఫ్యాక్టరీలో ప్రదర్శించిన కాలవ్యవధుల నోటీసుకు భిన్నంగా గానీ, ఫ్యాక్టరీ వయోజన కార్మికుల రిజిష్టర్లో కార్మికుని పేరు ఎదురుగా పేర్కొన్నదానికి భిన్నంగా గానీ ఏ వయోజన కార్మికుడూ పని చేయడానికి వీల్లేదు.

ఉపాధికల్పన రిజిష్టరు (employment register) తాజాగా వుందని చెప్పాలంటే రోజు రోజుకి వ్యక్తుల పేర్లు అందులో ఉండాలి; వారి పని గంటలు, వారి ఉద్యోగ స్వభావం వ్రాసి ఉండాలి. ప్రతి సంవత్సరమూ ఆ రిజిష్టరు కొత్తగా వ్రాయాలి. 12 నెలల పాటు దానిని దాచి పెట్టాలి. ఆ రిజిష్టరులో ఒక వ్యక్తి పేరు నమోదై ఉంటే చట్టం పరిధిలో ఆ వ్యక్తి కార్మికునిగా పరిగణింపబడతాడు.

### వారం వారం సెలవులు (Weekly holidays) (సె. 52)

వారంలో మొదటిరోజున అంటే ఆదివారం వయోజన కార్మికునికి సెలవుదినం ఉండాలని సెక్షన్ 52 చెబుతూన్నది. అయితే ఆ కార్మికుడు ఆదివారం రోజు పనిచేయాల్సి వస్తే, అతనికి మరో రోజును పూర్తి సెలవుదినంగా ఇవ్వాల్సి ఉంటుంది. ఆ రోజువారంలో మొదటి రోజుకు అటుగానీ ఇటుగానీ మూడు రోజులలోపు ఉండాలి. కార్మికుడ్ని ఆదివారం రోజు నియమిస్తూన్నట్టు ఒక నోటీసును ఇన్స్పెక్టర్ కార్యాలయానికి మేనేజరు పంపి, ఆమేరకు ఇంకో నోటీసు ఫ్యాక్టరీలో ప్రకటించాలి. కాని కార్మికుడు సెలవు లేకుండా వరుసగా పదిరోజులు పనిచేసేతీరులో మాత్రం ప్రత్యామ్నాయపు రోజును నిర్ణయించరాదు.

### పరిహారపు సెలవు రోజులు (Compensating holidays) (సె. 53)

ఈ చట్టం ఏర్పాటు చేసిన వారం వారం సెలవు విషయంలో, ఈ చట్టం నిబంధనల ననుసరించి ఒక ఉత్తర్వుద్వారా గానీ లేదా నిబంధన ద్వారా గానీ ఏ ఫ్యాక్టరీనైనా లేదా అందులోని కార్మికుల్ని గాని మినహాయించడటం వల్ల, అదే సెక్షన్ కింద లభించే వారం వారం సెలవులను కార్మికుడు కోల్పోవడం జరిగితే, ఆ కార్మికునికి అదే నెలలో గాని, లేదా వెంటనే ఆ తర్వాత వచ్చే రెండు నెలల్లో గానీ, అతడు పోగొట్టుకొన్న సెలవుల సంఖ్యకు సరి సమాన మైన సెలవు దినాలను అనుమతించాలి.

## అవగాహన ప్రశ్న – 1

ఫ్యాక్టరీలో స్త్రీల నియామకానికి సంబంధించిన ప్రత్యేక న్యాయాంశాలను తెలుపండి.

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

## 10.5 స్త్రీల నియామకం (Employment of Women)

స్త్రీ కార్మికుల రక్షణ కోసం ఫ్యాక్టరీలో చట్టం ఎన్నో అంశాలను రూపొందించింది. ఈ చట్టం నిబంధనలు వయోజనులైన పురుష కార్మికులకు, స్త్రీ కార్మికులకూ వర్తిస్తాయి. అయితే కొన్ని ప్రత్యేకమైన అంశాలను వయోజనులైన స్త్రీ కార్మికులకు సంబంధించి ఈ చట్టం రూపొందించడమైంది. ఆ అంశాలు ఇట్లా ఉన్నాయి.

### 1. పని చేస్తున్న యంత్రాల వద్ద పని (సె. 22)

నడుస్తున్న యంత్రాన్ని సర్దుబాటు చేయడానికి గానీ నూనెవేయడానికిగాని లూబ్రికేట్ చేయడానికిగానీ, పరిశుభ్రం చేయడానికిగానీ లేదా నడుస్తూన్న యంత్రాలలోని కదిలే భాగాలమధ్య పనిచేయటానికిగానీ ఏ ఫ్యాక్టరీలోనైనా స్త్రీ కార్మికులను నియమించరాదు.

### 2. కాటన్ ఓపనర్స్ వద్ద స్త్రీల నియామకం నిషేధం (సె. 27)

కాటన్ ఓపనర్ పనిచేస్తూన్నప్పుడు కాటన్‌ను ప్రెస్ చేయడానికి ఫ్యాక్టరీలో ఏ భాగంలోనైనా స్త్రీ కార్మికుల్ని నియమించరాదు. కొన్ని సందర్భాలలో ఈ నిషేధాన్ని సడలించవచ్చు.

### 3. క్రెచ్‌లు (Creches) (సె. 48)

(ఇదివరకే చర్చించడమైంది).

### 4. పని గంటలు (సెక్షన్లు 51& 54)

వారానికి 48 గంటలు మించిగానీ, ఏరోజునైనా 9 గంటలు మించిగానీ ఏ స్త్రీ కూడా పనిచేయరాదు; పనిచేయించరాదు.

### 5. స్త్రీల నియామకం మీద ఆంక్షలు (సె. 66)

ఉదయం 6 గంటలనుంచి సాయంత్రం 7 గంటలలోపు తప్ప మిగతా వేళల్లో ఫ్యాక్టరీలోని పనికి ఏ స్త్రీని నియమించరాదు. పరిమితులను రాష్ట్ర ప్రభుత్వం మార్చవచ్చు. అయితే ఈ మార్పు రాత్రి 10 గంటలు, తెల్లవారు ఝామున 5 గంటలమధ్య స్త్రీని నియమించడానికి అనుమతించదు. అంతేకాకుండా వారం వారం వచ్చే సెలవు రోజుగానీ, లేదా మరేరకమైన సెలవురోజుగానీ వచ్చిన తర్వాత తప్ప, స్త్రీ కార్మికుల విషయంలో షిఫ్టులను మార్చరాదు.

BRAOU

### 6. ప్రమాదకరమైన ఆపరేషన్లు (సె. 87)

ఫ్యాక్టరీలో జరిగే ఏ ఆపరేషన్ (ప్రక్రియ) వల్ల కార్మికునికి శారీరక గాయం కలగవచ్చుననిగానీ విషప్రయోగం గానీ, వ్యాధిగానీ సంక్రమించవచ్చునని గానీ రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయపడితే ఆ ప్రక్రియలో స్త్రీల నియామకాన్ని నిషేధించవచ్చు; పరిమితం చేయవచ్చు.

## 10.6 యువకుల నియామకం (Employment of young persons)

అధ్యాయం VII యువకుల నియమకాన్ని గురించి చర్చిస్తుంది. పిల్లవాడు (Child) గానీ, కిశోరుడు (Adolescent) కాని వ్యక్తిని యువకుడని నిర్వచించడమైంది. 14 సంవత్సరాల వయస్సును పూర్తిచేయని పిల్లలను ఏ ఫ్యాక్టరీలో నైనా పనిచేయడాన్ని నిషేధించడం మైంది. కిశోరుడుకూడా ధ్రువీకరించే సర్జన్ నుంచి పని చేయడానికి తగివున్నట్లు ధ్రువపత్రాన్ని సమర్పించనిదే, ఫ్యాక్టరీలో పని చేయడానికి అర్హుడు కాడు. ఆ ధ్రువ పత్రాన్ని తెలుపుతూ అతను 'టోకెన్‌ను దగ్గరుంచుకోవాలి. సదరుధ్రువపత్రాన్ని పొందిన కిశోరుడు చట్టపరంగా అన్ని కార్యకలాపాలకూ వయోజనుడిగా పరిగణించబడతాడు. అయితే 17 సంవత్సరాల ప్రాయాన్ని పొందని ఏ కిశోరుడూ ఫ్యాక్టరీలో రాత్రిపూట పని చేయడానికి అర్హుడు కాదు. అతను పనిచేయడానికి అనుమతి ఇవ్వరాదు. ఈ నియమం నిమిత్తం 'రాత్రి' అంటే పన్నెండు గంటలపాటు వరసగా ఉన్న, కాలం, ఇందులో రాత్రి 10 గంటల నుంచి ఉదయం 7 గంటల మధ్య కాలంలో వరుసగా వచ్చే 7 గంటల పాటు కాలంలో ఉండే విరామకాలం కూడా చేరి ఉంటుంది. (సె. 70) ఫ్యాక్టరీలో వయోజనుడిగా ధ్రువపత్రం పొందని కిశోరుడు ఫ్యాక్టరీల చట్టం కార్యకలాపాలకు పిల్లవానిగానే పరిగణించడం జరుగుతుంది. (సె. 70) (2) ఘన్‌హెన్‌వాలాV. బి.కె. పట్నాయక్ (1964) 2. ఎల్.ఎల్. జె. 551)

పిల్లలకు పని గంటలు, పనికి సంబంధించిన కాలవ్యవధులనోటీసు (సెక్షన్లు 71 & 72)

1. ఫ్యాక్టరీలో ఏ పిల్లవాడినైనా,

ఏ) ఏ రోజునైనా నాలుగున్నర గంటలకు మించి

బి) రాత్రిపూట – నియమించరాదు : పని చేయడానికి అనుమతి ఇవ్వరాదు.

'రాత్రి' అంటే వరసగా వున్న 12 గంటల కాలం. అందులో రాత్రి 10 గంటల, ఉదయం 6 గంటల మధ్య విరామ కాలం చేరి ఉంటుంది. (సె. 71) (1).

2. పిల్లల పనికాలాన్నిరెండు షిఫ్టులకు పరిమితం చేయాలి. అవి పరివ్యాప్తమై ఒక దానిపై మరొకటి ఉండటం గానీ, 5 గంటలకు మించి విస్తృతం కావటం గానీ జరగరాదు. పిల్లవానిని ఒక్కొక్కడిని ఏదో ఒక రిలేలో మాత్రమే నియమించాలి. చీఫ్ ఇన్‌స్పెక్టరు నుంచి ముందుగా వ్రాతపూర్వకమైన అనుమతిని పొందితే తప్ప, ఈ రిలేను ఏ 30 దినాల లోను ఒక్క సారికి మించి మార్చరాదు. (సె. 71 (2).

3. వారం వారం సెలవులకు సంబంధించిన 52 వ సెక్షన్‌లోని నిబంధనలు పిల్లలకు కూడా వర్తిస్తాయి. ఏ రోజునైనా అప్పటికే ఒక ఫ్యాక్టరీలో పనిచేస్తున్న పిల్లవానిని అదే రోజున మరో ఫ్యాక్టరీలో పని చేయించరాదు. (సె. 71 (4).

4. పిల్లలను నియమించిన ప్రతి ఫ్యాక్టరీలోనూ వారి పని కాల వ్యవధుల్ని తెలిపే నోటీసును ప్రముఖంగా ప్రదర్శించాలి. పిల్లల రిజిస్టరు ఒక దానిని నిర్వహించాలి. అందులో వారి పని వివరాలను, పని స్వభావాన్ని, ధ్రువపత్రం సంఖ్య, ఇతరత్రా విషయాలు ఉండాలి. బాల కార్మికునికి ధ్రువీకరించే సర్జన్‌చేత పరీక్షింప జేయించి, తాను వాస్తవంగా చేస్తున్న పనికి తగిన వాడని ధ్రువపత్రాన్ని పొందమని ఇన్‌స్పెక్టరు ఏ ఫ్యాక్టరీ మేనేజరునైనా ఆదేశించవచ్చు. అర్హత పత్రం ఫ్యాక్టరీలలో పనిచేసే పిల్లల, కిశోరుల భౌతిక ప్రమాణాలు, ఇతరత్రా విషయాలను గురించి రాష్ట్ర ప్రభుత్వానికి నియమ నిబంధనలను రూపొందించే అధికారముంది.

BRAOU

## 10.7 వేతనాలలో వార్షిక సెలవు (Annual leave with wages)

కార్మికులకు వేతనాలతో కొంత కాలం మేరకు సెలవు మంజూరు చేయడానికి సెక్షన్లు 78 నుంచి 84 వరకు అనుమతించడమైంది.

### రోజుల సంఖ్య

క్యాలెండరు సంవత్సరంలో ప్రతి కార్మికుడూ ఫ్యాక్టరీలో 240 రోజులు గానీ, అంతకు మించి గానీ పని చేసి ఉంటే, తర్వాత కాలెండర్ సంవత్సరంలో కింద పేర్కొన్న రేటు ప్రకారం లెక్కించిన రోజులకు వేతనాలతో సెలవు లభిస్తుంది.

i) వయోజనుడైతే, గతించిన కాలెండరు సంవత్సరంలో పని చేసిన ప్రతి 20 రోజులకు ఒక రోజు;

ii) పిల్లవాడైతే, గతించిన కాలెండర్ సంవత్సరంలో పని చేసిన ప్రతి 15 రోజులకు ఒక రోజు (సె. 79 (1)

240 రోజులు గానీ, అంతకంటె ఎక్కువగానీ కాల వ్యవధిని లెక్కించడానికి కింది పద్ధతి అవలంబిస్తారు.

i) లే ఆఫ్ చేసిన ఏ రోజైనా ;

ii) స్త్రీ కార్మికుల విషయంలో, 12 వారాలకు మించకుండా ఎన్ని రోజులు పొటైనా ప్రసూతి సెలవు;

iii) సెలవు అనుభవించిన సంవత్సరానికి ముందు సంవత్సరంలో సంపాదించుకున్న సెలవు.

పైన పేర్కొన్నవన్నీసదరు 240 లేదా అంతకు మించిన రోజులు గణించటానికి ఆ ఫ్యాక్టరీలో ఆ కార్మికుడు పని చేసిన రోజులుగా పరిగణించాల్సి ఉంటుంది. అయితే ఈ రోజులకు అతను సెలవు సంపాదించలేడు.

ఈ నియమం కింద ఇవ్వాల్సిన సెలవు, ఆ సెలవు కాలం మధ్య లేదా అంత్యంలో వచ్చే సెలవు రోజులు కలవకుండా ఉండాలి. ఈ నియమం మేరకు కాలెండర్ సంవత్సరమంటే, ఏ సంవత్సరంలోనైనా జనవరి ఒకటో తేదీతో మొదలయ్యే 12 మాసాల కాలం అని అర్థం. జనవరి ఒకటో తేదీన ఉద్యోగం ప్రారంభమైన కార్మికుడు ఆ కాలెండర్ సంవత్సరంలో మిగిలిన మొత్తం రోజులలోనాలుగింట మూడొంతుల రోజులు పనిచేసి ఉంటే, క్లాజు లలో (i) (ii) చెప్పిన రేటు ప్రకారం వేతనంతో సెలవులకు అర్హుడవుతాడు. సె. 79(2) సంవత్సరం జరుగుతూ ఉండేటప్పుడు కార్మికుడు ఉద్యోగ విముక్తుడైతే, లేదా డిస్మిస్ అయితే, సంపాదించిన సెలవుకు అర్హుడయ్యేందుకు పైన చెప్పిన పూర్తి కాలం పనిచేయక పోయినప్పటికీ, అతడు పై విధంగానే వేతనంతో సెలవులకు అర్హుడవుతాడు. (సె. 79 (3) (11), (12). ఈనియమం ప్రయోజనాలకు, సగం లేదా అంతకు మించిన భిన్నంలో వచ్చే సెలవు ఒక పూర్తి దినం సెలవుగాను, సగానికి తగ్గిన భిన్నంలో వచ్చే సెలవును శూన్యంగాను భావించాలి. (సె. 79)(4)(5). కాలెండర్ సంవత్సరంలో ఇవ్వదగిన సెలవు నంతటినీ గానీ, కొంత భాగాన్ని గాని తీసుకొనేందుకు సెలవు మొదలయ్యే దినానికి 15 రోజులకు తగ్గకుండా ముందే ఆ ఫ్యాక్టరీ మేనేజరు అర్జీ పెట్టుకోవచ్చు. పారిశ్రామిక వివాదాల చట్టం సెక్షన్ 2 (n) నిర్వచనం ప్రకారం ప్రజోపయోగ సేవా సంస్థ (Pubic utility service) లో నియమితుడైన కార్మికుడైతే తన సెలవు మొదలయ్యే దినానికి 30 రోజుల ముందే అర్జీ పెట్టుకోవాలి. ఒకే సంవత్సరంలో మూడుసార్లకు మించి సెలవు తీసుకోరాదు. (సె. 79 (6).

కార్మికుడు తన అస్వస్థత కాలాన్నికవర్(Cover) చేసేటట్లు తనకు ఇవ్వాల్సిన వేతనంతోటి సెలవును వినియోగపరుచుకోదలిస్తే, పైన చెప్పిన కాలంలోపల అర్జీపెట్టుకోక పోయినప్పటికీ, అతనికి ఆ సెలవు మంజూరు చేయాలి. ఆ సందర్భాలలో అర్జీ పెట్టిన తేదీనుంచి 15 రోజుల లోపల, లేదా ప్రజోపయోగ సేవా సంస్థ విషయంలో 30 రోజుల లోపల వేతనాలు చెల్లించాలి. (సె. 79 (7).

BRAOU

సెక్షన్ 81 ననుసరించి 4 రోజులకు తగ్గకుండా సెలవును పొందిన వయోజన కార్మికునికి, 5 రోజులకు తగ్గకుండా పిల్లవానికీ, సెలవు ప్రారంభమయ్యే ముందుగానే, వారికి అనుమతించిన సెలవు కాలానికి వేతనాన్ని చెల్లించాలి. కార్మికునికి సెలవుకి వెంటనే ముందు జరిగిన నెలలో అతడు పనిచేసిన రోజులకు అతడు ఆర్జించిన మొత్తం వేతనాలపై దినసరి సరాసరికి సమానమైన రేటు ప్రకారం ఈ మొత్తాన్ని చెల్లించాలి. ఈ సరాసరి మొత్తాన్ని కనుక్కోవడంలో, అతడు ఆర్జించిన వేతనాల మొత్తంలో ఓవర్‌టైం మొత్తాన్ని, బోనస్ మొత్తాన్ని చేర్చరాదు. అయితే అతనికి చెల్లించిన కరువు భత్యం మొత్తాన్ని తగ్గింపు రేట్లతో అతనికి ఆహారధాన్యాలు, మరి ఇతర వస్తువుల్ని అమ్మటం వల్ల వచ్చిన ప్రయోజనానికి సమానమైన నగదు మొత్తాన్ని ఈ మొత్తానికి చేర్చాలి.

తగ్గింపురేట్లపై కార్మికునికిజరిపిన అమ్మకాల వల్ల అతనికి చేకూరిన ప్రయోజనానికి సమానమైన నగదు మొత్తాన్ని ఇందు నిమిత్తమై పేర్కొన్న కాలాలలో వీలైనంత తరుచుగా లెక్కకడుతూ ఉండాలి. ఒక ప్రామాణిక కుటుంబానికి అనుమతించే ఆహారధాన్యాలు, ఇతర వస్తువుల గరిష్ఠ పరిమాణం ప్రాతిపదికపైన ఈ లెక్కను తయారు చేస్తారు. సెలవు కాలానికి ఈ విధంగా రావలసిన వేతనాన్ని వేతనాల చెల్లింపు చట్టం, 1936 (Payment of Wages Act 1936) లోని సెక్షన్ కింద విలంబిత వేతనంగా రాబట్టుకోవచ్చు (సె. 82) 79 సెక్షన్‌లో నిర్దేశించిన దానికంటె దీర్ఘ కాలానికి గైరుహాజరైన కార్మికుడు తన సెలవు ప్రయోజనాలను కోల్పోడు. అతను కేవలం అధికంగా గైరుహాజరైన కాలానికి మాత్రం సెలవు వేతనాలను కోల్పోతాడు. (ఎస్. శర్మ సివిల్ జడ్జి ఎ ఐ ఆర్. (1961 - SC 664).

సర్వీసు కాంట్రాక్టుకుగానీ, అగ్రిమెంట్‌కు (పరిష్కారంతో సహా) గానీ, అవార్డు నిబంధనల కిందగానీ, ఇతరత్రా ఏ న్యాయశాస్త్రం కిందగానీ ఒక కార్మికుని హక్కుకు భిన్నంగా సెలవుకుసంబంధించిచట్టం అంశాలను అమలుపరచడానికి వీల్లేదు.

## 10. 8 ప్రత్యేక అంశాలు

విద్యుచ్ఛక్తి సహాయం లేకుండా 20 మంది కంటె తక్కువమందిని, విద్యుచ్ఛక్తి సహాయముండి 10 మందికంటె తక్కువ మందిని నియమించి లేదా ఫ్యాక్టరీలో పని చేసే కార్మికులను దాని సొంతదారు నియమించకపోయినప్పటికి అతని అనుమతితో గానీ లేదా అతనితో ఒక ఒప్పందం చేసుకోవడం ద్వారా గానీ కార్మికుల్ని నియమించి ఉత్పత్తి ప్రక్రియ జరిపే ఏ ప్రదేశానికైనా, ఈ చట్టంలోని కొన్ని లేదా అన్ని నిబంధనలు వర్తింపజేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి అధికారాలను సెక్షన్ 85 కట్టబెడుతూన్నది. అయితే ఈ సెక్షన్ అంశాలు సొంతదారు తన కుటుంబం సహాయంతో నడిపే ఉత్పత్తి ప్రక్రియకు వర్తించవు. ఫ్యాక్టరీలు చేసే పనివల్ల, అందులో పనిచేసే కార్మికులకు శారీరక అస్వస్థత గానీ,గాయాలు గానీ, విషం సోకడంగానీ అపాయాలు సంభవించవచ్చునని, వాటినికంట్రోల్ చేయడానికి, క్రమబద్ధం చేయడానికి ప్రత్యేకమైన నిబంధనలనురాష్ట్ర ప్రభుత్వం జారీ చేయవచ్చు. (సెక్షన్ 87).

## 10.9 అపరాధసుంకాలు – పని విధానాలు (Penalties and Procedures)

ఫ్యాక్టరీ చట్టం యొక్క 92 నుంచి 106 వరకూ గల సెక్షన్లు కొన్ని అపరాధసుంకాలను వివరిస్తుంది.

**A అపరాధాలకు సాధారణ అపరాధ సుంకం (సె. 92).**

I. ఈచట్టంలో అన్యదా విధింపబడి, నిబంధనలకు లోబడి తగిన చర్య తీసుకొంటే తప్ప ఈ చట్టానికి లేదా దాని కింద జారీ అయిన నిబంధనలకు లేదా ఉత్తర్వులకు విరుద్ధంగా ఫ్యాక్టరీలో గానీ లేదా దానికి సంబంధించిన విషయంలోగానీ తీసుకొన్న చర్యకు ఫ్యాక్టరీ ఆకుపైయర్ లేదా మేనేజరు ఉమ్మడిగా గానీ, లేదా వ్యక్తి గతంగా గానీ నేరానికి బాధ్యుడయి, ప్రతి నేరానికి 3 నెలల వరకు కఠిన జైలు శిక్ష లేదా రూ. 2,000/- వరకు అపరాధసుంకం

BRAOU

లేదా రెండింటి విధింపుకు గురిఅవుతారు. అధ్యాయం IV(భద్రతకు సంబంధించి) చెందిన అంశాలనుగానీ, సెక్షన్ 87 కింద నిబంధనలనుగానీ, (ప్రమాదకరమైన ఆపరేషన్‌కు సంబంధించి) ఉల్లంఘించినట్లయితే, అందువల్ల దుర్ఘటనజరిగి, ప్రమాదకరమైన శారీరక గాయంగానీ, మరణంగానీ సంభవించినట్లయితే, మరణించినసందర్భాలలో అపరాధ సుంకం రూ. 1,000/-లకు తక్కువ కాకుండా, ప్రమాదకరమైన శారీరక గాయం జరిగినప్పుడు రూ. 5000/-లు అపరాధసుంకం విధించడమవుతుంది.

**II. జైలు శిక్ష విధింపు తర్వాత పెంచిన అపరాధ సుంకం (సె. 94).**

సెక్షన్ 92 కింద ఏ వ్యక్తి అయినా శిక్షింపబడినట్లయితే, ఆ అంశాన్ని ఉల్లంఘిస్తూ మళ్లీ ఏదైనా నేరం చేసినట్లయితే, తర్వాత చేసిన నేరానికి అతనికి 6 నెలల కఠిన శిక్ష గానీ, లేదా రూ. 2,000/-లకు తగ్గకుండా, రూ. 5,000/-వరకు జరిమానా గానీ లేదా రెండూ గానీ విధించవచ్చు. అయితే తగిన ప్రత్యేక కారణాలను చూపించి కోర్టువారు రూ. 2,000/-లకు తగ్గించి జరిమానా విధించవచ్చు.

**III** ఇన్‌స్పెక్టరును అవరోధించినందుకుఅపరాధ సుంకం.

IV. నకిలీ ఫిజికల్‌ఫిటినెస్ సర్టిఫికేట్‌ను జారీ చేసినందుకు అపరాధ సుంకం

V. పిల్లలను డబుల్ ఎంప్లాయిమెంట్‌లో అనుమతించినందుకు అపరాధసుంకం.

**B వేరాల గుర్తింపు (Cognizance of Offences)**

ఈ చట్టం కింద ఏ నేరాన్ని అయినా ఇన్‌స్పెక్టరు ఫిర్యాదు గానీ లేదా అతని వ్రాత పూర్వకమైన ఉత్తర్వు గానీ లేనిదే ఏ న్యాయస్థానంకూడా గుర్తించరాదు. ఈ చట్టం కింద ఏనేరం ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటుకు గానీ లేదా ఒకటో తరగతి మేజిస్ట్రేటుకు గానీ తక్కువ స్థాయి న్యాయస్థానం విచారణ చేయరాదు. (సెక్షన్ 105 (1) (2).

ఈ చట్టం ప్రకారం శిక్షింపదగిన ఏ నేరమైనా గానీ, ఆనేరం జరిగిందని ఇన్‌స్పెక్టరు నోటీసుకు వచ్చిన 3 నెలల లోపల ఫిర్యాదు చేస్తే తప్ప ఏ న్యాయాస్థానం కూడా అంగీకరించరాదు.

**C. అప్పీళ్లు (సె. 107)**

ఈచట్టం ప్రకారం ఇన్‌స్పెక్టరు నుంచి వ్రాతపూర్వకమైన ఉత్తర్వులను పొందిన మేనేజరుగానీ, ఫ్యాక్టరీ ఆకుపైయర్ గానీ, తనకు అట్లాంటి ఉత్తర్వులు ముట్టిన 30 రోజుల లోపల, దీనికోసం నియమించిన అధికారికి అప్పీలు చేసుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం దీని పరంగా చేసిన నిబంధనలకు లోబడి ఆ అధికారి ఉత్తర్వును ఖాయం చేయవచ్చు; మార్చవచ్చు; తలకిందులు చేయవచ్చు.

**D. నోటీసుల ప్రకటన (సె. 108)**

చట్టపరంగా ప్రకటించవలసిన నోటీసులతో పాటు, చట్టం నిబంధనలలోని ముఖ్య భాగాలను, ఇన్‌స్పెక్టరు పేరు, చిరునామా, ధ్రువీకరించే సర్జను పేరు, చిరునామా ఫ్యాక్టరీలో ప్రకటించాలి. (సె. 108 (1)).

**E. నివేదికలు (Returns) సె. 110**

తన అభిప్రాయం మేరకు అవసరమైన నివేదికలను అప్పుడప్పుడు గానీ, నియతకాలికంగా గానీ ఫ్యాక్టరీల యజమానుల, ఆకుపైయర్లు, లేదా మేనేజర్లు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు జారీ చేయవచ్చు.

**నిబంధనలు చేయడానికి ఆదేశాలు జారీచేయడానికి అధికారం (సెక్షన్లు 112, 113 & 115)**

ఈ చట్టం తాలూకు కార్యకలాపాల కోసం అవసరమని తోచిన నిబంధనలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వడమైంది. (సె. 112). ఈ చట్టం విధులను నిర్వర్తించే నిమిత్తం రాష్ట్రం ప్రభుత్వానికి ఉత్తర్వులిచ్చే అధికారాన్ని కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వడమైంది. (సె. 113).

## 10. 10 సారాంశం

**వయోజనుల పనివేళలు**

ఫ్యాక్టరీలో వయోజనుల పనివేళలను క్రమబద్దం చేయడంలో ఈ కింది నియమాలను పాటించాలి.

**1) వారంలో గంటలు (సెక్షను 51) :** ఏవయోజన కార్మికుడైనా వారంలో 48 గంటలకు పైగా ఫ్యాక్టరీలో పనిచేయనీయరాదు. పనిచేయడానికి అనుమతించరాదు.

**2) రోజువారి పనిగంటలు (సెక్షన్ 54)** ఏవయోజన కార్మికుడు కూడా ఒక రోజులో 9 గంటలకంటే ఎక్కువ పనిచేయరాదు. పనిచేయడానికి అనుమతించరాదు.

**3) విశ్రాంతి విరామం (సెక్షన్ 55)**

ఫ్యాక్టరీలో ప్రతి కార్మికుడికి ప్రతి 5 గంటలపనికి కనీసం అరగంట విశ్రాంతికోసం విరామం ఉండేటట్లుగా పనివేళలను ఏర్పాటుచేయాలి.

**అదనపు పనివేళలకు అదనపు వేతనం**

ఒక కార్మికుడు ఫ్యాక్టరీలో ఏరోజైనా 9 గంటలకంటే ఎక్కువగా లేక ఏ వారంలోనైనా 48 గంటలకంటే ఎక్కువగా పనిచేసినపుడు చేసిన అదనపు పని గంటలకు సాధారణ వేతనరేటుకు రెండింతల వేతనానికి అర్హుడు(సె. 59 (1).

**స్త్రీలను, యువకులను పనిలో నియమించడం.**

ఫ్యాక్టరీల చట్టంలో స్త్రీలకు రక్షణ విషయంలో చాలా ఏర్పాట్లు చేయడంజరిగింది. వయోజన స్త్రీ కార్మికులకు సంబంధించి చట్టంలోని కొన్ని ఏర్పాట్లు ఈ కింది విధంగా ఉన్నవి.

1) ఏ యంత్రమైన చలనంలో ఉన్నపుడు హానిజరిగే అవకాశం ఉన్నపుడు వాటిని శుభ్రం చేయడానికి గాని, నూనె వేయడానికి గాని ల్యూబ్రి కేట్ చేయడానికిగాని యంత్రానికి ఏదైనా సర్దుబాటు చేయడానికి గాని ఏ స్త్రీ కార్మికురాలిని నియమించరాదు.

2) దూది బేళ్లను తయారుచేయడానికి, ఫ్యాక్టరీలో ఏ భాగంలోనైనా 'కాటన్ ఓపెనర్' పనిచేసేటపుడు స్త్రీ కార్మికురాలిని నియమించరాదు.

3) ఏ వారంలో నైన 48 గంటలు లేదా ఏరోజులో నైనా 9 గం॥ పై బడి పనిచేయడానికి ఫ్యాక్టరీలో ఏ స్త్రీ కార్మికురాలిని నియమించరాదు.

4) రోజులో 4 1/2 గం ॥ పైనగాని , రాత్రివేళలలో గాని చిన్న పిల్లలను పనికి నియమించరాదు, పనికి అనుమతించరాదు.

**ఒక సంవత్సరంలో వేతనంతో ఇచ్చే సెలవు**

సెక్షన్లు 78 నుంచి 84 వరకు కార్మికులకు వేతనంతో సెలవులను మంజూరు చేయడానికి సంబంధించిన ఏర్పాట్లు పొందుపరచడం జరిగింది.

ఒక కేలండరు సంవత్సరంలో 240 లేదా అంతకంటే ఎక్కువ రోజులు పనిచేసినపుడు ప్రతి కార్మికునికి తరువాత సంవత్సరంలో ఈ కింది లెక్క ప్రకారం వేతనంతో కూడిన సెలవు ఇవ్వవలెను.

i) వయోజనులైతే, ముందు సంవత్సరంలో పనిచేసిన ప్రతి 20 రోజులకు ఒకరోజు

BRAOU

ii) బాలకార్మికులైతే, ముందు సంవత్సరంలో పనిచేసిన ప్రతి 15 రోజులకు ఒక రోజు (సె. 79 (1).

## 10.11 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

a) నడుస్తున్న యంత్రాలపై లేదా నడుస్తున్న యంత్రాలలోని కదిలే భాగాల మధ్య పనిచేయడానికి ఏ ఫ్యాక్టరీలో నైనా స్త్రీలను నియమించరాదు. (సెక్షన్ 22).

b) కాటన్ ఓపెనర్ల వద్ద పనిచేయడానికి స్త్రీలను నియమించరాదు. (సె. 27).

c) 30 గానీ అంతకంటే ఎక్కువమంది స్త్రీలు పనిచేస్తున్నట్లైతే, క్రెచ్‌ను ఏర్పాటు చేయాలి. (సె. 48)

d) ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 7 గంటల్లోపు మాత్రమే స్త్రీలను పనికి నియమించాలి. (సె. 66).

e) స్త్రీల ఆరోగ్యానికి ప్రమాదకరమైన ఉత్పత్తి ప్రక్రియలో స్త్రీలను నియమించరాదు (సె. 87).

## 10.12 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**A. ఈ కింది వాటికి 15 పంక్తుల్లో జవాబులు వ్రాయండి**

1. ఫ్యాక్టరీలో రెండుసార్లు చేసే ఉద్యోగంపై ఆంక్ష ఏమిటి?
2. వయోజన కార్మికుల రిజిస్టర్‌లోని అంశాలేమిటి?
3. ఫ్యాక్టరీలో యువకుల నియమానికి సంబంధించిన ఫ్యాక్టరీ చట్టంలోని అంశాలను పరిశీలించండి.
4. ఫ్యాక్టరీ చట్టంలోని వారం వారం సెలవులకు సంబంధించి నియమాలేమిటి?
5. ఓవర్‌టైంకు అదనపు వేతనాలకు చెందిన ఫ్యాక్టరీల చట్టం, 1948 అంశాలను పేర్కొనండి.
6. ఫ్యాక్టరీల చట్టం, 1948 కింద కార్మికుల బాధ్యతలేమిటి?
7. ఫ్యాక్టరీల చట్టం, కింద వివిధ నేరాలకు విధించిన అపరాధ సుంకాలేమిటి?
8. అతి పర్యాప్త షిఫ్టులకూ, రాత్రి షిఫ్టులకూ వ్యత్యాసమేమిటి?
9. ఫ్యాక్టరీలో వయోజన కార్మికుల రిజిస్టర్ నిర్వహించడానికి హేతుపూర్వకమైన కారణమేమిటి?

**B. ఈ క్రింది వాటికి 30 పంక్తులలో జవాబులు వ్రాయండి.**

10. ఫ్యాక్టరీలో స్త్రీల నియామకం, పనులకు సంబంధించి ఫ్యాక్టరీల చట్టం విధించిన ఆంక్షలను పేర్కొనండి.
11. పని గంటల క్రమబద్ధీకరణకు సంబంధించి ఫ్యాక్టరీల చట్టం, 1948 అంశాలను సంగ్రహంగా తెలియజేయండి.
12. వివిధ రకాల కార్మికులకు వేతనాలతో వార్షిక సెలవును మంజూరు చేయడానికి ఫ్యాక్టరీల చట్టం 1948 ఏయే అంశాలను ప్రవేశ పెట్టింది.

## 10.13 సిఫారసు చేసిన పుస్తకాలు

1. Kepoor N.D., Elements of Mercantile Law' Sultan Chand & Co, New Delhi, 1974.

2. Chawla RC & Gerg K G Mercantle Law' kelyani Publishers New Delhi.

BRAOU

# భాగం – 11 : పారిశ్రామిక వివాదాల చట్టం 1947 - I

## విషయక్రమం


11.0 ఉద్దేశాలు

11.1 పరిచయం

11.2 ముఖ్యమైన పదాలకు నిర్వచనాలు

11.3 చట్టం ప్రకారం అధికారులు

11.4 అధికారుల హక్కులు విధులు

11.5 అవార్డు, పరిష్కారం

11.6 సారాంశం

11.7 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

11.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

11.9 సిఫారసు చేసిన పుస్తకాలు.


## 11.0 ఉద్దేశాలు

పారిశ్రామిక వివాదాల చట్టానికి సంబంధించిన వివిధ అంశాలను విద్యార్థులకు తెలియజేయడం ఈ భాగం ముఖ్యోద్దేశం. ఈ భాగంలో చట్టంలోని ముఖ్యమైన పదాలకు నిర్వచనాలు, వర్క్స్ కమిటీ, రాజీ అధికారులు విచారణ న్యాయస్థానాలు ట్రిబ్యునళ్లు మొదలైన వాటిని చర్చించడమైంది.

ఈ భాగం పూర్తిగా చదివిన తర్వాత మీరు :

- సముచితమైన ప్రభుత్వం, పారిశ్రామిక వివాదం, లే ఆఫ్, లాకౌట్ మొదలైన పదాలను నిర్వచించగలరు.
- వర్క్స్ కమిటీ, రాజీ అధికారులు, విచారణా న్యాయస్థానాలు ట్రిబ్యునల్ మొదలైన వాటి హక్కులను, విధులను వివరించగలరు.
- చట్టం ప్రకారం వివిధ అధికారుల నియామకాల్ని తెలుసుకోగలరు.
- అవార్డు, పరిష్కారాలకు సంబంధించిన నియమాలను వివరించగలరు.

## 11.1 పరిచయం

ఈ చట్టం 1947 వ సంవత్సరంలో ఏప్రిల్ 1వ తేదిన అమలులోనికి వచ్చింది. ఈచట్టం భారతదేశమంతటికీ వర్తిస్తుంది. దీనిని చాలాసార్లు సవరించడమైనది. ఈ చట్టం ఉద్దేశం పారిశ్రామిక వివాదాలను శోధించడానికి, పరిష్కరించడానికి కాదు, అటు యజమానులకూ, ఇటు కార్మికులకూ మధ్య పారిశ్రామిక శాంతిని నెలకొల్పడానికి సామాజిక న్యాయాన్ని చేకూర్చడానికి తద్వారా ఎక్కువ ఉత్పత్తిని సాధించడానికి, జాతీయ ఆర్థిక వ్యవస్థను మెరుగు పరచడానికి.

BRAOU

## 11.2 ముఖ్యమైన పదాలకు నిర్వచనాలు

చట్టం ముఖ్యాంశాలను చర్చించే ముందు ముఖ్యమైన పదాలకు నిర్వచనాలను తెలుసుకోడం ఆవశ్యకం.

పారిశ్రామిక వివాదాల చట్టం ముఖ్యోద్దేశాలు

**1. పారిశ్రామిక శాంతి భద్రతల నెలకొల్పడం.**

a) యజమానులకు కార్మికులకు మధ్య పారిశ్రామిక వివాదం తలెత్త నివ్వకుండ చూస్తూ, ఏదైన వివాదం ఉంటే పరిష్కరించడం .

b) అంతర్గత కార్మిక కమిటీల ద్వార యజమానులకు, కార్మికులకు మధ్య సత్సంబంధాలను నెలకొల్పడం.

c) బహిర్గత కమిటీలైన రాజీ, విచారణ న్యాయస్థానం, కార్మిక న్యాయస్థానాలు, పారిశ్రామిక, జాతీయ ట్రిబ్యునల్స్ ద్వారా సత్సంబంధాలను నెలకొల్పడం.

2. పరిశ్రమలో కార్మిక భద్రతను పెంపొందించడం చట్టపరమైన యంత్రాంగం ద్వారా కార్మికుల సంకటనలను (Grievances) పరిష్కరించడం.

ఉద్యోగ భద్రతను పెంపొందించడం

**నిర్వచనాలు**

**సముచిత ప్రభుత్వం (appropriate Govt) సె. 2. ఎ :**

సముచిత ప్రభుత్వం అంటే కేంద్ర ప్రభుత్వం ఏదైనా పారిశ్రామిక వివాదానికి సంబంధించి

i) ఏదైన పరిశ్రమ కేంద్ర ప్రభుత్వం చే నిర్వహించబడే లేదా కేంద్ర ప్రభుత్వం అధికారం క్రింద లేదా రైల్వే కంపెనీ లేదా కేంద్ర ప్రభుత్వం నిర్దిష్ట పరిచిన ఏదైనా నియంత్రిత పరిశ్రమ గాని

ii) పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ లేదా కార్మికుల ప్రభుత్వ భీమా సంస్థ లేదా ఇండియన్ ఎయిర్ లైన్స్, ఎయిర్ ఇండియా కార్పోరేషన్ లేదా జీవిత భీమా సంస్థ వ్యవసాయ ఆర్థిక పరోక్ష సహాయ సంస్థ లేదా డిపాజిట్ ఇన్సురెన్స్ కార్పోరేషను లేదా యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా లేదా ప్రాంతీయ గామీణ బ్యాంకు లేదా బ్యాంకింగ్ ఇన్సురెన్స్ కంపెనీ, గని, ఆయిల్‌ఫీల్డ్ కంటోన్మెంటు బోర్డు లేదా పెద్ద రేవు.

ఇతర పారిశ్రామిక వివాదాలకు సంబంధించినంతవరకుసముచిత గవర్నమెంటు అంటే రాష్ట్రప్రభుత్వమే.

**సగటు జీతం (Average pay) సె. 2 (aa)**

అంటే కార్మికులకు చెల్లించాల్సిన వేతనాల సగటు అని అర్థం.

i) నెలసరి చెల్లింపు జరిగే కార్మికుల విషయంలో మూడు పూర్తి కాలెండరు నెలలకు.

ii) వారం వారం చెల్లింపు జరిగే కార్మికుల విషయంలో నాలుగు పూర్తి వారాలకు,

iii) రోజు వారీ చెల్లింపు జరిగే కార్మికుల విషయంలో సందర్భానుసారంగా మూడు పూర్తి కాలెండర్ నెలలు లేదానాలుగు పూర్తి వారాలు లేదా పన్నెండు రోజులు ఆ కార్మికుడు పని చేసి ఉంటే, అతనికి సగటు వేతనం చెల్లించాల్సి వచ్చేటందుకు ముందు పన్నెండు రోజులు, ఈ విధంగా లెక్కించడానికి వీల్లేని సందర్భాలలో కార్మికుడు నిజంగా పనిచేసిన కాలానికి చెల్లించాల్సిన వేతనం సగటు. కార్మికుని తీసివేసే సమయంలో నష్ట పరిహారాన్ని చెల్లించడం కోసం సగటు జీతాన్ని లెక్కించే పద్ధతిని ఈ సెక్షన్ తెలియబరుస్తుంది.



BRAOU

## అవార్డ్ (Award) (సె. 2 బి)

అంటే పారిశ్రామిక వివాదం లేదా దానికి సంబంధించిన ప్రశ్నపైన కార్మిక న్యాయ స్థానం, పారిశ్రామికట్రిబ్యునల్ లేదా జాతీయ పారిశ్రామిక ట్రిబ్యునల్ తాలూకు మధ్య కాలీన నిర్ణయం లేదాతుది నిర్ణయం అని అర్థం. ఇందులో సెక్షన్ 10 - A కింద ఇచ్చిన మధ్యవర్తి తీర్పు కూడా చేరుతుంది. సెక్షన్ 2 (బి) కింద ఇచ్చిన అవార్డు నిర్వచనాన్ని రెండు భాగాలుగా విడగొట్టవచ్చు. మొదటి భాగం పారిశ్రామిక వివాదం మధ్య కాలీన లేదా తుది నిర్ణయానికి సంబంధించింది. రెండో భాగం పారిశ్రామిక వివాదానికి సంబందించిన ఏ ప్రశ్ననైనా నిర్ణయించడానికి సంబందించింది, సెక్షన్ 2 (బి)ని, సెక్షన్ 10 యొక్క సబ్‌సెక్షన్లు (1) (4) కలిపి చదివితే, నిర్వచనం యొక్క రెండో భాగానికి పరిమితమై "అవార్డు" కావడానికి, నిర్ణయానికి కింది లక్షణాలు ఉండాలి i) రిఫరెన్స్‌లో గానీ, తత్సంబంధమైందిగా గానీ నిర్దుష్టపరిచి పారిశ్రామిక వివాదానికి సంబంధించిన అంశం లేదా ప్రశ్న తీర్పు. ii) అట్లాంటి తీర్పు యోగ్యతలపై జరిగి ఉండాలి. 1977 Sc 1686 (1670) 1977 Lab ta 897. వివాదానికి ఆవలి విషయాలను కూడా అవార్డు పరిగ్రహించవచ్చు. అయితే ఆ విషయాలు వివాదానికి సంబంధించి ఉండాలి. ఉదాహరణకు, వేతన స్వరూపాన్ని నిర్ణయించడంలో వివాదం తలెత్తితే, కొత్త స్కేళ్లలో అమర్చడమా లేదా టైం స్కేలులో నిర్ణయించడమా అనేది వివాదానికి సంబందించిన అంశం. ( అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ ఇండియన్ టర్పెంటిక్ & రోసిన్ కంపెనీ) (1952 II; LIJ 434; ఇండియన్ టర్పెంటిక్ & రోసిన్ కంపెనీ LLR7SC.

## రాజీప్రొసీడింగ్ (Con ciliation Proceeding) (సె. 2.e)

అంటే ఈ చట్టం కింద రాజీ అధికారి లేదా బోర్డు తీసుకొన్న ప్రొసీడింగ్ అని అర్థం.

## నియంత్రిత పరిశ్రమ (Controlled Industry) (సె. 2 ee)

అంటే, ఏ కేంద్ర చట్టంగాని ప్రజాక్షేమం కోసం దానిపైన 'యూనియన్' నియంత్రణ అవసరమని ప్రకటించిన పరిశ్రమ అని అర్థం.

## యజమాని (Employer) సె. 2 (g)

యజమాని అంటే –

i) కేంద్ర ప్రభుత్వం తాలూకు లేదా రాష్ట్ర ప్రభుత్వం తాలూకు ఏదైనా శాఖ అధికారం చేత లేదా కింద నడిచే పరిశ్రమ విషయంలో, అందుకుగాను నిర్ణీతమైన అధికారి లేదా ఆ విధంగా అధికారి నిర్ణయంకాకపోతే, ఆ శాఖాధికారి;

ii) స్థానిక అధికార సంస్థ (Local Authority) చేత లేదా దాని తరుపున నడిచే పరిశ్రమ విషయంలో, ఆ సంస్థ తాలూకు ముఖ్యకార్యనిర్వహణాధికారి అని అర్థం.

'యజమాని' అనే పదాన్ని నిర్వచించడంలో క్లాజు (g) ఉద్దేశం కేవలం నిర్దేశించిన పరిశ్రమలకు సంబంధించేగానీ, విస్తృతమైన, సమగ్రమైన నిర్వచనం ఇవ్వటం కాదు. అందువల్ల చట్టాన్ని అన్వయించడమనేది ప్రభుత్వంగానీ, స్థానిక సంస్థలుగానీ నడిపే పరిశ్రమలకే చెల్లదు. ప్రయివేటు పరిశ్రమలను దాని పరిధినుంచి మినహాయించరాదు.

A 1949 FC 111 (113) ఒక కార్మికుడు గాని, కార్మికుల సముదాయం గానీ వస్తువులను లేదా సేవలను ఉత్పత్తి చేయడానికి శ్రమిస్తే; ఈ వస్తు సేవలు ఇతర వ్యక్తి వ్యాపారం కోసం ఉద్దేశింపబడితే, వాస్తవంగా ఆ ఇతర వ్యక్తి యజమానే మధ్యస్థపు కాంట్రాక్టర్లు ఉన్నప్పుడు, వారితో కార్మికులకు ప్రత్యక్ష సంబంధమున్నప్పుడు, కాంట్రాక్టు లేదనేదానికి ఫలితం లేదు. A 1978 SC 1410 (1412); 1978 Lab IC 1264; (1978) 2 Lab L.J. 397.

'యజమాని' అనే పదంలో యజమాని ఏజెంట్‌కూడా చేరతాడు. కంపెనీ కూడా యజమానే. మిల్లు జనరల్ మేనేజరు డైరెక్టరు, ఆకుపైయర్ – వీళ్లంతా కంపెనీ ఏజంట్లే (షోలాపూర్ స్పిన్నింగ్ లిమిటెడ్ & వీవింగ్ కంపెనీ V. మారుఫ్ 1958 - II LIJ - 123).

BRAOU

పరిశ్రమ (Industry)

పారిశ్రామిక వివాదాల (సవరణ) చట్టం 1982, (1982 యొక్క 46)లో ఉన్నట్లు - 'పరిశ్రమ' అంటే యజమాని, అతని కార్మికుడు (ఆ కార్మికుడు యజమానిచేత నేరుగా నియమించబడినా, కాంట్రాక్టరుతో సహా ఏదైనా ఏజన్సీద్వారా నియమించబడినా) మధ్య సహకారంతో మానవుల కోర్కెలను సంతృప్తిపరిచే (మత, ఆధ్యాత్మిక పరమైన కోర్కెలు కానివి) తలంపుతో వస్తుసేవల ఉత్పత్తిగానీ, సప్లయ్‌కిగానీ, పంపిణీకిగానీ కొనసాగించే క్రమబద్ధ మైన కార్యకలాపం. అందులో కిందివి చేరి ఉండవచ్చు; ఉండకపోవచ్చు. -

i) ఆ కార్యకలాపాన్ని కొనసాగించడానికి ఏదైనా మూలధనాన్ని పెట్టుబడిగా పెట్టడం; లేదా

ii) అట్లాంటి కార్య కలాపాన్ని లాభాన్ని గాని, లబ్ధినిగాని పొందడానికి కొనసాగించడం. కిందివి కూడా చేరతాయి.

ఎ) డాక్ వర్కర్స్ (రెగ్యులేషన్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ ) చట్టం, 1948 యొక్క సెక్షన్ 5 A కింద స్థాపించబడిన డాక్ లేబర్ బోర్డు యొక్క ఏదైనా కార్యకలాపం

బి) ఒక సంస్థ అమ్మకాల ప్రోత్సాహానికిగానీ, వ్యాపారపు అభివృద్ధికిగానీ, రెండూ గానీ కొనసాగించే ఏదైనా కార్యకలాపం. అయితే ఇందులో కిందికి చేరవు:

1) ఏదైనా వ్యావసాయిక కార్య కలాపం, అయితే ఇతరత్రా కార్యకలాపాలతో సమైక్యంగా అట్లాంటి వ్యాయసాయిక కార్యకలాపం జరిపి ఉండరాదు. ఆ ఇతర కార్యకలాపం అతి ప్రధానమైంది అయి వుండాలి.

సవరణ ప్రవేశ పెట్టకముందు, సెక్షన్ 2(జె) ఇట్లా ఉండేది : పరిశ్రమ అంటే వ్యాపారం, వర్తకం, ప్రయత్నం, తయారీ లేదా యాజమాన్య వృత్తి ఏదైనా అనిభావం. దానిలో కార్మికుల ఏదైనా ఒక సేవ, చేతిపని, లేదా పారిశ్రామిక జీవిక లేదా వ్యాసంగం చేరతాయి.

ఉన్నత న్యాయస్థానాలు, ఇతరత్రా చోట్ల 'పరిశ్రమ' అనే పదం అర్థం. విరుద్ధమైన నిర్ణయాలకు దారి తీసిందని చెప్పవచ్చు. 1976లో సుప్రీంకోర్టు ఒక తీర్పు ఇచ్చింది. దాని ప్రకారం యజమానికి, ఉద్యోగులకూ మధ్య సంబంధం ఉన్నప్పుడూ, దాని కార్యకలాపాలు వ్యాపారానికి, వర్తకానికి సదృశంగా ఉన్నప్పుడూ మాత్రమే సెక్షన్ 2 (జె) అర్థంలో ఒక కార్యకలాపాన్ని పరిశ్రమగా పరిగణించడమవుతుంది. (ఇండియన్ స్టాండర్డ్స్) ఇనిస్టిట్యూషన్ V ఇండియన్. స్టాండర్స్ ఇనిస్టిట్యూషన్ మేనేజమెంట్ 1976. 1978లో 'పరిశ్రమ' అనే పదానికి నిర్వచనం అనే ప్రశ్న అనేక కేసుల్లో సుప్రీంకోర్టు ఎదుట వచ్చింది. అప్పుడు ఏడుగురు న్యాయమూర్తులు కలిసి తీర్పు ఇవ్వడమైంది. బెంగుళూరు వాటర్ సప్లయ్ V. ఎ. రాజప్ప ఎ ఐ ఆర్ (1978) సుప్రీంకోర్టు 548, 969 అనే కేసులో ఆ తీర్పు ఇవ్వడమైంది. ఆ తీర్పు ప్రధానాంశాలను కింది పేర్కొనడమైంది;

1) పరిశ్రమలో i) క్రమబద్ధమైన కార్యకలాపం ii) యజమాని, కార్మికుని మధ్య సహకారంతో నిర్వహించినదై iii) మానవుల కోర్కెలను తీర్చగలందుల్కై వస్తు సేవల ఉత్పత్తికి లేదా పంపిణీ కోసమై జరిగి ఉండాలి. పైన పేర్కొన్న ముఖ్యమైన మూడు అంశాలు ఒక సంస్థలో ఉంటే దాని ముఖతా 'పరిశ్రమ' అని చెప్పవచ్చు.

2) ప్రభుత్వ, సంయుక్త, ప్రయివేటు, ఇతరత్రా రంగాలలో లాభోద్దేశంగాని, లబ్ధిపొందే లక్ష్యంగాని లోపించడం అనే దానితో నిమిత్తం లేదు. లోకోపకార భావం ఉన్నంత మాత్రాన ఒక వర్తక లేదా వ్యాపార సంస్థ అట్లా కాకుండా పోదు.

3. 'పరిశ్రమ' అనే పదానికి నిర్ణాయకమైన పరీక్ష - యజమాని, కార్మికుని సంబంధానికి గల స్వభావం.

4) పారలౌకిక ఆనందానికి దారితీసే భౌతిక సేవల్ని సంతృప్తిపరచడానికి ఒక సంస్థ ఏర్పడితే అంటే భారీ ఎత్తున ప్రసాదాన్ని గానీ, ఆహారాన్ని గాని తయారు చేస్తుంటే (ఆధ్యాత్మిక, మత పరమైన సేవలకోసం) అది పరిశ్రమ అవుతుంది.

5) పరిశ్రమలో ఏవి చేర్చబడ్డాయి? కింద పేర్కొన్న సంస్థలలో పై పేరాలోని (1) లోని మూడు పరీక్షలు సంతృప్తి చెందడమైందని ఏడుగురు న్యాయమూర్తులు చెప్పారు.

తయారీ పరిశ్రమలు, వ్యవసాయ క్షేత్రాలు, వ్యాపార సంస్థలు

మున్సిపాలిటీ; లాభేతర సంస్థ; చార్టర్డ్ అకౌంటెంట్; ఫార్మసీ కాలేజీ; ఇండియన్ స్టాండర్డ్స్ ఇన్‌స్టిట్యూషన్ కార్యకలాపాలు; పరిశ్రమలో ప్రభుత్వ కార్యకలాపాలు.

కింద పేర్కొన్నవి పరిశ్రమలు కావు :

విశ్వ విద్యాలయం; డాక్ లేబర్ బోర్డు; చార్టెడ్ అకౌంటెంట్; సాలిసిటర్; విద్యాసంస్థ; మత సంస్థ; హాస్పిటల్; క్లబ్.

## పారిశ్రామిక వివాదం (Industrial Dispute) సె. 2. (కె)

i) యజమానుల, యజమానుల మధ్య ii) యజమానులు, కార్మికుల మధ్య iii) కార్మికులు, కార్మికుల మధ్య తలెత్తే వివాదం లేదా భేదం అది ఎవరికైనా ఒక వ్యక్తికి i) పని ఇవ్వడం లేదా ఇవ్వకపోవడం ii) పని షరతులు iii) కార్మికుల స్థితిగతులకు సంబంధించి ఉండాలి.

మామూలుగా పారిశ్రామిక వివాదం అంటే కార్మికులకూ, మేనేజ్‌మెంట్ మధ్య తలెత్తే వివాదమని అర్థం. వివాదాలు సామూహికమైనవి కావచ్చు; వ్యక్తిగతమైనవి కావచ్చు. సామూహికమైన వివాదాలంటే ఎక్కువ మంది కార్మికులు మద్దతు ఇచ్చేవి. సామూహిక వివాదం ఎన్నో కారణాలవల్ల తలెత్తుతుంది. ఉదాహరణకు, పని గంటలు, వేతనాలు, బోనస్, సెలవులు, ఉద్యోగం తొలగింపు, సంస్థను మూసివేయడం మొదలైనవి. సామూహిక వివాదాలు, పారిశ్రామిక వివాదాలు కావచ్చు. పారిశ్రామిక కార్మికునితో ఏర్పడిన వివాదాన్ని కింది సందర్భాలలో పారిశ్రామిక వివాదంగా పరిగణించడమవుతుంది. పారిశ్రామిక వివాదాల (సవరణ) చట్టం, 1965 ప్రకారం ఎవరైనా యజమాని, వైయక్తిక కార్మికుని ఉద్యోగం నుంచి విముక్తిని చేసినా, డిస్‌మిస్ చేసినా, తగ్గించినా, తీసివేసినా, తత్ఫలితంగా యజమాని, కార్మికుని మధ్య తలెత్తిన వివాదాన్ని పారిశ్రామిక వివాదం అంటారు. ఏ ఇతర కార్మికుడూ, ఏ యూనియన్‌కు సంబంధించిన కార్మికుడూ వివాదానికి పార్టీ కాకపోయినా ఇది వర్తిస్తుంది.

## పని విలిపివేత (Lay - off) సె. 2 (కెకెకె)

అంటే పారిశ్రామిక సంస్థ తాలూకు హాజరు పట్టీలో కార్మికునికి పేరు ఉండి, అతడు రిట్రెంచ్ కానప్పుడు యజమాని పని ఇవ్వకపోవడం, నిరాకరించడం, ఇవ్వ లేకపోవడం అని అర్థం. పని ఇవ్వకపోవడం, నిరాకరించడం, ఇవ్వలేకపోవడం అనేవి కింది కారణాల వలన కావచ్చు:

i) బొగ్గు, శక్తి లేదా ముడి పదార్థాల కొరత లేదా

ii) స్టాకులు పేరుకొనిపోయి ఉండడం వల్ల, లేదా

iii) యంత్రాలు పూర్తిగా నిల్చిపోవడం వల్ల, లేదా

iv) వేరే ఏదైనా ఒక కారణంవల్ల

పారిశ్రామిక సంస్థ తాలూకు హాజరు పట్టీలో పేరు వ్రాసి వుండి, ఏ రోజైనా మాములు పనిగంటలలో దానికిగాను నియమించిన కాలంలో పనికి హాజరై, ఆ విధంగా హాజరైన తర్వాత రెండు గంటలు లోపల యజమాని పని ఇవ్వని ప్రతి కార్మికుడూ ఈ క్లాజు భావనలో ఆ రోజుకి 'లే -ఆఫ్' అయినట్లు భావం.

## లాకౌట్ (సె. 2 ఎల్)

అంటే పని స్థలాన్ని మూసివేయడం లేదాపనిని తాత్కాలికంగా నిలిపి వేయడం లేదా నియమించిన వ్యక్తులలో కొంత మందిని పనిలో పెట్టుకోవడానికి యజమాని నిరాకరించడం అని అర్థం. ఇది సమ్మెకు

భిన్నమైంది. తమ పారిశ్రామిక కోర్కెలనుఅమలు జరపడానికి కార్మికులకు సమ్మె ఎట్లా ఆయుధమో, తన దృక్పధాన్ని తెలియబరచడానికి, తన డిమాండ్లను కార్మికులు ఒప్పుకోవడానికి యజమానికి గల ఆయుధమే లాకౌట్.

## ప్రజోపయోగ సర్వీసు Public Utility Service సె. 2 (ఎన్)

ప్రజోపయోగ సర్వీసు అంటే i) రైల్వే సర్వీసు గానీ విమానం ద్వారా ప్రయాణీకుల్ని, సరుకుల్ని చేరవేసే ఏదైనా రవాణా సర్వీసు; ii) ప్రధాన రేవు, డాక్కు సంబంధించి ఏదైనా సర్వీసు; iii) పారిశ్రామిక సంస్థలో ఏ శాఖ పనిచేయడంమీద ఆ సంస్థ భద్రత లేదా, దానిలో నియమితులై ఉండే కార్మికుల భద్రత ఆధారపడి ఉంటుందో ఆ శాఖ iv) ఏదైనా తపాలా, తంతి లేదా టెలిఫోన్ సర్వీసు v) ప్రజలకు శక్తి, వెలుతురు లేదా నీరు సరఫరా చేసే పరిశ్రమ vi) ప్రజా పారిశుధ్య రక్షణ, ప్రజా పరిశుభ్రత విధానం vii) మొదటి షెడ్యూల్‌లో నిర్దేశించిన ఏదైనా పరిశ్రమ అని అర్థం.

మొదటి షెడ్యూలు

ప్రజోపయోగ సర్వీసులుగా ప్రకటించబడిన పరిశ్రమలు

1. రవాణా (రైల్వేలు మినహాయించి ) సరుకులు కాని మనుషులుకాని భూమిపై కాని సముద్రంలో కాని
2. బ్యాంకింగ్
3. సిమెంటు
4. బొగ్గు
5. కాటన్ టెక్స్‌టైల్స్
6. ఆహార పదార్థములు
7. ఇనుము ఉక్కు
8. రక్షక సంస్థలు
9. హాస్పిటల్స్ మరియు డిస్పెన్సరీలో సేవలు
10. అగ్ని మాపక దళసేవలు
11. భారత ప్రభుత్వ టంకశాలలు
12. భారత సెక్యూరిటీ ప్రెస్.

## రిట్రెంచ్‌మెంట్ సె. 2 (00)

క్రమ శిక్షణ చర్యవల్ల సూచితమైన శిక్షణ కాకుండా మరే కారణంగానైనా యజమాని కార్మికుడి సర్వీసును ముగింపు చేయడం అని అర్థం. అయితే వాస్తవంగా తగిన కారణాలవల్ల యజమాని సంస్థను మూసి వేయడం ద్వారా అందరి కార్మికుల ఉద్యోగాలను తొలగించినప్పుడూ, లేదా మరో యజమాని ఆ వ్యాపారాన్ని లేదా సంస్థను తీసుకోవడం ద్వారా అందరి కార్మికుల ఉద్యోగాలను తొలగించినప్పుడూ ఇది వర్తించదు.

## పరిష్కారం (Settlement) సె. 2 (పి)

అంటే రాజీ వ్యవహారాలలో చేసుకొన్న పరిష్కారమని అర్థం. రాజీ చేయడానికి తీసుకొన్న చర్యల ఫలితంగా కాకుండా, ఇతర విధంగా యజమాని, కార్మికుడు లిఖితపూర్వకంగా నిర్ణీతమైన పద్ధతిలో వ్రాసుకొని, సంతకాలు చేసి అట్లాంటి దాని నకళ్ళను రాజీ అధికారికి, సముచిత ప్రభుత్వానికి పంపివున్న ఒప్పందంకూడా ఇందులో చేరి ఉంటుంది.

B R A O U

**సమ్మె (Strike) సె. 2 (క్యూ)**

అంటే i) ఒక పరిశ్రమలో నియమించిన కొందరి వ్యక్తుల సముదాయం ఒక కట్టుగా పనిని నిలిపివేయడం లేదా ii) ఆ విధంగా నియామకమైన ఎంతమందైనా, కొందరి వ్యక్తులు ఇకముందు పని కొనసాగించడానికి, కలిసికట్టుగా చేసిన తిరస్కారం లేదా iii) ఒకే మాట కింద పని చేయడానికిగాని స్వీకరించడానికిగానీ చేసిన తిరస్కారం అని అర్థం. పారిశ్రామిక వివాదాల చట్టం, 1947 కింద ఇచ్చిన సమ్మె అర్థం ప్రకారం కేవలం పనికి ఒక కార్మికుడు గైరుహాజరు కావడం సమ్మెకిందికి రాదు. కార్మికుని గైరుహాజరుతనం అతనికీ, ఇతరత్రా వ్యక్తుల గూడుపుఠాణితో జరిగిందనీ, వాళ్లు ఇకముందు పనిచేయరనే సాక్ష్యం ఉండాలి. (రామ్ స్వరూప్, ఇతరులు V. రెక్స్ ఏఐఆర్.(1949) All 218)

**వేతనాలు (Wages) సె. 2 (ఆర్ ఆర్)**

అంటే విస్పష్టమైన లేదా ప్రచ్ఛన్నమైన ఉద్యోగపు షరతులను పూర్తిగా నెరవేర్చడం జరిగితే, కార్మికుని ఉద్యోగానికి లేదా ఉద్యోగంలో చేసిన పనికి చెల్లించాల్సిన ధనరూపంగా చెప్పటానికి వీలైన పారితోషికం అని అర్థం. అందులో -

i) ప్రస్తుతానికి ఆ కార్మికుడు హక్కుదారైన భత్యాలు (కరువు భత్యంతో సహా)

ii) గృహవసతి, లేదా వెలుతురు, నీరు, వైద్య సహాయం లేదా ఇతర సౌకర్యాలు గాని ఏదైనా సేవగాని, తగ్గింపు రేట్లతో ఆహారధాన్యాల వంటి ఇతర వస్తువుల సరఫరా గాని.

iii) ఏదైనా రవాణారాయితీగాని

iv) అమ్మకాల లేదా వ్యాపారం ప్రోత్సాహానికి చెల్లించాల్సిన ఏదైనా కమీషన్ - చేరతాయి. కాని దానిలో కిందివి చేరవు.

ఎ) ఏదైనా బోనస్‌గాని

బి) ప్రస్తుతం అమలులో వున్న ఏ చట్టం కిందనైనా పెన్షన్ ఫండ్‌కు లేదా ప్రావిడెంట్‌ఫండ్‌కు లేదా కార్మికుని లాభంకోసం చెల్లించిన లేదా చెల్లించాల్సి వచ్చే చందా ఏదైనా

సి) కార్మికుని సర్వీసు ముగింపు సమయంలో చెల్లించాల్సిన గ్రాట్యూటీ.

**కార్మికుడు (Worker) సె. 2 (యస్)**

అంటే ఏ పరిశ్రమలోనైనా వేతనానికి లేదా పారితోషికానికి, అతని ఉద్యోగ షరతులు స్పష్టమైనవిగాని, లేదా ప్రచ్ఛన్నమైనవిగాని, నైపుణ్యం లేదా నైపుణ్యం లేని కాయకష్టం ఉండే లేదా పర్యవేక్షక లేదా సాంకేతిక లేదా గుమాస్తా పనికి నియమించిన (అప్రెంటిస్‌తో సహా) వ్యక్తి అని అర్థం. ఈ చట్టం కింద పారిశ్రామిక వివాదానికి సంబంధించి ఏ ప్రొసీడింగ్ ప్రయోజనానికైనా, ఆ వివాదానికి సంబంధించి లేదా దాని పరిణామంగా బర్తరఫ్, ఉద్యోగ విమోచన లేదా రిట్రెంచ్ మెంట్ ఆ వివాదానికి దారి తీసిందో ఆ వ్యక్తి దీనిలోకి వస్తాడు. కాని,

i) సైనిక చట్టం, 1950 లేదా ఎయిర్‌ఫోర్స్ చట్టం 1956, లేదా నౌకా సేనా(క్రమ శిక్షణ) చట్టం, 1934 కు లోబడిన , లేదా

ii) పోలీసు సర్వీసులో లేదా జైలులో అధికారిగాగాని, వేరే ఉద్యోగిగాగాని నియమితుడైన, లేదా

iii) ప్రధానంగా యాజమాన్య లేదా పరిపాలన హోదాలో నియమితుడైన, లేదా

iv) పర్యవేక్షక హోదాలో నియమితుడై ఉండి, నెలకు రూ. 500/-లకు మించిన వేతనం పొందే లేదా అతని హోదాకు అనుబంధమైన విధుల కారణంగా లేదా అతనిలో నిహితమైన అధికారాల కారణంగా ప్రధానంగా యాజమాన్య (మెనేజీరియల్) స్వభావంగల విధులను చెలాయించే ఏ వ్యక్తి దీనిలోకి రాడు.

B R A O U

చట్టం యొక్క సెక్షన్ 2(ఎస్) కింద ఒక వ్యక్తి కార్మికుడు అవునా కాదా పరీక్షించేందుకు, ఆ వ్యక్తి పరిశ్రమలో నియమితుడైతే చాలు, అతను ఎక్కడనియమితుడైనా అతను కార్మికుడే (దివాన్ సుగర్ మిల్స్ V. మజాదూర్ సభ,1952-11-LLJ 805).

ఇప్పుడు మనం చట్టం ముఖ్యాంశాలను పరిశీలిద్దాం.

## అవగాహన ప్రశ్నలు – 1

పారిశ్రామిక వివాదం నిర్వచనం ఈ కింది వాటికి వర్తిస్తుందా?

a) ఒకే ఒక కార్మికునికీ, యజమానికి మధ్య తలెత్తిన వివాదం

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

b) యజమానికీ, బర్తరఫ్ అయిన కార్మికునీ మధ్య తలెత్తిన వివాదం.

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

## 11.3 ఈ చట్టం కింద అధికారులు (Authorities Under the Act)

BRAOU

వివిధ అంశాలను రూపొందించడం ద్వారా పారిశ్రామిక వివాదాలచట్టం పారిశ్రామిక వివాదాలను నివారించడానికి, పరిష్కరించడానికి తోడ్పడుతుంది. కింద పేర్కొన్న అధికారులను పారిశ్రామిక వివాదాల శోధనకు, పరిష్కారానికి నియమించడం ద్వారా పారిశ్రామిక శాంతిని నెలకొల్పడానికి ఈ చట్టం విస్తృతమైన, సార్థకమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తుంది.

### వర్క్స్ కమిటీ (సె. 3)

గత 12 నెలలో ఏ ఒక్క రోజైనా సరే , 100 లేదా అంతకుమించిన కార్మికుల్ని నియమించిన పారిశ్రామిక సంస్థకు సంబంధించి, సముచిత ప్రభుత్వం సాధారణ ఉత్తర్వు ద్వారాగానీ లేదా ప్రత్యేక ఉత్తర్వు ద్వారాగానీ ఆ సంస్థలో పనిచేస్తున్న కార్మికుల ప్రతి నిధులు, యజమానుల ప్రతినిధులు, ఇరుపక్షాల ప్రతినిధులతో వర్క్ కమిటీ ఒకదానిని ఏర్పాటు చేయవలసిందిగా యజమాని కోరవచ్చు. అయితే కార్మికుల ప్రతినిధుల సంఖ్య మాత్రం యజమానుల ప్రతినిధుల సంఖ్యకంటే తక్కువగా ఉండరాదు. కార్మికుల ప్రతినిధులను సంస్థలో నియమించిఉన్న కార్మికులనుంచే, వారికి ట్రేడ్ యూనియన్ చట్టం 1926 సె. 3(1) కింద రిజిస్టరైన ట్రేడ్ యూనియన్ ఉంటే, దానితో సంప్రదించిన మీదట ఎంపిక చేయాలి.

**విధులు**

వర్క్స్ కమిటీ ముఖ్యమైన విధి పారిశ్రామిక కీర్తి ప్రతిష్టల్ని (Industrial good will) పెంపొందించడం. దీనిని సాధించడానికి కింద పేర్కొన్న విధులను వర్క్స్ కమిటీ నిర్వహిస్తుంది.

i) యజమానులు, కార్మికుల మధ్య ఉన్న వ్యత్యాసాలనుతొలగించడం

ii) కార్మికుల, యజమానుల మధ్య సామరస్యం, సత్సంబంధాలు నెలకొల్పడానికి, ఉండేటట్లు చూడటానికి తగిన చర్యలు తీసుకోవడం.

iii) ఆ ప్రయోజనం కోసం ఇద్దరికీ ప్రమేయం ఉండే విషయాలపైన వ్యాఖ్యానించడం.

iv) ఆ విషయాల మీద ఉన్న ముఖ్యమైన అభిప్రాయ భేదాలను నెమ్మదిగా పరిష్కరించడానికి ప్రయత్నించడం.

**రాజీ అధికారులు (Concillation officers) (సె. 4)**

అధికారిక గెజిట్‌లో ప్రకటించడం ద్వారా సముచితమైన ప్రభుత్వంతాను అవసరమనుకొన్న సంఖ్యలో రాజీ అధికారుల్ని నియమించవచ్చు. రాజీ అధికారుల విధి పారిశ్రామిక వివాదాలకు మధ్యవర్తిత్వం జరిపి, పరిష్కారం కుదర్చడం సె. 4(1). ప్రత్యేకంగా నిర్దేశించిన కొంత ప్రదేశం మేరకుగానీ, లేదా ప్రత్యేకంగానిర్దేశించిన ఒకటి లేదా అంతకు మించిన పరిశ్రమలకు శాశ్వత ప్రాతిపదికపైన గాని, లేదా నిర్దిష్టమైన కొంత కాలానికిగానీ రాజీ అధికారుల్ని నియమించవచ్చు. సె. 4(2) ఇండియన్‌పీనల్ కోడ్ 1860, సెక్షన్ 21 ప్రకారం రాజీ అధికారి ప్రభుత్వ సేవకునిగా పరిగణించబడతాడు. సె. 11(6)

**విధులు (సె. 12)**

ఏదైనా పారిశ్రామిక వివాదం ఉన్నదన్నా, రావచ్చునన్నా రాజీ అధికారి నిర్ణీతమైన పద్ధతిలో రాజీ వ్యవహారాలను నిర్వహించవచ్చు. అయితే ఆ వివాదంప్రజోపయోగ సర్వీసుకు సంబంధించి ఉండి, సెక్షన్ 22 కింద నోటీసు ఇచ్చిఉంటే విధిగా రాజీ చర్యలను జరపాలి. ప్రజోపయోగ సర్వీసులలోనూ, ప్రజోపయోగం కాని సర్వీసులలోను సమ్మెకు గాని, లాకౌట్‌కు గాని నోటీసు ఇవ్వని సందర్భాలలో రాజీ వ్యవహారాలను జరపడమా లేదా అన్న దాన్ని నిర్ణయించడానికి రాజీ అదికారి విచక్షణపై ఆధారపడి ఉంటుంది.

వివాదాన్ని వెంటనే పూర్తిగా శోధించి, పరిష్కారాన్ని సాధించటానికి అవసరమని తమకు తోచిన చర్యలను తీసుకొని, ఇరుపక్షాలను సమాధానపరుస్తూ వివాదానికి ఒక న్యాయమైనటువంటి, వారి సదవగాహనను పొందేటటువంటి పరిష్కారాన్ని సాధించడంలో తగిన ప్రయత్నాలు రాజీ అధికారి చేయాలనే విధిని సెక్షన్ 12(2) నియమిస్తుంది. ఒక వేళ పరిష్కారానికి రావడం జరిగితే ఇరుపక్షాల సంతకాలతో పరిష్కార మెమోరాండం (Memorandum of the settlement) ఒకదానిని సముచితమైన ప్రభుత్వానికిగానీ లేదా అధికృత అధికారికిగాని పంపుతారు. ఒక వేళ పరిష్కారానికి రావడం జరగకపోతే, వివాదానికి సంబంధించిన అసలు విషయాలు, పరిష్కారాన్ని సాధించటానికి తాము తీసుకున్న అనేక చర్యలు, తన భావనలో ఎందువల్ల ఒక పరిష్కారానికి రాలేకపోయింది. మొదలైన విషయాలను తెలుపుతూ సముచిత ప్రభుత్వానికి రాజీ అధికారి ఒక నివేదికను పంపాల్సి ఉంటుంది. సె. 12(4) నివేదికను మాత్రం రాజీ చర్యలను ప్రారంభించినప్పటి నుంచి జరిగే 14 రోజులలోపు గానీ, లేదా సముచిత ప్రభుత్వంచే నియమించిన అంతకంటే తక్కువ కాలంలో గానీ ప్రభుత్వానికి నివేదించవలసి ఉంది. రాజీ అధికారి సమర్పించిన నివేదికను పరిశీలించి, చట్టం కింద మరో అధికారికి ఆ కేసును రిఫర్ చేయాలని సముచితమైన ప్రభుత్వం సంతృప్తిపడితే, అది అట్లా రిఫర్ చేయవచ్చు. రిఫర్ చేయనక్కర్లేదని సముచితమైన ప్రభుత్వం నిర్ణయిస్తే, ఆ విషయాన్ని నమోదు చేసి, అందుకుగల కారణాలను సంబంధిత పార్టీలకు తెలియజేయాలి.



BRAOU

## రాజీ బోర్డుల (Boards of conciliation)

### నిర్మాణం

'బోర్డు' అంటే ఈ చట్టం కింద ఏర్పాటు చేసిన రాజీ బోర్డు. సెక్షన్ 5 ప్రకారం అధికారిక గెజిట్‌లో ప్రకటించడం ద్వారా సముచితమైన ప్రభుత్వం రాజీ బోర్డును ఏర్పాటుచేస్తుంది. పారిశ్రామిక వివాదాల పరిష్కారాన్ని సాధించడానికి బోర్డును ఏర్పాటు చేయడం జరుగుతుంది. సముచిత ప్రభుత్వం తగినట్లుగా ఉందని భావిస్తే బోర్డులో స్వతంత్ర ప్రతి పత్తిగల ఒక అధ్యక్షుడు, ఇద్దరు లేదా నలుగురు సభ్యులు ఉంటారు. ఒక వివాదం తలెత్తినప్పుడే బోర్డును ఏర్పాటుచేయడం జరుగుతుంది. దీని అర్థమేమిటంటే రాజీబోర్డు శాశ్వతమైంది కాదు.

### విధులు

వివాదానికి పరిష్కార మార్గాన్ని కనుక్కోడానికి బోర్డు కృషి చేయాలని సెక్షన్ 18 (1) తెలియజేస్తున్నది. ఇందుకోసమై వివాదానికి సంబంధించిన అన్ని విషయాలను ఆలస్యం చేయకుండా బోర్డు శోధించాలి. న్యాయమైన, స్నేహపూర్వకమైన పరిష్కారానికి రావడానికి ఇరుపక్షాలను ప్రోత్సాహపరచడానికి అవసరమని తాను భావించే అన్ని చర్యలనూ తీసుకొనే అధికారం బోర్డుకు ఇవ్వడం జరిగింది. రాజీ అధికారి పారిశ్రామిక వివాదాన్నిపరిష్కరించడానికి వ్యవహారాలు జరుపుతూ ఉన్న సందర్భంలో, సముచిత ప్రభుత్వం రిఫర్ చేస్తేనే బోర్డు వ్యవహరించాల్సి ఉంటుంది. ఒకవేళ పరిష్కారం సాధ్యపడితే, వివాదానికి చెందిన ఇరుపక్షాలు సంతకాలు చేసిన పరిష్కార మెమోరాండాన్ని తన నివేదికతో పాటు బోర్డు ప్రభుత్వానికి పంపుతుంది. సె.13 (2) ఒక వేళ పరిష్కారం సాధ్యపడకపోతే, వివాదానికి సంబంధించిన అసలు విషయాలు, అందుకు సంబంధించి తాను కనుక్కొన్న విషయాలు, పరిష్కార సాధనలో తాను తీసుకొన్న చర్యలు, పరిష్కారాన్ని సాధించలేకపోవటానికి తమ ఉద్దేశంలోని కారణాలు తెలుపుతూ, పరిష్కారాన్ని సాధించటంలో తమ సిఫార్సులను చేస్తూ సముచిత ప్రభుత్వానికి బోర్డు ఒక నివేదికను పంపుతుంది. వివాదాన్ని అతనికి సూచించిన తేదీ లగాయతూ రెండు నెలల లోపుగానీలేదా సముచిత ప్రభుత్వం నియమించిన తక్కువ కాలంలో గానీ బోర్డుతన నివేదికను సముచిత ప్రభుత్వానికి నివేదించాలి. నివేదికను సమర్పించడానికి ఇచ్చిన కాలాన్ని సముచిత ప్రభుత్వం పొడిగించవచ్చు. ప్రజోపయోగ సర్వీసుకు సంబంధించి వివాద పరిష్కార వైఫల్య నివేదికను స్వీకరించినమీదట, సముచిత ప్రభుత్వం కార్మిక న్యాయస్థానానికి గానీ, ట్రిబ్యునల్‌కు గానీ, జాతీయ ట్రిబ్యునల్‌కుగానీ రిఫరెన్స్‌కు పంపకపోతే, అందుకు కారణాలను నమోదుచేసి, సంబంధితపార్టీలకు పంపాల్సి ఉంటుంది.

## విచారణ న్యాయస్థానం (Court Of Enquiry)

పారిశ్రామిక వివాదానికి సంబంధించిన ఏ విషయాన్నయినా విచారించడానికి సముచిత ప్రభుత్వం విచారణ న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయవచ్చునని సెక్షన్ 6 అధికారం ఇస్తున్నది. సందర్భం వచ్చినప్పుడు విచారణ న్యాయస్థానాన్ని ఏర్పాటు చేసినప్పుడు అధికారిక గెజిట్‌లో ప్రకటించాలి. విచారణ న్యాయస్థానంలో స్వతంత్ర ప్రతిపత్తిగల వ్యకులు ఒకరు గానీ, అంతకు మించి ఎక్కువ మందిగానీ ఉండవచ్చు.

### విధులు ( సె. 14)

సాధారణంగా తనకు నివేదించిన వివాదానికి సంబంధించిన అంశాలను విచారణ జరిపి సముచిత ప్రభుత్వానికి నివేదికను విచారణ ప్రారంభమైన ఆరు మాసాల లోపు పంపించాల్సి ఉంటుంది. ఇట్లాంటిన్యాయస్థానాల పద్ధతి పారిశ్రామిక ట్రిబ్యునళ్ళ పద్ధతిని పోలిఉంటుంది.

అలెన్‌బెర్ర్ & కో లిమిటెడ్ V. ఎ దాస్ గుప్తా. ఇతరులు (1952–కలకత్తా 850) అనే కేసులో విచారణ న్యాయస్థానం ప్రొసీడింగ్ అనుబంధపు ప్రొసీడింగ్ కాదని తీర్పు చెప్పడమైంది. అట్లాంటి అనుబంధపు ప్రొసీడింగ్ ఏ పారిశ్రామిక ట్రిబ్యునల్ ఎదుటనైనా ఉన్నటువంటి ఏ ప్రొసీడింగ్ పైననూ ఆధారపడినది, పారిశ్రామిక ట్రిబ్యునల్ ఎదుట ఏదైనా పారిశ్రామిక వివాదం పెండింగ్‌లో ఉన్నదా లేదా అనే దానిపై నిమిత్తం లేకుండా తుది తీర్పుకు ప్రోద్బలం చేయదగిన స్వయం ప్రతిపత్తిగల ప్రొసీడింగ్.

BRAOU

## కార్మిక న్యాయస్థానాలు (Labour Courts)

### కార్మిక న్యాయస్థానాల నిర్మాణం (సె. 7)

చట్టం కింద వారికి అప్పగించిన విధులను నిర్వహించడానికి గాని లేదా రెండో షెడ్యూల్‌లో నిర్దేశించిన విషయాలకు సంబంధించిన పారిశ్రామిక వివాదాలను పరిష్కరించటానికి గానీ, సముచిత ప్రభుత్వం అధికారిక గెజిట్‌లో ప్రకటన ద్వారా ఒకటి గానీ, లేదా అంతకంటె ఎక్కువగానీ కార్మిక న్యాయస్థానాలను ఏర్పాటు చేయవచ్చు. కార్మిక న్యాయస్థానంలో సముచిత ప్రభుత్వం నియమించిన ఒకే ఒక వ్యక్తి ఉంటాడు.

### అధికార పరిధి (Jurisdiction)

కింద పేర్కొన్న విషయాలపై కార్మిక న్యాయాస్థానానికి అధికార పరిధిఉంటుంది. (చట్టానికి రెండో షెడ్యూలు) :

1) స్థాయీ ఉత్తర్వుల కింద యజమాని జారీ చేసిన ఉత్తర్వుయోగ్యతగానీ లేదా న్యాయానుసారత్వం (legality)

2) స్థాయీ ఉత్తర్వుల వివరణ, వాటి వర్తింపు

3) కార్మికుణ్ని తొలగించటం, లేదా తీసి వేయడం తప్పుగా తొలగించిన కార్మికుడ్ని తిరిగి ఉద్యోగంలో చేర్చుకోవడం, తగిన సహాయాన్ని మంజూరు చేయడం.

4) సంప్రదాయంగా వస్తున్న ప్రత్యేక హక్కు లేదారాయితీని ఉపసంహరించడం.

5 ) సమ్మె లేదా లాకౌట్ చట్ట విరుద్ధమా లేదా చట్టబద్ధమా?

6) మూడో షెడ్యూల్‌లో నిర్దేశించని ఇతర అన్ని విషయాలు (అంటే పారిశ్రామిక ట్రిబ్యునల్ అధికార పరిధిలో ఉన్న విషయాలు) ఆనంద ఆయిల్ ఇండస్ట్రీస్ V. కార్మిక న్యాయస్థానం, హైదరాబాద్, ఇతరులు.

### ట్రిబ్యునల్లు (Tribunals)

అధికారిక గెజిట్‌లో ప్రకటన ద్వారా సముచిత ప్రభుత్వం చట్టానికి చెందిన రెండో లేదా మూడో షెడ్యూలులో నిర్దేశించినా లేకపోయినా, పారిశ్రామిక వివాదానికి సంబంధించిన ఏ విషయంపైన అయినా తీర్పు ఇవ్వడానికి ఒకటిలేదా అంతకు మించిన సంఖ్యలో పారిశ్రామిక ట్రిబ్యునల్లను ఏర్పాటు చేయవచ్చు. (సె. 7.ఎ) మూడో షెడ్యూల్‌లో కింది అంశాలుంటాయి. వేతనాలు, వాటి చెల్లింపుపద్ధతి, కాలంతో సహా; నష్టపరిహారం, ఇతర అలవెన్సులు; పనిగంటలు విరామ కాలాలు; వేతనాలపైన సెలవులు; సెలవురోజులు; బోనస్, లాభాల పంపిణీ; ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుటీ; స్థాయీ ఉత్తర్వుల ప్రకారంకాకుండా, ఇతర విధంగా అనుసరించే షిఫ్టుపని; శ్రేణుల ప్రకారం వర్గీకరణ; క్రమశిక్షణా నిబంధనలు; రేషనలైజేషన్, కార్మికుల తగ్గింపు, సంస్థమూసివేత; ప్రత్యేకంగా పేర్కొన్న ఇతర విషయాలు. ట్రిబ్యునల్‌లో ఒకేవ్యక్తి ఉండాలని సెక్షన్ 7 ఎ చెబుతున్నది. ట్రిబ్యునల్‌కు ప్రిసైడింగ్ అధికారిగా నియమితుడయ్యే ఈ వ్యక్తి, హైకోర్టు న్యాయమూర్తిగా ఉంటూగాని, లేదా ఉండిగానీ ఉండాలి; లేదా మరే ఇతర ట్రిబ్యునల్‌కైనాగానీ, లేదా కార్మిక అప్పిలేట్ ట్రిబ్యునల్‌కుగానీ, ఛైర్మన్‌గా గాని లేదా సభ్యుడుగా గానీ, కనీసం రెండు సంవత్సరాలు పనిచేసి ఉండి ఉండాలి; లేదా మూడు సంవత్సరాలకు తక్కువ కాకుండా పనిచేసిన జిల్లా జడ్జిగానీ, అదనపు జిల్లా జడ్జిగానీ, అయి ఉండాలి. అతను స్వతంత్రుడైన వ్యక్తి అయి వుండాలి. అతనికి 65 సంవత్సరాల వయసు వచ్చి ఉండరాదు. ట్రిబ్యునల్‌కు సలహా ఇవ్వడానికిగాను ఇద్దరు అసెసర్లను సముచిత ప్రభుత్వం నియమించవచ్చు.

BRAOU

## విధులు

కార్మిక న్యాయస్థానాలకు ఉండే విధులే ట్రిబ్యునల్లకు కూడా ఉంటాయి.

## జాతీయ ట్రిబ్యునల్ (National Tribunal) (సె. 7 బి)

కేంద్ర ప్రభుత్వం దృష్టిలో జాతీయ ప్రాముఖ్యమున్న సమస్యలనురేకెత్తించే అవకాశమున్న పారిశ్రామిక వివాదాల పరిష్కారానికి లేదా ఆవివాదం తరహావల్ల ఒకటి కంటె ఎక్కువ రాష్ట్రాలలో ఉన్న సంస్థల ఉత్సుకతను రేకెత్తించేటటువంటి వివాదాల పరిష్కారానికి గానీ లేదా అట్లాంటి వివాదాలవల్ల వాటి ప్రభావం ఒకటి కంటే మించిన రాష్ట్రాలలోని సంస్థలపై ప్రసరింపజేస్తున్న వివాదాల పరిష్కారానికిగానీకేంద్రప్రభుత్వం అధికార గెజిట్‌లో ప్రకటన ద్వారా ఒకటి లేదా అంతకు మించిన సంఖ్యలో జాతీయ ట్రిబ్యునల్లను ఏర్పాటు చేయవచ్చు. జాతీయట్రిబ్యునల్‌లో కేంద్ర ప్రభుత్వం నియమించే ఒకే ఒక వ్యక్తి ఉంటాడు. ట్రిబ్యునల్‌కు ప్రిసైడింగ్ అధికారిగా నియమితుడైన వ్యక్తి హైకోర్టుకు న్యాయమూర్తిగా ఉంటూగానీ, లేదాఉండిగానీ, లేదా కార్మిక అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు ఛైర్మన్‌గా గానీ లేదా సభ్యుడుగాగానీ రెండు సంవత్సరాలకు తగ్గకుండా పనిచేసి ఉండాలి. జాతీయ ట్రిబ్యునల్‌కు సలహానిచ్చే నిమిత్తం కేంద్ర ప్రభుత్వం పనిచేసి ఉండాలి. జాతీయ ట్రిబ్యునల్‌కుజాతీయ ట్రిబ్యునల్ యొక్క ప్రిసైడింగ్ అధికారి స్వతంత్ర వ్యక్తి అయి ఉండాలి. అతనికి 65 సంవత్సరాల వయస్సు వచ్చి ఉండరాదు (సె. 7 సి).

## విధులు

కార్మిక నాయస్థానాలు, పారిశ్రామిక ట్రిబ్యునల్లకు ఉండే విధులే జాతీయ ట్రిబ్యునల్లకు ఉంటాయి.

## వివాదాలను బోర్డులు, న్యాయస్థానాలు లేదా ట్రిబ్యునల్లకు సూచించడం

సముచితమైన ప్రభుత్వం ఏదైనా పారిశ్రామికవివాదం ఉన్నదనిగానీ లేదా ఉత్పన్నం కాగలదనిగాని అభిప్రాయపడితే అట్లాంటి ప్రభుత్వం ఏ సమయంలోనైనా లిఖిత పూర్వక మైన ఉత్తర్వుద్వారా –

i) పరిష్కారం సాధించటానికి వివాదాన్ని బోర్డుకు సూచించవచ్చు.

ii) విచారణ నిమిత్తమై విచార న్యాయస్థానానికి సూచించవచ్చు.

iii) తీర్పు నిమిత్తమై కార్మిక న్యాయస్థానానికిగానీ, ట్రిబ్యునల్‌కు గానీ, జాతీయ ట్రిబ్యునల్‌కు గానీ సూచించవచ్చు

రెండో షెడ్యూల్‌కు సంబంధించిన విషయానికి పారిశ్రామిక వివాదం సంబంధించి ఉంటే, తీర్పుకోసం కార్మిక న్యాయస్థానానికి సూచించాలి. వివాదం మూడో షెడ్యూల్‌కు సంబంధించినదైతే, 100 మందికి మించని కార్మికులకు చెందినదైతే – దానిని కూడా కార్మిక న్యాయస్థానానికి సూచించవచ్చు. రెండో మూడో షెడ్యూళ్లలోని ఏ అంశంపైనా తీర్పు ఇవ్వడానికి ట్రిబ్యునల్లకు అధికారముంది. జాతీయ ప్రాముఖ్యమున్న పారిశ్రామిక వివాదం విషయంలోనూ, ఒకటి కంటె ఎక్కువ రాష్ట్రాలలో ఉన్న సంస్థలకు చెందిన విషయంలోనూ కేంద్ర ప్రభుత్వపు తీర్పు నిమిత్తం ఆ వివాదపు సూచనను జాతీయ ట్రిబ్యునల్‌కు చేయవచ్చు.

వివాదం ప్రజోపయోగ సర్వీసుకు చెంది, సెక్షన్ 22 కింద నోటీసు ఇచ్చి ఉంటే మాత్రం, సముచిత ప్రభుత్వం నోటీసును తొందరపాటుతోగానీ, లేదా ముఖ్యమైన అవసరం లేకుండాగానీ, పొసగకుండా గానీ ఇచ్చిందని భావిస్తే తప్ప, ఈ చట్టం కింద వివాదాన్ని పరిష్కరించడానికి ఇతర (ప్రొసీడింగ్స్) చర్యలు ప్రారంభమైనప్పటికీ నివేదించవచ్చు. పారిశ్రామిక వివాదమొకటి ఉన్నదని గానీ, లేదాఉత్పన్నమవుతుందని గానీకేంద్ర ప్రభుత్వం భావించినప్పుడు, అట్లాంటి వివాదం జాతీయ ప్రాముఖ్యమున్న సమస్యకు తలెత్తించేదిగా గాని లేదా ఆ వివాదం వల్ల ఒక రాష్ట్రం కంటె ఎక్కువ రాష్ట్రాలలో స్థాపించిన పారిశ్రామిక సంస్థలకు వర్తించే స్వభావాన్ని కలిగి ఉండేదిగా గానీ ఉండి, దానిని జాతీయ ట్రిబ్యునల్ మాత్రమే పరిష్కరించగలిగేదిగా ఉంటే, ఆ వివాదం రెండో, మూడో షెడ్యూల్‌లో ఉన్నా లేకపోయినా తీర్పుకోసం జాతీయ ట్రిబ్యునల్‌కు నివేదించవచ్చు.

BRAOU

**మధ్యవర్తిత్వ తీర్పుకు వివాదాలకు స్వచ్ఛందంగా నివేదించడం (Voluntary reference of disputes to arbitration)**

పారిశ్రామిక వివాదమున్నప్పుడు గానీ, లేదా ఉత్పన్నమవుతుందని భావించినప్పుడు గానీ, యజమాని, కార్మికులు ఇరుపక్షాలు తమ వివాదాన్ని మధ్యవర్తిత్వపు తీర్పుకు నివేదించే ముందు అట్లాంటి సందర్భంలో సెక్షన్ 10 కింద వారు తమ వివాదాన్ని నివేదించే ముందు అట్లాంటి వివాదాన్ని వ్రాతపూర్వకమైన ఒప్పందం ద్వారా మధ్యవర్తిత్వపు తీర్పుకోసం సూచించవచ్చు. ఈ విధమైన సూచన కార్మిక న్యాయస్థానం, ట్రిబ్యునల్, జాతీయ ట్రిబ్యునల్ ప్రిసైడింగ్ ఆఫీసురుతో సహా వారి ఒప్పందంలో పేర్కొన్నటువంటి వ్యక్తి లేదా వ్యక్తులను మధ్యవర్తులుగా భావిస్తూ వారికి సూచించవచ్చు. పైన వివరించిన మధ్యవర్తిత్వపు ఒప్పందం, రూపం ఇరుపక్షాలు సంతకాలు చేయడం దీనికోసం పేర్కొన్న రీతిలో ఉండాలి. మధ్యవర్తిత్వానికి వివాదాన్ని సముచిత ప్రభుత్వం నిషేధించవచ్చు. మధ్యవర్తి లేదా మధ్యవర్తుల వివాదాన్ని శోధించి, సముచిత ప్రభుత్వానికి అందరూ సంతకాలు చేసిన 'అవార్డు'ను సమర్పిస్తారు. మధ్యవర్తిత్వపు చట్టం, (Aribitation act) 1940 లోని నిబంధనలేవీ కూడా సెక్షన్ 10 కింద జరిగే మధ్యవర్తిత్వానికి వర్తించవు.

## 11.4 అధికారుల అధికారాలు, విధులు, కార్య విధానం

**కార్య విధానం (Procedure)**

ఈవిషయమై చేసిన నిబంధనలకు లోబడి, కార్మిక న్యాయస్థానానికి ట్రిబ్యునల్ లేదా జాతీయ ట్రిబ్యునల్ సంబంధిత అధికారులు నిర్ణయించిన కార్యవిధానాన్ని అనుసరించాలి. (సె. 11 (i)

**అధికారాలు**

(1) ప్రస్తుతం జరుగుతూన్న లేదా ఇక ముందు ఉత్పన్నమవుతుందని భావించిన పారిశ్రామిక వివాదాన్ని నివారించే ఉద్దేశంతో ముందుగా నోటీసు ఇచ్చి, రాజీ అధికారి లేదా రాజీ బోర్డు సభ్యుడు లేదా న్యాయస్థానం సభ్యుడు లేదా కార్మిక న్యాయస్థానం ట్రిబ్యునల్ లేదా జాతీయ ట్రిబ్యునల్ ప్రిసైడింగ్ అధికారి, పారిశ్రామిక వివాదం వర్తించే సంస్థ ప్రాంగణంలోకి ప్రవేశించవచ్చు. ఇట్లా ప్రవేశించే అధికారం మధ్యవర్తికి లేదు. (సె. 11 (2).

2. సివిల్ ప్రొసీజరు కోడ్, 1908 కింద సివిల్ కోర్టుకు దిగువ విషయాలలో ఉన్న అధికారాలన్నీ, ప్రతి రాజీ బోర్డు కార్మిక న్యాయస్థానం, ట్రిబ్యునల్, జాతీయ ట్రిబ్యునల్‌కు కూడా ఉంటాయి.

ఎ) ఏ వ్యక్తినైనా న్యాయస్థానం ముందు హాజరు పెట్టి, అతనిచేత ప్రమాణం చేయించి విచారించే విషయం;

బి) ఎట్లాంటి పత్రాలకు గానీ, వస్తువుల్ని గానీ బలవంతంగా న్యాయస్థానం ముందుకు తెప్పించే విషయం;

సి) సాక్షులను విచారించే నిమిత్తమై కమీషన్‌లను నియామకం చేసే విషయం ;

డి) ఇందు నిమిత్తంగా పేర్కొన్న ఇతర విషయాలు సె (11 (3).

3) పారిశ్రామిక వివాదాన్ని పరిశీలించడానికి తగినదిగానీ లేదా తీర్పును అమలు పరుస్తున్నదీ లేనిదీ తెలుసుకోవడానికి అవసరమనీ, గానీ ఈ చట్టం కింద తాను నిర్వహించాల్సిన బాధ్యత నిర్వహణకు అవసరమని గానీ భావించిన పత్రాలను రాజీ అధికారి తెప్పించి, తనిఖీ చేయవచ్చు. పత్రాలను దాఖలు చేయడానికి సివిల్ కోడ్ కింద సివిల్ కోర్టుకున్న అధికారాలను ఈసబ్ సెక్షను కింద రాజీ అధికారి వినియోగించగలడు. (11 (4).

4) న్యాయస్థానం, కార్మిక న్యాయస్థానం, ట్రిబ్యునల్ లేదా జాతీయ ట్రిబ్యునల్, తమకు అవసరమని తోస్తే, తమ పరిశీలనలో ఉన్న విషయం పైన ప్రత్యేక పరిజ్ఞానమున్న వ్యక్తిని లేదా వ్యక్తులను అసెసెర్లుగా తమకు సలహా ఇవ్వడానికి నియమించవచ్చు. (సె. 11 (5).

BRAOU

ఈ చట్టంలోని నిబంధనలకు లోబడి కార్మిక న్యాయస్థానం, ట్రిబ్యునల్, జాతీయ ట్రిబ్యునల్ ముందు జరుగుతున్న చట్టపరమైన చర్యలకు అవసరమైనటువంటి లేదా అయినటువంటి ఖర్చులు, వారి ఆదేశాలకు అనుగుణంగా ఉంటాయి. కార్మిక న్యాయస్థానం, ట్రిబ్యునల్ లేదా జాతీయ ట్రిబ్యునల్ ఆయా సందర్భాన్ని బట్టి, ఖర్చులను ఎవరు, ఎవరికి, ఎంత వరకు, ఏ షరతులకు లోబడి చెల్లించవలసిందీ నిర్ణయిస్తుంది. ఈ విషయాలపైన అవసరమైన ఆదేశాలను కూడా ఇస్తుంది. ఇట్లాంటి ఖర్చులను పొందే హక్కుగల వ్యక్తి సముచిత ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకొంటే ప్రభుత్వం భూమిశిస్తు బకాయీలను వసూలు చేసే రీతిలో ఈ ఖర్చులను కూడా వసూలు చేయవచ్చు.

రాజీ అధికార్లు, బోర్డుసభ్యులు, న్యాయస్థానం సభ్యులు కార్మిక న్యాయస్థానం, ట్రిబ్యునల్, జాతీయ ట్రిబ్యునల్ ప్రిసైడింగ్ అధికారులు వీరందరిని భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 21 కింద ప్రభుత్వోద్యోగులుగా (Public servants) భావిస్తారు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1948 లోని 480, 482 సెక్షన్లలోని లక్ష్యాల నిమిత్తమై ప్రతి కార్మిక న్యాయస్థానం ట్రిబ్యునల్, లేదా జాతీయ ట్రిబ్యునల్‌ని ఒక న్యాయస్థానంగా పరిగణిస్తారు.

కార్మిక న్యాయస్థానాల, టిబ్యునల్ల జాతీయ ట్రిబ్యునళ్ళ విధులను సెక్షన్ 15 తెలియజేస్తుంది. పారిశ్రామిక వివాదానికి సూచన వచ్చిన మీదట పైన పేర్కొన్న ప్రతి అధికారీ వ్యవహారాలను త్వరగా జరపవలసి ఉంటుంది. వ్యవహారాలు ముగిసిన వెంటనే పైన పేర్కొన్న అధికారులు సమిచిత ప్రభుత్వానికి అవార్డును సమర్పించవలసి ఉంటుంది.

### కార్మికుని భర్తరఫ్ లేదా విముక్తి (సె. 11 ఎ)

1971లో సెక్షన్ 11 ఎ ను చేర్చడం ద్వారా కార్మిక న్యాయస్థానం, ట్రిబ్యునల్, .జాతీయ ట్రిబ్యునల్ అధికారాలను విస్తృత పరచడమైంది. ఆ సెక్షన్ అంశాలను కింద పేర్కొనడమైంది.

ఒక కార్మికుని విముక్తికి లేదా బర్తరఫ్‌కు సంబంధించిన పారిశ్రామిక వివాదాన్ని కార్మిక న్యాయస్థానానికీగానీ, ట్రిబ్యునల్ లేదాజాతీయ ట్రిబ్యునల్‌కుగానీ తీర్పు నిమిత్తమై రిఫర్‌చేస్తే తీర్పు ప్రొసీడింగ్స్ సందర్భంలో పైన పేర్కొన్న అధికారులు కార్మికుని విముక్తి, బర్తరఫ్ ఉత్తర్వు సమంజసమైనవికావని సంతృప్తిపడితే, ఆ ఉత్తర్వును ఆ అధికారులు రద్దు చేయవచ్చు. సముచితంగా తోచిన షరతులు, నిబంధనలపై ఆ కార్మికుని మళ్లీ చేర్చుకోమని ఆదేశించవచ్చు. కేసు పరిస్థితులను బట్టి విముక్తి, బర్తరఫ్ బదులుగా తగ్గింపు శిక్షతో కార్మికునికి ఇతరత్రా ఉపశమనం కలిగించవచ్చు.

## 11. 5 అవార్డు – పరిష్కారం

బోర్డు లేదాన్యాయాస్థానం నివేదిక, ట్రిబ్యునల్ అవార్డు లిఖితపూర్వకంగా ఉండాలి. సభ్యులందరూ దానిపై సంతకాలు చేయాలి. అయితే సభ్యుడు తన అసమ్మతి నోటును అవార్డుకు, నివేదికకు, సిఫార్సుకు సంబంధించి ఇవ్వవచ్చు. కార్మిక న్యాయస్థానం, లేదాట్రిబ్యునల్ లేదా జాతీయ ట్రిబ్యునల్ అవార్డు లిఖితపూర్వకంగాఉండాలి. దానిమీద ప్రిసైడింగ్ అధికారి సంతకం చేయాలి.

బోర్డుగానీ, కోర్టుగానీ ప్రతినివేదికనూ (దాని అసమ్మతిపత్రంతో సహా) ప్రతి మధ్యవర్తిత్వపు అవార్డు, కార్మిక న్యాయస్థానం, ట్రిబ్యునల్,జాతీయ ట్రిబ్యునల్ ఇచ్చే ప్రతి అవార్డునూ సముచితమైన రీతిలో దానిని స్వీకరించిన 30 రోజుల లోపల ప్రకటించాలి. సెక్షన్ 17 –ఎ అంశాలకు లోబడి, అట్లా ప్రకటించిన అవార్డు తుది ఉత్తర్వు లాంటిది. ఏ విధంగానైనా ఏ న్యాయస్థానంగానీ దానిని ప్రశ్నించరాదు.

### అవార్డు అమలుకు ప్రారంభం

మధ్యవర్తిత్వపు తీర్పుతో సహా, ప్రతి తీర్పుకూడా సెక్షన్ 17 కింద దానిని ప్రచురించిన తేదీ నుంచి 30 రోజులు గడిచిన తర్వాత అమలులోకి వస్తుంది. తీర్పును పూర్తిగాగానీ, పాక్షికంగాగానీ అమలు చేయడం జాతీయ



B R A O U

ఆర్థిక వ్యవస్థను లేదా సామాజిక న్యాయాన్ని దెబ్బ తీస్తాయనే ప్రజా సంక్షేమ కారణంగా ఉద్దేశపడితే మాత్రం, సముచిత ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం ఆయాసందర్భాన్ని బట్టి, అధికార గెజిట్‌లో ఒక ప్రకటన ద్వారా అది అమలు జరగదని ప్రకటించవచ్చు. అప్పుడు అవార్డును ప్రకటించిన 40 రోజుల లోపల సముచిత ప్రభుత్వం ఆ తీర్పును తిరస్కరిస్తూగానీ, లేదా సవరిస్తూగానీ ఉత్తర్వును జారీ చేయవచ్చు.

## పరిష్కారం (సె.2 (పి)

అంటే రాజీ చేయడానికి వ్యవహారాలలో తేలిన పరిష్కారం. రాజీ చేయడానికి తీసుకొన్న చర్యల ఫలితంగా కాకుండా, ఇతర విధంగా యజమాని, కార్మికుడు లిఖిత పూర్వకంగా నియమించిన పద్ధతిలో వ్రాసుకొని, సంతకాలుచేసి, అట్లాంటి దాని నకళ్ళను రాజీ అధికారికి, సముచిత ప్రభుత్వానికి పంపి వున్న ఒప్పందం కూడా ఇందులో చేరి వుంది. సెక్షన్ 2 (పి) రెండు రకాల పరిష్కారాన్ని తెలియజేస్తూన్నది. (i) రాజీ వ్యవహారాలలో తేలిన పరిష్కారం .(ii) రాజీ చేయడానికి తీసుకొన్న చర్యల ఫలితంగా కాకుండా యజమాని, కార్మికుడు లిఖితపూర్వకంగా చేసుకొన్న అగ్రిమెంట్ ద్వారా పరిష్కారం.(A 1978 Sc 828 (832) 1978 Lab IC 637 (641).

వివాదంలో కొంతభాగాన్ని గానీ, వివాదంలో ఏదైనా విషయాన్నిగానీ తుదిగా నిర్ణయించినప్పుడే ఒక అగ్రిమెంట్‌గానీ, ఏర్పాటుగానీ పరిష్కారం కిందికి వస్తుంది. (1971) I Lab LJ 89 (99) (D B) Cal. బంగారు తక్కెడలో పరిష్కారాన్ని తూచడానికి వీల్లేదు. పారిశ్రామిక వివాదం తీర్పుకింద ఉన్నప్పుడు తలెత్తే సూత్రాలకు భిన్నంగా , పరిష్కారం సముచితమైందా, న్యాయమైందా అని పరిశీలించవలసి ఉంటుంది. AL, 981 Sc 2163.(2165, 2166); 1982 Lab IC 1 (3).

## పరిష్కారాలకూ, అవార్డులకూ కట్టుబడి ఉండే వ్యక్తులు

(1) రాజీ వ్యవహారంతో నిమిత్తం లేకుండా యజమాని, కార్మికుని మధ్య లిఖితమైన అగ్రిమెంట్ ద్వారా పరిష్కారానికి వస్తే, ఆ అగ్రిమెంట్‌కు పార్టీలైన వ్యక్తులు ఆ పరిష్కారానికి బద్ధులై ఉండాలి.

సిబ్బంది ఉద్యోగుల్లో కొంతమందికి ప్రాతినిధ్యం వహించే కార్మిక యూనియన్‌తో యజమాని అగ్రిమెంట్‌లో ప్రవేశిస్తే, అట్లాంటి అగ్రిమెంట్ యూనియన్‌కు సంబంధించిన ఆ సిబ్బంది సభ్యులనే బద్ధులను చేస్తుంది. (డన్‌లప్ ఇండియా లిమిటెడ్ V. కార్మికుడు .A. 1972 S.C. 2326)

2) సబ్‌సెక్షన్(3) అంశాలకు లోబడి అమలుజరపదగిన మధ్యవర్తిత్వపు తీర్పు అగ్రిమెంట్‌కు పార్టీకైన వారికి బద్ధమై ఉంటుంది.

3) ఈ చట్టం కింద రాజీ వ్యవహారాల ద్వారా వచ్చిన పరిష్కారపు అవార్డు సెక్షన్ 10 A, సబ్‌సెక్షన్ 13 A, కిందప్రకటన జారీ చేయబడ్డ మధ్యవర్తిత్వపు తీర్పు, కార్మిక న్యాయస్థానం, ట్రిబ్యునల్ ఇచ్చిన, అమలు జరపగదిన తీర్పు కింద పేర్కొన్నవారిపై బద్ధమై ఉంటుంది.

ఎ) పారిశ్రామిక వివాదానికి సంబంధించి అందరు పార్టీలు

బి) బోర్డుగానీ, మధ్యవర్తిగానీ, ట్రిబ్యునల్ గానీ వ్యక్తులను తగిన కారణం లేకుండా పిలిపించడమైందని నమోదు చేస్తే తప్ప, వ్యవహారాల నిమిత్తం పిలిపించిన అందరు వ్యక్తులు.

సి) క్లాజు (ఎ) (బి) లలో సూచించిన వ్యక్తి యజమాని అయితే, సంస్థకు సంబంధించిన పారిశ్రామిక వివాదం పరంగా, అతని వారసులు, అసైనీలు.

డి) ఎ)(బి)లలో సూచించిన పార్టీ కార్మికులైతే, సందర్భాన్ని బట్టి తగాదా తేదీకి దానికి సంబంధించి వున్న సంస్థ మొత్తంలో గానీ, లేదా అందులో కొంత భాగంలో గానీ నియమితులైన వ్యక్తులు అట్లాగే తర్వాత నియమితులైన వ్యక్తులు ఉంటారు. (సె. 18).

BRAOU

ఒక కేసులో మనేజ్‌మెంట్ వారికి, రిజిష్టర్డ్ ట్రేడ్‌యూనియన్ ప్రత్యర్థి వర్గం వారికీ జరిగిన పరిష్కారం వల్ల అవార్డు ఇవ్వడంజరిగింది. ప్రత్యర్థి వర్గం కార్యనిర్వాహక వర్గం వారు ఆ పరిష్కారం జరిగేటప్పుడు ఉన్నప్పటికీ, సాక్ష్యం నమోదు చేసినప్పటికి ట్రిబ్యునల్ వ్యవహారాలలో ఏ మాత్రం జోక్యం కలిగించుకోలేదు. తీర్పు పై కారణాల వల్ల ఆ అవార్డుతో జోక్యం చేసుకోవడానికి హైకోర్టు నిరాకరించడం న్యాయోచితం( పి.యస్ డబ్ల్యు ఇ. ఎఫ్ పారిశ్రామిక ట్రిబ్యునల్. A 1973 SC 1423)

అవార్డులు ఏ విధంగా బంధిస్తాయో మనం కొన్ని ఉదాహరణలను చర్చిద్దాం.

వివిధ యూనియన్లకు సంబంధించి రెండు గ్రూపుల కార్మికులు ప్రత్యేకమైన అసంగతం కానటువంటి కోర్కెలను కోరితే, ప్రభుత్వం ప్రతి కోర్కెకూ ప్రత్యేకమైన రిఫరెన్స్‌లను చేయవచ్చు. అట్లాంటి సందర్భంలో ట్రిబ్యునల్ ఉమ్మడి అవార్డును ఇవ్వవచ్చు. ఏ యూనియన్‌లో సభ్యత్వం ఉన్నప్పటికీ, ఆ అవార్డుకు ఆ కార్మికులందరూ బద్ధులవుతారు. కార్మికుడు ఆ మొత్తం సొమ్మును స్వీకరించాల్సి ఉంటుంది. A1953 San 46 (48).

వివాదం తలెత్తిన తేదీ నాటికి ఒక వ్యక్తి కార్మికుడై ఉంటే, ఆ వివాదం పరంగా ఇచ్చిన అవార్డు ప్రయోజనాన్ని అతను పొందవచ్చు. ప్రభుత్వం ఆ వివాదాన్నిట్రిబ్యునల్‌కు సూచించినప్పుడు వాస్తవంగా ఆ వ్యక్తి కార్మికునిగాలేకపోయినప్పటికీ, అతనుప్రయోజనాన్ని పొందవచ్చు.A 1955 NWC (Bom) 3647.

న్యాయస్థానాలు సాధారణంగా ఫలానా ఉద్యోగిని నియమించుకోమని నిర్బంధించవు. అందులో సందేహం లేదు. అయితే ఈ చట్టం కింద ట్రిబ్యునల్ ఆ విధంగా చేయవచ్చు. బర్తరఫ్ అయిన ఉద్యోగిని మళ్లీ చేర్చుకోమని ట్రిబ్యునల్ ఆదేశించవచ్చు. అవార్డు సక్రమమైంది, ఆచరణ బద్ధమైంది కాబట్టి ఆ విధంగా అవార్డును చట్టం యొక్క దండన చర్యగా అమలు చేయవచ్చు. A 1949 Bom 141 (147); ILR (1949) Bom 591 (DB).

విస్పష్టమైన కాంట్రాక్టు నిబంధనల మేరకు యజమాని ఎంత పారితోషికాన్ని కార్మికునికి చెల్లించాల్సి ఉన్నప్పటికీ, అతను ట్రిబ్యునల్ అవార్డులో రాజీ ప్రొసీడింగ్‌లో నిర్ణయించిన మొత్తాన్ని మాత్రమే ఈ చట్టం కింద చెల్లించాల్సి ఉంటుంది. A. 1957 Pat 683 (684).

కొంతమంది కార్మికుల తొలగింపుకూ, వారి స్థానంలో ఇతరుల నియమించడానికి ట్రిబ్యునల్అవార్డు ఇస్తే, తొలగించబడే కార్మికులు ప్రొసీడింగ్‌లకు పార్టీలు కాకపోయినా, వారి తరపున ప్రాతినిధ్యం వహించక పోయినా, కార్మికుల తొలగింపుకు సంబంధించినంతవరకూ అవార్డును అమలు జరపడానికి వీలులేదు. ఎందుకంటే అది సహజ న్యాయానికి విరుద్ధంగా ఉంటుంది. 1955 Lab AC 205 (210) (Luck). వివాదం సూచనలో ఉండగా సంరక్షకుని చేత ప్రాతినిధ్యం పొందని మైనర్‌పై అవార్డు న్యాయబద్ధం కాదు.1968 Lab. IC 742; (1968, Lab LJ 400 (Ka).

## పరిష్కారాలు, తీర్పులు అమలులో ఉండే కాలం

వివాదానికి చెందిన పార్టీలు ఒప్పుకొన్న తేదీనుంచి పరిష్కారం అమలులోకి వస్తుంది. అయితే ఇట్లాంటి తేదీపై ఒప్పందం జరగకపోతే, వివాదానికి సంబంధించిన పార్టీలు పరిష్కారం మెమోరాండంపైన సంతకాలు చేసినతేదీన అమలులోకి వస్తుంది.

## ప్రొసీడింగ్‌ల ప్రారంభం, ముగింపు (సె. 20).

రాజీ ప్రొసీడింగ్‌లు, మధ్యవర్తి, కార్మిక న్యాయస్థానం, ట్రిబ్యునల్, జాతీయ ట్రిబ్యునల్‌కి ఎదుట ఉన్న ప్రొసీడింగ్‌లు ఎప్పుడు ప్రారంభమవుతాయో, ఎప్పుడు ముగింపు కొస్తాయో ఈ సెక్షన్ తెలియజేస్తుంది. సమ్మె లేదా లాకౌట్ నోటీసు రాజీ అధికారికి అందినప్పుడు లేదా బోర్డుకు ఆ వివాదాన్ని రిఫర్ చేసే ఉత్తర్వు చేసిన తేదీన, సందర్భానుసారంగా, రాజీ ప్రొసీడింగ్‌లు ప్రారంభమైనట్లు భావించాలి. (సె. 20 (1).

రాజీ ప్రొసీడింగ్ ఎప్పుడు ముగుస్తుందో సె.20(2) చెబుతుంది. రాజీ ప్రొసీడింగ్‌లు కింది సమయాలలో ముగిసినట్లు భావించాలి.

ఎ) ఆ వివాదానికి పార్టీలయినవారు పరిష్కారం మెమోరాండాం మీద సంతకం చేసినప్పుడు; లేదా

బి) రాజీ అధికారి నివేదిక ప్రభుత్వానికి అందినప్పుడు లేదా బోర్డు నివేదికను సెక్షన్ 17 కింద ప్రచురించినప్పుడు; లేదా

సి) రాజీ ప్రొసీడింగ్‌లు జరుగుతూండగా సెక్షన్ 10 కింద కోర్టుకుగానీ, కార్మిక న్యాయస్థానానికిగానీ, ట్రిబ్యునల్‌కుగానీ, జాతీయ ట్రిబ్యునల్‌కుగానీ రిఫర్ చేసినప్పుడు.

మధ్యవర్తిత్వానికి రిఫర్ చేసిన తేదీన లేదా న్యాయ నిర్ణయానికి రిఫర్ చేసిన తేదీన మధ్యవర్తి ముందు సెక్షన్ 10-ఎ కింద ప్రొసీడింగ్‌లు ప్రారంభమైనట్లు భావించాలి. సెక్షన్ - 17-ఎ కింద ఆ తీర్పులు అమలుకు యోగ్యమైన తేదీన ఆ ప్రొసీడింగ్‌లు ముగిసినట్లు భావించాలి.

## 11.6 సారాంశం

పారిశ్రామిక వివాద చట్టం 1947, సెక్షను (1) ప్రకారం పరిశ్రామిక వివాదం అంటే

i) యజమానులు, యజమానుల మధ్య

ii) యజమానులు, కార్మికుల మధ్య

iii) కార్మికులు, కార్మికుల మధ్య తలెత్తే వివాదం లేదా భేదం.

అది ఎవరికైనా ఒక వ్యక్తికి

i) పని ఇవ్వడం లేదా ఇవ్వకపోవడం

ii) పని షరతులు

iii) కార్మికుల స్థితిగతులకు సంబంధించి ఉండాలి.

ఈ నిర్వచనం ప్రకారం వేతనాలు, జీతాలు, బోనస్‌ల చెల్లింపుకు సంబంధించిన సమస్యలు కంపెనీ లేదా కార్మికుల తీసివేత, రిట్రెంచ్‌మెంటు మొదలైన వన్నిటినీ పారిశ్రామిక వివాదంగా చెప్పవచ్చును

పారిశ్రామిక వివాదాలను పరిశోధించి పరిష్కరించడానికి, సమర్థవంతమైన యంత్రాంగాన్ని పారిశ్రామిక వివాదాల చట్టం సమకూర్చింది. వర్క్సకమిటీ, రాజీ అధికారుల నియామకం, విచారణ న్యాయ స్థానాలు, ఈ యంత్రాంగంలో ముఖ్యమైనవి. అంతేగాక కార్మిక న్యాయస్థానాలు, పారిశ్రామిక ట్రిబ్యునళ్లు, జాతీయ ట్రిబ్యునళ్లు కూడా పారిశ్రామిక వివాదాలను పరిష్కరించడానికి చట్టం రూపొందించబడింది.

## 11.7 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. పారిశ్రామిక వివాదాల చట్టం 1965లోని సెక్షను 2 A ప్రకారం ఈ రెండూ పారిశ్రామిక వివాదాలే.

BRAOU

## 11.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**A. ఈ కింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబులు వ్రాయండి.**

1. లే ఆఫ్‌కు, లాకౌట్‌కూ తేడా ఏమిటి?
2. రిట్రెంచ్‌మెంట్ అంటే ఏమిటి?
3. 'అవిచ్ఛిన్న సర్వీసు' 'ప్రజోపయోగ సర్వీసు'లను వివరించండి?
4. రాజీ బోర్డు అంటే ఏమిటి?
5. కార్మిక న్యాయస్థానమంటే ఏమిటి?
6. 'రాజీ ప్రొసీడింగ్'లలో వచ్చిన పరిష్కారం'కు, 'రాజీ ప్రొసీడింగ్'లతో నిమిత్తం లేకుండా వచ్చిన పరిష్కారంకు వ్యత్యాసమేమిటి?
7. కింద పేర్కొన్న కేసులకు 'పారిశ్రామిక వివాదం' వర్తిస్తుందా?

   ఎ) యజమానికి, ఒకే ఒక కార్మికునికి మధ్య తలెత్తిన వివాదం.

   బి) యజమానికి, బర్తరఫ్ అయిన కార్మికునికి మధ్య తలెత్తిన వివాదం.
8. 'రాజీ' వర్క్స్ కమిటీ' లను విశదీకరించడండి.
9. 'పరిశ్రమ' అంటే ఏమిటి? అందులో ఇమిడి ఉన్న ముఖ్యమైన కేసులను ఉదాహరించండి.
10. వైయక్తిక వివాదం ఎప్పుడు పారిశ్రామిక వివాదంఅవుతుంది?

**B. ఈ క్రింది వాటికి 30 పంక్తులలో జవాబువ్రాయండి.**

11. పారిశ్రామిక వివాదాల చట్టం, 1947లో పేర్కొన్నట్టు 'పారిశ్రామిక వివాదం' అనే పదాన్ని నిర్వచించండి. పారిశ్రామిక వివాదాన్ని మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించవచ్చా?
12. రాజీ అధికారుల్ని ఎట్లా నియమిస్తారు.? వారి అధికారాలూ, విధులూ ఏమిటి?
13. పారిశ్రామిక ట్రిబ్యునల్‌కు సంబంధించి నిర్మాణం, విషయాలు, విధులకు చెందిన పారిశ్రామిక వివాదాల చట్టంలో పొందుపరిచిన అంశాలను పేర్కొని, విశదీకరించండి.
14. అవార్డు అంటే ఏమిటి? పారిశ్రామిక వివాదాల చట్టం కింద అవార్డు యొక్క ప్రారంభం, అవి అమలులో ఉండే కాలానికి సంబంధించిన అంశాలను వివరించడండి.
15. పరిష్కారాన్ని నిర్వచించండి. ఎవరి మీద పరిష్కారం బంధమై ఉంటుందో పేర్కొనండి.

## 11.9 సిఫార్సు చేసిన పుస్తకాలు

1. Kepoor N.D., Elements of Mercantile law sultan Chand & Co, New Delhi - 1974.

2. R.C. Chawla & K.W. Gerg Mercantile Law Kalyani Publishers New Delhi - 1984.

BRAOU

# భాగం –12 : పారిశ్రామిక వివాదాల చట్టం – 1947 –II

## విషయక్రమం


12.0 ఉద్దేశాలు

12.1 పరిచయం

12.2 సమ్మెలు, లాకౌట్లు

12.3 చట్ట విరుద్ధమైన సమ్మెలు, లాకౌట్లు

12.4 లేఆఫ్, రిట్రెంచ్‌మెంటు, మూసివేత

12.5 ఉద్యోగం చేసిన కాలం లెక్కింపు

12.6 తొలగించిన కార్మికులను తిరిగి నియమించడం

12.7 సంస్థలను మార్చినందువల్ల కార్మికులకు నష్టపరిహారం

12.8 సంస్థలను మూసివేయడానికి షరతులు

12.9 సారాంశం

12.10 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

12.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు

12.12 సిఫార్సు చేసిన పుస్తకాలు


## 12.0. ఉద్దేశాలు

సమ్మెలు, లాకౌట్లు, లే ఆఫ్, రిట్రెంచ్‌మెంటు, సంస్థ మూసివేత, కార్మికులకు నష్ట పరిహారం, సంస్థను మూసివేసిన సందర్భాలలో కార్మికులకు ఉండే హక్కులు, జరిమానా విధింపులకు సంబంధించిన నిబంధనలను చర్చించడమే ఈ భాగం ముఖ్యోద్దేశం.

ఈ భాగాన్ని అధ్యయనం చేసిన తర్వాత మీరు :

- సమ్మెలు, లాకౌట్లకు సంబంధించిన న్యాయసంబంధమైన నిబంధనలను వివరించగలరు.
- సమ్మెలు, లాకౌట్ల నిబంధనలను ఉల్లంఘించినందుకుగల జరిమానాలను అర్థం చేసుకోగలుగుతారు.
- లే ఆఫ్ రిట్రెంచ్‌మెంట్, మూసివేత అనే పదాల అర్థాన్ని తెలుసుకోగలుగుతారు.
- తొలగించిన కార్మికులను తిరిగి నియమించడానికి సంబంధించిన నియమాలను తెలుసుకోగలుగుతారు.
- సంస్థల మూసివేతకు సంబంధించిన న్యాయ నిబంధనలను పేర్కొనగలుగుతారు.

## 12.1. పరిచయం

భాగం 11 లో పారిశ్రామిక వివాదాల చట్టం 1947 లో పేర్కొన్న న్యాయ నిబంధనలను గురించి చర్చించాం. ఈ భాగంలో సమ్మెలు, లా కౌట్లు, సమ్మెలు, లాకౌట్ల నియమాల ఉల్లంఘనకు విధించే జరిమానాలు, లే ఆఫ్ కు నష్ట పరిహారం, రిట్రెంచ్‌మెంటు, మూసివేత ఉద్యోగం చేసిన కాలపుగణన, కార్మికునీ రిట్రెంచ్‌మెంటు

కు సంబంధించిన షరతులు, తొలగించిన కార్మికుని తిరిగి నియమించడం, సంస్థల మూసివేతకు సంబంధించిన షరతులను గురించి తెలుసుకుందాం.

## 12.2. సమ్మెలు, లాకౌట్లు

'సమ్మెలు' లాకౌట్లు' పదాల అర్థాలను ఇదివరకే వివరించడమైంది. సమ్మెలు, లాకౌట్లు అనేవి సామూహికంగా బేరమాడే ప్రక్రియలో అటు కార్మికులకూ ఇటు యజమానులకూ, అస్త్రాలవంటి సాధనాలు. ఈ హక్కుల్ని తొలగించడానికి ఈ చట్టాన్ని ఉద్దేశించబడలేదు. వాస్తవంగా, ఈ హక్కుల్ని ఈ చట్టం గుర్తించింది. ఏమైనప్పటికీ, ఈ చట్టం ధ్యేయాన్ని సాధించడానికి - అంటే పారిశ్రామిక వివాదాలను సామరస్యంతో శోధించి, పరిష్కరించుకోవడానికిగాను సమ్మెల, లాకౌట్ల హక్కుల్ని సాధ్యమైనంత మేరకు పరిమితం చేయడం జరిగింది.

కొన్ని రకాల సమ్మెలను, లాకౌట్లను పారిశ్రామిక వివాదాల చట్టం నిషేధించింది.

### 1. ప్రజోపయోగ సంస్థల్లో సమ్మెలు, లాకౌట్లు

(ఎ) సమ్మెలు చేయటానికి ముందు 6 వారాల లోపల కింద నిబంధన చేసిన విధంగా తన యజమానికి నోటీసు ఇవ్వకుండా; లేదా (బి) ఆ నోటీసు ఇచ్చిన 14 రోజుల లోపల ; (సి) ఆ విధమైన నోటీసులో నిర్దిష్టంగా చెప్పిన తేదీ దాటిపోయే లోపల లేదా (డి) రాజీ ప్రొసీడింగ్‌లు జరుగుతూ ఉండేటప్పుడు అవి ముగిసిన తర్వాత ఏడు రోజులలోను - ప్రజోపయోగ సర్వీసులో నియమితుడై ఉండే వ్యక్తి కాంట్రాక్టుకు భంగంగా సమ్మె చేయరాదు. (సె. 22 (1). (ఎ) లాకౌట్ చేయటానికి ముందు 6 వారాల లోపల కింద నిబంధన చేసిన విధంగా లాకౌట్ నోటీసు ఇవ్వకుండా లేదా (బి) ఆనోటీసు ఇచ్చిన 14 రోజుల లోపల లేదా (సి) ఆ విధమైన నోటీసులో నిర్దిష్టంగా చెప్పిన తేదీ దాటిపోయే లోపల లేదా (డి) రాజీ ప్రొసీడింగ్‌లు జరుగుతూ ఉండగాను అది ముగిసిన తర్వాత ఏడు రోజుల లోను ప్రజోపయోగ సర్వీసును నడుపుతూన్న ఏ యజమానీ లాకౌట్ చేయరాదు. (సె 22 (2) అయితే సమ్మెగానీ, లాకౌట్‌గానీ అప్పటికే అమలులో ఉంటే నోటీసును ఇవ్వనక్కర్లేదు. అయితే యజమాని మాత్రం నిర్దిష్టమైన అధికారికి తెలియపరచాలి (సె. 22 (3) ప్రజోపయోగ సర్వీసు సంస్థ యజమాని సమ్మె నోటీసును స్వీకరించినాగానీ, లాకౌట్ నోటీసును ఇచ్చినాగానీ అతను అయిదు రోజులలోపల సముచిత ప్రభుత్వానికి లేదా ఇందునిమిత్తమై ప్రభుత్వం నియమించిన అధికారికి తెలియజేయాలి (సె. 22 (6).

### 2. సమ్మెలు, లాకౌట్ల సాధారణ నిషేధం

సెక్షన్ 23 ప్రకారం పారిశ్రామిక సంస్థలో నియమించిన ఏ కార్మికుడైనా, కాంట్రాక్టుకు భిన్నంగా సమ్మె చేయడం అట్లాంటి కార్మికుని యజమాని లాకౌట్‌ను ప్రకటించడం కింద పేర్కొన్న పరిస్థితుల్లో జరగరాదు.

(ఎ) బోర్డు సమక్షంలో రాజీచర్యలు జరుగుతున్న కాలంలోను, అవి పూర్తయిన తర్వాత 7 రోజులు గడవక ముందు.

(బి) కార్మిక న్యాయస్థానం, ట్రిబ్యునల్ లేదాఆ జాతీయ ట్రిబ్యునల్ సమక్షంలో రాజీ చర్యలు జరిగే కాలంలోను, అవి పూర్తయిన తర్వాత 2 మాసాలు గడవక ముందు.

మధ్యవర్తిముందు మధ్యవర్తిచర్యలు జరుగుతున్న కాలంలోను, అవి పూర్తయిన తర్వాత 2 మాసాలు గడవక ముందు సె. 10 A లోని సబ్ సె. 3 - A కింద నోటీసు ఇచ్చిన సందర్భంలో.

(సి) ఒక పరిష్కారంగానీ లేదా తీర్పుగానీ అమలులో ఉండగా, అందులో పొందుపరిచిన ఏ విషయం పైనైనా గానీ.

### 3. ప్రభుత్వ ఉత్తర్వు వల్ల

ఏదైనా సమ్మె లేదా లాకౌట్ బోర్డుకు, లేదా లేబర్ కోర్టుకు, లేదా ట్రిబ్యునల్ లేదా జాతీయ ట్రిబ్యునల్‌కు

BRAOU

ఆ వివాదం రిఫర్ అయ్యేటప్పటికే ఉన్నట్లయితే, దానిని కొనసాగించడాన్ని సముచిత ప్రభుత్వం నిషేధించవచ్చునని సెక్షన్ 10(3) చెబుతున్నది. అట్లాంటి ఉత్తర్వునే సె. 10 A(4A) కింద సముచిత ప్రభుత్వం వివాదాన్ని మధ్యవర్తికి రిఫర్ చేసినప్పుడు కూడా జారీ చేయవచ్చు.

## 12.3. చట్ట విరుద్ధమైన సమ్మెలు, లాకౌట్లు

సెక్షన్ 22 లేదా సెక్షన్ 23 ను ఉల్లంఘిస్తూ ప్రారంభించిన లేదా ప్రకటించిన; లేదా సె. 10 (3) కింద లేదా సెక్షన్ 10- A లోని సబ్ సెక్షన్ 4 A కింద చేసిన ఉత్తర్వును ఉల్లంఘిస్తూ సాగించిన ఏదైనా సమ్మె లేదా లాకౌట్ చట్టవిరుద్ధమైంది. వీటిని గురించి పైన వివరించడం జరిగింది. ఏదైనా సమ్మె లేదా లాకౌట్ బోర్డుకు, లేబర్ కోర్టుకు లేదా ట్రిబ్యునల్‌కు లేదా జాతీయ ట్రిబ్యునల్‌కు ఆ వివాదం రిఫర్ అయ్యేటప్పటికే ఉన్నట్లయితే, దానిని కొనసాగించడం చట్టవిరుద్ధమని భావించరాదు. అయితే, ఆ సమ్మె లేదా లాకౌట్ దానిని ప్రారంభించినప్పుడు ఈ చట్టాన్ని ఉల్లంఘించేదిగా ఉండకూడదు సె. 24(2). చట్టవిరుద్ధమైన సమ్మె ఫలితంగా ప్రకటించిన లాకౌట్‌గానీ, చట్టవిరుద్ధమైన లాకౌట్ ఫలితంగా ప్రకటించిన సమ్మెగానీ చట్టవిరుద్ధమైనదిగా భావించరాదు సె. 24 (3). చట్టవిరుద్ధమైన ఏదైనా సమ్మెను లేదా లాకౌట్‌ను ప్రోత్సహించడానికి లేదా బలపరచడానికి ఏ వ్యక్తి బుద్ధిపూర్వకంగా డబ్బు ఖర్చుచేయరాదు లేదా వినియోగించరాదు (సె. 25).

**అపరాధ సుంకాలు (Penalties)**

సమ్మెలు, లాకౌట్లకు సంబంధించిన నిబంధనలను ఉల్లఘించినందుకు కింద పేర్కొన్న అపరాధ సుంకాలను విధించడమైంది.

చట్ట బద్ధమైన సమ్మెను ప్రారంభించే, కొనసాగించే, ప్రోత్సహించే కార్మికునికి ఒక నెలరోజులు జైలు శిక్ష లేదా రూ. 50/- వరకు జరిమానా లేదా రెండూ గానీ సె. 26 (1).

చట్ట బద్ధమైన లాకౌట్‌ను ప్రారంభించే కొనసాగించే ప్రోత్సహించే యజమానికి ఒక నెల రోజులు జైలు శిక్ష లేదా రూ. 1000 వరకు జరిమానా లేదా రెండూగానీ, సె. 26 (2).

చట్ట విరుద్ధమైన సమ్మెలో గానీ, లాకౌట్‌లో గానీ పాల్గొనడానికి ప్రేరేపించే ప్రోత్సహించే వారికి - 6 నెలల వరకు జైలు శిక్ష లేదా రూ. 1,000 జరిమానా లేదా రెండూనూ సె. 27.

చట్ట విరుద్ధమైన సమ్మెలకు, లాకౌట్లకు ధన సహాయం చేసినందుకు - 6 నెలల వరకు జైలుశిక్ష లేదా రూ. 1,000 వరకు జరిమానా లేదా రెండూను - సెక్షన్ 28.

### న్యాయస్థానం తీర్పులతో కొన్ని ఉదాహరణలు

1. శాసనం అంశాలను అతిక్రమించకపోతే సమ్మె న్యాయబద్ధమైనదే. కారణాలు పూర్తిగా సహేతుకం కాకపోతే గానీ సమ్మె అన్యాయమని చెప్పడానికి వీల్లేదు. ఫలానా సమ్మె న్యాయమైందా, అన్యాయమైందా అనేది సత్యానికి సంబంధించిది, ప్రతి కేసు పరిస్థితులను, వాస్తవిక విషయాలను బట్టి తీర్పు ఇవ్వాల్సి ఉంటుంది. సమ్మె జరుగుతూన్న కాలంలో కార్మికులు దౌర్జన్యానికి దిగినా, హింసకు పాల్పడినా, విద్రోహం చేసినా వేతనాలకు అర్హులుకారు. క్రాంప్టన్ గ్రీవ్స్ లిమిటెడ్ V. కార్మికులు. AIR (1978) సుప్రీంకోర్టు 1489.

2. చట్టవిరుద్ధమైన లాకౌట్‌ను ప్రకటించిన ప్రతి యజమానీ, చట్ట విరుద్ధమైన సమ్మెలో పాల్గొన్న ప్రతికార్మికుడూ పారిశ్రామిక వివాదాల చట్టం అపరాధ సుంకపు సెక్షన్ ప్రకారం శిక్షార్హులు. చట్ట విరుద్ధమైన సమ్మెలో పాల్గొన్నందుకు కార్మికుణ్ణి సర్వీసు నుంచి బర్తరఫ్ చేయవచ్చునని సుప్రీంకోర్టు తీర్పు నిచ్చింది. అయితే అట్లాంటి ఏర్పాటు స్థాయీ ఉత్తర్వుల్లో ఉండి ఉండాలి. చట్ట విరుద్ధమైన సమ్మెలో పాల్గొన్న కార్మికులు ఆయా కాలానికి ఏ విధమైన సొమ్మునూ పొందజాలరు. మహాలక్ష్మి కాటన్ మిల్స్ లిమిటెడ్ V. కార్మికుల సంఘం.

B R A O U

## 12.4 లే ఆఫ్, తొలగింపు, మూసివేత

కార్మికుల లేఆఫ్, తొలగింపు సందర్భంలో నష్ట పరిహారం చెల్లింపుకు ఈ సెక్షన్ అవకాశాన్నికలిగిస్తుంది. భారతదేశంలో పారిశ్రామిక న్యాయశాస్త్రం మొత్తం యజమాని యొక్క సామాన్య న్యాయశాస్త్రం హక్కుల్ని ఒక రకంగా దురాక్రమణ చేస్తుందని చెప్పవచ్చు. పారిశ్రామిక వివాదాల చట్టం V -A అధ్యాయం కామన్ లా కింద యజమానికి గల హక్కులపై తీవ్రంగా దురాక్రమణ చేస్తున్నది. కొన్ని పరిస్థితుల కింద తన కార్మికునికి పని చూపలేకపోయిన యజమాని కామన్ లా హక్కును కించపరచడం, పరిమితం చేయడం జరిగింది. A 1957 Bom 100 (102) (DB) లే ఆఫ్, తొలగింపు, మూసివేతకు సంబంధించిన నిబంధనలు V - A అధ్యాయంలోని 25A నుంచి 25 J వరకు సెక్షన్‌లలోనూ V- B.అధ్యాయంలోని 25K నుంచి25 S వరకు సెక్షన్‌లలోను ఉన్నాయి. V - B అనే అధ్యాయాన్ని పారిశ్రామిక వివాదాల (సవరణ) చట్టం, 1976 లో చేర్చడమైంది. అధ్యాయాల V- A, V-B ల నిబంధనల్ని కింద ఇవ్వడమైంది.

### V - A అధ్యాయం వర్తింపు

అధ్యాయం V - A లోని నిబంధనలుకింది వాటికి అన్వయించమని సెక్షన్ 25A చెబుతూన్నది.

(ఎ) గత మాసంలో దినానికి సగటున 50 కంటె తక్కువ మంది కార్మికుల్ని నియమించిన పారిశ్రామిక సంస్థలకు;

(బి) సీజన్ వారీ లేదా అప్పుడప్పుడు మాత్రమే పని సాగించే పారిశ్రామిక సంస్థలకు.

ఒక పారిశ్రామిక సంస్థ సీజనల్‌గా పనిచేస్తున్నదా, లేదా అందులో అప్పుడప్పుడు మాత్రమే పనిచేస్తున్నదా అనే ప్రశ్న తలెత్తినప్పుడు, సముచిత ప్రభుత్వం తీర్పు తుది తీర్పు V A అధ్యాయం కొన్ని అంశాలు పారిశ్రామిక సంస్థలకు అన్వయిస్తాయి. అంటే సెక్షన్లు 25B, 25D, 25FF, 25G, 25H, 25J, 25S.

### VB (25 K) అధ్యాయం వర్తింపు

1) ఈ అధ్యాయం అంశాలు గత పన్నెండు మాసాలుగా సగటున రోజు ఒక్కొంటికి 100 మందికి తగ్గకుండా కార్మికులు నియమితులై ఉన్న పారిశ్రామిక సంస్థలకు వర్తిస్తాయి. కొన్ని ఋతువుల్లో మాత్రమే పనిచేసేదిగా, అప్పుడప్పుడు పనిచేసేదిగా ఆ సంస్థ ఉండరాదు.

2) ఒక పారిశ్రామిక సంస్థ ఋతువుల వారీగా పనిచేస్తున్నదా, కేవలం అప్పుడప్పుడే అక్కడ పని జరుగుతూన్నదా అనే ప్రశ్న తలెత్తినప్పుడు సముచిత ప్రభుత్వం తీర్పే తుది తీర్పు కాగలదు.

### పారిశ్రామిక సంస్థ (25 ఎల్ (ఎ)

VB అధ్యాయం నిమిత్తం పారిశ్రామిక సంస్థ అంటే

i) ఫ్యాక్టరీల చట్టం, 1948 లో సెక్షన్ 2 (m) కింద ఫ్యాక్టరీని నిర్వచించినట్లు లేదా (ii) గనుల చట్టం 1952 లో సెక్షన్ 2 (J) కింద గనిని నిర్వచించినట్లు లేదా (iii) తోటల కార్మికుల చట్టం, 1951 లో సెక్షన్ 2 (f) కింద తోటను నిర్వచించినట్లు.

### సముచిత ప్రభుత్వం 25 ఎన్ (బి)

సెక్షన్ 2 యొక్క క్లాజు (a) తాలూకు (b) సబ్ క్లాజులో ఉన్న దానితో నిమిత్తం లేకుండా

i) ఏదైనా కంపెనీకి సంబంధించి, అందులో చెల్లించిన మూలధనంలో 51 శాతం కేంద్ర ప్రభుత్వానికి ఉంటే, లేదా

ii) ఏదైనా కార్పోరేషన్ కు (సెక్షన్ 2 యొక్క క్లాజు (a) తాలూకు (i) సబ్ క్లాజులో నివేదించిన కార్పోరేషన్‌కాకుండా) సంబంధించి పార్లమెంట్ శాసనం ద్వారా గానీ, చేతగానీ స్థాపించబడినట్లయితే, కేంద్ర ప్రభుత్వం సముచిత ప్రభుత్వంగా పరిగణించబడుతుంది.

**అధికారం**

సెక్షన్లు 25 M (1) నుంచి (7), 25 N కోసం అన్ని దరఖాస్తులతో వ్యవహరించడానికి కేంద్ర ప్రభుత్వం కార్మిక మంత్రిత్వశాఖకు అధికారమిచ్చింది.

## 12.5 ఉద్యోగం చేసిన కాలం లెక్కింపు

### అవిచ్ఛిన్నమైన సర్వీసు (సెక్షన్ 25 – బి)

ఈ చట్టం కింద నష్టపరిహారాన్ని పొందే హక్కు ఒక సంవత్సరం పాటు అవిచ్ఛిన్నమైన సర్వీసు కార్మికునికి ఉంటేనే లభిస్తుంది. అస్వస్థతవల్ల లేదా హక్కుగల సెలవువల్ల ఏర్పడినది కానటువంటి లాకౌట్ లేదా పని నిలుపుదల వల్ల విచ్ఛిన్నమైన సర్వీసుతో కలిసి, ఆ సమయానికి అవిచ్ఛిన్నంగా సర్వీసులో ఉన్న కాలం ఆ కార్మికునికి అవిచ్ఛిన్నమైన సర్వీసులో ఉన్నట్లు చెప్పడం జరుగుతుంది.

ఒక సంవత్సరం లేదా ఆరు మాసాలు అవిచ్ఛిన్నమైన సర్వీసులో కార్మికుడు లేక పోయినా –

(ఎ) i) భూగర్భంలో (గనిలో) నియమించిన కార్మికునికి సంబంధించి 190 దినాలకు

ii) ఇతర సందర్భాలలో 240 దినాలకు తగ్గని కాలం, గత 12 కాలెండరు మాసాలలో, వాస్తవంగా పనిచేసి ఉంటే, ఒక సంవత్సరం కాలమున్నా

(బి) i) భూగర్భంలో (గనిలో) నియమించిన కార్మికునికి సంబంధించి 95 దినాలకు

ii) ఇతర సందర్భాలలో 120 దినాలకు తగ్గని కాలం, గత 6 కాలెండరు మాసాలలో, వాస్తవంగా పనిచేసి ఉంటే, 6 మాసాల కాలం – అవిచ్ఛిన్నమైన సర్వీసులో ఉన్నట్లు భావించాలి.

### పై కాలవ్యవధులను లెక్కించడంలో చేరే రోజులు

కార్మికుడు వాస్తవంగా పనిచేసిన దినాల్లో –

i) అగ్రిమెంట్ ననుసరించిగాని, లేదా పారిశ్రామిక ఉద్యోగ స్థాయీ ఉత్తర్వుల చట్టం 1946 మేరకు గాని లేదా ఈ చట్టం మేరకు లేదా పారిశ్రామిక సంస్థలకు అన్వయించే ఏదైనా ఇతర చట్టం కింద గానీ, అతడు లే ఆఫ్ అయితే,

ii) గత సంవత్సరంలో ఆర్జించిన పూర్తివేతనాల సెలవు మీద ఉన్న ;

iii) ఉద్యోగంలో నుంచి ఉద్యోగ కాలంలో జరిగిన ప్రమాదం వల్ల ఏర్పడిన తాత్కాలిక అశక్తత (Temporary disablement) కారణంగా గైర్ హాజరైన;

iv) స్త్రీ అయిన విషయంలో 12 వారాలకు మించని కాలానికి ప్రసూతి సెలవు మీద ఉన్న దినాలు చేరతాయి.

**బదిలీ కార్మికుడు (Badli Workman)**

బదిలీ కార్మికుడు అంటే సంస్థలో మస్టర్ రోల్‌లో ఉన్న మరో కార్మికునికి బదులుగా నియమితుడైన కార్మికుడు, ఆసంస్థలో ఒక సంవత్సరం పాటు అవిచ్ఛిన్నమైన సర్వీసు చేసిన మీదట ఆ కార్మికుడు బదిలీ కార్మికుడు కాకుండా పోతాడు.

BRAOU

## లే ఆఫ్ (Lay - off)

### లే ఆఫ్ అయిన కార్మికుల నష్ట పరిహారపు హక్కు (సె. 25 –సి)

లే ఆఫ్ అయిన కార్మికుల నష్టపరిహారపు హక్కు ఆ కార్మికునిది ఏమాత్రం తప్పు లేక పోయినపుడు ఏర్పడిన నిరుద్యోగ ఇబ్బందిని తొలగించడానికి వీలుగా రూపొందించడమైనది. ఇది ప్రజా శ్రేయస్సు ప్రాతిపదికమీద ఆధారపడి ఉంది. లే ఆఫ్ అయిన కార్మికునికి చెల్లించే నష్టపరిహారానికి సంబంధించిన నిబంధనలు సెక్షన్ 25 – సిలో పొందుపరచబడ్డాయి. వాటిని కింద పేర్కొనడమైంది.

1) నష్ట పరిహారానికి కార్మికుడు హక్కుదారు కావాలంటే అతడు బదిలీ కార్మికుడుగానీ కాజువల్ కార్మికుడు గానీ అయి ఉండరాదు.

2) పారిశ్రామిక సంస్థ మస్టర్ జాబితాలో అతని పేరు ఉండి ఉండాలి.

3) అతను ఒక్క సంవత్సరానికి తక్కువ కాకుండా అవిచ్ఛిన్నమైన సర్వీసును పూర్తి చేసి ఉండాలి. లే ఆఫ్‌కు ముందు కార్మికుడు 11 మాసాలకు నియమితుడైతే, ఆ కాలంలో అతను 240 రోజులు పనిచేసినా అతడు లే ఆఫ్ నష్ట పరిహారానికి అర్హుడు కాడు.

4) పైన పేర్కొన్న షరతుల్ని పూర్తిచేస్తే, కార్మికుడు వరసగా లే ఆఫ్ అయినా, లే ఆఫ్ అయిన అన్ని రోజులకు న ష్ట పరిహారాన్ని చెల్లించాల్సి ఉంటుంది. అయితే సెలవు దినాలకు చెల్లించనక్కర్లేదు.

5) నష్ట పరిహారం రేటు అతను లే ఆఫ్ కానప్పుడు చెల్లించే మూలధన వేతనాలు, కరువుభత్యం మొత్తంలో 50 శాతం ఉంటుంది.

6) పన్నెండు మాసాల కాలంలో కార్మికుడు 45 రోజులకు పైగా లే ఆఫ్ అయితే ఆ కార్మికునికి, అతని యజమానికి మధ్య ఆ ప్రభావం ఉండే ఒక అగ్రిమెంట్లు ఉంటే, మొదటి 45 రోజులూ ముగిసిన తర్వాత లే ఆఫ్ కాలానికి ఆ నష్ట పరిహారం చెల్లించనవసరం లేదు.

7) మొదటి 45 రోజుల లే ఆఫ్ ముగిసిన తర్వాత, సెక్షన్ 25 f నిబంధనల ననుసరించి యజమాని ఆ కార్మికునికి రిట్రెంచ్ చేయడం చట్ట సమ్మతమే. అంతే కాకుండా అతను ఆ విధంగా చేస్తే గత 12 నెలల్లో లే ఆఫ్ అయినందుకు, చెల్లించిన నష్టపరిహారం రిట్రెంచ్‌మెంటుకు గాను చెల్లించాల్సిన నష్ట పరిహారంలో ముదరా పెట్టవచ్చు.

సెక్షన్ 25 D ప్రకారం ప్రతి యజమానికి ఒక హాజరు పట్టీని నిర్వహించాల్సిన బాధ్యత ఉంది. కార్మికులకు లే ఆఫ్ అయినప్పటికీ, వారు సంస్థలో పనికోసం హాజరైనప్పుడు హజరు పట్టీలో తగిన పద్దును వ్రాయటానికి కార్మికుల్ని అనుమతించాలి. కార్మికుడు అట్లా వచ్చి హజరు పట్టీలో సంతకం చేయకపోతే, లే ఆఫ్ నష్ట పరిహారాన్ని క్లెయిమ్ చేయడానికి వీల్లేదు.

### కార్మికులకు నష్ట పరిహారాన్ని చెల్లించ నక్కర్లేని సందర్భాలు

కింద పేర్కొన్న సందర్భాలలో నష్టపరిహారాన్ని చెల్లించనక్కర్లేదని సెక్షన్ 25 E చెబుతున్నది.

i) ప్రత్యామ్నాయమైన పనికి ప్రత్యేక ప్రావీణ్యంగాని లేదా పూర్వానుభవం గాని అవసరమనీ, దానిని కార్మికుడు చేయగలడనీ యజమాని అభిప్రాయపడి, అదే సంస్థలో గానీ, అదే యజమానికి చెందిన కార్మికునికి సంబంధించిన సంస్థ ఉన్న పట్టణంలో లేదా గ్రామంలో లేదా దానికి 5 మైళ్లలో ఉండే మరో సంస్థలో గాని ప్రత్యామ్నాయమైన పనిని స్వీకరించడానికి కార్మికుడు నిరాకరిస్తే, అయితే సాధరణంగా అతనికి ఇచ్చే వేతనాలు ప్రత్యామ్నాయమైన పనిలో కూడా ఇవ్వాలి.

B R A O U

ii) రోజులో కనీసం ఒక్క సారైనా నిర్ణీత కాలంలో పనికోసం ఆ సంస్థ వద్ద అతడు హజరు కాకపోతే;

iii) అదే సంస్థలోని మరో భాగంలోని కార్మికులు సమ్మె చేయటం వల్ల లేదా ఉత్పత్తి తగ్గించడం వల్ల లే ఆఫ్ జరిగితే, లే ఆఫ్ అయిన కార్మికునికి నష్టపరిహారం చెల్లించడం జరగదు.

**కేసు**

నైపుణ్యంగల కార్మికునికి కూలీ పని ఇవ్వజూపడం ప్రత్యామ్నాయ పనిని ఇవ్వడం కాదు. పారిశ్రామిక కార్మికుల యూనియన్, కాన్పూరు V జె.కె. కాటన్ స్పిన్నింగ్ & వీవింగ్ మిల్స్ కంపెనీ.

**తొలగింపు (Retrenchment)**

**కార్మికుల తొలగింపుకు ముందుగా నెరవేర్చవలసిన షరతులు (సె. 25 – ఎఫ్)**

ఒక సంవత్సర కాలానికి తక్కువ కాకుండా ఒక యజమాని కింద అవిచ్ఛిన్న సర్వీసులో ఉన్న ఏ కార్మికుడినైనా సరే, కింది పరిస్థితుల్లో తప్ప పని నుంచి తొలగించరాదు.

ఎ) కార్మికుని తొలగింపుకు కారణాన్ని వివరిస్తూ వ్రాతపూర్వకమైన ఒక నెల నోటీసును కార్మికునికి ఇవ్వాలి. అట్లాంటి నోటీసు కాలం గడచి పోవాలి. లేదా అట్లాంటి నోటీసు ఇవ్వడానికి బదులుగా, ఆ నోటీసు కాలానికి కార్మికునికి వేతనాలను చెల్లించడం జరగాలి. ఈ షరతు ఆదేశక పూర్వకమైంది. దీనిని మన్నించకపోతే తొలగింపు, చట్ట విరుద్ధమవుతుంది. నేషనల్ ఐరన్ & స్టీల్ కంపెనీ వెస్టు బెంగాల్ స్టేట్ (1967) 2 LLJ 23 (SC).

బి) కార్మికుడు పూర్తిచేసిన ప్రతి సంవత్సరపు సర్వీసు కాలానికి లేదా 6 నెలలకు మించితే అందులోని ఏ భాగానికైనా గానీ, ఒక్కొక్క సంవత్సరానికి 15రోజుల సగటు జీతానికి సరితూగే మొత్తం చొప్పున, కార్మికుని తొలగించే సమయానికంతా నష్ట పరిహారాన్ని చెల్లించి ఉండాలి.

సి) సముచిత ప్రభుత్వానికి లేదా దానిచేత అధికారం పొందిన అధికారికి నిర్ణీత ఫారంతో నోటీసు ఇచ్చి ఉండాలి.

సెక్షన్ 25 G చివర రావడం, మొదటగా వెళ్ళటం అనే నిబంధనకు వర్తిస్తుంది. కార్మికులు, జోరహాట్ టీ కంపెనీ V దాని మేనేజ్‌మెంట్ (1980 Lab. Ic 742 (Sc) .

## 12.6 రిట్రెంచ్ చేసిన కార్మికుల పునర్నియామకం (సె. 25 హెచ్)

కార్మికుల నెవరినైనా రిట్రెంచ్ చేసినప్పుడు యజమాని తన వద్ద ఉద్యోగానికి ఎవరినైనా తీసుకోదలుచుకుంటే, నిర్ణీతమైన పద్ధతిలో, భారతదేశ పౌరులైన రిట్రెంచ్ అయిన కార్మికులకు పునర్నియమాకానికి తమ ఆసక్తి చూపేందుకు యజమాని వారికి అవకాశ మియ్యాలి. ఆసక్తి చూపిన, రిట్రెంచ్ అయిన కార్మికులకు మిగతా వారిపైన ఆధిక్యతచూపాలి.

## 12.7 సంస్థల బదలాయింపు సందర్భంలో కార్మికునికి నష్టపరిహారం

ఈ చట్టం వర్తించే పారిశ్రామిక సంస్థ ఒక యజమాని నుంచి మరో యజమానికి మారితే చెల్లించాల్సిన నష్టపరిహారం గురించి ఈ సెక్షన్ చెబుతున్నది. సెక్షన్ 25 f ప్రకారం ఆ సంస్థలో వున్న కార్మికులు రిట్రెంచ్ అయినట్లు, నోటీసు పొందడానికి, నష్ట పరిహారాన్ని స్వీకరించడానికి అర్హులు అవుతారు. అయితే ఈ సెక్షన్ కింద ఒక కార్మికుడు నష్టపరిహారాన్ని పొందాలంటే కింద పేర్కొన్న షరతుల్ని మన్నించాల్సి ఉంటుంది.

BRAOU

(1) అగ్రిమెంట్ ద్వారా గానీ, న్యాయ ప్రవృత్తివల్లగానీ సంస్థ మేనేజ్‌మెంట్ ఒకరి చేతినుంచి మరో చేతికి మారి ఉండాలి.

(2) సెక్షన్ 2 (j) అర్థంలో ఆ సంస్థ ఒక పరిశ్రమ అయి ఉండాలి

(3) సంస్థ బదిలీ అయ్యే ముందు కాలానికి కార్మికునికి ఒక సంవత్సరానికి తగ్గకుండా అవిచ్ఛిన్నమైన సర్వీసు ఉండి ఉండాలి.

కింద పేర్కొన్న మూడు షరతులు సంతృప్తికరంగా ఉంటే ఈ సెక్షన్ కింద నష్ట పరిహారాన్ని చెల్లించాల్సిన బాధ్యత ఉండదు.

ఎ) అట్లాంటి బదిలీవల్ల సర్వీసులో విచ్ఛిన్నత లేదు.

బి) కొత్త మేనేజ్‌మెంట్ కింద గల షరతులు, నిబంధనలు పాతదానికంటె అనుకూలంగా ఉన్నప్పుడు;

సి) కార్మికుడు రిట్రెంచ్ అయినప్పుడు, అతని సర్వీసు అవిచ్ఛిన్నమై ఉన్నదనీ ఆ బదలాయింపువల్ల అతని సర్వీసులో అంతరాయం కలగలేదనే ప్రాతిపదికమీద, ఆ బదలాయింపు షరతుల ప్రకారం గాని, వేరే విధంగా గాని ఆ కార్మికునికి కొత్త యజమాని చెల్లించేందుకు న్యాయరీత్యా బద్ధుడై ఉంటే.

## 12.8 సంస్థలను మూసివేయడానికి షరతులు

### ఏ సంస్థనైనా మూసివేసే తలంపులో 60 రోజుల నోటీసు ఇవ్వడం (సె. 25 యఫ్ యఫ్.ఎ)

సంస్థను మూసివేయదలుచుకున్న యజమాని అందుకు కారణాలను తెలుపుతూ సముచిత ప్రభుత్వానికి ఒక నోటీసును ఇవ్వాలి. ఆ నోటీసును నిర్ణీత పద్ధతిలో, సంస్థకు మూత వేసే 60 రోజుల ముందు ఇవ్వాలి. ఈ సెక్షన్ అంశాలు కింద పేర్కొన్న సంస్థకు వర్తించవు –

ఎ) (i) 50 మందికి తక్కువగా కార్మికులు నియమితులైతే; లేదా

(ii) గత 12 నెలల్లో ఒక్కొక్క పని చేసిన రోజుకు 50 మందికి తక్కువగా నియమితులైతే

బి) భవనాలు, వంతెనలు, రోడ్లు, కాలువలు, ఆనకట్టలు, ఇతరత్రా ప్రాజెక్టు పనులను నిర్మించడానికి సంస్థను ఏర్పాటు చేస్తే.

### సంస్థను మూసివేసినప్పుడు కార్మికుల హక్కులు (సె.25 యఫ్ యఫ్ యఫ్)

ఏ కారణం వల్లనైనా ఒక సంస్థ మూతపడితే, అది మూసివేయడానికి ముందు, ఆ సంవత్సరానికి ముందు ఆ సంస్థలో ఒక సంవత్సరానికి తగ్గని అవిచ్ఛిన్నమైన సర్వీసును పూర్తిచేసిన ప్రతి కార్మికుడు, రిట్రెంచ్ అయినట్లే. సెక్షన్ 25 f నిబంధనల కనుగుణంగా నోటీసుకూ, నష్టపరిహారానికి అతడు అర్హుడై ఉంటాడు. పూర్తిచేసిన ప్రతి సంవత్సరం అవిచ్ఛిన్న సర్వీసుకు, లేదా 6 నెలలకు మించి ఏదైనా కొంత భాగానికి 15 రోజుల సగటు జీతాన్ని నష్టపరిహారంగా చెల్లించడం జరుగుతుంది. అంటే సంస్థను మూసివేసిన సందర్భంలో ఆ మూసివేతకు ముందు కనీసం ఒక సంవత్సరంపాటు అవిచ్ఛిన్నమైన సర్వీసు పూర్తి చేసి ఉంటేనే గాని కార్మికుడు నష్టపరిహారాన్ని పొందటానికి అర్హుడుకాడు.

సుందర్‌సింగ్ ఇతరులు V. బీస్ కన్‌స్ట్రక్షన్ బోర్డు, ఇతరులు (52-FJR-1978 484) కేసులో, చట్టం 25-FFF సెక్షన్‌ను అనుసరించకపోతే, రిట్రెంచ్‌మెంట్ నష్టపరిహారం పూర్వ షరతు (condition precedent) కాదు; విడుదల నోటీసుతోపాటు రిట్రెంచ్‌మెంట్ నష్టపరిహారాన్ని చెల్లించక్కర్లేదని కోర్టు తీర్పు నిచ్చింది.

B R A O U

**మినహాయింపులు**

యజమాని అదుపుకు మించిన అనివార్య సందర్భాల కారణంగా సంస్థను మూసివేస్తే, కార్మికునికి చెల్లించాల్సిన నష్టపరిహారం మూడు మాసాల సగటు వేతనాన్ని మించకూడదు. కింద పేర్కొన్న కారణాల వల్ల మూసివేసిన సంస్థను అనివార్య పరిస్థితుల కారణంగా మూసి వేసినట్లు భావించరాదు.

ఎ) ఆర్థిక ఇబ్బందులు (ఆర్థిక నష్టాలతో సహా) ; లేదా

బి) అమ్ముడు పోని స్టాకులు పేరుకుపోయి ఉండటంవల్ల; లేదా

సి) మంజూరు చేసిన కౌలు, లేదా లైసెన్సు యొక్క కాలవ్యవధి అయిపోవడంవల్ల, ఏప్రిల్1, 1967న ఆ కౌలు గానీ, లైసెన్సు గానీ అయిపోతే; లేదా

డి) గనుల కార్యకలాపాల్లో సంస్థ నిమగ్నమై ఉంటే, ఖనిజాల తవ్వకం పూర్తి అయి ఉంటే.

పైన పేర్కొన్న సందర్భాలలో యజమాని అదుపుకు మించి అనివార్య పరిస్థితులలో సంస్థను మూసివేసినట్లు భావించరాదు.

రామ్ హరిదేవ్ V, అఫీషియల్ లిక్విడేటర్, కలకత్తా (CWN 317) H,C) అన్నకేసులో సమాపన ఉత్తర్వు మీద నష్టపరిహారం చెల్లించే సమస్యను పరిశీలిస్తూ, సమాపన ఉత్తర్వు ద్వారా వ్యాపారాన్ని మూసివేయడం రిట్రెంచ్‌మెంటుతో సమానం చేయడానికి వీల్లేదనీ, రిట్రెంచ్‌మెంటు నష్టపరిహారంగా పరిగణించరాదనీ తీర్పు ఇవ్వడమైంది. అయితే సెక్షన్ 25 ఎఫ్ ఎఫ్ ఎఫ్ కింద కార్మికుడు ప్రయోజనాలను పొందవచ్చు. కంపెనీల చట్టం సెక్షన్ 530 కింద అది ఆధిక్యతతో కూడుకున్న క్లెయిమ్ అవుతుంది. సంస్థను మూసివేయడం సమంజసమైనప్పుడు, కార్మికులు మూసివేత నష్టపరిహారాన్ని స్వీకరించినప్పుడు, కొత్త మేనేజ్‌మెంటు వారు ఒప్పుకొంటేనే తప్ప పాత ఉద్యోగుల్ని తిరిగి నియమించడం జరగదు. కోటన్ & కో, లిమిటెడ్, చాలిగాన్ & శ్రీ లక్ష్మి మిల్స్ కంపెనీ లిమిటెడ్ V. చాలిగావ్ గిర్ని కామగర్ యూనియన్ 1956 - LLJ (23.)

**భవనాల లేదా ఇతర నిర్మాణం పనులకు స్థాపించిన సంస్థ విషయంలో కార్మికులకు నష్టపరిహారం**

భవనాలు, వంతెనలు, రోడ్లు, కాలవలు, ఆనకట్టలు, నిర్మించడానికి లేదా ఇతర కట్టడాల పనులు చేయడానికి స్థాపించిన ఏసంస్థ అయినా స్థాపించిన తేదీనుంచి రెండు సంవత్సరాలలోపల పని ముగిసి పోయిన కారణంగా మూతపడితే, దానిలో నియమించిన ఏ కార్మికునికైనా నష్ట పరిహారానికి హక్కులేదు. అయితే ఆ కట్టడపు పని రెండు సంవత్సరాలలోపు ముగియక పోతే, నోటీసు ఇవ్వడానికి, అవిచ్ఛిన్న సర్వీసులో పూర్తి అయిన సంవత్సరానికి లేదా 6 నెలలకు మించిన దానిలోని భాగానికి నష్టపరిహారం తీసుకోవడానికి హక్కు ఉంటుంది.

**మంచి ప్రయోజనాలు (సె. 25 జె)**

ఏదైనా ఇతర చట్టంగాని, నియమాలుగాని, ఉత్తర్వులు గాని, నోటిఫికేషన్లు గాని, స్థాయీ ఉత్తర్వులు గాని, తీర్పుగాని, ఉద్యోగ కాంట్రాక్టు నిబంధనల కిందగాని లేదా ఇతర విధంగా గాని ఒక కార్మికునికి ఈ చట్టం కింద వాటి కంటెమంచి ప్రయోజనాలు గల హక్కు ఉంటే, ఈ చట్టం కింద ఇతర విషయాల్లో లాభం పొందినప్పటికీ, ఎక్కువ ప్రయోజనకరమైన వనరులకు హక్కుదారుగానే ఉంటూ ఉంటాడు.

**ఏదైనా సంస్థను మూసివేయడానికి 90 రోజుల నోటీసు ఇవ్వడం (సె. 25 –ఓ (1)**

(1) పారిశ్రామిక సంస్థను మూసివేయాలను కొనే యజమాని 90 రోజులకు ముందుగా సముచిత ప్రభుత్వానికి తన ఉద్దేశాన్ని తెలియజేస్తూ నోటీసును ఇవ్వాల్సి ఉంటుంది. ఈ నోటీసును నిర్ణీతమైన పద్ధతిలో ఇవ్వాలి. సంస్థను ఎందుకు మూసివేయడం జరుగుతుందో కారణాలను స్పష్టంగా తెలియజేయాలి.

అయితే భవనాలు, వంతెనలు, రోడ్లు, కాలువలు, ఆనకట్టలు, ఇతరత్రా కట్టడాలు నిర్మించే సంస్థకు ఈ సెక్షన్ వర్తించదు.

(2) సబ్ సెక్షన్ (1) కింద నోటీసును అందుకున్నాక, సంస్థను మూసివేయడానికి ఉద్దేశించిన కారణాలు చాలినంతగా లేవని సముచిత ప్రభుత్వం సంతృప్తిపడినా లేదా అట్లా మూసివేయడం ప్రజా శ్రేయస్సుకు భిన్నంగా వుందని భావించినా, ఆ సంస్థను మూసి వేయ వద్దని ఉత్తర్వు ద్వారా సముచిత ప్రభుత్వం ఆదేశించవచ్చు.

(3) మూసివేతకు ఒక సంస్థకు ఆమోదంగానీ, అనుమతిగానీ లభిస్తే, ఆ సంస్థలోని ప్రతి కార్మికుడూ, ఒక సంవత్సరంపాటు అవిచ్ఛిన్నమైన సర్వీసు ఉండి ఉంటే, సెక్షన్ 25 N లో పేర్కొన్నట్టు అతడు నోటీసుకు, నష్టపరిహారానికి అర్హుడవుతాడు. ఆ సెక్షన్ కింద అతడు రిట్రెంచ్ అయినట్లు భావించబడతాడు.

## మళ్ళీ ప్రారంభించడం

పారిశ్రామిక వివాదాల (సవరణ) చట్టం, 1976 మొదలు కాకముందు మూసివేసిన సంస్థను మళ్ళీ ప్రారంభించడానికి ప్రత్యేకమైన ఏర్పాటు (సె. 25 పి) సముచితమైన ప్రభుత్వం ఏదైనా పారిశ్రామిక సంస్తను మళ్ళీ ప్రారంభించాలని అభిప్రాయపడితే, పారిశ్రామిక వివాదాల (సవరణ)చట్టం, 1976 ప్రారంభం కాకముందే మూసి వేసిన సంస్థల విషయంలో:-

ఎ) యజమాని అదుపుకు మించిన అనివార్య పరిస్థితుల పరంగా కాకుండా ఆ సంస్థ మూసివేయడమైందనీ.

బి) ఆ సంస్థను తిరిగి ప్రారంభించడానికి అవకాశాలు వున్నాయని.

సి) ఆ సంస్థలో పనిచేసే వారికి పునరావాసం కల్పించాల్సిన అవసరం ఉన్నదనీ, ఆ సంస్థ తయారు చేసే వస్తువులు, అందించే సేవలు ప్రజా జీవనానికి ఆవశ్యకాలని భావించి నట్లయితే –

డి) ఆ సంస్థనుమళ్లీ ప్రారంభించడం వల్ల యజమానికి ఇబ్బందేమీ ఉండదనీ భావించినట్లయితే – ఆ యజమానికీ కార్మికులకూ కొంత అవకాశం ఇచ్చిన మీదట, అధికారిక గెజిట్‌లో ప్రకటించిన తర్వాత, ఉత్తర్వును జారీ చేయవచ్చు ఉత్తర్వులో నిర్దేశించిన కాలంలో (ఉత్తర్వు జారీ చేసిన కాలానికి ఒక నెల లోపల కాకుండా) ప్రారంభించవచ్చు.

## మూసివేతకు అపరాధ సుంకం (సె. 25 ఆర్)

(1) సెక్షన్ 25 – ఓ యొక్క సబ్ సెక్షన్ (1) ని మన్నించకుండా సంస్థను మూసివేసిన యజమానికి 6 నెలల వరకు జైలు శిక్షగానీ, రూ. 5000 వరకు జరిమానాగానీ లేదా రెండూగానీ విధించవచ్చు.

(2) సెక్షన్ 25 – ఓ యొక్క సబ్ సెక్షన్ (1) కింద ఇచ్చిన ఆదేశాన్ని, ఉల్లంఘించిన ఎవరైనా యజమానిని ఒక సంవత్సరం మేరకు జైలు శిక్షలోగానీ,రూ. 5,000 మేరకు జరిమానాతోగానీ, రెండింటితో గానీ, శిక్షించవచ్చు. అట్లా అవిచ్ఛిన్నంగా ఉల్లంఘన చేసినట్లయితే, శిక్ష ఇచ్చినరోజు నుంచి రెండువేల రూపాయల చొప్పున జరిమానా వేయవచ్చు.

(3) సెక్షన్ 25 – ఓ యొక్క సబ్ సెక్షన్ (3) ను ఎవరైనా యజమాని ఉల్లంఘించి నట్లయితే ఒక నెల రోజుల పాటు జైలు శిక్షగానీ, ఒక వెయ్యి రూపాయల జరిమానాగానీ, రెండూగానీ విధించవచ్చు.

---

## అవగాహన ప్రశ్న – 1

---

లే ఆఫ్‌కు, మూసివేతకు మధ్య గల వ్యత్యాసమేమిటి ?

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

BRAOU

## 12.9 సారాంశం

### సమ్మెలు, లాకౌట్ల పై ఆంక్షలు

కార్మికులు సమ్మె చేయడం, యజమానులు లాకౌట్లు ప్రకటించడం అనేది అహింసా పూర్వకమైన చట్టపరమైన సాధనాలు అయినప్పటికీ, వారివారి సమిష్టి సంప్రదింపుల శక్తి ద్వారా ప్రజాన్యాయం జరగాలనే ఉద్దేశంతో వీటిపై కొన్ని ఆంక్షలు విధించడం జరిగింది.

ప్రజోపయోగ సేవా సంస్థల్లో సమ్మెలు, లాకౌట్లకు సంబంధించిన న్యాయాంశాలను సెక్షన్ 22 లో పొందుపరచడమైనది. సమ్మెలు లాకౌట్లకు సంబంధించి సాధారణ న్యాయాంశాలు సెక్షన్ 23 లో రూపొందించబడి ఉన్నాయి.

### చట్ట విరుద్ధమైన సమ్మెలు, లాకౌట్లకు సంబంధించిన అపరాధ సుంకాలు

కార్మికుడు చట్ట విరుద్ధమైన సమ్మెను ప్రారంభించినా కొనసాగించినా లేదా పాత్ర వహించినా ఒక నెలకు మించకుండా జరిమానా లేదా రెండింటికీ శిక్షార్హుడు. యజమాని చట్ట విరుద్ధంగా లాకౌట్ చేసినట్లయితే ఒక నెలకు మించకుండా కారాగార శిక్షను, రూ. 100 కి మించకుండా జరిమానా లేదా రెండింటికీ శిక్షార్హుడు. చట్టవిరుద్ధమైన సమ్మెకు లేదా లాకౌట్‌కు ప్రోత్సాహాన్ని కల్పించిన లేదా ఆర్థిక సహాయాన్ని అందించిన వ్యక్తి 6 నెలలకు మించకుండా కారాగారం, రూ. 100 కు మించకుండా జరిమానా లేదా రెండింటికీ శిక్షార్హుడు.

ఒక యజమాని సంస్థను మూసివేయాలనుకొంటే సంస్థ మూసివేతకు దారి తీసిన కారణాల్నింటినీ తెలుపుతూ సముచిత గవర్నమెంటుకు నోటీసు ఇవ్వాలి. ఏదైనా తప్పని పరిస్థితులవల్ల సంస్థను మూసివేయడం జరిగితే ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం పనిచేసిన కార్మికులకు సంస్థ యజమాని ఆ నోటీసును ఇవ్వాలి. అంతేగాక అటువంటి కార్మికులను రిట్రెంచ్‌మెంటు అయ్యే కార్మికులుగా భావించి వారికి నష్టపరిహారం కూడా చెల్లించాలి. తప్పని సరి పరిస్థితులలో సంస్థను మూసివేయడం జరిగినపుడు, నష్ట పరిహారం మొత్తం మూడు నెలల సగటు జీతం మొత్తానికి మించరాదు.

సగటు పనిదినానికి 100మంది లేదా అంతకంటే ఎక్కువమంది పనిచేసే సంస్థను మూసివేసేటప్పుడు యజమాని సంబంధిత అధికారులకు మూసివేతకు సంబంధించిన 90 రోజులు ముందుగా నోటీసు ఇవ్వాలి. వేరే సంస్థలకన్నింటికి ఈ నోటీసు 60 రోజులు ముందుగా నోటీసు ఇవ్వాలి.

BRAOU

## 12.10 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

లే ఆఫ్ అంటే వ్యాపారాన్ని మూసివేయడం కాదు. వ్యాపార కార్యక్రమం తాత్కాలికంగా ఆపుచేయడం మాత్రమే. మూసివేత అంటే వ్యాపారాన్ని తాత్కాలికంగా గానీ, శాశ్వతంగా గాని మూసివేయడం. వ్యాపారాన్ని మూసివేసినప్పుడు కార్మికులను లే ఆఫ్ చేయడమనే సమస్య ఉండదు.

## 12.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**A. ఈ క్రింది వాటికి 15 పంక్తులలో జవాబు వ్రాయుము.**

1. చట్ట విరుద్ధమైన సమ్మె ఫలితంగా లాకౌట్‌ను ప్రకటించవచ్చునా?
2. మధ్యవర్తిత్వానికి స్వచ్ఛందంగా నివేదించే అంశాన్ని గురించి చర్చించండి.

3. మూసివేత అంటే ఏమిటి ? యజమాని సంస్థను ఎప్పుడు మూసివేయవచ్చు?

4. ప్రజోపయోగ సర్వీసు సంస్థల్లో లాకౌట్లను ఎట్ల నిషేధించారు?

5. పారిశ్రామిక వివాదాల చట్టం, 1947 కింద ఏయే పరిస్థితుల్లో సమ్మెల్ని సాధారణంగా నిషేధిస్తారు?

6. 'రిట్రెంచ్‌మెంట్ ముఖ్యాంశాలను విశ్లేషించండి.

7. సంస్థలు మారినప్పుడు కార్మికులకు చెల్లించాల్సిన నష్టపరిహారాన్ని గురించి వివరించండి.

**B. ఈ క్రింది వాటికి 30 పంక్తులకు తగ్గకుండా జవాబు వ్రాయండి.**

8. లే ఆఫ్ నష్టపరిహారానికి సంబంధించి పారిశ్రామిక వివాదాల చట్టం, 1947 అంశాలను సంగ్రహంగా తెలియజేయండి.

9. "సామూహికంగా బేరమాడటానికి ఉద్యోగులకు సమ్మె శక్తివంతమైన ఆయుధం" చర్చించండి.

10. చట్ట విరుద్ధమైన సమ్మె అంటే ఏమిటి ? అందులో పాల్గొనే కార్మికులకు సంబంధించి దాని ఫలితాలేమిటి?

11. ఒక సంస్థను మూసివేసినప్పుడు కార్మికుల హక్కులేమిటి?

12. యజమాని నుంచి రాబట్టుకోవాల్సిన సొమ్మును గురించిన అంశాలను వివరించండి. వేతనాల చెల్లింపు చట్టం అంశాలతో అవి ఘర్షణ పడతాయా?

## 12.12 సిఫారసు చేసిన పుస్తకాలు


1. Kapoor N.D. — Elements of Mercantile Law, Sultan Chand & Co., New Delhi

2. Chawla R.C. & Garg K.G. — 'Mercantile Law' Kalyani Publishers, New Delhi - 1984.


BRAOU

# భాగం – 13 : కార్మికుల నష్ట పరిహారపు చట్టం

## విషయక్రమం

13.0. ఉద్దేశాలు

13.1. పరిచయం

13.2. ముఖ్యమైన పదాలకు నిర్వచనాలు

13.3. కార్మికులకు నష్టపరిహారం

13.4. వృత్తిపరమైన వ్యాధులు

13.5. నష్టపరిహారం మొత్తం

13.6. సారాంశం

13.7. అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

13.8. మాదిరి పరీక్షా ప్రశ్నలు

13.9. సిఫారసు చేసిన పుస్తకాలు

## 13.0 ఉద్దేశాలు

కార్మికుల నష్టపరిహారం చట్టం అంశాలను ఈ భాగం మీకు తెలియజేస్తుంది.

ఈ భాగం చదివిన తర్వాత మీరు :

- కార్మికుల నష్ట పరిహారపు చట్టాన్ని ప్రవేశపెట్టడంలోగల ఉద్దేశాన్ని తెలుసుకోగలరు.
- ఆశ్రితుడు, యజమాని, అంగవైకల్యం, కార్మికుడు పదాలను నిర్వచించగలరు.
- కార్మికులు గాయపడ్డప్పుడు లేదా ప్రమాదానికి గురైనపుడు యజమానుల బాధ్యతలకు సంబంధించిన నియమాలను వివరించగలరు.
- వృత్తి పరమైన వ్యాధులకు చెల్లించవలసిన నష్ట పరిహారానికి సంబంధించిన అంశాలను వివరించగలరు.

B R A O U

## 13.1 పరిచయం

కార్మికుల నష్ట పరిహారపు చట్టం జూలై 1, 1924 వ అమలులోకి వచ్చింది. ఈ చట్టం ముఖ్యోద్దేశమేమిటంటే – ఏదైనా దుర్ఘటనవల్ల గాయం ఏర్పడితే తమ కార్మికులకు వివిధ రకాలైన యజమానులు నష్టపరిహారాన్ని చెల్లించే ఏర్పాటు కలిగించడం (చట్టం యొక్క ప్రస్తావన). తన నిర్లక్ష్యంతో నిమిత్తంలేకుండా నష్టపరిహారాన్ని పొందడానికి ఈచట్టం కార్మికునికి తోడ్పడుతుంది. గాయాలను బట్టి దుర్ఘటనలు జరిగినప్పుడు చెల్లించాల్సిన రకరకాలైన మొత్తం నష్టపరిహారాలను కూడా ఈ చట్టం నిర్దిష్టపరిచింది. తాను ఏ మాత్రం నష్టపరిహారాన్ని చెల్లించాలో ఇప్పుడు యజమాని తెలుసుకోగలడు. ఈ 1928 చట్టం అమలులోకి రాకముందు యజమాని ఎన్నో రకాల సందిగ్ధాలకు గురవుతూ ఉండేవాడు. ఇప్పుడా ఇబ్బంది తప్పిపోయింది.

"దేశంలో పరిశ్రమల సంక్లిష్టత పెరిగిపోతున్నది. యంత్రాలను విరివిగా ఉపయోగించడంతో కార్మికులకు ప్రమాదాలు ఏర్పడుతున్నాయి. అంతేకాకుండా కార్మికులదారిద్ర్యం దృష్ట్యా జరిగే దుర్ఘటనల నుంచి వార్ని రక్షించాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది. ఈ పరంగా చేసిన శాసనంవల్ల దుర్ఘటనల సంఖ్యను ఒక రకంగా తగ్గించవచ్చు. అంతే గాని అధికారిక తనిఖీల వల్ల సాధించేదేమీ ఉండదు. తగిన వైద్య చికిత్సకు సదుపాయాలు ఏర్పర్చడం ద్వారా ప్రమాదాల ప్రభావాన్ని తగ్గించవచ్చు. తద్వారా పరిశ్రమలపట్ల కార్మికుల్ని ఆకర్షితుల్ని చేయవచ్చు. పారిశ్రామిక సామర్థ్యాన్ని పెంచవచ్చు. సివిల్ న్యాయశాస్త్రం కిందకంటె ప్రత్యేక ట్రిబునల్ల ద్వారా నష్టపరిహారాలకు సంబంధించిన వివాదాలను త్వరితంగా చవకగా పరిష్కరించుకోవచ్చునని ఈ చట్టం తెలియజేస్తున్నది" (ఇండియా గెజిట్, 1922, భాగం పే.V 313) గాయపడిన కార్మికుడు నష్టపరిహారాన్ని క్లెయిమ్ చేయాడానికి కింద పేర్కొన్న వాటిలో దేనినైనా ఎంచుకోవచ్చు. అయితే రెండింటినీ కాదు.

1. యజమాని మీద అతను నష్టపరిహారాల కోసం సివిల్ దావాను వేయవచ్చు.

2. కార్మికుల నష్టపరిహారపు చట్టం కింద నష్టపరిహారానికి అతను క్లెయిమ్ చేయవచ్చు.

నష్ట పరిహారం నిమిత్తం వేసిన సివిల్ దావాలో యజమాని అపకృత్య న్యాయశాస్త్రం (Law of torts) కింద అందుబాటులో ఉన్న ప్రతివాదాలనన్నింటినీ ముందుంచుతాడు. అంతేకాకుండా సివిల్ వ్యాజ్యం అనేది రిస్కుతో కూడుకున్నది. ఎక్కువ వ్యయం అయ్యేది. కార్మికుల నష్టపరిహారపు చట్టంకింద క్లెయిమ్ చేయడం మంచిది. తక్కువ ఖర్చుతో కూడుకున్నది. ఈ విషయాన్ని విద్యార్థులు జ్ఞప్తిలో ఉంచుకోవాలి.

## 13.2 ముఖ్యమైన పదాలకు నిర్వచనాలు

ఇప్పుడు మనం కొన్ని ముఖ్యపదాల నిర్వచనాల్ని పరిశీలిద్దాం.

**ఆశ్రితుడు (dependent)**

అంటే చనిపోయిన కార్మికునికి సంబంధించి కింద పేర్కొన్న వారిలో ఎవరైనా బంధువు -

i) అతని భార్య, చట్టసమ్మతమైన మైనరు కొడుకు, వివాహం కానటువంటి చట్టసమ్మతమైన కూతురు లేదా విధవరాలైన తల్లి

ii) ఆ కార్మికుని మరణకాలానికి అతని ఆర్జనల మీద పూర్తిగా ఆధారపడి ఉంటే 18 సంవత్సరాలు నిండికూడా దుర్బలుడైన అతని కొడుకు లేదా కూతురు.

iii) అతని మరణకాలానికి అతని సంపాదన మీద పూర్తిగాగాని, పాక్షికంగాగాని ఆధారపడి ఉన్న -

ఎ) భార్య చనిపోయిన వ్యక్తి

బి) వితంతువైన తల్లి కాకుండా ఇతర తల్లీ తండ్రి

సి) మైనరైన జారజ పుత్రుడు, అవివాహిత అయిన జారజ పుత్రిక లేదా అవివాహిత అయిన జారజ పుత్రిక లేదా అవివాహిత వితంతువు అయిన లేదా వితంతువు, మైనరు అయిన ఔరస లేదా జారజ పుత్రిక.

డి) మైనరైన సోదరుడు లేదా అవివాహిత సోదరి లేదా మైనరైతే వితంతువైన సోదరి

ఇ) వితంతువైన కోడలు

ఎఫ్) ముందు మరణించిన పుత్రుని మైనరు బిడ్డ;

జి) తనకన్న ముందు చనిపోయిన కూతురు బిడ్డలు (తండ్రిలేనట్టి) లేదా

హెచ్) కార్మికుని తండ్రి చనిపోగా మిగిలిన పితామహుడు సెక్షన్ 2 (1) (d)

**యజమాని సె. (2) (1) (e)**

ఇన్‌కార్పొరేట్ అయిన లేదా కానటువంటి వ్యక్తుల సముదాయం, యజమాని తాలూకు ఎవరైనా మేనేజింగ్ ఏజంట్, మరణించిన యజమాని తాలూకు వారసుడు. అంతేకాకుండా, కార్మికుడు అప్రెంటిస్ షిప్ ఉద్యోగ కాంట్రాక్టు చేసుకొన్న వ్యక్తి తాత్కాలికంగా మరో వ్యక్తికి అతని సేవలను ఎరువు ఇచ్చినట్లుయితే లేదా అద్దెకు ఇచ్చినట్లయితే అతని కింద పనిచేసే కాలంలో ఆ ఇతర వ్యక్తి అని అర్థం.

**అంగవైకల్యం (Disablement)**

అంగవైకల్యం అంటే పని చేయటానికి గానీ, కదలటానికిగానీ శక్తి పోవడం. కార్మికుని అంగవైకల్యం వల్ల అతని ఆర్జన శక్తి తగ్గవచ్చు. లేకపోవచ్చు. ఆర్జనా శక్తి తగ్గినప్పుడు అంతకు ముందు ఆర్జించినంతగా అతడు ఆర్జించలేడు. అంగవైకల్యం రెండు రకాలు i) పాక్షికం ii) మొత్తం, అంతే కాకుండా అది i) శాశ్వతం లేదా తాత్కాలికం కావచ్చు.

**పాక్షిక అంగవైకల్యం (Partial Disablement)**

సెక్షన్ 2 (1) (g) ఏదైనా దుర్ఘటవల్లనే కార్మికుని ఆర్జనా శక్తిని తగ్గించే ఏదైనా అంగవైకల్యమని అర్థం. పాక్షిక అంగవైకల్యం తాత్కాలికం కావచ్చు ; శాశ్వతం కావచ్చు.

తాత్కాలికమైన పాక్షిక అంగవైకల్యమంటే ప్రమాదం జరిగిన సమయంలో కార్మికుడు నిర్వహిస్తున్న వ్యాసంగంలో అతనికున్న ఆర్జనశక్తిని తగ్గిస్తూ సంభవించిన అంగవైకల్యం అని అర్థం.

శాశ్వతమైన పాక్షిక అంగవైకల్యం (Permanent partial disablement) అంటే ప్రమాదం జరిగిన సమయంలో కార్మికుడు నిర్వహించగలిగిన అన్ని వ్యాసంగాలలో అతని ఆర్జనా శక్తిని తగ్గిస్తూ సంభవించిన అంగవైకల్యమని అర్థం.

**పూర్తి అంగవైకల్యం (Total disablement) సె. 2.(l) (L):**

అంటే అంగవైకల్యంగా పరిణమించిన ప్రమాదం జరిగినప్పుడు ఆ కార్మికుడు నిర్వహించే శక్తిగల ప్రతి ఉద్యోగానికి అసమర్థుని చేసేటటువంటి తాత్కాలిక లేదా శాశ్వత స్వభావమున్న అంగవైకల్యం అని అర్థం. కాని షెడ్యూలు i భాగంలో i పేర్కొన్న ప్రతి గాయంవల్లా లేదా భాగం ii లో పేర్కొన్న గాయాల సంయోగం, ఆ భాగం ii లో ఆ గాయాల జాబితాకు ఎదురుగా ఇచ్చిన దాని ప్రకారం వాటి మొత్తం ఆర్జనార్హత నష్టం నూరుశాతం లేదా అంతకు మించేటట్టయితే వాటివల్లా శాశ్వత పూర్తి అంగవైకల్యం ఏర్పడినట్లు భావించాలి. ఒక తరగతికి చెంది ఉద్యోగానికి కార్మికుడు అర్హుడు కాకపోతే. యజమాని మరో తరగతికి చెందిన ఉద్యోగాన్ని ఇవ్వజూపితే, అప్పుడు కార్మికుడు పాక్షిక అంగవైకల్యం ప్రాతిపదికమీదనే నష్టపరిహారాన్ని క్లెయిమ్ చేయాల్సి ఉంటుందిగాని పూర్తి అంగవైకల్యం ఆధారంగా కాదు. జనరల్ మేనేజర్, జి. ఐ.పి. రైల్వే V. శంకర్ A.I.R. (1950 Nag 301)

**వేతనాల సెక్షన్ 2 (1) (m)**

అన్నప్పుడు ప్రయాణ భత్యం కానటువంటి, డబ్బు రూపంలో చెప్పడానికి వీలయ్యే ప్రత్యేకాధిక్యత లేదా లాభం ఏదైనా రవాణా రాయితీ విలువ లేదా పెన్షన్ ఏదైనా; లేదా ప్రావిడెంట్‌ఫండ్‌కు ఆ కార్మికునికి యజమాని చెల్లించే వాటా, లేదా అతని ఉద్యోగ స్వభావాన్ని బట్టిఅతని మీద పెట్టిన ప్రత్యేక ఖర్చులను భర్తీ చేయడానికి చెల్లించిన మొత్తం చేరాలి. 'వేతనాలు' అనే పదం ఫ్యాక్టరీల చట్టం, 1948 లో ఉపయోగించిన పదానికి సదృశమైంది కాదు. ఆ పదానికి అర్థాన్ని నిర్ణయించడానికి మార్గదర్శకమేమీలేదు. (1952) 2. MLJ 917.బోనస్ వేతనాలకిందికే వస్తాయి. కరువు భత్యం ఉచితంగా ఇచ్చే నీరుప్రయోజనాల కిందికి వస్తాయి; కాబట్టి 'వేతనాలు' అర్థం కిందికి వస్తాయి. (గోదావరి సుగర్ మిల్స్ లిమిటెడ్ V శకుంతల, AIR 1948 Bom 158. 'వేతనాలు' అనే పదంలో కార్మికునికి

BRAOU

వాస్తవంగా చెల్లించే జీతమే కాకుండా, ఏదైనా ఇతర ప్రయోజనం ద్రవ్యరూపంలో లభించేది అంటే కరువు భత్యం, ఇతరత్రా ఏదైనా అలవెన్సు, పెన్షన్‌గానీ, ప్రావిడెంట్ ఫండ్‌కుగానీ చెల్లించిన మొత్తాలు, లేదా ఏదైనా ప్రత్యేక ఖర్చులు ఉద్యోగరీత్యా అయినటువంటివి చేరతాయి.

## కార్మికుడు

సెక్షన్ 2 (1) (n) : అంటే (1) రైల్వేలోని పరిపాలన, లేదా జిల్లా లేదా సబ్ డివిజనల్ కార్యాలయంలో శాయమైన ఉద్యోగంలో నియమితుడై ఉండని వ్యక్తి, షెడ్యూలు ii లో చెప్పినటువంటి ఏ హోదాలోనూ నియమితుడై ఉండని వ్యక్తి. భారత రైల్వే చట్టం. 1890 సెక్షన్ 3 లో నిర్వచింపబడిన వ్యక్తి అయిన రైల్వే ఉద్యోగి, లేదా (ii) ఉద్యోగపు కాంట్రాక్టు ఈ చట్టం అమలులోకి రావడానికి పూర్వంగాని, తర్వాతగాని చేసుకొన్నదైనా, అభివ్యక్తమైనా గర్భితమైనా, మూజువాణి అయినా, వ్రాతపూర్వకమైనప్పటికీ షెడ్యూలు (ii) లో చెప్పిన ఏదైనా హోదాలో నెలసరి రూ. 1000 మించని వేతనం మీద ఉద్యోగంలో నియమితుడైనటువంటి (క్యాజువల్ స్వభావంగల ఉద్యోగంలో నియమితుడైన ఉద్యోగి కాకుండా యజమాని తాలూకు వర్తక వ్యాపార ప్రయోజనాలకు కాక ఇతరంగా నియమితుడు కాని వ్యక్తి ఎవరైనా అని అర్థం. అయితే యూనియన్ సైనికదళంలో పనిచేసే ఏ వ్యక్తి ఈ నిర్వచనం కిందికి రాడు. కార్మికుని సూచించే దేనిలోగాని, ఆ కార్మికుడు మరణించి ఉంటే, అతని ఆశ్రితులు లేదా వారిలో ఏ ఒక్కరి సూచన అయినా ఇమిడి ఉంటుంది.

ఈ చట్టం కింద ఒక వ్యక్తి కార్మికునిగా పరిగణన పొందడానికి కింద పేర్కొన్న మూడు షరతులను సంతృప్తి పరచవలసి ఉంటుంది.

(1) అతని ఉద్యోగం కాజువల్ స్వభావంతో కూడివుండరాదు.

(2) ఉద్యోగం యజమాని వ్యాపారానికిగాని, వర్తకానికిగాని సంబంధించినదై ఉండాలి.

(3) సెక్షన్ 2 (1) (n) లో పేర్కొన్న స్వభావ రీత్యా ఉద్యోగం ఉండాలి.

## 13.3 కార్మికునికి నష్టపరిహారం

### నష్టపరిహారాన్ని చెల్లించడానికి యజమాని బాధ్యత సెక్షన్ 3 (1)

ఉద్యోగంవల్ల (out of employment), ఉద్యోగకాలంలో (in the course of employment) జరిగిన ప్రమాదంవల్ల కార్మికునికి కలిగిన శారీరక గాయానికి ఈ చట్టంలోని అధ్యాయం II నిబంధనలకు అనుగుణంగా నష్టపరిహారం చెల్లించటానికి యజమాని బాధ్యుడవుతాడు. తన కార్మికునికి నష్టపరిహారాన్ని చెల్లించే బాధ్యత యజమానిపై కింది పరిస్థితుల్లో ఉంటుంది :

1) కార్మికునికి వ్యక్తిగతంగా గాయం జరిగినప్పుడు

2) ఆ వ్యక్తిగత గాయం కార్మికునికి ప్రమాదం (accident)ద్వారా కలగాలి.

3) అట్లాంటి వ్యక్తిగత గాయం ఉద్యోగంవల్ల, ఉద్యోగం కాలంలో జరిగినదై ఉండాలి.

4) గాయంవల్ల అతను చనిపోయి అయినా, లేదా పూర్తి పాక్షిక అంగవైకల్యానికి అతను గురి అయి ఉండాలి.

ఈ చట్టం సెక్షన్ 3 కింద యజమానిపై బాధ్యతను మోపడానికి మూడు కారణాలను నిరూపించాలి. (i) గాయం తగిలి ఉండాలి (ii) ప్రమాదంవల్ల ఆ గాయం తగిలి ఉండాలి, (iii) ఉద్యోగకాలంలో గాయం తగిలి ఉండాలి. శారీరక రుగ్మతవల్ల ఉద్యోగ కాలంలో ఎవరైనా కార్మికుడు మరణిస్తే, యజమానికి బాధ్యత ఏమీ ఉండదు.

BRAOU

## వ్యక్తిగత గాయం

'గాయం' అంటే ఏదైనా ప్రమాదంవల్ల కార్మికునికి జరిగిన గాయం. వ్యక్తిగత గాయానికి చట్టం నష్టపరిహారాన్ని చెల్లిస్తుంది. అది భౌతిక లేదా మానసిక గాయం అయి ఉండక్కర్లేదు. అందులో మహా వైజ్ఞానిక, శరీర ధర్మపరమైన గాయాలు కూడా చేరి ఉంటాయి. (యేట్స్ V. పౌల్ కిర్బీ కొలెరీలు (1910) 2 K. B. 538 నాడీమండలానికి 'షాక్' తగలడంవల్ల పనిచేయటానికి అశక్తత ఏర్పడితే, అంగవైకల్యం లాగానే వ్యక్తిగత గాయంగా పరిగణించడమవుతుంది.

## ప్రమాదం (Accident)

'ప్రమాదం' అంటే ముందుగా ఊహించని లేదా అనుకోని దుర్ఘటన అని గాని లేదా తలవని తలంపుగా జరిగే ఆపద. ఇందులో గాయపడిన కార్మికుని నిర్లక్ష్యం ఉండవచ్చు. భాయి షక్రి V మ్యూ మానిక్ షా మిల్స్ కం. లిమిటెడ్ A.IR. (1961) Guj ; 34.

ప్రమాదంలో రోడ్డు ప్రమాదాలు, పైకప్పు కూలి పడిపోవడం, నాడీమండలం దెబ్బతినడం, అలసటవల్ల ఏర్పడేవి మొదలైనవి చేరిఉంటాయి. ఈ కేసులన్నింటిలోనూ సామాన్యకారకం నిర్దిష్టకాలంలో కచ్చితంగా దుర్ఘటన జరగడం; తత్ఫలితంగా అశక్తత ఏర్పడం, సెక్షన్ 3 కింద 'ప్రమాదం' గా పరిగణించడానికి కార్మికుడు దాని ఉనికిని క్లెయిమ్ కోసం కని పెట్టనవసరంలేదు.

ఒక సంఘటన కార్మికుని ప్రమేయం లేకుండా అనుకోని విధంగా జరిగితే, అది ప్రమాదమే అవుతుంది. 'ఉద్యోగంవల్ల' అనే పదం ఉద్యోగానికి, ప్రమాదంవల్ల తగిలిన గాయానికి మధ్య కాకతాళీయ సంబంధాన్ని తెలియజేస్తుంది. ఒక కార్మికుడు హృద్రోగంతో బాధపడుతూంటే, నిల్చుని గాని, నడుస్తూ గాని కలిగిన బాధవల్ల చనిపోతే, ఆ ప్రమాదం ఉద్యోగంవల్ల కలిగినటువంటిదేనని తీర్పు ఇవ్వడమైంది.

## 'ఉద్యోగంవల్ల' 'ఉద్యోగకాలంలో' జరిగే ప్రమాదాలు – వివరణ :

ఒక శ్రామికునికి గలిగిన వ్యక్తిగత గాయానికి యజమాని పరిహారం చెల్లించాలంటే, ఆ గాయం ఉద్యోగం వల్లను, ఉద్యోగకాలంలోనూ ఏర్పడినదై ఉండాలి. కేవలం ఉద్యోగ కాలంలో గాయం ఏర్పడినంత మాత్రానా పరిహారానికి ఆ వ్యక్తి అర్హుడు కాదు. ఆ గాయం ఉద్యోగం వల్ల కూడా ఏర్పడి ఉండాలి. కాబట్టి, ఒక శ్రామికుడు తనకు తగిలిన గాయానికి యజమాని నుండి పరిహారం రాబట్టుకోడానికి ఆ గాయం ఉద్యోగంవల్లనూ, ఉద్యోగ కాలంలోనూ తగిలి ఉండాలి. మరొకరకంగా చెప్పాలంటే ఆ ప్రమాదం ఉద్యోగం వల్ల జరిగినప్పుడు మాత్రమే పరిహారానికి అర్హనీయమని గమనించాలి.

సాధారణంగా ఉద్యోగం వల్ల ఏర్పడే గాయం ఉద్యోగకాలంలోనే ఏర్పడుతుంది. కాని ఉద్యోగ కాలంలో ఏర్పడే గాయం ఉద్యోగం వల్ల కాకపోవచ్చు.

**ఉద్యోగంవల్ల ప్రమాదం :** ఒక ప్రమాదాన్ని ఉద్యోగం వల్ల జరిగిన ప్రమాదం అని చెప్పాలంటే, ఆ ప్రమాదానికి, ఉద్యోగానికి మధ్య కార్యకారక సంబంధం ఉండాలి. వ్యక్తిగత గాయం శారీరకంగా గాని, మానసికంగా గాని ఉండవచ్చు. అయితే ఆ గాయానికి కారణం లేదా సమీపకారణం ఉద్యోగం అయి ఉండాలి. డెన్నిస్ Vs వైట్ (1917) ఏసి 479, అనే కేసులో ఉద్యోగానికి అనుబంధంగా ప్రమాదం జరిగే అవకాశం ఉండి తద్వారా శ్రామికుడు గాయానికి గురైనట్టయితే, ఆ గాయాన్ని ఉద్యోగం వల్ల ఏర్పడిన గాయం అని అంటాం. ఒక ప్రమాదం ఉద్యోగం వల్ల జరిగిందా లేదా పరిశీలించడానికి లంకాషైర్ అండ్ యార్క్ షైర్ రైల్ కంVs. హైలీ (1917) ఎ.సి. 352 అనే కేసులో కింది విధంగా చెప్పడమైంది. అది గాయపడిన ఉద్యోగి ఉద్యోగంలో ఆ ప్రమాదం లేదా బాధ లేదా గాయమైన తీరు, భాగమేనా ? అది ఒక వేళ ఉద్యోగంలో భాగం అయినట్లయితే, ఆ ప్రమాదం ఉద్యోగం వల్ల జరిగినట్లవుతుంది. అలాకాని పక్షంలో ఆ ప్రమాదం ఉద్యోగం వల్ల కలిగినది కాదు. ప్రమాదం వల్ల ఉద్యోగి గాయపడినప్పుడు చేయబోయే నిర్ణయం ఆ గాయం యజమానితో అతడు ఉద్యోగం తాలూకు చేసుకొన్న ఒప్పందం ప్రకారం చేస్తున్న పని వల్ల ఏర్పడిందా లేదా అనే విషయంపై ఆధారపడి ఉంటుంది.

BRAOU

శ్రామికుడు ఏదైనా పనిని ఉద్యోగపు పరిధిని దాటి చేస్తున్నట్లయితే, అతడు తన ఉద్యోగానికి ప్రమాదపు అవకాశాన్ని పెంచుతున్నట్లే అవుతుంది. అలాంటి సందర్భంలో అతనికి పరిహారం పొందే హక్కు ఉండదు. ప్రమాదం ఉద్యోగం వల్లనే జరిగింది అని చెప్పడానికి రెండు షరతులను తృప్తి పరచాలి అవి :

i. గాయం ఉద్యోగం తాలూకు విధులను లేదా దానికి స్వభావ సిద్ధంగా లేదా షరతు ప్రకారంగా ఉన్న విధులను నిర్వర్తించేటప్పుడు తగిలి ఉండాలి.

ii. గాయం తగిలిన సమయంలో శ్రామికుడు యజమాని వ్యాపారంలో ఉండాలి ఎలాంటి వ్యక్తిగతమైన లాభంకోసం పనిచేస్తూ ఉండకూడదు.

**ఉద్యోగకాలంలో**

ఇది ఉద్యోగ కాలపరిమితి తెలియజేస్తుంది. ప్రమాదం జరిగినప్పుడు నష్ట పరిహారాన్ని కోరడానికి శ్రామికుడు ఉద్యోగపు ఒప్పందం ప్రకారం ఉన్న విధులను నిర్వరిస్తూ ఉండాలి. సాధారణ నియమమేమిటంటే శ్రామికుడు పని స్థలానికి చేరినప్పుడు ఉద్యోగం మొదలవుతుంది. పని స్థలాన్ని వదిలివెళ్ళినప్పుడు ఉద్యోగం ముగుస్తుంది. ఉదాహరణకు, ఫ్యాక్టరీ పని సమయం ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 6 గంటల వరకు అని అన్నట్లయితే, ఉద్యోగం ఉదయం 10 గంటలకు మొదలై, సాయంత్రం 6 గంటలకు సమాప్తమవుతుంది. అయితే ఈ సాధారణ నియమానికి కింది మినహాయింపులు ఉన్నాయి.

i. యజమాని పనిస్థలానికి పోవడానికి, పనిస్థలం నుండి రావడానికి ఏదైనా రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేయగా, దానిని శ్రామికులు ఉపయోగించుకొన్నట్లయితే, ప్రయాణంలో పట్టిన సమయాన్ని ఉద్యోగ కాలంలో చేర్చడం జరుగుతుంది.

ii. శ్రామికుడు యజమాని ఆవరణలోనే ఉండి ఆ సమయంలో అతడు పని చేయకుండా ఉన్నప్పటికీ, ఆ సమయాన్ని కూడా ఉద్యోగ కాలంలో చేర్చుతాం.

ఉదాహరణకు, ఒక ఉద్యోగి ఉద్యోగం నుండి వస్తూ రైల్వే ప్లాట్‌ఫారాన్ని దాటుతుండగా రైలు వచ్చి కొట్టింది. అతడు చనిపోయాడు. ఈ ప్రమాదం ఉద్యోగంలోనూ, ఉద్యోగకాలంలోనూ జరిగినదని తీర్పు ఇవ్వడమైనది ( వాణి బాలా Vs. ఈస్ట్ ఇండియా రైల్, ఎ ఐ ఆర్ (1951) కలకత్తా, 501).

iii. ఉద్యోగికి అనుమతించిన విశ్రాంతి సమయంలో అతడు యజమాని ఆవరణలోనే దానిని కూడా ఉద్యోగపు కాలంలో చేర్చడం జరుగుతుంది. కాని అతడు ఆ సమయంలో యజమాని ఆవరణలను వదిలివెళ్ళి ఏదైనా ప్రమాదానికి గురైతే, యజమాని దానికి బాధ్యుడు కాడు. అంటే అప్పుడు అది ఉద్యోగ కాలంలో రాదన్నమాట.

iv) ఉద్యోగ కాలం మొదలవ్వడానికి చాలా ముందుగా కాకుండా కొద్ది సమయానికి ముందుగా పనిస్థలానికి చేరి లేదా అతడు ఉద్యోగపు పని చేయడానికి సిద్ధం అవుతూ ఉన్నట్లయితే, అతడు ఉద్యోగపు కాలంలో ఉన్నట్లుగా చెప్పుతాం.

ఉద్యోగం వల్ల ఉద్యోగకాలంలోను జరిగిన ప్రమాదాల తాలూకు కొన్ని కేసులను కింద ఇవ్వడమైంది.

ఎ) శ్రామికుల జీతాలను తీసుకోడానికై ఆఫీసుకు వెళ్తున్న ఒక PWD జమదారును మార్గమధ్యంలో గుర్తుతెలియని ఒక వ్యక్తి అతనిని హత్య చేశాడు. ఇది ఉద్యోగకాలంలో జరిగిన ప్రమాదంగా తీర్పు ఇవ్వడమైనది. ఎందుకంటే ఈ ప్రమాదాన్ని జమదారు ఊహించలేదు. అతడు ఆఫీసుకు వెళ్ళకుండా ఉన్నట్లయితే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదు. అంతేగాక, అతను భోజనం చేయడానికై ఆగగా అతను హత్య చేయబడినాడు. అని అనడంలో ఉద్యోగ కాలంలో ఆహత్య జరగలేదు అని అనడానికి వీల్లేదు. 1966 Jab L.J. 81 AIR 1966 Madh Fava 297.

బి) ఒక రైల్వే ఉద్యోగిని ఒక స్టేషనుకి వెళ్ళి నీళ్ళ పంపును మరమ్మతు చేయాల్సిందిగా ఆదేశించడమైనది. అతడు ఆ పని పూర్తి చేసి రైలు ఎక్కడం కోసం రైల్వే ప్లాట్‌ఫారాన్ని దాటుతుండగా రైలు కిందపడి చనిపోయాడు. ఈ ప్రమాదం ఉద్యోగంవల్ల, ఉద్యోగ కాలంలో జరిగినట్లుగా తీర్పు ఇవ్వడమైనది. (వర్క్స్ మేనేజర్ క్యారేజి & వేగన్ షాపు Vs.మహావీర్ (1954 -55) VII FJR 354).

## 13.4 వృత్తి పరమైన వ్యాధులు (Occupational diseases)

కొన్ని రకాల వృత్తుల్లో పనిచేస్తున్న కార్మికులకు కొన్ని రకాల వ్యాధులు వచ్చే అవకాశమున్నది. ఆ వ్యాధులు ఆ వృత్తుల్లోను అంతరి ఇహితంగా ఉంటాయి. ఉదాహరణకు, ఒక వ్యక్తి లెడ్ టెట్రా-ఇథిల్ (Led tetra - ethal) ఉపయోగించే ప్రాసెస్ లో పనిచేస్తూన్నప్పుడు దానివల్ల విషప్రయోగం జరిగే అవకాశమున్నది. టెలిగ్రాఫ్ ఆపరేటర్ ఉద్యోగం చేస్తున్న వ్యక్తి టెలిగ్రాఫిస్టు వైకల్యాన్ని పొందవచ్చు. ఇట్లాంటి వ్యాధులను వృత్తిపరమైన వ్యాధులంటారు. సెక్షన్ 3 (2) అర్థంలో వృత్తిపరమైన వ్యాధిసోకడం ప్రమాదంవల్ల జరిగిన గాయంలా పరిగణించడమవుతుంది. భిన్నంగా నిరూపిస్తే తప్ప, ప్రమాదం ఉద్యోగంలో, ఉద్యోగకాలంలో జరిగినట్లుగానే భావించడమవుతుంది. వృత్తిపరమైన వ్యాధులను గురించి సవిస్తరమైన జాబితాను చట్టంలోని షెడ్యూలు III లో ఇవ్వడమైంది.

ఒక నిబంధనను బుద్ధిపూర్వకంగా ఉల్లంఘించే కార్మికుడు నష్టపరిహారానికి అర్హుడు కాడు (మాలిక్ బాతున్ మాంక్ V ఓంఖివే A.I.R. 1938 Rang 289).

## అవగాహన ప్రశ్న – 1

వృత్తిపరమైన వ్యాధికి సంబంధించి కార్మికులకు నష్టపరిహారాన్నిచెల్లించే విషయంలో యజమాని ఏ విధంగా బాధ్యుడు.

.............................................................................................................................................

.............................................................................................................................................

.............................................................................................................................................

.............................................................................................................................................

BRAOU

## 13.5 నష్టపరిహారపు మొత్తం

కార్మికునికి చెల్లించే నష్టపరిహారపు మొత్తం, కింద వాటిపై ఆధారపడి ఉంటుంది; (i) ప్రమాదంవల్ల జరిగిన గాయం ప్రభావం (ii) సంబంధిత కార్మికుని నెలసరి సగటు వేతనాలు.

సెక్షన్ 4 కింది వాటికి నష్టపరిహారాన్ని చెల్లించాలని తెలియజేస్తున్నది ః

1) మరణం
2) శాశ్వత పూర్తి అంగవైకల్యం
3) రకరకాలైన గాయాలతో కూడిన శాశ్వత పాక్షిక అంగవైకల్యం
4) తాత్కాలిక అంగవైకల్యం (పూర్తి లేదా పాక్షిక)

వివిధ సందర్భాలలో చెల్లించాల్సిన నష్టపరిహారాలు కింది విధంగా ఉన్నాయి.

## 1. మరణం

ఆ గాయం వల్ల మరణం సంభవిస్తే, షెడ్యూలు IV మొదటి వరసలో చూపిన పరిమితులలో మరణించిన కార్మికుడు నెలనెలా వేతనాలు పొందుతూ వుంటే, ఆ పరిమితులకు ఎదురుగా రెండో వరసలో చూపిన మొత్తం సె. 4(1) (a).

## 2. శాశ్వతమైన పూర్తి అంగవైకల్యం

మరణానికి దారితీయని గాయాలు తగిలినప్పుడు, అంగవైకల్యం స్వభావంపై నష్టపరిహారపు మొత్తం ఆధారపడి ఉంటుంది. అంటే అంగవైకల్యం పూర్తిదా, పాక్షికమైందా, లేదా శాశ్వతమైందా అనే దానిమీద కార్మికుని ఆర్జనా శక్తిలో నూటికి నూరుశాతం నష్టం ఉంటే, అది శాశ్వతమైన పూర్తి అంగవైకల్యం అవుతుంది. శాశ్వతమైన పూర్తి అంగవైకల్యం ఏర్పడిన సందర్భంలో చెల్లించాల్సిన నష్టపరిహారం కార్మికునికి సంబంధించిన వేతనాల గ్రూపుపై ఆధారపడి ఉంటుంది. వివిధ రకాల వేతనాల గ్రూపులకు ఎంతెంత నష్టపరిహారాన్ని చెల్లించాలో చట్టంలోని షెడ్యూలు IV నిర్దేశిస్తుంది. ప్రతి సందర్భంలోను కార్మికునికి చెల్లించే నష్టపరిహారం అతను కోల్పోయిన ఆర్జన శక్తికి అనుపాతంగా ఉంటుంది. సె. 4(1) (b).

## 3. శాశ్వతమైన పాక్షిక అంగవైకల్యం

చట్టం షెడ్యూల్ I తాలూకు భాగం II లో శాశ్వతమైన పాక్షిక అంగవైకల్యానికి సంబంధించిన సుదీర్ఘమైన గాయాల జాబితాను, ఆర్జనశక్తి నష్టపోయిన శాతాలనూ ఇవ్వడం జరిగింది. సెక్షన్ 4(1) (C) ప్రకారం కార్మికుడు గాయపడటం వల్ల శాశ్వతమైన పాక్షిక అంగవైకల్యానికి లోనైతే –

i) మొదటి షెడ్యూలులో రెండో భాగంలో పేర్కొన్న గాయం విషయంలో నష్టపరిహారంగా చెల్లించాల్సిన మొత్తం, శాశ్వతమైన పూర్తి అంగవైకల్యం విషయంలో ఆదాయం కారణంగా అతడు పోగొట్టుకున్న ఆర్జనశక్తి శాతానికి సమానంగా పేర్కొన్న దానిలో శాశ్వతమైన అంగ వైకల్యం విషయంలో చెల్లించాల్సి వచ్చే మొత్తంలో అట్లాంటి శాతానికి సమానమైన మొత్తాన్ని చెల్లించాలి.

ii) మొదటి షెడ్యూలులో పేర్కొనిన గాయం విషయంలో శాశ్వతంగా పూర్తి అంగవైకల్యం ఏర్పడిన వానికిచ్చే పరిహారంలో గాయపడటంవల్ల శాశ్వతంగా కోల్పోయిన ఆర్జనశక్తి శాతాన్ని బట్టి నిర్ణయిస్తారు. అట్లాంటి సందర్భాలలో ఆర్జనశక్తిని నిర్ణయించడానికి కార్మికుల నష్టపరిహార కమీషనర్ ఏకైక న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తాడు.

## 4. తాత్కాలిక అంగవైకల్యం (పూర్తిగా లేదా పాక్షికంగా)

తాత్కాలిక అంగవైకల్యం, పూర్తిగా అయినా పాక్షికంగా అయినా నష్టపరిహారాన్ని అర్థనెలసరి రికరింగ్ రూపంలో చెల్లించడం జరుగుతుంది. గాయపడిన కార్మికుడు IV షెడ్యూలులోని మొదటి కాలంలో చూపించిన నెలసరి వేతనాలను పొందుతూ ఉంటే, అట్లాంటి పరిమితులకు ఎదురుగా నాలుగో కాలంలో చూపిన మొత్తాన్ని ప్రతి అర్థమాసానికి 16 వ రోజున చెల్లించేటట్లు నష్ట పరిహారపు మొత్తాన్ని చెల్లించాల్సి వుంటుంది. అయితే అట్లాంటి మొత్తాన్ని అట్లాంటి అంగవైకల్యం 28 రోజులుగాని అంతకుమించి గాని కొనసాగితే, అంగవైకల్యం పాలైన దినం నుంచి లేదా అట్లాంటి అంగవైకల్యం 28 కంటె తక్కువ దినాలకు కొనసాగితే, అంగ వైకల్యం పాలైన తేదీ నుంచి మూడు దినాలే వేచివున్న కాలం జరిగిన తర్వాత నుంచి చెల్లించాలి.ఆ తర్వాత అంగవైకల్యం కొనసాగినంత వరకు లేదా 5 సంవత్సరాల కాలం వరకు ఇందులో ఏది తక్కువ కాలమైతే అంతవరకు ప్రతి అర్థమాసానికి నష్టపరిహారాన్ని చెల్లిస్తారు. ఒక వేళ కార్మికునికి ఏదైనా కొంత మొత్తాన్ని లేదా భత్యాన్ని నష్టపరిహారంగా చెల్లించి ఉంటే అట్లాంటి మొత్తాన్ని ఈ సెక్షన్ కింద చెల్లించే అర్థ నెలసరి మొత్తాలలో నుంచి లేదా ఒకే మొత్తంలో నుంచి గాని తగ్గించాలి. అయితే అతనికి వైద్య సదుపాయాల కోసం చెల్లించిన ఏ మొత్తాన్ని ఈ విధంగా తగ్గించడానికి వీలులేదు. ఈ విధంగా చెల్లించే అర్థ నెలసరి మొత్తం ప్రమాదం జరగక ముందు కార్మికుని నెలసరి వేతనంలో సగభాగం ప్రమాదం జరిగిన తర్వాత అతని నెలసరి వేతనంలో సగ భాగాన్ని మించి ఉండరాదు. సె. 4(1) (D).

నష్ట పరిహారం చెల్లించే కాలంలో దరఖాస్తుదారు చనిపోతే, అతని వారసులు దరఖాస్తు పెట్టవచ్చు. (మనూభాయ్ కికాభాయ్ & కో బొంబాయి V శ్రీ బాబాజీ AIR 1970 Bom 267).

## నష్ట పరిహారం చెల్లింపు

నష్టపరిహారాన్ని చెల్లించాల్సిన సందర్భం ఏర్పడిన వెంటనే ఆ నష్ట పరిహార మొత్తాన్ని చెల్లించాలి. గాయపడిన కార్మికుడు క్లెయిమ్ చేసిన మొత్తాన్ని చెల్లించడానికి యజమాని బాధ్యత స్వీకరిస్తే అతడు అంగీకరించినంత మేరకు బాధ్యత ప్రాతిపదిక పైన తాత్కాలికపు మొత్తాన్ని యజమాని చెల్లించాల్సి ఉంటుంది. అట్లాంటి మొత్తాన్ని కమీషనర్ దగ్గర డిపాజిట్ చేయడం గాని లేదా కార్మికునికి చెల్లించడం గాని కార్మికుడు తాను అదనంగా క్లెయిమ్ చేయగలిగే హక్కును భంగం చేయకుండా ఉండే రీతిలో జరిగాలి. యజమాని నష్టపరిహారం చెల్లించాల్సిన తేదీ నుంచి ఒక నెల లోపల చెల్లించడంలో విఫలుడైతే ఆ మొత్తంపై 6 శాతం వడ్డీని చేర్చి బాకీ మొత్తాన్ని చెల్లించాల్సిందిగా ఆదేశించే హక్కు కమీషనర్‌కు ఉంటుంది. అంతేకాదు అతడు అవసరమని, న్యాయమని భావిస్తే జరిమానా రూపంలో అట్లాంటి మొత్తంలో 50 శాతం వరకు అదనపు మొత్తాన్ని యజమాని నుంచి వసూలు చేసే అధికారం అతనికి ఉంది. (సె. 4A )

## నెలసరి వేతనాల లెక్కింపు పద్ధతి (సె.5)

కార్మికుని నష్ట పరిహారంగా చెల్లించే మొత్తం అతని నెలసరి వేతనాలపై ఆధారపడి ఉంటుంది. చట్టంలోని షెడ్యూల్ IV వివిధ వేతనాల గ్రూపులకు వివిధ మొత్తాల నష్టపరిహారాలను తెలియజేస్తుంది. సెక్షన్ 5 (a) కింద కార్మికునికి చెల్లించే నష్టపరిహారాన్ని నిర్ణయించే ముందు, 'వేతనం' అనే దానికి వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. వేతనంలో, కార్మికునికి వాస్తవంగా చెల్లించే జీతం, ద్రవ్యరూపంలో ప్రయోజనాలు అంటే కరువుభత్యం, ఇతరత్రా ఏదైనా అలవెన్సు, పెన్షన్, ప్రావిడెంట్‌ఫండ్‌కు చెల్లించిన మొత్తాలు, ఉద్యోగ రీత్యా చెల్లించిన ప్రత్యేకమైన ఖర్చులు చేరతాయి. నష్టపరిహారాన్ని కార్మికునికి చెల్లించాల్సిన నెలసరి వేతనాల ఆధారంగా లెక్కించాలి గాని అసలు చెల్లించిన మొత్తాలపైన గాదు.

## నోటీసు –క్లెయిమ్

### నోటీసు

లిఖితపూర్వకంగా కింద పేర్కొన్న పద్ధతిలో కార్మికుడు ప్రమాదానికి సంబంధించిన నోటీసును ఇస్తే తప్ప కమీషనర్ క్లెయిమ్‌ను గురించి ప్రస్తావించనక్కర్లేదు. సె. 10 (1)

1. ప్రమాదం జరిగిన వెంటనే సాధ్యమైనంత వేగంగా ప్రమాదాన్ని గురించిన నోటీసు ఇవ్వాలి.

2. గాయపడిన వ్యక్తి పేరు, చిరునామాలను నోటీసులో ఇవ్వాలి. గాయం జరగడానికి కారణాన్ని, ప్రమాదం జరిగిన తేదీని తెలియబరచాలి.

3. యజమానికిగానీ, ఒకరికి మించి యజమానులుంటే వారిలో ఎవరికైనా గానీ, వ్యాపారం లేదా వర్తకాన్ని నిర్వహించే బాధ్యతగల అధికారికి గాని నోటీసును అందజేయాలి సె. 10 (2)

4. ఎవరికి ఆ నోటీసు ఇవ్వాలో అతని నివాస్థలం లేదా ఆఫీసు లేదా వ్యాపారస్థలంలో దానిని అంటించిగాని, రిజిస్టర్డ్ పోస్టులో ఆ చిరునామాకు పంపించిగాని, నోటీసు పుస్తకం ఉంటే ఆ నోటీసు పుస్తకంలో వ్రాయించి గాని పైన పేర్కొన్న నోటీసు ఇవ్వవచ్చు సె. 10 (4)

5. నిర్దిష్టమైన తరగతి యజమానులు ఉద్యోగ స్థలంలో నిర్ణీతమైన పద్ధతిలో ప్రమాదాల రికార్డును ఉంచే నోటీసు పుస్తకాన్ని పెట్టాలని రాష్ట్రప్రభుత్వం అడగవచ్చు. ఆ నోటీసు పుస్తకాన్ని ఆవరణలో పనిచేసే గాయపడిన కార్మికుడుగానీ, అతని తరఫున మరెవరైనా గానీ పరిశీలించడానికి అందుబాటులో ఉంచాలి. సె. 10 (3).

### క్లెయిమ్

ప్రమాదం జరిగిన రెండు సంవత్సరాల లోపల నష్టపరిహారానికి కమీషనర్‌కు క్లెయిమ్ పెట్టుకోవాలి. మరణం సంభవిస్తే, మరణించిన రెండుసంవత్సరాలలోపల క్లెయిమ్ పెట్టుకోవాలి. సె. 10(1) నోటీసు ఇవ్వకపోయినప్పటికీ లేదా ఆ క్లెయిమ్ 2 సంవత్సరాలలోపల దాఖలు చేయకపోయినా, ఆ లోపల సమంజసమైన కారణం వల్ల జరిగిందని తాను తృప్తిపడితే కమీషనర్, కొన్ని షరతులకులోబడి, ఏ సందర్భంలోనైనా ఏ క్లెయిమ్‌నైనా స్వీకరించి తీర్మానించడానికి అతనికి అధికారముంది. సె. 10 (1) కి అంశం (6) సెక్షన్ 10 లో ఉపయోగించిన 'క్లెయిమ్' అనే పదం యజమాని దగ్గర దాఖలు చేసిన క్లెయిమ్ కాదు. కమీషనర్ ముందు చేసిన క్లెయిమ్ భగవాన్‌దాస్ V. ప్యార్‌లాల A.I.R. (1945) M.B. 59).

### వైద్య పరీక్ష (Medical Examination) (సె.11)

ఈ చట్టంలో కార్మికునికి వైద్య పరీక్ష చేయించడమనేది అతి ముఖ్యమైన అంశం.

కిందపేర్కొన్న వారిని వైద్య పరీక్షకు హాజరుపరచాలి:

i) ప్రమాదానికి సంబంధించిన నోటీసు ఇచ్చిన వ్యక్తి, నోటీసు ఇచ్చిన 3 రోజులలోపల యజమాని అతనిని అర్హుడైన మెడికల్ ప్రాక్టీషనర్ చేత ఉచితంగా వైద్య పరీక్ష చేయించడానికి తన సంసిద్ధతను వెలిబుచ్చినప్పుడు, అట్లాంటి వైద్య పరీక్షకు హాజరు కావాలి.

ii) అర్ధనెలసరి చెల్లింపు మొత్తాలను పొందే ప్రతి కార్మికుడు, అతనిని కోరడం జరిగితే, ఆయా సమయాలలో వైద్య పరీక్ష చేయించుకోవాలి.

అయితే ఈ చట్టం కింద ఉన్న నిబంధనలకు భిన్నంగా కార్మికుడు మెడికల్ ప్రాక్టీషనర్ వద్దకు వైద్య పరీక్ష నిమిత్తం వెళ్ళరాదు; నిర్ణయించిన సంఖ్య కంటే ఎక్కువసార్లు వెళ్లరాదు.

BRAOU

### కమీషనర్లు

#### కమీషనర్లకు నిర్దేశం (సెక్షన్ 19)

సెక్షన్ 19 లో గల విషయాలను కమీషనరు న్యాయాత్మకంగా నిర్ణయించాలి. కమీషనర్ కోర్టు వలె వ్యవహరిస్తాడుగానీ వ్యక్తిగత హోదాలో కాదు. కమీషనర్‌కు కేసు నివేదించినప్పుడు, నష్టపరిహారానికి క్లెయిమ్ పెట్టినప్పుడు, యజమానికి నోటీసు జారీ చేసినప్పుడు కేవలం వైద్య నివేదిక ఆధారంగా కమీషనర్ ఆ దరఖాస్తును పూర్తిగా త్రోసివేయరాదు. విషయాలను అతను రికార్డు చేయాలి. ప్రతి విషయం మీదా అతను నిబంధన 30 కింద తన తీర్పును సంగ్రహంగా ఇవ్వాలి. ఈ చట్టం కింద ఏ వ్యవహారంలోనైనా కింది అంశాలపై తీర్పు ఇచ్చే అధికారం కమీషనర్‌కు ఉంది.

1) నష్టపరిహారాన్ని చెల్లించడానికి ఏ వ్యక్తికైనా గల బాధ్యత.

2) గాయపడిన వ్యక్తి కార్మికుడు అవునా ? కాదా ?

3) నష్టపరిహార మొత్తం, ఎంత కాలానికి ఇవ్వవలసిందీ.

4) అంగవైకల్యం విస్తృతి, స్వభావం.

పార్టీల మధ్య ఒప్పందం ఏమీ లేనప్పుడు పై విషయాలలో కమీషనర్ తన అధికారాలను వినియోగించవచ్చు.

#### కమీషనర్ల నియామకం (సె. 20)

రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ ప్రకటన ద్వారా ఏ వ్యక్తినైనా ఆ ప్రకటనలో పేర్కొన్న ఏ స్థానిక ప్రదేశానికైనా కమీషనరుగా నియమించవచ్చు. అట్లాంటి కమీషనరు తన విచారణలో ఉన్న ఏ విషయానికి సంబంధించిన

అంశాలపైన తగిన పరిజ్ఞాన మున్నదని తనకు తోచిన ఒకరిని లేదా అంతకు మించిన వ్యక్తులను తాను చేస్తున్న విచారణకు తాను నిర్ణయించాల్సిన సమస్యపై తనకు తోడ్పడేందుకు ఎంపిక చేసుకోవచ్చు. ఈ చట్టం కింద నియమించిన కమీషనరును భారత శిక్షాస్మృతి ప్రకారం ప్రభుత్వ సేవకునిగా భావిస్తారు.

## 13.6 సారాంశం

కార్మికుల నష్ట పరిహారం చట్టం జులై 1 1924 నుంచి అమలులోకి వచ్చింది. ప్రమాదానికి గురై గాయపడ్డ కార్మికులకు యజమానులుచే నష్ట పరిహారాన్ని చెల్లించే ఏర్పాటు చేయడం ఈ చట్టం ముఖ్యమైన ఉద్దేశం. ప్రమాదాలకు సంబంధించి నష్టపరిహారాన్ని నిర్ణయించడానికి చట్టం ప్రత్యేక యంత్రాంగాన్ని రూపొందించింది.

### వ్యక్తిగత గాయం

కార్మికుడు పనిచేస్తున్నపుడు ప్రమాదానికి గురి అయిన వ్యక్తి గత గాయం పొందినట్లయితే ఆ కార్మికునికి యజమాని నష్టపరిహారం చెల్లించాలి. ఈ విషయంలో యజమాని బాధ్యుడు కావాలంటే మూడు షరతులను సంతృప్తిపరచాలి. కార్మికునికి

i) గాయం తగిలి ఉండాలి.

ii) ఆ గాయం ప్రమాదం వల్ల జరిగి ఉండాలి.

iii) ఆ గాయం పని చేస్తున్నపుడు తగిలి ఉండాలి.

### వృత్తిపరమైన వ్యాధులు

కొన్ని రకాల వృత్తుల్లో నియమింపబడిన కార్మికులకు వృత్తిపరమైన వ్యాధులకు గురికావచ్చు సెక్షన్ 3 (2) ప్రకారం వృత్తిపరమైన వ్యాధి రావడాన్ని ప్రమాదంవల్ల ఏర్పడ్డ గాయంగా పరిగణించడమే అవుతుంది.

మరణం, శాశ్వతపూర్తి అంగవైకల్యం, శాశ్వత పాక్షిక అంగవైకల్యం, పూర్తి లేదా పాక్షికతాత్కాలిక అంగవైకల్యాలకు ఎంత మొత్తం నష్టపరిహారాన్ని చెల్లించాలో సెక్షన్ 4 వివరిస్తుంది.

## 13.7 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

ఏదైనా కార్మికుడు వృత్తిపరమైన వ్యాధికి గురైనట్లైతే ఆ కార్మికునికి యజమాని నష్టపరిహారాన్ని చెల్లించాల్సి ఉంటుంది. ఉదాహరణకు, ఒక వ్యక్తి లెడ్ టెట్రా ఇథిల్ ఉపయోగించే ప్రాసెస్‌లో పని చేస్తున్నప్పుడు దానివల్ల విష ప్రయోగం జరిగే అవకాశమున్నది. టెలిగ్రాఫ్ ఆపరేటరుగా పని చేస్తున్న వ్యక్తి టెలిగ్రాఫిసులు వైకల్యాన్ని పొందవచ్చును. వృత్తిపరమైన వ్యాధి సోకడాన్ని ప్రమాదం వల్ల జరిగిన గాయంలా పరిగణించడమవుతుంది. ఉదాహరణకు ఒక కార్మికుడు పని చేసినప్పుడు నిరాటంకంగా నడవడం, నిలబడటం అవసరమయి, ఆ కారణంగా గుండె జబ్బుకు గురై మరణించినట్లైయితే అతనికి యజమాని నష్టపరిహారాన్ని చెల్లించాల్సిన అవసరం ఉన్నది.

## 13.8. మాదిరి పరీక్షా ప్రశ్నలు

**A. ఈ కింది వాటికి 15 పంక్తులలో జవాబులు వ్రాయండి.**

1. 'వ్యక్తిగత గాయం' - నిర్వచించండి.

2.. 'ఉద్యోగంవల్ల, ఉద్యోగ కాలంలో జరిగిన ప్రమాదం' పరిశీలించండి.

3. వృత్తిపరమైన వ్యాధి అంటే ఏమిటి ?

4. కార్మికుని వైద్య పరీక్షను వివరించండి.

5. కార్మికుల నష్టపరిహార భీమా చట్టం కింద కమీషనర్ నిర్వహించే పాత్ర ఏమిటి?

6. కార్మికుల నష్ట పరిహారపు చట్టం, 1912 చేయడంలో ఉద్దేశమేమిటి?

7. పదాలను వివరించండి. (ఎ) పాక్షిక అంగవైకల్యం (బి) పూర్తి అంగవైకల్యం.

8. 'ప్రమాదం' అంటే ఏమిటి?

9. కింది సందర్భాలలో నష్ట పరిహారాన్ని చెల్లించడానికి యజమాని బాధ్యుడా ?

ఎ) సైకిలు మీద ఒక కార్మికుడు పని చేసే స్థలానికి వెళుతూ వుంటాడు. ఆ ప్రయాణంలో అతను ప్రమాదానికి గురయ్యాడు.

బి) ఒక ఫ్యాక్టరీలో పనిచేస్తూ ఒక కార్మికుడు ప్రమాదం వల్ల కలిగిన గాయంతో మతి స్థిమితం కోల్పోయి ఆత్మహత్య చేసుకున్నాడు.

**B ఈ కింది వాటికి 30 పంక్తులలో జవాబులు వ్రాయండి.**

10. కార్మికుని వ్యక్తిగత గాయానికి నష్టపరిహారాన్ని చెల్లించడానికి యజమాని ఎప్పుడు బాధ్యుడు ? ఎప్పుడు బాధ్యుడు కాడు ?

11. కార్మికుల నష్టపరిహార చట్టం, 1923 కు ముందూ, ఆ తర్వాతా కార్మికునికి నష్ట పరిహారాన్ని చెల్లించే బాధ్యతకు సంబంధించి యజమానికి అందుబాటులో ఉన్న ప్రతివాదనలను పేర్కొనండి.

కార్మికుల నష్ట పరిహారపు చట్టం కింద గాయపడిన కార్మికునికి చెల్లించే నష్టపరిహార మొత్తాన్ని ఏ విధంగా లెక్కిస్తారు ?

## 13.9 చదవడానికి సిఫారసు చేసిన పుస్తకాలు


| | | | |
|---|---|---|---|
| 1. | శ్రీ తాళ్లూరు నాగేశ్వరరావు & శ్రీ బి.సుబ్బారావు | : | వ్యాపార న్యాయశాస్త్రం - 11 తెలుగు అకాడమి, హైదరాబాద్ - 29 |
| 2. | Chawla R.C. | : | Commercial Law Kalyani Publishers Delhi - Ludhiana, 1976 |
| 3. | Bulchandani, K.R. | : | Industrial Law, Himalaya Publishing House Bombay - 4, 1981. |
| 4. | Kapoor, N.D. | : | Elements of Mercantile Law, Sultan Chand & Sons, New Delhi - 2. 1980. |
| 5. | Venkatesam, E. | : | Hand book of Mercantile Law The Madras Law Journal Office, Madras, 1980. |
| 6. | Dr. Puri, S.K. | : | An Introduction to Labour and Industrial Laws, Allahabad Law Agency, Allahabad, 1980 |
| 7. | The A.I.R. Manual Civil & Criminal | : | All India Reporter Ltd. Nagpur, 1979. |
| 8. | The Civil Court Manual | : | The Madras Law Journal Office Madras, 1976. |


BRAOU

# భాగం – 14 : కంపెనీ న్యాయాత్మక స్వభావం

విషయక్రమం

14.0 ఉద్దేశాలు
14.1 పరిచయం
14.2 కంపెనీ నిర్వచనం
14.3 కంపెనీ లక్షణాలు
14.3.1 ప్రత్యేకమైన న్యాయసత్వం
14.3.2 పరిమిత ఋణబాధ్యత
14.3.3 శాశ్వత పారంపర్యాధికారం, అధికార ముద్ర
14.3.4 వాటాలు బదిలీ చేయడం
14.4 కార్పోరేట్ ముసుగు తొలగించటం
14.5 కంపెనీ నివాసం జాతీయత
14.6 సారాంశం
14.7 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
14.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు
14.9 సిఫారసు చేసిన పుస్తకాలు
14.10 పదకోశం.

## 14.0 ఉద్దేశాలు

ఈ భాగంలో కంపెనీ అన్న పదానికి అర్థము, నిర్వచనం, ప్రత్యేక లక్షణాలు, భాగస్వామ్యానికి కంపెనీ వ్యవస్థకున్న వ్యత్యాసాలు, కార్పోరేట్ ముసుగు తొలగించటం, అన్న విషయాలను పొందుపరిచినాం.

ఈ భాగం పూర్తిగా చదివిన తర్వాత మీరు :

- కంపెనీని నిర్వచించగలుగుతారు.
- కంపెనీ లక్షణాలను వివరించగలుగుతారు.
- కార్పోరేట్ ముసుగు తీయటంలో ఇమిడి ఉన్న అంశాలను విశదీకరించగలుగుతారు.

## 14.1 పరిచయం

కంపెనీల చట్ట ప్రకారం కంపెనీ నమోదుకు అవసరమైన విషయాలను గురించి ఈ భాగంలో చర్చించబడినది.

ఈ కంపెనీలు చాలా వరకు వేరువేరు ఉద్దేశాలతో స్థాపించబడవచ్చును. అవి లాభార్జన, పరిశోధన, మతవ్యాప్తి కళాభివృద్ధి, ధర్మసేవా లేదా మరేదైన ఇతర ఉద్దేశం కావచ్చును.

B R A O U

## 14.2. కంపెనీ నిర్వచనం

ప్రతిదేశంలోనూ ఈ కంపెనీలను రిజిస్టర్ (లేదా నమోదు) చేసుకోడానికి, వాటి పనీ తీరును క్రమబద్ధం చేయడానికి ప్రతి ప్రభుత్వమూ చట్టాన్ని చేయడమైంది. భారతదేశంలో ప్రస్తుతం కంపెనీ న్యాయచట్టం 1956 అమలులో ఉంది. అది ఏప్రిల్ 1, 1956 నుంచి అమలులోకి వచ్చింది. అంతకుముందు కొన్ని కంపెనీ చట్టాలున్నాయి. వాటిల్లో జాయింట్ స్టాక్ కంపెనీల చట్టం, 1850 అన్నింటికంటే పురాతనమైనది.

కంపెనీల చట్టం 1956, సెక్షన్ 3 ప్రకారం భారతదేశంలో అంతకుముందున్న కంపెనీ చట్టాలుగానీ, కంపెనీల చట్టం 1956 కిందగానీ ఏర్పడి, రిజిష్టరైన కంపెనీని కంపెనీ అంటారు. దీనినిబట్టి మనదేశంలోని కంపెనీల చట్టాలు నిర్దిష్టమైన ఏ లక్షణాల ప్రకారం నిర్వచించడం జరగలేదని తెలుస్తూన్నది. అయితే ఈ విషయంపరంగా మనం కింది విధంగా ప్రయత్నంచేయవచ్చు. ఉమ్మడి ప్రయోజనాలకోసం, వాటాలుగా విభజితమైన మూలధనంతో కొంతమంది వ్యక్తులు స్వచ్ఛందంగా ఏర్పరుచుకున్న సంస్థను కంపెనీ అనవచ్చు. దానికి సర్వసాధారణంగా పరిమితమైన రుణబాధ్యత (Limited liability) ఉంటుంది. అది చట్టం చేత సృష్టించబడి, నమోదు అయినటువంటింది. పారంపర్యాధికారంతోనూ, అధికార ముద్రతోనూ గల కల్పిత వ్యక్తి (Artificial person) అది.

రామ్, రహీమ్ అనే వారు వ్యక్తులు. వారు సహజమైన వ్యక్తులు. దేశంలో వున్న న్యాయశాస్త్రం ప్రకారం వారికి కొన్ని హక్కులుంటాయి. ఉదాహరణకి స్వంత ఆస్తుల్ని ఏర్పరచుకోవడం, వ్యక్తుల్ని ఉద్యోగంలో నియమించడం, లాభంకోసం వ్యాపారం చేయడం మొదలైనవి. వారికి దేశంలో ఉన్న న్యాయశాస్త్రం ప్రకారం కొన్ని విధులు కూడా ఉంటాయి. కాంట్రాక్టుల్ని నెరవేర్చడం, తమ వల్ల ఇతరులకు కలిగిన నష్టాల్ని భర్తీ చేయడం మొదలైనవి. అందుకు భిన్నంగా, రామ్, రహీమ్ కంపెనీ లిమిటెడ్ అనేది కంపెనీల చట్టం కింద రిజిస్టర్ అయి ఉండే చట్టం సృష్టించిన కల్పిత వ్యక్తి అవుతుంది. అయితే దానికి నిర్వహించాల్సిన న్యాయాత్మక విధులు, హక్కులు ఉంటాయి. అయితే రామ్ రహీమ్ వలె దానికి భౌతిక శరీరంలేదు. ఒక్కొక్కప్పుడు కంపెనీని కార్పొరేషన్ అని కూడా అంటారు. కార్పొరేషన్ (Corporation) అనే పదం కార్పస్ (Corpus) అనే లాటిన్ పదం నుంచి పుట్టింది. దాని అర్థం సంఘటిత సంస్థ. కంపెనీని కార్పొరేషన్ అని ఎందుకు పిలుస్తారంటే, కంపెనీ అనేది వ్యక్తుల సంఘటిత సంస్థ. వ్యక్తిగా వ్యవహరించే అధికారం దానికి కంపెనీ న్యాయశాస్త్రం ద్వారా సంక్రమిస్తుంది.

మనదేశంలో కంపెనీలన్నీ ఎక్కువభాగం ఏదో ఒక వ్యాపారంలోగానీ, పరిశ్రమలోగానీ నిమగ్నమై ఉన్నాయి. ఒక వ్యాపార సంస్థను కంపెనీగా మీరు దాని చివరగల 'లిమిటెడ్' అనే పదం ద్వారాగానీ, సంక్షిప్త రూపం (Ltd) ద్వారా గానీ సులభంగా గుర్తించవచ్చు. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, ఎడిసన్ అండ్ కంపెనీ లిమిటెడ్, స్టీల్ కార్పొరేషన్ ఆఫ్ బెంగాల్ లిమిటెడ్ - కంపెనీలకు ఉదాహరణలు. వ్యాపార సంస్థ పేరు చివరన 'లిమిటెడ్' అనే పదం లేకపోతే అది కంపెనీ కాదు. పేరు చివర కంపెనీ అనిగానీ, కార్పొరేషన్ అనిగానీ ఉన్నప్పటికీ (ఉదా. రామ్ అండ్ కంపెనీ ఎంపీ కార్పొరేషన్, మీనాక్షి టెక్స్‌టైల్స్) అది కంపెనీగా పరిగణించబడదు. అవి కేవలం భాగస్వామ్యాలు లేదా సొంత వ్యాపార సంస్థలు.

అయితే వ్యాపారేతర ప్రయోజనాలకోసం ఏర్పడిన కొన్ని కంపెనీలున్నాయి. అవి కళను, పరిశోధనను, మతాన్ని, దానధర్మాన్ని, విద్యను పెంపొందించడానికి ఏర్పడినటువంటివి. ఇట్లాంటి కంపెనీలకు చివర 'లిమిటెడ్' అనే పదం ఉండకపోవచ్చు.

BRAOU

## అవగాహన ప్రశ్న – 1

కంపెనీ అనగా నేమి ?

........................................................................................................................................................................

........................................................................................................................................................................

........................................................................................................................................................................

........................................................................................................................................................................

## 14.3 కంపెనీ లక్షణాలు

కంపెనీకి కింది లక్షణాలున్నాయి.

1. దానికి ప్రత్యేకమైన న్యాయసత్వముంది.
2. పరిమితమైన రుణబాధ్యత ఉంది.
3. శాశ్వత పారంపర్యాధికారం, అధికారముద్ర దానికున్నాయి.
4. దాని వాటాలను ఒకరి నుంచి మరొకరికి బదిలీ చేయవచ్చు.

ఇప్పుడు పై అంశాలను వివరించడం జరుగుతుంది.

### 14.3.1 ప్రత్యేకమైన న్యాయసత్వం

కంపెనీలో సభ్యులుంటారు. (వాటాదార్లు). అయినప్పటికీ, దాని సభ్యులతో నిమిత్తం లేకుండా దానికి వ్యక్తిత్వముంది. అది ఉద్యోగుల్ని నియమించవచ్చు. దాని పేరుతో అది కాంట్రాక్టులపైన సంతకం చేయవచ్చు. సొంత పేరుతో ఆస్తుల్ని ఏర్పరచుకోవచ్చు. సొంత పేరు మీద అది ఇతరులమీద దావా వేయవచ్చు. ఇతరులు దానిపై దావాలు వేయవచ్చు. అందువల్ల కంపెనీకి దాని సభ్యులతో నిమిత్తం లేకుండా ప్రత్యేకమైన న్యాయసత్వముంది.

ఫిలిప్స్ కంపెనీ లిమిటెడ్ లో సగం వాటా మూలధనము నాకున్నదనుకోండి. దాని భవనము, యంత్రాలు, స్టాకులకు సంబంధించి సగం యాజమాన్యాన్ని నేను క్లెయిమ్ చేయలేను. వాటిని నేను తీసుకొని సొంతంగా అమ్ముకునే హక్కు నాకులేదు. ఈ ఆస్తులు ఫిలిప్స్ కంపెనీ లిమిటెడ్ కు చెందినవి. దానికి ప్రత్యేక అస్తిత్వముంది. అది నాకూ, ఇతరత్రా వాటా దారులకు భిన్నమైంది. దాని ఆస్తిలో నాకు బీమా ఆసక్తి కూడా ఉండదు.

ఈ అంశాన్ని గురించి ఒక ఆసక్తికరమైన ఇంగ్లీషు కేసు ఉంది. సాల్మన్, వి. సాల్మన్ అండ్ కంపెనీ లిమిటెడ్ (1897). ఆ కేసు వివరాలు ఇవి : సల్మన్ అనే వ్యక్తి తన వ్యాపారన్ని జాయింట్ స్టాక్ కంపెనీగా మార్చుకున్నాడు. ఆ కంపెనీలో అతనికి 2000 వాటాలున్నాయి. అతని భార్య, కూతురు, నలుగురు కొడుకులకు ఒక్కొక్కరికి 1 చొప్పున ఒక్కొక్క వాటా ఉంది. అతనికి 10,000 విలువగల కంపెనీ ఆస్తుల సెక్యూరిటీ గల కంపెనీ డిబెంచర్లు కూడా ఉన్నాయి. ఆ తర్వాత కంపెనీ పరిసమాప్తి చెందింది. ఆస్తుల అమ్మకం ద్వారా 6,000 వసూలైంది. కంపెనీ అప్పుల్లో 7,000 సెక్యూరిటీ లేని రుణదాతలు, సాల్మన్‌కు చెందిన 10,000 సెక్యూరిటీ గల డిబెంచర్లు చేరి ఉన్నాయి. సాల్మన్ అండ్ కో కంపెనీ ఒకటేననీ, బయటి రుణదాతలుగా తమకు

కంపెనీ ఆస్తుల అమ్మకం నుంచి వచ్చిన సొమ్ము నుంచి ముందుగా చెల్లింపులు జరగాలని సెక్యూరిటీ లేని రుణదాతలు వాదించారు. అయితే కోర్టు వారు ఇట్లా తీర్పు ఇచ్చారు. సాల్‌మన్ అండ్ కంపెనీ అనేది నమోదు అయిన వెంటనే దానికి ప్రత్యేకమైన అస్తిత్వం వచ్చిందని, సల్‌మన్, సాల్‌మన్ అండ్ కంపెనీ వేరని కోర్టువారు అన్నారు. కంపెనీకి అతడు సెక్యూర్డు రుణదాత కాబట్టి ఆస్తుల అమ్మకం ద్వారా వచ్చిన సొమ్ము నుంచి అతను సొమ్మును రాబట్టుకోవచ్చునని కోర్టు తీర్పు నిచ్చింది.

అందువల్ల కంపెనీ వ్యవస్థాపకులకు, లేదా తరువాత వాటాదారులకు కంపెనీకి వ్యత్యాసముంది. రుణదాతగానీ, కంపెనీ ఉద్యోగిగానీ తమకు రావాలిసిన సొమ్ముకోసం కంపెనీ డైరెక్టర్ల పైనగానీ, వాటాదారుల పైనగానీ వ్యాజ్యం వేయడానికి వీల్లేదు. కంపెనీ పైన మాత్రమే వారు దావా వేయడానికి వీలుంది. (సాల్‌మన్ కంపెనీలో వాస్తవంగా వాటాలన్నీ ఒక వ్యక్తికి చెందినవే. మిగతావారికి న్యాయాత్మకంగా సభ్యుల సంఖ్యను సంతృప్తిపరచడానికే ఒకటి, రెండు వాటాలు మాత్రమే ఉన్నాయి. అట్లాంటి కంపెనీని ఏకవ్యక్తి కంపెనీ (One man company) అంటారు.

## 14.3.2. పరిమిత రుణబాధ్యత :

అపరిమిత రుణబాధ్యత అంటే ఏమిటో ముందు అర్థం చేసుకుందాం. మీరు రూ. 10,000 ల మూలధనంతో ఒక సంస్థకు యజమాని లేదా భాగస్థులు అనుకోండి. మీకు రూ. 20,000 విలువలగల సొంత ఆస్తి ఉన్నదనుకోండి. మీ సంస్థకు నష్టాలు వచ్చి దానిని మూసివేశారనుకోండి. దానిని మూసివేసేటప్పుడు సంస్థకు రూ. 30,000 మేరక ఋణదాతలు ఉన్నారనుకోండి. సంస్థ ఆస్తుల నుంచి రూ. 25,000/- మాత్రమే వసూలయ్యాయనుకోండి. రుణదాతలకు డబ్బు చెల్లించాక ఇంకా రూ. 5000/- మేరకు రుణబాధ్యత ఉన్నదనుకోండి. అప్పుడు సంస్థ రుణదాతలకు చెల్లించడానికి మీరు సొంత ఆస్తుల నుంచి ఆ మొత్తాన్ని తీసుకు రావాల్సి ఉంటుంది. మరోరకంగా చెప్పాలంటే, ఆ సంస్థలో మీకున్న ఆస్తులకు, సంస్థ రుణదాతలకు మీరు చెల్లించాల్సిన మొత్తాలు పరిమితంకాదు. దానినే అపరిమితమైన రుణబాధ్యత అంటారు. అది మీ వ్యక్తిగత ఆస్తులకు కూడా విస్తరిస్తుంది.

అందుకు భిన్నంగా వాటాలతో పరిమితమైన కంపెనీని ఉదాహరణగా తీసుకోండి. ఇందులో కంపెనీ వాటాదారుని రుణబాధ్యత తాను తీసుకొన్న వాటాల ముద్రిత మూల్యానికే పరిమితమై ఉంటుంది. ఉదాహరణకు, ఒక వాటాదారు ఒక కంపెనీలో అయిదు వాటాలు తీసుకున్నాడనుకోండి. ఒక్కొక్క వాటా విలువ రూ. 100. ఇంతవరకు అతను ఒక్కొక్క వాటా మీదు రూ. 75 చెల్లించాడు. ఒకవేళ కంపెనీ దివాలా తీసిందనుకోండి. అతను 5 వాటాల మీద ఒక్కొక్క వాటాకు చెల్లించాల్సిన రూ. 25/- కంటే ఒక్క పైసా కూడా ఎక్కువ చెల్లించనక్కర్లేదు. అతను రూ. 100/- ఒక్కొక్క వాటాకు అంతకుముందు చెల్లించి వుంటే కంపెనీకి అంతకంటే ఎక్కువ ఏమాత్రం చెల్లించాల్సిన అవసరంలేదు.

మరోరకమైన కంపెనీ వుంది. అది గ్యారంటీ ద్వారా పరిమితమైన కంపెనీ. అట్లాంటి కంపెనీలో ప్రతిసభ్యుడూ ఆ కంపెనీ పరిసమాప్తి సమయంలో కొంత డబ్బు చెల్లిస్తాననే గ్యారంటీని ఇవ్వడం జరుగుతుంది. అట్లాంటి కంపెనీ విషయంలో సభ్యుల రుణబాధ్యత వారు గ్యారంటీ ఇచ్చిన మొత్తాలకు పరిమితమై ఉంటుంది. వృత్తిరీత్యా ఏర్పడ్డ సంస్థలు సాధారణంగా పూచీ పరిమిత కంపెనీలుగా (Companies limited by guarantee) (ఉదా. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకర్స్, కాస్ట్ అకౌంటెంట్స్) నమోదవుతాయి.

ఒక కంపెనీ వాటా పరిమితమైన, పూచీ పరిమితమైనా, కంపెనీ సభ్యుని రుణబాధ్యతకు పరిమితి ఉంటుంది. అందువల్ల పరిమిత బాధ్యతగల కంపెనీల పేర్ల చివరన 'లిమిటెడ్' అనిగానీ, దాని సంక్షిప్త రూపం Ltd. అనిగానీ ఉంటుంది. ఎంత ధనవంతులైనా తమ సొంత జేబుల నుంచీ పైసా చెల్లించరు. కంపెనీ ఆస్తుల నుంచి వచ్చిన సొమ్ము నుంచి గానీ, పిలవని వాటా మూలధనం నుంచి గానీ మీ సొమ్ము రావడానికి వీలుంది" అని అది తెలయజెబుతుంది.

ప్రత్యేక న్యాయసత్వం, పరిమిత రుణబాధ్యత అనేవి కంపెనీ లక్షణాలలో ముఖ్యమైనవి.

BRAOU

## 14.3.3. శాశ్వత పారంపర్యాధికారం, అధికార ముద్ర .

శాశ్వత పారంపర్యాదికారం అంటే ఏ సభ్యుడైనా, లేదా అందరు సభ్యులూ మరణించినా కంపెనీ మాత్రం మరణించదు. చనిపోయినవారి వారసులు కొత్త సభ్యులుగా అది అమలులో ఉంటుంది. దీనికి భిన్నంగా భాగస్వామ్యం విషయం చూడండి భాగస్థుని మరణంతో, దివాలాతో, పదవీ విరమణతో భాగస్వామ్యం రద్దవుతుంది. అయితే కంపెనీ ఇందుకు భిన్నం. ఏ సభ్యుడు మరణించినా, దివాలా తీసినా పిచ్చివాడుగా మారినా, డైరెక్టరు ఏమైనా ఏ సభ్యులైనా తమ వాటాలను ఇతరులకు అమ్మినా ఏ విధంగానూ కంపెనీ మనుగడ దెబ్బతినదు. వాటాలు చేతులు మారడం వల్ల సభ్యులు రావచ్చు, పోవచ్చు. కంపెనీ మాత్రం శాశ్వతంగా ఉంటుంది (న్యాయశాస్త్రం ప్రకారం కంపెనీ రద్దయితే తప్ప).

ఏమైనప్పటికీ కంపెనీకి భౌతిక కాయంలేదు. కాబట్టి కంపెనీ తన డైరెక్టర్లు, మేనేజర్లు, ఇతరత్రా ఏజెంట్ల ద్వారా వ్యవహారాలు నడుపుతుంది. కంపెనీ అధికారముద్ర కింద కంపెనీల కాంట్రాక్టుల మీద, ఇతరత్రా పత్రాల మీద సంతకాలు చేయడానికి వారికి అధికారమివ్వడం జరుగుతుంది. కంపెనీ పనిని వారు నిర్వహిస్తారు. కంపెనీ సంతకానికి కంపెనీ అధికార ముద్ర ప్రతీక. కంపెనీ వాటా ధ్రువపత్రాన్ని గానీ, ఇతరత్రా పత్రాన్ని గానీ మీరు చూడడం తటస్థిస్తే, దాని మీద గల కంపెనీ ముద్రను మీరు గమనించవచ్చు.

## 14.3.4. వాటాల బదిలీ యోగ్యత

కంపెనీ మూలధనాన్ని కొన్ని భాగాలుగా విభజిస్తారు. వాటిని వాటాలంటారు. ఉదాహరణకు, ఒక కోటి రూపాయల మూలధనాన్ని వాటా ఒక్కొంటికి రూ. 100/- విలువగల లక్ష వాటాలుగా విభజించవచ్చు. ఆ వాటాలకు వరస సంఖ్యలుంటాయి. ప్రతి సభ్యుడూ తనకిష్టమొచ్చిన సంఖ్యలో గానీ, కేటాయించిన విధంగా గానీ వాటాలను ప్రతీసభ్యుడూ తీసుకొని ఉండవచ్చు. అయితే ఆ తర్వాత అతను ఏవైనా వాటాలను అమ్మదలుచుకుంటే ఎవరైనా కొనుక్కోవచ్చు. వాటా బ్రోకర్లు ఉంటారు. వాటాల అమ్మకానికి వారు తోడ్పడతారు. అమ్మకం తర్వాత ఆ వాటాలు కంపెనీ రిజిస్టర్లో కొనుగోలుదారు పేరు మీద బదిలీ అవుతాయి. అందువలన కంపెనీ వాటాలకు బదిలీ యోగ్యత ఉంది. కంపెనీల చట్టం యొక్క సెక్షన్ 82 ఇట్లా చెబుతున్నది. నియమావళిలో పేర్కొన్నట్లు సభ్యుని వాటాలు గానీ, ఇతరత్రా ఆసక్తిగానీ చరాస్తిలాగా బదిలీ యోగ్యమైనవి". (కంపెనీ నియమావళి అనేది కంపెనీ నియమనిబంధనల సంపుటి). బదిలీ యోగ్యత అనేది కొంత మేరకు వాటాలకు ద్రవత్వాన్ని కల్పిస్తుంది. దీని అర్థమేమిటంటే వాటాదారు అవసరమైనప్పుడు వాటాలను నగదుగా మార్చుకోవచ్చు. అదే సమయంలో కంపెనీలో పెట్టుబడిగా ఉంచిన సొమ్ము కంపెనీలోనే ఉంటుంది. తిరిగి తీసుకోవడం జరగదు. కాబట్టి వాటాల బదిలీ కూడా కంపెనీ ఆర్థిక స్థిరత్వానికి దోహదం చేస్తుంది.

BRAOU

---

### అవగాహన ప్రశ్న – 2

కంపెనీ వేరు, కంపెనీ సభ్యులు వేరు చర్చించండి ?

..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

---

## 14.4. కార్పోరేట్ ముసుగును తొలగించడం

సభ్యులతో నిమిత్తం లేకుండా కంపెనీని ప్రత్యేకమైన సంస్థగా న్యాయశాస్త్రం గుర్తించిన విషయాన్ని మనం

గమనించాం. ఈ సిద్ధాంతాన్ని సాల్మన్ కేసు వివరించి, రూఢీ పరిచింది. తత్ఫలితంగా ఈ సిద్ధాంతం పరిమిత కంపెనీ వ్యక్తిత్వంపై మేలి ముసుగును వేసింది. ఆ ముసుగులోకి కోర్టులు తొంగిచూడలేవు. సాల్మన్ కంపెనీలో సాల్మన్‌కు ఆరు తప్ప మిగతా వాటాలన్నీ ఉన్నాయి. అయితే న్యాయస్థానం కంపెనీ ముసుగులోకి తొంగి చూడలేకపోయింది. కంపెనీ నిర్మాణాన్ని దుర్వినియోగ పరుస్తూ కంపెనీలను ప్రారంభించసాగారు. పన్నుల ఎగవేతకు, మోసానికి, న్యాయాత్మక బాధ్యతలను తప్పించుకోవడానికి పాల్పడుతూ వారు కొన్ని కంపెనీలను ప్రారంభించారు. ఇందుకు ప్రయత్నించడానికి కారణమేమిటంటే, కంపెనీకి ప్రత్యేక అస్థిత్వముంది. కాబట్టి విడి సభ్యులుగా ఏ తప్పిదాలకు వారు బాధ్యత వహించరు.

అందువల్ల ఇప్పుడు ముసుగును దుర్వినియోగం చేసే సందర్భాలలో కంపెనీని సభ్యుల సంఘంగానూ, సభ్యులకు విడిగాగల సంస్థగానూ న్యాయస్థానాలు చూడటంలేదు. న్యాయస్థానాలు ప్రజా శ్రేయస్సు దృష్టితో ఆ ముసుగను తొలగించాయి. ఆ ముసుగు వెనుక వాస్తవంగా ఏముందో చూడసాగాయి. ఈ శతాబ్దంలో చాలా కేసుల్లో ఈ విధంగా చేయడమైంది. అంతే కాకుండా కొన్ని కేసుల్లో కంపెనీ డైరెక్టర్లనూ, ఆఫీసర్లనూ, సభ్యులనూ వ్యక్తిగతంగా న్యాయశాస్త్రం బాధ్యుల్ని చేయడం జరిగింది. రానున్న నాలుగు ఉదాహరణల్లో ముసుగును న్యాయస్థానాలు తొలగించిన పరిస్థితుల్ని వివరించడమైంది. ఆ తరువాత అయిదు సందర్భాలలో కంపెనీ ప్రత్యేక సూత్రాన్ని మార్పు చేసిన అంశాలను వివరించడమైంది.

1. **పన్ను ఎగవేత :** జుగ్గిలాల్, వి. కమీషనర్ ఆఫ్ ఇన్‌కంటాక్స్, బొంబాయి కేసులో వలె ఒక కంపెనీ వ్యక్తుల పన్ను ఎగవేతకోసం ఏర్పడితే, సభ్యులతో నిమిత్తం లేకుండా ప్రత్యేక అస్థిత్వమున్నట్లు న్యాయస్థానాలు పరిగణించకపోవచ్చు.

2. **మోసం న్యాయాత్మక బాధ్యతలను పూరించకపోవడం :** తన వ్యక్తిగత గుర్తింపును వెల్లడించకుండా మోసం చేసే తలంపుతో కంపెనీని ఒక వ్యక్తి ఏర్పాటు చేస్తే న్యాయస్థానాలు కార్పోరేటు స్వత్వాన్ని గౌరవించవు. అదేవిధంగా ఒక వ్యక్తి కంపెనీని ఏర్పాటు చేయడం ద్వారా వ్యక్తిగత న్యాయాత్మక ఋణ బాధ్యత నుంచి తప్పించుకోలేడు.

మరో ఉదాహరణ చూడండి. A, B అనే వారు ఒక భాగస్వామ్య సంస్థలో భాగస్థులు. వారు తమ వ్యాపారాన్ని C కి అమ్మివేసి, కొన్ని సంవత్సరాలపాటు పోటీగా వ్యాపారాన్ని ప్రారంభించమని చెప్పారనుకోండి. అందుకు మారుగా వారు C కి పోటీగా ఒక సంస్థను ప్రారంభించారనుకోండి. వారు తాము కాదు మరో కొత్త కంపెనీ పోటీగా వ్యాపారం చేస్తుందని చెప్పడానికి వీల్లేదు. ఆ వాదనను న్యాయస్థానం వారు ఒప్పుకోరు.

3. **సభ్యులకు ఏజెంట్‌గా వ్యవహరించే కంపెనీ:** వాటాదారులకు ఏజెంట్‌గా కంపెనీ వ్యవహరిస్తే, కంపెనీ చర్యలకు ఆ వాటాదార్లు వ్యక్తిగతంగా బాధ్యులవుతారు. (స్మిత్, స్టాన్ అండ్ నైట్ లిమిటెడ్ వి. బర్మింగ్‌హామ్ కార్పోరేషన్).

4. **శత్రువు కంపెనీ :** మనం ఒక దేశంతో యుద్ధం చేస్తున్నామనుకోండి. మన దేశంలో రిజిష్టరైన ఒక కంపెనీ సభ్యులు, డైరెక్టర్లు శత్రువు దేశంలో పౌరులు అనుకోండి. ఆ కంపెనీకి శత్రువు లక్షణం ఉన్నట్లుగా న్యాయస్థానాలు పరిగణిస్తాయి. (డైమర్ అండ్ కంపెనీ లిమిటెడ్ వి. కాంటినెంటల్ టైర్ అండ్ రబ్బర్ కంపెనీ లిమిటెడ్).

5. **చట్టపూర్వక కనిష్ట సంఖ్యకు పడిపోయిన సభ్యుల సంఖ్య :** కంపెనీ న్యాయశాస్త్రం ప్రకారం పబ్లిక్ లిమిటెడ్ కంపెనీకి ఏడుగురు సభ్యులు ఉండాలి. ఒక రోజున కంపెనీకి ఆరుగురు లేదా అంతకంటే తక్కువ సభ్యులు ఉన్నారనుకోండి. కారణమేమిటంటే కొంతమంది సభ్యులు మిగతావారి వాటాల నన్నింటినీ కొనడం జరిగింది. ఇదే విధంగా కంపెనీ ఆరు మాసాలకు పైబడి వ్యాపారాన్ని కొనసాగించిందనుకోండి. ఆరు మాసాల తర్వాత ఆ కంపెనీలో సభ్యులుగా వున్నవారు, కంపెనీలో ఏడుగురి కంటే తక్కువగా ఉన్నారనే విషయాన్ని తెలుసుకున్నవారు, సదరు ఆరు మాసాల తర్వాత కంపెనీ అప్పులకు ఆ సభ్యులు వ్యక్తిగతంగా, సమిష్టిగా బాధ్యులవుతారు. ఈ విషయాన్ని కంపెనీల చట్టం సెక్షన్ 45 తెలియజేస్తుంది. ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీలో ఒకే సభ్యుడు ఉన్నట్లయితే, కనీసపు సంఖ్య రెండు నుంచి ఒకటికి పడిపోతే, అదే పరిస్థితి సంభవిస్తుంది.

BRAOU

**6. దరఖాస్తు సొమ్ము వాపసు చేయడంలో విఫలం కావడం :** పరిచయ పత్రాన్ని జారీ చేసిన 130 రోజులలోపల వాటాలు కేటాయించబడని దరఖాస్తుదారుల దరఖాస్తు సొమ్మును వాపసు ఇవ్వలేదనుకోండి. అప్పుడు కంపెనీ డైరక్టర్లు అట్లాంటి దరఖాస్తుదారులకు సొమ్మును వడ్డీతో సహా చెల్లించడానికి సమిష్టిగా వ్యక్తిగతంగా బాధ్యులవుతారు (సెక్షన్ 69 (5).

**7. కంపెనీ పేరును తప్పుడుగా వర్ణించడం :** ఒక కంపెనీ ఆఫీసరు చెక్కు మీదగానీ, బిల్లుమీద గానీ, సరుకుల ఆర్డరు మీదగాని కంపెనీ పేరును రిజిస్టర్డు ఆఫీసు చిరునామాను పూర్తిగా లేదా సముచితంగా పేర్కొనకుండా సంతకం చేశాడనుకోండి. ఆ మొత్తాన్ని కంపెనీ చెల్లించని పక్షంలో అతను వ్యక్తిగతంగా బాధ్యుడవుతాడు. (సెక్షన్ 149 (4).

**8. పరిసమాప్తి సమయంలో మోసపూరితమైన వర్తకం :** ఒక కంపెనీ పరిసమాప్తి చెందుతూన్నప్పుడు ఋణదాతల్ని మోసం చేసే తలంపుతో దాని వ్యాపారాన్ని కొంతమేరకు కొనసాగించవచ్చు. అట్లాంటి సందర్భంలో సెక్షన్ 542 (1) కింద ఆ వ్యాపారానికి బాధ్యులైన వ్యక్తుల్ని కంపెనీ అప్పులకు వ్యక్తిగతంగా బాధ్యుల్ని చేస్తూ కోర్టు ప్రకటించవచ్చు.

**9. హోల్డింగ్ సబ్సిడియరీ కంపెనీలు :** ఒక కంపెనీ మరో కంపెనీ వాటాల మూలధనంలో 50 శాతం మేరకు కలిగి వున్నదనుకోండి. ఆ కంపెనీని హోల్డింగ్ కంపెనీ అంటారు. మరో కంపెనీని సబ్సిడియరీ కంపెనీ అంటారు. రెండు కంపెనీలు ప్రత్యేక వ్యక్తిత్వమున్న కంపెనీలు. అయినప్పటికీ కంపెనీల చట్టం సెక్షన్ 212 ప్రకారం సాధారణ వార్షిక సమావేశంలో హోల్డింగ్ కంపెనీ తన సభ్యులముందు తన ఖాతాలనే కాకుండా హోల్డింగ్ కంపెనీ లాభాలను, సబ్సిడియరీ కంపెనీ లాభాలను చూపుతూ ఏకీకరణ ఖాతాలను, ఏకీకరణ ఆస్తి అప్పుల పట్టీని సమర్పించవలసి ఉంటుంది. ఇక్కడ సబ్సిడియరీ కంపెనీ తన ప్రత్యేక అస్తిత్వాన్ని కొంతమేరకు కోల్పోతుంది.

## 14.5 కంపెనీ నివాసం జాతీయత

కంపెనీకి జాతీయత, నివాస స్థానమూ ఉన్నాయి. కంపెనీ నివాసం అంటే అది ఏ రాష్ట్రంలో రిజిష్టరైందో, అదే అవుతుంది. కంపెనీ భారతదేశంలో రిజిష్టరైతే, అంటే హైద్రాబాద్, మద్రాసు, బొంబాయి మొదలైన చోట్ల, అది భారతదేశం నివాస స్థానం గల కంపెనీ అవుతుంది. రిజిష్టర్డు ఆఫీసు ఉన్నచోటు, సాధారణ సమావేశాలు జరిగే చోటు, కంపెనీ వ్యవహారాలను నడపటానికి డైరెక్టర్లు సమావేశమయ్యే చోటును కంపెనీ నివాస స్థానంగా పరిగణిస్తారు. (తులికా వి. ప్యారీ అండ్ కో 1903). మరో విధంగా చెప్పాలంటే కేంద్రీయ నిర్వహణ, వ్యాపార పరిపాలన ఎక్కడ ఉంటుందో అక్కడ కంపెనీ నివాస స్థానముంటుంది. పన్ను విధింపుకు సంబంధించి కంపెనీ నివాసానికి ఎంతో ప్రాముఖ్యమున్నది.

అయితే భారతదేశంలో ఉన్న విదేశీ కంపెనీకి, అందులో ఉన్న సభ్యులందరూ భారతదేశ పౌరులైనప్పటికీ, భారతదేశపు పౌరసత్వం రాజ్యాంగం ప్రకారం గానీ, పౌరసత్వపు చట్టం, 1955 ప్రకారం గానీ లభించదు. పౌరులకు లభించే ప్రాథమిక హక్కులు దానికి లభించవు. అయితే పౌరసత్వం ఉన్నా లేకపోయినా అందరికీ లభించే రక్షణ హక్కులు మాత్రం లభిస్తాయి.

## 14.6. సారాంశం

కంపెనీ అంటే భారతీయ వ్యాపార కంపెనీల చట్టం, 1956 కింద నమోదైన వాటిని గురించి మాత్రమే ఈ భాగంలో వివరించడమైనది. కంపెనీ అంటే సమిష్టి ప్రయోజనాల కోసం స్థాపితమైన స్వచ్ఛందమైన వ్యక్తుల కలయిక, ఇది మూలధనం ను కలిగి ఉండి, దానిని చిన్న చిన్న భాగాలుగా విభజిస్తాయి. వీటినే వాటాలు అంటారు. ఋణబాధ్యత పరిమితం, శాశ్వత పారంపర్యాధికారం, అధికారముద్ర కలిగి ఉంటుంది.



BRAOU

కంపెనీ వేరు, కంపెనీ సభ్యులు వేరు ఈ సూత్ర ప్రభావాన్ని A.C. 22 లో పొందు పరిచినట్లుగా కంపెనీకి, కంపెనీ సభ్యులకు మధ్య అంతరం ఉన్నది. అది ఏమిటంటే కంపెనీకి ప్రత్యేకమైన చట్టబద్ధమైన గుర్తింపు ఉన్నది.

## 14.7 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. కంపెనీ అనేది సమిష్టి ప్రయోజనాల కోసం స్థాపించబడిన స్వచ్ఛందమైన వ్యక్తులు కలయిక, మూలధనం కలిగి ఉండి దానిని చిన్న చిన్న భాగాలుగా విభజిస్తారు. వీటినే వాటాలు అంటారు. రుణ బాధ్యత పరిమితం, ఇది చట్టం కల్పించిన కృత్రిమమైన వ్యక్తి, శాశ్వత పారంపర్యాధికారం, అధికారముద్ర కలిగి ఉంది.

2. కంపెనీ వేరు, కంపెనీ సభ్యులు వేరు. కంపెనీ వ్యవహారాలన్ని కంపెనీ పేరు మీదనే సాగుతాయి. అట్లాగే బయటి ప్రపంచంతో ఒప్పందాలను కుదుర్చుకొంటుంది. కంపెనీ ముద్రవేయటం అంటే కంపెనీ సంతకం చేయడం అని అర్థం. కంపెనీలోని సభ్యులు మరణించినా కంపెనీ మాత్రం కొనసాగుతుంది. ఎందుకంటే దానికి ప్రత్యేకమైన న్యాయసత్వం ఉంది. కాని సొంత, భాగస్వామ్యాల కిది సాధ్యం కాదు.

## 14.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**A. ఈ కింది వాటికి 15 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.**

4. కంపెనీ అంటే నీకేమి అర్థమైనది .

5. కంపెనీ ప్రత్యేకమైన న్యాయసత్వాన్ని గురించి వివరించండి .

6. కంపెనీ నివాసం, జాతీయత అంటే ఏమిటి ?

**B. ఈ కింది వాటికి 30 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.**

4. కంపెనీని నిర్వచించి, కంపెనీ లక్షణాలను విశదీకరించండి .

5. కంపెనీకి, భాగస్వామ్యానికి మధ్యగల వ్యత్యాసాలను వ్రాయండి .

6. కార్పోరేట్ ముసుగు అంటే ఏమిటి? కార్పోరేట్ ముసుగును తొలగించే మూడు ఉదాహరణలు ఇవ్వండి.

## 14.9 సిఫారసు చేసిన పుస్తకాలు


తాళ్ళూరు నాగేశ్వరరావు అండ్ మాదల కృష్ణారావు : కంపెనీ న్యాయశాస్త్రం, తెలుగు అకాడమి, హైదరాబాదు.

Kapoor, N.D. : Elements of Company Law (Sultan Chand & Sons, New Delhi) Chapter 1

Shukla, M.C. and Gulshan S.S. : Principles of Company Law (S. Chand & Co. Ltd., New Delhi) Chapter 2


BRAOU

## 14.10. పదకోశం

దరఖాస్తు సొమ్ము : ఒక వ్యక్తి వాటాల కోసం దరఖాస్తు పెట్టుకొన్నప్పుడు కంపెనీకి పెట్టుబడిదారు చెల్లించాల్సిన సొమ్ము.

కంపెనీ నియమావళి : కంపెనీ నియమ నిబంధనల సంపుటి.

అధికార ముద్ర : కంపెనీ ముద్ర. అది కంపెనీ సంతకంగా వ్యవహరిస్తూ. అందరి సభ్యులకూ ప్రాతినిధ్యం వహిస్తుంది.

కంపెనీ : కార్పొరేషన్ గానీ జాయింట్ స్టాక్ కంపెనీ కానీ కావచ్చు. ఇదో రకమైన వ్యాపార సంస్థ ఇందులో సభ్యులుంటారు. దీనికి అధికార ముద్ర. శాశ్వత పారంపర్యాధికారం. పరిమిత ఋణ బాధ్యత ఉంటాయి.

పూచీ పరిమిత కంపెనీ : కంపెనీ పరిసమాప్తి సందర్భంలో ఋణదాతలకు చెల్లించేందుకు అవసరమైతే కొంత సొమ్ము చెల్లించడానికి సభ్యులు అంగీకరించే ఇదో రకమైన కంపెనీ.

వాటా పరిమిత కంపెనీ : ఇది సర్వసాధారణమైన కంపెనీ. సభ్యులు మూలధనంలో వాటాలు తీసుకుంటారు. వారు తీసుకున్న వాటాల ముద్రిత మూల్యానికి వారి ఋణబాధ్యత పరిమితమై ఉంటుంది.

కార్పొరేట్ ముసుగు : సభ్యులతో నిమిత్తం లేకుండా కంపెనీకి ప్రత్యేక అస్తిత్వముందని న్యాయస్థానాలు ఒప్పుకొన్న సిద్ధాంతం.

డిబెంచర్లు : కంపెనీ జారీ చేసిన ఋణ పత్రాలు.

రద్దు : ఒక సంస్థను పరిసమాప్తి చేయడం, మూసివేయడం, దివాలా అయినట్లు ప్రకటించడం.

నివాసం : న్యాయశాస్త్రం ప్రకారం శాశ్వత చిరునామాగల స్థలం.

హోల్డింగ్ కంపెనీ : మరో కంపెనీలో అధికమైన వాటాలుగల ఎక్కువమంది డైరెక్టర్లను నియమించే అధికారంగల కంపెనీ. ఆ మరో కంపెనీని సబ్సిడియరీ కంపెనీ అంటారు.

నమోదు : రిజిస్ట్రేషన్, కంపెనీల రిజిస్ట్రార్లో కంపెనీ పేరును, ఇతర వివరాలను వ్రాయడం.

పరిమిత ఋణబాధ్యత : ఒక సంస్థ సభ్యుని ఋణ బాధ్యత కొంత సొమ్ము మేరకు పరిమితంగా ఉండడం. అది పూచీగా ఇచ్చిన మొత్తానికి గానీ, తీసుకొన్న వాటాల ముద్రిత మూల్యానికి గాని పరిమితంగా ఉంటుంది.

సంస్థాపన పత్రం : కంపెనీ ప్రాథమిక రాజ్యాంగం.

జాతీయత : ప్రత్యేకమైన ఒక దేశానికి చెందివున్న హోదా

BRAOU

| | | |
|---|---|---|
| ఏకవ్యక్తి కంపెనీ | : | కంపెనీ మూలధనం, నిర్వహణ ఒక వ్యక్తి ఆధీనంలో ఉన్న కంపెనీ అతనికి కొద్దివాటాలు తప్ప మిగిలిన వాటాలన్నీ ఉంటాయి. ఆ కొద్ది వాటాలైనా శాసనాత్మక కనిష్ఠ సంఖ్యను భర్తీ చేయడానికి ఇచ్చినటువంటివే. |
| శాశ్వత పారంపర్యాధికారం | : | సభ్యుల నిర్మాణతలో మార్పులున్నప్పటికీ కంపెనీ అదే వ్యక్తిత్వంతో ఉండడం. |
| ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ | : | యాజమాన్యం వాటాల బదిలీ కొంతమంది వ్యక్తులకు పరిమితం చేసిన ఒక తరహా కంపెనీ సభ్యులు తక్కువ సంఖ్యలో వుంటారు. |
| పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ. | : | ఎవరైనా కంపెనీలో వాటాలు తీసుకోగల హక్కుగల ఒక రకమైన కంపెనీ. |
| కంపెనీల రిజిస్ట్రార్ | : | కంపెనీలను రిజిస్టర్ చేసే అధికారి. అతని వద్దనే కంపెనీల పత్రాలను దాఖలు చేస్తారు. |
| వాటాలు | : | కంపెనీ మూలధనంలో భాగాలు. |
| బదిలీ యోగ్యత | : | యాజమాన్య హక్కును ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి బదిలీ చేయడం. |
| అపరిమిత ఋణబాధ్యత | : | ఒక సంస్థలోని సభ్యుని రుణ బాధ్యత సంస్థ ఆస్తులకు మాత్రమే పరిమితం కాకుండా అతని ప్రయివేటు ఆస్తులకు కూడా వ్యాపిస్తుంది. |

B R A O U

# భాగం – 15 : కంపెనీలలో రకాలు

## విషయక్రమం


15.0 ఉద్దేశాలు
15.1 పరిచయం
15.2 కంపెనీల వర్గీకరణ
15.2.1 చట్టబద్ధమైన కంపెనీలు
15.2.2 శాసనాత్మక కంపెనీలు
15.2.3 రిజిష్టరైనకంపెనీలు
15.2.4 రిజిష్టరు కాని కంపెనీలు
15.2.5 అపరిమిత కంపెనీలు
15.2.6 వాటా పరిమిత కంపెనీలు
15.2.7 పూచీపరిమిత కంపెనీలు
15.2.8 ప్రయివేటు కంపెనీలు
15.2.9 పబ్లిక్ కంపెనీలు
15.2.10 హోల్డింగ్, సబ్సిడియరీ కంపెనీలు
15.2.11 గవర్నమెంటు కంపెనీలు
15.2.12 విదేశీ కంపెనీలు
15.3 ప్రయివేటు, పబ్లిక్ కంపెనీలకు గల వ్యత్యాసాలు.
15.3.1 ప్రయివేటు కంపెనీలకుగల సదుపాయాలు
15.3.2 ప్రయివేటు కంపెనీని పబ్లిక్ కంపెనీగా మార్చడం
15.4 లాభేతర సంఘాలు
15.5 సారాంశం
15.6 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
15.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు
15.8 సిఫారసు చేసిన పుస్తకాలు
15.9 పదకోశం


BRAOU

## 15.0 ఉద్దేశాలు

ఈ భాగంలో వ్యవస్థాపకుల వ్యాపారావసరాలకు అనుగుణంగా ఉండే వివిధ రకాల కంపెనీల వర్గీకరణను గురించి వ్రాయడం జరిగింది.

ఈ భాగం చదివిన తర్వాత మీరు :

- వ్యాపారాన్ని నిర్వహించే వివిధ పద్ధతులను తెలుసుకోగలుగుతారు.
- వివిధ రకాల కంపెనీల లక్షణాలను వివరించగలుగుతారు.
- ప్రయివేటు కంపెనీలకున్న సదుపాయాలను వివరించగలుగుతారు.
- ప్రయివేటు కంపెనీని పబ్లిక్ కంపెనీగా మార్చే పద్ధతిని తెలుసుకోగలుగుతారు.

## 15.1 పరిచయం

ఇప్పుడు మీకు వివిధ రకాలైన కంపెనీలు, వాటి లక్షణాలు, ప్రయివేటుకంపెనీల కుండే సదుపాయాలు, ప్రయివేటు కంపెనీలను పబ్లిక్ కంపెనీలుగా మార్చే పద్ధతులు మొదలైన విషయాలను గురించి పరిచయం చేయడం జరుగుతుంది.

## 15.2 కంపెనీల వర్గీకరణ

నమోదు (incorporation) ప్రాతిపదికపైన కంపెనీలను చట్టబద్ధమైన కంపెనీలని, శాసనాత్మక కంపెనీలని, రిజిష్టరైన కంపెనీలని వర్గీకరించవచ్చు.




BRAOU

సభ్యుల రుణబాధ్యత ప్రాతిపదిక మీద కంపెనీలను పరిమిత కంపెనీలని, అపరిమిత కంపెనీలని వర్గీకరించవచ్చు. పరిమిత కంపెనీలను వాటా పరిమిత కంపెనీలని, పూచీపరిమిత కంపెనీలని ఇంకా వర్గీకరించవచ్చు.

పరిమాణం, సాధారణ ప్రజలు పాల్గొనే దానిని బట్టి కంపెనీలను పబ్లిక్ కంపెనీలని, ప్రైవేటు కంపెనీలని వర్గీకరించవచ్చు. నియంత్రణ ప్రాతిపదికగా కంపెనీలను హోల్డింగ్ కంపెనీలని, సబ్సిడియరీ కంపెనీలని వర్గీకరించవచ్చు. ప్రభుత్వ నియంత్రణకు సంబంధించి కంపెనీని ప్రభుత్వ కంపెనీగా ప్రభుత్వేతర కంపెనీగా వర్గీకరించవచ్చు. నివాసాన్ని బట్టి, భారతదేశంలో వ్యవహరించే కంపెనీ భారతదేశపు కంపెనీ కావచ్చు. విదేశీయ కంపెనీ కావచ్చు.

**15.2.1. చట్టబద్ధమైన ,శాసనాత్మకమైన, రిజిష్టరైన కంపెనీలు చట్టబద్ధమైన లేదా ఛార్టర్డు కంపెనీ :** కంపెనీ స్థాపనకు ఇంగ్లండు రాజు 'రాయల్ ఛార్టర్' అనే ప్రత్యేక పత్రాన్ని జారీ చేస్తూ ఉండేవాడు. అట్లాంటి కంపెనీని ఛార్టర్డు కంపెనీ అంటారు. 1600 లో ఎలిజిబెత్ రాణి జారీ చేసిన ఛార్టర్ కింద ఈస్టు ఇండియా కంపెనీ నమోదయింది. అట్లాగే 1674 లో బాంక్ ఆఫ్ ఇంగ్లండు నమోదయింది. పెన్సులర్ అండ్ ఓరియంటల్ స్టీల్ నావిగేషన్ కంపెనీ 1840 లోనూ, ఛార్టర్డు బాంక్ 1853 లోనూ ఏర్పడ్డాయి. ప్రస్తుతం మన దేశం బ్రిటిష్ వారి పాలనలో లేదు కాబట్టి కొత్తగా ఛార్టర్డు కంపెనీలు ఏర్పడే అవకాశం ఏ మాత్రం లేదు.

**15.2.2. శాసనాత్మక కంపెనీ :** మన దేశంలో శాసనాత్మక కంపెనీ కానీ, కార్పొరేషన్‌గాని పార్లమెంటు చేసిన ప్రత్యేక చట్టం ద్వారా ఏర్పడతాయి. శాసనాత్మక కంపెనీలకు ఎన్నో ఉదాహరణలున్నాయి. రిజర్వ్‌బాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా, ఇతరత్రా జాతీయం చేయబడిన బ్యాంకులు, జీవిత బీమా సంస్థ ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్, యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా ఇండియన్ ఎయిర్‌లైన్స్, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్లు.

**15.2.3. రిజిష్టరైన కంపెనీ :** ఈ తరహా కంపెనీలు 1956 కంపెనీల చట్టం కిందగానీ, అంతకు ముందున్న కంపెనీల చట్టాల కిందగాని రిజిష్టరైన కంపెనీలు మన దేశంలో ప్రస్తుతం పని చేస్తున్న కంపెనీలలో ఎక్కువ భాగం ఇట్లాంటి కంపెనీలే.

**15.2.4. రిజిష్టరు కానీ కంపెనీలు :** కంపెనీల చట్టం సెక్షన్ 582, రిజిష్టరు కాని కంపెనీ పరిసమాప్తి చెందుతుంది. సెక్షన్ 582 ప్రకారం రిజిష్టరు కాని కంపెనీలో 7 గురు కంటే ఎక్కువ సభ్యులు గల భాగస్వామ్యం, సంఘం. కంపెనీ ఏదైనా చేరుతుంది. అయితే ఇందులో రైల్వే కంపెనీ కానీ ఈ చట్టం కిందగానీ, పాత కంపెనీల చట్టాలకింద గానీ రిజిష్టరైన కంపెనీ గానీ చేరదు. రిజిష్టరు కావలసి ఉండి రిజిష్టరు కానటువంటి 8 లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులు గల పెద్ద భాగస్వామ్యసంస్థలు ఈ పదం కిందికి చేరతాయి. రిజిష్టరు కాని ఈ కంపెనీలకు డైరెక్టర్లు ఉండవచ్చు. వాటి వాటాలు బదిలీ యోగ్యం కావచ్చు. అయితే ఆ కంపెనీ సభ్యుల రుణబాధ్యత అపరిమితం.

అయితే 'రిజిష్టరు కాని కంపెనీ' అనే దాంట్లో కంపెనీల చట్టం సెక్షన్ 11 నిర్ణయించిన సభ్యుల సంఖ్య కంటే ఎక్కువ సంఖ్యగల సంస్థలు చేరవు. కాబట్టి అవి న్యాయబద్ధమైన వ్యాపారం చేస్తూన్నప్పటికీ న్యాయవిరుద్ధమైన సంఘాలే అవుతాయి.

**న్యాయవిరుద్ధమైన సంఘాలు :** కంపెనీల చట్టం సెక్షన్ 11 పైన పేర్కొన్న పరిమితులకు మించిన భాగస్వామ్యాన్ని, సంఘాలను నిషేధిస్తూన్నది. పదిమంది సభ్యులకు మించిఉన్న ఏ భాగస్వామ్య సంస్థగాని, అసోసియేషన్ గానీ, కంపెనీగాని బ్యాంకును నడపడానికి ఏర్పడకూడదనీ, 20 మంది సభ్యులకు మించిన ఏ భాగస్వామ్య సంస్థగానీ, అసోసియేషన్‌గానీ కంపెనీగానీ ఇతరత్రా వ్యాపారాలను చేయడానికి కంపెనీల చట్టం 1956 కింద కంపెనీగా రిజిష్టరైతే తప్ప ఏర్పడకూడదని సెక్షన్ 11 చెబుతున్నది. ఈ అంశాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే ఆయా వ్యాపారాల వల్ల సంక్రమించిన రుణబాధ్యతకు ప్రతి సభ్యుడూ బాధ్యత వహించడమే కాకుండా వెయ్యి రూపాయల అపరాధ రుసుం వరకూ చెల్లించాల్సి ఉంటుంది. (సె.11 (4, 5)

సంస్థకు ప్రత్యేక వ్యక్తిత్వం లేకపోతే ఎక్కువమంది భాగస్తులు ఉంటే, వారు మాటిమాటికీ మారిపోతూ ఉంటే వారితో వ్యవహారాలు జరిపేవారు. ఎవరితో వాస్తవంగా వ్యవహారాలు జరుపుతున్నామో గందరగోళం చెందుతారు. కాబట్టివారు ఇబ్బందులకు లోనవుతారు. దీనిని నివారించేందుకు వీటిని న్యాయవిరుద్ధమైన సంఘాలుగా కంపెనీ న్యాయశాస్త్రం పరిగణిస్తూన్నది. కంపెనీలుగా రిజిష్టర్ చేసుకోవాలసిందిగా నిర్బంధిస్తున్నది.

అయితే హిందూ సమిష్టి కుటుంబ సంస్థ 10 మంది సభ్యులకు మించి బ్యాంకింగ్ వ్యాపారాన్నీ, 20 మంది సభ్యులకు మించి ఇతరత్రా వ్యాపారాన్నీ చేయవచ్చు. అది న్యాయవిరుద్ధమైన సంఘం కిందికి రాదు. (సె. 11 (3).

న్యాయవిరుద్ధమైన సంఘాన్ని భాగస్వామ్యంగా పరిగణించడానికి వీల్లేదు. కంపెనీ న్యాయశాస్త్రం కింద దానికి న్యాయాత్మక ఉనికి లేదు. ఏ కాంట్రాక్టులోనూ అది ప్రవేశించలేదు. బయటి వ్యక్తులపై వ్యాజ్యం వేయడానికి వీల్లేదు. ఎందుకంటే అది ఏ అప్పునూ చేయడానికి వీల్లేదు. అయితే రావలసిన సొమ్మును రాబట్టుకోవడానికి న్యాయవిరుద్ధమైన సంఘం యొక్క ఏ సభ్యుని పైన కూడ రుణదాత వ్యాజ్యం వేయవచ్చు. న్యాయవిరుద్ధమైన సంఘాన్ని రిజిష్టర్‌కాని కంపెనీ లాగ కూడా పరిసమాప్తి చేయడానికి వీల్లేదు.

**15.2.5. అపరిమిత మైన కంపెనీ :** కంపెనీల చట్టం సెక్షన్ 12 ఇట్లా చెబుతూన్నది. పరిమిత రుణబాధ్యతతో గానీ లేకుండా గానీ, 7 గురు గానీ, అంతకంటే ఎక్కువ మంది సభ్యులు (ప్రైవేటు కంపెనీ అయితే ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులు) ఒక కంపెనీని నమోదు చేయవచ్చు. పరిమిత బాధ్యతతో లేని కంపెనీ అపరిమితమైన కంపెనీ అవుతుంది.

అపరిమిత కంపెనీకి వాటా మూలధనం ఉండవచ్చు, ఉండకపోవచ్చు. దానికి వాటా మూలధనం లేకపోతే, కంపెనీ నిధులకుగాను సభ్యులు కొంత ప్రవేశ రుసుం, వార్షిక చందా చెల్లించవచ్చు. దానికి వాటా మూలధనముంటే అది పబ్లిక్ కంపెనీ కావచ్చు. ప్రైవేటు కంపెనీ కావచ్చు. దానికి సొంతంగా నియమావళి ఉండాలి. కంపెనీ

BRAOU

ఎంతమంది సభ్యులతో రిజిష్టరు కావాలో కంపెనీ నియమావళి చెబుతున్నది. కంపెనీకి వాటా మూలధనముంటే ఎంత వాటా మూలధనంతో కంపెనీ రిజిష్టరు కావాలో, ఒక్కొక్క వాటా స్వభావమేమిటో నియమావళి చెప్పాల్సి ఉంటుంది. (సె. 27 (1)).

అపరిమితమైన కంపెనీలో భాగస్వామ్యంలోవలె కంపెనీలో తనకు గల ఆసక్తికి దామాషాగా ప్రతి సభ్యుడూ కంపెనీ అప్పులకు బాధ్యుడు అవుతాడు. (సె. 12 (2) సి).

అపరిమిత మైన కంపెనీకి, నమోదు కాని కంపెనీకి వ్యత్యాసం ఇట్లా ఉంటుంది. రెండింటిలోను సభ్యుల రుణబాధ్యత అపరిమితం. అయితే అపరిమితమైన కంపెనీ రిజిష్టరైనటువంటిది. అది శాశ్వత పారంపర్యాధికారంతో, కంపెనీ ముద్రతో న్యాయాత్మకమైన వ్యక్తి. నమోదు కాని కంపెనీకి న్యాయాత్మకమైన అస్తిత్వం లేదు. దాని విడి సభ్యులకు మాత్రమే హక్కులు, విధులు ఉంటాయి.

అపరిమిత మైన కంపెనీని నమోదు చేయించే అవకాశం ఉన్నప్పటికీ, అట్లా చేయించడం చాలా అరుదు. ఎందుకంటే, తాను కంపెనీని ఏర్పాటు చేసినప్పుడు పరిమిత రుణబాధ్యత అనే ప్రధానమైన ప్రయోజనాన్ని కోల్పోవడానికి ఏ కంపెనీ వ్యవస్థాపకుడు నిర్ణయం తీసుకోజాలడు.

అపరిమితమైన కంపెనీగా రిజిష్టరైన కంపెనీని మళ్లీ పరిమితమైన కంపెనీగా రిజిష్టర్ చేయవచ్చు. అయితే ఆ మేరకు ప్రత్యేక తీర్మానాన్ని చేయాలి.

**15.2.6. వాటా పరిమిత కంపెనీ :** ప్రస్తుతం వ్యాపారం చేస్తున్న కంపెనీలలో ఇది సుప్రసిద్ధమైన రిజిష్టర్డు కంపెనీ. ఇది పబ్లిక్ కంపెనీ కావచ్చు. ప్రవేటు కంపెనీ కావచ్చు. ఈ తరహా పబ్లిక్ కంపెనీ ముఖ్య లక్షణాలు ప్రత్యే న్యాయాత్మక అస్తిత్వం, పరిమిత రుణబాధ్యత, శాశ్వత పారంపర్యాధికారం, అధికార ముద్ర, వాటాల బదిలీ. ఈ తరహా కంపెనీ సంస్థాపన పత్రం సభ్యుల రుణబాధ్యత పరిమితమైందని తెలియజేస్తుంది. వారి విషయంలో వారు తీసుకున్న వాటాలపైన ఏమైనా మొత్తాలు చెల్లించవల్సి ఉంటే రుణబాధ్యత అంతవరకే పరిమితమై ఉంటుంది. (సె. 12 (2) (ఎ) వాటాలపై పూర్తి మొత్తం చెల్లించి ఉంటే, రుణబాధ్యత ఏమీ ఉండదు.

**15.2.7. పూచీ పరిమిత కంపెనీ :** ఈ తరహా కంపెనీలో కూడా సభ్యుల రుణబాధ్యత పరిమితమని సంస్థాపన పత్రం తెలియజేస్తుంది. అయితే ఈ ఋణ బాధ్యత నిర్ణీతమైన మొత్తానికి పరిమితమై వుంటుంది. కంపెనీ పరిసమాప్తి సమయంలో ఫలానా మొత్తాలను చెల్లిస్తామని సభ్యులు వాగ్దానం చేస్తారు. (సె. 12 (2) బి). సభ్యులతో నిమిత్తం లేకుండా దానికి ప్రత్యేక న్యాయాత్మక అస్తిత్వముంది. ఎంతమంది సభ్యులతో కంపెనీ రిజిష్టర్ అవుతుందో దాని నియమావళి తెలియజేయాల్సి ఉంటుంది. (సె. 27 (2)).

పూచీ పరిమిత కంపెనీలు సాధారణంగా వ్యాపార, పరిశ్రమల రంగాలలో కనబడవు. కళలు, శాస్త్ర విజ్ఞానం, సంస్కృతి, విద్య, క్రీడలు, దాన ధర్మాలు మొదలైన వాటి అభివృద్ధికి అవి ఏర్పడతాయి. (ఉదా. సాహితీ సంఘం, కళాశాల, క్లబ్, వాణిజ్య మండలి, అనాథశరణాలయం). పూచీ పరిమిత కంపెనీలో పూచీ మొత్తాన్ని సంస్థాపన పత్రం నిర్ణయించవచ్చు. ఉదాహరణకు ప్రతి సభ్యుడూ పూచీగా ఉన్న మొత్తం వందరూపాయల కంటే దాటకూడదని సంస్థాపన పత్రం చెప్పవచ్చు. ఈ మొత్తాన్ని అవసరమయితే కంపెనీ పరిసమాప్తి సమయంలో చెల్లించమని చెబుతారు. దీనిని రిజర్వు మూలధనం అంటారు. కంపెనీ అప్పులను చెల్లించడానికి, దివాలా ఖర్చుల్ని భరించడానికి, చందాదారుల హక్కుల్ని పరస్పరం సర్దుబాటు చేయడానికి ఈ మొత్తన్ని వినియోగిస్తారు.

పూచీ పరిమిత కంపెనీకి వాటా మూలధనం ఉండవచ్చు. ఉండకపోవచ్చు. దానికి వాటా మూలధనం ఉంటే అది పబ్లిక్ కంపెనీ కావచ్చు. ప్రైవెట్ కంపెనీ కావచ్చు. పూచీ పరిమిత కంపెనీకి వాటా మూలధనం లేకపోతే దాని సంస్థాపన పత్రం, కంపెనీ నియమావళి టేబుల్ సి కి వాటా మూలధనం ఉన్న పక్షంలో టేబుల్ డి కి సరిపోయి ఉండాలి. ఈ టేబుళ్లు కంపెనీ చట్టం చివర, షెడ్యూల్ 1 లో ఉంటాయి. వివిధ రకాల కంపెనీల వ్యవస్థాపకుల మార్గదర్శకత్వం కోసం షెడ్యూల్ 1 లో ఈ రెండు పత్రాల నమూనాలను ఇవ్వడం జరిగింది. పూచీ రుణబాధ్యత సభ్యత్వం పోయిన ఒక సంవత్సరం వరకూ అన్వయిస్తుంది. ఉదాహరణకు, నేను జ్యోతిశాస్త్రజ్ఞుల సంస్థలో ఒక సభ్యుణ్ణి అనుకోండి. అది పూచీ పరిమిత కంపెనీ 31-12-1983 నుంచి నేను అందులో సభ్యుణ్ణి కాదు. ఆ సంస్థను ఒక సంవత్సరంలో మూసివేస్తే, అంటే నవంబరు 1984 లో మూసివేస్తే, 1-1-1984 కు ముందు సంస్థ చేసిన బాకీలకు నేను నిర్దిష్టమైన సొమ్ముకు బాధ్యుడ్ని అవుతారు.

**15.2.8. ప్రయివేటు కంపెనీ :** కొద్దిమంది వ్యక్తులు పరిమిత కంపెనీని ప్రారంభించదలిస్తే, అందులోని సభ్యత్వం అందరికీ అందుబాటులో ఉండకూడదని భావిస్తే వారు ప్రయివేటు కంపెనీని స్థాపించవచ్చు. ఇందులో సభ్యత్వం కొంతమందికి మాత్రమే పరిమితమై ఉంటుంది. ప్రయివేటు కంపెనీని అమెరికన్లు 'క్లోజ్ కార్పొరేషన్' అంటారు. కంపెనీల చట్టం సెక్షన్3(1)(3) ప్రకారం ప్రయివేటు కంపెనీ తన నిబంధనావళి ద్వారా(ఎ) వాటాలను బదిలీ చేసే హక్కును పరిమితం చేస్తుంది. (బి) సభ్యుల సంఖ్యను 50 కి పరిమితం చేస్తుంది. (కంపెనీలో ఉద్యోగం చేసే వారుగానీ, ఇదివరకు ఉద్యోగంలో ఉండి సభ్యులుగా ఉన్న ఉద్యోగస్తులు పదవీ విరమణ చేసినప్పటికీ సభ్యులుగా కొనసాగుతూ ఉన్నవారు గానీ ఇందులోకి రారు) (సి) కంపెనీ వాటాలను గానీ, రుణపత్రాలను గానీ కొనవలసిందిగా ప్రజలకువిజ్ఞప్తి చేయడం నిషేధిస్తుంది.

ప్రయివేటు కంపెనీ సభ్యుల కనీసపు సంఖ్య రెండు, రెండు లేదా అంతకంటె ఎక్కువ మంది సభ్యులు సంయుక్తంగా వాటాలు తీసుకొంటే వారు ఒకే సభ్యునిగా పరిగణించబడతారు.

ప్రయివేటు కంపెనీని దాని పేరు ద్వారానే గుర్తించవచ్చు. ఆ కంపెనీ చివర ప్రయివేటు లిమిటెడ్' అనే మాటలు ఉంటాయి. ( ఉదాహరణకు స్మిత్ అండ్ కంపెనీ ప్రయివేటు లిమిటెడ్).

**15.2.9. పబ్లిక్ కంపెనీ :** కంపెనీల చట్టం సెక్షన్ 3 (1) (4) ప్రకారం పబ్లిక్ కంపెనీ అంటేప్రయివేటు కంపెనీ కానటువంటిది.

## 15.2.10. హోల్డింగ్, సబ్సిడియరీ కంపెనీలు

మరో కంపెనీపై కంట్రోల్ గల కంపెనీని హోల్డింగ్ కంపెనీ అంటారు. కంట్రోల్ చేయబడే కంపెనీని సబ్సిడియరీ కంపెనీ అంటారు. కంపెనీల చట్టం సెక్షన్ 4 ప్రకారం మూడు సందర్భాలలో అట్లాంటి కంట్రోల్ ఉంటుంది. (1) సబ్సిడియరీ కంపెనీ అందరి లేదా ఎక్కువ మంది డైరెక్టరలను నియమించే లేదా తొలగించే అధికారం హోల్డింగ్ కంపెనీకి ఉన్నప్పుడు (2) సబ్సిడియరీ కంపెనీ జారీ చేసిన ఈక్విటీ మూలధనం లో ఎక్కువ వాటాలు హోల్డింగ్ కంపెనీకి ఉన్నప్పుడు (3) ఒక హోల్డింగ్ కంపెనీ సబ్సిడియరీ కంపెనీని మరో హోల్డింగ్ కంపెనీ కంట్రోల్, చేస్తున్నప్పుడు.

మరో విధంగా చెప్పాలంటే కింది పరిస్థితుల్లో కంపెనీ ఎస్ అనేది కంపెనీ హెచ్ కు సబ్సిడియరీ కంపెనీ అవుతుంది. (ఎ) ఎస్ డైరెక్టర్ల బోర్డు నిర్మాణాన్ని హెచ్ కంట్రోల్ చేస్తే (బి) ఎస్ జారీ చేసిన ఈక్విటీ మూలధనంలో నామమాత్రపు విలువలో సగానికి పైగా హెచ్ కు ఉంటే (సి) ఎస్ అనేది పి కంపెనీ సబ్సిడియరీ అయినప్పుడు పి అనేది హెచ్ సబ్సిడియరనీ అయినప్పుడు డైరెక్టర్ల బోర్డు డైరెక్టర్లను హెచ్ కంపెనీ కింది సందర్భాలలో నియమించే అధికారముంది.1) హెచ్ అనుమతి లేనిదే ఈ వ్యక్తులను డైరెక్టర్లుగా నియమించబడే అవకాశం లేనప్పుడు 2) నియామకాలు తప్పనిసరిగా హెచ్ కంపెనీలో డైరెక్టరుగాగానీ, మేనేజరుగాగాని, హోల్డరుగాగానీ అయి ఉన్నపుడు (3) హెచ్ కంపెనీ గానీ, దాని సబ్సిడియరీ కంపెనీ గానీ నియమించిన వ్యక్తి ఎస్‌లో డైరెక్టరుగా ఉన్నపుడు వాటా మూలధనం కంట్రోల్‌కి సంబంధించి హెచ్ సొంత హక్కుపై తప్ప విశ్వాసాశ్రిత హోదాలో ఎక్కువ వాటాలు పొంది ఉండరాదు. వాటాలు నామినీల పేర్లమీద ఉండరాదు. ఎస్ కంపెనీ అధికమైన వాటాలు ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టు ఆధీనంలో ఉంటే, ఆ ట్రస్ట్ ఎస్ హోల్డింగ్ కంపెనీ కాదు. అంతే కాకుండా హెచ్ అప్పు ఇచ్చే లేదా పెట్టుబడి కంపెనీ అయితే, అప్పులకు గాను సెక్యూరిటీగా హెచ్ వద్ద ఉన్న వాటాలను ఈ ప్రయోజనం నిమిత్తం లెక్కలోకి తీసుకోరాదు.

## 15.2.11. ప్రభుత్వ కంపెనీ

కంపెనీల చట్టం సెక్షన్ 617 ప్రకారం ప్రభుత్వ కంపెనీ అంటే కేంద్ర ప్రభుత్వానికి గాని, రాష్ట్ర ప్రభుత్వాలకు గానీ, దాని సబ్సిడియరీకి గానీ చెల్లించిన వాటా మూలధనంలో 51 శాతం కాకుండా వాటా మూలధనమున్న కంపెనీ. ఇందుకు ఉదాహరణలు భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, భారత్ అల్యూమినియమ్ కంపెనీ లిమిటెడ్, 'హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్.

BRAOU

ప్రభుత్వ కంపెనీకి నిర్దిష్టమైన అస్తిత్వమున్నది. దాని వాటాదారులకు నిమిత్తం లేకుండా ప్రభుత్వ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వానికిగానీ, కేంద్ర ప్రభుత్వానికి గానీ కార్పోరేషన్లకు గానీ, విడి వ్యక్తులకు గానీ చెంది ఉండవచ్చు. మొత్తం వాటా మూలధనం ప్రభుత్వానికి చెంది ఉన్నప్పటికీ దాని ఉద్యోగులు మాత్రం ప్రభుత్వోద్యోగులు కారు. దాని ఆస్తులు ప్రభుత్వ ఆస్తులు కావు.

కాంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా సలహా మీద ప్రభుత్వ కంపెనీ ఆడిటర్‌ను నియమించడంగాని పునర్నియమించడంగాని జరుగుతుంది. ఆడిట్ నివేదిక ప్రతిని కాంప్ట్రోలర్ వ్యాఖ్యానాలకు సమర్పించాలి. ఆ తర్వాత దానిని కంపెనీ సాధారణ వార్షిక సమావేశం ముందు ఉంచుతారు. కేంద్ర ప్రభుత్వానికి కంపెనీలో సభ్యత్వం ఉండి ఉంటే సమావేశం జరిగిన మూడు మాసాలలోపు ప్రభుత్వ కంపెనీ పని చేసేతీరు, వ్యవహారాలను గురించి వార్షిక నివేదికను తయారు చేయవలసి ఉంది. ఈ వార్షిక నివేదికను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ వ్యాఖ్యానాలతో ఆడిట్ నివేదికను పార్లమెంటు రెండు సభల ముందు (లోక్ సభ, రాజ్య సభ) ఉంచాలి.

## 15.2.12. విదేశీ కంపెనీ

సెక్షన్ 591 ప్రకారం విదేశీ కంపెనీ అంటే 1-4-1956 కి ముందుగానీ, ఆ తర్వాతగానీ భారతదేశానికి అవతల నమోదై ఉండి, భారతదేశంలో వ్యాపార స్థలాన్ని స్థాపించుకున్న కంపెనీ విదేశీ కంపెనీ. ఏమైనప్పటికీ విదేశీ కంపెనీ చెల్లింపు వాటా మూలధనంలో 51 శాతం లేదా అంతకంటే హెచ్చు భారతదేశపు పేరులుగానీ, భారతదేశపు కంపెనీలు గానీ విడిగా గానీ, సమిష్టిగా గానీ పొంది ఉంటే అట్లాంటి విదేశీ కంపెనీ భారతీయ కంపెనీలకు నిర్దేశించిన చట్టం అంశాలనే పాటించవలసి ఉంటుంది. వ్యాపార స్థలం ఆఫీసుగానీ, స్టోర్ గానీ, గోదాం లేదా ఇతర ఆవరణాలు గానీ కావచ్చు. అయితే విదేశీ కంపెనీకి సంబంధమున్నట్లు సూచనగానీ, నోటీసు గానీ ఉండి ఉండాలి.

కంపెనీ చట్టం సెక్షన్ 592 నుంచి సెక్షన్ 602 వరకూ విదేశీ కంపెనీలకు అన్వయిస్తాయి. ప్రతి విదేశీ కంపెనీ తన రాజ్యాంగం, సంస్థాపన పత్రం, నియమావళి మొదలైన పత్రాల ధ్రువీకరణ ప్రతులను న్యూఢిల్లీలోని కంపెనీల రిజిస్ట్రార్‌కు దాఖలు చేయాలి. ఏదైనా పత్రం ఇంగ్లీషు కాక మరో భాషలో ఉంటే, దాని ఇంగ్లీషు ధ్రువీకృత నకలును దాఖలు చేయవలసి ఉంటుంది. దాని రిజిష్టర్డు లేదా ముఖ్యమైన కార్యాలయం, దాని డైరెక్టర్ల కార్యదర్శి జాబితా భారతదేశంలో ఉత్తరాలను, నోటీసులను, ఇతరత్రా పత్రాలను పొందడానికి నియమితులైన వ్యక్తుల పేర్లు, చిరునామాలు, భారతదేశంలో దాని వ్యాపార ప్రదేశం పూర్తి చిరునామాను విదేశీ కంపెనీ దాఖలు చేయాలి.

విదేశీ కంపెనీ భారతదేశంలో తాను చేసే వ్యాపారం యొక్క ఖాతాలను వ్రాసి ప్రతి సంవత్సరమూ మూడు ప్రతుల ఆస్తి అప్పుల పట్టీని లాభ నష్టాల ఖాతాను దాఖలు చేయాలి. దానితో పాటు భారతదేశంలో ఉన్న ఆ కంపెనీ ప్రధాన వ్యాపార కేంద్రాల జాబితాను కూడా ఇవ్వాలి. దాని వ్యాపార ప్రదేశాన్ని ఇంగ్లీషులోనూ, స్థానిక భాషలోనూ స్పష్టంగా కనిపించేటట్లు వ్రాయాలి. లెటర్‌హెడ్స్‌మీద, బిల్లు మీద, నోటీసుల మీద, కంపెనీ అధికారిక ప్రచురణలమీద పేరును ముద్రించాలి.

కంపెనీల చట్టం అంశాలు (సెక్షన్లు 124 నుంచి 145 వరకు) - ఛార్జీల రిజిస్ట్రేషన్లు, రిసీవర్ల నియామకం ఖాతా పుస్తకాలు, పత్రాలు మొదలైన వాటికి సంబంధించి విదేశీ కంపెనీలకు కూడా వర్తిస్తాయి.

---

## అవగాహన ప్రశ్నలు -1

---

i. పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ అంటే ఏమిటి ?

.....................................................................................................................

.....................................................................................................................

.....................................................................................................................

.....................................................................................................................

BRAOU

ii. ప్రయివేటు కంపెనీ లక్షణాలేమిటి ?

..........................................................................................................................................................

..........................................................................................................................................................

..........................................................................................................................................................

..........................................................................................................................................................

## 15.3. పబ్లిక్ కంపెనీకి, ప్రయివేటు కంపెనీకి గల వ్యత్యాసాలు

1. ఈ రెండు తరహాల కంపెనీల మధ్య ఎన్నో వ్యత్యాసాలున్నాయి.

(1) ప్రయివేటు కంపెనీలో సభ్యుల కనీస సంఖ్య రెండు. పబ్లిక్ కంపెనీలో ఏడు.

(2) ప్రయివేటు కంపెనీలో సభ్యుల గరిష్ఠ సంఖ్య యాభై. పబ్లిక్ కంపెనీలో సభ్యులకు గరిష్ఠ సంఖ్య లేదు.

(3) ప్రయివేటు కంపెనీకి కనీసం ఇద్దరు డైరెక్టర్లు ఉండాలి. పబ్లిక్ కంపెనీకి కనీసం ముగ్గురు డైరెక్టర్లు ఉండాలి.

(4) తన వాటాలకు, డిబెంచర్లకు చందాలు చెల్లించండని ప్రయివేటు కంపెనీ ప్రజలను ఆహ్వానించలేదు. పబ్లిక్ కంపెనీ ఆ విధంగా చేయగలదు.

(5) ప్రయివేటు కంపెనీ వాటాల బదిలీ పరిమితం చేయడమైంది. పబ్లిక్ కంపెనీలు వాటాలను స్వేచ్ఛగా బదిలీ చేసుకోవచ్చు.

సమావేశాలకు కోరమ్, నిర్వాహక పారితోషికం, డైరెక్టర్ల నియామకం, ఇతరత్రా మరికొన్ని అంశాలలో కూడావ్యత్యాసాలు లేకపోలేదు. ఈ విషయాలలో ప్రయివేటు కంపెనీకి ఎన్నో ప్రత్యేక హక్కులున్నాయి. అవి పబ్లిక్ కంపెనీకి లేవు. ప్రయివేటు కంపెనీని భాగస్వామ్యానికి సన్నిహితంగా తీసుకురావాలనే ఉద్దేశంతో చట్టం ఈ ప్రత్యేక హక్కుల్ని కల్పించింది. ఇందులో సభ్యులు తక్కువగా ఉంటారు. తమ తమ ఆసక్తుల్ని పరిరక్షించుకోగలరు. పబ్లిక్ కంపెనీలో ఉండే అసంఖ్యాకమైన సభ్యుల కంటె వారికి న్యాయాత్మక రక్షణ అంతగా అక్కర్లేదు. పబ్లిక్ కంపెనీలో సభ్యులు అసంఖ్యాకమైన సంఖ్యలో ఉంటారు కాబట్టి ఒకరికొకరు తెలియకపోవచ్చు. కంపెనీ రోజువారీ నిర్వహణలో వారిక కంట్రోల్ ఉండదు. కింద పేర్కొన్న కొన్ని ప్రత్యేక హక్కులు ప్రయివేటు కంపెనీలకు పబ్లిక్ కంపెనీల సబ్సిడియరీలకు లభిస్తాయి.

### 15.3.1 ప్రయివేటు కంపెనీకి గల ప్రత్యేక సదుపాయాలు

(1) ఇద్దరు సభ్యులతో ప్రయివేటు కంపెనీని ప్రారంభించవచ్చు.

(2) కనీసపు చందా నిమిత్తం వాటా మూలధనం చెల్లించకముందే అది వాటాలను కేటాయించవచ్చు.

(3) అది పరిచయ పత్రాన్ని జారీ చేయనక్కర్లేదు. అంతే కాకుండా ప్రత్యామ్నాయ పరిచయ పత్ర నివేదికను ధాఖలు చేయనక్కర్లేదు.

(4) అది వివిధ రకాల వాటాలను వివిధ ఓటింగ్ హక్కులతో జారీ చేయవచ్చు.

(5) నమోదు అయిన తర్వాత వ్యాపార ప్రారంభ ధ్రువపత్రాన్ని పొందకుండా అది వ్యాపారాన్ని ప్రారంభించవచ్చు.

(6) సభ్యుల సూచీని ఉంచనక్కర్లేదు.

BRAOU

(7) శాసనాత్మక సమావేశాన్ని అది జరపక్కర్లేదు. శాసనాత్మక నివేదికను రిజిస్ట్రార్ వద్ద దాఖలు చేయనక్కర్లేదు. (సె. 165 (10)).

(8) ఇరువురి కంటె ఎక్కువ మంది డైరెక్టర్లు ఉండనక్కర్లేదు. (సె. 252 (2)).

(9) దాని డైరెక్టర్లకు అర్హత వాటాలు అక్కర్లేదు. తమకు ఆసక్తిగల కాంట్రాక్టు మీద వాళ్ళు వోటింగ్ జరుపవచ్చు. తాము డైరెక్టర్లుగా వ్యవహరించడానికి లిఖిత పూర్వకమైన సమ్మతిని వారు రిజిస్ట్రార్ వద్ద దాఖలు చేయనవసరంలేదు.

(10) సాధారణ సమావేశంలో హాజరైన సభ్యుల సంఖ్య (భౌతికంగా కానీ, ప్రాక్సీ ద్వారా గానీ) ఏడు లేదా అంతకంటె తగ్గితే, ఒక సభ్యుడు 'పోల్' జరపమని డిమాండ్ చేయవచ్చు. (సె. 179 (1) (బి). ఏడుగురుకంటె ఎక్కువ మంది హాజరైతే, ఇరువురు పోల్‌ను డిమాండ్ చేయవచ్చు.

అందువల్ల ప్రయివేటు కంపెనీకి న్యాయశాస్త్రం ఎన్నో మినహాయింపులను, ప్రత్యేక హక్కులను కట్టబెట్టింది. ఏమైనప్పటికీ ప్రయివేటు కంపెనీ న్యాయాత్మక స్థితి ఎన్నో అంశాలలో పబ్లిక్ కంపెనీతో పోలి ఉంది. ప్రయివేటు కంపెనీకి ప్రత్యేక వ్యక్తిత్వముంది. పరిమిత ఋణబాధ్యత అనే ప్రయోజనం దానికుంది. అయితే వ్యాపారం దృష్ట్యా, వ్యక్తిగతం దృష్ట్యా పబ్లిక్ కంపెనీల కంటె ప్రయివేటు కంపెనీలు భాగస్వామ్యాలకు సన్నిహితంగా ఉన్నాయని చెప్పవచ్చు.

**ప్రయివేటు కంపెనీ పబ్లిక్ కంపెనీగా మార్పు చెందడం :** కొన్ని లాభాలను నెరవేర్చకపోవడం ద్వారా ప్రయివేటు కంపెనీ పబ్లిక్ కంపెనీగా మారే అవకాశమున్నది. (సె. 43) వాటాల బదిలీ మీద ఆంక్ష, సభ్యుల సంఖ్య పరిమితి యాభై. వాటాలు, డిబెంచర్ల చందా నిమిత్తం ప్రజలను ఆహ్వానించడంపై నిషేధం వంటి లాంఛనాలను అమలు జరపకపోతే ప్రయివేటు కంపెనీ పబ్లిక్ కంపెనీగా మారుతుంది. పై అంశాల అమలులో వైఫల్యం జరిగితే కంపెనీ న్యాయశాస్త్రం కింద పబ్లిక్ కంపెనీకి వర్తించే నిబంధనలన్నీ ప్రవేటు కంపెనీకి వర్తిస్తాయి.

సెక్షన్ 43 ఎ ప్రకారం కింది పరిస్థితుల్లో ప్రయివేటు కంపెనీ పబ్లిక్ కంపెనీగా మారుతుంది. (1) చెల్లించిన వాటా మూలధనంలో 25 శాతానికి తగ్గకుండా ఒకటి లేదా అంతకు మించిన కంపెనీలలో ఉంటే లేదా (2) ఏదైనా సమయంలో ఒక్కొక్క సంవత్సరానికి సగటు టర్నోవర్ ఒక కోటి రూపాయలకు తగ్గకుండా మూడు ఆర్థిక సంవత్సరాలపాటు ఉంటే లేదా (3) ఒక పబ్లిక్ కంపెనీ చెల్లించిన వాటా మూలధనంలో 25 శాతానికి తక్కువ కాకుండా దాని దగ్గర ఉంటే, అట్లాంటప్పుడు ఆ ప్రయివేటు కంపెనీ శాసనాత్మక పబ్లిక్ కంపెనీ లేదా భావిత పబ్లిక్ కంపెనీగా చెలామణి అవుతుంది. ఇది ప్రత్యేక తరహాకు చెందిన పబ్లిక్ కంపెనీ. అయినప్పటికీ దానికి ఇద్దరు డైరెక్టర్లు ఉండవచ్చు. వాటాల బదిలీ పరిమితం చేయవచ్చు. సభ్యుల సంఖ్యను యాభైకి పరిమితం చేయవచ్చు. వాటాలు, డిబెంచర్ల ఆహ్వానం ద్వారా ప్రజలకు జారీ చేయడాన్ని నిషేధించవచ్చు.

ప్రయివేటు కంపెనీ పబ్లిక్ కంపెనీగా మారిన మూడు మాసాలలోపుగా ఆ విషయాన్ని రిజిస్ట్రార్‌కు తెలియజేయాలి. అప్పుడు రిజిస్ట్రార్ కంపెనీ పేరు చివర ప్రైవేటు అన్న పదాన్ని తొలగించడానికి ఆదేశాలు జారీ చేస్తాడు.

పబ్లిక్ కంపెనీ హోదాకు అనుగుణంగా లేని నియమావళిని మార్చడం ద్వారా ప్రయివేటు కంపెనీని మామూలు పబ్లిక్ కంపెనీగా మార్పిడి చేయవచ్చు. నియమావళిని మార్చిన తీర్మానాన్ని, పరిచయ పత్రాన్ని లేదా ప్రత్యామ్నాయ పరిచయ పత్ర నివేదికను 30 రోజుల లోపు రిజిస్ట్రార్‌కు దాఖలు చేయాలి. సభ్యుల సంఖ్య ఏడుకు తగ్గినట్లయితే, ఆ సంఖ్యను ఏడుకుగానీ, అంతకంటే ఎక్కువకు గానీ పెంచడానికి చర్యలు తీసుకోవాలి. అట్లాగే డైరెక్టర్లు ఇద్దరు వుంటే ముగ్గుర్ని చేయడానికి ప్రయత్నించాలి.

## 15.3.2. పబ్లిక్ కంపెనీని ప్రయివేటు కంపెనీగా మార్పిడి

భిన్నంగా పబ్లిక్ కంపెనీని ప్రయివేటు కంపెనీగా కూడా మార్పిడి చేయవచ్చు. ఇందునిమిత్తమై అవసరమైన మేరకు నియమావళిని మారుస్తూ ప్రత్యేక తీర్మానాన్ని చేసి, ఆ మార్పిడికి కేంద్ర ప్రభుత్వపు ఆమోదాన్ని పొందాలి.

BRAOU

ప్రభుత్వం చేత మార్పిడికి ఆమోదాన్ని పొందిన తర్వాత, మార్పు చేసిన నియమావళి ప్రతిని ఆమోదం పొందిన నెలరోజుల లోపుగా రిజిస్ట్రారుకు దాఖలు చేయాలి.

## అవగాహన ప్రశ్నలు – 2

I. ప్రయివేటు , పబ్లిక్ కంపెనీలకు గల తేడాలేమిటి ?

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

II. ప్రయివేటు కంపెనీలకున్న సదుపాయాలేమిటి?

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

III. ప్రయివేటు కంపెనీ, పబ్లిక్ కంపెనీగా మార్చే విధానాన్ని రాయండి.

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

## 15.4 లాభేతర సంఘాలు

**నమోదు కాని సంఘాల పేరుకు లిమిటెడ్ అనే పదాన్ని ఉపయోగించడాన్ని నిషేధించడం :** వ్యాపార సంఘాల్ని పబ్లిక్ లేదా ప్రయివేట్ కంపెనీగా నమోదు చేయని ఎవరైనా 'లిమిటెడ్' అనిగానీ, 'ప్రయివేట్ లిమిటెడ్' అని గానీ పేరు చివర ఉపయోగించరాదు. అట్లా ఉపయోగిస్తే, రోజు ఒక్కింటికి రు. 50 చొప్పున జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.

**ఈమాటలను లాభార్జనేతర కంపెనీలు ఉపయోగించరాదు :** లాభార్జన ధ్యేయం లేని కంపెనీలు, వాణిజ్య మండలి, క్లబ్, కాలేజి, హాస్పిటల్, లేదా ఇతరత్రా ధర్మాదాయ సంఘాలు వాటి చివర 'లిమిటెడ్' లేదా 'ప్రైవేటు లిమిటెడ్' లేకుండా రిజిష్టర్ చేయడానికి అనుమతించబడినాయి. ఇందునిమిత్తమై కేంద్ర ప్రభుత్వం నుంచి లైసెన్సు కావాలి. స్థాపితమైన కంపెనీ వాణిజ్యం, శాస్త్ర విజ్ఞానం, మతం, ధర్మం లేదా మరే ఇతర ప్రజోపయోగ కార్యాన్ని పెంపొందించడానికి ఏర్పడినదనీ, దాని లాభాలను, ఆదాయాలను దాని ధ్యేయాల సాధనకే ఉపయోగించడం జరుగుతుందనీ, సభ్యులకు డివిడెండ్లుగా పంచిపెట్టదనీ కేంద్ర ప్రభుత్వం సంతృప్తి చెందినప్పుడే అట్లాంటి లైసెన్సును జారీ చేస్తుంది. కంపెనీ సంస్థాపన పత్రంలోనూ, నియమావళిలోనూ నిబంధన ఉండాలని లైసెన్సు ఆంక్షను విధించవచ్చు. (సెక్షన్ 25).

ఈ సంఘాలకు ప్రత్యేక అస్తిత్వం, పారంపర్యాధికారం, అధికార ముద్ర ఉంటాయి. అవి తమ పేర్ల మీద ఆస్తులను ఏర్పరచుకోవచ్చు. అవి కాంట్రాక్టుల్లో ప్రవేశించవచ్చు. దావాలు వేయవచ్చు. వాటిపై ఎవరైనా దావాలు వేయవచ్చు. సభ్యులకు వ్యక్తిగత బాధ్యత లేకుండా అవి లాభార్జనేతర కంపెనీలుగా వ్యవహరిస్తాయి.

## 15.5 సారాంశం

ముఖ్యంగా కంపెనీలను నాలుగు రకాలుగా విభజించవచ్చు. అవి చట్టబద్ధమైన కంపెనీలు, శాసనాత్మకమైన కంపెనీలు, రిజిష్టరైన కంపెనీలు, రిజిష్టరు కాని కంపెనీలు.

వీటిలో రిజిష్టరైన కంపెనీలను తిరిగి రెండు రకాలుగా విభజించారు. అవి పరిమిత కంపెనీలు, అపరిమిత కంపెనీలు. మళ్ళీ పరిమిత కంపెనీలలో వాటా పరిమిత కంపెనీలు, హామీపరిమిత కంపెనీలు అని రెండురకాలు. సభ్యత్వాన్ని బట్టి కంపెనీలను పబ్లిక్ కంపెనీలుగా, ప్రయివేటు కంపెనీలుగా విభజించారు. ఆ తర్వాత మెజారిటీ వాటాల ఆధిక్యాన్ని బట్టి ప్రభుత్వ కంపెనీలని, హోల్డింగ్ కంపెనీలని, సబ్సిడియరీ కంపెనీలని వర్గీకరించడమైనది. చివరిగా లాభార్జనేతర సంస్థలను గురించి వివరించడం జరిగింది.

## 15.6 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. i. ప్రయివేటువి కానివన్నీ పబ్లిక్ కంపెనీలుగా చెప్పవచ్చును. పబ్లిక్ కంపెనీలో కనీసం 7 మంది సభ్యులు ఉంటారు. గరిష్ట పరిమితి లేదు. పరిచయ పత్రాన్ని జారీ చేస్తారు. వాటాలను సులభంగా ఒకరి నుంచి మరొకరికి బదిలీ చేయవచ్చు.

ii. a) వాటాలు బదిలీ చేయడంపై ఆంక్షలను విధిస్తుంది.

b) కనీస సభ్యుల సంఖ్య 2, గరిష్ఠ సభ్యుల సంఖ్య 50.

c) కంపెనీ వాటాలను గాని, రుణ పత్రాలను గాని కొనండని ప్రజలకు విజ్ఞప్తి చేయడాన్ని నిషేధిస్తుంది.

2. i.

| | | ప్రయివేటు కంపెనీ | పబ్లిక్ కంపెనీ |
|---|---|---|---|
| 1. | సభ్యులు | కనీసం 2 | కనీసం 7 |
| | | గరిష్టం 50 | గరిష్టం అపరిమితం |
| 2. | వాటాలు బదిలీ చేయడం | ఆంక్షలు ఉంటాయి. | సులభం |
| 3. | పరిచయ పత్రం | జారీ చేయరాదు. | జారీ చేస్తుంది. |
| 4. | పేరు చివర | ప్రయివేట్ లిమిటెడ్ | లిమిటెడ్ |
| 5. | డైరెక్టర్ల సంఖ్య | 2 | 3 |
| 6. | సదుపాయాలు | ప్రత్యేక సదుపాయాలు ఉన్నాయి. | లేవు |
| 7. | డైరెక్టర్ల నియామకం | ఆంక్షలు లేవు | చాల ఆంక్షలు ఉన్నాయి |
| 8. | చట్టపరమైన నియంత్రణ | చాలా తక్కువ | చాల ఎక్కువ |

B R A O U

II. 1. ప్రయివేటు కంపెనీకి ఇద్దరు సభ్యులు చాలు.

2. "కనీసం చాందా" కు ఉన్న ఆంక్షలు వాటాల కేటాయింపుకు సమయంలో ప్రయివేటు కంపెనీలకు వర్తించదు.

3. పరిచయపత్రాన్ని కాని ప్రత్యామ్నాయ పరిచయపత్రాన్ని జారీ చేయాల్సిన పనిలేదు. రిజిస్ట్రార్‌కు దాఖలు చేయాల్సిన అవసరంలేదు.

4. నమోదు పత్రాన్ని పొందిన వెంటనే వ్యాపారాన్ని ప్రారంభించవచ్చు.

5. సభ్యుల సూచీని ఏర్పాటు చేయాల్సిన పనిలేదు.

6. శాసనాత్మక సమావేశాన్ని నిర్వహించనక్కరలేదు.

7. డైరెక్టర్ల నియామకం, పారితోషికంపై ఎలాంటి నిర్బంధాలు లేవు.

8. డైరెక్టర్లకు అర్హత వాటాల అవసరంలేదు.

III. 1. ప్రయివేటు కంపెనీలకు సెక్షన్ 3 (1) (III) ప్రకారం ఉన్న ఆంక్షలను తొలగించేందుకై ఒక ప్రత్యేకమైన తీర్మానం ద్వారా కంపెనీ నియమావళిని మార్చాలి.

2. కనీస సభ్యుల సంఖ్య 7 కు పెంచాలి.

3. డైరెక్టర్ల సంఖ్య 3 కు పెంచాలి.

పై మార్పులు చేసిన తేదీ నుంచి దాన్ని ప్రయివేటు కంపెనీగా కాక పబ్లిక్ కంపెనీగా పరిగణించడం జరుగుతుంది.

## 15.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**A. కింది వాటికి 15 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.**

1. హోల్డింగ్, సబ్సిడియరీ కంపెనీలను గురించి వ్రాయండి .

2. విదేశీ కంపెనీ అంటే ఏమిటి ? కంపెనీ వ్యాపార చట్టం ఎంతవరకు వాటిని నియంత్రణ చేయవచ్చు ?

3. ప్రయివేటు కంపెనీని పబ్లిక్ కంపెనీగా ఎల్లా మార్చవచ్చును ?

**B ఈ కింది వాటికి 30 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.**

4. పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ అంటే ఏమిటి ? పబ్లిక్, ప్రయివేటు కంపెనీలకున్న వ్యత్యాసాలేమి?

5. ప్రయివేటు కంపెనీ అంటే ఏమిటి? వాటికున్న సదుపాయాలను వివరించండి.

6. గవర్నమెంటు కంపెనీ అంటే ఏమిటి ? కంపెనీల చట్టం ప్రకారం ఆడిట్ నివేదిక ప్రతికి సంబంధించిన ఆదేశాలేమిటి

7. కంపెనీల వర్గీకరణను గురించి వ్రాయండి .

BRAOU

## 15.8. సిఫారసు చేసిన పుస్తకాలు

| | | |
|---|---|---|
| తాళ్ళూరు నాగేశ్వరరావు అండ్ మాదల కృష్ణారావు | : | కంపెనీ న్యాయశాస్త్రం, తెలుగు అకాడమి, హైదరాబాద్. |
| Kapoor, N.D. | : | Elements of Company Law Chapter 3 |
| Shukla M.C. and Gulsham S.S. | : | Principles of Company Law Chapter 3 |

## 15.9 పదకోశం

| | | |
|---|---|---|
| లాభార్జనేతర సంఘం | : | వాణిజ్యం, కళ, సంస్కృతి, విద్య లేదా ఇతరత్రా ప్రయోజనాల పెంపుదలకు పని చేసే కంపెనీ. |
| డైరెక్టర్ల బోర్డు | : | కంపెనీ నడిపే వారు డైరెక్టర్లు, వారిని సమిష్టిగా బోర్డు అని పిలుస్తారు. |
| వ్యాపార ప్రారంభ ధ్రువపత్రం | : | వ్యాపారాన్ని ప్రారంభించవచ్చునని పబ్లిక్ కంపెనీకి రిజిస్ట్రార్ జారీ చేసే ధ్రువపత్రం. |
| నమోదు పత్రం | : | కంపెనీని నమోదు చేస్తూ రిజిస్ట్రార్ జారీ చేసే పత్రం. |
| ఛార్టర్డ్ కంపెనీ | : | ఒక దేశపు రాజుగానీ, రాణీ గానీ హక్కులను లిఖిత పూర్వకంగా మంజూరు చేసిన ప్రాతిపదికపై ఏర్పడిన కంపెనీ. |
| విదేశీ కంపెనీ | : | విదేశాల్లో రిజిస్టరై, భారతదేశంలో వ్యాపారం చేస్తున్న కంపెనీ. |
| ప్రభుత్వ కంపెనీ | : | ప్రభుత్వానికి 51 శాతం లేదా అంతకంటే హెచ్చు వాటా మూలధనం గల కంపెనీ. |
| న్యాయవిరుద్ధమైన సంఘం | : | 20 మంది కంటె ఎక్కువ భాగస్తులు గల సంస్థ (బ్యాంకింగ్ సంస్థ అయితే 10 మంది కంటే ఎక్కువ). |
| ప్రాక్సీ | : | ఒక వాటాదారుని తరపున ఒక వ్యక్తి సమావేశంలో పాల్గొనడానికి, వోటు చేయడానికి ఇచ్చిన అధికారం. |
| ప్రభుత్వ ఆర్థిక సహాయ సంస్థ | : | ICICI = Industrial Credit and Investment Corporation of India.<br>IFCI = Industrial Finance Corporation of India<br>IDBI = Industrial Development Bank of India<br>LIC = Life Insurance Cocrporation<br>UTI = Unit Trust of India. |

BRAOU



217

| | | |
|---|---|---|
| అర్హత వాటాలు | : | ఒక వ్యక్తి డైరెక్టరు కావడానికి చందాగా తీసుకోవాల్సిన అర్హత వాటాలు. |
| కోరమ్ | : | ఒక సమావేశంలో ఆ సమావేశం వ్యవహారాలు జరగడానికి హాజరు కావాల్సిన కనీస సభ్యుల సంఖ్య. |
| షెడ్యూలు | : | చట్టం లేదా రాజ్యాంగం చివర జతపరిచిన అంశాలు. |
| శాసనాత్మక కంపెనీ | : | పార్లమెంటు చేసిన శాసనం ద్వారా ప్రత్యేకంగా ఏర్పడిన పబ్లిక్ కార్పొరేషన్. |
| శాసనాత్మక నివేదిక | : | శాసనాత్మక సమావేశానికి ముందు ప్రతి వాటాదారుకు పంపించే నివేదిక. |
| రిజిష్టరు కాని కంపెనీ | : | దీనిని నమోదు కాని కంపెనీ అని కూడా అంటారు. 20 మందికి తక్కువగా, ఎనిమిది మందికి ఎక్కువగా గల రిజిష్టరు కానటువంటి వ్యక్తుల సంఘం (బ్యాంకింగ్ వ్యాపారం చేస్తే 10 మంది కంటే తక్కువ). |

BRAOU

# భాగం – 16 : కంపెనీ స్థాపన

## విషయక్రమం


16.0 ఉద్దేశాలు
16.1 పరిచయం
16.2 కంపెనీ వ్యవస్థాపకులు
16.3 కంపెనీ నమోదు
    16.3.1 కంపెనీ స్థాపన పద్ధతి
    16.3.2 రిజిస్ట్రార్ వద్ద దాఖలు చేయాల్సిన పత్రాలు
    16.3.3 రిజిస్ట్రేషన్ ప్రభావం
    16.3.4 నమోదుపత్రం నిశ్చయిత.
16.4 వ్యాపార ప్రారంభం
16.5 నమోదుకు ముందు కాంట్రాక్టులు
16.6 సారాంశం
16.7 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు.
16.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు
16.9 సిఫారసు చేసిన పుస్తకాలు
16.10 పదకోశం.


## 16.0 ఉద్దేశాలు

ఈ భాగం మీకు కంపెనీ స్థాపనలో ఉన్న వివిధ దశలను గురించి తెలుసుకొనడానికి ఉపయోగపడుతుంది.

ఈ భాగం చదివిన తర్వాత మీరు

- వ్యవస్థాపకుని పాత్రను అర్థం చేసుకోగలుగుతారు.
- కంపెనీ స్థాపనలోని దశలను గుర్తించగలుగుతారు.
- కంపెనీ నమోదు పత్రానికి, వ్యాపార ప్రారంభ ధ్రువ పత్రానికి మధ్యనున్న వ్యత్యాసాన్ని వివరించగలుగుతారు.

## 16.1 పరిచయం

ఏదైనా కంపెనీ స్థాపనకు ముందు కొన్ని ప్రాథమిక విషయాలను గురించి క్షుణ్ణంగా పరిశీలించవలసి ఉంటుంది. ప్రయివేటు కంపెనీని స్థాపించాలా లేక పబ్లిక్ కంపెనీని స్థాపించాలా, ఎంత మూలధనం కావాలి మొదలైనవి.

ఎవరైతే కంపెనీ స్థాపనకు చొరవ తీసుకొంటారో వారినే వ్యవస్థాపకులు అంటారు. కంపెనీ నమోదుకు అవసరమయ్యే ప్రాథమిక పత్రాలన్నిటిని తయారుచేసి, రిజిస్ట్రారుకు నమోదు కోసం దాఖలు చేస్తారు. ఆ తరవాత వ్యాపార ప్రారంభ ధ్రువపత్రాన్ని పొందటానికి అవసరమయ్యే చర్యలను తీసుకుంటారు.

BRAOU

వ్యవస్థాపకుని సులభమైన మాటల్లో నిర్వచించవచ్చు. వ్యవస్థాపకుడంటే కంపెనీని స్థాపించే వ్యక్తి. అంటే కంపెనీ ఆవిర్భవించడానికి ప్రాథమిక చర్యలు తీసుకొనే వ్యక్తి అన్నమాట. కింద పేర్కొన్నవి కొన్ని కేసుల్లో న్యాయ నిర్ణేతలు తమ నిర్ణయాల్లో ఇచ్చిన నిర్వచనాలు. టై క్రాస్ వి. గ్రాంట్ అనే కేసులో వ్యవస్థాపకుని ఇట్లా నిర్వచించడం జరిగింది. నిర్దిష్టమైన ప్రయోజనం కోసం కంపెనీని స్థాపించే వ్యక్తే వ్యవస్థాపకుడు. ఆ కంపెనీ నిరాటంకంగా సాగిపోవడానికి అవసరమైన చర్యలు తీసుకొని, నిర్దిష్టమైన ప్రయోజనాన్ని సాధించడానికి అతను కృషి చేస్తాడు. "వేవ్‌బ్రిడ్జి ప్రింటింగ్ కంపెనీ వి. గ్రీన్ కేసులో బోలెన్ ఇట్లా అన్నాడు. "వ్యవస్థాపకుడు అనే పదం న్యాయశాస్త్రానికి చెందింది కాదు. వ్యాపారానికి సంబంధించిందే. వాణిజ్య ప్రపంచానికి పరిచయమైన, అనేక రకాల వ్యాపార కార్యకలాపాల సారమంతా ఆ పదంలో సంక్షిప్తమై నిక్షిప్తమై వుంది. ఆ వ్యాపార కార్యకలాపాల వల్లనే ఒక కంపెనీ ఏర్పడుతుంది.

విడి వ్యక్తులే కాకుండా కంపెనీగాని, సంఘంగానీ, వ్యక్తుల సమూహంగానీ, ఆర్థిక సహాయక సంస్థకానీ, ప్రభుత్వం గానీ, ప్రభుత్వ కార్పొరేషన్ గానీ కంపెనీ వ్యవస్థాపకునిగా వ్యవహరించవచ్చు.

కంపెనీల చట్టం వ్యవస్థాపకుని గురించి ఇచ్చిన నిర్వచనం ఏమిటి? పరిచయ పత్రంలో అసత్య ప్రకటన చేసిన వ్యక్తుల సివిల్ బాధ్యత గురించి సెక్షన్ 62 (6) తెలియజేస్తుంది. ఈ సెక్షన్ ఇట్లా చెబుతుంది. " వ్యవస్థాపకుడు అంటే అసత్య ప్రకటనగల పరిచయపత్రాన్ని తయారు చేయడంలో కానీ, అందులో కొంత భాగాన్ని తయారు చేయడంలో కాని బాధ్యత వహించిన వ్యక్తి. అయితే ఇందులో కంపెనీ స్థాపనలో సాధనంగా వృత్తిపరంగా తోడ్పడే వ్యక్తులు చేరరు". ఇది పాక్షికంగా వ్యతిరేకమైన నిర్వచనం. ఈ అంశాన్ని కిందటి పేరాలో ఉదాహరించడమైంది.

ఒక వ్యక్తి వాస్తవంగా వ్యవస్థాపకుడా? కాదా? అనే విషయం అతను కంపెనీ స్థాపనలో చేసిన పనిని బట్టి నిర్ణయించాల్సి ఉంటుంది. (లిడ్నే వి. విగ్‌పూల్).

## వ్యవస్థాపకుని న్యాయాత్మక స్థితి

వ్యవస్థాపకుడు కంపెనీకి ఏజెంటా లేదా ట్రస్టీయా అనే అంశాన్ని మనం పరిశీలిద్దాం తాను స్థాపించే కంపెనీ తరపున ఏ మొత్తాలను స్వీకరించినా అతడు దానికి పూర్తిగా బాధ్యుడవుతాడు. 5 వ పాఠంలో మీరు ఏజెన్సీ గురించి చదివారు. ఏజెంట్ అనే వ్యక్తి మరో వ్యక్తి తరపున వ్యవహరిస్తాడు. ఆ మరో వ్యక్తిని ప్రిన్సిపల్ అంటారు. ట్రస్టీ అనే వ్యక్తి ట్రస్ట్ దస్తావేజు లేదా ట్రస్టీషిప్ న్యాయశాస్త్రం ప్రాతిపదికగా లబ్ధిపొందే బాగోగులు చూస్తాడు.

## వ్యవస్థాపకుని పారితోషికం

ఆచరణలో, కంపెనీ వ్యవస్థాపకులు తాము అందించిన సేవలకు అనేక రూపాల్లో పారితోషికాన్ని తీసుకోవడం జరుగుతూ ఉంటుంది. ఉదాహరణకు వారు తమ ఆస్తులను కంపెనీకి అమ్మవచ్చు. అందుకు బదులుగా వాటాలనుగానీ, నగదును గానీ తీసుకోవచ్చు. తద్వారా లాభాన్ని ఆర్జించవచ్చు. అయితే ఆ లాభాన్ని వెల్లడి చేయాల్సి ఉంటుంది. లేదా కంపెనీలో వాటాలను బయటి వారు హెచ్చు మూల్యానికి కొంటున్నపుడు సమ మూల్యానికి, కొనుగోలు చేయవచ్చునని చెప్పవచ్చు. లేదా కంపెనీ స్థాపనకు గానూ ఒకే మొత్తంగా పారితోషికాన్నివ్యవస్థాపకులకు చెల్లించవచ్చు. పరిచయపత్రం తేదీకి రెండు సంవత్సరాల క్రితం వ్యవస్థాపకులకు ఏదైనా పారితోషికాన్ని చెల్లించి ఉంటే, పరిచయ పత్రంలో ఆ విషయాన్ని వెల్లడిచేయాలి. (సెక్షన్ 56).

## పరిచయ పత్రం గురించి వ్యవస్థాపకుని బాధ్యత

పరిచయపత్రంలో అవసరమైన వివరాలు ఉండాలి. ముఖ్యమైన విషయాలను అందులో విస్మరించరాదు. అసత్యమైన తప్పుడు దోవ పట్టించే ప్రకటనలు అందులో ఉండరాదు. ఈ అంశాలన్నింటినీ చూడాల్సిన బాధ్యత వ్యవస్థాపకుని పై వుంది. ఈ విధి నిర్వహణలో వ్యవస్థాపకుడు విఫలుడైతే (ఎ) పరిచయ పత్రంలో అసత్య వర్ణనలు ఉన్నందుకు వాటాల కేటాయింపును రద్దు చేయవచ్చు. (బి) నష్ట పరిహారాలకు వ్యవస్థాపకుని పై దావా తీసుకు రావచ్చు. (సి) కంపెనీల చట్టం సెక్షన్ 62 (1) C కింద అసత్య వర్ణనకు నష్ట పరిహారానికిగాను వ్యవస్థాపకుని



BRAOU

పై వ్యాజ్యం వేయవచ్చు. (డి) పరిచయ పత్రపు శాసనాత్మక ఆవశ్యకతలు మన్నించక పోవడం వల్ల వాటాదారులు నష్టపోతే ఆ మేరకు వ్యవస్థాపకునిపై దావా వేయవచ్చు. (ఇ) క్రిమినల్ దావా కూడా వ్యవస్థాపకుని పై వేయ వచ్చు. కాబట్టి పరిచయపత్రంలో ముఖ్యమైన విషయాలు లోపించకుండా ఉండేందుకు, తప్పుడు విషయాలు దొర్లకుండా ఉండేదుకు వ్యవస్థాపకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.

---

**అవగాహన ప్రశ్న – 1**

---

I. వ్యవస్థాపకుడెవరు?

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

---

## 16. 3 కంపెనీ నమోదు

---

### 16.3.1 కంపెనీ స్థాపన పద్ధతి :

ఏడుగురుగానీ అంతకంటే ఎక్కువ మందిగానీ (ప్రయివేటు కంపెనీ స్థాపనకు ఇద్దరు గానీ అంతకంటే ఎక్కువమంది గానీ) చట్ట సమ్మతమైన ప్రయోజనాన్ని సాధించే నిమిత్తం కలిసి, సంస్థాపన పత్రం మీద సంతకం చేసి, చట్టంలోని రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ఇతర నిబంధనలను పాటించి, పరిమిత బాధ్యతతో గానీ, అపరిమిత బాధ్యతతో గానీ నమోదైన కంపెనీగా ఏర్పడవచ్చునని సెక్షన్ 12 (1) చెబుతూన్నది.

### 16.3.2 రిజిస్ట్రార్ వద్ద దాఖలు చేయవలసిన పత్రాలు

తగిన ఫీజు తో పాటు వ్యవస్థాపకులు కింద పేర్కొన్న పత్రాలను కంపెనీ నమోదుకోసం దాఖలు చేయాలి.

1. సంస్థాపన పత్రం (సె. 33)

2. నియమావళి (సె. 26)

3. కంపెనీ అధికృత మూలధనం రూ. 50 లక్షలు మించితే కాపిటల్ ఇష్యూస్ కంట్రోలర్ మంజూరు (ఈ ధ్రువ పత్రం కాపిటల్ ఇష్యూ (కంట్రోల్) చట్టం 1947 ప్రకారం కావాలి).

4. కంపెనీల చట్టంప్రకారం అన్ని ఆవశ్యకతలను, నిబంధనలు మన్నించడమైందనే ప్రకటన. ఈ ప్రకటన పై హైకోర్టు లేదా సుప్రీంకోర్టు లాయరుగాని, ఛార్టర్డు అకౌంటెంటు కాని, కంపెనీ డైరెక్టరుగా, లేదామేనేజరుగా లేదా సెక్రటరీగా నియమావళిలో పేర్కొన్న వ్యక్తి గాని సంతకం చేయవచ్చు. (సె. 33 (27).

5. వాటా మూలధనం గల పబ్లిక్ కంపెనీ విషయంలో డైరెక్టర్లుగా వ్యవహరించడానికి వారి లిఖితపూర్వకమైన సమ్మతి వాటాలు తీసుకొని, ఆ సొమ్మును చెల్లిస్తామనే లిఖిత పూర్వకమైన ప్రమాణం సె. 266(1).

నమోదు జరిగిన 30 రోజులలోపల కింద పేర్కొన్న పత్రాలను రిజిస్ట్రార్ వద్ద దాఖలు చేయాలి. (అయితే నమోదు సందర్భంలోనే వీటి పైన పేర్కొన్న అయిదు పత్రాలతో పాటు డెలివరీ చేయడం జరుగుతుంది)

1. కంపెనీ రిజిస్టర్డు ఆఫీసు చిరునామా (సె. 146).



B R A O U

2. డైరెక్టర్ల వివరాలు – పూర్తి పేరు, తండ్రి/భర్త పేరు, ఇంటి చిరునామా, జాతీయత, వృత్తి మొదలైనవి సె. 303 (2).

పైన ఉదాహరించిన పత్రాలను అందజేసినపుడు,తగిన ఫీజు చెల్లించినప్పుడు, ప్రతిదీ క్రమం ప్రకారమే ఉందనీ రిజిస్ట్రార్ సంతృప్తి పడినప్పుడు అతను కంపెనీల రిజిస్టర్‌లో కంపెనీ పేరును వ్రాస్తాడు. దాఖలు చేసిన పత్రాలను ఫైలులో ఉంచుతాడు. అప్పుడు కంపెనీ ఆవిర్భవిస్తుంది. అప్పుడు రిజిస్ట్రార్ తన ముద్రతో కంపెనీ నమోదు పత్రాన్ని జారీ చేస్తాడు. అది సాంకేతికంగా కంపెనీ జననధ్రువ పత్రంతో సమానం.

ఆ ధ్రువీకరణపత్రం ఇట్లా ఉంటుంది. "రామ్ షిప్పింగ్ కంపెనీ అనేది ఈ రోజున కంపెనీల చట్టం 1956 కింద నమోదైంది. అది పరిమిత కంపెనీ" పరిమిత కంపెనీ విషయంలో ఆ కంపెనీ పరిమితమైందనీ ధ్రువీకరణపత్రం స్పష్టపరుస్తుంది.

## 16.3.3 రిజిస్ట్రేషన్ ప్రభావం.

ధ్రువీకరణ పత్రంలో ఉదాహరించిన నమోదు తేదీనుంచి సంస్థాపన పత్రంలో సంతకం చేసిన చందాదారులూ ఆ తర్వాత సభ్యులుగా చేరిన వ్యక్తులందరూ నమోదైన కంపెనీలకున్న విధులను నిర్వహించడానికి అధికారం ఉండి, సంస్థాపన పత్రంలో ఉన్న పేరుతో పారంపర్యాధికారం, అధికార ముద్ర కలిగిన కంపెనీగా ఏర్పడినారన్నమాట. సభ్యుల రుణబాధ్యత సంస్థాపన పత్రంలో పేర్కొన్న విధంగానే ఉంటుంది. (సె. 34).

నమోదు అయిన తర్వాత ప్రయివేటు కంపెనీ వెంటనే వ్యాపారాన్ని ప్రారంభించవచ్చు. అయితే పబ్లిక్ కంపెనీ మాత్రం వ్యాపారాన్ని ప్రారంభించడానికి మరో ధ్రువపత్రాన్ని పొందాల్సి ఉంటుంది.

**నమోదు పత్రం నిశ్చయిత**

నమోదు పత్రాన్ని ఒకసారి జారీ చేశారంటే రిజిస్ట్రేషన్‌కు సంబంధించి కంపెనీల చట్టం ఆపేక్షితాలన్నీ పూర్తి అయినట్లేనని భావించవచ్చు. రిజిస్ట్రేషన్‌కు ముందున్న వ్యవహారాల క్రమత్వాన్ని ప్రశ్నించడానికి వీల్లేదు. దీనిని పీల్ (Peel) కేసులో మాత్రం అంటారు.

---

## అవగాహన ప్రశ్న – 2

1. i. కంపెనీ నమోదుకు రిజిస్ట్రార్ వద్ద దాఖలు చేయవలసిన పత్రాలేమిటి?

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

## 16.4 వ్యాపార ప్రారంభం

ప్రయివేటు కంపెనీ, వాటా మూలధనం లేని పబ్లిక్ కంపెనీ – రెండిటినీ నమోదు అయిన వెంటనే ప్రారంభించవచ్చు. అయితే వాటా మూలధనమున్న పబ్లిక్ కంపెనీ మాత్రం వ్యాపారాన్ని ప్రారంభించడానికి మరో సర్టిఫికెట్టును తెచ్చుకోవాలి. కంపెనీల చట్టం సెక్షన్ 149 కింద రిజిస్ట్రార్ వ్యాపార ధ్రువపత్రాన్ని జారీ చేస్తాడు.

B R A O U

పరిచయ పత్రాన్ని జారీ చేసిన పబ్లిక్ కంపెనీ విషయాన్ని సెక్షన్ 149 (1) పరిశీలిస్తుంది. ఈ కేసులో కింద పేర్కొన్న పరిస్థితులు సక్రమంగా ఉన్నాయని రిజిస్ట్రార్ సంతృప్తి పడితే, ఆ ధ్రువపత్రాన్ని ఆయన జారీ చేస్తాడు.

ఎ. కనీసపు చందా మొత్తం మేరకు వాటాలు కేటాయించబడి ఉండాలి.

బి. ప్రతి డైరక్టరూ తాను తీసుకొన్న వాటాలకు దరఖాస్తు, కేటాయింపు సొమ్మును చెల్లించి ఉండి ఉండాలి.

సి. స్టాక్ ఎక్స్చేంజ్‌లో, వ్యవహరించడానికి అనుమతి దొరకని కారణం వల్లగానీ, అనుమతి కోసం దరఖాస్తు పెట్టకపోవడం వల్లగానీ దరఖాస్తు దార్లకు సొమ్ము చెల్లించాల్సి ఉండరాదు.

డి. పైన పేర్కొన్న షరతులను మన్నించడం జరిగిందని డైరెక్టరుగాని, సెక్రటరీ గానీ సంతకం చేసిన చట్ట పూర్వకమైన ప్రకటన జరిగిఉండాలి.

పరిచయ పత్రాన్ని జారీ చేయని పబ్లిక్ కంపెనీ వ్యాపార ప్రారంభ ధ్రువపత్రాన్ని పొందడానికి సెక్షన్ 149 (2) కింద షరతులను నిర్దేశిస్తుంది.

ఎ. ప్రత్యామ్నాయ పరిచయ పత్రాన్ని రిజిస్ట్రార్ వద్ద దాఖలు చేయడం జరిగింది

బి. ప్రతి డైరక్టరూ తాను తీసుకొన్న వాటాలపై సొమ్ము చెల్లించడమైంది.

సి. పై షరతులన్నీ మన్నించడం జరిగిందనే చట్టబద్ధమైన ప్రకటనను డైరక్టరుగానీ, సెక్రటరీగానీ సంతకం చేసి, రిజిస్ట్రార్ దగ్గర దాఖలు చేయడం.

సెక్షన్ 149 కి 2B అనే సబ్‌సెక్షన్‌ను 1965లో చేర్చడం జరిగింది. వాటా మూలధనంగల పబ్లిక్ కంపెనీని 1965 తర్వాత ప్రారంభించాలంటే అదనపు షరతుల్ని ఈ సబ్ సెక్షన్ విధిస్తుంది. ఈ అంశం సంస్థాపన పత్రంలో ముఖ్యమైన, అనుబంధ ధ్యేయాలతో పాటు 'కంపెనీ ఇతర ధ్యేయాలు' అనే దానికి వర్తిస్తాయి. ఈ విషయంలో సెక్షన్ 149 సబ్‌సెక్షన్ 2 బి ప్రకారం కంపెనీ వాటాదారులు ఇతర ధ్యేయాలతో కంపెనీని ప్రారంభించడానికి వాటిని ఆమోదిస్తే ప్రత్యేక తీర్మానాన్ని చేయవలసి ఉంటుంది. తీర్మానాన్ని చేయడానికి మూడొంతుల మెజారిటీ లభించకపోతే, కేవలం సాధారణ మెజారిటీయే లభిస్తే, సాధారణ తీర్మానంతో పాటు కేంద్రప్రభుత్వపు అనుమతిని పొందాల్సి ఉంటుంది. పైన పేర్కొన్న షరతులను పూర్తి చేయడమైందని డైరెక్టరుగానీ, సెక్రటరీ గానీ, ఒక ప్రకటనను రిజిస్ట్రార్ వద్ద దాఖలు చేయాల్సి ఉంటుంది. కొత్త కార్యకలాపాలను వాటాదార్ల ఆమోదంతోనే జరుగుతాయనే విషయాన్ని స్పష్ట పరచడానికి ఈ కొత్త అంశాల్ని ప్రవేశపెట్టడమైంది.

వ్యాపార ప్రారంభ ధ్రువపత్రాన్ని పొందినతర్వాతనే కంపెనీ తన అప్పు తెచ్చుకొనే అధికారాల్ని వినియోగించుకోవాల్సి ఉంటుంది.

వాటా మూలధనం గల పబ్లిక్ కంపెనీ ఈ సర్టిఫికేట్‌ను పొందకుండా వ్యాపారాన్ని ప్రారంభించినా,డబ్బును అప్పుగా తెచ్చుకున్నా – అట్లా చేసినందుకు బాధ్యులైన ప్రతివ్యక్తి సెక్షన్ 149 ని అతిక్రమించిన కాలానికి రోజుకి రూ. 500 చొప్పున జరిమానాను చెల్లించాల్సి ఉంటుంది.

నమోదు అయిన తర్వాత ఒక సంవత్సరంలో కంపెనీ వ్యాపారాన్ని ప్రారంభించకపోతే, దానిని పరిసమాప్తి చెందాల్సిందిగా కోర్టు ఉత్తర్వు జారీ చేయవచ్చు. సె. 433 (సి). అంతేకాకుండా సె. 560 ప్రకారం దానిని కాలదోషం పట్టిన కంపెనీగా కంపెనీల రిజిష్టర్ నుంచి ఆ కంపెనీ పేరును తొలగించవచ్చు.

వ్యాపార ప్రారంభానికి సంబంధించిన పైన పేర్కొన్న నిబంధనలను, శాసనాత్మక సమావేశాన్ని ఏర్పాటుచేయడం మొదలైనవి కొంతమంది కంపెనీ వ్యవస్థాపకులకు ఇబ్బందికరంగా ఉండవచ్చు. అందుచేత వారు మొదటగా ప్రయివేటు కంపెనీగా స్థాపించి, ఆ తర్వాత పబ్లిక్ కంపెనీగా మార్చడం జరుగుతూ ఉంటుంది.

BRAOU

కనీసపు చందా, శాసనాత్మక సమావేశాలకు సంబంధించిన వివరాలు క్రమంగా ముందు యూనిట్ లలో చదవగలరు.

---

## అవగాహన ప్రశ్న – 3

---

పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ నమోదు పత్రాన్ని పొందినవెంటనే వ్యాపారాన్ని ప్రారంభించవచ్చునా? లేకపోతే ఏమి చేయాల్సి ఉంటుంది?

.....................................................................................................................................................

.....................................................................................................................................................

.....................................................................................................................................................

.....................................................................................................................................................

---

## 16.5 నమోదుకు ముందు కాంట్రాక్టులు

కంపెనీ నమోదుకు ముందు వ్యవస్థాపకులు ప్రవేశించే కాంట్రాక్టులను ప్రాథమిక లేదానమోదుకు ముందు కాంట్రాక్టులు అంటారు. ఉదాహరణకు ఇవికొన్ని ఆస్తుల లేదా కంపెనీ హక్కుల కొనుగోలుకు సంబంధించి ఉండవచ్చు. ఇక్కడ ముఖ్య విషయమేమిటంటే కంపెనీ అనేది ఇంకా ఆవిర్భవించలేదు. కంపెనీ తరఫున వ్యవస్థాపకులు ఈ కాంట్రాక్టుల్లో ప్రవేశిస్తారు. ప్రిన్సిపల్‌గా కంపెనీ ఉనికిలో లేదు. కాబట్టి వ్యవస్థాపకులు దాని ఏజెంట్లు కారు. అందువల్ల ఈ కాంట్రాక్టులు కంపెనీని బంధిస్తాయా? కంపెనీ ఏర్పడిన తర్వాత ఈ ప్రాథమిక కాంట్రాక్టులను కంపెనీ అమలుజరుపగలదా? ఈ కాంట్రాక్టులు కంపెనీని బంధించకపోతే, వ్యవస్థాపకులు వ్యక్తిగతంగా బాధ్యులవుతారా? ఈ కాంట్రాక్టులు తర్వాత కంపెనీ ధ్రువపరచవచ్చునా? న్యాయ నిర్ణయాల ప్రాతిపదికగా మనం ఈ ప్రశ్నలను పరిశీలిద్దాం.

న్యూబారన్ వి. వెన్‌సోలిడ్ (గ్రేట్‌బ్రిటన్) లిమిటెడ్ అనే కేసులో న్యూబారన్ అనే డైరెక్టరూ నమోదుకు ముందు కంపెనీ తయారు చేసే సరుకుల అమ్మకానికి ఒక కాంట్రాక్టుపై ఇట్లా సంతకం చేశాడు.

లియో పోల్డ్ న్యూ బారన్ కం. లిమిటెడ్,

లియోపోల్డ్ న్యూబారన్ (సం).

కాంట్రాక్టు ఏమీలేనట్లుగా కోర్టు తీర్పు ఇచ్చింది. కెల్నర్ వి. బాక్స్‌డర్ అనే కేసులో A, B, C అనేవారు డైరెక్టర్లు. అయితే కంపెనీ ఇంకా నమోదు కాలేదు. వారు కొన్ని వస్తువులు కెల్నర్ దగ్గర్నుంచి కొనుగోలు చేయడానికి ఒక కాంట్రాక్టుపై సంతకాలు చేశారు. తర్వాత కంపెనీ నమోదు అయింది. అయితే కెల్నర్‌కు సొమ్ము చెల్లించే ముందు అది దివాలా తీసింది. A, B, C అనే వారు కెల్నర్‌కు వ్యక్తిగతంగా బాధ్యులనీ ప్రాథమిక కాంట్రాక్టును కంపెనీ తర్వాత ధ్రువీకరించినప్పటికీ, వారు తమ బాధ్యతల నుంచి విముక్తి పొందరనే కోర్టు తీర్పు నిచ్చింది.

పై కేసుల ద్వారా మనం కింది విషయాలను అవగాహన చేసుకోవచ్చు. (1) వ్యస్థాపకులు సంతకాలు చేసిన నమోదుకు ముందు కాంట్రాక్టులను కంపెనీ బాధ్యత వహించదు. దీనికి కారణమేమిటంటే కాంట్రాక్టు మీద సంతకం చేసే నాటికి కంపెనీ ఆవిర్భవించలేదు. కాబట్టి కాంట్రాక్టు చెల్లనేరదు. (2) ప్రాథమిక కాంట్రాక్టును కంపెనీ ధ్రువీకరించలేదు. ఎందుకంటే అంతకు ముందు ఉన్నది కాంట్రాక్టు కాదు కాబట్టి. అయితే కొత్తగా ఆ పార్టీతో కంపెనీ కాంట్రాక్టులో ప్రవేశించవచ్చు. (3) ఈ కాంట్రాక్టుల మీద వ్యవస్థాపకులు వ్యక్తి గతంగా బాధ్యులు. అందువలన కోర్టు తీర్పు ననుసరించి న్యాయాత్మక స్థితి వ్యవస్థాపకులను కొన్ని ఇబ్బందులకు గురి చేస్తుంది.

BRAOU

ఈ ఇబ్బందులను అధిగమించడానికి ఈ కాంట్రాక్టుల పరంగా వ్యవస్థాపకులు కింద పేర్కొన్న పద్ధతుల్లో దేనినైనా అనుసరించవచ్చు.

1. వ్యవస్థాపకులు కాంట్రాక్టుల మీద సంతకం చేయవచ్చు. అయితే అందులో కంపెనీ నమోదు అయిన తర్వాత కొత్తగా కాంట్రాక్టులో ప్రవేశించడం జరుగుతుందనే షరతును విధించవచ్చు. అప్పుడు వారి వ్యక్తిగత బాధ్యత ఉండదు. నిర్ణీత కాలంలో కంపెనీ కొత్తగా కాంట్రాక్టులో ప్రవేశించకపోతే ఆ పార్టీల్లో ఎవరైనా కాంట్రాక్టును రద్దు చేసుకోవచ్చు.

2. లేదా వ్యవస్థాపకులు ఒక ముసాయిదా అగ్రిమెంట్‌ను వ్రాసి, సంస్థాపన పత్రంలో గాని, నియమావళిలో గాని ఆ ముసాయిదా ఒప్పందాన్ని పేర్కొంటూ క్లాజును చేర్చవచ్చు. ఆ క్లాజు ఆధారంగా నమోదైన తర్వాత ఆ కాంట్రాక్టును కంపెనీ అమలు పరచవచ్చు.

**స్పెసిఫిక్ రిలీఫ్ చట్టంలోని అంశాలు**

మనదేశంలో ఈ ఇబ్బందిని కంపెనీల చట్టం తొలగించకపోయినప్పటికీ, స్పెసిఫిక్ రిలీఫ్ చట్టం 1963లోని 15, 19 సెక్షన్లు ఈ సమస్యకు పరిష్కారాన్ని సూచిస్తున్నాయి. సెక్షన్ 15 ప్రకారం కంపెనీ నమోదుకు ముందు ఒక కాంట్రాక్టులో ప్రవేశిస్తే నమోదు షరతుల ప్రకారం ఆ కాంట్రాక్టు ఆవశ్యకత ఉంటే, ఆ కాంట్రాక్టును కంపెనీ అమలు చేయవచ్చు. సెక్షన్ 19 ప్రకారం కంపెనీ నమోదుకు ముందు వ్యవస్థాపకులు కాంట్రాక్టులో ప్రవేశిస్తే, నమోదులో ఆ కాంట్రాక్టు షరతులు చేరి ఉంటే, ఆ కాంట్రాక్టు అమలుకు చర్యలు తీసుకోవచ్చు.

**నమోదు తర్వాత ప్రారంభానికి ముందు చేసుకున్న కాంట్రాక్టులు**

సెక్షన 149 (4) కింద నమోదు అయిన తర్వాత, వ్యాపారం ప్రారంభానికి ముందు కంపెనీ చేసుకొన్న కాంట్రాక్టు తాత్కాలిక మైంది. కంపెనీ తన వ్యాపారాన్ని ప్రారంభించే వరకు ఆ ఆ కాంట్రాక్టు కంపెనీని బద్ధునిగా చేయదు. కంపెనీ తన వ్యాపారాన్ని ప్రారంభించలేకపోతే కాంట్రాక్టు చెల్లనిది అవుతుంది.

## 16.6 సారాంశం

వ్యవస్థాపకుడు అంటే కంపెనీ స్థాపనకు అవసరమయ్యే ప్రాథమిక మైన అనుబంధమైన ఏర్పాట్లను చేసే వ్యక్తి. అతడే వ్యాపారావకాశాలను శోధించి కంపెనీ స్థాపనకు అవసరమయ్యే సంస్థాపన పత్రం, నియమావళిని తయారుచేసి, రిజిస్ట్రేషన్ చేయిస్తాడు. అంతేకాక డైరక్టర్లను నియమించి ప్రాథమిక ఒప్పందాలను కుదుర్చుకొని, పరిచయపత్రాన్ని జారీ చేయడానికి అవసరమయ్యే ఏర్పాట్లన్నీ చేస్తాడు.

BRAOU

## 16.7 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1\. I వ్యవస్థాపకుడు అంటే కంపెనీ స్థాపనకు మూలస్తంభం వంటివాడు. అతడు కంపెనీ నమోదుకోసం దరఖాస్తుతో పాటు సంస్థాపన పత్రం నియమావళి పరిచయపత్రాలను తయారుచేసి నిర్ణీతమైన రుసుంతో కంపెనీల రిజిస్ట్రార్‌కి దాఖలు చేస్తాడు.

2\. I వ్యవస్థాపకులు కంపెనీ నమోదు కోసం ఈ కింది పత్రాలను నిర్ణీతమైన రుసుంతో కంపెనీల రిజిస్ట్రార్‌కి దాఖలు చేయాలి.

a) సంస్థాపన పత్రం

b) నియమావళి

c) కంట్రోలర్ ఆఫ్ క్యాపిటల్ ఇష్యూస్ నుంచి అనుమతి. ఒకవేళ అధీకృత మూలధనం 50 లక్షలు దాటితే

d) డైరక్టర్ల నుంచి లిఖిత పూర్వకమైన సమ్మతి, డైరక్టర్లు గా వ్యవహరించడానికి, అర్హత వాటాలు తీసుకోడానికి

e) కంపెనీల చట్టం ప్రకారం అన్ని ఆవశ్యకతలను నిబంధనలను మన్నించడమైందనే ప్రకటన. ఈ ప్రకటన మీద హైకోర్టు లేదా సుప్రీంకోర్టు లాయరు కాని, చార్టర్డ్ అకౌంటెంట్ కాని కంపెనీ డైరక్టరుకాని, మేనేజరుగాని, సెక్రటరీ కాని, నియమావళిలో పేర్కొన్న వ్యక్తికాని సంతకం చేసిఉండాలి.

3. I ఏ పబ్లిక్ కంపెనీ కూడా వ్యాపార ప్రారంభ ధ్రువపత్రంలానిదే వ్యాపారాన్ని మొదలు పెట్టరాదు. అందుకోసం కంపెనీల రిజిస్ట్రార్ ఈ కింది షరతులుపూర్తి చేసినట్లు సంతృప్తి చెందితే వ్యాపార ప్రారంభ ధ్రువపత్రాన్ని జారీ చేస్తాడు.

1) మూలధన సేకరణ కోసం పరిచయపత్రాన్ని జారీచేసి, దరఖాస్తులను పిలిచి, వాటాలకేటాయింపు చేసినట్లు.

2) కనీసం చందా వసూలైనట్లు.

3) డైరెక్టర్లందరు తాము తీసుకొన్న వాటాలపై దరఖాస్తు సొమ్మును, కేటాయింపు సొమ్మును పూర్తిగా చెల్లించినట్లు.

4) పై షరతులన్నీ పూర్తిచేసినట్లు ఒక డైరక్టరు సంతకం చేసిన శాసనాత్మక ప్రకటనను రిజిస్ట్రార్ వద్ద దాఖలు చేసినట్లు.

## 16.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**A. ఈ కిందివాటికి 15 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.**

1. కంపెనీ నమోదుకు ముందు రిజిస్ట్రార్‌వద్ద దాఖలు చేయవలసిన పత్రాలేమిటి?

2. కంపెనీ రిజిస్ట్రేషన్ ప్రభావం ఎట్లా ఉంటుంది?

3. వ్యవస్థాపకుని పారితోషికం ఎట్లా చెల్లించవచ్చు?

**B. ఈ కింది వాటికి 30 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.**

4. వ్యవస్థాపకుడెవరు? అతని విధులేవి? అతని న్యాయాత్మక స్థితిని వివరించండి.

5. పబ్లిక్ కంపెనీ స్థాపనలో ఉన్న వివిధ దశలను గురించి వ్రాయండి.

6. కంపెనీ నమోదుకు ముందు ఏర్పరుచుకున్న ఒప్పందాలకు కట్టుబడి ఉండాలా? తర్వాత కంపెనీ వాటిని ఒప్పుకోవచ్చునా?

BRAOU

## 16.9 సిఫారుసు చేసిన పుస్తకాలు

తాళ్ళూరు నాగేశ్వరరావు అండ్ మాదాల కృష్ణారావు : కంపెనీ న్యాయశాస్త్రం, తెలుగు అకాడమి హైదరాబాద్.

Kapoor, N.D. : Elements of Company Law Chapters 4 & 7

Shukla and Gullshan : Principles of Company Law Chapters 4 & 5

## 16.10 పదకోశం

క్లాజు : అగ్రిమెంట్ లేదా ఛార్టర్‌లోని పేరా

కాపిటల్ ఇష్యూస్ కంట్రోలర్ : పెద్ద పెద్ద కంపెనీలు వాటా మూలధనాన్ని జారీ చేయడానికి లైసెన్సును జారీ చేసే కేంద్ర ప్రభుత్వపు అధికారి.

విశ్వాసాశ్రిత సంబంధం : ట్రస్ట్, ట్రస్టీ షిప్ ప్రాతిపదికగా ఏర్పడిన సంబంధం.

సమిష్టి హిందూ కుటుంబం వ్యాపారం : హిందూ కుటుంబం నడిపే వ్యాపారం, కుటుంబ యజమానిని 'కర్త' అంటారు. అతను వ్యాపారాన్ని నిర్వహిస్తాడు. ఇది హిందూ న్యాయశాస్త్రం పైన ఆధారపడివుంది.

కనీసపు చందా : ప్రజలు చందాగా వేయాల్సిన కనీసపు మొత్తమని కంపెనీ నియమావళి పేర్కొన్న మొత్తం.

తప్పుడు ప్రకటన : నిజం కాని తప్పుగా చేసిన ప్రకటన.

ప్రాథమిక లేదానమోదుకు ముందు కాంట్రాక్టు : కంపెనీ నమోదుకు ముందు వ్యవస్థాపకుడు ప్రవేశించిన కాంట్రాక్టు.

వ్యవస్థాపకుడు : కంపెనీనిఏర్పరచడానికి ప్రాథమిక చర్యలు తీసుకొనే వ్యక్తి.

పరిచయపత్రం : కంపెనీల వాటాలకు, డిబెంచర్లకు చందాలు ఇవ్వమని ప్రజల్ని ఆహ్వానించే పత్రం.

ధ్రువీకరణ : అగ్రిమెంట్‌ను ధ్రువీకరించడం.
(ఏజెంటు ముందుగా సంతకం చేస్తే దానిని
(ధ్రువీకరించడం లాంటిది)

రద్దు : రద్దు చేయడం.

పీల్‌కేసులో సూత్రం : నమోదు పత్రాన్ని ఒకసారి జారీ చేస్తే, రిజిస్ట్రేషన్ నిర్ణాయక సాక్ష్యమవుతుంది. దానిని ప్రశ్నించడానికి వీలులేదు.

రహస్య లాభం : ప్రిన్సిపల్‌కు వెల్లడి చేయకుండా ఏజెంట్ ఆర్జించిన లాభం.

స్పెసిఫిక్‌పెర్ ఫార్మన్స్ : అంగీకరించిన ఫలానా అంశాన్ని ఇతర పార్టీల చేత అమలు చేయించడం.

సిండికేట్ : ఒక పనిని చేయడానికి కూటమిగాఏర్పడిన వ్యక్తుల సమూహం.

BRAOU

# భాగం - 17 : సంస్థాపన పత్రం

## విషయక్రమం


17.0 ఉద్దేశాలు

17.1 పరిచయం

17.2 సంస్థాపన పత్రం స్వరూపం, అంశాలు

- 17.2.1 నామధేయపు క్లాజు
- 17.2.2 కంపెనీ స్థానపు క్లాజు
- 17.2.3 ధ్యేయాల క్లాజు
- 17.2.4 పరిమిత రుణబాధ్యత క్లాజు
- 17.2.5 మూలధనం క్లాజు
- 17.2.6 వ్యవస్థాపన క్లాజు

17.3 సంస్థాపన పత్రాన్ని మార్చడం.

17.4 అధికారాతీత సిద్ధాంతం.

17.5 సారాంశం

17.6 అవగాహన ప్రశ్నలకు మాదిరిజవాబులు.

17.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

17.8 సిఫార్సు చేసిన పుస్తకాలు

17.9 పదకోశం.


## 17.0 ఉద్దేశాలు

ఈ భాగంలో సంస్థాపన పత్రం ప్రయోజనాలు, అంశాలు, మార్పు మొదలైన విషయాలను పొందుపరిచినాం.

ఈ భాగం పూర్తిగా చదివిన తర్వాత మీరు :

- సంస్థాపన పత్రం ప్రాముఖ్యాన్ని గుర్తించగలుగుతారు.
- సంస్థాపన పత్రం ప్రయోజనాన్ని వివరించగలుగుతారు.
- సంస్థాపన పత్రంలోని అంశాలను తెలుసుకోగలుగుతారు.
- సంస్థాపన పత్రాన్ని మార్పు పద్ధతిని గురించి వివరించగలుగుతారు.

## 17.1 పరిచయం

సంస్థాపన పత్రం కంపెనీ ముఖ్యమైన ప్రాథమిక పత్రం ఇది కంపెనీ అధికారాలను, బయటి ప్రపంచంతో కంపెనీకి గల సంబంధాలను నిర్వచిస్తుంది. అంతేగాక వాటాదారులకు, రుణదాతలకు, కంపెనీ తో వ్యవహరించే ఎవరికైనా సరే కంపెనీ అనుమతించబడిన వ్యాపార వ్యవహారాల విస్తరణను గురించి తెలియ పరుస్తుంది.

BRAOU

## 17.2 సంస్థాపన పత్రం నమూనా మరియు ముఖ్యాంశాలు

కంపెనీ స్థాపనలో మొదటగా తీసుకోవాల్సిన చర్యల్లో సంస్థాపన పత్రాన్ని తయారు చేయడం ఒకటి. సంస్థాపన పత్రం అనేది కంపెనీకి ప్రాథమికమైన పత్రం. కంపెనీ స్వరూపం, వ్యవహారాచరణకు సంబంధించిన ప్రతి అంశం సంస్థాపన పత్రంపై ఆధారపడి ఉంది. అందుచేతనే సంస్థాపన పత్రాన్ని కంపెనీ రాజ్యాంగం అనీ, ప్రాతిపదిక పత్రమనీ అంటారు.

కంపెనీల చట్టం యొక్క షెడ్యూలు 1లో ఇచ్చిన ఫారాలలో ఏదో ఒక దానిని అనుసరించి సంస్థాపన పత్రం ఉండాలి. అంటే టేబుల్ బి .సి.డి. ఇ లలో ఉన్నట్లుగా ఉండాలి. (టేబుల్ సి అనేది వాటా మూలధనం లేని పూచీ పరిమిత కంపెనీకి వర్తిస్తుంది : టేబుల్ డి అనేది వాటామూల ధనమున్న పూచీ పరిమిత కంపెనీకి వర్తిస్తుంది. టేబుల్ ఇ అనేది అపరిమిత కంపెనీకి వర్తిస్తుంది).

సంస్థాపన పత్రాన్ని ముద్రించాలి. పేరాలుగా విభజించాలి. వరుసగా సంఖ్యలు వేయాలి. ఏడుగురు దానిపై సంతకాలు చేయాలి. (చందాదార్లు). ప్రయివేటు కంపెనీకి అయితే ఇద్దరు చందాదార్లు సంతకం చేస్తే చాలు). వారు ఒక సాక్షి సమక్షంలో సంతకాలు చేయాలి. ఆ సంతకాన్ని ఆ సాక్షి ధ్రువీకరిస్తాడు. వివిధ సంతకాలకు వివిధ సాక్షులు ఉండవచ్చు. ప్రతి చందాదారు కనీసం కంపెనీలో ఒక్క వాటా అయినా తీసుకోవాలి. ప్రతి వ్యక్తి తీసుకొన్న వాటాల సంఖ్యను అతని పేరుకు ఎదురుగా వ్రాయాలి. చందాదార్లు వాళ్ల చిరునామాలను, వృత్తులను కూడా పేర్కొవాలి. సంస్థాపన పత్రం మీద సంతకం చేసే వ్యక్తికి కాంట్రాక్టులో ప్రవేశించే సామర్థ్యం ఉండాలి. భాగస్వామ్య సంస్థ మైనరు చందాదారుగా వ్యవహరించలేదు.

**అంశాలు :** కంపెనీ సంస్థాపన పత్రంలో కంపెనీ పేరు, రిజిస్టరు ఆఫీసు ఉన్న రాష్ట్రం పేరు, కంపెనీ ధ్యేయాలు, సభ్యుల ఋణబాధ్యత స్వభావం, కంపెనీ వాటామూలధనం చందాదార్ల సంతకం, పేరు, చిరునామా, వృత్తులు వారి సంతకాల సాక్షులు, ప్రతి చందాదారు తీసుకొన్న వాటాల సంఖ్య ఉంటాయి (పె. 13).

పై అంశాలు వివిధ పేరాల్లో ఉంటాయి. వాటికి క్రమ సంఖ్య వేస్తారు. వాటిని నామధేయపు క్లాజు, కంపెనీ స్థానపు క్లాజు, ధ్యేయాల క్లాజు, పరిమిత ఋణబాధ్యత క్లాజు,మూలధనపు క్లాజు, చందాక్లాజు అని పిలుస్తారు. వీటిని గురించి చదివేటప్పుడు నమూనా సంస్థాపన పత్రంలో పేర్కొన్న ప్రతి క్లాజును చూడండి.

### 17.2.1 నామధేయపు క్లాజు

సంస్థాపన పత్రంలోని మొదటి పేరా కంపెనీ పేరును తెలియజేస్తుంది. పబ్లిక్ కంపెనీ అయితే పేరు చివర లిమిటెడ్ అనే పదం ఉంటుంది. ప్రయివేట్ కంపెనీ అయితే పేరు చివర 'ప్రయివేటు లిమిటెడ్' అనే మాటలు ఉంటాయి. (పె. 13) Limited అనే పదానికి సంక్షిప్త రూపమైన Ltd అనే దానిని కూడా ఉపయోగించవచ్చు. (ఎస్. స్టేసి. వి. వాలిస్) లాభార్జన కోసం ఏర్పడని సంఘానికి 'లిమిటెడ్' అనే పదాన్ని పేరు చివర ఉపయోగించనక్కర్లేదు. అంటే వాణిజ్యం, లలిత 'కళలు' శాస్త్రీయ విజ్ఞానం, మతం ధర్మం వంటి ధ్యేయాలను పెంపొందించడానికి కంపెనీ స్థాపన జరిగితే, డివిడెండ్లను చెల్లించడం నిషేధిస్తే పై ధ్యేయాలకు మాత్రమే ఆదాయాన్ని ఉపయోగిస్తే, ఆ కంపెనీ చివర 'లిమిటెడ్' అనే పదం ఉండనక్కర్లేదు. పేరు చివర 'లిమిటెడ్' అనే పదాన్ని తొలగించడానికి కేంద్రప్రభుత్వానికి దరఖాస్తు పెట్టి అనుమతి పొందాల్సి ఉంటుంది.

కంపెనీ చివర 'లిమిటెడ్' అనే పదాన్ని ఉపయోగించడంవల్ల తమ అప్పుల చెల్లింపుకు సభ్యుల వ్యక్తిగత ఆస్తులు అందుబాటులో ఉండవని సంభావ్య ఋణదాతలకు తెలియగలదు. కంపెనీ వాటాలు కొనడం వల్ల తమ వ్యక్తిగత ఆస్తులకు ముప్పు ఏమీ లేదని పెట్టుబడి పెట్టే వారికి తెలియగలదు. 'ప్రయివేటు' అనే మాట అది పబ్లిక్ కంపెనీ కాదనీ, పబ్లిక్ కంపెనీకి లభ్యంకాని ఎన్నో ప్రత్యేకమైన హక్కులు దానికి ఉన్నాయనీ ప్రతివారికి తెలియజేస్తుంది.

B R A O U

కంపెనీ పేరు కేంద్ర ప్రభుత్వానికి అవాంఛనీయమైనదిగాఉండరాదు. (సె. 20) అంతకు ముందే రిజిష్టరయిన కంపెనీ పేరును పోలిగానీ, దగ్గరగా గానీ ఉండి ఉండరాదు. (సె. 22) న్యాయశాస్త్రం నిషేధించిన పేరును కూడా కంపెనీకి పెట్టరాదు. ఉదాహరణకు రాజాలెదర్స్ లిమిటెడ్ అనే కంపెనీ ఇదివరకేనమోదై ఉంటే రాజా లెదర్స్ లిమిటెడ్ అనే పేరుతో మరో కంపెనీని స్థాపించరాదు. ఎందుకంటే రెండింటి పేర్లూ ఒక్కటే.

ప్రతి రిజిష్టరు కంపెనీ తన ముద్ర మీద పేరును నగిషీ చెక్కి ఉంచాలి. కంపెనీ పేరును, రిజిష్టర్డు ఆఫీసు చిరునామాను వ్యాపారం చేసే ప్రతి ప్రదేశంలోనూ బయట పెయింట్ చేసి ఉంచాలి. కంపెనీ పేరును, రిజిష్టరు ఆఫీసు చిరునామాను బిల్లు పత్రాల మీద, ఉత్తరాల మీద, నోటీసు మీద అధికారిక ప్రచురణలమీద నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ల మీద, ఇన్వాయిస్‌ల మీద, రసీదుల మీద ఉదాహరించాలి. సె. 147 (1).

## 17.2.2 కంపెనీ స్థానపు క్లాజు

సంస్థాపన పత్రం రెండో క్లాజుకంపెనీ రిజిష్టర్డు ఆఫీసు ఏరాష్ట్రంలో ఉందో తెలియజేసే క్లాజు కంపెనీ రిజిష్టర్డు ఆఫీసుగల, ప్రదేశం దాని నివాస స్థానాన్ని నిర్ణయిస్తుంది. నమోదు అయిన 30 రోజుల లోపల కంపనీ ఆఫీసు అసలు చిరునామాను రిజిస్ట్రారుకు దాఖలు చేయాల్సి ఉంటుంది. (సె. 146 (2)) చిరునామాలో ఏదైనా మార్పు ఉంటే 30 రోజులలోపు రిజిస్ట్రారుకు తెలియజేయాల్సి ఉంటుంది. ఆఫీసు చిరునామాకు ఎంతో ప్రాముఖ్యముంది. ఉత్తరాలు, నోటీసులన్నీ అదే చిరునామాకు పంపాల్సి ఉంటుంది. కంపెనీ శాసనాత్మక పుస్తకాలను రిజిష్టర్డు ఆఫీసులోనే ఉంచుతారు.

## 17.2.3 ధ్యేయాల క్లాజు

సంస్థాపన పత్రం మూడోక్లాజు కంపెనీ ధ్యేయాలను తెలియజేస్తుంది. అందువల్ల ఈ క్లాజుకు ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఇది కంపెనీ కార్య కలాపాల పరిధిని నిర్వచిస్తుంది. ఈ క్లాజులో పేర్కొన్న ధ్యేయాలను నెరవేర్చడానికి కంపెనీ పని చేస్తుంది. ఉదాహరణకు, కంపెనీ ధ్యేయం రైల్వే బళ్లను నడపడమైతే వాటిని నడపడమే కాకుండ, అనుబంధంగా ఉన్న కార్యకలాపాల్ని కూడా నిర్వహించవచ్చు. రైలు పెట్టెలను, గూడ్సు పెట్టెలను రిపేర్ చేయవచ్చు. బుకింగ్ ఏజంట్లను , సేవకులను కిరాయికి నియమించవచ్చు (పెర్గూసన్ వి. విల్సన్) డబ్బును అప్పుగా తీసికొని రావచ్చు. అందు నిమిత్తమై ఆస్తుల్ని తాకట్టు పెట్టవచ్చు. (జనరల్ఆక్షన్ ఎస్టేట్ అండ్ మోకటరీ కంపెనీ వి. స్మిత్) లేదాకంపెనీకి సంబంధించిన భూమి మీద పెరిగే చెట్లను గడ్డిని అమ్మవచ్చు. (హాంప్సన్ వి ప్రైవసీ పేటెంట్ క్యాండిల్ కం అండ్ హెండర్సన్ వి. బ్యాంక్ ఆఫ్ ఆస్ట్రేలియా).

అయితే నిర్దేశించిన ధ్యేయాలకు సంబంధం లేకుండాను, అనిర్దేశిత ధ్యేయాలకు సంబంధించి కంపెనీ ఏమీ చేయరాదు. ఉదాహరణకు రైల్వేలునడపడానికి ఏర్పడిన కంపెనీ యురేనియమ్‌ను వెలికి తేయడానికి వీల్లేదు. సబ్బుల్ని తయారు చేయరాదు. లండన్ కౌంటీ కౌన్సిల్ వి. అటార్నీ జనరల్ కేసులో, కౌన్సిల్‌కు ట్రాముల్ని నడిపే అధికారముంది. అంతేకాని దానికి బస్సుల్ని నడిపే అధికారం లేదని కోర్టు తీర్పు ఇచ్చింది. పి. బెహరెక్స్ అండ్ కో లిమిటెడ్ కేసులో, చనిపోయిన ఒక డైరెక్టరు భార్యకు పెన్షన్ చెల్లించడానికి వీల్లేదని కోర్టు తీర్పు నిచ్చింది. స్టీఫెన్స్ వి. మైసూరు రీఫ్స్ (కంగండీ) మైనింగ్-కంపెనీ లిమిటెడ్ కేసులో, సంస్థాపన పత్రంలో మైసూరులోగాని ఇతరత్రా ప్రదేశాల్లో గాని బంగారు గనుల్ని కంపెనీ కొనవచ్చునని ఉంది. ఆఫ్రికాలోని ఘనాలో బంగారు గనుల్ని తవ్వించే పని పై ధ్యేయం కిందకురాదని కోర్టు తీర్పు యిచ్చింది.

ధ్యేయాల ప్రకటన స్పష్టంగా ఉండాలి. అవి రెండు ప్రయోజనాల్ని తీరుస్తుంది. తమ సొమ్మును ఏ ప్రయోజనాల కోసం వినియోగించేదీ వాటాలు కొనుగోలు చేసేవారికి తెలుస్తుంది. నిర్దేశించని కార్యకలాపాల్లో కంపెనీ నిమగ్నమయ్యే నష్టభయం నుంచి వారికి రక్షణ కల్పిస్తుంది. కంపెనీతో వ్యవహరించే వ్యక్తులకు ఉదాహరణకు ఋణదాతలు, కంపెనీ ఏం చేయబోతూన్నదో తెలియజేస్తుంది. అప్పుడు కంపెనీ చేపట్టే కార్యకలాపాల వల్ల తమ స్థితి భద్రతగా ఉంటుందో లేదో స్పష్టమైన ఉద్దేశం వారికి ఉంటుంది. ధ్యేయాల క్లాజుతో నిమిత్తంలేని ఇతరత్రా పనిని కంపెనీ చేస్తే అది అధికారాతీతమవుతుంది: చెల్లనిదవుతుంది. దీనిని వాటాదార్లందరూ కలసి కూడా తర్వాత ధ్రువీకరించలేరు. ఈ సిద్ధాంతాన్ని అధికారాతీత సిద్ధాంతం (Doctrine of ultra vires) అంటారు. దీనిని ఈ పాఠంలోనే మరోచోట వివరించడం జరిగింది.

BRAOU

ఒక్కొక్కప్పుడు, కంపెనీల సంస్థాపన పత్రాల్ని, సంబంధం లేని కార్యకలాపాల్ని ఎన్నింటినో చేర్చే ఉద్దేశంతో తయారు చేయడం జరుగుతుంది. ఆ తర్వాత కంపెనీ తన కార్యకలాపాల్ని మార్చి సంబంధం లేని ఇతర కార్యకలాపాలపై దృష్టిని కేంద్రీకరించే ప్రమాదముంది. ఉదాహరణకు x అనే ఎయిర్ వేస్ లిమిటెడ్ కంపెనీ ఎయిర్‌లైన్‌గా ప్రారంభమై, చివరకు కార్లను తయారు చేయవచ్చు. లేదా Y అనే టుబాకో కంపెనీ పొగాకు తయారీని ప్రారంభించి చివరకు హోటళ్లు నడపవచ్చు. ఆ విధంగా కార్యకలాపాల్నిమార్చడం పెట్టుబడిదార్లను, రుణదాతలను తప్పుతోవ పట్టిస్తుంది. పైన పేర్కొన్న ఉదాహరణల్లో తమ సొమ్మును ఎయిర్‌లైన్స్‌లోగానీ, టుబాకో వ్యాపారంలో గానీ వినియోగిస్తున్నారని వాళ్లు అనుకోవచ్చు. అయితే వాస్తవంగా ఇతరత్రా వ్యాపారాలకు వినియోగితమవుతుంది. ఇందువల్ల వాటాదార్లు రుణదాతలు ఊహించని నష్ట భయానికి గురయ్యే ప్రమాదం ఉంది. దీనివి నివారించడానికి 1965లో కంపెనీల చట్టాన్ని సవరించడం జరిగింది. దీని ప్రకారం కొత్తగా ఏర్పడే కంపెనీలు ధ్యేయాల క్లాజు కింద రెండు శీర్షికల్లో ధ్యేయాల్ని స్పష్టపర్చాల్సి ఉంటుంది. (1) ప్రధాన ధ్యేయాలు, వాటిని సాధించడానికి అనుబంధంగా, అనుషంగికంగా ఉండేవి; (2) ఇతర ధ్యేయాలు (సె. 13 (1)(డి) ఇది 14-10-1965 తర్వాత ఏర్పడే కంపెనీలకు వర్తిస్తుంది.

### 17.2.4 పరిమిత రుణబాధ్యత క్లాజు

పరిమిత కంపెనీ విషయంలో, సంస్థాపన పత్రంలో ఉన్న ఈ క్లాజు 'సభ్యుల రుణ బాధ్యత పరిమితమైంది' అని చెబుతుంది. (సె. 13 (2)). అపరిమిత కంపెనీ సంస్థాపన పత్రంలో ఈ క్లాజు ఉండదు.

హామీ పరిమిత కంపెనీ సంస్థాపన పత్రంలో మరో క్లాజు ఉంటుంది. తాను సభ్యుడుగా ఉన్నప్పుడుగానీ, ఆ తర్వాత ఒక సంవత్సరం కాలంలో గాని కంపెనీ పరిసమాప్తి చెందితే, ఆ కంపెనీ ఆస్తులకు తాను చందాసమకూరుస్తాననే హామీని సభ్యుడు ప్రకటించడం జరుగుతుంది. కంపెనీ అప్పులకు రుణబాధ్యతలకు, పరిసమాప్తి ఖర్చులకు, కంట్రిబ్యూటర్ల హక్కుల సర్దుబాటు నిమిత్తం ఈ చందా మొత్తాన్ని వినియోగించడం జరుగుతుంది. ఈ చందా మొత్తం అవసరమైన మేరకే, నిర్దిష్టమైన మొత్తానికే ఉంటుంది. (సె. 13(3)).

పరిమిత కంపెనీలో సభ్యుల రుణబాధ్యత పరిమిత సభ్యుల సంఖ్య శాసనాత్మక కనిష్ఠ సంఖ్యకు తగ్గినపుడు వర్తించదు. (పబ్లిక్ కంపెనీలో 7 గురు ప్రయివేట్ కంపెనీలో ఇద్దరు). ఈ అంశాన్ని ఇదివరకే వివరించడమైంది. (సె. 45).

### 17.2.5 మూలధనం క్లాజు

పరిమిత కంపెనీకి వాటా మూలధనముంటే సంస్థాపన పత్రంలో మూలధనం క్లాజు ఉంటుంది. కంపెనీ ఎంత మూలధనంతో రిజిష్టరైందో, ఆమూలధనాన్ని ఎన్ని వాటాలుగా విభజించిందీ మూలధనం క్లాజు తెలియజేస్తుంది.

### 17.2.6 వ్యవస్థాపన క్లాజు

ఇది సంస్థాపన పత్రంలో ఆఖరి క్లాజు. కంపెనీగా ఏర్పడటానికి చందాదార్ల అభీష్టాన్ని వ్యక్తపరుస్తుంది. వాటా మూలధనం గల కంపెనీ విషయంలో చందాదార్లు తమ పేర్లకు ఎదురుగా పేర్కొన్న వాటాలను తీసుకోవడానికి సమ్మతించారని ఈ క్లాజు ప్రకటిస్తుంది. పబ్లిక్ కంపెనీలో ఏడుగురు, ప్రయివేట్ కంపెనీలో ఇద్దరు చందాదార్లుగా సంతకం చేయాలి. చందాదార్ల పేరు, చిరునామా, వృత్తి కూడా ఇవ్వాలి. ప్రతి సంతకానికి చందాదారు కాని వ్యక్తి చేత సాక్షి సంతకం చేయించాలి. సాక్షి సంతకందారు చిరునామా, వృత్తి కూడా జతపరచాలి. ప్రతి చందాదారు కనీసం ఒక్కవాటా అయినా తీసుకోవాలి.(సె. 15).

చందాలు వేసిన వాటాలకన్నింటికి డబ్బు చెల్లించాల్సిన విధి చందాదారుపై ఉంది. కంపెనీ నియమావళిపైకూడా సంతకం పెట్టాలి. నియమావళి అనుమతిస్తే మొదటి డైరెక్టర్లను నియమించాలి. మొదటి డైరెక్టర్ల నియామకం జరిగే వరకు డైరెక్టర్లుగా వ్యవహరించాలి.

B R A O U

అది పరిమితమైందో, లేదా అతను పూచీ పడిన మొత్తానికి పరిమితమైందో సంస్థాపన పత్రం తెలియజేస్తుంది.

కంపెనీ మూలధన స్వరూపాన్ని అది తెలియజేస్తుంది. కంపెనీ రిజిస్టర్డు ఆఫీసు ఏరాష్ట్రంలో ఉందో అది తెలియబరుస్తుంది. దానివల్ల కంపెనీ పత్రాలను తనిఖీ చేయదలుచుకున్న వారికి సులభంగా ఉంటుంది.

గైన్‌నెస్ వి. లాండ్ కార్పోరేషన్ ఆఫ్ ఐర్లండ్ అనే కేసులో సంస్థాపన పత్రం ప్రాముఖ్యాన్ని గురించి లార్డ్ జస్టిస్ బ్రౌన్ ఇట్లా అన్నాడు. "సంస్థాపన పత్రంలో కొన్ని మౌలికమైన అంశాలున్నాయి వాటి ఆధారంతోనే కంపెనీని నమోదు చేయడం జరుగుతుంది. ఆ అంశాలను ఋణదాతల, బయటివారి, వాటాదార్ల శ్రేయస్సుకోసమే ప్రవేశ పెట్టడం జరిగింది" దాని ప్రాథమిక స్వభావం రీత్యా, సంస్థాపన పత్రానికి భిన్నంగా చేసిన ఏ చర్య అయినా చెల్లనటువంటిది, అంతేకాకుండా సంస్థాపన పత్రాన్ని సులభంగా మార్చడానికి వీల్లేదు. కంపెనీల చట్టం సెక్షన్లు 16 నుంచి 19 వరకూ పొందుపరిచిన మేరకే, ఆ పద్ధతిలోనే సంస్థాపనపత్రాన్ని మార్చడానికి వీలుఉంటుంది.

## అవగాహన ప్రశ్న – 1

ఈ కింది క్లాజులు కల్గిఉండే అంశాలను వివరింపుము?

I. నామధేయపు క్లాజు

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

II. ధ్యేయాలక్లాజు

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

## 17.3 సంస్థాపనపత్రాన్ని మార్చడం

### షరతు పూర్వకక్లాజులు

సంస్థాన పత్రంలో కంపెనీ పేరు స్థానం ధ్యేయాలు, పరిమిత రుణబాధ్యత, మూలధనం అనేవి తప్పనిసరిగాఉండే క్లాజులు . ఇతరత్రా క్లాజుల్ని కూడ సంస్థాపన పత్రానికి చేర్చవచ్చు. ఉదా మేనేజింగ్ డైరెక్టరు నియామాకానికి సంబంధించిన క్లాజు. సెక్షన్ 16 (2) ప్రకారం తప్పని సరి క్లాజులను సంస్థాపనపత్రంలో ఉన్న షరతులు అంటారు. సంస్థాపన పత్రంలోని ఇతరత్రాక్లాజులను కంపెనీ నియమావళిని మార్చిన విధంగా మార్చవచ్చు. అంటే సాధారణంగా ప్రత్యేక తీర్మానాన్ని చేయడం ద్వారా షరతు పూర్వక క్లాజులను మార్చేపద్ధతిని కింద చర్చించడమైంది.

### పేరును మార్చడం

కంపెనీ తన పేరును మార్చుకో తలపెట్టవచ్చు. లేదా అంతకు ముందు రిజిష్టరైన ఒక కంపెనీ పేరును పోలి ఉందని, ఆ పేరును మార్చుకోమని కేంద్రప్రభుత్వం అడగవచ్చు. మొదటి సందర్భంలో ప్రత్యేక తీర్మానాన్ని

చేసి కేంద్ర ప్రభుత్వపు ఆమోదాన్ని పొందాలి. (సె. 21) 'ప్రైవేటు' అనే మాటను చేర్చడమే మార్పుఅయితే ప్రైవేటు కంపెనీని పబ్లిక్ కంపెనీగా మార్చినపుడు గానీ, పబ్లిక్ కంపెనీని ప్రైవేటు కంపెనిగా మార్చినపుడుగానీ, ప్రైవేటు అనే మాటను తొలగించడమే అయితే ప్రభుత్వం నుంచి ఆమోదం ఏమీ అక్కర్లేదు. ప్రత్యేక తీర్మానం చేస్తే చాలు.

రెండో సందర్భంలో, పేరును మార్చడానికి కేంద్ర ప్రభుత్వంనుంచి కంపెనీ ఆదేశాన్ని పొందుతుంది. మూడుమాసాల లోపుగా కంపెనీ కొత్త పేరును ఎంచుకోవాలి. కేంద్ర ప్రభుత్వం చేత దానిని ఆమోదింప చేయాలి. కొత్త పేరు మార్పుకోసం సాధారణ తీర్మానాన్ని చేయాలి. (సె. 22) పై విధంగా నిర్దేశించినట్లు కంపెనీ తన పేరును మార్చకపోతే , కంపెనీ అందుకు బాధ్యుడైన ప్రతి అధికారి పేరు మార్చే వరకు రోజుకు రు. 100 చొప్పున జరిమానా చెల్లించవలసి ఉంటుంది.

వాణిజ్యం, లలిత కళలు, మతం, ధర్మం, ఇతరత్రా ధ్యేయాల్ని పెంపొందించే, ఆదాయాల్ని వాటి పెంపుదలకు వినియోగించే, డివిడెండ్లను పంచిపెట్టని పరిమిత కంపెనీ 'లిమిటెడ్' అనే మాటను తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతిని పొంది, ప్రత్యేక తీర్మానాన్ని చేయవచ్చు. (సెక్షన్ 25).

పైన పేర్కొన్న సందర్భాలన్నింటిలోనూ కంపెనీ తన పేరును మార్చినపుడు రిజిస్ట్రారుకు తెలియజేయాలి. అప్పుడు అతను కంపెనీ రిజిస్టర్‌లో పాతపేరు స్థానే కొత్తపేరును వ్రాస్తాడు. మార్పు చేసిన పేరుతో నమోదు పత్రాన్ని రిజిస్ట్రార్ జారీ చేస్తాడు. కంపెనీ సంస్థాపన పత్రంలో మార్పును కూడాచేస్తాడు. పేరు మార్చినంత మాత్రాన కంపెనీ హక్కులు, బాధ్యతలలో ఏమీ మార్పు ఉండదు. కంపెనీ పైనగానీ, కంపెనీగానీ పాతపేరుతో వేసిన వ్యాజ్యాలను కోర్టులో కొత్త పేరుతో వ్యవహరించడం జరుగుతుంది.(23 సె)

### స్థానాన్ని మార్చడం

కంపెనీ రిజిష్టర్డు ఆఫీసు మార్పు కింది రూపాల్లో ఉండవచ్చు. (1) అదే నగరంలో, పట్టణంలో, గ్రామంలో మార్పు (2) ఒకే రాష్ట్రంలో ఒక పట్టణం నుంచి మరో పట్టణానికి మార్పు (3) ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి మార్పు.

అదే నగరంలో, పట్టణంలో, గ్రామంలో, స్థానిక సరిహద్దులలో మార్పుకు వాటాదార్ల తీర్మానం ఏమీ అక్కర్లేదు. 30 రోజులో ఆ మార్పును రిజిస్ట్రార్ ప్రకటిస్తే చాలు. తన పుస్తకాల్లో ఆ మార్పును అతడు రికార్డు చేస్తాడు.

ఒక రాష్ట్రంలోనే ఒక నగరం నుంచి గానీ, పట్టణం నుంచిగానీ మరో ప్రదేశానికి మార్చాలంటే, వాటాదార్ల సాధారణ సమావేశంలో ప్రత్యేక తీర్మానాన్ని చేయవలసి ఉంటుంది. 30 రోజుల లోపల తీర్మానపు ప్రతిని రిజిస్ట్రారుకు దాఖలు చేయాలి. ఆ మార్పు జరిగిన 30 రోజులలోపల చిరునామాలో మార్పును రిజిస్ట్రార్ ప్రకటన ద్వారా తెలియబరచాలి. సె. 146 (2).

రిజిష్టర్డు ఆఫీసు ఉనికిలో ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి మార్పు ఉంటే, దాని పద్ధతి ధ్యేయాల మార్పు పద్ధతిలాగానే ఉంటుంది. (సె. 17) ఈ మార్పుకు కంపెనీ ఒక ప్రత్యేక తీర్మానాన్ని చేయవలసిఉంటుంది. కంపెనీ లా బోర్డు స్థిరపరచిన తర్వాతనే మార్పు అమల్లోకి వస్తుంది. మార్పును స్థిరపరిచేముందు ఎవరైనా అభ్యంతరాలు చెబితే బోర్డు వాటిని పరిశీలిస్తుంది.

కంపెనీ రిజిష్టర్డు ఆఫీసును ఒకరాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి మార్చినపుడు, రెండు రాష్ట్రాల రిజిస్ట్రార్లకు తెలియజేయాలి. కంపెనీని మొదటగా రిజిష్టర్ చేసిన రిజిస్ట్రార్ ఆ కంపెనీ తాలూకు ఫైళ్లను, రికార్డులను మరో రాష్ట్రపు రిజిస్ట్రార్‌కు బదిలీ చేస్తాడు. అతడు తన రాష్ట్రపు కంపెనీల రిజిష్టర్‌లో పేరును నమోదు చేస్తాడు.

**ధ్యేయాల మార్పు**

సంస్థాపన పత్రంలోని ధ్యేయాల క్లాజును మార్చడానికి సెక్షన్ 17 వీలును కల్పిస్తుంది. కింద పేర్కొన్న ప్రయోజనాల నిమిత్తమే ధ్యేయాలను మార్చవచ్చు. మార్పువల్ల

(ఎ) కంపెనీ వ్యాపారాన్ని మరింత పొదుపుగా సమర్థంగాను నిర్వహించడం.

(బి) కంపెనీ ప్రధాన లక్ష్యాన్ని కొత్త పద్ధతుల్లో గాని, మెరుగైన పద్ధతుల్లోగాని సాధించడం.

(సి) కంపెనీ కార్య కలాపాల్ని నిర్వహించే స్థలాన్ని మార్చడం, లేదా విస్తృతపరచడం.

(డి) ప్రస్తుతం కంపెనీ చేస్తున్న వ్యాపారానికి సదుపాయంతోనూ లాభకరంగానూ ఉన్న మరో రకం వ్యాపారాన్ని కలపడం.

(ఇ) సంస్థాపన పత్రంలో ఉదహరించిన కొన్ని ధ్యేయాలను పరిమితం చేయడం లేదా విసర్జించడం

(ఎఫ్) కంపెనీలో కొంత భాగాన్ని పూర్తిగా కాని, కొంత వరకు గాని అమ్మివేయడం

(జి) మరో కంపెనీతో గాని, సంఘంతోకానిసమ్మేళనం చెందడం.

ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి రిజిష్టర్డు ఆఫీసును మార్చే పద్ధతినే ధ్యేయాల క్లాజు మార్పుకు కూడా అనుసరిస్తారు. ఆమేరకు వాటాదార్లు ప్రత్యేక తీర్మానాన్ని చేయాలి. ఆమార్పును కంపెనీ లా బోర్డు స్థిరపరచాలి.

మార్పును స్థిరపరిచేముందు , మార్పువల్ల ఎవరైనా ఆసక్తులు దెబ్బతినేట్లుంటే వారికి చాలినంత వ్యవధి ఇచ్చారని, రుణదాతల సమ్మతిని పొందారని వారి క్లెయిమ్‌లు లేదా అప్పులు చెల్లించబడ్డాయని కంపెనీ లా బోర్డు సంతృప్తి పడాలి. (సె. 17 (3) మార్పును గురించి రిజిస్ట్రారుకు నోటీసు కూడా పంపడమవుతుంది. అప్పుడు ఆయన అభ్యంతరాలను, సూచనలుఏమైనా ఉంటే కంపెనీ లా బోర్డుకు పంపవచ్చు (సె. 17 (4)) సభ్యులలో ప్రతి తరగతి వారి, కంపెనీ రుణదాతల హక్కుల్ని ఆసక్తుల్ని మార్పును స్థిరపర్చవచ్చు. మరికొన్నింటిని ఆమోదించకపోవచ్చు. భావ్యమని తలిస్తే మార్పుకు కొన్ని షరతుల్ని పెట్టవచ్చు. (సె. 17 (5))

కంపెనీ లా బోర్డు వారు స్థిరపరిచినమార్పు ధ్రువీకృత ప్రతిని ఉత్తర్వు వచ్చిన మూడు మాసాల లోపు రిష్ట్రారుకు దాఖలు చేయాలి. దీనితోపాటు మార్పులతో కూడిన సంస్థాపన పత్రం అచ్చు ప్రతిని కూడా పంపించాలి. అప్పుడు రిజిస్ట్రార్ మార్పును రిజిష్టర్ చేస్తాడు. (సె. 18 (1) పైన పేర్కొన్న పత్రాలను 3 నెలలలోపున దాఖలు చేయకపోతే, మార్పు చెల్లదు

**మూలధనంక్లాజులో మార్పు:** మూలధనంలో మార్పును తరువాత పాఠంలో చర్చించడం జరుగుతుంది.

## 17.4. అధికారాతీత సిద్ధాంతం

న్యాయశాస్త్రం నిషేధించని ఏ విషయాన్ని అయినా మీరుగాని నేను గాని చేయవచ్చు. అయితే కంపెనీ మాత్రం దాని రాజ్యాంగం అనుమతించిన, సాంస్థాపన పత్రంలో ధ్యేయాల క్లాజులో పేర్కొన్న అనుబంధంగా, అనుషంగికంగా ఉన్న ధ్యేయాలను మాత్రమే నెరవేర్చవలసి ఉంటుంది. మిగతా కార్యకలాపాలన్నీ కంపెనీ అధికారాలకు వ్యతిరేకమైనవి. అంటే అధికారాతీతమైనవి. అధికారాతీతమైన చర్య చెల్లనేరదు. తర్వాత వాటాదార్లందరూ ఆమోదించినా దానిని ధ్రువీకరించడానికి వీలు లేదు. ఈ సిద్ధాంతాన్ని అధికారాతీత సిద్ధాంత (Dictrine of ultra vires) మంటారు. దీనిమీద ఆష్‌బరీ రైల్వేకేరేజి అండ్ ఐరన్ కంపెనీ లిమిటెడ్ వి. రిచ్(1875) అనే ముఖ్యమైన కేసు ఉంది.

ఆష్‌బరీ రైల్వే కేరేజి అండ్ ఐరన్ కంపెనీ లిమిటెడ్ అనే కంపెనీని కింది ధ్యేయాలతో నమోదు చేయడమైంది. (ఎ) రైల్వే పెట్టెలను వ్యాగన్లను తయారు చేయడానికి, అమ్మడానికి, అద్దెకివ్వడానిక, అరువుగా ఇవ్వడానికి, (బి) మెకానికల్ ఇంజనీర్లుగా సాధారణ కాంట్రాక్టర్లుగా వ్యాపారాన్ని కొనసాగించడానికి, (సి) గనులు, ఖనిజాలు, భూమి, భవనాలను కొనడానికి, అద్దెకివ్వడానికి, అమ్మడానికి బెల్జియమ్‌లో రైల్వేలు వేయడానికి డైరెక్టర్లు ఒక లైసెన్సును కొనడానికి కాంట్రాక్టు చేసుకున్నారు. సంస్థాపనపత్రంలో లేని వ్యాపారాన్ని ప్రత్యేక తీర్మానం ద్వారా



B R A O U

చేయవచ్చునని నియమావళి పేర్కొన్నది. రైల్వేలు నిర్మించడానికి లైసెన్సుకొక కాంట్రాక్టును ప్రత్యేక తీర్మానం ద్వారా కంపెనీ ధ్రువీకరించింది. కాంట్రాక్టు చెల్లనేరదని, మొత్తం వాటా దార్లందరూ తర్వాత దానిని ధ్రువీకరించినా అది చెల్లదని కోర్టు తీర్పు ఇచ్చింది.

అదే విధంగా, అధికారాతీత వ్యవహారం ద్వారా ఒక కంపెనీ ఆస్తిని, ఆర్జిస్తే, దానిని రక్షించుకోవాల్సిన బాధ్యత దానిపైనే ఉంటుంది. నేషనల్ టెలిఫోన్ కంపెనీ వి. కాన్‌స్టేబుల్స్ ఆఫ్ సెంట్ పీటర్ పోర్టు అనే కేసులో, సంస్థాపన పత్రం అధికారమివ్వని ఒక ప్రదేశంలో టెలిఫోన్ తీగల్ని టెలిఫోన్ కంపెనీ వేసింది. ప్రతివాదులు వాటిని నరికివేశారు. తీగలకు జరిగిన నష్టం కోసం దావా వేయడానికి కంపెనీకి కోర్టు అనుమతిని ఇచ్చింది.

కంపెనీ డైరెక్టరు కొన్ని పనులు చేయవచ్చు. అయితే వాటికి నియమావళి అధికారాన్నివ్వకపోవచ్చు. కాని సంస్థాపన పత్రం అధికారానికి లోబడి ఉండి ఉండవచ్చు. అట్లాంటి పనులు డైరెక్టర్ల పరంగా చెల్లనేరవని, కంపెనీ పరంగా చెల్లుబడి అవుతాయి. ఉదాహరణకుడిబెంచర్లను జారీ చేయడం ద్వారా అప్పు తెచ్చుకొనే అధికారం కంపెనీకి ఉండవచ్చు. అయితే వాటాదార్లు తీర్మానం చేయనిదే వాటిని జారీ చేసే అధికారం డైరెక్టర్లకు లేదు. ఒకవేళ వాటాదార్లనుంచి అధికారం పొందకుండా డైరెక్టర్లు జారీ చేశారనుకోండి. పైన పేర్కొన్న తరహాకు చెందినదే ఈ చర్య. ఇట్లాంటి చర్యను వాటాదార్లు ధ్రువీకరించవచ్చు.

ఒక కార్యకలాపం వల్ల నియమావళి చెల్లకుండా పోతే, సాధారణ సమావేశంలో ప్రత్యేక తీర్మానాన్ని చేయడం ద్వారా నియమావళిని మార్చడం ద్వారా దానిని ధ్రువీకరించవచ్చు. సంస్థాపన పత్రాన్ని సహితం సాధారణ సమావేశంలో చేసిన ప్రత్యేక తీర్మానం ద్వారా కంపెనీ లా బోర్డు స్థిరపర్చడం ద్వారా మార్చవచ్చు. అయితే అంతకు ముందే అధికారాతీతమైన చర్యను ఆమోదిస్తూ మార్పు చేయడానికి వీల్లేదు.

శాసనాత్మక కార్పోరేషన్ విషయంలో దానిని నమోదు చేసుకోవడానికి ఏర్పడిన శాసనం కంపెనీ అధికారాలను నిర్వచిస్తుంది. ఈ అధికారాలకు మించిన చర్యలన్నీ కంపెనీ అధికారాలను చెల్లకుండా చేస్తాయి.

**ఇంజక్షన్ :** అధికారాతీత కార్యకలాపాలను నివారించడానికి ముందుగా చేయడానికి వీల్లేదా ? అవును. కంపెనీ అధికారాతీతానికి దారితీసే కార్యకలాపం జరగబోతూన్నదని ఎవరైనా సభ్యుడు తెలుసు కుంటే అట్లాంటి కార్యకలాపాన్ని కంపెనీ కొనసాగించకుండా ఉండేందుకు కోర్టు నుంచి ఇంజంక్షన్ ఉత్తర్వును తీసుకొని రావచ్చు.

## కంపెనీకి డైరెక్టరు వ్యక్తిగత బాధ్యత :

కంపెనీ అధికారంలో లేని కార్యకలాపాన్ని చేయడానికి, కంపెనీ నిధుల్ని వినియోగించడానికి డైరెక్టర్లు అనుమతి ఇచ్చారనుకోండి. ఆకార్యకలాపం చెల్లనిది కాబట్టి దానిమీద వినియోగించిన సొమ్ము వృధాగా పోవల్సిందేనా? లేదు అట్లా పోనక్కరలేదు. డైరెక్టర్లను కంపెనీకి బాధ్యులుగా చేయవచ్చు. కంపెనీ నిధులకు డైరెక్టర్లు ట్రస్టీల వంటివారు. ట్రస్ట్‌కు ఈ చర్య భంగం కలిగిస్తుంది. ఏసభ్యుడైనా డైరెక్టర్ల మీద వ్యాజ్యం వేయవచ్చు. అధికారాతీత కార్యకలాపంపై ఖర్చుపెట్టిన సొమ్మును చెల్లించమని నిర్బంధించవచ్చు. (రసెల్ వి. లేక్ ఫీల్డ్ వాటర్ వర్క్స్ కంపెనీ).

## బయటివారికి డైరెక్టరు బాధ్యత

అధికారాతీత కార్యకలాపం వల్ల బాధితులైన బయటివారి సంగతేమిటి ? ఇక్కడకూడా బయటివారు వాస్తవంగా పొందిన నష్టానికి డైరెక్టర్లు వ్యక్తిగతంగా బాధ్యులవుతారు. అయితే బయటివారు సంస్థాపన పత్రాన్ని సంప్రదించి ఆచర్య అధికారాతీతమైందని కనుక్కొన్నపుడు డైరెక్టర్లు బాధ్యులు కారు. ఈ బాధ్యత ఏజన్సీ సూత్రంపై ఆధారపడి ఉంది. ఏజంట్ తన అధికారాన్ని అతిక్రమిస్తే. బయటివారు వారంట్ భంగానికి వేసే దావాపై అతను వ్యక్తిగతంగా బాధ్యుడవుతాడు. (లిక్స్ వి. ప్రాపర్డ్)

దీనికి సంబంధించి ఇతరత్రా అంశాలు ఇట్లా ఉన్నాయి. చర్య అధికారాతీతమైనప్పటికీ, స్వతంత్రంగా ఉత్పన్నమయ్యే హక్కులు దెబ్బతినవు. కంపెనీ నుంచి అధికారాతీత కాంట్రాక్టు కింద ఒక వ్యక్తి సొమ్మును అప్పుగా తీసుకొంటే అతనిపై కంపెనీ వ్యాజ్యం వేయవచ్చు. అధికారాతీత కంట్రాక్టుకింద బయటివారి నుంచి కంపెనీ

డబ్బును తీసుకొంటే, లేదా ఆస్తిని పొందితే అతను భోక్యం చేసుకొని ఆ డబ్బునిగాని, ఆస్తినిగాని తిరిగి పొందవచ్చు. ఒక కంపెనీ X నుంచి అధికారాతీత రుణాన్ని తీసికొని, Y అనే రుణదాతకు సొమ్ముమ చెల్లించిందనుకోండి. Y కి చెల్లించిన మేరకు X రుణదాతగా ఆధిక్యతలో ఉంటాడు. ఆ మేరకు అతనికి మొదటగా ఇచ్చిన సెక్యూరిటీని ఉంచుకోవచ్చు. అధికారాతీత కాంట్రాక్టు కింద కంపెనీ నిధులను తప్పని సరిగా డైరెక్టర్లు తిరిగి చెల్లించాల్సి వస్తే, కాంట్రాక్టు అధికారాతీతమైందని తెలిసికొని కూడా ఆ సొమ్ము స్వీకరించిన వారినుంచి తిరిగి డైరెక్టర్లు క్లెయిమ్ చేయవచ్చు

## 17.5 సారాంశం

ఈ ఖండికలో సంస్థాపన పత్రం ప్రాముఖ్యత ప్రయోజనం, మరియు ఇందులోని ముఖ్యాంశాలను గురించి వివరించడం జరిగింది.

**నామధేయపు క్లాజు :** ప్రతి కంపెనీ పేరు చివరగా పబ్లిక్ కంపెని అయితే "లిమిటెడ్" అని, ప్రయివేటు కంపెనీ అయితే " ప్రయివేటు లిమిటెడ్" అని వాడాలి. ఏదైనా పేరును ఎన్నుకునేటప్పుడు కంపెనీ చాల జాగ్రత్తగా వ్యవహరించవలసి ఉంటుంది. కంపెనీ పేరు, కేంద్ర ప్రభుత్వానికి అవాంఛనీయమైనదిగా గాని, అంతకుముందే రిజిష్టరయిన కంపెనీ పేరును పోలిగాని దగ్గరగా గాని ఉండరాదు.

**కంపెనీ స్థానపు క్లాజు :** కంపెనీ రిజిష్టర్డు ఆఫీసును ఏ రాష్ట్రంలో నెలకొల్పుతారో దానికి గురించి ఈ క్లాజు చర్చిస్తుంది.

**ధ్యేయాల క్లాజు :** కంపెనీ ముఖ్యోద్దేశాలు వాటిని సాధించటానికి అవసరమైన అనుబంధితమైన ఇతర ఉద్దేశాలను తెలియచేస్తుంది.

**పరిమిత రుణబాధ్యత క్లాజు :** వాటా పరిమిత, పూచీ పరిమిత కంపెనీల విషయంలో సంస్థాపన పత్రంలో ఉన్న ఈ క్లాజు " సభ్యుల రుణబాధ్యత పరిమితమైంది" అని చెబుతుంది.

**మూలధనం క్లాజు :** కంపెనీ ఎంత మూలధనం తో రిజిష్టరయిందో ఈ క్లాజు తెలియ చేస్తుంది.

**వ్యవస్థాపన క్లాజు :** కంపెనీగా ఏర్పడటం చందాదార్ల అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తుంది. వాటా మూలధనమున్న కంపెనీ విషయంలో చందాదార్లు తమ పేర్లకు ఎదురుగా పేర్కొన్న వాటాలను తీసుకోవటానికి సమ్మతించారని ఈ క్లాజు ప్రకటిస్తుంది.

### అధికారాతీత సిద్ధాంతం

1. చేసిన చర్య లేదా జరిపిన వ్యవహారం న్యాయ్యమైంది కావచ్చు. అయితే సంస్థాపన పత్రం ధ్యేయాల క్లాజు అనుమతించకపోతే ఈ చర్య లేదా వ్యవహారం అధికారాతీతమవుతుంది.

2. అట్లాంటి చర్యకు వాటాదారులందరూ కూడిన ధ్రువీకరించలేరు.

3. డైరెక్టర్ల చర్య అధికారాతీతమై, కంపెనీ పరంగా కాకపోతే, వాటాదార్లందరూ ఆ చర్యను ధ్రువీకరించవచ్చు.

4. ఒక చర్య వల్ల నియమావళి అధికారాతీమైతే, సాధారణ సమావేశంలో ప్రత్యేక తీర్మానాన్ని చేయడం ద్వారా దానిని ధ్రువీకరించవచ్చు.

5. ఏమైనప్పటికీ అధికారాతీత సిద్ధాంతం కింద సమస్యలు తలెత్తకుండా కొంతమంది కంపెనీ వ్యవస్థాపకులు సంస్థాపన పత్రాన్ని తయారు చేసేటప్పుడే ప్రపంచంలో ఉన్న ధ్యేయాలన్నింటినీ అందులో జొప్పించడానికి ప్రయత్నిస్తున్నారు. ఆ క్లాజులో పై ధ్యేయాల సాధనకోసం యాదృచ్ఛికంగా, అనుషంగికంగా తలెత్తే, కంపెనీ అవసరమని తలపెట్టే కార్యకలాపాలన్నింటినీ చేయడానికి................. అని వ్రాయడం జరుగుతూన్నది.

## 17.6. అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

I. సంస్థాపన పత్రంలోని నామధేయపు క్లాజు ఈ కింది విషయాలను వెల్లడిస్తుంది. కంపెనీ ఏదైనా తనకు నచ్చిన పేరును ఎన్నుకోవచ్చును. అందుకు సంబంధించిన నిబంధన లేమిటంటే

a. ఎన్నుకున్న పేరు అంతకుముందే రిజిష్టరైన కంపెనీ పేరును పోలిగాని, దగ్గరగాగాని ఉండరాదు.

b. కంపెనీ పేరు కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలకు అవాంఛనీయంగా ఉండరాదు.

c. ప్రతి కంపెనీ పేరు చివర పబ్లిక్ కంపెనీ అయితే "లిమిటెడ్" అని ప్రయివేటు కంపెనీ అయితే "ప్రయివేట్ లిమిటెడ్" అని వాడాలి.

d. పేర్లు, చిహ్నాలు (Preventies of improper) చట్టం కింద కంపెనీలు WHO, UNO భారతదేశపు జండా మొదలైన చిహ్నాలను, వర్తకపు గుర్తులుగా వాడటం నిషేధించడం జరిగింది.

II. ధ్యేయాల క్లాజు : ధ్యేయాల క్లాజులో నమోదు కాగానే సాధించవలసిన ముఖ్యోద్దేశ్యాలు :

ముఖ్యోద్దేశ్యాల సాధనకు అవసరమైన అనుబంధిత ఉద్దేశాలు

ఏవైనా ఇతర ఉద్దేశాలు.

## 17.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**A. ఈ కింది వాటికి 15 పంక్తులలో సమాధానం రాయండి.**

1. సంస్థాపన పత్రంలోని క్లాజు లేమిటి ?
2. ఒక కంపెనీ రిజిష్టర్డు కార్యాలయాన్ని బొంబాయి నుంచి సికింద్రాబాద్ కు మార్చాలి అందుకోసం తీసుకోవలసిన చర్యలేమిటి?
3. సంస్థాన పత్రంను నిర్వచించి దాని ప్రాముఖ్యతను వ్రాయండి?

**B. ఈ కింది వాటికి 30 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.**

4. సంస్థాపన పత్రంను నిర్వచించండి ? సంస్థాపన పత్రంలోని ముఖ్యాంశాలను వివరించండి ?
5. ధ్యేయాల క్లాజు ప్రాముఖ్యాన్ని వివరించండి ? దీనిని మార్చే పద్ధతిని గురించి వ్రాయండి?
6. కంపెనీ ఏదైనా పేరును ఎన్నుకోవచ్చా ? తర్వాత ఆ పేరును మారుకోవచ్చా ? అయితే ఆ విధానం ఏమిటి?
7. కంపెనీలకు సంబంధించిన అధికారాతీత సిద్ధాంతాన్ని గురించి వివరించండి?

BRAOU

## 17.8. సిఫారసు చేసిన పుస్తకాలు


| | |
|---|---|
| తాళ్ళూరు నాగేశ్వరరావు అండ్ మాదాల కృష్ణారావు | కంపెనీ న్యాయశాస్త్రం, తెలుగు అకాడమి హైదరాబాద్. |
| Kapoor, N.D. | Elements of Company Law Chapters 4 & 7 |
| Shukla and Gulishan | Principles of Company Law Chapters 4 & 5 |


## 17.9. పదకోశం

| | | |
|---|---|---|
| భంగం | : | నియమాన్ని లేదా అగ్రిమెంటును ఉల్లంఘించడం లేదా నిర్లక్ష్యం చేయడం |
| ప్రతివాది | : | సివిల్ వ్యాజ్యం వేయబడిన వ్యక్తి. అతను తనను తాను వాదించుకోవాలి. వ్యాజ్యం వేసే వానిని వాది అంటారు. |
| ఇంజక్షన్ | : | ఏదో ఫలానాది చేయాలని లేదా చేయరాదని జారీచేసే కోర్టు ఉత్తర్వు. |
| అధికార విహితం | : | అధికారాలకు లోబడి |
| శాసనాత్మక పుస్తకాలు | : | కంపెనీ న్యాయశాస్త్రం ప్రకారం ఉంచాల్సిన పుస్తకాలు రిజిష్టర్లు. |
| అధికారాతీతం | : | అధికారాలను అతిక్రమించిన. |
| వారంటీ | : | పూచీ, హామీ. |

B R A O U

# భాగం – 18 : కంపెనీ నియమావళి

## విషయక్రమం

18.0 ఉద్దేశాలు
18.1 పరిచయం
18.2 నియమావళిలోని అంశాలు
18.3 సంభావితా నోటీసు సిద్ధాంతం
18.4 ఇండోర్ మేనేజ్ మెంట్ సిద్ధాంతం
18.5 నియమావళి మార్పు
18.6 సారాంశం
18.7 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
18.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు
18.9 సిఫారసు చేసిన పుస్తకాలు
18.10 పదకోశం

## 18.0 ఉద్దేశాలు

BRAOU

ఈ భాగంలో నియమావళి స్వరూపం ముఖ్యాంశాలు నియమావళి, సంస్థాన పత్రానికి మధ్యనున్న వ్యత్యాసం, కంపెనీ తరఫున బయటివారిలో వ్యవహరించేటప్పుడు వారి న్యాయాత్మక పరిస్థితి, సంస్థాపన పత్రం, నియమావళిని తయారు చేసేటప్పుడు, వారికుండవలసిన పరిజ్ఞానం నియమావళి మార్పు మొదలైన వాటిని గురించి చర్చించాం.

ఈ భాగంను పూర్తిగా చదివిన తర్వాత మీరు :

- నియమావళిలోని ముఖ్యాంశాలను గుర్తించగలుగుతారు.
- నియమావళి సంస్థాపన పత్రానికి మధ్యనున్న వ్యత్యాసాలను రాయగలుగుతారు.
- సంభావిత నోటీసు సిద్ధాంతాన్ని వివరించగలుగుతారు.
- ఇండోర్ మేనేజ్‌మెంట్ సిద్ధాంతాన్ని అర్థం చేసుకోగలుగుతారు.
- నియమావళి మార్పు పరిధిని విశదీకరించగలుగుతారు.

## 18.1. పరిచయం

కంపెనీ నియమావళిలో అంతర్గత విషయాల నిర్వహణకు అవసరమైన నియమ నిబంధనలు కలిగి ఉంటాయి. ఈ నియమ నిబంధనలను, సంస్థాపన పత్రం లక్ష్యాలను, ఉద్దేశ్యాలను సాధించటానికై అనుగుణంగా రూపొందిస్తారు.

## 18.2 నియమావళిలోని అంశాలు

నియమావళి కంపెనీ యొక్క ఆంతరంగిక వ్యవహారాలకు సంబంధించిన నియమ నిబంధలను కల్గి ఉంటుంది. సంస్థాపనాపత్రంలోని ఉద్దేశాలను సాధించుటకనువుగా ఈ నియమనిబంధనలను రూపొందిస్తారు. నియమావళి, సంస్థాపనా పత్రం అనుబంధ పత్రం. సభ్యుల ఇష్టానుగుణంగా దీనిని ఎప్పుడైనా మార్చుకోవచ్చును. కంపెనీ నియమావళి తప్పనిసరిగా a) ముద్రించాలి b) పేరాలు గా విభజించాలి c) సంస్థాపనా పత్రంలో సంతకం చేసిన ప్రతి సభ్యుని సంతకం (చిరునామా, వివరణ, వృత్తితో సహా) వేరొక సాక్షిముందు (అతని చిరునామా, హోదా, వృత్తితో సహా) చేయబడి, అతతని చేత ధ్రువీకరించబడి ఉండాలి.

నియమావళిలోని ముఖ్యాంశాలు

1. వాటామూలధనం, వాటాదారుల హక్కులు, హక్కులలో మార్పు, కమీషన్ చెల్లింపు, వాటా ధ్రువపత్రాలు.
2. వాటాల మీద లీన్
3. వాటాల మీద పిలుపులు
4. వాటాల బదిలీ
5. వాటాల సంక్రమణ
6. వాటాల జప్తు
7. వాటాలను స్టాకుగా మార్చడం
8. వాటా వారంట్లు
9. మూలధన మార్పిడి
10. సాధారణ సమావేశాలు, తీర్మానాలు
11. సభ్యుల ఓటింగు అధికారాలు, ఓటింగ్, పోల్, ప్రత్యామ్నాయ వ్యక్తులు.
12. డైరెక్టర్ల నియామకం, పారితోషికం, అర్హతలు, అధికారాలు మరియు బోర్డ్ ఆఫ్ డైరక్టర్స్ తీర్మానాలు.
13. మేనేజరు మరియు సెక్రటరీ.
14. డివిడెండ్లు, రిజర్వులు
15. లెక్కలు, తనిఖీ మరియు అప్పు చేసే అధికారాలు
16. లాభాల మూలధనీకరణ
17. కంపెనీ పరిసమాప్తి

### అవగాహన ప్రశ్న – 1

నియమావళి కలిగి ఉండే అంశాలను వివరించండి?

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

BRAOU

## 18.3. సంభావిత నోటీసు సిద్ధాంతం

సంస్థాపన పత్రంలో కంపెనీ ధ్యేయాలనుస్పష్టంగా పేర్కొవాలనీ, ఈ ధ్యేయాల సాధనకు నియమావళి దైనందిన నిర్వహణకు సంబంధించి కొన్ని నిబంధనల్ని ఏర్పరుస్తుందని, ఈ విషయంలో డైరెక్టర్లకు గల అధికారమిటో ఈ సరికి మీరు అవగాహన చేసుకొని వుంటారు. కంపెనీ రిజిష్టర్డు ఆఫీసు ఏ రాష్ట్రంలో వుంటుందో ఆ రాష్ట్రపు రిజిస్ట్రార్ వద్దనే సంస్థాపనా నియమావళి పత్రాలను దాఖలు చేయాలి. ఇవే ఇతరత్రా తీర్మానాలన్నింటినీ పబ్లిక్ డాక్యుమెంట్లు అంటారు. నామమాత్రపు ఫీజు చెల్లించిన ఎవరికైనా అవి తనిఖీకి సిద్ధంగా వుంటాయి (పె. 610).

వాటాదారులుగాని, బయటి వారుగానీ కంపెనీతో కాంట్రాక్టులో ప్రవేశించదలుచుకుంటే, ఈ పత్రాలను రిజిస్ట్రారు వద్ద నుంచి పొంది, చూడవచ్చు. కంపెనీకి గల అధికారాలేమిటో, డైరెక్టర్లు ఎవరో, ఈ అధికారాల పరిమితులేమిటో మొదలైన వాటిని గురించి తెలుసుకోవచ్చు. మరో విధంగా చెప్పాలంటే, ఈరెండు పత్రాల అంశాలనూ ఈ వ్యక్తులు క్షుణ్ణంగా తెలుసుకొని ఉండాలి. కంపెనీతో కాంట్రాక్టు చేసుకొనే ముందు ఆ పత్రాల్లో ఏముందో ఆ వ్యక్తులు గ్రహించి ఉండాలి. వారు ఆ పత్రాలను చూసి వుండటమే కాకుండా, వాటిని క్షుణ్ణంగా అర్థం చేసుకొని ఉండాలి. (ఓక్ బ్యాంక్ ఆయిల్ కంపెనీ వి. క్రూమ్) దీనిని 'సంస్థాపన, నియమావళి పత్రాల సంభావిత నోటీసు' అంటారు.

ఈ రెండు పత్రాలే కాక, కంపెనీ చేసిన ప్రత్యేక తీర్మానాలు (పె. 192). ఛార్జీల వివరాలు (పె. 125) వీటిని రిజిస్ట్రార్ దగ్గర దాఖలు చేసినప్పుడు ఇవి పబ్లిక్ పత్రాలు అవుతాయి. వీటిని కూడా బయటి వ్యక్తి చూసి, చదివి సముచితంగా అర్థం చేసుకోవాలి.

## 18.4 ఇండోర్ మేనేజ్‌మెంట్ సిద్ధాంతం

సంభావిత నోటీసు సిద్ధాంతానికి ఇండోర్ మేనేజ్‌మెంట్ సిద్ధాంతం ఒక పరిమితిగా వ్యవహరిస్తుంది. కంపెనీతో వ్యవహారాలు జరిపే బయటివారు సంస్థాపన నియమావళి పత్రాల అంశాలను స్పష్టంగా గ్రహించాలి. అయితే కంపెనీలో అంతర్గతంగా ఏం జరుగుతున్నదో వారు తెలుసుకోనక్కర్లేదు. మరో విధంగా చెప్పాలంటే ఇండోర్ మేనేజ్‌మెంట్ లేదా అంతర్గత నిర్వహణ వ్యవహారాలు సక్రమంగా జరుగుతున్నాయో, లేదో, వారు తనిఖీ చేయనవసరంలేదు. రాయల్ బ్రిటిష్ బ్యాంక్ వి. తార్కండ్ అనే కేసు తీర్పులో ఈ సిద్ధాంతాన్ని పేర్కొనడమైంది. ఈ కేసులో తార్కండుకు డైరెక్టర్లు ఒక బాండ్‌ను ఇచ్చారు. ప్రత్యేక తీర్మానం అధికారం కట్టబెడితేనే డైరెక్టర్లు బాండ్లు జారీ చేయడానికి వీలవుతుంది. వాస్తవంగా ఆ తీర్మానాన్ని చేయలేదు. చేసినట్లుగానే తార్కండ్ భావించాడు. ఆ తీర్మానాన్ని చేసి వుంటారని భావించి ఆ బాండ్‌పై తార్కండ్ దావా వేయవచ్చునని కోర్టు తీర్పునిచ్చింది. కంపెనీ అంతర్గత ప్రొసీడింగ్‌లను అతను తనిఖీ చేయనవసరంలేదు. లక్ష్మీ రత్తన్ కాటన్ మిల్స్ వి. జె.కె. జూట్ మిల్స్ కంపెనీ లిమిటెడ్ అనే కేసులో తీర్పు కూడా ఇట్లా వుంది. " అట్లాంటి తీర్మానం చేయడమనేది కేవలం అంతర్గత నిర్వహణకు సంబంధించి సదుద్దేశంగల రుణదాత క్లెయిమ్‌ను త్రోసిరాజనడానికి ఆ తీర్మానం చేయకపోవడాన్ని ఒక మిషగా చూపరాదు.

ఇండోర్ మేనేజ్‌మెంట్ సిద్ధాంతం ప్రజా సౌకర్యంపై ధర్మంపై ఆధారపడి ఉంది. సంస్థాపన, నియమావళి పత్రాలు పబ్లిక్ పత్రాలు అనే దాంట్లో సందేహమేమీలేదు. వాటిని ఎవరైనా తనిఖీ చేయవచ్చు. అయితే అంతర్గత నిర్వహణ వ్యవహారాలను తనిఖీ చేయడానికి అందరికీ అవకాశం లేదు. కంపెనీ తలుపుల మధ్య ఏం జరుగుతున్నదో, జరగడంలేదో బయటివారు తెలుసుకోలేరు. కంపెనీ రుణదాతల పరిస్థితిని పరిశీలిస్తే, కంపెనీకి పరిమిత రుణబాధ్యత ఉండడం వల్ల అంతకు ముందే వారు ఒక విధంగా ప్రతిబంధకంతో ఉన్నారు. ఈ ఇండోర్ మేనేజ్‌మెంట్ సిద్ధాంతాన్ని అన్వయింపజేయకపోతే రుణదాతల పరిస్థితి మరీ క్లిష్టంగా ఉంటుంది.

**ఇండోర్‌మేనేజ్‌మెంట్ సిద్ధాంతానికి మినహాయింపులు**

కింద పేర్కొన్న పరిస్థితుల్లో ఇండోర్ మేనేజ్‌మెంట్ సిద్ధాంతం కంపెనీతో వ్యవహారాలు జరిపే వ్యక్తి హక్కుల్ని రక్షించలేదు. (1) కంపెనీలో క్రమరాహిత్యాన్ని గురించి తెలిసినపుడు (2) అతను నిర్లక్ష్యంగా ఉన్నపుడు (3) కంపెనీ అధికార్లు ఫోర్జరీ చేసినప్పుడు (4) కంపెనీ అధికారులు తమ అధికారాన్ని అతిక్రమించి వ్యవహరించినపుడు

1. క్రమరాహిత్య సంగతి తెలిసినప్పుడు, కింది కేసును పరిశీలించవచ్చు. టి.ఆర్.ప్రట్ (బాంబే) లిమిటెడ్ వి. ఇ.డి. సాసన్ అండ్ కో లిమిటెడ్. ఈకేసులో కంపెనీ దీకి ఆస్తుల్ని తాకట్టు పెట్టుకొని కంపెనీ అప్పు ఇచ్చింది. అయితే నియమావళిలో పేర్కొన్న పద్ధతిని పాటించలేదు. రెండు కంపెనీలకూ డైరెక్టర్లు ఒకరే. అప్పు ఇచ్చిన ఏ కంపెనీకి, క్రమరాహిత్యం సంగతి తెలుసు. (డైరక్టర్లకు తెల్సింది కంపెనీకి తెలుస్తుంది). కాబట్టి తాకట్టు చెల్లనేరదని కోర్టు తీర్పు ఇచ్చింది. అందువల్ల కంపెనీతో వ్యవహారాలు జరిపే వ్యక్తి కంపెనీ అంతర్గత నిర్వహణలోని క్రమరాహిత్యాన్ని గురించి వాస్తవ లేదా సంభావిత జ్ఞానం ఉన్నప్పుడు, పై సిద్ధాంతం కింద అతను ప్రయోజనాన్ని పొందజాలడు.

2. నిర్లక్ష్యం గురించి కాంట్రాక్టు అమలు సంబంధించి విచారణ చేయాల్సిన ఆగత్యం ఏర్పడినప్పుడు, కంపెనీతో వ్యవహారాలు జరిపే బయటి వ్యక్తి విచారణ జరపాల్సి ఉంటుంది. ఈ విషయంలో అతను నిర్లక్ష్యంగా ఉంటే ఇండోర్ మేనేజ్‌మెంట్ సిద్ధాంతం కింద అతను ప్రయోజనాన్ని పొందలేడు.

3. ప్రాథమికంగా వ్యవహారం చెల్లనిదైనప్పుడు, ఇండోర్‌మేనేజ్‌మెంట్ సిద్ధాంతం అన్వయించదు. రూబెన్ వి. గ్రేట్ ఫింగాల్ కన్సాలిడేటెడ్ కంపెనీ కేసులో వాటా ధ్రువపత్రం మీద కంపెనీ సెక్రటరీ ఫోర్జరీ సంతకం చేయడం జరిగింది. అప్పుడు దానిని రూబెన్ అడ్వాన్స్‌గా ఇచ్చిన సొమ్ముకు బదులుగా కంపెనీ ముద్రవేసి, అతనికి జారీచేయడం జరిగింది. వాటా ధ్రువపత్రాన్ని ఫోర్జరీ చేసి జారీ చేయడమైంది. కాబట్టి వాటాదారుగా రూబెన్ హక్కు ఏమీలేదని కోర్టు తీర్పు నిచ్చింది.

4. కంపెనీ అధికారి (బ్రాంచీ మేనేజరు కంపెనీ తరపున వ్యవహరిస్తున్నపుడు) వ్యవహరిస్తున్నపుడు, అతనికి అట్లాంటి అధికారం ఉన్నదో లేదో బయటి వ్యక్తి విచారించాలి. అతనికి కంపెనీ నియమావళి అవసరమైన అధికారాన్ని కట్టబెట్టినట్లు బయటివ్యక్తి ఊహించుకోరాదు.

---

**అవగాహన ప్రశ్న - 2**

---

ఇండోర్ మేనేజ్‌మెంట్ సిద్ధాంతానికి మినహాయింపు లేవి?

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

## 18.5. నియమావళి మార్పు

కంపెనీల చట్టం సెక్షన్ 31 కంపెనీకి తన నియమావళిని మార్చడానికి లేదా కొన్ని అంశాలు చేర్చడానికి విస్తృతమైన అధికారాన్ని ఇచ్చింది. మార్పులు చేర్పులు ప్రత్యేక తీర్మానాన్ని చేయడం ద్వారా కలిగించడమవుతుంది. నియమావళిని మార్చడానికి చేసిన ప్రత్యేక తీర్మానం ప్రతిని కంపెనీల రిజిస్ట్రార్‌కు 30 రోజుల లోపల పంపించాలి. (సె.40) ఆ తర్వాత జారీ చేసిన ప్రతి నియమావళి ప్రతికి ఆ తీర్మానాన్ని జతచేయాలి.

BRAOU

పబ్లిక్ కంపెనీని ప్రయివేటు కంపెనీగా మార్పిడి చేయడానికి నియమావళిని మార్చవలసివచ్చినపుడు, ఆ మార్పును కేంద్ర ప్రభుత్వం కూడా ఆమోదించాలి. ఇతరత్రా సందర్భాలలో ప్రత్యేక తీర్మానాన్ని చేస్తేచాలు. పై సందర్భంలో కేంద్ర ప్రభుత్వపు అనుమతి లభించిన తర్వాత నియమావళి అచ్చు ప్రతిని నెల రోజులలోపల రిజిస్ట్రార్‌కు దాఖలు చేయాలి 31 (2).

కంపెనీల చట్టం యొక్క సెక్షన్ 31 ప్రకారం నియమావళి మార్పుకు ముఖ్యమైన పరిమితి ఏమిటంటే " ఈచట్టం అంశాలకు, సంస్థాపనా పత్రం షరతులకు లోబడి " అనేది మరో విధంగా చెప్పాలంటే నియమావళిని మార్చడమనేది కంపెనీల చట్టంలోని అంశాలకు వ్యతిరేకంగానూ, అతిక్రమించేదిగానూ ఉండరాదు. అంతేకాకుండా కంపెనీ సంస్థాపన పత్రంలో ఆ మార్పు ఘర్షణ పడరాదు. కంపెనీల చట్టానికిగానీ, సంస్థాపన పత్రానికి గానీ నియమావళి మార్పు భిన్నంగా జరిగితే ఆ మార్పు చెల్లనిదవుతుంది. నిష్ఫలమవుతుంది. సంస్థాపనా పత్రానికీ, నియమావళికీ తగాదా వస్తే సంస్థాపన పత్రందెప్పుడు పైచేయి.

న్యాయ విరుద్ధమైన దేనినీ నియమావళి మార్పు మంజూరు చేయరాదు.

అంతేకాకుండా నియమావళి మార్పు వల్ల సభ్యుల రుణబాధ్యత అధికం కాకూడదు. వాటా మూలధనానికి గానీ, ఇతరత్రా కంపెనీకి గానీ డబ్బు చెల్లించాల్సిన బాధ్యతను సభ్యులపై ఆ మార్పు ఉంచరాదు. అయితే మార్పుకు ముందుగానీ తర్వాతగానీ సభ్యులు లిఖితపూర్వకంగా అట్లాంటి బాధ్యత పెంపుదలకు అంగీకరించవచ్చు. కంపెనీ క్లబ్ గానీ, అసోషియేషన్ గానీ అయితే చందా సొమ్మునులేదా ఛార్జీల పెంపును చేస్తూ నియమావళిని మార్చవచ్చు (సె. 38).

పైన పేర్కొన్న నియమావళిని మార్చడానికి కంపెనీ గల శాసనాత్మక అధికారాలు, వాటితో పాటు న్యాయాత్మక తీర్పులు నిర్దేశించిన మరికొన్ని పరిమితులు కూడా లేకపోలేదు. అవి కింది విధంగ ఉన్నాయి. (1) మైనారిటీ వున్న వాటాదార్లను మార్పులు మోసం చేసేవిగా ఉండరాదు. (2) చేసిన మార్పులు కంపెనీ మొత్తానికి శ్రేయోదాయకంగా ఉండాలి.

మొదటి పరిమితిని బ్రౌన్ వి. బ్రిటిష్ ఎబ్రేసిల్ వీల్ కంపెనీ అనే కేసు వివరిస్తుంది. ఇందులో మెజారిటీ వాటాదార్లకు 98 శాతం వాటా మూలధనం, మైనారిటీ వర్గానికి 2 శాతం వాటా మూలధనం ఉంది. కంపెనీ ఒక ప్రత్యేక తీర్మానాన్ని చేసింది. దాని ప్రకారం జారీ అయిన వాటాదార్లలో 9/10 వంతు మంది అభ్యర్థన మీద ఒక వాటాదారు తన వాటాలను ఆయా మెజారిటీ వర్గం వారు నియమించిన వారికే సరైన ధరకు వాటాలను అమ్మడం గాని, బదిలీ గాని చేయాల్సి ఉంటుంది. నియమావళికి ఇట్లాంటి మార్పును తీసుకు రావడం మెజారిటీ వాటాదార్ల ప్రయోజనానికే గాని, కంపెనీ మొత్తం శ్రేయస్సును కాంక్షించి కాదని కోర్టు తీర్పు ఇచ్చింది. ఈ తీర్మానాన్ని కంపెనీ అమలు పరచకుండా కోర్టు ఇంజంక్షన్ ఉత్తర్వును మంజూరు చేసింది.

రెండో పరిమితిని సైడే బాటమ్ వి. కర్షా లీవ్ అండ్ కో అనే కేసులో వివరిస్తుంది. ఇక్కడ ఒక ప్రయివేటు కంపెనీ నియమావళిని మార్పు చేసింది. దాని ప్రకారం కంపెనీ చేసే వ్యాపారానికి ఏ సభ్యుడైనా పోటీగా వ్యాపారం చేస్తూంటే ఆ సభ్యుని వాటాలను పూర్తి విలువతో డైరక్టర్లు నియమించిన వారికి అమ్మాలనే అధికారాన్ని డైరెక్టర్లకు అప్పగించడమైనది. సైడే బాటమ్‌కు మైనారిటీ వాటాలున్నాయి. డైరెక్టర్లకు మెజారిటీ వాటాలున్నాయి. అయితే అతను పోటీ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు. అతను ఆ తీర్మానానికి ప్రతి కూలంగా ఓటు చేశాడు. ఆ మార్పు చెల్లనిదిగా ప్రకటించమని అర్థిస్తూ కోర్టుకు వెళ్లాడు. ఆ మార్పు సక్రమమైందేననీ, అది కంపెనీ మొత్తం శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని చేసిందనీ కోర్టు తీర్పునిచ్చింది. ఇక్కడ ఒక సభ్యుడు కంపెనీ చేసే వ్యాపారంతో పోటీ పడుతున్నాడు. తన సభ్యత్వం ద్వారా కంపెనీ చేసే వ్యాపారపు పరిజ్ఞానాన్ని పొందుతున్నాడు. కాబట్టి అట్లాంటి సభ్యుని సభ్యత్వాన్ని తొలగించడం కంపెనీ శ్రేయస్సు దృష్ట్యా మంచిది. మెజారిటీ వర్గం వారు మైనారిటీ వర్గం వారిని పీడిస్తున్నారనేది ఇక్కడ అసంగతంగా వుంది.

కంపెనీ నియమావళిని పూర్వాన్వువర్తన అమలుతో మార్పు చేయవచ్చు. అట్లాంటి మార్పువల్ల కొంతమంది సభ్యులు ఇబ్బంది పడవచ్చు. అయినప్పటికీ మార్పు సక్రమమైందే. అలెన్ వి. గోల్డెన్ రీఫ్స్ ఆఫ్ వెస్ట్ఆఫ్రికా లిమిటెడ్ అనే కేసులో కంపెనీ నియమావళి పూర్తిగా చెల్లింపబడని వాటాలపై లేదా హక్కు ఇవ్వడమైంది.

X అనే వ్యక్తికి మాత్రమే పూర్తి చెల్లింపు వాటాలున్నాయి. అతను కూడా ఇతర వాటాలపై కొంత సొమ్ము బాకీ ఉన్నాడు. అతని మరణం తర్వాత కంపెనీ నియమావళిని మార్చింది. దాని ప్రకారం పూర్తిగా చెల్లింపు అయిన వాటాలపై కూడా లీన్ హక్కు ఉంటుంది. ఆమార్పు కంపెనీ మొత్తం ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని చేసిందని కోర్టు తీర్పు ఇచ్చింది. అది X కు ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ, పూర్వాపువర్తన అములుతో కూడినదైనప్పటికీ పక్రమమైందేనని కోర్టు తీర్పు నిచ్చింది.

పైన పేర్కొన్న పరిమితులకు లోబడి నియమావళిని మార్చడానికి కంపెనీకి గల అధికారాలు విస్తృతమైనవనీ మీరు గ్రహించవచ్చు. నియమావళిని మార్చరాదని నియమావళిలో ఒక నిబంధనగా ఉండరాదు. నియమావళిని మార్చే అధికారం కంపెనీకి మాత్రమే వుంది. కంపెనీ నియమావళిని ప్రభుత్వం గాని న్యాయస్థానం గాని మార్చలేవు. నియమావళిలో గుమాస్తా చేసిన తప్పు ఉన్నప్పటికి దానిని ప్రత్యేక తీర్మానం చేయడం ద్వారానే కంపెనీ సవరించాల్సి ఉంటుంది.

సంస్థాపన పత్రాన్నిగాని, నియమావళిని గానీ మార్చినపుడు, ఆ తర్వాత జారీ చేసిన ప్రతి యొక్క ప్రతిలోనూ ఆ మార్పును చేర్చాలి. సె. 40 (1).

సంస్థాపన, నియమావళి పత్రాలను ఎవరైనా తనిఖీ చేయాలంటే రిజిస్ట్రార్ ఆఫీసులో లభిస్తాయి. (సె. 610) సభ్యులకు కూడా ఒక రూపాయి చెల్లిస్తే ఏడు రోజులలోపల సప్లయి చేయడం జరుగుతుంది. సె. 39. (1)

## 18.6. సారాంశం

నియమావళిలో అంతర్గత నిర్వహణకుఅవసరమైన నియమ, నిబంధనలు ఉంటాయి. పబ్లిక్ కంపెనీలు తమ సొంత నియమావళిని తయారుచేసుకోవచ్చు లేదా రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీ వారిచే రూపొందించబడిన నియమావళిని అనుసరించవచ్చును. పూచీ పరిమిత కంపెనీలు, ప్రయి వేటు కంపెనీలు మాత్రం సంస్థాపన పత్రంతో పాటు నియమావళిని రిజిస్ట్రార్ వద్ద దాఖలు చేయాలి.

**నియమావళిలోని అంశాలు**

1. వాటా మూలధనం, వాటాదారుల హక్కులు, హక్కులలో మార్పు, కమీషన్ చెల్లింపులు, వాటా ధ్రువపత్రాలు
2. వాటాల మీద లీన్ హక్కులు, వాటాల పిలుపులు, వాటాల బదిలీ, జప్తు , వాటాలను స్టాక్‌గా మార్చడం.
3. మూలధనం మార్పు
4. సాధారణ సమావేశాలు, సభ్యుల వోటింగ్ హక్కులు, పోల్, ప్రాక్సీలు.
5. డైరక్టర్ల నియామకం, అర్హతలు, పారితోషికం, అధికారాలు బోర్డు వ్యవహారాలు.
6. మేనేజరు, సెక్రటరీ నియామకం
7. ఖాతాలు, ఆడిట్, అప్పుతెచ్చుకునే అధికారం, రిజర్వులు, డివిడెండ్లు, లాభాల మూలధనీకరణ
8. కంపెనీ పరిసమాప్తి.

**సంభావితా నోటీసు సిద్ధాంతం : –**

సంస్థాపన పత్రం, నియమావళి రెండు పబ్లిక్ పత్రాలు కాబట్టి కంపెనీ తో సంబంధమున్నవారు ఎవరైనా వీటిని చూడవచ్చు. అందులోని అంశాలను తెలుసుకోవచ్చు.

**ఇండోర్ మేనేజ్‌మెంట్ సిద్ధాంతం**

కంపెనీతో సంబంధమున్న బయటి వ్యక్తులు కంపెనీ నియమావళిని అందులోని అంశాలను తెలుసుకోవచ్చును. కాని వారు కంపెనీ అంతర్గత నిర్వహణను గురించి ప్రశ్నించలేరు. కాని, నియమావళి ప్రకారంగా వ్యవహారాలు నిర్వహించబడుతున్నాయా లేదా అని అడిగే అధికారం మాత్రం లేదు. డైరెక్టర్లు కంపెనీ నియమావళి నిబంధనలకు లోబడి వ్యవహరిస్తారని ఊహించాలి.

## 18.7 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. I. **నియమావళిలోని అంశాలు**

a) వాటా మూలధనం, వాటాదారుల హక్కులు, హక్కులలో మార్పు, కమీషన్ చెల్లింపులు, వాటా ధ్రువపత్రాలు

b) వాటాల మీద లీన్ హక్కులు, వాటాల పిలుపులు, వాటాల బదిలీ, జప్తు వాటాలను స్టాకుగా మార్చటం

c) మూలధనం మార్పు

d) సాధారణ సమావేశాలు, సభ్యుల వోటింగ్ హక్కులు, పోల్, ప్రాక్సీలు

e) డైరక్టర్ల నియామకం అర్హతలు, పారితోషికం, అధికారాలు, బోర్డు వ్యవహారాలు

f) మేనేజరు/సెక్రటరీల నియామకం

g) ఖాతాలు, ఆడిట్, అప్పు తెచ్చుకునే అధికారం, రిజర్వులు, డివిడెండ్లు, లాభాల మూలధనీకరణ

h) కంపెనీ పరిసమాప్తి

2. I. ఈ కింది సందర్భాలలో వ్యక్తులు ఇండోర్ మేనేజ్‌మెంటు సిద్ధాంతం ప్రకారం రక్షణ పొందలేరు.

a. కంపెనీలో క్రమ రాహిత్యాన్ని గురించి తెలిసినప్పుడు

b. అతను నిర్లక్ష్యంగా ఉన్నప్పుడు

c. కంపెనీ అధికారులు ఫోర్జరీ చేసినప్పుడు

d. అధికారులు తమ అధికారాన్ని అతిక్రమించినప్పుడు

## 18.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

A. **ఈ కింది వాటికి 15 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.**

1. సంభావిత నోటీసు సిద్ధాంతాన్ని వివరించండి

2. సంస్థాపన పత్రాలు లేదా నియమావళి పత్రాలు పొందటానికి సభ్యుడు హక్కులేమిటి?

B. **ఈ కింది వాటికి 30 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.**

3. నియమావళిని నిర్వచించండి ? దాని ప్రాముఖ్యం వివరించండి.

4. నియమావళిలోని అంశాలను వివరించండి ?

BRAOU

5. ఇండోర్ మేనేజ్‌మెంట్ సిద్ధాంతాన్ని గురించి నీకు తెలిసిందేమిటి ? దానికి మినహాయింపులు ఏమిటి ?

6. కంపెనీ నియమావళిని ఎలా మారుస్తారు ? ఈ విషయంలో కంపెనీ కున్న అధికారాలు, ఆంక్షలు ఏమిటి?

## 18.9 సిఫారసు చేసిన పుస్తకాలు

| | | |
|---|---|---|
| తాళ్ళూరు నాగేశ్వరరావు అండ్ మాదల కృష్ణారావు | : | కంపెనీ న్యాయశాస్త్రం, తెలుగు అకాడమీ, హైదరాబాద్. |
| Kapoor , N.D. | : | Elements of Company Law (Sultan Chand & Sons, New Delhi) Chapter 6) |
| Shukla M.C. and Gulshan S.S. | : | Principles of Company Law (S. Chand & Co. Ltd., New Delhi) Chapter 7 |
| N.M. Shaw | : | Lectures on Company law (N.M. Tripathi & Co., Bombay) Lecture III |

## 18.10 పదకోశం

| | | |
|---|---|---|
| దివాలా | : | చేసిన అప్పుల్ని తీర్చలేని పరిస్థితి |
| సదుద్దేశపూర్వకమైన | : | మంచి నమ్మకంతో |
| లాభాల మూలధనీకరణ | : | కంపెనీ సంచిత లాభాల నుంచి వాటాదార్లకు బోనస్ వాటాలు జారీచేయడం. |
| ఛార్జి | : | ఆస్తులమీద తాకట్టు |
| పూరక | : | మరో దానికి బదులుగా |
| నిర్మాణాత్మకనోటీసు | : | ఫలానా విషయంపై ఒక వ్యక్తికి పరిజ్ఞానం ఉన్నదని భావించే సందర్భం. |
| మూలధనం నుంచి డివిడెండ్‌ను చెల్లించడం | : | కంపెనీ ఆర్జించిన లాభాలు చాలనప్పుడు వాటాదార్లకు డివిడెండ్ చెల్లించడం. |
| జప్తు | : | రద్దు వాటా పిలుపుల ననుసరించి సొమ్ము చెల్లించనప్పుడు అపరాధ రుసుంగా వాటాను కోల్పోవడం. |
| లీన్ | : | రావాల్సిన సొమ్ముకు వస్తువును ఉంచుకొనే హక్కు. |
| పోల్ | : | బ్యాలెట్ పత్రాలు ఉపయోగిస్తూ పోలును నిర్వహించే పద్ధతి. |
| స్టాక్ | : | పూర్తిగా చెల్లించిన కంపెనీ వాటాలో ఇదో రకం. |
| పరిసమాప్తి | : | కంపెనీని మూసివేయడం : లిక్విడేషన్ |

BRAOU

# భాగం – 19 : పరిచయ పత్రం

## విషయక్రమం


19.0 ఉద్దేశాలు
19.1 పరిచయం
19.2 పరిచయ పత్రం - దాని రిజిస్ట్రేషను
19.3 పరిచయం పత్రంలోని ముఖ్యాంశాలు
19.4 పరిచయ పత్రంలోని తప్పుడు ప్రకటనలు
    19.4.1 ముఖ్యమైన సూత్రం
    19.4.2 కాంట్రక్టు రద్దు
    19.4.3 సాధారణ న్యాయం కింద సివిల్ బాధ్యత
    19.4.4 కంపెనీ న్యాయశాస్త్రం కింద సివిల్ బాధ్యత
    19.4.5 క్రిమినల్ బాధ్యత.
19.5 ప్రత్యామ్నాయ పరిచయపత్రం నివేదిక
19.6 పబ్లిక్ డిపాజిట్లకు వ్యాపార ప్రకటన
19.7 సారాంశం
19.8 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
19.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు
19.10 సిఫారసు చేసిన పుస్తకాలు
19.11 పదకోశం


## 19.0 ఉద్దేశాలు

ఈ భాగంలో పరిచయపత్రం ప్రాముఖ్యం, ముఖ్యాంశాలు తప్పుడు ప్రకటనలు, వాటి అర్థం, పరిచయ పత్రం విడుదలకు బాధ్యులైన వ్యక్తులు, వారి న్యాయాత్మకమైన పరిస్థితి, పెట్టుబడిదారుల హక్కులు, ప్రత్యామ్నాయ పరిచయ పత్రం నివేదిక మొదలైన విషయాలను గురించి చర్చించాం.

ఈ భాగంను పూర్తిగా చదివిన తరువాత మీరు :

- పరిచయపత్రం ప్రాముఖ్యం గుర్తించగలుగుతారు.
- పరిచయ పత్రంలోని ముఖ్యాంశాలను రాయగలుగుతారు.
- పరిచయపత్రం జారీకి కారకులైన వ్యక్తుల న్యాయాత్మక పరిస్థితిని వివరించగలుగుతారు.
- ప్రత్యామ్నాయ పరిచయపత్రం నివేదికను గురించి వివరించగలుగుతారు.

## 19.1. పరిచయం

ఏదైనా కంపెనీ నమోదు పత్రాన్ని పొందిన తర్వాత వ్యాపార వ్యవహారాలను కొనసాగించటానికి మూలధనం అవసరం. అందుకోసం పరిచయ పత్రాన్ని జారీ చేస్తుంది. పరిచయ పత్రం కంపెనీ వాటాలకు/డిబెంచర్లకు

దరఖాస్తు చేయమని చందాదారులను ఆహ్వానిస్తుంది. పరిచయ పత్రంలో కంపెనీకి సంబంధించిన వాస్తవాలన్నిటిని పొందుపరచాలి.

## 19.2 పరిచయపత్రం, దాని రిజిస్ట్రేషన్

పరిచయ పత్రం అంటే ఏమిటి ?

న్యాయాత్మక నిర్వచనం : సెక్షన్ 2 (36) పరిచయ పత్రాన్ని నిర్వచిస్తుంది "ప్రజల నుంచి కంపెనీ వాటాలకు, లేదా డిబెంచర్లకు చందాలు సమకూర్చే నిమిత్తం లేదా వాటాలను డిబెంచర్లను కొనడానికి ప్రతిపాదనలు ఆహ్వానిస్తూ పరిచయపత్రంగా వర్ణించినా లేదా జారీ చేసిన ఏదైనా పత్రం. ఈ పత్రం నోటీసుగానీ, సర్క్యులర్‌గానీ వ్యాపార ప్రకటన గానీ లేదా ఏ ఇతర పత్రమైనా కావచ్చు".

పరిచయ పత్రం అనేది సాధారణ ప్రజల నుద్దేశించి వాటాలను, డిబెంచర్లను కొనడానికి, డిపాజిట్లు సేకరించడానికి జారీ చేసిన ప్రకటన : ఆహ్వానం. ఫలానా పత్రం పరిచయ పత్రమా? కాదా అని నిర్ధారించడానికి అందులో 'ఆహ్వానం' ఉందా, వాటాలు, డిబెంచర్లు 'అమ్మజూపినారా' ఆ పత్రాన్ని ప్రజలకు జారీ చేయడమైందా అనే అంశాన్ని చూడాలి. ఇవన్నీ కేసు పరిస్థితులపై ఆధారపడి ఉంటాయి. వీటికి సంబంధించి కొన్ని న్యాయ నిర్ణయాలు కింద పొందుపరచడమైనది.

### పరిచయ పత్రం మీద సంతకం చేయడం

సెక్షన్ 55 ప్రకారం పరిచయ పత్రం మీద తేదీ ఉండాలి. ఆ తేదీన దానిని ప్రచురించిన తేదీగా భావిస్తారు. ప్రతిపాదిత కంపెనీ విషయంలో, పరిచయం పత్రం మీద ప్రతిపాదిత డైరెక్టర్లుగాని, లిఖితపూర్వమైన అధికారం పొందిన ఏజంట్లుగానీ, సంతకం చేయాలి. అమలులో వున్న కంపెనీ విషయంలో, పరిచయ పత్రంలో డైరెక్టరుగా పేర్కొన్న ప్రతి వ్యక్తి, లేదా ప్రతిపాదిత డైరెక్టరూ లేదా లిఖిత పూర్వకమైన అధికారం పొందిన ఏజెంట్లు సంతకం చేయాలి.

### పరిచయపత్రం రిజిస్ట్రేషన్

పరిచయపత్రాన్ని ప్రజలకు జారీ చేసేముందు రిజిస్ట్రేషన్ కోసం రిజిస్ట్రార్ కోసం ఒక ప్రతిని దాఖలు చేయాలి. (సె. 60) దాఖలు చేసిన ప్రతి డైరెక్టరూ (అమలులో వున్న లేదా ప్రతిపాదిత), లేదా లిఖిత పూర్వకంగా అధికారం పొందిన ఏజెంట్ సంతకం చేసిన తర్వాత పరిచయపత్రం మీద తేదీగల రోజున గానీ, అంతకు ముందుగానీ రిజిస్టర్ చేయాలి. సె. 60. (1). రిజిస్ట్రేషన్ కోసం రిజిస్ట్రార్‌కు పరిచయపత్రాన్ని దాఖలు చేయడం జరిగిందని అందులో పేర్కొనాలి. అట్లా దాఖలు చేసిన ప్రతితో అవసరమైన పత్రాలను, నిపుణుల సమ్మతిని జతపర్చడమైందని కూడా తెలియజేయాలి.

రిజిస్ట్రేషన్‌కోసం దాఖలుచేసిన పరిచయ పత్రం ప్రతితో కింద పేర్కొన్న పత్రాలను జతపరచాలి.

1. నిపుణుని నివేదికను ప్రచురించాల్సి ఉంటే, ఇంజనీర్ అకౌంటెంట్, విలువ నిర్ధారితదారు మొదలైన వారి సమ్మతి.
2. మేనేజింగ్ డైరక్టర్ లేదా మేనేజరు పారితోషికాన్ని నిర్ణయిస్తూ లేదా నియమిస్తూ చేసుకొన్న ప్రతి కాంట్రాక్టు ప్రతి.
3. పరిచయ పత్రం తేదీకి రెండు సంవత్సరాల ముందు చేసుకొన్న అన్ని ముఖ్యమైన కాంట్రక్టుల ప్రతి (మామూలు వ్యాపార సరళిలో చేసుకొన్న కాంట్రాక్టులు కావు).
4. చేపట్టిన వ్యాపారానికి సంబంధించి లాభనష్టాలు, ఆస్తులు, అప్పులు పరంగా ఏవైనా సర్దుబాట్లు చేస్తే, అట్లా చేసిన వ్యక్తులు, చేసిన సర్దుబాట్లకు, అందుకు కారణాలను తెలియజేస్తూ, సంతకాలు చేసిన ప్రకటన.

BRAOU

5. పరిచయపత్రంలో ఆడిటర్, న్యాయసలహాదారు, అటార్నీ, సొలిసిటర్, బ్యాంకర్, బ్రోకర్‌గా పేర్కొన్న వ్యక్తుల లిఖిత పూర్వకమైన సమ్మతి.

6. సెక్షన్ 266 కింద డైరెక్టర్ల సమ్మతి.

7. చందా పూచీ అగ్రిమెంట్ ప్రతి, ఏదైనా ఉంటే.

రిజిస్ట్రేషన్ కోసం దాఖలు చేసిన 90 రోజులలోపల పరిచయ పత్రాన్ని ప్రజలకు జారీ చేయాలి. రిజిస్ట్రేషన్ కోసం పరిచయపత్రాన్ని దాఖలు చేయకపోతే, అవసరమైన పత్రాలు లేకుండా జారీ చేస్తే, నిపుణుల సమ్మతిని దాఖలు చేయకపోతే తెలిసి కూడా ఆ విధంగా జారీ చేయడానికి బాధ్యులైన వ్యక్తులు కంపెనీ రూ. 3000 దాకా అపరాధ రుసుము చెల్లించుకోవాల్సి ఉంటుంది.

పరిచయ పత్రాన్ని రిజిస్టర్ చేయడంలో ఉద్దేశం సువిదితం. వాటాల డిబెంచర్ల షరతుల్ని, నిబంధనల్ని విశ్వసనీయమైన రికార్డు రిజిస్ట్రార్ ఆఫీసులో అందుబాటులో ఉంటుంది. దానిని సాధరణ ప్రజలు చూసుకోవచ్చు. తప్పుడు ప్రకటనలకు బాధ్యతను ఎత్తి చూపవచ్చు.

**అభ్యాసన ప్రశ్న - 1**

1. పరిచయ పత్రాన్ని నిర్వచించండి.

## 19.3 పరిచయ పత్రంలోని ముఖ్యాంశాలు

కంపెనీల చట్టంలోని II భాగం, షెడ్యూలు II లో జాబితాగా ఇచ్చిన అంశాలు పరిచయపత్రంలో ఉండాలని సెక్షన్ 56 చెబుతున్నది. అదే షెడ్యూలులో భాగం II లో ఇచ్చిన నివేదికలను కూడా పరిచయపత్రం తెలియజేయాలి.

కింది పేరాల్లో నిర్దేశించాల్సిన అంశాలను, ఇవ్వాల్సిన నివేదికల్ని సంగ్రహంగా పొందుపరచడమైంది.

నిర్దేశించాల్సిన అంశాలు: పరిచయ పత్రంలో కింద పేర్కొన్న అంశాలు ఉండాలి.

1. ఎ) కంపెనీ ముఖ్యోద్దేశాలు

బి) సంస్థాపన పత్రం మీద సంతకం చేసిన వారి పేర్లు, చిరునామాలు, వృత్తులు, వారు తీసుకున్న వాటాల సంఖ్య.

2. వాటాల సంఖ్య తరగతి, కంపెనీ ఆస్తిలో, లాభాల్లో వాటాదారులకున్న ఆసక్తి స్వభావం, విస్తృతి.

3. జారీ చేయదలచిన విమోచనీయ అధిక్యపు వాటాల సంఖ్య, వాటి విమోచన తేదీ లేదా విమోచనకు అవసరమైన నోటీసు కాల వ్యవధి. విమోచనకు ప్రతిపాదించిన పద్ధతి.

4. డైరెక్టరుకు అర్హతగా నిర్ణయమైన వాటాల సంఖ్య

2. కంపెనీ చెల్లించాల్సిన ప్రాథమిక ఖర్చులు : చందా పూచీ కమీషన్ :

3. పైన పేర్కొన్న ప్రయోజనాలకు కంపెనీ అప్పుగా తీసుకున్న మొత్తాల్ని తిరిగి చెల్లించడానికి :

4. నిర్వహణ మూలధనం :

5. ఏదైనా ఇతరత్రా వ్యయం. ప్రతి సందర్భంలోనూ అంచనా మొత్తం, ఆ వ్యయం ఉద్దేశం, స్వభావం.

చందా అయిన, నగదుగా చెల్లింపు అయిన షరతుల మీదనే కనీసపు చందా మొత్తాన్ని లెక్కించాల్సి ఉంటుంది.(సె. 69 (2).

కనీసపు చందా మొత్తాన్ని నిర్ణయించడంలో ఉద్దేశం అందరికీ తెలిసిందే. రసాయన ప్లాంట్‌ను నిర్వహించడానికి ఒక కంపెనీని స్థాపించారనుకోండి. దాని మూలధనం రూ. 10 కోట్లు, ప్రజలనుంచి సేకరించాల్సింది. రూ.10 లక్షలు అనుకోండి. దీనిని అల్ప మూలధనీకరణ అంటారు. అట్లాంటి జారీలో దరఖాస్తుదారుని బలవంతం చేయడం అంతమంచిది కాదు. అంతేకాకుండా కంపెనీ స్థూలంగా అల్పమూలధనీకరణలో ఉన్నప్పుడు బయటివారికి బాధ్యతలు వహించదని రుణదాతలకు ఒక రకంగా రక్షణ ఏర్పాటు చేయాలి.

## 20.4 వాటాల కేటాయింపు

యూనిట్ 1లో కాంట్రాక్టు న్యాయశాస్త్రంలో ప్రతిపాదన - స్వీకృతి గురించి మీరు చదువుకున్నారు. ఈ సూత్రాలు వాటాల కేటాయింపుకు కూడా వర్తిస్తాయి. ఈ కాంట్రాక్టులో మొదటగా పరిచయపత్రాన్ని ప్రచురిస్తారు. సంభావిత చందాదారు ఆ పరిచయపత్రంతోపాటు దరఖాస్తు ఫారాన్ని కూడా పొందుతాడు. ఆ దరఖాస్తు ఫారాన్ని నింపి, సంతకం చేసి, దరఖాస్తు సొమ్ముతో పాటు కంపెనీకి పంపుతాడు. దరఖాస్తు సొమ్ము అంటే వాటా విలువలో కొంత భాగం. అప్పుడు కంపెనీ అతనికి వాటాలను కేటాయించి, కేటాయింపు లేఖను పంపుతుంది. ఇక్కడ దరఖాస్తు అనేది సంభావిత వాటాదారు చేసిన ప్రతిపాదన. కేటాయింపు అనేది ఆ ప్రతిపాదనకు స్వీకృతి. కంపెనీకి, సంభావిత వాటాదారుకూ మధ్య బంధించే కాంట్రాక్టుగా కేటాయింపు నిలుస్తుంది.

'కేటాయింపు' అనే పదానికి కంపెనీల చట్టంలో నిర్వచనాన్ని ఇవ్వలేదు. అయితే న్యాయస్థానపు తీర్పుల్లో దానికి నిర్వచనాన్ని ఇవ్వడం జరిగింది. గోపాల్ జాలాన్ అండ్ కో వి. కలకత్తా స్టాక్ ఎక్స్చేంజ్ అసోషియేషన్ లిమిటెడ్ అనే కేసులో వాటాల కేటాయింపును ఇట్లా నిర్వచించారు. "అంతకు ముందు వినియోగించని కంపెనీ వాటా మూలధనంలో ఒక వ్యక్తికి కొన్ని వాటాలను వినియోగించడం, ఆ కేటాయింపు వరకూ వాటాలు లేనట్లే. కేటాయింపు జరిగిన మీదటే వాటాలు అమలులోకి వస్తాయి.

అందువల్ల కేటాయింపు అనేది వినియోగంకాని వాటాలను తీసుకొనేందుకు సంభావిత వాటాదారు చేసిన ప్రతిపాదనకు స్వీకృతి తెలియజేయడమే. (సెం. 41 (2).

కేటాయింపును సాధారణ కాంట్రాక్టు దృష్టితో పరిశీలించినప్పుడు దానిని సముచితమైన అధికారంతో చేయాలి. ప్రతిపాదన చేసిన సముచితకాలం తర్వాత చేయాలి. ప్రతిపాదన చేసిన వారికి తెలియ జేయాలి. సంపూర్ణంగా, బేషరతుగా ఉండాలి. కేటాయింపులను తెలియజేసేముందు ప్రతిపాదనను వెనక్కు తీసుకోవచ్చు. ఈ అంశాల్ని కింద వివరించడమైంది.

**సముచితమైన అధికారం :** కంపెనీ డైరెక్టర్ల బోర్డు తీర్మానం ప్రకారం కేటాయింపును చేయాలి. డైరెక్టర్లు స్వాధికార దత్తత చేస్తే, అది నియమావళి ననుసరించి ఉండాలి.

**సముచితమైన కాలం :** వాటాల కోసం దరఖాస్తు స్వీకరించిన తర్వాత సముచితమైన కాలంలో వాటాల కేటాయింపు జరగాలి. రామ్‌గేట్ విక్టోరియా హోటల్ కంపెనీ వి. మోంటిఫీరో అనే వ్యక్తి జూన్ లో వాటాల కోసం దరఖాస్తు పెట్టాడు. అయితే వాటాల కేటాయింపు లేఖ అతనికి నవంబరులోనే వచ్చింది. వాటాలను తీసుకోవడానికి

BRAOU

పెట్టినప్పటికే కేటాయింపు లేఖ వచ్చేముందుగా వారు తమ దరఖాస్తును ఉపసంహరించుకోవచ్చు. అయితే చందా జాబితా తెరిచే కాలానికి 5 రోజులు ముందుగా వాటాల కోసం పెట్టిన దరఖాస్తును ఉపసంహరించుకోవడానికి వీల్లేదు. (సె. 72 (5). వాటాల కోసం దరఖాస్తులు పెట్టడం, వాటాల జారీ సుప్రసిద్ధం కానప్పుడు దరఖాస్తుల్ని ఉపసంహరించుకోవడం కొంతమంది చేస్తూ ఉంటారు. అట్లాంటి పద్ధతిని అరికట్టడానికి ఆ నిబంధనను విధించడమైంది. జారీ సుప్రసిద్ధమైతే వాటాలతో స్పెక్యులేషన్ చేసేవారు. తరువాత ప్రీమియమ్ వాటాలను అమ్ముతారు.

ఏమైనప్పటికీ సె. 71 (1) (2) లకు భిన్నంగా కేటాయింపు చేస్తే, కంపెనీ అందుకు బాధ్యులైన ఆఫీసర్లూ రూ. 5,000 మేరకు జరిమానాకు అర్హులైనప్పటికీ, కేటాయింపు మాత్రం సక్రమమైందే అవుతుందని సెక్షన్ 72 (3) తెలియజేస్తూన్నది.

## స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో వాటాలతో వ్యవహరించడం :

స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో వాటాను జాబితాలో చేరిస్తే, దాని ధరను ప్రజలకు తెలియజేస్తారు. వాటాలను సులభంగా అమ్మవచ్చు. కంపెనీ వాటాల్ని కొనుగోలు చేసే ఉద్దేశం గల వ్యక్తి ఆ వాటాల కొనుగోలు, అమ్మకాలు సులభంగా జరగాలని కోరుకుంటాడు. కాబట్టి తమ కంపెనీ వాటాల్ని స్టాక్ ఎక్స్ఛేంజ్ ద్వారా కొనుగోలు చేయవచ్చునని దరఖాస్తు పెట్టడమైందనో, దరఖాస్తు పెడతామనో పరిచయపత్రంలో పేర్కొనడం జరుగుతుంది. ఆవిధంగా పేర్కొనడం వల్ల వాటాల విలువ పెరుగుతుంది. వాటాలను స్టాక్ ఎక్స్ఛేంజ్ ద్వారా కొనుగోలు చేసుకోవడానికి అనుమతి లభించడంతో పెట్టుబడిదార్లు తమ ఉత్సాహాన్ని కనబరుస్తారు.

ఫలానాస్టాక్ ఎక్స్ఛేంజ్ నుంచి వాటాలతో వ్యవహరించడానికి అనుమతి కోసం దరఖాస్తు చేయడమైందని గాని చేయడమవుతుందని గాని పరిచయపత్రంలో ప్రకటించినట్లయితే పరిచయపత్రాన్ని జారీ చేసిన 10 రోజులకు ముందు అట్లాంటి అనుమతి కోసం దరఖాస్తు చేయకపోతే ఆ పరిచయపత్రం కింద చేసిన కేటాయింపు చెల్లనిదవుతుంది. చందా జాబితాలు ముగించిన తేదీ నుంచి 10 వారాలలో అనుమతి రాని పక్షంలో కూడా కేటాయింపు చెల్లనిదవుతుంది. (సె. 73(1)). 10 వారాల లోపల స్టాక్ ఎక్స్ఛేంజ్ అనుమతిని ఇవ్వకపోతే అనుమతి ఇవ్వడానికి నిరాకరించినట్లుగానే భావించడమవుతుంది. (సె. 73 (5). రెండు సందర్భాలలోనూ 10 వారాలు ముగిసిన 15 రోజుల లోపల స్టాక్ ఎక్స్ఛేంజ్ మీద ఫిర్యాదు చేస్తూ కేంద్రప్రభుత్వానికి కంపెనీ విజ్ఞప్తి చేసుకోవచ్చు. తన దృక్పథాన్ని తెలియజేయడానికి స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు కేంద్రప్రభుత్వం తగిన అవకాశాన్ని ఇచ్చి వాటాలతో వ్యవహరించ వలసిందిగా ఆదేశాన్ని జారీ చేయవచ్చు. లేదా అవసరమైన అనుమతిని నిరాకరించవచ్చు. సెక్యూరిటీల కాంట్రాక్టుల (క్రమబద్ధీ కరణ) చట్టం 1956 సెక్షన్ 22 కింద ఆ విధంగా చేయవచ్చు.

BRAOU

వాటాలను వ్యవహరించడానికి స్టాక్ ఎక్స్ఛేంజ్ అనుమతిని నిరాకరించినట్లయితే, పరిచయ పత్రం ఆధారంగా దరఖాస్తుదార్లు చెల్లించిన మొత్తాలను వడ్డీ లేకుండా వెంటనే కంపెనీ వాపసు చేయాల్సి ఉంటుంది. అట్లాంటి సొమ్మును 8 రోజుల లోపల వాపసు చేయకపోతే, ఆ మొత్తాన్ని సంవత్సరానికి 12% వడ్డీతో చెల్లించడానికి డైరెక్టర్లు సమిష్టిగా, అనేక రకాలుగా బాధ్యులవుతారు. అయితే తన దుష్ప్రవర్తన వల్లగానీ, నిర్లక్ష్యంవల్లగాని ఆ విధంగా జరగలేదని డైరెక్టరు నిరూపిస్తే అతను బాధ్యుడు కాదు (సె. 73 (2).

నిర్ణీతమైన స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో వాటాలను గాని, డిబెంచర్లను గాని వ్యవహరించడానికి అనుమతి మంజూరైతే, దరఖాస్తుదార్లు కేటాయించిన వాటాలపై అధికంగా సొమ్ము చెల్లిస్తే, ఆ సొమ్మును 8 రోజుల లోపుగా వడ్డీ లేకుండా వాపసు చేయాలి. అట్లా తిరిగి చెల్లించడంలో విఫలమైతే వడ్డీతో చెల్లించాల్సిన బాధ్యత డైరెక్టర్లపైన ఉంటుంది. అయితే తమ నిర్లక్ష్యం వల్ల గాని, సహా దుష్ప్రవర్తన వల్లగాని జరగలేదని నిరూపితమైతే డైరెక్టర్లు బాధ్యులు కారు. (సె. 73 (2ఎ)). చందాదార్ల సొమ్మును దీర్ఘకాలం కంపెనీలు ఉంచుకోవడానికి నిరోధించడానికి ఇట్లా చేయడమైంది.

ఒక చందాదారు తాను దరఖాస్తు చేసిన వాటాల కంటె తక్కువ వాటాలు కేటాయించబడితే ఎక్కువ సొమ్ము ప్రసక్తి వస్తుంది. ఈ ఎక్కువ సొమ్మును కేటాయింపు సొమ్ముగా సర్దుబాటు చేసుకోవచ్చు. మిగతా సొమ్మును

వాపసు చేయవచ్చు. చందాదారుకు ఏ మాత్రం వాటాల్ని కేటాయించకపోతే, అతను చెల్లించిన మొత్తం సొమ్మును వాపసు చేయాలి. అత్యధికంగా చందాలు వచ్చిన సందర్భంలో స్టాక్ ఎక్స్ఛేంజ్‌తో సంప్రదింపులు జరిపి కేటాయింపు పథకాన్ని రూపొందించడమవుతుంది. అందులో దరఖాస్తుదార్లను లాట్ల (Lots) ద్వారా ఎంపిక చేసుకొని, దరఖాస్తు చేసిన వాటికంటె తక్కువ వాటాలను కేటాయించడం జరుగుతుంది.

స్టాక్ ఎక్స్ఛేంజ్ అనుమతి వచ్చే వరకూ లేదా స్టాక్ ఎక్స్ఛేంజి మీద చేసిన ఫిర్యాదును కేంద్రప్రభుత్వం పరిష్కరించే వరకూ మొదటిసారిగా ప్రజలకు జారీ చేయగా వచ్చిన దరఖాస్తు సొమ్మును షెడ్యూలు బ్యాంకులో ఉంచాలి (సె. 73 (3). తగిన అనుమతి కోసం దరఖాస్తు పెట్టడమైందని పరిచయపత్రంలో ప్రకటించిన తర్వాత దరఖాస్తు పెట్టకపోయినా, అనుమతి రాకపోయినా, ప్రత్యేకమైన ఖాతాలో ఉన్న సొమ్మును సె. 73 (2) లో పేర్కొన్నట్లు చందాదారులకు తిరిగి చెల్లించాలి. అట్లా చేయకపోతే కంపెనీ, అందుకు బాధ్యులైన ప్రతి ఆఫీసరూ రూ 5,000 /- మేరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.

## కేటాయింపు మీద ఆంక్షల సార సంగ్రహం

కేటాయింపు షరతులకు సంబంధించి సెక్షను 69, 70, 72, 73 లను సంగ్రహంగా చెప్పవచ్చు. కనీసపు చందా మొత్తాన్ని స్వీకరించనిదే కేటాయింపు చేయరాదని సెక్షన్ 69 చెబుతున్నది.

ప్రయివేటు జారీల విషయంలో రిజిస్ట్రారుకు ప్రత్యామ్నాయ పరిచయ పత్ర నివేదికను దాఖలు చేయనిదే కేటాయింపు చేయరాదని సెక్షన్ 70 తెలియ జేస్తున్నది.

సెక్షన్లు 69, 70 లకు అతిక్రమించి చేసిన కేటాయింపు చెల్లగూడదని సెక్షన్ 71 తెలియపరుస్తున్నది.

చందా జాబితా తెరవక ముందు కేటాయింపును సెక్షన్ 72 నిషేధిస్తున్నది. ఇది లోప భూయిష్టమైనప్పటికీ ఈ సెక్షన్‌ను అతిక్రమించి చేసిన కేటాయింపు సక్రమమైందే.

స్టాక్ ఎక్స్ఛేంజ్ కి దరఖాస్తు చేయడమైందని పరిచయపత్రంలో పేర్కొన్న మీదట అనుమతి లభించక ముందు కేటాయింపు చేయడాన్ని సెక్షన్ 73 నిషేధిస్తున్నది. ఈ సెక్షన్‌ను ఉల్లంఘిస్తూ చేసిన కేటాయింపు లోపభూయిష్టమైంది. చెల్లనిది.

**కేటాయింపు వివరణ పత్రం** (Returns as to allotment) : కేటాయింపులకు సంబంధించిన వివరణ పత్రాన్ని రిజిస్ట్రార్‌కు కంపెనీ దాఖలు చేయాలి. కేటాయింపు జరిగిన 30 రోజుల లోపల దానిని దాఖలు చేయాలి. నగదుకు కేటాయించిన వాటాల వివరాలు (సె. 75 (1) (2) ). నగదుకు కాకుండా ఇతర ప్రతిఫలం కోసం కేటాయించిన వాటాల వివరాలు (సె. 75 (1) (బి) అందులో ఉండాలి.

నగదుకోసం కేటాయించిన వాటాల విషయంలో వివరణ పత్రంలో కేటాయింపుదార్ల పేర్లు చిరునామాలు, వృత్తులు ప్రతివాటా మీద చెల్లించిన మొత్తం వివరాలు ఉండాలి. కేటాయించిన ఈ వాటాలపై నగదు రాకపోతే వివరణపత్రంలో వాటిని చూపరాదు.

నగదు మినహా ఇతరత్రా ప్రతిఫలం కోసం కేటాయించిన వాటాల విషయంలో వివరణపత్రంలో పూర్తి వివరాలు ఉండాలి. వాటాలు కేటాయించబడిన అమ్మకపుదార్ల ఆస్తుల అమ్మకపు కాంట్రాక్టులను రిజిస్ట్రార్ తనిఖీ నిమిత్తం కంపెనీ సిద్ధపరచాలి. అట్లాంటి కేటాయింపుకు లిఖితపూర్వకమైన కాంట్రాక్టు లేకపోతే కేటాయింపు జరిగిన 30 రోజుల లోపల నమూనా కాంట్రాక్టు పత్రంలో మౌఖికకాంట్రాక్టు వివరాలను తెలియబరచాలి. లిఖిత పూర్వకమైన కాంట్రాక్టుకు అంటించే స్టాంపులను నమూనా కాంట్రాక్టు పత్రానికి కూడా అంటించాలి. (సె. 75 (2).

బోనస్ వాటాలను జారీచేస్తే వాటా నామమాత్రపు విలువ కేటాయింపుదారుల పేర్లు, చిరునామాలు వృత్తులు, బోనస్ వాటాల కేటాయింపుకు చేసిన తీర్మానపు ప్రతికి సంబంధించిన వివరాలన్నింటిని కేటాయింపు వివరణ పత్రంలో ఇవ్వాలి.

డిస్కౌంటుకు వాటాలను జారీ చేస్తే ఆ జారీకి సంబందించిన తీర్మానపు ప్రతి, కంపెనీ లాబోర్డు అనుమతించిన ప్రతి కేటాయింపు వివరణ పత్రంలో ఉండాలి. (సె. 75(1) (సి)).

B R A O U

వాటాల కేటాయింపు - వాటాల కోసం వచ్చిన దరఖాస్తు ప్రతిపాదనగా కంపెనీ తరపున కేటాయింపును సమ్మతిగా పరిగణించడం జరుగుతుంది. వాటాల కేటాయింపులో ప్రతికంపెనీ కొన్ని నియమాలను పాటించవలసి ఉంటుంది. ప్రతి కంపెనీ పరిచయపత్రాన్ని జారీచేసిన 120 రోజుల లోగా కనీసపు చందాను సమకూర్చుకోవలసి ఉంటుంది. ఏదైనా కంపెనీ ఈ నిబంధనను ఉల్లంఘించి వాటాలను కేటాయించినట్లయితే, ఆ కేటాయింపు చెల్లకూడనిదవుతుంది. (దరఖాస్తుదారుని తరపున) వాటాల మీద పిలుపులు - పిలుపు అనేది వాటాదారుని ఉద్దేశించి డబ్బులు చెల్లించమని కంపెనీ తరపున డిమాండ్.

వాటా ధ్రువపత్రం - ప్రతివాటాదారునికి వాటాల కేటాయింపు అనంతరం 3 నెలల లోగా కంపెనీ వాటాధ్రువపత్రాన్ని జారీ చేస్తుంది. అట్లాగే వాటాలబదిలీకి రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి దరఖాస్తుదారునికి 2 నెలల లోగా కంపెనీ వాటా ధ్రువపత్రాన్ని జారీ చేస్తుంది. ఈ ధ్రువపత్రం వాటాల సంఖ్య విలువను కలిగి కంపెనీ అధికారముద్ర జారీ చేస్తారు.

## 20.9 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. I. చందాపూచీ అంటే కంపెనీ లోని అన్నివాటలకు ప్రజలు చందావేస్తారు, ఒకవేళ ప్రజలు ముందుకు రానట్లయితే తామే ఆ మిగిలిన లేదా ప్రజలు చందా వేయని వాటాలకు చందావేసి తరవాత వాటిని మార్కెట్‌లో అమ్ముకుంటాం. అని ఇచ్చే హామీ లేదా గ్యారంటీ.

II. చందాపూచీ కమీషన్ అంటే ప్రజలు ఈ కంపెనీ వాటాలను కొనకపోతే తాము కొంటామని ఒప్పుకున్నందుకు చెల్లించే కమీషన్ వారు ఆ మిగిలిన వాటాలను ముందు కొని, తర్వాత మార్కెట్‌లో విక్రయించుకుంటారు.

బ్రోకరేజ్ అంటే కంపెనీలోని వాటాలను కొనండి అని ప్రజలను ప్రోత్సహించే వారికి చెల్లించే కమీషన్. వీరు ప్రజలను ప్రోత్సహిస్తారే కాని చందావేయరు.

2. I. **సాధారణ ఆంక్షలు**

1.సముచితమైన అధికారం

2. సముచితమైన సమయం

3. సరిఅయిన కమ్యూనికేషన్

4. బేషరతు పూర్వక, సమగ్రమైన కేటాయింపు

5. ఉపసంహరణ

3. I. "వాటాధ్రువపత్రం" అనేది కంపెనీ జారీ చేసిన పత్రం ఇందులో వాటాదారుని పేరు వాటాల సంఖ్య మొదలైన విషయాలు ఉంటాయి. ఇది కంపెనీ అధికారముద్రతో జారీ అవుతుంది.

## 20.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**A. ఈ కిందివాటికి 15 పంక్తులలోసమాధానాలు వ్రాయండి.**

1. చందాపూచీకమీషన్, బ్రోకరేజీకి మధ్యనున్న వ్యత్యాసమేమిటి?

2. వాటాను నిర్వచించండి వాటాధ్రువపత్రం అంటే ఏమిటి?

3. చందా జాబితాను తెరవడం అంటే ఏమిటి?



BRAOU

4. చందాపూచీ కమీషన్ చెల్లింపు విషయంలో ఏ షరతుల్ని కంపెనీ న్యాయశాస్త్రం విధిస్తుంది.

**B. ఈక్రింది ప్రశ్నలకు 30 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.**

5. కనీసపు చందా అంటేఏమిటి?

6. వాటాల కేటాయింపు మీద కంపెనీల చట్టం విధించిన ఆంక్ష లేమిటి?

7 అక్రమమైన కేటాయింపు అంటే ఏమిట? వాటి దుష్ఫలితాలేమిటి?

8. చందాపూచీ అంటే ఏమిటి? కంపెనీ వాటాలలో చందాపూచీ ప్రాముఖ్యం వివరించండి.

## 20.11 సిఫార్సు చేసిన పుస్తకాలు

| | |
|---|---|
| N.D. Kapoor | : Elements of Company Law (Sultan Chand & Sons, New Delhi) Chapter X. |
| Shukla and Gulshan | : Principles of Company Law (S.Chand & Co., New Delhi) Chapter XII. |

## 20.12 పదకోశం

**చందాపూచీ** కంపెనీ వాటాలను ఒక వేళప్రజలు కొనకపోతే తాము కొంటామని ఇచ్చే హామీ లేదా గ్యారంటీ.

**కనీసపు చందా –** బోర్డ్ ఆఫ్‌డైరెక్టర్లు కంపెనీ నిర్వహణకు కనీసం ఇంత మూలధనం కావాలని నిర్ణయించి పరిచయ పత్రంలో పేర్కొంటారు. దీనినే కనీసపు చందా అంటారు.

**వాటాల కేటాయింపు –** వాటాదరఖాస్తు అనేది ప్రతిపాదించిన వాటాల కేటాయింపు అంటే కంపెనీ సమ్మతి.

**వాటాధ్రువపత్రం –** కంపెనీ జారీ చేసిన పత్రం ఇందులో హటాదారుని పేరు, అడ్రసు, వాటాల సంఖ్య, విలువలు ఉంటాయి. కంపెనీ అధికారముద్రతో జారీ అవుతుంది.

BRAOU

# భాగం – 21 : సభ్యత్వం, సభ్యుల హక్కులు, బాధ్యతలు

## విషయక్రమం


21.0 ఉద్దేశాలు

21.1 పరిచయం

21.2 సభ్యత్వం

21.3 సభ్యుల రిజిష్టర్

21.4 సభ్యుల హక్కులు

21.5 సభ్యుల రుణబాధ్యత

21.6 సారాంశం

21.7 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

21.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

21.9 సిఫార్సు చేసిన పుస్తకాలు

21.10 పదకోశం


## 21.0 ఉద్దేశాలు

ఈభాగం ముఖ్యోద్దేశం మీకు వాటాదారులకు, సభ్యులకు మధ్య నున్న వ్యత్యాసాలు, సభ్యుల రిజిష్టరు, సభ్యుల హక్కులు, బాధ్యతలు మొదలైన విషయాలను పరిచయం చేయటం.

ఒకసారి ఈ ఖండికను పూర్తి చేసిన తర్వాత మీరు :

- వాటాదారులకు, సభ్యులకు మధ్యనున్న వ్యత్యాసాలను గుర్తించగలుగుతారు.
- సభ్యుల హక్కులను గురించి తెలుసుకోగలుగుతారు.
- సభ్యుల రుణబాధ్యతను వివరించగలుగుతారు.

BRAOU

## 21.1 పరిచయం

సభ్యుల సమిష్టి కలయికనే కంపెనీగాను, ప్రత్యేకమైన వ్యక్తిత్వమున్న సంస్థగాను ఏర్పడుతుంది. సంస్థాపన పత్రంలో సంతకం చేసిన వారందరూ కంపెనీలో సభ్యులవటానికి ఒప్పుకున్నట్లుగా భావించడమవుతుంది. కంపెనీ రిజిష్టరయిన తర్వాత సభ్యుల రిజిష్టర్‌లో వారందరి పేర్లు నమోదు చేస్తారు. అంతేకాక ఇంకెవరైనా వ్యక్తులు సభ్యులుగా చేరతామని వ్రాతపూర్వకంగ తెలియజేస్తే వారిపేర్లను కూడా రిపజిష్టరులో నమోదు చేసి, వారిని కూడ కంపనీ సభ్యులుగా పరిగణిస్తారు.

## 21.2 సభ్యత్వం.

**సభ్యులు – వాటాదార్లు**

సెక్షన్ 41 ప్రకారం, కంపెనీ సభ్యుడంటే, సభ్యుల రిజిష్టర్‌లో నమోదైన వ్యక్తి ఎందుకంటే అతను సభ్యునిగా ఉండటానికి అంగీకరించిన వ్యక్తి.. సంస్థాపన పత్రానికి చందాదారు, కంపెనీలో వాటాలున్న వ్యక్తిని వాటాదారు అంటారు. వాటా పరిమిత,కంపెనీ విషయంలో సభ్యులు, వాటాదారులు అనే పదాలకు అర్థం ఒకటేనని చెప్పవచ్చు. అయితే ఇక్కడ కూడా ఒకానొక సమయంలో ఒక సభ్యుడు వాటాదారు కాకపోవచ్చు. ఉదాహరణకు రామ్ తన వాటాలను శ్యామ్‌కు అమ్ముతాడు. అయితే ఆ బదిలీ ని కంపెనీ ఇంకా నమోదు చేయలేదనుకోండి. అందువల్ల శ్యామ్ వాటాదారుకాగా, రామ్ సభ్యునిగానే ఉంటాడు. బదిలీని కంపెనీ నమోదు చేసే వరకూ ఈ పరిస్థితి కొనసాగుతుంది. రామ్ చనిపోయినా పరిస్థితి అట్లాగే ఉంటుంది. అయితే వాటాలు వారసులకు బదిలీ కాకుండా ఉండి ఉండాలి

పూచీ పరిమిత కంపెనీ లేదా వాటా మూలధనం లేని అపరిమిత కంపెనీ విషయంలో – సభ్యుడు వాటాదారు కాడు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ సభ్యుడు దాని వాటాదారు కాడు.

ఏమైనప్పటికీ, కంపెనీ సభ్యులుగానీ, వాటాదారులుగానీ సమిష్టిగా కంపెనీ భాగస్వాములవుతారు. అయితే సభ్యులతో నిమిత్తం లేకుండా కంపెనీకి ప్రత్యేక అస్థిత్వమున్నదని మనం ఇదివరకే తెలుసుకున్నాం.

**సభ్యులు ఎవరు అవుతారు?**

కాంట్రాక్టులో ప్రవేశించే అర్హత గల ఎవరైనా కంపెనీలో సభ్యుడు కావచ్చు. అయితే కంపెనీ నియమావళి కొంతమంది వ్యక్తులు కంపెనీలో సభ్యులు కావడానికి వీల్లేదని ఆంక్షలు విధించవచ్చు. ఇక్కడ మైనరు,దివాలాదారు, విదేశీయుడు, భాగస్వామ్య సంస్థ, కంపెనీ సభ్యులుగా కావడానికి అవకాశముందేమోనని పరిశీలిద్దాం.

**మైనర్ :** మైనరంటే 18 సంవత్సరాల వయస్సు నిండని వ్యక్తి. అతనికి కాంట్రాక్టులో ప్రవేశించే అర్హత లేదు. సాధారణ న్యాయశాస్త్ర ప్రకారం మైనరుతో కాంట్రాక్టు చెల్లదు. పలనియప్ప మొదలియార్ వి. అఫీషియల్ లిక్విడేటర్, పశుపతి బ్యాంకు లిమిటెడ్ అనే కేసులో, పశుపతి బ్యాంక్ లిమిటెడ్ అనే కంపెనీలో ఒక తండ్రి తన మైనరు కూతురు పేరు మీదుగా వాటాల కోసం దరఖాస్తు పెట్టాడు. ఆమె పేరుతో మైనరు కింద కంపెనీ వాటాలను రిజిష్టరు చేసింది. ఆ తర్వాత కంపెనీ దివాలా తీసింది మైనరుతో అగ్రిమెంట్ చెల్లదనే, వాటాలకు తండ్రి కూతురు తరుపున కాంట్రాక్టులో ప్రవేశించడం న్యాయబద్ధం కాదనీ, కంపెనీ దివాలకు ఆయన చందా చెల్లించనక్కర్లేదని కోర్టు తీర్పు ఇచ్చింది.

దరఖాస్తుదారు మైనరని డైరెక్టర్లకు తెలియదనుకోండి. సభ్యుల రిజిష్టరులో అతని పేరును నమోదు చేస్తారు. అతను మైనరని తెలిసిన తర్వాత ఆ కేటాయింపును కంపెనీ రద్దు చేయవచ్చు. మైనరు కూడా తన మైనారిటీ సమయంలో ఎప్పుడైనా కేటాయింపును రద్దు చేసుకోవచ్చు. రెండు సందర్భాల్లోనూ మైనరు చెల్లించిన మొత్తాన్ని వాపసు చేయవల్సి ఉంటుంది. కేటాయింపును ఎవ్వరూ రద్దు చేసుకోకపోతే, మైనారిటీ వెళ్లనప్పుడు పిలుపుల మీద అతను సొమ్ము చెల్లించనక్కర్లేదు. అతను మేజరు అయినప్పుడు, తాను సభ్యునిగా కొనసాగడానికి ఇష్టపడకపోతే, మైనారిటీ మిషమీద తన బాధ్యతను అతను రద్దు పరుచుకోవాలి. లేకపోతే తర్వాత రద్దు చేసుకోవడానికి వీలు లేదు. ఎస్టోపెల్ సూత్రం ప్రకారం సభ్యునిగా అతను బాధ్యతను స్వీకరించాల్సి ఉంటుంది.

నియమావళి నిషేధిస్తే తప్ప ఇంగ్లాండ్‌లో మైనరు కంపెనీలో సభ్యునిగా చేరవచ్చు. మనదేశంలో కూడా, 1973లో మైనరు సభ్యుడు కావడానికి లిఖిత పూర్వకమైన అగ్రిమెంటును అతని తరపున న్యాబద్ధమైన సంరక్షకుడు చేయవచ్చునని కంపెనీ లా బోర్డు నిర్ణయించింది. అట్లాగే పూర్తిగా చెల్లింపులు జరిగిన వాటాల విషయంలో మైనరు పేరుతో గల వాటాల బదిలీని సంరక్షకుని ద్వారా చేయవచ్చు. దివాన్ సింగ్ వి. మినర్వా ఫిలిమ్స్ అనే కేసులో మైనరుతో ఏవిధమైన బాధ్యతలు లేనప్పుడు మైనరు వాటాలను కొనడానికి, ఉంచుకోవడానికి అభ్యంతరమేమి లేదని గమనించడమైంది. పాక్షికంగా చెల్లించిన వాటాలను మైనరుకు బదిలీ చేసే విషయంలో మైనారిటీ ఉన్నంతకాలం పిలుపుల మీద సొమ్ము చెల్లించే బాధ్యత బదిలీదారు పైనే ఉంటుంది.

**దివాలా :** కంపెనీ వాటాదారు దివాలా తీస్తాడనుకోండి. అప్పుడు అతని ఆస్తి అంతా, వాటాలతో సహా, ఆఫీషియల్ అసైనీ లేదా రిసీవర్ అధీనంలో ఉంటాయి. కంపెనీల సభ్యుల రిజిష్టరులో అతని పేరు ఉన్నంతకాలం, వాటాదారు సభ్యునిగానే కొనసాగుతూ, సమావేశాలకు హాజరవుతూ వోటు వేయవచ్చు.

**భాగస్వామ్య సంస్థ :** భాగస్వామ్యం న్యాయాత్మక వ్యక్తి కాదు. కాబట్టి కంపెనీలో సభ్యత్వాన్ని స్వీకరించడానికి వీల్లేదు. అయితే భాగస్థులు సమిష్టిగాకంపెనీలో వాటాల్ని తీసుకోవచ్చు. మామూలుగా రిజిష్టరులో మొదటి పేరుగల వ్యక్తికి వాటాధ్రువ పత్రాలూ డివిడెండ్ వారంట్లూ, సమావేశపు నోటీసులు పంపుతారు. A,B అనేవారు భాగస్థులైతే వారి వాటాలను రెండు బ్లాక్‌లలో ఉంచుకోవచ్చు. ఒక బ్లాక్‌లో A పేరు మొదటగారెండో బ్లాక్‌లో B పేరు మొదటగా ఉండవచ్చు. ఈ విధంగా ఎవరో ఒకరు కంపెనీ సమావేశాల్లో పాల్గోవచ్చు. సమిష్టి వాటాదార్లు సమిష్టిగా, వ్యక్తిగా చెల్లింపులు వేయడానికి బాధ్యులవుతారు.

**విదేశీయుడు :** విదేశీయుడు కంపెనీలో సభ్యుడు కావచ్చు కంపెనీ గల దేశం అతని దేశంతో యుద్ధానికి దిగితే, అతను విదేశీ శత్రువు అవుతాడు. యుద్ధ కాలంలో కంపెనీ సభ్యునిగా అతని హక్కులు తాత్కాలికంగా నిలిపివేయబడతాయి.

**కంపెనీ :** ఒక కంపెనీలో మరో కంపెనీ వాటాదారుగా కావడమెట్లా? కంపెనీ న్యాయాత్మకమైన వ్యక్తి. అందువల్ల ఇతర కంపెనీలో వాటాలను కొని, సభ్యునిగా ఉండవచ్చు. ఒక కంపెనీకి మరో కంపెనీలో మోజారిటి వాటాలు ఉంటే, దానిని మరో కంపెనీ హోల్డింగ్ కంపెనీ అంటారు ఆ మరో కంపెనీని సబ్సిడియరీ కంపెనీ అంటారు.

అయితే తన వాటాలను కంపెనీ ఉంచుకోవడాన్ని నిషేధించడమైంది. కంపెనీల చట్టం సెక్షన్ 77 (1) ప్రకారం ఒక కంపెనీ తన సొంత వాటాలను కొనడానికి వీల్లేదు. తనకోసం గానీ, హోల్డింగ్ కంపెనీ కోసం గానీ వాటాలు కొనడానికి కంపెనీ ఎవ్వరికీ డబ్బు అప్పుగా ఇవ్వడానికి వీల్లేదు. సెక్షన్ 77 (2) పైఅంశాలకు భిన్నంగా ప్రవర్తించిన ఆఫీసర్లు రూ 1,000 అపరాధ సుంకంగా చెల్లించుకోవాలి. అయితే ఈ నిషేధం మామూలు వ్యాపార సరళిలో డబ్బు అప్పుగా ఇచ్చే బ్యాంకింగ్ కంపెనీకి వర్తించదు. (సె. 75 (2) (ఎ).

సెక్షన్ 42 కింద ఒక సబ్సిడియరీ కంపెనీ తన హోల్డింగ్ కంపెనీలో సభ్యునిగా ఉండటానికి వీల్లేదు. హోల్డింగ్ కంపెనీ నుంచి సబ్సిడియరీ కంపెనీకి వాటాల కేటాయింపుగానీ, బదిలీ గానీ చెల్లదు.

**సభ్యత్వాన్ని పొందే పద్ధతులు :** ఒక వ్యక్తి కంపెనీలో సభ్యుడు కావడానికి ఎన్నో పద్ధతులున్నాయి. సంస్థాపన పత్రానికి చందాదారైన సభ్యుడు కావచ్చు డైరెక్టరుగా అర్హత వాటాలు స్వీకరించి సభ్యుడు కావచ్చు. కంపెనీ జారీ చేసిన వాటాలకు దరఖాస్తు పెట్టి కేటాయింపు పొంది, సభ్యుడు కావచ్చు. మరో వ్యక్తి నుంచీ వాటాలు కొని, బదిలీ చేయించి సభ్యుడు కావచ్చు. వారసత్వం ద్వారా, ఎస్టోపెల్ ద్వారా కూడా సభ్యుడు కావచ్చు.

B R A O U

సంస్థాపన పత్రానికి చందాదారులు అయినవారిని సభ్యులుగా పరిగణిస్తారు. కంపెనీని రిజిష్టర్ చేసినప్పుడు, సభ్యుల రిజిష్టర్‌లో వారి పేర్లు నమోదువుతాయి. (సె. 43 (1). ఈ చందాథారులు వాటాలకోసం దరఖాస్తులు పెట్టుకోనక్కరలేదు. వాటాల కేటాయింపు జరగనక్కర్లేదు. ఒక వ్యవస్థాపకుడు అసత్య వర్ణన చేశాడనే కారణంవల్ల సంస్థాపన పత్రానికి చందాదారైన వ్యక్తి వాటాలు తీసుకోక కాంట్రాక్టును రద్దుపరచడానికి వీల్లేదు. (మెటల్ కావి స్ట్యాంట్స్ వి. లిమిటెడ్. రిలార్డ్ లర్గన్స్ కేసు) సంస్థాపన పత్రంలో సంతకం చేసిన విధంగా అతను వాటాలను తప్పకుండా తీసుకుని చెల్లించాలి.

ఒక వ్యక్తి డైరెక్టరుగా నియమితుడయ్యే ముందు నియమావళిలో పేర్కొన్న విధంగా కొన్ని వాటాలను తీసుకొనేందుకు ప్రమాణం చేయాలి. ఈ అర్హత వాటాలను తీసుకోవడం ద్వారా సంస్థాపన పత్రానికి చందాదారుగా అతను కంపెనీకి సభ్యుడవుతాడు.

ఒక వ్యక్తి సభ్యునిగా ఉండటానికి లిఖితపూర్వకంగా అంగీకారం తెలిపితే, సభ్యుల రిజిష్టర్‌లో ఎవరి పేరు నమోదై ఉంటే అతను కంపెనీ సభ్యుడవుతాడు. సర్వ సాధారణంగా అట్లాంటి సభ్యత్వం వాటాలకోసం దరఖాస్తు పెట్టినప్పుడు, కేటాయింపు జరిగినప్పుడు, అమ్మకందారు నుంచి కొనుగోలుదారుకు వాటాల బదిలీ

జరిగినప్పుడు లభిస్తుంది. పాఠం 20 లో దరఖాస్తు, కేటాయింపు పద్ధతిని చూశాం. B నుంచి A వాటాలు కొన్నపుడు ఇద్దరూ సంతకం చేసిన లిఖితపూర్వకమైన దరఖాస్తును B నుంచి A కువాటాలను బదిలీ చేయడానికి కంపెనీకి పెట్టడమవుతుంది. అవసరమైన పద్దులకోసం B వాటాధ్రువపత్రంతో పాటు దీనిని పంపడమవుతుంది. బదిలీని కంపెనీ ఆమోదిస్తే A కు కొత్త సర్టిఫికేట్ ఇవ్వడమవుతుంది. సభ్యుల రిజిస్టర్‌లో నమోదైన తర్వాత A సభ్యుడు అవుతాడు. వాటాలను అమ్మినపుడు కొనుగోలుదారుకు వాటా ధ్రువపత్రాన్ని ఇవ్వడం అమ్మకందారు సంతకం చేసిన బదిలీ దరఖాస్తు ఇవ్వడం సర్వసాధారణం. అప్పుడు బదిలీ పత్రంలో కొనుగోలుదారు పేరు ఉదహరించకపోవచ్చు. ఆ పత్రాన్ని ఖాళీ బదిలీ పత్రం అంటారు. ఇప్పుడు కొనుగోలుదారు ఆ వాటాల్ని మళ్లీ అమ్మవచ్చు. రెండో కొనుగోలుదారుకు అతడు ఖాళీ బదిలీ పత్రాన్ని, వాటా ధ్రువపత్రాన్ని ఇస్తాడు. ఆ వ్యక్తి వాటాలను కొంటే దాని మీద సంతకం చేసి వాటా ధ్రువపత్రంతో పాటు తన పేరులో రిజిస్టర్ చేయడానికి కంపెనీకి పంపించవచ్చు. అది జరిగినపుడు అతను కంపెనీలో సభ్యుడవుతాడు.

సభ్యుడు మరణిస్తే అతని న్యాయాత్మక వారసునికి వాటాలు సంక్రమిస్తాయి. చనిపోయిన వాటాదారు స్థానంలో ఆ వారసుని పేరు సభ్యుల రిజిస్టర్‌లో చేర్చడం జరుగుతుంది. ఈ వాటాల బదిలీని 'సంక్రమణ' అంటారు. దీనిని పాఠం 23లో సవిస్తరంగా వివరించడం జరిగింది ఇక్కడ బదిలీ పత్రం అవసరమేమీలేదు.

ఎస్టొపెల్ అంటే తిరస్కరించడానికి మీ చర్య ద్వారా మీకు మీరే నిరోధించబడడం, ఉదాహరణకు కంపెనీ సభ్యుల రిజిస్టర్‌లో మీ పేరు తప్పుగా నమోదు అయిందనుకోండి. ఆ విషయం మీకు తెలుసు ఒప్పుకొన్నారు. మీరు కంపెనీ సమావేశాలకు హాజరవుతున్నారు. డివిడెండ్ వారంట్లను కూడా స్వీకరిస్తున్నారు. ఒకవేళ కంపెనీ పరిసమాప్తి చెందిందనుకోండి. మీ పేరు ఎదుట వ్రాసిన వాటాల పై మిగిలిన సొమ్మును చెల్లించమని కంపెనీ మిమ్మల్ని అడిగిందనుకోండి. అప్పుడు మీరు ఆ విధంగా చెల్లించాల్సిందే. దశలో మీ సభ్యత్వాన్ని కాదనడానికి వీల్లేదు. మీ పేరు తప్పుగా నమోదైందని తెలుసుకున్న రోజున సభ్యత్వాన్ని మీరు కాదని ఉండాల్సింది.

**సభ్యత్వం రద్దు :** ఎప్పుడు ఒక వ్యక్తి సభ్యుడు కాకుండా పోతాడు? కంపెనీ సభ్యుల రిజిస్టర్ నుంచి ఒక పేరును తొలగిస్తే, అప్పట్నుంచీ అతను సభ్యుడు కాకుండా పోతాడు. కింద పేర్కొన్న సందర్భాలలో ఆ పరిస్థితి ఏర్పడుతుంది.

1. అతను తన వాటాల్ని మరో వ్యక్తికి అమ్మితే, బదిలీ పత్రాన్ని, కంపెనీకి దాఖలు చేస్తే,

2. అతను చనిపోతే, వారసుని పేరిట వాటాలు రిజిస్టరైతే.

3. అతను దివాలదారుగా నిర్ణయించబడితే, ఆఫీషియల్ రిసీవర్ లేదా అసైనీ ప్రతిఫలం కోసం అతని వాటాలను మరో వ్యక్తికి బదిలీ చేస్తే.

4. పిలుపులపై సొమ్ము చెల్లించని కారణంగా అతని వాటాలను జప్తుచేస్తే.

5. లీన్ హక్కు ద్వారా కంపెనీ అతని వాటాలను బలవంతంగా అమ్మివేస్తే.

6. అక్రమమైన కేటాయింపు ద్వారాగానీ, పరిచయపత్రంలో తప్పుడు ప్రకటనలు ఉండటం వల్ల వాటాలు తీసుకొనే కాంట్రాక్టును రద్దు చేసుకొంటే.

7. వాటాలు విమోచనీయ అధిక్యపు వాటాలైతే, వాటిని కంపెనీ తిరిగి చెల్లిస్తే,

8. కంపెనీ పరిసమాప్తి చెందితే.

చివరి సందర్భంలో అతను సభ్యుడిగా తొలగిపోతాడు. గానీ, కంపెనీ, అప్పుల్ని చెల్లించడానికి తాను చెల్లించని వాటాల మీద పైకం చెల్లించే బాధ్యత అతని పై ఉంటుంది. అదే విధంగా మిగులు నిధులు ఏమైనా వుంటే, వాటిని పంచుకోవచ్చు.

BRAOU

## అవగాహన ప్రశ్న – 1

I. కంపెనీలో సభ్యులుగా ఎవరు కావచ్చు?

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

II. సభ్యులుగా చేరే పద్ధతులను వ్రాయండి.

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

## 21.3 సభ్యుల రిజిష్టర్

కంపెనీ చట్టం సెక్షన్ 160 ప్రకారం ప్రతి కంపెనీ సభ్యుల రిజిష్టర్‌ను పెట్టాలి. అందులో కింది వివరాలను వ్రాయాలి. (ఎ) ప్రతి సభ్యుని యొక్క పేరు, చిరునామా, వృత్తి, (బి) వాటా మూలధనం గల కంపెనీ అయితే, ప్రతి సభ్యునికిగల వాటాలు, వాటిపై చెల్లించిన సొమ్ము, వాటి నంబరు (సి), రిజిష్టర్‌లో ప్రతి సభ్యుని పేరు నమోదు చేసిన తేదీ (డి) సభ్యునిగా వైదొలగిన తేదీ.

ఏవైనా వాటాలను స్టాక్‌గా మార్పిడి చేస్తే, ప్రతి సభ్యునికి గల స్టాక్‌ను రిజిష్టర్ చూపుతుంది. సె 150 (1).

పైన పేర్కొన్న విధంగా రిజిష్టర్‌ను మెయింటెయిన్ చేయకపోతే కింది విధంగా శిక్ష పడుతుంది. వైఫల్యం జరిగిన కాలానికి కంపెనీ, అందుకు బాధ్యుడైన ప్రతి అధికారి రోజుకు రూ. 50 చొప్పున అపరాధ సుంకం చెల్లించాల్సి ఉంటుంది.

**సభ్యుల సూచీ :** యాభై సభ్యుల కంటేఎక్కువ మంది గల ప్రతి కంపెనీ సభ్యుల రిజిష్టర్‌తో పాటు సభ్యుల సూచీని కూడా ఉంచాలి. రిజిష్టర్‌లో ఒక సూచీఉంటే ప్రత్యేకంగా సూచీని ఉంచనక్కర్లేదు. (సె. 151). రిజిష్టర్‌ఉండేస్థానంలో ఒక సూచీని కూడా ఉంచాలి. సె. 151(3) ఆ రెండింటినీ కంపెనీ రిజిష్టరు ఆఫీసులోనే ఉంచాలి. (సె. 163) లేదావాటిని ఒకే నగరంలో గానీ, పట్టణంలో గాని వివిధ ప్రదేశాల్లో ఉండవచ్చు. అయితే వాటాదార్ల ప్రత్యేక తీర్మానం దానికి కావాలి. ప్రతిపాదిత తీర్మానాన్ని ముందుగా రిజిస్ట్రార్‌కు పంపించాలి. (సె. 163 (1)).

**రిజిష్టరును మూసివేయడం :** సభ్యుల రిజిష్టర్‌ను సంవత్సరం మొత్తం మీద 45 రోజులకు మించకుండా మూసివేయవచ్చు. అయితే ఏ సందర్భంలోనూ 30 రోజులకు మించి మూసివేసి ఉంచరాదు. ఏడురోజులకు ముందుగా మూసివేయడాన్నిపత్రికల్లో ప్రకటించాలి. (సె. 154). సభ్యుడు ఎవరు ఆ సంవత్సరానికి ఎవరికి డివిడెండ్లు చెల్లించాలి. ఆ కాల వ్యవధిలో బదిలీలను నమోదు చేయడమైందా అనే విషయాన్ని తెలుసుకోవడానికి సభ్యుల రిజిష్టర్‌ను మూసివేస్తారు.

**రిజిష్టర్‌ను అందరూ తనిఖీ చేయడం :** సభ్యుల రిజిష్టర్, సూచీ - రెండూ పబ్లిక్ పత్రాలు. రిజిష్టర్ మూసి ఉన్నప్పుడు తప్ప వ్యాపార వేళల్లో కనీసం రెండు గంటల పాటు వాటిని ప్రజలు తనిఖీ చేయవచ్చు. వాటాదార్ల



BRAOU

ఉచితంగా తనిఖీ చేయవచ్చు. బయటివారు మాత్రం ప్రతిసారీ తనిఖీకి ఒక్క రూపాయి చొప్పున చెల్లించాలి. (సె. 163)(2) తనిఖీ చేసే వ్యక్తి రిజిష్టర్‌నుంచీ ఏమైనా ఎత్తి వ్రాసుకోవచ్చు. ప్రతి వంద మాటలకు నిర్ణీతమైన రుసుము చెల్లించిన మీదట రిజిష్టర్ ప్రతిని కంపెనీ సప్లయ్ చేయాల్సి ఉంటుంది . సె. 163 (3).

సెక్షన్ 164 ప్రకారం సభ్యుల రిజిష్టర్ అందులో ఉన్న విషయాలకు ప్రాథమిక సాక్ష్యంగా పరిణమిస్తుంది. అది అట్లు కంపెనీకి అందులోని వాటాదారులకూ విలువైన దస్తావేజు వంటిది. ఆ రిజిష్టర్ ఋణదాతలకు కూడా ఎంతో ముఖ్యమైనది. ఎందుకంటే అందులోని సభ్యుల పేర్లను బట్టి ఋణదాతలు వ్యవహారాలు జరుపుతూ ఉంటారు.

**సభ్యుల రిజిష్టర్ సవరణ :** వాటాదారు కాని వ్యక్తి పేరు రిజిష్టర్‌లోకి ఎక్కిందనుకోండి. లేదా ఒకసభ్యుని పేరు రిజిష్టర్‌లోకి ఎక్కలేదనుకోండి. అవసరమైన సవరణలు చేసే హక్కు డైరెక్టర్ల బోర్డుకు మాత్రమే ఉంది. తప్పుగా పేరు నమోదుచేయడం, పేరును అసలే నమోదు చేయడానికి తగిన కారణం లేకపోతే ఏదైనా వివాదం వుంటే, సెక్షన్ 155 కింద బాధిత వ్యక్తి కానీ, కంపెనీ సభ్యుడు కాని రిజిష్టర్ సవరణ నిమిత్తం కోర్టుకు దరఖాస్తు పెట్టుకోవచ్చు.

కింద పేర్కొన్న సందర్భాలలో రిజిష్టర్‌ను సవరించడానికి కోర్టు ఉత్తర్వును జారీ చేస్తుంది. (1) సభ్యుల రిజిష్టర్‌నుంచీ ఒక వ్యక్తి పేరును తప్పుగా తొలగించినప్పుడు (బార్టన్ వి. లండన్ అండ్ నార్త్ వెస్టర్న్ రైల్వే కంపెనీ) (2) కంపెనీ పరిచయపత్రంలోని తప్పుడు లేదా మోసంతో కూడుకున్న ప్రకటనల వల్ల ప్రేరేపితుడై ఒక వ్యక్తి వాటాలు కొన్నప్పుడు (స్టూవర్ట్ కేసు) (3) కంపెనీ నియమావళి ప్రకారం వాటాల కేటాయింపు లేనప్పుడు, అది సక్రమం కానప్పుడు (వసుదేవ్ కటారుక వి. ధనబాద్ ఆటోమొబైల్స్ (4) సముచిత కాలంలోపల కేటాయింపు చేయకపోతే సె. 155 (1) (బి) (5) వాటాల బదిలీని అక్రమంగా రిజిష్టర్ చేసినప్పుడు లేదా బదిలీని రిజిష్టర్ చేయడానికి కంపెనీ నిర్లక్ష్యం చేసినప్పుడు లేదా నిరాకరించినప్పుడు (స్టాండర్ ఐరన్ అండ్ స్టీల్ కేసు) సెక్షన్ 111 కింది ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిని చేసుకోవచ్చు. (6) ఋణబాధ్యత నుంచి తప్పించుకోవడానికి వాటాలను బదిలీ చేసినప్పుడు (7) ఫోర్జరీ చేసిన బదిలీ మీద కంపెనీ వ్యవహరించి అసలు యజమాని పేరును సభ్యుల రిజిష్టర్ నుంచి తొలగించినప్పుడు బ్రాహియా అండ్ శాన్‌ఫ్రాన్సిస్కో రైల్వే కంపెనీ కేసు, సొసైటీ జనరల్ డి పారిస్ వి. వాకర్ (8) వాటాలను అనుచితంగా డిస్కౌంట్‌కు జారీ చేసినప్పుడు (9) వాటాలను అనుచితంగా జప్తుచేసినప్పుడు (10) వాటాలకు దరఖాస్తు అనేది షరతు, ఆ పూర్వపు షరతును మన్నించనప్పుడు.

తప్పుగాని, ఆలస్యంగానీ, వైఫల్యంగానీ ఏ తేదీన జరిగిందో ఆ తేదీన సవరణ జరిగినట్లుగా భావించడమవుతుంది. (పన్నాలాల్ సూద్ వి. జగ్‌జిత్ డిస్టిలింగ్ అండ్ అలైడ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్) రిజిష్టర్‌ను సవరిస్తూ కోర్టు ఉత్తర్వును జారీ చేసిన 30 రోజుల లోపల రిజిష్టర్ సవరణ నోటీసును రిజిస్ట్రార్‌కు కంపెనీ దాఖలు చేయాలి. (సె. 156).

**సభ్యుల విదేశీ రిజిష్టర్ :** నియమావళి అనుమతిస్తే సెక్షన్ 152 కింద విదేశీ వాటాదారులున్న కంపెనీ ఆ సభ్యుల కోసం విదేశాలలో బ్రాంచి రిజిష్టర్‌నుఉంచవచ్చు.

## 21.4 సభ్యుల హక్కులు

కంపెనీ సభ్యులకి కొన్ని హక్కుల్ని కంపెనీల చట్టం ఇచ్చింది. కొన్ని హక్కుల్ని కంపెనీ సంస్థాపన పత్రం, నియమావళి కట్టబెట్టింది.కొన్ని హక్కులు కాంట్రాక్టు చట్టం కింద లభిస్తాయి. పైన పేర్కొన్న హక్కుల్ని వరసగా శాసనాత్మక హక్కులు పత్రసహిత హక్కులు, సాధారణ న్యాయశాస్త్ర హక్కులు అని పిలవవచ్చు. సాధారణ న్యాయశాస్త్ర హక్కులకు ఉదాహరణగా పరిచయపత్రంలో తప్పుడు ప్రకటన ఉన్నప్పుడు వాటాల కేటాయింపును తిరస్కరించడంగా పేర్కొనవచ్చు. కింద పేర్కొన్న కొన్ని ముఖ్యమైన హక్కులు కంపెనీ న్యాయశాస్త్రం ఇచ్చినటువంటివి.

**శాసనాత్మక హక్కులు**

కంపెనీ న్యాయశాస్త్రం సభ్యులకు ఇచ్చిన హక్కుల్ని కంపెనీ సంస్థాపన పత్రంగాని, నియమావళిగానీ తొలగించలేదు సవరించలేదు.

BRAOU

1. నిర్ణీతమైన రుసుం చెల్లించి సంస్థాపన పత్రం నియమావళి పొందే హక్కు (సె. 39).

2. మూధనాన్ని పెంచినప్పుడు వాటాలు కొనేందుకు ఆధిక్యత (సె. 81).

3. వాటాలను బదిలీ చేసే హక్కు (సె. 82).

4. సభ్యుని హక్కుల్లో తేడా ఏమైనా వస్తే నిర్ణయానికి కోర్టుకు దరఖాస్తు పెట్టుకొనే హక్కు (సె. 107).

5. వాటా ధ్రువపత్రాన్ని స్వీకరించే హక్కు. (సె. 113).

6. సభ్యుల రిజిష్టర్‌ని డిబెంచరుదార్ల రిజిష్టర్‌ని వార్షిక వివరణ పత్రాలను తనిఖీ చేసే హక్కు (సె. 163).

7. శాసనాత్మక నివేదికను పొందే హక్కు సె. 165 (2).

8. కంపెనీ పిలవనప్పుడు వార్షిక సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకొనే హక్కు (సె. 167).

9. సమావేశాల నోటీసును పుచ్చుకొనే , సమావేశాలకు హాజరయ్యే, వోట్ చేసే హక్కు (సె 171).

10. అసాధారణ, సాధారణ సమావేశాల్ని ఏర్పాటు చేయడానికి కంపెనీ లా బోర్డుకు దరఖాస్తు పెట్టుకొనే హక్కు. (సె. 186).

11. సాధారణ సమావేశపు మినిట్స్‌ను పొందే హక్కు (సె. 196). (2)

12. వార్షిక ఖాతాల, ఆడిటర్ల నివేదికల ప్రతులను పొందేహక్కు సె.210, 219).

13. సాధారణ వార్షిక సమావేశంలో ఆడిటర్ల, డైరెక్టర్ల నియామకంలో పాల్గొనే హక్కు (సె. 224, 225).

14. కంపెనీ వ్యవహారాల శోధనకు ఉత్తర్వులు జారీ చేయడానికి కంపెనీ లాబోర్డుకు దరఖాస్తులు పెట్టే హక్కు (సె. 235).

15. పీడింపు, దుర్నిర్వహణ విషయంలో ఉపశమనం కోసం హైకోర్టుకు పిటిషన్ పెట్టుకొనే హక్కు (సె. 397, 398).

16. కంపెనీ పరిసమాప్తికి హైకోర్టుకు దరఖాస్తు పెట్టుకొనే హక్కు (493).

ఈ హక్కుల్ని మరో విధంగా వర్గీకరించవచ్చు. బాలెంటైన్ అనే వ్యక్తి తన పుస్తకం 'కార్పోరేషన్లు' అనే దాంట్లో ఇట్లా ఈ హక్కుల్ని వర్గీకరించాడు.

(1) నియంత్రణనిర్వహణ హక్కులు

(2) యాజమాన్యపు హక్కులు

(3) నివారణ హక్కులు

నియంత్రణ, నిర్వహణలకు సంబంధించిన హక్కులు ఇట్లాఉంటాయి. సాధారణ సమావేశాల నోటీసుల్ని అందుకోవడానికి, వాటికి హాజరు కావడానికి, వాటిల్లో ఓట్ చేయడానికి వారికి హక్కు ఉంది. డైరెక్టర్లను ఎన్నుకోవడానికి, తొలగించడానికి వారికి హక్కు ఉంది. సంస్థాపన, నియమావళి పత్రాన్ని మార్చడానికి వోటు చేసే హక్కు వారికుంది. తమ కంపెనీ అధికార పరిధిలో డైరెక్టర్లు చిత్తశుద్ధితో, జాగ్రత్తగా నిర్వహించడానికి ఈ హక్కులు తోడ్పడతాయి.

BRAOU

డైరెక్టర్లు నిర్ణయించిన డివిడెండ్లను పంచుకొనే హక్కు, దివాలా సమయంలో ఆస్తుల పంపిణీలో పాలుపంచుకొనే హక్కు, కొత్తగా జారీ చేసే వాటాలకు చందా చెల్లించే హక్కు, సభ్యునిగా పేరును నమోదు చేసుకొనే హక్కు, కంపెనీ అప్పులకు సంబంధంలేని స్వేచ్ఛ మొదలైన హక్కులు యాజమాన్యపు హక్కుల్లో చేరతాయి.

కంపెనీ ఆస్తులకు సంబంధించి వాటాదారులకు సంబంధంలేదు. వారు కంపెనీ ఆస్తులకు యజమానులు కారు. నేను ఒక కంపెనీలో వాటాదారుని అయితే, అందులో రూ. 10,000 మేరకు వాటాలుంటే ఆ విలువకు సరిపడే యంత్రాలకు గానీ, ఫర్నిచరుకు గానీ యాజమాన్యపు హక్కును క్లెయిమ్‌చేయలేదు. కంపెనీ పరిసమాప్తి చెందితే, ఇతర సభ్యులతో పాటు ఆస్తుల నుంచి వచ్చిన సొమ్ము నుంచి అప్పులకు పోగా మిగిలిన సొమ్మును పంచుకోవడానికి హక్కు ఏర్పడుతుంది.

కంపెనీ పబ్లిక్ సూత్రాల్ని తనిఖీ చేయడానికి హక్కు, వార్షిక, శాసనాత్మక నివేదికల్ని స్వీకరించే హక్కు, అనధికృతచర్యల్ని దుర్నిర్వహణను అరికట్టడానికి కోర్టుకు వెళ్లే హక్కు, తన హక్కుల్ని వినియోగించడానికి కంపెనీని బలవంతం చేసే హక్కు , వాటాదారుల హక్కులకు భంగం వాటిల్లినపుడు కామన్‌లా, ఈక్విటబుల్ నివారణ చర్యలు మొదలైనవి నివారణ హక్కుల్లో చేరి ఉంటాయి. కంపెనీ ఖాతాల్ని తనిఖీ చేసే హక్కు వాటాదార్లుకు లేదు.

## 21.5 సభ్యుల ఋణబాధ్యత

తాను తీసుకొన్న వాటాలపై వాను మాత్రపు మూల్యాన్ని చెల్లించాల్సిన ప్రాథమిక బాధ్యత వాటాదారుని పై ఉన్నది. వాయిదాలమీద ఆ మొత్తాన్ని చెల్లించమని వాటాదారుని అడగవచ్చు. కొంత సొమ్ము దరఖాస్తు మీద, మరికొంత కేటాయింపు మీద, మిగతాది ఎప్పుడు చెల్లించమని కోరితే అప్పుడు మొత్తం విలువ చెల్లించే ముందు కంపెనీ దివాలా తీస్తే, కంపెనీ చెల్లించమని కోరినప్పుడు వాటాదారు కంట్రిబ్యూటర్‌గా చెల్లించాల్సి ఉంటుంది. (సె.429) కంపెనీ పరిసమాప్తికి ముందు ఒక సంవత్సరంలో ఒక వ్యక్తి సభ్యునిగా లేకపోయినప్పటికీ, అతను సభ్యునిగా ఉన్నప్పుడు కంపెనీ చేసిన అప్పులకు బాధ్యుడవుతాడు. అతని పేరును పాత సభ్యుల జాబితాలో చేరుస్తారు. దానిని కంట్రిబ్యూటర్ల 'బి' జాబితా అంటారు. దివాలా సందర్భంలో ఉన్న సభ్యులు కంట్రిబ్యూటర్ల 'ఎ' జాబితాలో చేరతారు. వర్తమాన సభ్యులు కంపెనీ అప్పుల్ని తీర్చలేకపోయినప్పుడే పాతసభ్యుల్ని అడుగుతారు. వర్తమాన లేదాపాత సభ్యుడైనా పూర్తిగా వాటా మూలధనాన్ని చెల్లిస్తే అంతకు మించి చెల్లించమని అడగరు. (సె. 426) పూచీ పరిమిత కంపెనీ విషయంలో, కంపెనీ పరిసమాప్తి సందర్భంలోని ఋణబాధ్యత వాటాదారు పూచీగా ఇచ్చిన దానికి సమానమవుతుంది.

B R A O U

పబ్లిక్ కంపెనీలోని సభ్యుల సంఖ్య ఏడుకంటే తక్కువకు పడిపోతే, ప్రయివేటు కంపెనీలోని సభ్యులు సంఖ్య రెండు కంటే తక్కువకు పడిపోతే సభ్యుల ఋణబాధ్యత అపరిమితమవుతుంది. పరిమిత కంపెనీ విషయంలో కూడా అదే సభ్యత్వంతో ఆర్నెల్లకు మించి కొనసాగితే అదే పరిస్థితి ఏర్పడుతుంది.

అపరిమిత కంపెనీ విషయంలో సభ్యుల ఋణబాధ్యత అపరిమితం. తమ సొంత ఆస్తుల నుంచి వారు కంపెనీ అప్పులకు జమకట్టాల్సి ఉంటుంది.

## 21.6 సారాంశం

సాధారణంగా కంపెనీ న్యాయశాస్త్రంలో సభ్యులు, 'వాటాదారులు ఈ రెండు పదాలను పర్యాయపదాలుగావాడతారు. కాని పూచీపరిమిత పబ్లిక్ కంపెనీలలో, మూలధనంలేని అపరిమిత కంపెనీల విషయంలో మాత్రం అందరూసభ్యులే. వాటాదారులు కారు. ఈ కంపెనీలలో సభ్యత్వం ఈ కింది సందర్భాలలో రద్దవుతుంది. "బదిలీ, జప్తు, వదులుకోలు, అమ్మకం, దివాలా, మరణం, కాంట్రాక్టు ఉపసంహరణ, విమోచనీయ ఆధిక్యపువాటాలను విమోచనం చేయడం, వాటావారంట్లను జారీచేయడం, కంపెనీ పరిసమాప్తి మొదలైనవి.

## 21.7 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. I. ఈ కింది వ్యక్తులు సభ్యులుగా చేరవచ్చు.

   a) మైనర్లు – మైనర్లు కంపెనీలో సభ్యులుగా చేరవచ్చును. అయితే పాక్షికంగా చెల్లించిన వాటాల బదిలీల విషయంలో మాత్రం పిలువని మూలధనానికి బదిలీ చేసిన వ్యక్తులే బాధ్యులు. మైనర్ల బాధ్యత ఏమీఉండదు.

   b) దివాలాకోరు – ఒక వ్యక్తి దివాలా తీసినప్పటికి కంపెనీ సభ్యుడుగా కొనసాగవచ్చును.

   c) భాగస్వామ్య సంస్థలు

   d) విదేశీయులు – యుద్ధ సమయాలలో మాత్రం వారి సభ్యత్వం రద్దవుతుంది.

   e) కంపెనీ ఒక కంపెనీ వేరొక కంపెనీలో సభ్యత్వం పొందవచ్చు.

II. సభ్యత్వం ఈ కింది విధంగా పొందవచ్చును.

   a) రిజిస్ట్రేషన్‌కు ముందు సంస్థాపన పత్రంలో సంతకం చేయడం ద్వారాను.

   b) వ్రాతపూర్వకంగా సభ్యుడవటానికి ఒప్పుకుంటే

   c) వాటామూలధనానికి చందాచేయడం ద్వారాను

   d) తన సొంత పేరుమీద వాటాలు కొనడంద్వారాను

   e) వారసత్వంగాను, సంక్రమణద్వారాను

   f) ఎస్టొపెల్ ద్వారాను

## 21.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**A ఈ కింది వాటికి 15 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.**

1. సభ్యుల రిజిష్టరును ముగింపు చేయడం అంటే ఏమిటి?
2. సభ్యుల రిజిష్టరును తనిఖీ చేయాలంటే మామూలు వ్యక్తి ఏం చేయాలి?

**B. ఈ కింది వాటికి 30 పంక్తులలోపు సమాధానాలు వ్రాయండి.**

3. ఎన్ని విధాలుగా ఒకవ్యక్తి కంపెనీలో సభ్యుడు కాగలడు? ఎన్నిరకాలుగా సభ్యునిగా తొలగిపోవచ్చు?
4. సభ్యునికి, వాటాదారునికి మధ్యనున్న వ్యత్యాసమేమిటి? ఎవరు సభ్యులుగా చేరవచ్చును?
5. సభ్యుల రిజిష్టరంటే ఏమిటి? ఏఏ పరిస్థితుల్లో సభ్యుల రిజిష్టరును సవరించటానికి వీలుంటుంది?
6. సభ్యుల హక్కులను, రుణబాధ్యతను క్లుప్తంగా చర్చించండి.

B R A O U

## 21.9 సిఫారసు చేసిన పుస్తకాలు

శ్రీ తాళ్ళూరు నాగేశ్వరరావు అండ్ శ్రీ మాదల కృష్ణారావు, : కంపెనీ న్యాయశాస్త్రం తెలుగు అకాడమి, హైదరాబాద్.

N.K. Kapoor : Elements of Company Law (Sultan Chand & Sons, New Delhi) Chapter IX.

Shukla and Gulshan : Principles of Company Law (S. Chand & Co., New Delhi) Chapter XI

S.M. Shaw : Lectures on Company Law (N.M. Tripathi Private Limited, Bombay) Lecture VI

## 21.10 పదకోశం.

సభ్యుడు : వ్రాతపూర్వకంగా సభ్యుడవడానికి అంగీకరించిన వ్యక్తులు, సంస్థాపన పత్రంలో సంతకం చేసిన వ్యక్తులందరు సభ్యులుగా పరిగణించబడతారు.

మైనరు : పద్దెనిమిది సంవత్సరాలు నిండని యువకులు

సభ్యుల రిజిష్టరు : సెక్షన్ 150 కింద ప్రతికంపెనీ సభ్యుల రిజిష్టరును తయారుచేయాలి. ఈ రిజిష్టరులో ప్రతి సభ్యుడికున్న వాటాలసంఖ్యను తెలియజేయాలి.

సభ్యుల సూచీ : ఒక కంపెనీలో 50 కాని అంతకంటే ఎక్కువ కాని సభ్యులుంటే ఆ కంపెనీ సభ్యుల సూచీని తయారు చేయాలి.

BRAOU

# భాగం –22 : వాటాలలో రకాలు – జప్తు – వదలుకోలు– వాటాలను తిరిగి జారీచేయడం

విషయక్రమం


22.0 ఉద్దేశాలు

22.1 పరిచయం

22.2 వాటాలస్వభావం

22.3 వాటాలను ప్రజలకు జారీ చేయడం

22.4 వాటాల మీద పిలుపులు

22.5 వాటాల మీద లీన్ హక్కు.

22.6 వాటా ధ్రువపత్రాలు, వాటావారంట్లు

22.7 సారాంశం

22.8 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

22.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

22.10 సిఫారసు చేసిన పుస్తకాలు

22.11 పదకోశం


## 22.0 ఉద్దేశాలు

వాటాను నిర్వచించడం, మూలధన వర్గీకరణ, వాటాలలో రకాలు, వాటాలను ప్రజలకు సమమూల్యంతోను, డిస్కౌంట్‌తోను, అధికమూల్యంతోను జారీ చేయడం, వాటాలమీద పిలుపులు, జప్తు, వదులుకోలు, వాటాలను తిరిగి జారీ చేయడం, వాటాలమీద లీన్ హక్కు మొదలైన విషయాలను చర్చించటమే ఈ భాగం లక్ష్యం.

ఈ భాగం పూర్తిగా చదివిన తర్వాత

- వాటామూలధనం అర్థం, వర్గీకరణను తెలుసుకోగలుగుతారు.
- వాటాలలో రకాలను అర్థం చేసుకొంటారు.
- ప్రజలకు వాటాలను సమమూల్యంతోను ప్రీమియంతోను, డిస్కౌంట్‌తోను జారీచేయడాన్ని తెలుసుకోగలుగుతారు.
- వాటాల జప్తుకు, వాటాలవదలుకోలుకు మధ్యనున్న వ్యత్యాసాలను వివరించగలుగుతారు.
- వాటాలమీద లీన్ హక్కులను తెలుసుకోగలుగుతారు.

## 22.1 పరిచయం

సాధారణంగా కంపెనీ మూలధనాన్ని చిన్నచిన్న భాగాలుగా విభజిస్తారు. వీటినే వాటాలు అంటారు. వాటాలంటే కంపెనీ లో భాగం అనిఅర్థం. వాటాలకోసం దరఖాస్తులను పరిచయపత్ర ప్రకటన ద్వారా ఆహ్వానిస్తారు. కంపెనీ వాటాలను కేటాయించడం అంటే వాటాదరఖాస్తులను అంగీకరించడమన్నమాట. కంపెనీలు వాటాపూర్తివిలువను

BRAOU

ఒకసారి వసూలు చేయకుండా దరఖాస్తుపై కొంత సొమ్ము కేటాయింపు పై కొంత సొమ్ము వసూలు చేస్తారు. ఒకవేళ ఎవరైనా వాటాదారులు వాటాల కేటాయింపు తర్వాత పిలుపులపై సొమ్ము చెల్లించక పోయినట్లయితే, వారు తమ వాటాలను వదులుకోవలసి ఉంటుంది లేదా కంపెనీయే వాటిని జప్తు చేస్తుంది.

## 22.2 వాటా స్వభావం

కంపెనీకి మూలధనాన్ని సమకూర్చడంలో అతి ప్రాచుర్యంలో ఉన్న పద్ధతి వాటాలను జారీ చేయడమని చెప్పవచ్చు. వాటా అంటే ఏమిటి? అనేదానికి ఖచ్చితమైన జవాబును రాబట్టడం అంత సులభమేమీకాదు. కంపెనీల చట్టం 1956 వాటాను ఇట్లా నిర్వచించింది? "వాటా అంటే కంపెనీ వాటా మూలధనంలో వాటా, స్టాక్ వాటాలకు మధ్య వ్యత్యాసాన్ని ప్రకటించకపోతే అందులో స్టాక్ కూడా చేరి ఉంటుంది." వాటా అంటే ఏమిటో అవవగాహన చేసుకోవడానికి ఈ నిర్వచనం ఏమంతగా ఉపయోగపడదు. హక్కుల సముదాయంగా వాటాను వర్ణించడం కూడా జరిగింది. బోర్‌లాండ్ వి. స్టీల్ అనే కేసులో వాటాను గురించి శ్రేష్టమైన నిర్వచనాన్ని ఇవ్వడమైంది. ఆ కేసులో జడ్జివాటాను ఇట్లా నిర్వచించాడు. "కంపెనీలో వాటాదారుని ఆసక్తి, దానిని సొమ్ము విలువతో మదింపు చేస్తారు. ఈ మదింపు అనేది రుణ బాధ్యత కోసం, ఆసక్తుల కోసం, వాటాదార్ల మధ్య గల పరస్పర హక్కుల చెల్లింపు కోసం జరుగుతుంది."

మనదేశపు ఒక కేసులో వాటా అనేది గతిశీలక కంపెనీ లాభాల్లో భాగం పంచుకొనే హక్కును కలిగి ఉన్నదిగా, పరిసమాప్తి చెందే కంపెనీలు ఆస్తుల్లో భాగం పంచుకునేదిగా వర్ణించడం జరిగింది. సులభమైన మాటాల్లో చెప్పాలంటే కంపెనీ మొత్తం మూలధనాన్ని కొన్ని భాగాలుగా విభజిస్తే ప్రతిభాగాన్ని ఒక వాటాగా పరిగణిస్తారు.

బోర్‌లాండ్ కేసులో వాటాను గురించి ఇచ్చిన నిర్వచనాన్ని బట్టి వాటాల మీద చెల్లించాల్సిన మొత్తాన్ని కంపెనీ కోరినప్పుడు చెల్లించాల్సిన బాధ్యత వాటాదారునిపై ఉంటుంది. సాధారణంగా వాటాల మీద దరఖాస్తు పైన, కేటాయింపు పైన, పిలుపుల పైన సొమ్ము చెల్లించడం జరుగుతూ ఉంటుంది. వాటాల మీద చెల్లించాల్సిన మొత్తాన్ని కంపెనీలు ఒకే మొత్తంగా కూడా రాబట్టుకోవచ్చు. వాటాదారుకు కంపెనీలో ఆసక్తి ఉంటుంది. తత్ఫలితంగా ఓటింగ్ , డివిడెండు పంచుకోవడం, సమావేశాలకు హాజరు కావడం మొదలైన హక్కులుంటాయి. వాటాలు వ్యక్తిగతమైనవి. చరాస్తి వంటివి, కంపెనీ నియమావళి ప్రకారం వాటిని బదిలీ చేయవచ్చు. అందువల్ల వాటాను వ్యాజ్య సంపాదితం (Chose in action) గా అభివర్ణించవచ్చు. వ్యాజ్యం సంపాదిత హక్కు అనేది కనిపించని హక్కు. అప్పు, కాంట్రాక్టు పరమైన హక్కులు, పేటెంట్లు మొదలైనవి ఈ కోవకు చెందుతాయి. వీటిని చర్య తీసుకోదగిన క్లెయిమ్‌ల అని కూడా అంటారు. అంటే కోర్టు లో ఈ హక్కుల్ని నిరూపించుకోవచ్చు. స్వాధీన వస్తువు అనేది కనిపించే ఆస్తుల్ని పొందే హక్కు, సరుకులు మొదలైన వాటిని పొందడం, వాటా అనేది కనబడని వస్తువులాంటిదని చెప్పవచ్చు. వాటా యాజమాన్యానికి సాక్ష్యం వాటా ధ్రువపత్రం, సరుకులు అనేదానికి నిర్వచనం ఇస్తూ సరుకుల అమ్మకం చట్టం వాటాను కూడా చేర్చింది. ఏమైనప్పటికీ వాటాదారులు కంపెనీ మూలధనానికి సొమ్ము సమకూర్చినప్పటికీ వారిని కంపెనీ యజమానులని, కొంత మేరకు యజమానులనీ పిలవరు. ఆస్తుల యాజమాన్యం కంపెనీకే ఉంటుంది. కంపెనీకి ప్రత్యేక అస్తిత్వముంది. కంపెనీ పరిసమాప్తి విషయంలో రుణదాతలందరికీ చెల్లించిన తర్వాత మిగిలినసొమ్ములో వాటాను వాటాదారు క్లెయిమ్ చేయవచ్చు. అంతేకాకుండా, వాటాలను అమ్ముకొనే అవకాశం ఉన్నప్పటికీ, కంపెనీ న్యాయశాస్త్రం ప్రకారం ఉన్నపుడు, కంపెనీ నియమావళి ప్రకారం ఉన్నపుడు మాత్రమే వాటాల బదిలీ సక్రమమవుతుంది. ప్రతివాటాకు నామమాత్రపు (ముద్రిత) మూల్యం ఉండాలని, ప్రత్యేక సంఖ్యతో గుర్తింపు ఉండాలనీ చట్టం తెలియజేస్తున్నది.

**వాటామూలధనం**

ఎప్పుడైనా కంపెనీ జారీ చేసే, చేయతగిన వాటాల మొత్తం విలువను వాటా మూలధనమంటారు. కింద పేర్కొన్న అర్థాలలో దీనిని ఉపయోగిస్తారు.

BRAOU

ఎ) **అధీకృత, నామమాత్రపు లేదా రిజిస్టరయిన మూలధనం**

కంపెనీకి ఉండే గరిష్ఠ మూలధనమిది, సంస్థాపనపత్రం మూలధనపు క్లాజులో దానిని పేర్కొంటారు.

బి) **జారీ చేసిన మూలధనం**

ప్రజలకు జారీ చేసిన అధికృతమూలధనం మొత్తాన్ని జారీ చేసిన మూలధనమంటారు.

సి) **చందా మూలధనం**

జారీచేసిన మూలధనంలో వాస్తవంగా వాటాదారులు తీసుకోడానికి ప్రతిపాదించిన మూలధనం.

డి) **పిలిచిన మూలధనం**

వాటాలమీద రావలసిన మొత్తాన్ని చెల్లించవలిసిందిగా కంపెనీ పిలిచిన మూలధనం. ఇది చందా మూలధనంలో ఒక భాగం.

ఇ) **రిజర్వు మూలధనం**

ఇది పిలవని మూలధనం, కంపెనీ పరిసమాప్తి సమయంలోనే దీన్ని పిలుస్తారు. దీన్ని రిజర్వు రుణబాధ్యత అనికూడా అంటారు. దీన్ని సృష్టించడానికి ప్రత్యేక తీర్మానం, కోర్టు సమ్మతి కావల్సి ఉంటాయి. రుణదాతలకు అదనపు సెక్యూరిటీని ఇవ్వడానికి దీనిని సృష్టించడమైంది కాబట్టి ఈ మూలధనాన్ని కంపెనీ కదిలించడానికి వీలులేదు. పిలవని మూలధనం మీద 'ఛార్జి'ని సృష్టించవచ్చుగానీ, రిజర్వు మూలధనం మీద ఛార్జీని సృష్టించడానికి వీలులేదు. రిజర్వు మూలధనం, మూలధనం రిజర్వు అనేవి ఒకటి కాదు. మూలధనం రిజర్వు అనేది మూలధనం లాభం మూలధనం జారీవల్లగానీ, ఆస్తుల అమ్మకాలమీదగానీ మూలధనం రిజర్వు ఏర్పడుతుంది.

ఎఫ్) **పిలవని మూలధనం**

ఇంకా పిలవనటువంటి, భవిష్యత్తులో అవసరమైనప్పుడు పిలిచే మూలధనం.

జి) **చెల్లించిన మూలధనం**

నగదులో గానీ, మరో రూపంలోగాని వాస్తవంగా కంపెనీకి వచ్చిన మూలధనం, కాబట్టి ఇందులో ముందు పిలుపులు, జప్తు, అయిన వాటాలమీద వచ్చిన సొమ్ము చేరుతుంది. చెల్లింపు జరగని పిలుపుల్ని తొలగించాలి. వాటాలమీద వచ్చిన ప్రీమియమ్‌ను కూడా ఇందులో నుంచి తొలగించాలి. ఎందుకంటే దానిని ప్రత్యేకమైన శీర్షిక కింద చూపెట్టాలి.

హెచ్) **రుణ లేదా డిబెంచరు మూలధనం**

రుణాల ద్వారా గానీ డిబెంచర్ల ద్వారాగానీ కంపెనీ చేసిన మొత్తం అప్పులు, దీనిని అప్పు తెచ్చిన మూలధనం అనికూడా చెప్పవచ్చు.

**వాటాలలో రకాలు**

మూడురకాల వాటాలను కంపెనీ జారీ చేయవచ్చు

ఎ) అధిక్యపు వాటాలు

బి) ఈక్విటీ వాటాలు

సి) వాయిదా లేదా సంస్థాపకుల లేదా మేనేజ్‌మెంట్ లేదా వ్యవస్థాపకుల వాటాలు

ఒకేసారి రెండు ఆధిక్యతల్ని కలిగి ఉంటుంది. ఆధిక్యపు వాటా అవి1. నిర్ణీతమైన డివిడెండ్ చెల్లింపు అంటే పెట్టుబడి మీద రాబడి 2. పరిసమాప్తి సమయంలో మూలధనం తిరిగి చెల్లింపు అంటే పెట్టుబడి వాపసు.

ఆధిక్యపు వాటాల మీద డివిడెండురేటును మామూలుగా కంపెనీ నియమావళి నిర్ధారణ చేస్తుంది. అయితే ఎప్పటికప్పుడు కంట్రోలర్ ఆఫ్ క్యాపిటల్ ఇష్యూస్ విధించిన గరిష్ట మొత్తాన్ని మించరాదు. ఆధిక్యపు వాటాదార్లకు పరిమితమైన వోటింగ్ హక్కులుంటాయి. వారు కింది అంశాలపై వోట్ చేయవచ్చు.

(1) వారి ఆసక్తుల్ని ప్రభావితం చేసే ఏదైనా నిర్ణయంపై అంటే కంపెనీ పరిసమాప్తిపై (2) తమ తరగతి సమావేశం ముందు వచ్చే ప్రతి నిర్ణయానికి (3) కింది పరిస్థితుల్లో ప్రతి నిర్ణయంపైనా.

(ఎ) సంచిత ఆధిక్యపు వాటాలపైన డివిడెండ్ రెండు సంవత్సరాలలోపుగా బకాయిగా ఉంటే (బి) అసంచిత ఆధిక్యపు వాటాల విషయంలో డివిడెండ్లు బకాయి వుంటే (1) రెండు సంవత్సరాల కాల వ్యవధికి తగ్గకుండా ఉన్నప్పుడు (2) ఆరు సంవత్సరాలలో మూడు సంవత్సరాలకు తగ్గకుండా ఉంటే ఈ పరిస్థితుల్లో ఆధిక్యపు వాటాదార్ల వోటింగ్ హక్కులు ఈక్విటీ వాటాదార్ల వోటింగ్ హక్కుల్లాగానే ఉంటాయి.

ఆధిక్యపు వాటాల్లో కింది రకాలున్నాయి.

**1) సంచిత ఆధిక్యపు వాటాలు**

లాభాలు తగినంతగా లేనప్పుడుగాని, అసలు లేనప్పుడుగాని కంపెనీ డివిడెండ్లను ప్రకటించే స్థితిలో లేనప్పుడు డివిడెండ్ల బకాయిలను వసూలుచేసే హక్కు ఈ వాటాలకు ఉంటుంది. మరో విధంగా పేర్కొనకపోతే ఆధిక్యపు వాటాలన్ని సంచితమైనవిగానే భావించడం జరుగుతుంది.

**2) అసంచిత ఆధిక్యపు వాటాలు**

డివిడెండ్ల బకాయిలను వసూలు చేసే హక్కు ఈవాటాలకుఉండదు.

**3) భాగాన్ని పంచుకొనే ఆధిక్యపు వాటాలు**

ఆధిక్యపు వాటాదారులకు తమకు లభించే నిర్ణీత డివిడెండ్ కాకుండా అదనపు లాభాంశాన్ని ఈక్విటీ వాటాదారులతోపాటు పంచుకోవచ్చు. ఈ హక్కును వారికి కంపెనీ నియమావళి కట్టబెట్టింది. ఈక్విటీ వాటాలమీద సముచితమైన డివిడెండ్ను ప్రకటించిన తర్వాత ఆధిక్యపు వాటాదారులకు ఈ అదనపు డివిడెండు లభిస్తుంది. ఇదే హక్కు పరిసమాప్తి సందర్భంలో ఈక్విటీ వాటా మూలధనాన్ని చెల్లించాక మిగులు ఆస్తులేమైనా ఉంటే, వాటిల్లో భాగం పంచుకొనే హక్కు ఆధిక్యపు వాటాదారులకు ఉంటుంది., కంపెనీ నియమావళి నిశ్శబ్దంగా ఉంటే ఆధిక్యపు వాటాలన్ని భాగాన్నీ పంచుకోవడానికి వీలు లేనటువంటివే.

**4) మార్పిడి చేయదగిన ఆధిక్యపు వాటాలు**

ఈ వాటాదారుల కంపెనీ నియమావళి లేదా జారీ నిబంధనలు తరువాత తేదీన ఈక్విటీ వాటాలుగా మార్పిడి చేసుకొనే హక్కును కలిగిస్తాయి. మార్పిడి అనేది ఒకరమైన తిరుగు చెల్లింపు.

**5) విమోచనీయ ఆధిక్యపు వాటాలు**

నిర్ణీతమైన కాల వ్యవధి తర్వాతగానీ, కంపెనీ ఇష్టానిష్టాలపైనగానీ ఈ వాటాల జారీ ద్వారా వచ్చిన మొత్తాన్ని ప్రీమియంతో గానీ, ప్రీమియం లేకుండా గానీ తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. కంపెనీ నియమావళి ఒప్పుకొంటే అట్లాంటి వాటాలను జారీ చేయవచ్చు. అట్లాంటి తిరిగి చెల్లింపునుమూలధనం తగ్గింపుగా అర్థం చెప్పుకోరాదు. అట్లాంటి వాటాలను జారీ చేసే ప్రతి పరిచయపత్రమూ జారీ చేసే ఆ వాటాల సంఖ్యను, తిరిగి చెల్లింపు తేదీని, నోటీసు ఇవ్వాల్సిన ఆవశ్యకతను తెలియజేయాల్సి ఉంటుంది. వాటాలను పూర్తిగా చెల్లించినప్పుడే తిరిగి చెల్లించడం జరుగుతూ ఉంటుంది. అంతేకాకుండా అట్లాంటి తిరిగి చెల్లింపును విభాజనీయమైన లాభాలనుంచిగానీ, ఆ ఉద్దేశం నిమిత్తం తాజాగా చేసిన జారీల మొత్తం నుంచిగానీ చెల్లించడానికి వీలుంటుంది. తిరిగి చెల్లింపు మీద ప్రీమియాన్ని

PRAOU

చెల్లించాల్సి వస్తే ఆ సొమ్మును లాభాలనుంచిగానీ, వాటా ప్రీమియం ఖాతా నుంచిగానీ చెల్లించాలి. తిరిగి చెల్లింపుకు ఏమాత్రం లాభాల్ని వినియోగించడమైందో ఆ మేరకు మూలధనపు తిరిగిచెల్లింపు రిజర్వు ఖాతాను ఏర్పాటు చేయాలి. లాభాల నుంచి చెల్లించే వాటాల నామమాత్రపువిలువకు సమానమైన మొత్తాన్ని ఆ ఖాతాకుబదిలీ చేయాలి. సాధారణంగా ఈ ఖాతాను బోనస్ వాటాల ప్రకటనకు వినియోగిస్తారు. తిరిగి చెల్లింపు చేసిన ఒకనెల రోజుల లోపల రిజిస్ట్రారుకు తెలియజేయాలి. ప్రతి ఆస్తి అప్పుల పట్టీలో విమోచనీయ వాటా మూలధనాన్ని, మొత్తాన్ని తిరిగి చెల్లింపు తేదీని, ఇవ్వాల్సిన నోటీసును స్పష్టంగా చూపెట్టాలి. అట్లా చూపెట్టక పోతే రూ 1,000/-ల మేరకు అపరాధ సుంకాన్ని చెల్లించాల్సి ఉంటుంది.

### 6. అవిమోచ్య ఆధిక్యపు వాటాలు

వీటి మీద చెల్లించిన మూలధనాన్ని కంపెనీ పరిసమాప్తి సందర్భంలోనే మళ్లీ తిరిగి చెల్లించడానికి వీలుంటుంది. నిర్దిష్టంగా పేర్కొంటేనే తప్ప ఆధిక్యపు వాటాలన్నీ అవిమోచ్య ఆధిక్యపు వాటాలుగానే భావిస్తారు

### 7. పూచీగల ఆధిక్యపు వాటాలు

ఈ వాటాల పై డివిడెండు రేటును నిర్దిష్టమైన కాలవ్యవధికి పూచీ ఇవ్వడం జరుగుతుంది. ఒక సంస్థనుపరిమిత కంపెనీగా మార్పిడి చేసినప్పుడు గానీ, ఒక కంపెనీని మరోకంపెనీ తీసుకున్నపుడుగానీ ఈ వాటాలను జారీ చేస్తారు.

### 8. మార్పిడి చేయడానికి వీలులేని ఆధిక్యకపు వాటాలు

ఆధిక్యపు వాటాలను మార్పిడి చేయడాన్ని గురించి నియమావళి నిశ్శబ్దంగా ఉంటే, అవి మార్పిడి చేయడానికి వీలు లేని ఆధిక్యపు వాటాలు అవుతాయి.

ఆధిక్యపు వాటాల్లో ఎన్నో రకాలున్నప్పటికీ, ఒక రకానికి మరో రకానికీ స్పష్టమైన ప్రత్యేకత ఏమీలేదు. అదే ఆధిక్యపు వాటాలు సంచితమైనవి కావచ్చు. భాగాన్ని పంచుకొనేవి కావచ్చు. తిరిగి చెల్లించేవి కావచ్చు.

### ఈక్విటీ వాటాలు

ఈక్విటికి గల అర్థాల్లో ఆర్థికపరమైన నష్టభయం అనే అర్థంకూడా ఉంది. ఈక్విటీ వాటాలు కంపెనీలో గరిష్ఠ నష్టభయంతో ఉంటాయి. కాబట్టి ఆ పేరు వచ్చింది. ఈక్విటీ వాటాలకు రెండు రకాలైన రిస్కులు ఉన్నాయి. (1) ఏదైనా సంవత్సరంలో లాభాలు తక్కువగా వుంటే ఈక్విటీ వాటాదారులకు తక్కువ డివిడెండ్లు వస్తాయి. లేదా అసలు డివిడెండ్లు రాకపోవచ్చు. (2) కంపెనీని పరిసమాప్తి చేసినప్పుడు రుణదాతలు, ఆధిక్యపు వాటాదారులకు చెల్లించిన తర్వాత ఏమైనా మిగిలితే ఈక్విటీ వాటాదారులకు చెల్లించడమవుతుంది. ఆధిక్యపు వాటాలు కాని వాటి నన్నింటిని ఈక్విటీవాటాలనీ కంపెనీ చట్టం 1956 సెక్షన్ 85 (2) నిర్వచించింది. ఆధిక్యపు వాటా ఆపేక్షితాల్నిసంతృప్తి పరచని అంటే డివిడెండ్ల చెల్లింపులోనూ, మూలధనం వాపసులోనూ ఆధిక్యతలేని ఏవాటా అయినా ఈక్విటీ వాటాగా పరిగణించడమవుతుంది.

కంపెనీ రిస్కు మూలధనానికి ఈక్విటీ వాటాలు చెల్లించినప్పటికీ,తరచుగా వాటాకి హెచ్చు డివిడెండ్లు చెల్లించడం జరుగుతూ ఉంటుంది. ఎక్కువ కంపెనీల్లో ఈక్విటీ వాటాల మీద చెల్లించే డివిడెండ్, ఆధిక్యపు వాటాల మీద నిర్ణీతమైన డివిడెండ్ల రేటుకంటే అధికంగా ఉంటుందని చెప్పవచ్చు. అంతే కాకుండా ఈక్విటీ వాటాదార్లు కంపెనీ సభ్యులు, వారు సాధారణ సమావేశాల్లో తమ వోటు హక్కును వినియోగించడంద్వారా కంపెనీ వ్యవహారాలను కంట్రోల్ చేయగలరు.

### ఆధిక్యపు వాటాలకు ఈక్విటీ వాటాలకు గల వ్యత్యాసం

1. డివిడెండ్ల చెల్లింపులో ఆధిక్యపు వాటాలు ఆధిక్యతను సంతరించుకొంటాయి.
2. కంపెనీ పరిసమాప్తిలో ఈక్విటీ వాటాదారులు తమ మూలధనాన్ని ఆధిక్యపు వాటాదారులు పొందిన తర్వాతనే పొందగలరు.

BRAOU

3. ఆధిక్యపు వాటాల మీద డివిడెండు స్థిరంగా ఉంటుంది. వచ్చిన లాభాన్ని బట్టి ఈక్విటీ వాటాల మీద డివిడెండ్లు సంవత్సరం సంవత్సరం మారుతూ ఉంటాయి.

4. ఆధిక్యపు వాటాల్లో అనేక రకాలున్నాయి. వాటి హక్కుల్లో కూడా తేడాలున్నాయి. ఈక్విటీ వాటాలు ఒకే రకానికి చెందినవి.

5. ఆధిక్యపు వాటాదారులకు తమ ఆసక్తులు దెబ్బతిన్నప్పుడు, కనీసపు కాలవ్యవధిలో తమ డివిడెండ్లు బకాయి పడ్డప్పుడు, తమ తరగతి సమావేశాల్లో మాత్రమే వోటింగు హక్కులుంటాయి. కంపెనీ సాధారణ సమావేశంలో వచ్చే అన్ని అంశాలపైనా ఈక్విటీ వాటాదారులకు వోటింగు హక్కులుంటాయి.

6. సర్వసాధారణంగా ఆధిక్యపు వాటాలకు హెచ్చు ముద్రిత మూల్యం ఈక్విటీ వాటాలకంటే ఉంటుంది.

7. కంపెనీ నియమావళి, కంపెనీ న్యాయశాస్త్రం అనుమతిస్తే ఆధిక్యపు వాటాలమీద సొమ్ము ను తిరిగి చెల్లించవచ్చు. అయితే కంపెనీ పరిసమాప్తి చెందే వరకూ ఈక్విటీ వాటాలమీద సొమ్ము చెల్లించబడదు.

8. ఈక్విటీ వాటాల కంటె ఆధిక్యపు వాటాలు తులనాత్మకంగా తక్కువ రిస్కులో ఉంటాయి. కాబట్టి జాగ్రత్తగల పెట్టుబడిదారులకు ఆధిక్యపు వాటాలు ఆకర్షణీయంగా ఉంటాయి. సాహసంగల పెట్టుబడిదారులకు ఈక్విటీ వాటలు అనువుగా ఉంటాయి. ఆధిక్యపు వాటాలు ఎక్కువ స్థిరంగానూ బాధ్యతగానూ ఉంటాయి. కాబట్టి బ్యాంకులూ, ఇన్సూరెన్సు కంపెనీలు, ట్రస్టులు మొదలైనవి వాటిల్లో పెట్టుబడి పెడతాయి.

10 ఆధిక్యపు వాటాలకు మామూలుగా మూలధనం పెరుగుదల ఉండదు. కంపెనీ అభివృద్ధి దశలో ఉంటే ఈక్విటీ వాటాల విలువ పెరుగుతుంది.

11 ఈక్విటీ వాటాదారులుకు బోనసు వాటాలు, హక్కుల వాటాలు మొదలైన కొన్ని ప్రత్యేక హక్కులు ఉంటాయి. ఆధిక్యపు వాటాదరులకు అట్లాంటి హక్కులు ఏమీ ఉండవు.

**విలంబిత వాటాలు**

ఈ వాటాలను మామూలుగా వ్యవస్థాపకులకు, చందా పూచీదార్లకు, కంపెనీకి ఆస్తుల్ని అమ్మినవారికి కంపెనీకి సేవలు చేసినందుకుగాను జారీ చేస్తారు. వాటిని విలంబిత వాటాలని ఎందుకన్నారంటే, వాటి మీద డివిడెండ్లు మూలధనం వాపసులను చివరికి వాయిదా వేయడమవుతుంది. అందువల్ల వాటికి మిగిలిపోయిన హక్కులే ఉంటాయి. ఏమైనప్పటికీ ఈ వాటాల మీద డివిడెండు రేటు ఈక్విటీ వాటాల మీద కంటె హెచ్చుగా ఉండొచ్చు. వాటికి మామూలుగా అనుపాత రహిత వోటింగ్ హక్కులుంటాయి. స్వతంత్ర ప్రతిపత్తిగల ప్రయివేటు కంపెనీలు అట్లాంటి వాటాలను జారీ చేయడానికి కంపెనీల చట్టం అనుమతిస్తుంది. అయితే ఇట్లాంటి వాటాలు ఇప్పుడు కంపెనీలు జారీ చేయడంలేదు. ప్రయివేటు కంపెనీ హక్కుల వాటాలను జారీ చేయలేవు. కాబట్టి, విలంబిత వాటాలు ఈ హక్కుల్ని పొందజాలవు.

**హక్కుల వాటాలు**

కంపెనీ స్థాపన జరిగిన తర్వాత రెండేళ్ల తర్వాతగానీ, కంపెనీ స్థాపన తర్వాత మొదటి కేటాయింపు తర్వాత ఒక సంవత్సరం గడచాక గానీ, ఏది ముందైతే ఆసమయంలో కంపెనీ కొత్త వాటాలను జారీ చేయవచ్చు. అట్లా జారీ చేసిన వాటాలను ప్రొరేటా ప్రాతిపదిక మీద ఈక్విటీవాటాదారులకు కంపెనీ అధికృత మూలధనం పరిమితికి లోబడి జారీ చేయాలి. తాను కొనదల్చుకున్న వాటాల సంఖ్యను ప్రతివాటాదారూ తెలియచేయాలి. ప్రతిపాదనను 15 రోజుల్లోగా అంగీకరించాలి. లేకపోతే డైరెక్టర్ల బోర్డు విచక్షణాధికారంపై వాటాలను ఇతరులకు కేటాయించవచ్చు. నియమావళి వేరే విధంగా లేకపోతే, తమకు ఆఫర్ చేసిన వాటాలను కొన్నిగానీ, మొత్తంగానీ ఇతరులకు కేటాయించవచ్చునని ఈక్విటీ వాటాదారులు చెప్పవచ్చు. 15 రోజుల లోపల వాటాదారు తన నిర్ణయాన్ని తెలియజేయకపోతే ప్రతిపాదనను తిరస్కరించినట్లు భావించడమవుతుంది. ప్రయివేటు కంపెనీ తన వాటాదారుకు కొత్తగా జారీ చేసే వాటాలను ఆఫర్ చేయనక్కరలేదు. పబ్లిక్ కంపెనీ కూడా ప్రత్యేక తీర్మానం

చేయడం ద్వారాగానీ సాధారణ తీర్మానం చేసి కేంద్రప్రభుత్వపు అనుమతి పొందిన తర్వాతగానీ పైవిధంగా వాటాలను ఈక్విటీ వాటాదారులకు ఆఫర్ చేయనక్కర్లేదు. హక్కుల వాటాను జారీ చేసిన తర్వాత రిజిస్ట్రార్ వద్ద కేటాయింపు వివరణ పత్రాన్ని దాఖలు చేయాలి. స్టాక్ ఎక్స్చేంజీ జాబితాలో వాటాలను చేరిస్తే , దానికి సమాచారాన్ని ఇవ్వాలి.

## అవగాహన ప్రశ్నలు – I

I. ఆధిక్యపు వాటాదారుల ఆధిక్యపు హక్కులేమిటి?

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

II. హక్కుల వాటాలు అంటే ఏమిటి?

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

## 22.3 వాటాలను ప్రజలకు జారీ చేయడం

ప్రీమియంతో వాటాల జారీ

విజయవంతమైన కంపెనీ తనవాటాలను ప్రజలకు ఎక్కువమూల్యంతో అమ్మజూపవచ్చు. అదనపు మొత్తాన్ని ప్రీమియం అంటారు. అది మూలధనం లాభంస్వభావంతో ఉంటుంది. కంపెనీల చట్టం ప్రకారం ఆమొత్తాన్ని వాటా ప్రీమియం ఖాతా అనే ప్రత్యేక ఖాతకు జమకట్టాలి. కంపెనీ ఇష్టం వచ్చినట్టు దానితో వ్యవహరించరాదు. కింద పేర్కొన్న ప్రయోజనాల కోసమే దానిని వినియోగించాలని కంపెనీల చట్టం తెలియజేస్తూన్నది.

1) పూర్తిగా చెల్లించిన బోనసు వాటలు

2) ప్రాథమిక ఖర్చులు ; వాటాలు, డిబెంచర్ల జారీ పైన డిస్కౌంట్, చందాపూచీ కమీషన్‌తో సహా వాటాల డిబెంచర్ల జారీకి అయిన ఖర్చుల్ని భరించడానికి.

3) ఆధిక్యపు వాటాల, డిబెంచర్ల తిరిగి చెల్లింపుప్రీమియంను చెల్లించడానికి.

వాటా ప్రీమియం ఖాతాలోని మొత్తాన్ని ఇతరత్రా ప్రయోజనాలకు వినియోగిస్తే, సముచితఅధికారం లేకుండా మూలధనాన్ని తగ్గించినట్లుగా భావించడమవుతుంది. చట్టం ప్రకారం అది శిక్షార్హమవుతుంది.

డిస్కౌంట్‌తో వాటాలను జారీ చేయడం.



BRAOU

ముద్రిత మూల్యం కంటే తక్కువగా వాటాలను అమ్మజూపినపుడు ఆ వాటాలను డిస్కౌంట్‌తో జారీ చేయడమంటారు. ఆ వాటాలు అంతకుముందు జారీ చేసిన తరగతికి చెంది ఉండాలి. కంపెనీ వ్యాపారం ప్రారంభించి కనీసం ఒక సంవత్సరం గడిచి ఉండాలి. అట్లాంటి జారీకి సాధారణ తీర్మానం చేసి ఉండాలి. ఆ తీర్మానాన్ని కంపెనీ లాబోర్డు ఆమోదించి ఉండాలి. బోర్డు అనుమతించిన రెండుమాసాల విస్తృతి కాల వ్యవధిలో ఆ జారీని చేయాలి. డిస్కౌంట్ రేటును తీర్మానం పేర్కొనాలి. ఆ రేటు ఎట్టి పరిస్థితుల్లోనూ 10 శాతానికి మించరాదు. కంపెనీ లాబోర్డు హెచ్చు పరిమితిని మంజూరు-చేయవచ్చు. ఆ జారీ తర్వాత ప్రకటించిన ప్రతి పరిచయ పత్రంలోనూ, ఆస్తి, అప్పుల పట్టీలోనూ రద్దుచేయవలసి డిస్కౌంట్ మొత్తంతోపాటు డిస్కౌంట్‌తో జారీ చేసిన వివరాలను తెలియజేయాల్సి ఉంటుంది.

## 22.4 వాటాల మీద పిలుపులు

వాటా మీద రావలసిన మొత్తాన్ని ఒకేసారి చెల్లించమని కంపెనీ డిమాండ్ చేయవచ్చు. అయితే మామూలుగా ప్రజలకు అమ్మజూపినప్పుడు వాటా విలువను వాయిదాలుగా వసూలు చేస్తారు. నామమాత్రపు విలువలో 5% కు తక్కువ కాకుండా దరఖాస్తు మీద వసూలు చేస్తారు. మరికొంత మొత్తాన్ని కేటాయింపు మీద, మిగిలిన మొత్తాన్ని, పిలుపుల ద్వారా వసూలు చేస్తారు. పిలుపు అనేది వాటామీద చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించవలసిందిగా వాటాదారుని కంపెనీ డిమాండ్ చేయడం. ఆ డిమాండును పిలుపు నోటీసు ద్వారా చేస్తారు. పిలుపు నోటీసును డైరెక్టర్లు జారీ చేస్తారు. అందులో చెల్లించాల్సిన మొత్తం, ఏ తేదీన, ఎంతమొత్తం ఏ విధంగా చెల్లించాల్సింది ఉంటుంది. పిలుపును పిలవడానికి బోర్డు తీర్మానం చేయాలి. కంపెనీ పరిసమాప్తి కార్య వ్యవహారాల్లో లిక్విడేటరు కూడా పిలుపును చేయవచ్చు. సక్రమమైన బోర్డు తీర్మానం ప్రకారం చేస్తేనే పిలుపు సక్రమమైనది అవుతుంది. మూలధనాన్ని మొదటిసారిగా జారీ చేసినపుడు కనీసపు చందా మొత్తాన్ని కంపెనీ కేటాయించినప్పడే వ్యాపారాన్ని ప్రారంభించినప్పడే పిలుపు సక్రమైనది అవుతుంది. పిలుపుల్ని ఎట్లా పిలవాలనేది కంపెనీ నియమావళి నిర్ణయిస్తుంది. కంపెనీ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని పిలుపుల్ని పిలవడం జరుగుతుంది. నియమావళిలో ప్రత్యేకమైన అంశమేమీ లేకపోతే పిలుపు సొమ్ము వాటాముద్రిత మూల్యం కంటే 25 %కు మించి ఉండరాదు. పిలుపును డైరెక్టర్లు వాయిదా వేయవచ్చు. లేదా ఉపసంహరించుకోవచ్చు. వాటాలు సమిష్టి పేరుమీద ఉంటే పిలుపులకు సమిష్టదార్లు సమిష్టిగా, విడివిడిగా బాధ్యులవుతారు.

### పిలుపుల్లో బకాయిలు

పిలుపు సొమ్మును గడువుతేదీ లోపుగా చెల్లించకపోతే ఆ పిలుపుల్లో బకాయీలుగానీ, చెల్లించని పిలుపులుగానీ అవుతాయి. చెల్లించని పిలుపులపై సంవత్సరానికి 5% మేరకు వడ్డీని విధించడానికి కంపెనీ నియమావళి అనుమతించవచ్చు. నియమావళిలో అంశంగా ఉంటే చెల్లించని పిలుపులు గల ఏ ఈక్విటీ వాటాదారూ సమావేశాల్లో వోట్ చెయ్యడానికి వీలు లేదు. అంతేకాకుండా డైరెక్టరు పిలుపుల్లో బకాయి పడితే డైరెక్టరుగా కొనసాగడానికి వీల్లేదు.

### ముందుగా పిలుపులు

కంపెనీ నియమావళి అనుమతిస్తే వాటాదారులనుంచి ముందుగా పిలుపు సొమ్మును కంపనీ స్వీకరించవచ్చు. అడ్వాన్సుగా పిలుపు సొమ్ము ఫలితమేమిటంటే వాటాదారుకు భవిష్యత్తులో వాటాలమీద సొమ్ము చెల్లించాల్సిన బాధ్యత ఉండదు. అడ్వాన్సుగా చెల్లించిన సొమ్ము మీద సంవత్సరానికి 6% వడ్డీ చొప్పున వడ్డీ చెల్లించవచ్చునని నియమావళి చెప్పవచ్చు. సాదారణంగా ముందుగా చెల్లించిన పిలుపుల సొమ్మును డివిడెండ్ల నిమిత్తం చెల్లించిన మూలధనంగా పరిగణించరు. అంతేకాకుండా వాటాదారుకు అదనపు వోటింగ్ హక్కుల్ని సంక్రమింప జేయవు. ముందు ముందు పిలిచే పిలుపుల మొత్తానికి సర్దుబాటు చేయడమవుతుంది. మామూలుగా ముందుగా చెల్లించిన పిలుపుల సొమ్మును వాపసు చేయడం జరగదు. అయితే కంపెనీ పరిసమాప్తి సందర్భంలో మూలధనం వాపసు చేయక ముందువడ్డీతో సహా ఆ మొత్తన్ని వాపసు చేస్తారు. ముందుగా చెల్లించిన పిలుపు సొమ్ము మీద వడ్డీని లాభాలనుంచి గానీ మూలధనం నుంచిగానీ చెల్లించవచ్చు.

BRAOU

### వాటాలజప్తు

పిలుపుల్ని పిలిచినప్పుడు వాటాదారుల నుంచి రావాల్సిన మొత్తాలుగా పరిగణించబడతాయి. ఏదైనా అప్పులాగానే డైరెక్టర్లు వాటిని వాజ్యం చేసి రాబట్టుకోవచ్చును. ప్రత్యామ్నాయంగా నియమావళి అనుమతిస్తే డబ్బు చెల్లించని వాటాలను డైరెక్టర్లు జప్తు చేసే అధికారాన్ని కడుజాగ్రత్తగా వినియోగించాల్సి ఉంది. ఎందుకంటే దాని ఫలితాలు ఎంతో నిగూఢంగా ఉంటాయి. కంపెనీ మొత్తం శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఆ అధికారాన్ని సదుద్దేశంతో లక్ష్యం చేయకుండా వినియోగించాల్సి ఉంది. జప్తుచేసిన వాటాలు కంపెనీ ఆస్తి కిందకు వస్తుంది. జప్తులో నిర్లక్ష్యం వహిస్తే అందుకు డైరెక్టర్లు బాధ్యత వహించాల్సి ఉంటుంది. అక్రమంగా వాటాల్ని జప్తు చేస్తే, ఆ జప్తు చెల్లదు బాధితుడైన వాటాదారుకు నష్ట పరిహారాల్ని కంపెనీ చెల్లించాల్సి ఉంటుంది. జప్తు చేసే అధికారం విశ్వాసశ్రితమైంది. దానిని సదుద్దేశంతో వినియోగించాలి. కంపెనీకి వ్యతిరేకంగా ఏదైనా వాటాదారుడుచర్య తీసుకొంటే వాటాల్ని జప్తు చేయవచ్చు. అనే అంశాన్ని నియమావళిలో ఉంచడం చెల్లనేరదు

పిలుపు సక్రమమైనది కాకపోతే, ఆ పిలుపు మీద సొమ్ము చెల్లించనందుకు వాటాలను జప్తు చేయడం సక్రమంకాదు. నియమావళి భిన్నంగా ఉంటే తప్ప వాటాల మీద పిలుపుల సొమ్ము చెల్లించనందుకే వాటాల్ని జప్తు చేయాలి గానీ, ఇతరత్రా మొత్తాలు వాటాదారులు చెల్లించనందుకు జప్తు చేయరాదు. వాటాలు జప్తు చేస్తామని బెదిరించే తుది లేఖలోకూడా వాటాదారుకు 14 రోజుల వ్యవధి ఇవ్వాలి. వాటాల జప్తు నోటీసు ఇచ్చేముందు చెల్లింపును కోరుతూ కనీసం రెండు లేఖలు వాటాదారుకు పంపించాలి. ఈ జ్ఞాపికలు ఇచ్చిన తర్వాత కూడా సొమ్ము చెల్లించకపోతే, వాటాలను జప్తు చేయవచ్చు. సముచితంగా ఏర్పాటు చేసిన బోర్డు సమావేశంలో వివరాలు ఇచ్చిన తీర్మానం ద్వారా జప్తు చేయవలసి ఉంటుంది. జప్తు జరిగిన తర్వాత కూడా వాటాలను వెంటనే జారీ చేయడం వీలుపడదు. వాటాలు జప్తు అయిన వాటాదారు బాకీ మొత్తంతో కంపెనీ దగ్గరకు వచ్చి అభ్యర్థిస్తే సాధారణంగా జప్తును రద్దుచేసి, ఆ వ్యక్తికి వాటాలను కేటాయించడం జరుగుతుంది.

వాటాల మీద జప్తు సాధారణంగా వాటాదారును తన బాధ్యతనుంచి విముక్తిచేయదు. సంవత్సరం వరకు అతని రుణబాధ్యత ఉంటుంది. సంవత్సరం లోపల కంపెనీ దివాలా తీస్తే వాటాదారు రుణబాధ్యత ఉంటుంది. అట్లాంటప్పుడు సంవత్సరం తర్వాత కూడ పాత పిలుపుల మీద అతనిపై దావా వేయవచ్చు. వాటాల జప్తు అనేది కంపెనీల చట్టం విధించిన కఠిన చర్య జోలికి పోకుండా మూలధనాన్ని తగ్గించే మినహాయింపు పద్ధతుల్లో ఒకటి. జప్తు అయిన వాటాల్ని మళ్లీ జారీ చేయడం కేటాయింపు కిందికి రాదు. అందుకోసం కేటాయింపు వివరణపత్రాన్ని దాఖలు చేయనక్కరలేదు.

### వాటాలను వదులుకోవడం

వాటాల మీద భవిష్యత్తులో పిలిచే పిలుపుల మీద సొమ్ము చెల్లించే స్తోమత లేకపోతే వాటాదారు తన వాటాలను ఒదులుకోవచ్చు. ఆ వదులుకోలును డైరెక్టర్లు ఒప్పుకోవచ్చునని కంపెనీ నియమావళి చెప్పవచ్చు. వాటాల వదులుకోలును కింది పరిస్థితుల్లో చేయడమవుతుంది.

1. జప్తు లాంఛనాన్ని తప్పుకోవడానికి జప్తును దగ్గరి మార్గంగా వాటాల్ని వదులుకోవడం.
2. అదే నామ మాత్రపు విలువగల కొత్త వాటాల మార్పిడిగా పూర్తిగా చెల్లింపు అయిన వాటాలను వదులుకోవడం.

వదులుకోవడాన్ని సదుద్దేశంతో స్వీకరించాలి. తన భావి బాధ్యత నుంచి వాటాదారును విడుదల చేసే ఉద్దేశంతో వదులుకోలును అంగీకరించరాదు. జప్తును సమర్థించినపుడే వదుకోలును ఒప్పుకోవాలి. ఇతర ఉద్దేశంతో వదులుకోలును ఒప్పుకొంటే, తన వాటాలను తానే కంపెనీ కొనుగోలు చేసినట్లు అవుతుంది. ఆచర్య శాస్త్ర సమ్మతం కాదు.

B R A O U

### జప్తు చేసిన, వదులుకోలు వాటాలను మళ్లీ జారీ చేయడం

జప్తు చేసిన, వదులుకోలు వాటాలను మళ్లీ జారీ చేయవచ్చు. అయితే వాటాల మీద అసలు రావలిసిన మొత్తం కంటే మొదటి వాటాదారు చెల్లించింది, తిరిగి జారీ మీద వచ్చింది, రావల్సింది మొత్తం కలుపుకొన్నది తగ్గకుండా ఉండాలి. సాధారణంగా అట్లాంటి వాటాల్ని డిస్కౌంట్‌కి జారీ చేస్తారు. వదులుకోలును గురించి గానీ, జప్తు గురించి గానీ పబ్లిక్ నోటీసు ఇచ్చిన తర్వాతనే తిరిగి జారీ చేస్తారు.

## 22.5 వాటాల మీద లీన్ హక్కు

నియమావళిలో ఉంటే తాముజారీ చేసే వాటాల మీద కంపెనీకి లీన్ హక్కు ఉండవచ్చు. లీన్ అనేది తనఖా, కుదువలాగా ఒక రకమైన సెక్యూరిటీ. అప్పు చెల్లింపు జరిగే వరకూ ఇతరుల ఆస్తిని ఉంచుకునే హక్కు అది. తన వాటాల మీద కంపెనీకి ఈక్విటబుల్ లీన్ హక్కు ఉంటుంది. సభ్యులు కంపెనీకి చెల్లించాల్సిన మొత్తాలకు సభ్యుల వాటాలపై కంపెనీకి ఈక్విటబుల్ ఆసక్తి ఉంటుంది. మామూలుగా పాక్షికంగా చెల్లించిన వాటాల పైనే లీన్ హక్కు ఉంటుంది. పూర్తిగా చెల్లించిన వాటాలపై లీన్ హక్కు వినియోగిస్తే స్టాక్ ఎక్స్చేంజ్‌లు ఆ వాటాలపై ధరలను కోట్ చేయవు. కంపెనీకి అప్పుగా ఉన్న మొత్తాన్ని వాటాదారు చెల్లించకపోతే, వాటాల అమ్మకం కోసం కోర్టు ఉత్తర్వుకు దాఖలు చేయవచ్చు. వాటాల మీద లీన్ హక్కుగల కంపెనీ ఆ వాటాలను అమ్మడానికి నియమావళి అనుమతించాలి. అంతే కాకుండా

1. ఆ మొత్తం వర్తమాన కాలంలో చెల్లించబడాలి.
2. చెల్లింపును డిమాండ్ చేస్తూ రిజిస్టర్డ్ హోల్డరుకు లిఖితపూర్వకమైన నోటీసును ఇచ్చి ఉండాలి.
3. నోటీసు ఇచ్చిన తర్వాత 14 రోజులు గడచి ఉండాలి.

వాటాలను జప్తు చేయడం ద్వారా కంపెనీ తన లీన్ హక్కును వినియోగించలేదు. అందుకు భిన్నంగా నియమావళిలో అంశముంటే అది చెల్లదు. లీన్ హక్కు బదిలీ యోగ్యమైనదికాబట్టి కంపెనీ అప్పులు చెల్లించడానిక వాటాదారుకు అప్పు ఇచ్చిన రుణదాత ఆ లీన్ హక్కును తనకు బదిలీ చేయమని అడగవచ్చు. రుణదాతకు వాటాలను కుదువ పెట్టి ఉన్నప్పటికీ, వాటిమీద ముందు హక్కులు కంపెనీకే ఉంటాయి.

వాటాల అమ్మకం మీద తనకు రావలసిన దానికంటే కంపెనీకి ఎక్కువగా వస్తే ఆ ఎక్కువ మొత్తాన్ని సంబంధిత సభ్యునికి కంపెనీ వాపసు చేయాల్సి ఉంటుంది. వాటాదారుని మరణంతో లీన్ పరిసమాప్తికాదు.

**లీన్‌కు, జప్తుకు మధ్య వ్యత్యాసం**

1. పిలుపుల మీద సొమ్ము చెల్లించకపోతే వాటాలనుజప్తు చేయడానికి వీలుంటుంది. ఇతరత్రా అప్పుల నిమిత్తం కూడా లీన్ హక్కును వినియోగించవచ్చు.
2. వాటాలను తిరిగి జారీ చేయకపోతే కంపెనీ మూలధనాన్ని జప్తు తగ్గిస్తుంది. లీన్ కంపెనీ మూలధనాన్ని తగ్గించదు.
3. తన వాటాలపై వాటాదారు యాజమాన్యపు హక్కును జప్తు రద్దు చేస్తుంది. వాటాల మీద అమ్మకం ద్వారా లీన్ హక్కును వినియోగించడమవుతుంది.
4. పిలుపుల మీద సొమ్ము చెల్లించకపోవడానికిజప్తు దండన చర్య. లీన్ అనేది అప్పుకు సెక్యూరిటీ వంటిది.
5. లీన్ హక్కును వినియోగించడంలో అప్పుకు మించిన అమ్మకపు సొమ్ము వసూలైతే, సంబంధిత సభ్యునికి అప్పగించాలి. జప్తు అయిన వాటాల మీద వచ్చిన మొత్తాన్ని మూలధనం లాభంగా కంపెనీ తనవద్ద ఉంచుకొంటుంది.

BRAOU

6. లీన్ విషయంలో వాటాల పూర్వపు యజమానిని కంట్రిబ్యూటర్ల 'బి' జాబితాలో చేరుస్తారు. అప్పు విషయంలో వాటాదారుల మీద నియమావళి బాకీదారు బాధ్యతను విధించవచ్చు.

## 22.6. వాటా ధ్రువపత్రాలు, వాటా వారంట్లు

### వాటా ధ్రువపత్రం

ఇది స్టాంపు అంటించిన పత్రం. దీనిని కంపెని అధికార ముద్రతో జారీ చేస్తారు. అందులో వాటాదారుని పేరు చిరునామా, వృత్తి అతనికి జారీ చేసిన వాటాల సంఖ్య. వాటి నంబర్లు, వాటి మీద చెల్లించిన మొత్తం వివరాలు ఉంటాయి. దాని మీద ఇద్దరు డైరెక్టర్లు సంతకం చేయాలి. అందులో ఒకరు మేనేజింగ్ డైరెక్టరై ఉండాలి. ఒకరే డైరెక్టరు సంతకం చేసినపుడు మరో సంతకం సెక్రటరీ చేయాలి. తనకు కేటాయించిన వాటాల మేరకు వాటా ధ్రువపత్రాన్ని పొందే హక్కు ప్రతి వాటాదారుకూ ఉంటుంది. తనకు కంపెనీలో వాటాలున్నదానికి అది ప్రాథమిక సాక్ష్యం. అయితే అది నిర్ణాయక సాక్ష్యం మాత్రం కాదు. మొదటిసారిగా కేటాయించిన మూడు మాసాల లోపుగా, బదిలీ దరఖాస్తులు డిపాజిట్ చేసిన రెండునెలల లోపల (కోట్ చేసిన వాటాలకు ఒక నెల) వాటా ధ్రువపత్రాల్ని గాని, డిబెంచరు పత్రాల్ని గాని డెలివరీ చేయడానికి ప్రతి కంపెనీ సిద్ధంగా ఉండాలి. నిర్ణీత కాలంలోపల ధ్రువపత్రాల్ని కేటాయింపు దారులకు లేదా దరఖాస్తుదారుకు డెలివరీ చేయకపోతే, వారు కంపెనీ బాధ్యతను గుర్తు చేస్తూ జ్ఞాపికను ఇవ్వవచ్చు. నోటీసు ఇచ్చిన 10 రోజుల లోపల లోపాన్ని సవరించుకోకపోతే, వెంటనే ధ్రువపత్రాన్ని జారీ చేయించవలసిందిగా వారు కోర్టుకు దరఖాస్తు పెట్టుకోవచ్చు. వాటా ధ్రువపత్రాన్ని వాటాదారు భద్రపరుచుకోవాలి. వాటా ధ్రువపత్రం పోయినా, చెడిపోయిన, రెండర్ చేసినా సముచితమైన సాక్ష్యం తర్వాత, ఇండెమ్నిటీ లేఖను పొందిన తర్వాత డూప్లికేట్ ధ్రువపత్రాన్ని జారీ చేయడమవుతుంది. చెడిపోయిన ధ్రువపత్రాన్ని కంపెనీకి అప్పగించాలి. డూప్లికేట్ సర్టిఫికెట్ను జారీ చేసే ముందు ఆ మేరకు కంపెనీ పబ్లిక్ నోటీసును ఇవ్వాలి. జారీ చేసిన డూప్లికేట్ సర్టిఫికెట్లను మోసం ద్వారా జారీ చేసినందుకు బాధ్యులైన అధికారులు రు. 10,000/- మేరకు అపరాధ సుంకాన్ని చెల్లించాల్సి ఉంటుంది. ఆ అధికారులకు ఆరు మాసాలపాటు జైలు శిక్షకూడ పడవచ్చు. వాటా ధ్రువపత్రాల్ని క్రమబద్ధం చేయడానికి ప్రభుత్వం కంపెనీల (వాటా ధ్రువపత్రాల జారీ) నిబంధన 1960 అనే వాటిని విడుదల చేసింది. వాటాదారు పేరు లేకుండా ఖాళీ వాటా ధ్రువపత్రాన్ని కంపెనీ జారీ చేయడానికి వీల్లేదు.

వాటా ధ్రువపత్రం న్యాయాత్మక ఫలితమేమిటంటే ఆ వాటా ధ్రువపత్రంలో పేరున్న వ్యక్తి దానికి యజమాని అనీ, అందులో పేర్కొన్న వాటాలను అతను న్యాయతః యజమాని అనీ, అందులో ఉన్న మొత్తానికి అతను డబ్బు చెల్లించాడనీ తెలియజేయడం. ఆ తర్వాత ఆ ప్రకటన సత్యం కాదని కంపెనీ అనడానికి వీల్లేదు.

వాటా ధ్రువపత్రం నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంటుకాదు. వాటా ధ్రువపత్రానికి వర్తించే అంశాలు స్టాక్ సర్టిఫికెట్కు కూడా వర్తిస్తాయి. వాటా ధ్రువపత్రాలకు స్టాక్ ఎక్స్ఛేంజిలు ప్రామాణిక నమూనాలను రూపొందించాయి. వాటి ఆమోదంతో మార్పుల్ని కూడా చేయవచ్చు.

### వాటా వారెంట్

కేంద్ర ప్రభుత్వం నుంచి ముందుగా అనుమతిని పొంది, నియమావళి అనుమతిస్తే పూర్తిగా చెల్లించిన వాటాల విషయంలో కంపెనీ అధికార ముద్రతో పబ్లిక్ కంపెనీ వాటా వారంట్లను జారీ చేయవచ్చు. అట్లాంటి వాటా వారంట్ను జారీ చేస్తే సభ్యుల రిజిష్టరు నుంచి వాటాదారు పేరును తొలగించటం జరుగుతుంది. అతనికి వాటా వారెంట్ను జారీ చేసినట్లు రిజిష్టర్లో అతని పేరుకు ఎదురుగా ఒక నోట్ వ్రాయబడుతుంది. వాటా వారెంట్ జారీ చేసిన మరుక్షణమే వాటాదారు తన సభ్యత్వాన్ని కోల్పోతాడు. అయితే నియమావళి అనుమతిస్తే అతను సభ్యుడుగానే పరిగణించబడతాడు. కంపెనీ సమావేశాలకు హాజరు కావడానికి అతనికి అనుమతి ఇవ్వవచ్చు. అయితే హాజరయ్యేముందు వాటా వారెంట్ను డిపాజిట్ చేసి సమావేశం అయిన తరువాత దానిని వెనక్కు తీసుకోవచ్చు.

BRAOU

వాటా వారెంట్ వల్ల లాభమేమిటంటే – అందులో ఉన్న వాటాలను చేతి డెలివరీ ద్వారా బదిలీ చేయవచ్చు. వాటా ధ్రువపత్రాన్ని బదిలీ చేయడం, కొన్ని లాంఛనాలను పూర్తి చేయడం మొదలైనవి అక్కర్లేదు. వాటాలను బదిలీ చేసినప్పుడల్లా స్టాంపు డ్యూటిని, బదిలీ రుసుంని చెల్లించనక్కర్లేదు. వాటికి సులభమైన బదిలీ యోగ్యత ఉంది. కాబట్టి వాటా వారంట్లను నెగోషియబుల్ పత్రాలుగా గుర్తించడం జరిగింది. అందులో హోల్డరు పేరు ఉండదు కాబట్టి బేరర్‌కు వాటా వారంట్ అనే పేరు దానికి వచ్చింది.

వాటా వారంట్ల మీద డివిడెండ్లను జతపరిచి కూపన్ల మీద చెల్లిస్తారు. కూపన్లు అయిపోతే కొత్త కూపన్లను కంపెనీ నుంచి పొందవచ్చు. డైరెక్టర్లుకు అర్హత వాటాలుగా వాటా వారంట్లను చేర్చడానికి వీల్లేదు. కంపెనీ వార్షిక వివరణ పత్రంలో జారీ చేసిన వాటా వారంట్ల వివరాలను చూపాలి. వాటా వారంట్ల లాగానే స్టాక్ వారంట్లను కూడా జారీ చేయవచ్చు.

## వాటా వారంట్ – వాటా ధ్రువపత్రం

1. వాటా ధ్రువపత్రాన్ని పాక్షికంగా చెల్లించిన వాటాలకు జారీ చేయవచ్చు. వాటా వారంట్లను పూర్తిగా చెల్లించిన వాటాలకు మాత్రమే జారీ చేస్తారు.

2. వాటాధ్రువ పత్రం ఉన్న వ్యక్తి కంపెనీలో సభ్యుడు. నియమావళిలో పొందుపరిచి ఉంటేనే తప్ప వాటా వారంట్‌దారు కంపెనీలో సభ్యుడు కాదు.

3. వాటా ధ్రువపత్రంలో పేర్కొన్న వాటాలను బదిలీ దస్తావేజును వ్రాసి, కంపెనీలో వాటా ధ్రువపత్రాన్ని ఉంచి, స్టాంపు డ్యూటీ మొదలైన లాంఛనాన్ని ముగించిన తర్వాతనే బదిలీ చేయవల్సి ఉంటుంది. అయితే వాటా వారంట్‌లో ఉన్న వాటాలను కేవలం వారెంట్‌ను డెలివరీ చేయడం ద్వారానే బదిలీ చేయవచ్చు.

4. వాటా వారంట్‌ను నెగోషియబుల్ పత్రంగా గుర్తించడం జరిగింది. కాని వాటా ధ్రువపత్రం నెగోషియబుల్ పత్రం కాదు.

5. వాటా ధ్రువపత్రాన్ని తప్పని సరిగా జారీ చేయాలి. వాటా వారంట్‌ను మాత్రం కంపెనీ నియమావళి అనుమతిస్తేనే జారీ చేయడం జరుగుతుంది.

6. వాటా ధ్రువపత్రాన్ని జారీ చేయడానికి ప్రభుత్వపు సమ్మతి అక్కర్లేదు. అయితే వాటా వారంట్‌ను జారీ చేయడానికి కేంద్ర ప్రభుత్వపు అనుమతిని ముందుగా పొందాలి.

7. వాటా, ధ్రువపత్రంలో పేర్కొన్న వాటాలు అర్హత వాటాలుగా చెలామణి అవుతాయి. అయితే వాటా వారంట్‌లో పేర్కొన్న వాటాలు అట్లా చెలామణి కావు.

8 వాటా ధ్రువపత్రంలోని వాటాలను బదిలీ చేయడానికి స్టాంపు డ్యూటి అవసరమవుతుంది. వాటా వారెంట్‌లోని వాటాలను బదిలీ చేయడానికి స్టాంపు డ్యూటీ అక్కర్లేదు. అయితే వాటా వారెంట్లను జారీకి హెచ్చు స్టాంపు డ్యూటిని చెల్లించాల్సి ఉంటుంది.

9. వాటా ధ్రువపత్రాన్ని పబ్లిక్, ప్రయివేట్ కంపెనీలు రెండూ జారీ చేస్తాయి. అయితే ప్రయివేటు కంపెనీలు వాటా వారెంట్లను జారీ చేయలేవు.

10. వాటా ధ్రువపత్రంలో ఉన్న వాటాలకు డివిడెండ్లనువాటాదారులకు డివిడెండ్ వారెంట్లను పోస్టు చేయడం ద్వారా చెల్లిస్తారు. వాటా వారంట్ల లో ఉన్న వాటాలకు బేరర్ కూపన్లను కంపెనీకి దాఖలు చేయడం ద్వారా చెల్లిస్తారు.

BRAOU

## 22.7 సారాంశం

వాటాల జారీ ద్వారా వసూలు చేసిన డబ్బునే వాటా మూలధనం అంటారు. వాటా అంటే కంపెనీ మూలధనంలో భాగం అని అర్థం. మూలధనాన్ని ఈ కింది విధంగా విభజించారు.

1. **అధికృత మూలధనం :** ఏదైతే మూలధనం తో కంపెనీ రిజిస్టరు అవుతుందో దానిని అధికృత మూలధనం అంటారు.
2. **జారీ చేసిన మూలధనం :** ప్రజలకు జారీ చేసిన అధికృత మూలధనం మొత్తం.
3. **చందామూలధనం :** వాటాదార్లు తీసుకోవటానికి చందా వేసిన మూలధనం.
4. **పిలిచిన మూలధనం :** వాటాల మీద రావలసిన మొత్తాన్ని చెల్లించాల్సిందిగా కంపెని పిలిచిన మూలధనం.
5. **చెల్లించిన మూలధనం :** వాటాదారులు చెల్లించిన మూలధనం.
6. **పిలవని మూలధనం :** ఇక పిలవనటువంటి భవిష్యత్తులో ఎప్పుడైనా అవసరాన్ని బట్టి పిలిచేది.

వాటాలలో రకాలు.

a) ఈక్విటీ వాటాలు

b) అధిక్యపు వాటాలు.

ఆధిక్యపు వాటాలను తిరిగి రెండు రకాలుగా విభజించవచ్చు.

1. **విమోచనీయ ఆధిక్యపు వాటాలు :** పూర్తిగా చెల్లించిన వాటాలను మాత్రమే విమోచనం చేయవచ్చు.
2. **అవిమోచనీయ ఆధిక్యపువాటాలు :** వీటిని తిరిగి భాగాన్ని పంచుకున్న, భాగాన్ని పంచుకోని, మార్పిడి చేయదగిన మార్పిడి చేయలేని ఆధిక్యపు వాటాలుగా విభజించవచ్చు.

పై వాటాలన్నిటిని సమమూల్యానికి లేదా ప్రీమియం తోను, లేదా డిస్కౌంట్‌తో జారీ చేయవచ్చు.

**వాటాల జప్తు :** కంపెనీ నియమావళి అనుమతిస్తే ఎవరైన వాటాదారుడు వాటాల కేటాయింపు అనంతరం పిలుపులపై సరియైన సమయంలో డబ్బు చెల్లించని పక్షంలో అలాంటి వాటాలను జప్తు చేసే అధికారం కంపెనీకి ఉంది. దీనినే వాటాల జప్తు అంటారు.

**వాటాల వదులుకోలు :** ఎవరైనా వాటాదారు వాటాల కేటాయింపు అనంతరం పిలుపుల మీద సొమ్ము చెల్లించలేని పరిస్థితిలో తనకు తానే వదులుకొని, కంపెనీకి తాను వాటాదారునిగా కొనసాగనని తెలియజేయటం.

**వాటాలమీద లీన్ హక్కు :** నియమావళిలో ఉండే జారీ చేసే వాటాల మీద కంపెనీకి లీన్ హక్కు ఉండవచ్చు. లీన్ అనేది తనఖా, కుదువలాగా ఒక రకమైన సెక్యూరిటీ అప్పు చెల్లింపు జరిగే వరకు ఇతరుల ఆస్తిని ఉంచుకొనే హక్కు. పూర్తిగా చెల్లింపు జరిగిన వాటాలపై ఎలాంటి లీన్ ఉండదు.

**వాటా ధ్రువపత్రాలు :** వాటాలు కేటాయించ బడ్డ ప్రతి ఒక్కరికి 3 నెలలోగా, వాటాల బదిలీకి దరఖాస్తు పెట్టిన వారికి 2 నెలలలోగా కంపెనీ వాటా ధ్రువపత్రాలను పంపిస్తుంది.

**వాటా వారెంట్లు :** కంపెనీ నియమావళి అనుమతిస్తే కంపెనీ వాటా వారంట్లను జారీ చేయవచ్చును. అందుకోసం కేంద్ర ప్రభుత్వం అనుమతితో పాటు, వాటాలు పూర్తిగా చెల్లింపు జరిగి ఉండాలి. వాటా వారంట్లు జారీ కాని వారి పేరు ను రిజిష్టరులోనుంచి తీసివేస్తారు.

B R A O U

## 22.8. అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. I. ఆధిక్యపు వాటాదారులకు రెండు ఆధిక్యపు హక్కులు ఉన్నాయి.

   a) నిర్ణీతమైన డివిడెండు పొందడం.

   b) కంపెనీని మూసివేసే సమయంలో ముందుగా మూలధనాన్ని పొందే హక్కు.

   II. ఏదైనా కంపెనీ రెండు సంవత్సరాల తరవాత మళ్లీ కొత్తగా వాటాలను జారీ చేసేటట్లయితే ఇప్పుడున్న వాటాదారులకు వారు చెల్లించిన మూలధనానికి సమాన నిష్పత్తిలో కొత్తగా జారీ చేసే వాటాలను తీసుకోమని ప్రతిపాదించడం. దీనినే హక్కుల జారీ అంటారు.

## 22.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**A. ఈ కింది వాటికి 15 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.**

1. లీన్‌కు జప్తుకు తేడా ఏమిటి ?
2. వాటాల వదులుకోలు, జప్తుకు గల తేడాలేమిటి ?
3. వాటా ధ్రువపత్రానికి వాటావారంట్‌కు గల తేడా లేమిటి ?

**B. ఈ కింది వాటికి 30 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.**

4. ఆధిక్యపు, ఈక్విటీ వాటాలకున్న భేదమేమిటి ? వివిధ రకాల ఆధిక్యపు వాటాలను వివరించండి?
5. వాటాలను ప్రజలకు జారీ చేసే వివిధ పద్ధతులేమిటి?
6. వాటాలపై పిలుపులు అంటే ఏమిటి ? ఏ పరిస్థితిలో కంపెనీ వాటాలను జప్తు చేస్తుంది?

## 22.10 సిఫారసు చేసిన పుస్తకాలు


1. Redmond P.W.D. — Mercantile Law, M & E Hand Books, London 1972.
2. Shukla, M.C., — A Manual of Mercantile Law, S. Chand & Co. New Delhi, 1974.


## 22.11 పదకోశం

నామమాత్రపు మూలధనం : కంపెనీ ఏ మూలధనం తో రిజిష్టరవుతుందో దానినే నామమాత్రపు మూలధనం అంటారు.

జారీచేసిన మూలధనం : నామమాత్రపు మూలధనంలోంచి కొంత భాగాన్ని ప్రజలకు చందా వేయండని జారీ చేయడాన్ని జారీ చేసిన మూలధనం అంటారు.

BRAOU

| | | |
|---|---|---|
| పిలువని మూలధనం | : | కొంత మూలధనాన్ని పిలువకుండా అలాగే పెట్టి, భవిష్యత్తులో అవసరం అనుకున్నప్పుడు మాత్రమే పిలుస్తారు. |
| ఆధిక్యపు వాటాలు | : | ఈ వాటాదారులకు రెండు హక్కులుంటాయి. 1) నిర్ణీతమైన డివిడెండు ప్రతి సంవత్సరం 2) కంపెనీ మూసివేత సమయంలో ముందుగా మూలధనాన్ని పొందే హక్కు. |
| ఈక్విటీ వాటాలు | : | వీరే కంపెనీ సొంతదారులు, కంపెనీ లాభాలన్నీ వీరికే చెందుతాయి. |
| జప్తు | : | వాటాదారులు వాటాల కేటాయింపు తరువాత పిలుపులపైన డబ్బు కట్టలేని పరిస్థితిలో కంపెనీ సరియైన నోటీసు ఇచ్చి వాటిని జప్తు చేస్తుంది. |
| వదలుకోలు | : | వాటాదారుల వాటాలపైన పిలుపుల సొమ్మును చెల్లించలేనని తనకు తానుగా కంపెనీకి తెలియ జేస్తూ వాటాలను వదులుకోవడం. |

BRAOU

# భాగం – 23 : వాటాల బదిలీ సంక్రమణ

## విషయక్రమం

23.0 ఉద్దేశాలు
23.1 పరిచయం
23.2 వాటాలను బదిలీ చేయడానికి ప్రాథమిక హక్కు
23.3 కంపెనీలను తీసుకోవడం మీద నియంత్రణ
23.4 బదిలీ విధానం
23.4.1 బదిలీ ధ్రువీకరణ
23.4.2 బదిలీ దస్తావేజులు పోయినప్పుడు బదిలీ.
23.5 రిజిస్ట్రేషన్‌లను తిరస్కరించడానిక డైరెక్టర్ల అధికారాలు.
23.6 బాధిత వాటాదారుల నివారణ చర్యలు
23.7 ఖాళీ బదిలీ – ఫోర్జరీ బదిలీ
23.8 వాటాల సంక్రమణ
23.9 సారాంశం
23.10 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
23.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు
23.12 సిఫారసు చేసిన పుస్తకాలు.
23.13 పదకోశం

## 23.0 ఉద్దేశాలు

ఈ భాగంలో వాటాల బదిలీ అర్థం, వాటాలను బదిలీ చేసే విధానం, వివిధ రకాలైన పద్ధతులు, వాటాల సంక్రమణ మొదలైన వాటిని పొందుపరచడమైనది.

ఈ భాగం చదివిన తర్వాత

- వాటాల బదిలీకరణ అర్థాన్ని వివరించగలుగుతారు.
- వాటాలను బదిలీ చేసే విధానాన్ని విశదీకరించగలుగుతారు.
- వాటా బదిలీ ధ్రువీకరణను అర్థం చేసుకోగలుగుతారు.
- వాటాల బదిలీ, వాటాల సంక్రమణకు మధ్యగల తేడాలను గుర్తించగలుగుతారు.
- ఏ పరిస్థితిలో డైరెక్టర్లు వాటాల బదిలీ రిజిస్ట్రేషన్‌ను నిరాకరిస్తారో వివరించగలుగుతారు.

BRAOU

## 23.1 పరిచయం

కంపెనీల చట్టం, సెక్షన్ 82, ప్రకారం వాటాలు అనేవి చరాస్తుల వంటివని గత పాఠంలో చెప్పడమైంది. కాబట్టి పబ్లిక్ కంపెనీల వాటాలను స్వేచ్ఛగా బదిలీ చేసుకోవచ్చు. అయితే ప్రయివేటు కంపెనీల వాటాలను అల్లా బదిలీ చేయడానికి వీల్లేదని నియమావళి ఆంక్ష విధించింది. అంతే కాకుండా స్టాక్ ఎక్స్ఛేంజ్ లలో 'కోట్' చేయడానికి అంగీకరించిన కంపెనీలు తమ వాటాలను ఏ ఇతర పదార్థంలాగానే అమ్మవచ్చు, కొనవచ్చునని ప్రపంచానికి చాటి చెబుతున్నాయి. సరుకుల అమ్మకం చట్టం 'సరుకులు' జాబితాలో వాటాలను కూడా చేర్చింది. వాటాలోని ఆసక్తి అంటే డివిడెండ్ చరాస్తిగా సెక్షన్ 82 గుర్తించింది.

## 23.2 వాటాలను బదిలీ చేయటానికి ప్రాథమిక హక్కు

వాటాలోని ఆస్తి స్వత్వాన్ని స్వచ్ఛందంగా ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి అప్పగించవచ్చు. వాటాల బదిలీకి అన్వయించే నిబంధనలు డిబెంచర్ల బదిలీకి కూడా అన్వయిస్తాయి. భారతదేశపు అనివాసి (Non - resident) బదిలీ చేసే వాటాల విషయంలో కంపెనీల చట్టమే కాకుండా, విదేశీ మారకపు క్రమబద్ధ నిబంధనల చట్టం, 1973 అంశాలు కూడా వర్తిస్తాయి.

కంపెనీ తన వాటాల్ని అమ్మడం, కొనడం న్యాయ విరుద్ధమని సెక్షన్ 77 చెబుతూవున్నది. వాటా దారు మాత్రం తన వాటాలను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో గాని, ఇతరత్రా చోట్లగాని కొనవచ్చు, అమ్మవచ్చు. తోనప్ప వి. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు లిమిటెడ్ అనే కేసులో జడ్జి ఇల్లా అన్నాడు. "కంపెనీలోని వాటాలను బదిలీ చేయడానికి వాటాదారుకున్న హక్కు పరిపూర్ణమైనది. వాటాల యాజమాన్యంలోనే ఆ హక్కు నిహితమై ఉంది. అయితే కంపెనీ నియమావళిలో ఉన్న కాంట్రాక్టు ప్రకారం దానిని పరిమితం చేయవచ్చు. "పబ్లిక్ కంపెనీ తన వాటాల బదిలీ మీద కొన్ని ఆంక్షల్ని విధించవచ్చు. వాటాలు 'జాబితా' లో చేరితే, కంపెనీల వాటాల సులభమైన బదిలీ మీద స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు ఎట్లాంటి ఆంక్షలను విధించవు. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో పబ్లిక్ కంపెనీ వాటాలను మాత్రమే జాబితాలో చేరుస్తారనే విషయాన్ని గ్రహించాలి.

ప్రయివేటు కంపెనీ కూడా పరిమితమైన మేరకు వాటాలను బదిలీ చేయవచ్చు. అంటే కంపెనీలో ఉన్న వాటాదార్ల మధ్యనే వాటాల బదిలీని ప్రయివేటు కంపెనీ ఒప్పుకోవచ్చు.

కంపెనీ నియమావళికి లోబడి పబ్లిక్ కంపెనీ వాటాలను ఎవరికైనా బదిలీ చేయవచ్చు. బదిలీ సదుద్దేశంతో కూడుకున్నదైతే కంపెనీ పరిసమాప్తికి ముందుకూడా వాటాలను బదిలీ చేయవచ్చు. భవిష్యత్తులోని రుణబాధ్యతను తప్పించుకోవడానికి వీధిలోని బిచ్చగాడికి కూడా వాటాలను బదిలీ చేయవచ్చు. అయితే బదిలి చేసింతర్వాత బదిలీ చేసిన వ్యక్తి వాటాలలో ఏ రకమైన హక్కుల్ని ఉంచుకోలేడు. బదిలీ అయింతర్వాత కూడా 12 మాసాల దాకా సభ్యునికి బాధ్యత ఉంటుంది. ఆ కాల వ్యవధిలోపల కంపెనీ దివాలా తీస్తే, బదిలీ నాటికి ఆ వాటాలపై చెల్లించాల్సిన మొత్తాలకు బదిలీ చేసిన వ్యక్తి రుణబాధ్యత ఉంటుంది. అట్లాంటి పరిస్థితుల్లో కంట్రిబ్యూటర్ల 'బి' జాబితాలో అతని పేరును చేరుస్తారు.

### వాటాల బదిలీ మీద ఆంక్షలు

సెక్షన్ 82 పబ్లిక్ కంపెనీలలోని వాటాలను స్వేచ్ఛగా బదిలీ చేసుకోవచ్చునని తెలియజేసినప్పటికీ, ఈ హక్కుకు శృంఖలాలు లేకపోలేదు. వాటాలను బదిలీ చేయడాన్ని పరిమితం చేయవచ్చునని సెక్షన్ 111(1) తెలియజేస్తూన్నది. వాటాల బదిలీపైగల ఆంక్షల్ని కింద పేర్కొనడమైంది.

1. పబ్లిక్, ప్రయివేట్ కంపెనీల నియమావళుల ప్రకారం, పబ్లిక్ కంపెనీ తన వాటాల బదిలీని పరిమితం చేయవచ్చు. ప్రయివేటు కంపెనీ తన వాటాలను బదిలీ చేయరాదు.

2. కింద పేర్కొన్న పరిస్థితుల్లో బదిలీ యోగ్యతను కంపెనీ పరిమితం చేయవచ్చు.

   ఎ) బదిలీ చేయబోయే వాటాల పైన పిలుపు బకాయిలు ఉన్నపుడు.

   బి) వాటాలపై కంపెనీకి లీన్ హక్కు ఉన్నప్పుడు

   సి) వాటాలను విదేశీయునికి బదిలీ చేసే ఉద్దేశంతో కొన్నపుడు.

3. అవాంఛనీయమైన వ్యక్తికి వాటాల బదిలీని డైరెక్టర్ల బోర్డు నిలుపుదల చేయవచ్చు.

4. హోల్డింగ్ కంపెనీ వాటాలను సబ్సిడియరీ కంపెనీ కొని, బదిలీ చేయించుకోవడానికి వీల్లేదు.

5. కంపెనీ తన వాటాల్ని తాను కొనడానికి వీల్లేదు.

6. బదిలీ దరఖాస్తు సముచితమైన రీతిలో ఉండాలి.

వాటాదారు మరణించగానే అతని వాటాలు వాటంతటవే మరో వ్యక్తికి బదిలీ అయ్యేట్లు కంపెనీ నియమావళిలో అంశముంటే, అది న్యాయ విరుద్ధమూ చెల్లనిదీ అవుతుంది.

క్లుప్తంగా చెప్పాలంటే హక్కును తొలగిస్తే దానిని సంతృప్తికరమైన కారణాల మీదనే తొలగించాల్సి ఉంటుంది.

ఇటీవలనే అనివాసితులైనవారు వాటాలు బదిలీ చేయడం మీద ప్రభుత్వం కింద పేర్కొన్న ఆంక్షలను విధించింది.

1. అనివాసితుడైన భారతీయుడు పెట్టే పెట్టుబడి మొత్తం చెల్లించిన మూలధనానికి, మార్పిడి చేయదగిన డిబెంచర్ల మొత్తంలో 1 శాతానికి మించరాదు.

2. రిజర్వ్ బాంక్ ఆఫ్ ఇండియా పూర్వపు అనుమతి లేనిదే అనివాసితులైన భారతీయులంతా పెట్టే పెట్టుబడి చెల్లించిన ఈక్విటీ మూలధనానికి 5 శాతం మించరాదు. ప్రతి శ్రేణిలోని మార్పిడి డిబెంచర్లకూ 5 శాతం మించరాదు.

---

## అవగాహన ప్రశ్నలు – 1

---

I. వాటాల బదిలీకరణ అంటే ఏమిటి ?

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

II. వాటాల బదిలీకరణ పై ఉన్న నిబంధనలు ఏవి ?

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

BRAOU

## 23.3. కంపెనీలను తీసుకోవడం మీద నియంత్రణ

ఏ కంపెనీ మీద అయినా ఆధిపత్యాన్ని వహించడానికి సులభమైన మార్గాల్లో స్టాక్ మార్కెట్‌లో ఆ కంపెనీ వాటలను అధిక సంఖ్యలో కొనివేయడం ఒకటి. దీనిని తీసుకోవడం అంటారు. నియంత్రణ చేయనటువంటి వాటాదారులు తెరమరుగున పడతారు. కంట్రోల్ చేసే వాటాదారులు ఎవరితోనైనా, వ్యక్తుల సమూహంతోనైనా తమ వాటాలను అమ్మడానికి సంప్రదింపులు జరుపుతారు. మేనేజ్‌మెంట్లు మారతాయి కాబట్టి దానిని గురించి కంపెనీలో వాటాలు గల చాలామందికి తెలియదు. ఈ ప్రవృత్తిని అరికట్టేందుకు కంపెనీల చట్టం కొన్ని సవరణల ద్వారా కొన్ని అంశాలను ప్రవేశపెట్టింది. (సెక్షన్లు 108 ఎ, 108 బి, 187 సి, 187 డి) ఆంక్షలను కింద ఇవ్వడమైంది.

1. సెక్షన్ 108 ఎ ఇట్లా చెబుతూన్నది. కేంద్ర ప్రభుత్వం నుంచి ముందుగా అనుమతి పొందనిదే విడి వ్యక్తుల సమూహంగానీ, సమూహంలో ఒక భాగం గానీ, సంస్థగానీ, కంపెనీ గానీ, కంపెనీలు గానీ,ఇతర విధంగా గానీ ఉంటే మొత్తం ఈక్విటీ వాటా మూలధనం విలువ చెల్లించిన వాటా మూలధనానికి 25 శాతం మించితే వాటాలను బదిలీ చేయరాదు. ఈ పరిమితికి మించి ఎవరైనా వాటాలను కొంటే, వారు 3 సంవత్సరాల మేరకు శిక్షార్హులవుతారు. రూ. 5,000 మేరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.

2 సెక్షన్ 109 బి ఇట్లా తెలియజేస్తూన్నది. ఒకే మేనేజ్‌మెంటు కింద ఉన్న కంపెనీగానీ, కంపెనీలుగాని ఏ ఇతర కంపెనీ చందా వేసిన ఈక్విటీ మూలధనంలో, 10 శాతం లేదా అంతకుమించి ఉన్నప్పుడు, ఆ వాటాల్లో కొన్నింటిని బదిలీ చేయడానికి ప్రతిపాదిస్తే, అన్ని వివరాలతో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన నోటీసును ఇవ్వాల్సి ఉంటుంది.

అట్లాంటి నోటీసు రాగానే, ఆ ప్రతిపాదనను అమలు జరిపితే తత్ఫలితంగా కంపెనీ శ్రేయస్సుకు భంగం వాటిల్లే విధంగా డైరెక్టర్ల నిర్మాణంలో మార్పు జరిగిందని కేంద్ర ప్రభుత్వం భావిస్తే. ప్రతిపాదనను అమలు జరపరాదని ఆదేశించవచ్చు.

వాటాలు షెడ్యూలు, XIII కు సంబంధించిన పరిశ్రమకు చెందినవైతే, కేంద్ర ప్రభుత్వానికి ఆ వాటాలను బదిలీ చేయవచ్చు లేదా కేంద్ర ప్రభుత్వపు నియంత్రణలో ఉన్న ఏ కార్పొరేషన్‌కు అయినా బదిలీ చేయవచ్చు. మార్కెటు విలువ లేదా అంగీకృత విలువ లేదా కోర్టు నిర్ణయించిన విలువను వెంటనే చెల్లించడమవుతుంది.

3. కేంద్ర ప్రభుత్వం నుంచి ముందుగా అనుమతి పొందితే తప్ప ఒకే మేనేజ్‌మెంట్ కింద ఉన్న కంపెనీ గానీ, కంపెనీలు గానీ భారతదేశంలో వ్యాపార కేంద్రంగల విదేశీ కంపెనీ ఈక్విటీ వాటా మూలధనంలో 10 శాతం, అంతకు మించి వాటాలు ఉంటే, ఆ విదేశీ కంపెనీలో, ఏ వాటానైనా భారతీయ పౌరునికిగానీ, భారతదేశంలో నమోదైన ఏ కంపెనీకి గాని బదిలీ చేయడానికి వీల్లేదు. ప్రజా శ్రేయస్సుకు భంగకరమని కేంద్రప్రభుత్వం భావిస్తే తప్ప అట్లాంటి దానికి ప్రభుత్వం ఎప్పుడూ విముఖత చూపదు. ఈ అంశాన్ని సెక్షన్ 108 సి. తెలియజేస్తూన్నది.

4. సెక్షన్ 108 డి ఇట్లా చెబుతూన్నది. కంపెనీ వాటాల బదిలీ కంపెనీ శ్రేయస్సుకు గానీ, ప్రజల శ్రేయస్సుకు గానీ భంగకరమని కేంద్ర ప్రభుత్వం భావిస్తే, ఆ బదిలీ ప్రభావాన్ని రద్దుపరచవచ్చు. బదిలీ పూర్తి అయినప్పటికీ దానిని రద్దు చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంది.

సెక్షన్ 108 ఎ, 108 సి కింద కేంద్ర ప్రభుత్వానికి చేసే ప్రతి అభ్యర్థనా మంజూరైందిగా భావించవచ్చు. అయితే అభ్యర్థన చేసిన 60 రోజుల లోపల కేంద్ర ప్రభుత్వం అభ్యర్థనను మంజూరు చేయడం లేదని తెలియజేయవచ్చు.

సెక్షన్ 108 ఎ, 108 బి, 108 సి అతిక్రమించి వాటాను ఆర్జించి ఎవరైనా ఓటింగ్ హక్కును గానీ, మరేదైనా హక్కును గానీ వినియోగిస్తే, 5 సంవత్సరాల వరకూ జైలు శిక్షగానీ, జరిమానా గాని పడవచ్చు.

సెక్షన్లు 108 ఎ, 108 బి, 108 సి అతిక్రమించి ఏ కంపెనీ ఓటింగ్ హక్కును లేదా ఇతర హక్కును వినియోగించడాన్ని మన్నిస్తే, ఆ కంపెనీ అందుకు బాధ్యులైన ప్రతి అధికారి రూ. 5,000 ల జరిమానా విధింపును, 3 సంవత్సరాల జైలు శిక్షను రెండింటినీ అనుభవించాల్సి వస్తుంది.

సెక్షను 108 ఎ నుంచి సెక్షను డి (MRTP) వరకు చట్టం 1968 కిందకు వచ్చే కొన్ని కంపెనీలకు మాత్రమే వర్తిస్తాయని గమనించాలి.

పైన పేర్కొన్న నాలుగు అంశాలు ప్రభుత్వ కంపెనీలు కేంద్ర ప్రభుత్వపు చట్టం కింద స్థాపించిన కార్పొరేషన్లకు, ఆర్థిక సంస్థల వాటాల బదిలీకి వర్తించవు.

5. (సెక్షన్ 187సి) ఇట్లా తెలియజేస్తున్నది. వాటాలు బేనామీ పేరుతోనే వుంటే, రిజిష్టర్డు వాటాదారు లబ్ధి పొందే యజమాని ఇద్దరూ కంపెనీకి లబ్ధిదాయకపు యాజమాన్యమున్నదని ప్రకటన చేయాలి. వాటాలలో ఏ మార్పు వచ్చినా కూడా అట్లాంటి ప్రకటన చేయాలి. ఈ ప్రకటలను సభ్యుల రిజిష్టర్‌లో నమోదు చేసి, 30 రోజులలోపల రిజిస్ట్రార్‌కు వివరణ పత్రాన్ని దాఖలు చేయాలి. బేనామీ వ్యవహారాలను పరిమితం చేయడానికి బేనామీ వాటాలకు సంబంధించి దృశ్యమాన యజమాని ప్రవేశించిన అదనపు అగ్రిమెంట్లు, లేదా ఇచ్చిన పత్రాలూ తెలియజేయకపోతే, లబ్ధిపొందే యజమాని గానీ, అతని ద్వారా క్లైయిమ్ చేసే మరెవరైనా గాని అమలుపరచడానికి వీలులేదు.

6. సెక్షన్ 187 డి ఇట్లా తెలియజేస్తున్నది. ఈ అంశాలను అమలు పరుస్తున్నది లేనిదీ తనిఖీ చేసి, నివేదించడానికి కేంద్ర ప్రభుత్వం ఒకరినిగానీ అంతకంటే ఎక్కువమందినిగానీ శోధకుల్ని నియమించవచ్చు.

## 23.4 వాటాలబదిలీ పద్ధతి (సెక్షన్లు 108 – 110)

వాటాలు వాటా ధ్రువపత్రం ద్వారా ఉన్నాయా వాటా వారెంట్ ద్వారా ఉన్నాయా అనే దానిని బట్టి రెండు రకాల పద్ధతులను అనుసరించవచ్చు.

వాటా వారెంట్‌లో వున్న వాటాలను కేవలం డెలివరీ ద్వారానే బదిలీ చేయవచ్చు. అట్లాంటి బదిలీకి బదిలీ దస్తావేజును పూర్తి చేయనక్కర్లేదు. బదిలీ రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన లాంచనాలన్నింటినీ పూర్తి చేయవవసరంలేదు. వాటా వారెంట్‌దారు కంపెనీలో సభ్యుడు కాదు. సంస్థాపన నియమావళి పత్రాల అంశాలకు అతడు కట్టుబడి ఉండనవసరం లేదు.

B R A O U

పుస్తకంలో వాటాలను రిజిష్టర్ చేస్తే కంపెనీల చట్టంలోని అంశాల ప్రకారం, కంపెనీ నియమావళి నిబంధనల ప్రకారం బదిలీ చేయాల్సి ఉంటుంది. కంపెనీ వాటాల బదిలీకినవిస్తరమైన పద్ధతిని నియమావళినిర్ణయించింది.

సెక్షన్ 108 ప్రకారం బదిలీ చేసే వ్యక్తిగానీ అతని తరుపు మరెవరైనాగాని, బదిలీ దస్తావేజును తగిన స్టాంపు డ్యూటీలో తయారు చేసి ఇవ్వాలి. అందులో బదిలీ పొందే వ్యక్తిపేరు, చిరునామా, వృత్తి ఉండాలి. దానితోపాటు వాటా ధ్రువపత్రాన్ని దానిని ఇంకా జారీ చేయకపోతే కేటాయింపు లేఖను దాఖలు చేయాలి. ఇవి లేనిదే బదిలీని కంపనీ రిజిష్టర్ చేయదు. ఈ సెక్షన్ ఆదేశికమైనది. కాబట్టి ఎవ్వరూ అతిక్రమించరాదు. సెక్షన్ 108 లో పేర్కొన్న అంశాలను పాటించనక్కర్లేదని ఏదైనా నియమావళి చెబితే అది చెల్లనిదవుతుంది.

### 23.4.1 బదిలీ ధ్రువీకరణ

వాటాదారు తన వాటా ధ్రువపత్రంలో ఉన్న వాటాలను కొన్నింటిని మాత్రమే బదిలీ చేయదలిస్తే, లేదా తన వాటాలను కొన్నింటిని ఒకరికి మిగతా వాటిని మరి కొంతమందికి బదిలీ చేయదలుచుకుంటే ఏ ఒక్క బదిలీ పొందే వ్యక్తికి అతను వాటా ధ్రువపత్రాన్ని బదిలీ చేయజాలడు. బదిలీ దస్తావేజుతో పాటు అతను కంపెనీకి వాటా ధ్రువపత్రాన్నిఅప్పగించాల్సి ఉంటుంది. దస్తావేజులను అప్పుడు కంపెనీ సెక్రటరీ 'సర్టిఫికేట్ దాఖలు చేయడమైంది.

అని ఎండార్స్ చేస్తాడు. ధ్రువీకృత దస్తావేజులను బదిలీదారుబదిలీ పొందే వ్యక్తులకు డెలివరీ చేయడమవుతుంది. అట్లాంటి ధ్రువీకరణ కంపెనీ దగ్గర వాటా ధ్రువపత్రాన్ని దాఖలు చేయడమైందని ప్రకటిస్తుంది. అంతేగాని సర్టిఫికేట్‌లో వున్న వాటాలకు బదిలీదారుకు మంచి హక్కు మూలం ఉన్నదనే దానికి నిశ్చయక సాక్ష్యంగా ఇది పనికిరాదు. తప్పుడు లేదా మోసంతో కూడుకున్న లేదా అలక్ష్యమైన సర్టిఫికెట్లకు కంపెనీ బాధ్యత వహించాల్సి ఉంటుంది. బాధిత వ్యక్తి కంపెనీ నుంచీ నష్ట పరిహారాన్ని క్లెయిమ్ చేయవచ్చు. వాటా ధ్రువప్పతాన్ని దాఖలు చేసే వాటాదారు అందులో కొన్నివాటాలను బదిలీ చేసి మిగతావి తాను ఉంచుకోదలిస్తే, అతను ఉంచుకోవల్సిన వాటాలకు 'బాలెన్స్ టికెట్' జారీ చేయడమవుతుంది. ఈ టికెట్‌ను తాను ఉంచుకోదలిచి వాటాలకు గాను వాటా ధ్రవపత్రాన్ని మార్చుకోవడం జరుగుతుంది.

అధికారంగల వ్యక్తి చేసినప్పుడే ధ్రువీకరణ సమగ్రమైంది అవుతుంది.

### 23.4.2 బదిలీ దస్తావేజులు పోయినప్పుడు బదిలీ

ఒక్కొక్కప్పుడు కంపెనీకి పంపించిన బదిలీ దస్తావేజులు పోతూ ఉంటాయి. అట్లాంటప్పుడు బదిలీ పొందే వ్యక్తి బదిలీని రిజిష్టర్ చేయవలసిందిగా కంపెనీని అర్థించడం జరుగుతూ ఉంటుంది. అట్లాంటి బదిలీలను రిజిష్టర్ చేయడానికి సెక్షన్ 108 (జి) లో వీలున్నది. పోయిన బదిలీ దస్తావేజుకు మళ్లీ కంపెనీకి బదిలీ పొందే వ్యక్తి లిఖితపూర్వకమైన దరఖాస్తు పెట్టాలి. దానికి తగినన్ని స్టాంపులు అంటించాలి. బదిలీదారు లేదా బదిలీ పొందిన వ్యక్తినుంచీ ఆఫిడవిట్ (ప్రమాణపత్రం) స్వీకరించి,బ్రోకరు నుంచి అమ్మకం లేదా కొనుగోలు నోట్‌ను, పోస్టల్ అధికారులిచ్చిన రిజిస్ట్రేషన్ రసీదును రాబట్టి, అన్ని విషయాలూ సరిగ్గా ఉన్నాయని సంతృప్తి చెందిన మీదట డైరెక్టర్లు బదిలీని రిజిష్టర్ చేస్తారు. ఇండెమ్నిటీ బాండును కూడా కంపెనీ తీసుకుంటుంది. ఈ లాంఛనాలన్నీ ముగిసిన తర్వాత బదిలీని బోర్డు రిజిష్టర్ చేస్తుంది.

## 23. 5 రిజిస్ట్రేషన్‌ను తిరస్కరించడానికి డైరెక్టర్ల అధికారం

అన్ని విషయాల్లోనూ సంపూర్ణంగా, సరిగానుఉన్న వాటాల బదిలీని తిరస్కరించే అంతర్గతమైన హక్కు కంపెనీకి లేదు. బదిలీని రిజిష్టర్ చేయడానికి విచక్షణాధికారాన్ని డైరెక్టర్లకు కంపెనీ నియమావళి ఇవ్వవచ్చు. అట్లాంటప్పుడు ఆ అధికారాన్నిజాగ్రత్తగా వినియోగించాలి. నియమావళి నిశ్శబ్దంగా ఉంటే బదిలీని రిజిష్టర్ చేయాలి. రిజిష్టర్ చేయడానికి తిరస్కరించడం సముచితమైన బోర్డు నిర్ణయం ద్వారా జరగాలి. డైరెక్టర్లకు కంపెనీ నియమావళిపూర్తి స్వేచ్ఛాధికారాలిస్తే, ఏకారణాన్నిచూపకుండా డైరెక్టర్లు రిజిష్టర్ చేయడానికి తిరస్కరించవచ్చు. దురుద్దేశంతో చేసినట్లు నిరూపించుకోవలిసిన బాధ్యత వాది పై ఉంటుంది. నియమావళిలో అధికారాలు ఉన్నప్పటికీ కోర్టు అమ్మకం జరిగిన వాటాల విషయంలో బదిలీని డైరెక్టర్లు రిజిష్టర్ చేయడానికి తిరస్కరించడానికి వీల్లేదు. కేంద్రప్రభుత్వపు ఉత్తర్వుద్వారా బదిలీ రిజిస్ట్రేషన్‌ను కంపెనీ చేయడాన్ని నిషేధించవచ్చు.

రిజిస్ట్రేషన్‌ను తిరస్కరించడానికి డైరెక్టర్లకు విచక్షణాధికారిన్ని ఇవ్వడం జరిగింది. బదిలీని రిజిష్టర్ చేయడంలో వారికి విచక్షణ ఉండటానికి వీల్లేదు. అందుచేత తిరస్కరించే అధికారాన్ని బోర్డు మాత్రమే వినియోగించాల్సి ఉన్నది. అయితే రిజిష్టర్‌చేయడానికి ఒకసారి నిర్ణయం తీసుకుంటే అనుసరించాల్సిన విధానాన్ని మరొకరికి బోర్డు అప్పగించవచ్చు. కొన్ని కంపెనీలకు బదిలీ కమీటీలున్నాయి. అవి బదిలీదారులకు బదిలీ పొందే వ్యక్తులకు ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతాయి. వాటా ధ్రువపత్రాన్ని తయారు చేస్తాయి.

కింద పేర్కొన్న సందర్భాలలో బదిలీ దస్తావేజు లోపాలతో కూడుకున్నదని భావించడమైంది. కాబట్టి రిజిష్టర్ చేయడానికి నిరాకరించడం సమర్థనీయమైంది.

BRAOU

1. బదిలీ దస్తావేజు ప్రామాణికమైన పరిమాణంలో లేకపోతే
2. బదిలీ దస్తావేజును అచ్చువేయకుండా టైపుచేస్తే.
3. బదిలీ దస్తావేజును రెండు లేదా అంతకంటే ఎక్కువ ముక్కలుగా చించితే, లేదా శిథిలమైతే, బదిలీదారు లేదా సాక్షి సంతకాలు సరిగ్గా కనబడకపోతే, లేదా వాటాల నంబర్లు స్పష్టంగా కనిపించకపోతే లేదా మరే విధంగానైనా అభ్యంతరకరంగా వుంటే.
4. వాటా ధ్రువపత్రంలో ఉన్న వాటాదారు పేరుకు, బదిలీ పత్రంలో ఉన్న వాటాదారు పేరుకు తేడా ఉంటే.
5. బదిలీ పొందే వ్యక్తి పేరు చిరునామా, వృత్తి, ఇతరత్రా వివరాలు ఏమీ లేకపోతే.
6. బదిలీ దస్తావేజును ఘోరంగా చింపివేసి మళ్లీ అంటిస్తే.
7. బదిలీ దస్తావేజుపై సంతకం చేసిన వ్యక్తిపైదివాలా వ్యవహారాలు పెండింగులో ఉంటే లేదా కంపెనీపై దివాలా వ్యవహారాలు పెండింగులో ఉంటే.
8. బదిలీ దస్తావేజును కంపెనీ తరపున దాఖలు చేస్తే కంపెనీ అధికారముద్రను వేయకపోతే.
9. బదిలీదారు, సాక్షి భార్యాభర్తలైతే,
10. బదిలీ దస్తావేజు ఒకటికంటే ఎక్కువ తరగతుల వాటాలకు సంబంధించి ఉంటే,

పైన పేర్కొన్నసందర్భాల్లోనూ, అట్లాంటి ఇతరత్రా సందర్భాల్లోనూ బదిలీదస్తావేజును కంపెనీ వాపసు చేయాల్సి ఉంటుంది. తగినన్ని స్టాంపులు లేకమూస్టాంపులు క్రాస్ చేయకనూ బదిలీ దస్తావేజును వాపసు చేస్తే అది నిరాకరణ కిందకు రాదు. నిరాకరించే అధికారం ఒక్క బోర్డుకే ఉన్నది. కాని, ఆ అధికారాన్ని ఏదైనా కమిటీకి బోర్డు అనుమతి లేనిదే అప్పగించడానికివీల్లేదు.

## 23.6 బాధిత వాటాదారుల నివారణ చర్యలు

బదిలీ నిరాకరణ ద్వారా బాధితుడైన వ్యక్తికి ఉపశమనానికి కింద పేర్కొన్న రెండు నివారణ చర్యలు న్యాయశాస్త్ర రీత్యా లభిస్తాయి.

1. సెక్షన్ 155 కింద సభ్యుల రిజిస్టరు సవరించడానికి కోర్టుకు దరఖాస్తు పెట్టుకోవడం.
2. సెక్షన్ 111 కింద బదిలీని రిజిస్టరు చేయడానికి నిరాకరించిన డైరెక్టర్ల బోర్డుకు విజ్ఞప్తి చేసుకోవడం.

విజ్ఞప్తికి సెక్షన్ 111 కాల వ్యవధిని నిర్ణయించింది. నిరాకరణ నోటీసు అందుకున్న రెండు మాసాలలో విజ్ఞప్తి చేసుకోవాల్సి ఉంటుంది. సెక్షన్ 115 కింద పరిమితి ఏమీలేదు.

సెక్షన్ 111 కింద చేసిన విజ్ఞప్తి మీద నిరాకరణకు కారణాలను తెలియజేయవలసిందిగా కోర్టువారు కంపెనీని అడగవచ్చు. కారణాన్ని వెల్లడి చేయడం ద్వారా కంపెనీ ఆసక్తులకు భంగం వాటిల్లకపోతేనే కోర్టు అడుగుతుంది. కారణాన్ని, ఇతరత్రా అంశాల్ని పరిశీలించడం ద్వారా నిరాకరించడం సమర్థనీయం కాదని కోర్టుభావిస్తే బదిలీని రిజిస్టర్ చేయమని కోర్టు కంపెనీని ఆదేశించవచ్చు. ఆ ఉత్తర్వు వచ్చిన పదిరోజులలోపల బదిలీని రిజిస్టరు చేయాలి. ఈ అంశాలను విస్మరించి ప్రవర్తిస్తే, కంపెనీ, అందుకుబాధ్యుడైన ప్రతి అధికారి, రూ. 1,000 మేరకు అపరాధ రుసుము ఆలోపం జరిగినకాలానికి రోజు ఒక్కింటికి రూ. 100 చొప్పున అపరాధ రుసుము చెల్లించాల్సి ఉంటుంది.

BRAOU

## 23.7 ఖాళీ బదిలీ – ఫోర్జరీ బదిలీ

### ఖాళీ బదిలీ

ఇది ఒకరకమైన బదిలీ దస్తావేజు. ఇందులో బదిలీ చేసే వ్యక్తిపేరు, సంతకం ఉంటాయి. అయితే బదిలీ పొందే వ్యక్తి పేరు, సంతకం ఉండవు. ఈ దస్తావేజు ఉద్దేశమేమిటంటే దస్తావేజును సులభంగా బదిలీ చేయడం. అమ్మకందారు ఎవరో తెలియకుండా తర్వాత వాటాలను సులభంగా అమ్మడం. మరో ప్రయోజనమేమిటంటే తర్వాత బదిలీల మీద బదిలీ రుసుమును, స్టాంపు డ్యూటీని చెల్లించకుండా తప్పించుకోవడం వాటాలసెక్యూరిటీ మీద డబ్బు అప్పు తెచ్చుకోవడానికి సర్వసాధారణంగా ఖాళీ బదిలీలనుఉపయోగిస్తారు. తనఖా పెట్టించుకొన్న వ్యక్తికి లేదా ఋణదాతకు తన పేరును అందులో చేర్చే హక్కు ఉంటుంది. తన సొంత పేరు మీదుగా వాటాలను బదిలీ చేయించుకోవచ్చు. బదిలీదారు మరణం తర్వాత కూడా ఈ హక్కు అందుబాటులో ఉంటుంది.

### ఖాళీ బదిలీ దుర్గుణాలు

1. లబ్ధిపొందే యజమానుల వాస్తవిక గుర్తింపు దాయడం జరుగుతుంది.
2. ఖాళీ బదిలీల్లో పెట్టుబడి పెట్టడం ద్వారా రహస్య లాభాల్ని బయటకు రానివ్వకుండా ఆదాయపుపన్నును ఎగవేయడం జరుగుతోంది.
3. అసోసియేటెడ్ కంపెనీల్లో ఖాళీ బదిలీలను కలగాపులగం చేయడం ద్వారా కంపెనీల ఆస్తి అప్పుల పట్టీలకు గవాక్షాలంకరణ చేయడానికి వీలుంది. కంపెనీల మధ్య పెట్టుబడులద్వారా కంపెనీల మధ్య రుణాలను ప్రతిష్ఠాపితం చేయడం జరుగుతోంది.
4. పన్ను బాధ్యతల్ని తగ్గించడానికి ముందు తేదీ వేసిన ఖాళీ బదిలీలను పుస్తకాల్లో ఎక్కించడం ద్వారా కల్పిత నష్టాల్ని పుస్తకాల్లోకి తీసుకు రావచ్చు.

అయితే, తేదీ స్టాంపు వేసిన దస్తావేజుల్ని రెండు మాసాల్లోగా డెలివరీ చేయాలనే కాల పరిమితి వల్ల ఖాళీ బదిలీలను సార్థకంగా అరికట్టమైంది.

### ఫోర్జరీ చేసిన బదిలీ

బదిలీ దారు సంతకాన్ని ఫోర్జరీచేసిన బదిలీ దస్తావేజును ఫోర్జరీ బదిలీ అంటారు. ఫోర్జరీవల్ల స్వత్వమూలం చేకూరదు. కాబట్టి ఫోర్జరీ బదిలీ మీద కంపెనీ తీసుకున్న చర్య వల్ల అసలు బదిలీదారు హక్కులు చెక్కు చెదరవు. ఫోర్జరీ బదిలీ వల్ల తన పేరును సభ్యుల రిజిష్టరు నుంచీ తొలగించడం జరిగితే మళ్లీ తన పేరును అందులో ఉండేట్లు అతను కంపెనీని నిర్బంధించవచ్చు. అట్లాగే ఫోర్జరీ బదిలీమీద వ్యవహరించే అమాయకుడైన కొనుగోలుదారుకు తన పేరును సభ్యుల రిజిష్టర్‌లో ఎక్కించే హక్కును కాదనరాదు. బాధ్యతను తొలగించుకోవడానికి ఎక్కువగా కంపెనీలు బదిలీ దస్తావేజును స్వీకరించగానే కింది జాగ్రత్తలు తీసుకుంటాయి.

1. బదిలీ దస్తావేజు స్వీకరించిన నోటీసును బదిలీదారుకు,బదిలీ పొందే వ్యక్తికి కంపెనీ ఇస్తుంది. అభ్యంతరాలేమైనా ఉంటే నిర్ణీత సమయంలో పంపించమని పార్టీలను కోరడంజరుగుతుంది. అప్పుడు కంపెనీ బదిలీ వ్యవహారాలను కొనసాగిస్తుంది.
2. బదిలీ దస్తావేజు పై గల బదిలీదారు సంతకాన్ని అతని నమూనా సంతకంతో సరిచూపి, ఏదైనా అనుమానం వస్తే, అతని సంజాయిషీని కంపెనీ అడుగుతుంది.
3. ఒక్కొక్కప్పుడు ఫోర్జరీ బదిలీలవల్ల వచ్చే నష్టాన్ని భర్తీ చేయడానికి కంపెనీ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకుంటుంది.
4. ఫోర్జరీ బదిలీల వల్ల వచ్చే నష్టాన్ని భరించడానికి కంపెనీ నిధిని కూడా సృష్టించవచ్చు.

   ఫోర్జరీ బదిలీతో వ్యవహరించడంవల్ల కంపెనీ ఏదైనా ఋణబాధ్యతలో ఇరుక్కుంటే ఫోర్జరీకి బాధ్యుడైన వ్యక్తి నుంచీ ఆ సొమ్మును రాబట్టుకోవడానికి క్లెయిమ్ చేయవచ్చు.

## అవగాహన ప్రశ్నలు – 2

I. ఖాళీ బదిలీ అంటే ఏమిటి?

..........................................................................................................................................................

..........................................................................................................................................................

..........................................................................................................................................................

..........................................................................................................................................................

II. ఖాళీ బదిలీ వల్ల కలిగే చెడు ఏమిటి?

..........................................................................................................................................................

..........................................................................................................................................................

..........................................................................................................................................................

..........................................................................................................................................................

III. ఫోర్జరీ బదిలీ అంటే ఏమిటి.

..........................................................................................................................................................

..........................................................................................................................................................

..........................................................................................................................................................

..........................................................................................................................................................

## 23.8 వాటాల సంక్రమణ

శాసన కార్యవర్తన A(Operation of law) వల్ల మరో వ్యక్తికి,వాటాల హక్కు మూలాన్ని సంక్రమించడాన్ని వాటాల సంక్రమణ అంటారు. వాటాదారు మరణంవల్లగానీ, దివాలా తీయడం వల్లగానీ, పిచ్చి ఎక్కడంవల్లగానీ అట్లాంటి పరిస్థితి ఏర్పడుతుంది. వాటాదారు మరణిస్తే అతని వారసులు, పిచ్చి ఎక్కితే కమిటీ,దివాలా తీస్తే ఆఫీషియల్ అసైనీ లేదా రిసీవర్, ఒకవేళ అది కంపెనీ అయితే ఆఫీషియల్ లిక్విడేటర్ సభ్యులవుతారు. వాటాల బదిలీలో లాగా వాటాల సంక్రమణకు బదిలీ దస్తావేజు అక్కర్లేదు. వాటాల సంక్రమణ తర్వాత ఆ వాటాలు పొందిన వ్యక్తి తన పేరును సభ్యుల రిజిస్టర్‌లో ఎక్కించడానికి లిఖితపూర్వకంగా తెలియజేయవచ్చు.

వాటాల బదిలీ అనేది స్వచ్ఛందంగా వాటాలను అప్పగించడం. సంక్రమణ అనేది స్వచ్ఛందమైంది కాదు.శాసన కార్యవర్తన వల్ల జరిగేది. బహుమతి విషయంలో తప్ప మిగతా వాటిల్లో బదిలీ ప్రతిఫలం తప్పకుండా ఉంటుంది. సంక్రమణలో ప్రతిఫలం ఏమీ ఉండదు.

సమిష్టిగా వాటాలుగల వారి విషయంలో జీవించి ఉన్న సమిష్టిదారులు వాటాల హక్కుమూలానికి అర్హులు. తన పేరుతో వాటాలనురిజిష్టరు చేసుకోవడానికి అర్హుడైన వ్యక్తి అభ్యర్థన లేఖను పంపించవచ్చు. తన పేరు మీద రిజిష్టరు చేసుకోవడానికి ఆలేఖ కావచ్చు. లేదా ఇతరులకు వాటాలను బదిలీ చేయడానికి ఆ లేఖ కావచ్చు. వాటాలను బదిలీ చేయదలిస్తేఅతను బదిలీ దస్తావేజును దాఖలు చేయాల్సి ఉంటుంది. వారసులు మొదలైన వారి

BRAOU

పేర్ల మీద కంపెనీ వాటాలను రిజిష్టరు చేసేముందు వాటాలకు వారి వారి హక్కు మూలాల సాక్ష్యాలను కంపెనీ పొందాలి. మరణానికి సాక్ష్యం మరణ ధ్రువపత్రం. వారసత్వాన్ని తెలియజేసే పత్రాలు వీలునామాగాని, వారసత్వపు దస్తావేజులుగానీ ఉంటాయి. వాటాలను, మైనర్లకు కార్పొరేషన్లకు,ట్రస్టులు మొదలైనవాటికి సంక్రమింప జేయడానికి అదనపు పత్రాలు అవసరమవుతాయి. వారసుల నమూనా సంతకాలను కూడా పంపించాలి. న్యాయాత్మక వారసుల విషయంలో తప్ప వాటాల, డిబెంచర్ల సంక్రమణను ఎస్టేట్ డ్యూటీ కంట్రోలర్ నుంచి క్లియరన్స్ సర్టిఫికేట్ లేనిదే చేయరాదు. దరఖాస్తుతో పాటు అసలు వాటా ధ్రువపత్రం ఉండాలి. వాటాలను పాక్షికంగా చెల్లించినప్పుడు చనిపోయిన వ్యక్తి ఆస్తులకు పిలుపుల్ని జతచేస్తారు. వాటాల బదిలీకి సంక్రమణకు సంబంధించిన అంశాలు సాధారణంగా డిబెంచర్లబదిలీకి సంక్రమణకు కూడా వర్తిస్తాయి.

అయితే, డిబెంచర్ల బదిలీ దస్తావేజుకు నిర్ణీత అధికారులు 'తేదీ' స్టాంపు వేయనక్కర్లేదు. బదిలీ ఫలానా కాలవ్యవధిలోపల జరగాలని కూడా లేదు.

## 23.9 సారాంశం

కంపెనీ నియమావళి ప్రకరం వాటా ఒకరి బదిలీ నుంచి మరొకరికి బదిలీ చేయడానికి వీలుండే ఆస్తి, వాటాలబదిలీకై ఒక స్టాంపు పేపరు మీద తారీఖు వేసి బదిలీ చేసే వ్యక్తి, బదిలీ పొందే వ్యక్తి ఇద్దరు సంతకాలు చేసి, ఎవరైనా సరే నిర్ణీత మైన రుసుంతో, వాటా ధ్రవపత్రాన్ని కంపెనీకి దాఖలు చేయాలి. అప్పుడు కంపెనీ వాటాలను బదిలీ చేసి కొత్త సర్టిఫికేట్‌ను బదిలీ పొందే వ్యక్తి పేరుమీద జారీ చేస్తుంది. బదిలీకై పెట్టుకున్న దరఖాస్తులను తిరస్కరించే అధికారం కంపెనీకి ఉంది. అట్లాంటిది ఏదైనా ఉంటే రెండు నెలలలోగా బదిలీ కోసం దరఖాస్తు పెట్టుకున్న వ్యక్తులకు తెలియజేయాలి. ఆ తర్వాత బదిలీ చేసేవ్యక్తికాని, బదిలీపొందే వ్యక్తికాని ఆనోటీసు అందుకున్న రెండు నెలలలోగా సెంట్రల్ గవర్నమెంటుకు అప్పీల్ చేసుకోవచ్చు. సెంట్రల్ గవర్నమెంట్ కేసు పూర్వాపరాలను పరిశీలించి కంపెనీకి వాటలను బదిలీ చేయమని ఆజ్ఞాపించవచ్చు. ఒకవేళ ప్రయివేటు కంపెనీ అయితే అప్పీల్ చేసుకోవడానికి వీలులేదు.

వాటాలబదిలీలపై ఆంక్షలు –(1) వ్యక్తులుకాని, వ్యక్తుల సముదాయం కాని,సంస్థలు కాని కంపెనీలు కాని ఒక పబ్లిక్ కంపెనీ లోని వాటాలను ఆక్వైర్ చేసేముందు వాటి నామమాత్రపు విలువ ఆ కంపెనీ చెల్లించిన మూలధనంలో 25% కంటే ఎక్కువగా ఉంటే కేంద్రప్రభుత్వం అనుమతి కావాలి.

(2) ఒకే యాజమాన్యం కింద ఉన్న కంపెనీ కాని, కంపెనీలుగాని, ఏ ఇతర కంపెనీ చందావేసిన ఈక్విటీ మూలధనంలో 10 శాతం లేదా అంతకుమించి ఉన్నప్పుడు, ఆ వాటాలలో కొన్నింటిని బదిలీ చేయటానికి ప్రతిపాదిస్తే అన్నివివరాలతో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన నోటీసివ్వాలి.

(3) కేద్ర ప్రభుత్వం నుంచి ముందుగా అనుమతి పొందితే తప్ప ఒకే యాజమాన్యం కింద ఉన్న కంపెనీగాని, కంపెనీలు కాని భారతదేశంలో వ్యాపార కేంద్రంగల విదేశీ కంపెనీ ఈక్విటీ వాటామూలధనంలో 10 శాతం, అంతకు మించి వాటాలు ఉంటే, ఆ విదేశీ కంపెనీలో, ఏవాటానైనా భారతీయ పౌరునికిగానీ, భారతదేశంలో నమోదైన ఏ కంపెనీకి గాని బదిలీ చేయడానికి వీల్లేదు.

**ఖాళీ బదిలీ :–** ఇందులో బదిలీ చేసేవ్యక్తి మాత్రమే సంతకం చేసి మిగతా వివరాలన్ని ఖాళీగా వదులుతారు. అంటే బదిలీ పొందే వ్యక్తి సంతకం వాటాల సంఖ్య మొదలైనవన్నీ ఖాళీగా ఉంచుతారు.

**ఫోర్జరీ బదిలీ :–** ఎప్పుడైతే బదిలీ చేసేవ్యక్తి సంతకాన్ని ఫోర్జరీ చేస్తారో దాన్ని ఫోర్జరీ బదిలీ అంటారు. అలాంటి బదిలీవల్ల బదిలీపొందే వ్యక్తికి ఎలాంటి హక్కులు సంక్రమించవు.

**వాటాల సంక్రమణ :–** చట్టం ద్వారా వాటాలబదిలీ ఒక వ్యక్తి నుంచి మరోవ్యక్తికి అది దివాలా తీసినప్పుడు కాని, మరణించినప్పుడు కాని అతని వారసులకు సంక్రమించడం.

BRAOU

## 23.10 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. I. పబ్లిక్ కంపెనీల వాటాలకుండే అతి ముఖ్యమైన లక్షణాలలో "బదిలీకరణ" ఒకటి. వాటాలను చరాస్తిగా భావిస్తారు. దాన్ని సులభంగా ఒకరికి బదిలీ చేయవచ్చు వాటాను సులభంగా కొనవచ్చు. లేదా అమ్మవచ్చు.

II. 1) వాటాలబదిలీని ప్రయివేటు కంపెనీ పూర్తిగా నిషేధిస్తుంది.

2) వాటాలబదిలీని ఈ కింది పరిస్థితులలో నిషేదించడం జరిగింది.

a) వాటాల పిలుపులలో ఏవైన బకాయిలు ఉంటే

b) కంపెనీ వాటాల మీద లీన్ హక్కు ఉంటే

c) వాటాలను విదేశీయులపేరుతో బదిలీ చేయాల్సివస్తే.

3) అవాంచితమైన వ్యక్తుపేరు మీద మార్పాల్సి వస్తే.

4) సబ్సిడియరీ కంపెనీ హెూల్డింగ్ కంపెలోని వాటాలను అక్వైర్‌చేయరాదు.

5) కంపెనీ తన సొంత వాటాలను కొనరాదు.

6) బదిలీ దరఖాస్తు సరిగా ఉండాలి.

2 I. బదిలీ చేసే వ్యక్తి మాత్రమే బదిలీ దరఖాస్తుమీద సంతకం చేసి మిగిలిన వివరాలన్నిఖాళీగా ఉంచటాన్నే ఖాళీ బదిలీ అంటరు.

II. a) నిజమైన యజమాని ఎవరో తెలియదు.

b) ఆదాయపు పన్నును ఎగవేయవచ్చు.

c) ఆస్తుల విలువలను తప్పుడుగా చూపే ప్రమాదం ఉంది.

d) కృత్రిమమైన నష్టాలను పుస్తకాలలో చూపవచ్చు.

III. బదిలీ చేసే వ్యక్తి సంతకాన్ని ఫోర్జరీ చేసి బదిలీచేసే వాటాలనే ఫోర్జరీ బదిలీ అంటారు.

## 23.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**A. ఈ కిందివాటికి 15 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.**

1. బదిలీ పత్రాలు పోయినప్పుడు వాటాల బదిలీ పై నిబంధనల్ని వివరించండి.
2. ఖాళీ బదిలీ అంటేఏమిటి? దానివల్ల కలిగే చెడు ఏమిటి?
3. వాటాల బదిలీకి, వాటాల సంక్రమణకితేడా ఏమిటి?

**B. ఈ కిందివాటికి 30 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.**

4. వాటాల బదిలీ విధానాన్ని వివరించండి వాటాలను బదిలీచేసే హక్కుమీద గల ఆంక్షలేమిటి?
5. బదిలీకి దాఖలు చేయడం, బదిలీ ధ్రువీకరణ అర్థాలను సంగ్రహంగా విశదీకరించడండి.
6. వాటాల బదిలీని తిరస్కరించడంలో డైరెక్టర్లకున్న అధికారాలేమిటి? బాధిత వ్యక్తులకు అందుబాటులో ఉన్న నివారణ చర్యలేమిటి?

B R A O U

## 23.12 సిఫారసు చేసిన పుస్తకాలు

శ్రీ తాళ్ళూరు నాగేశ్వరరావు అండ్ శ్రీ మాదల కృష్ణారావు : కంపెనీ న్యాయశాస్త్రం , తెలుగు అకాడమి, హైదరాబాద్.

M.C. Shukla and S.S. Gulshan : Principles of Company Law (S. Chand & co., New Delhi) Chapter XIII

S.M. Shaw : Lectures on Company Law (N.M. Tripathi Private Limited, Bombay) Lecture VIII

## 23. 13 పదకోశం

బదిలీ : బదిలీ పత్రాలపై బదిలీ చేసేవ్యక్తి బదిలీపొందే వ్యక్తి సంతకాలుచేసి ఎవరైనా కంపెనీకి సమర్పిస్తే వాటాలబదిలీ అవుతుంది.

ఖాళీబదిలీ : బదిలీ చేసే వ్యక్తి మాత్రమే సంతకం చేసి మిగతావన్నీ ఖాళీగా ఉంచటం.

ఫోర్జరీ బదిలీ : ఎప్పుడైతే బదిలీ చేసేవ్యక్తి సంతకాన్ని ఫోర్జరీ చేస్తారో దానిని ఫోర్జరీ బదిలీ అంటారు.

BRAOU

# భాగం – 24 : వాటా మూలధనం మార్పు, లాభాల మూలధనీకరణ

## విషయ క్రమం

24.0. ఉద్దేశాలు
24.1. పరిచయం
24.2. మూలధనం పెంచడం
24.3. మూలధనపు ఏకీకరణ, రద్దు మొదలైనవి
24.4. వాటాలను 'స్టాక్' గా మార్చడం
24.5. మూలధనం తగ్గింపు
24.6. కంపెనీ తన వాటాలనుకొనడానికి వీల్లేదు
24.7. లాభాల మూలధనీకరణ
24.8. సారాంశం
24.9. అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
24.10.మాదిరి పరీక్షా ప్రశ్నలు
24.11.సిఫారసు చేసిన పుస్తకాలు
24.12.పదకోశం

## 24.0 ఉద్దేశాలు

ఈ భాగంలో మీరు కంపెనీ మూలధనం మార్పులకు సంబంధించిన నియమాలను గురించి మరియు లాభాల మూలధనీకరణను గురించి తెలుసుకోవడానికి దోహదం చేస్తుంది.

ఈ భాగం పూర్తిగా చదివితే మీరు :

- మూలధనాన్ని పెంచడం అనే పదానికి అర్థాన్ని వివరించగలుగుతారు.
- ఏకీకరణ, ఉప విభజనలను నిర్వచించగలుగుతారు.
- వాటాను స్టాక్‌ను విభేదించగలుగుతారు.
- మూలధనాన్ని తగ్గించే పద్ధతులను వర్ణించగలుగుతారు.
- లాభాల మూలధనీకరణను వివరించగలుగుతారు.

## 24.1 పరిచయం

కంపెనీల చట్టం 1956 సెక్షన్లు 94నుంచి 100 వరకూ, నియమావళి అనుమతిస్తే కింద పేర్కొన్న పద్ధతుల్లో వాటా మూలధనమున్న లిమిటెడ్ కంపెనీ సంస్థాపనా పత్రం మూలధనం క్లాజును మార్చవచ్చునని తెలియజేస్తున్నవి.

ఎ. వాటా మూలధనాన్ని పెంచడం

బి. వాటాలను ఏకీకరణ చేయడం

సి. వాటాల ఉపవిభజన

డి. పూర్తిగా చెల్లించిన వాటాలను స్టాక్‌గా మార్చడం అందుకు భిన్నం

ఇ. వాటా మూలధనం రద్దు

ఎఫ్. మూలధనం తగ్గింపు.

కింద పేర్కొన్న నిబంధనలు పైన తెలిపిన మార్పులన్నింటికీ వర్తిస్తాయి. ఒక్క వాటా మూలధనం తగ్గింపుకు తప్ప. దానిని గురించి తర్వాత ప్రస్తావించడమవుతుంది.

1. లిమిటెడ్ కంపెనీలు మాత్రమే తమ మూలధనాలను మార్చగలవు.

2. కంపెనీలకు వాటా మూలధనం ఉండాలి.

3. కంపెనీ నియమావళి అనుమతిస్తేనే మార్పు చేయడానికి వీలుంటుంది. నియమావళిలో అంశం లేకపోతే ఆ అంశాన్ని చేర్చడానికి ప్రత్యేక తీర్మానాన్ని చేయాల్సి ఉంటుంది.

4. కంపెనీ మూలధనాన్ని మార్పు చేసే అధికారాన్ని కంపెనీ సాధారణ సమావేశంలోనే వినియోగించాలి. మరో విధంగా చెప్పాలంటే, కంపెనీ వాటా మూలధనాన్ని ఏకపక్షంగా మార్చే అధికారం డైరెక్టర్ల బోర్డుకు ఉండదు.

5. కంపెనీ నియమావళి ప్రత్యేక తీర్మానం తప్పకుండా ఉండాలంటే తప్ప, పై విధంగా కంపెనీ మూలధనాన్ని మార్చడానికి సాధారణ సమావేశంలో సాధారణ తీర్మానం చేస్తే సరిపోతుంది.

6. వాటా మూలధనాన్ని మార్చినపుడల్లా 30 రోజుల లోపల రిజిస్ట్రార్‌కు నోటీసును ఇవ్వాల్సి ఉంటుంది.

## 24.2 మూలధనాన్ని పెంచడం

కొత్తగా వాటాల్ని సృష్టించినప్పుడు వాటా మూలధనాన్ని పెంచడమవుతుందంటారు. అయితే కొత్తగా వాటాలను అమ్మజూపనక్కర్లేదు. కేటాయించనక్కర్లేదు. కంపెనీ సభ్యుల రిజిస్టర్ వాటాదార్ల పేర్లను నమోదు చేయనక్కర్లేదు. ఈ వాటాలను ఎవ్వరికీ అమ్మజూపకపోనప్పటికీ, కేటాయించనప్పటికీ, కంపెనీ తీర్మానం ద్వారా వాటాలను సృష్టించవచ్చు. కంపెనీ వాటా మూలధనాన్ని 'స్టాక్' గా మార్చిడి చేసినా, చేయకపోయినా నియమావళి ప్రకారం సాధారణ సమావేశంలో సాధారణ తీర్మానం ద్వారా కంపెనీ నిర్ణయించిన మేరకు కొత్త వాటాలను జారీ చేయడం ద్వారా పెంచవచ్చు. అదనపు వాటాల్ని ఏ విధంగా జారీ చేయాలో సాధారణ తీర్మానం తెలియజేయవచ్చు. అధికృత మూలధనంలో పెరుగుదలను తలపెడితే, ఏయే తరగతుల వాటాలను ఎన్నెన్ని, ఏయే షరతుల మేరకు జారీ చేయవలసిందీ మొదలైన వివరాలతో నోటీసును తీర్మానం చేసిన 30 రోజుల లోపల రిజిస్ట్రార్‌కు ఇవ్వాలి. ఏదైనా తప్పిదం జరిగితే, కంపెనీ అందుకు బాధ్యుడైన ప్రతి అధికారి తప్పిదం జరిగిన రోజుకు రూ. 50 చొప్పున అపరాధ రుసుం చెల్లించాలి. మూలధనం పెరుగుదలనూ, సంస్థాపన నియమావళి పత్రాలలో మార్పుల్ని రిజిస్ట్రార్ నమోదు చేస్తాడు. ప్రారంభమైన రెండు సంవత్సరాల లోపుగానీ, వాటాల కేటాయింపు జరిగిన ఒక సంవత్సరం లోపుగానీ, ఏది ముందైతే అప్పుడు సెక్షన్ 81 ప్రకారం హక్కుల వాటాలుగా జారీ చేస్తూ చందా వేసిన మూలధనాన్ని పెంచవచ్చు. వివిధ వాటాలను గురించి చెబుతూ ఈ విషయాన్ని ఇంతకుముందే చర్చించడమైంది.

BRAOU

## డిబెంచర్లు, రుణాలను వాటాల కింద మార్పిడి చేస్తూ చందా మూలధనాన్ని పెంచడం

డిబెంచరుదార్లకు రుణదాతలకు తమ డిబెంచర్లను, రుణాలను వాటాలుగా మార్పిడి చేసుకొనే అవకాశాన్ని ఇవ్వడం ద్వారా కంపెనీ చందా మూలధనాన్ని పెంచవచ్చు. అట్లాంటి వాటికి హక్కుల వాటాల జారీ అంశాలు అన్వయించవు. ఏమైనప్పటికీ కింద పేర్కొన్న షరతులన్నీ సంతృప్తిపరిచినప్పుడే అట్లాంటి మార్పిడి సక్రమమైనది అవుతుంది.

1. డిబెంచర్ల జారీ షరతులు, రుణాల షరతులు అట్లాంటి మార్పిడి అవకాశాన్ని స్పష్టంగా తెలియజేసి ఉండాలి.
2. వినియోగించుకొనే అవకాశాన్ని ప్రభుత్వం ఆమోదించి ఉండాలి.
3. ప్రభుత్వం నుంచీ లేదా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన సంస్థ నుంచీ జారీ అయిన డిబెంచర్లు రుణాలు తప్ప, మిగతా వాటి విషయంలో డిబెంచర్ల జారీకి, రుణాలు ఇవ్వడానికి ప్రత్యేక తీర్మానం ద్వారా కూడా ఆమోదం పొంది ఉండాలి.

ప్రజల శ్రేయస్సు దృష్ట్యా, కేంద్ర ప్రభుత్వం తన ఉత్తర్వు ద్వారా ప్రభుత్వం లేదా ప్రభుత్వం నియమించిన ఆర్థిక సంస్థ జారీ చేసిన డిబెంచర్లనుగానీ, ఇచ్చిన రుణాల్ని గానీ, వాటిల్లో భాగాలు గానీ, తాను విధించిన షరతుల మేరకు మార్పిడి చేయవచ్చు. ఆ అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంది.

---

### అవగాహన ప్రశ్న – 1

---

1. రుణపత్రాలను అప్పులను వాటాలలోకి ఏయే పరిస్థితిలో మార్చడం జరుగుతుందో ఉదాహరించండి.?

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

---

## 24.3 మూలధనపు ఏకీకరణ, రద్దు మొదలైనవి

---

వాటా మూలధనం గల కంపెనీ, నియమావళి సాధారణ సమావేశం అధికారమిస్తే, ఉన్న వాటాల కంటే ఎక్కువ ముద్రిత మూల్యంతో అన్ని వాటాలను గానీ కొన్ని వాటాలను గానీ ఏకీకరణ చేయవచ్చు. ఉపవిభజన చేయవచ్చు. చెల్లించిన వాటాలను కొన్నిగానీ, అన్నింటినీ గానీ, 'స్టాక్' గానూ లేదా స్టాక్‌ను వాటాలుగానూ ఏ విలువకైనా మార్పిడి చేయవచ్చు.

నియమావళి అనుమతిస్తే, సాధారణ సమావేశంలో సాధారణ తీర్మానం చేయడం ద్వారా కంపెనీ తన వాటాలను సంస్థాపనా పత్రంలో పేర్కొన్న వాటికంటే తక్కువ ముద్రిత మూల్యంతో ఉప విభజన చేయవచ్చు. ఉపవిభజన చేసిన తర్వాత ఉప విభజన చేసిన వాటాల మీద చెల్లించని వాటాలమొత్తాలకు సమానంగా ఉండాలి.

అదేవిధంగా కేటాయించని, కేటాయించడానికి అంగీకరించిన వాటాలను కంపెనీ రద్దు చేయవచ్చు. రద్దు చేసిన వాటాల మేరకు మూలధనాన్ని తగ్గించవచ్చు. అయితే ఈ మూలధనం తగ్గింపు చట్టం ప్రకారం తగ్గించినట్లుగా భావించరాదు.

BRAOU

వాటాల ఏకీకరణ, ఉపవిభజన, లేదా రద్దు నోటీసును 30 రోజులలోపల రిజిస్ట్రార్ వద్ద దాఖలు చేయాలి. ఈ విషయంలో కంపెనీ గానీ, అందులోని అధికారులుగానీ బాధ్యత వహిస్తే తప్పిదం జరిగినందుకు రోజు ఒక్కింటికి రూ. 50 అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుంది.

మూలధనం మార్పు తర్వాత ప్రతి సంస్థాపన పత్రం, నియమావళిలో అట్లా మార్పు చేసినట్లు పేర్కొనాలి. మూలధనాన్ని ఏ విధంగా మార్పు చేసినప్పటికీ, సాధారణ సమావేశంలో సాధారణ తీర్మానంగానీ, ప్రత్యేక తీర్మానంగానీ చేయాలి. కోర్టు వారి స్థిరీకరణ అక్కర్లేదు.

## 24.4 వాటాలను 'స్టాక్'గా మార్చడం

వాటాలకూ, స్టాక్‌కూ వ్యత్యాసాన్ని చూపెడితే తప్ప చట్టం ప్రకారం వాటాలో 'స్టాక్' కూడా చేరి ఉంటుంది. 'స్టాక్' ను గురించి చట్టం ప్రత్యేకంగా నిర్వచనాన్ని ఇవ్వలేదు. 'స్టాక్' అనేది సమిష్టిపదం. పూర్తిగా చెల్లించిన వాటాల బండిల్‌ను 'స్టాక్' గా వర్ణించవచ్చు. న్యాయబద్ధంగా ఏకీకరణ చేసిన ఆ వాటాల్లో కొంత భాగాన్ని బదిలీ చేయవచ్చు. మరోవిధంగా చెప్పాలంటే, వాటాను యూనిట్‌గా మాత్రమే బదిలీ చేయాలి. అంటే వాటాలో కొంత భాగాన్ని ఎవ్వరూ బదిలీ చేయడానికి వీల్లేదు. అయితే వాటాలను 'స్టాక్'గా మార్పిడి చేస్తే , ఆస్టాక్‌లో కొంత భాగాన్ని మార్పిడి చేయవచ్చు. ఏమైనప్పటికీ భారతీయ కంపెనీలు ఎక్కువ భాగం రూ. 5 లేదా రూ. 10/- రూపంలో స్టాక్‌ను మార్పిడి చేస్తూ ఉంటాయి. చిన్నచిన్న పన్ను మొత్తాలను చెల్లించకుండా ఈ విధంగా తప్పించుకోవచ్చు. చిన్నచిన్న పన్ను మొత్తాలను చెల్లించకుండా ఈ విధంగా తప్పించుకోవచ్చు. నియమావళి అనుమతిస్తేనే 'స్టాక్'ను పూర్తిగా చెల్లించిన వాటాల ద్వారా సృష్టించవచ్చు. అందువల్ల స్టాక్‌ను ప్రత్యక్షంగా మొదటిసారిగా జారీ చేయడానికి వీల్లేదు. నియమావళి కోరితే అట్లాంటి స్టాక్‌ను సాధారణ లేదా ప్రత్యేక తీర్మానం చేయడం ద్వారానే సృష్టించాలి. కోర్టువారి సమ్మతి అక్కర్లేదు. అంతేకాకుండా అదే విధంగా స్టాక్‌ను మళ్లీ వాటాలుగా మార్పిడి చేయవచ్చు. వాటాదారుకుండే హక్కులు మామూలుగా స్టాక్‌దారుకు కూడా ఉంటాయి.

### వాటాలకు, స్టాక్‌గల వ్యత్యాసం

1. వాటాకు నామమాత్రపు విలువ ఉంటుంది. స్టాక్‌కు ముద్రిత మూల్యం ఉండదు.
2. వాటాలను ప్రత్యక్షంగా జారీ చేయవచ్చు. స్టాక్‌ను అట్లా జారీ చేయడానికి వీలులేదు. పూర్తిగా చెల్లించిన వాటాలను స్టాక్‌గా మార్పిడి చేయడానికి వీలున్నది.
3. వాటాలను పాక్షికంగా చెల్లించి ఉండవచ్చు. స్టాక్ మాత్రం ఎప్పుడూ పూర్తిగా చెల్లించబడి ఉంటుంది.
4. వాటాను పూర్తిగా ఒక యూనిట్‌లాగా బదిలీ చేయాలి. స్టాక్‌ను మాత్రం నియమావళి అనుమతిస్తే కొన్ని భాగాలుగా బదిలీ చేయవచ్చు.
5. వాటాలో యూనిట్లు ఉంటాయి. స్టాక్ ఒకే మొత్తంగా ఉంటుంది.
6. ప్రతివాటాకు ప్రత్యేకమైన నంబరు ఉంటుంది. స్టాక్‌కు అట్లాంటి నంబరు ఉండదు.
7. ఒకే తరగతికి చెందిన వాటాలన్నీ ఒకే ముద్రిత మూల్యంతో ఉండాలి. స్టాక్ ఒకే విలువతో ఉండనక్కర లేదు. వాటాలలాగా స్టాక్‌కు ముద్రిత మూల్యం ఉండదు.
8. వాటాలను జారీ చేసేటప్పుడు సంస్థాపన పత్రంలోని మూలధనం క్లాజులో పేర్కొన్నట్లు వాటా మూలధనాన్ని రిజిస్టరు చేయాలి. స్టాక్ మాత్రం మార్పిడి చేసిన వాటా మూలధనం.
9. వాటాదారు కంపెనీలో హక్కులూ బాధ్యతలలో సభ్యుడు. కంపెనీ నియమావళిలో ఉంటే స్టాక్‌దారు సభ్యునిగా పరిగణించబడతాడు

B R A O U

## అవగాహన ప్రశ్నలు – 2

1. స్టాక్‌ను నిర్వచించండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

2. వాటాకు స్టాక్‌కు తేడా లేమిటి ?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 24.5 మూలధనం తగ్గింపు

గత సెక్షన్‌లో చర్చించినట్లు కంపెనీ మూలధనాన్ని మార్చే పద్ధతులు సులభమైనవి. అయితే తగ్గించడం ద్వారా చెల్లింపు మూలధనాన్ని మార్చడం కష్టంతో కూడుకున్న పద్ధతి. వాటా మూలధనాన్ని మార్చడానికి చట్టం కఠినమైన షరతుల్ని విధించింది.

మూలధనాన్ని తగ్గించడానికి కింద పేర్కొన్న పరిస్థితులు అవసరమవుతాయి.

1. సంస్థాపన పత్రం ధ్యేయాల క్లాజులో పేర్కొన్నట్లు వ్యాపారాన్ని నడపటంలో కంపెనీకి నష్టాలు రావచ్చు. ట్రెవర్ వి. వైట్‌వర్త్(1887) అనే కేసులో జడ్జి ఇట్లా అన్నాడు. "నిర్దిష్టమైన ధ్యేయాలకు సంబంధించిన వ్యయం ద్వారా మూలధనం తరిగిపోవటంలో సందేహం లేదు. అధికృత వ్యాపార కార్యకలాపాలలో కొంత డబ్బు హరించి కూడా పోవచ్చు. కంపెనీని విశ్వసించిన వ్యక్తులందరూ ఈ రిస్క్‌ను గురించీ తెలుసుకొని ఉండాలి."

2. హెచ్చు వర్తకపు నష్టాలు మూలధనాన్ని హరించి ఉండవచ్చు. అలాంటప్పుడు మూలధనాన్ని తగ్గించడమే కంపెనీకి శరణ్యం.

3. కంపెనీ ఆస్తులు పుస్తకాలలో హెచ్చు విలువలతో కనబడినప్పటికీ ఆస్తుల విలువలు ఎక్కువగా తరిగిపోయి ఉండవచ్చు. ప్రత్యామ్నాయంగా ఆస్తులకూ కృత్రిమంగా విలువలు పెరగడమవుతుంది.

4. వర్తమానపు, భవిష్యత్తు అవసరాలకు మించి కంపెనీకి హెచ్చు మూలధనం వుండి వుండవచ్చు లేదా వాటిని లాభదాయకంగా ఉపయోగించుకునే పరిధి స్వల్పంగా ఉండవచ్చు.

5. వాటా మూలధనాన్ని జప్తు చేయడం ద్వారా వదులుకోవడం ద్వారా తిరిగి చెల్లించడం ద్వారా మూలధనాన్ని తగ్గించవచ్చు.

BRAOU

## వాటా మూలధనం తగ్గింపు అర్థం

మూలధనం అంటే ఇక్కడ నామమాత్రపు మూలధనం అది, జారీ చేసింది కావచ్చు. జారీ కానిది కావచ్చు. చట్టం మూలధనం తగ్గింపును నిర్వచించకపోయినా అందులో కింది అంశాలు చేరతాయి.

1. అధికృత మూలధనం (సంస్థాపన పత్రాన్ని మార్చడం ద్వారా)

2. చందా వేసిన మూలధనం

3. చెల్లించిన మూలధనం.

కేటాయించని వాటాలను రద్దు చేయడం మూలధనం తగ్గింపు కిందికి రాదు. అదే విధంగా వాటా జప్తు వాటాల విడుదల ఆధిక్యపు వాటాల తిరిగి చెల్లింపు మూలధనం తగ్గింపు కిందికి రాదు.

వాటా పరిమిత కంపెనీ, నియమావళి అధికారం ఇచ్చినట్లయితే కింద పేర్కొన్న పద్ధతుల్లో ఏవిధంగానైనా వాటా మూలధనాన్ని తగ్గించవచ్చు.

1. పిలవని మూలధనానికి సభ్యుల రుణబాధ్యతను తగ్గించడం లేదా తీసివేయడం. ఉదాహరణకు ఒక్కొక్కవాటా రూ. 10/- ముద్రిత మూల్యమున్నపుడు రూ. 5/- మాత్రమే పిలిచినారనుకోండి. పిలవని వాటా పైకాన్నిఅంటే రూ. 5/- లను రద్దు చేయడానికి కంపెనీ నిర్ణయించవచ్చు. తద్వారా వాటా విలువను రూ. 10/- నుంచి రూ. 5/- లకు తగ్గించవచ్చు. కోర్టువారి అనుమతితో రిజర్వు మూలధనాన్ని కూడా రద్దు చేయవచ్చు.

2. వ్యాపారంలో నష్టపోయిన లేదా అందుబాటులో ఉన్న ఆస్తులు ప్రాతినిధ్యం వహించని చెల్లించని మూలధనాన్ని రద్దుచేయడం. ఉదాహరణకు, కంపెనీ చెల్లించని మూలధనం రూ. 1,00,000 అయితే కంపెనీకి సంచిత నష్టాలు రూ. 25,000 మేరకు ఉన్నాయి. దీని అర్థమేమిటంటే, ఆ మేరకు కంపెనీకి అనురూపమైన ఆస్తి ఏమీ లేదు. మూలధనం ఆ మేరకు వాస్తవంగా తగ్గిపోయినట్లు. కంపెనీ తన పుస్తకాల్లో ఈ తగ్గింపును నమోదు చేయవచ్చు. చెల్లింపు మూలధనం నుంచి రూ. 25,000/- లను రద్దు చేయవచ్చు. లేదా తదనుగుణంగా వాటాల ముద్రిత మూల్యాన్ని తగ్గించవచ్చు.

3. కంపెనీ అవసరాలకు మించి ఉన్న మూలధనాన్ని చెల్లించడం ఉదాహరణకు, రూ. 100 విలువగల 1,000 వాటాల మూలధనం రూ. 1,00,000 ఒక కంపెనీకి ఉన్నదనుకోండి. అది పూర్తిగా చెల్లించినది. చెల్లించిన మొత్తంలో రూ. 50,0000/- లు కంపెనీకి అక్కర్లేదనుకోండి. అప్పుడు వాటా ఒక్కింటికి రూ. 50/ వాపసు చేసి వాటా మూలధనాన్ని రూ. 50,000/- చొప్పున 1000 వాటాలు వుంటుంది. మళ్ళీ పిలవచ్చుననే షరతు మీద కంపెనీ ఒక్కొక్క వాటా మీద రు. 50/- లను వాపసు చేయవచ్చు. ఈ కేసులో చెల్లించిన వాటా మూలధనాన్ని తగ్గించడమైంది గానీ, జారీ చేసిన లేదా చందా వేసిన మూలధనాన్ని కాదు. అట్లాంటి తిరిగి చెల్లింపును ఆస్తుల రూపంలో కూడా చేయవచ్చు.

4. కోర్టు ఆమోదించినప్పుడు, మరేదైనా పద్ధతిలో మూలధనాన్ని తగ్గించే అధికారాన్ని కంపెనీకి ఇవ్వడమవుతుంది.

5. సెక్షన్ 80 అంశాలకు భిన్నంగా మూలధనం తిరిగి చెల్లింపు ఖాతాను వినియోగించడం, సెక్షన్ 28 అంశాలకు భిన్నంగా వాటా ప్రీమియం ఖాతాను సముచిత అధికారం లేకుండా వినియోగించడం కూడా మూలధనం తగ్గింపుగా భావించమవుతుంది.

## వాటా మూలధనం తగ్గించే అధికారం మీద ఆంక్షలు

వాటా మూలధనం తగ్గించే శాసనాత్మక అధికారం కంపెనీకి ఉంది. కంపెనీ దివాలా తీసిన తర్వాత కూడా అట్లాంటి అధికారాన్ని వినియోగించవచ్చు. వాటా మూలధనాన్ని తగ్గించడానికి కంపెనీ అధికారంపై కింద పేర్కొన్న ఆంక్షల్ని విధించడం జరిగింది.

1. మూలధనం తగ్గింపును కంపెనీ నియమావళి అనుమతించాలి. నియమావళి ఈ విషయంలో నిశ్శబ్దంగా ఉంటే ఈ అధికారాన్ని చేర్చడానికి నియమావళిని మార్చవచ్చు. సంస్థాపన పత్రంతో మూలధనాన్ని తగ్గించే అధికారం చాలదు.

2. మూలధనం తగ్గింపుకు ప్రత్యేక తీర్మానాన్ని చేయాలి. ఈ ప్రత్యేక తీర్మానాన్ని చేయడానికి పిలిచే సాధారణ సమావేశపు నోటీసులో ఆ విషయాన్ని తెలుపుతూ పూర్తి వివరాలు ఇవ్వాలి. మూలధనాన్ని తగ్గించడానికి కారణాలు పేర్కొనాలి. ప్రత్యేక తీర్మానాన్ని 'వాటా మూలధనం తగ్గింపుకు ప్రత్యేక తీర్మానం' అంటారు.

3. ఆ తీర్మానం తర్వాత 30 రోజులలోపల ఒక ప్రతిని రిజిస్ట్రార్‌కు పంపించాలి.

4. తగ్గింపును ఖాయం చేస్తూ సముచితమైన ప్రభుత్వపు సమ్మతి కావాలి. సమ్మతి కోసం దరఖాస్తుతో పాటు మినిట్స్ పుస్తకాన్ని పంపించాల. సమావేశం జరిగినందుకు, తీర్మానం చేసినందుకు సాక్ష్యంగా మినిట్స్ పుస్తకాన్ని కోర్టుకు సమర్పించాలి.

ఆయా పరిస్థితుల్లో మూలధనం తగ్గింపు న్యాయపూరితమూ, సముచితమూ, సహేతుకమూ అయితేనే కోర్టు ఖాయం చేస్తుంది. కంపెనీ మూలధనం తగ్గింపు ప్రత్యేక తీర్మానాన్ని ఖాయం చేసేటప్పుడు కంపెనీ రుణదాతల అభ్యంతరాలు ఏమైనా ఉంటే, వాటిని గురించి కోర్టువారు విచారణ జరుపుతారు. దుష్పలితాల భయానికి సంబంధించిన సైద్ధాంతిక భయంతో కూడిన పిటిషన్ మీదమాత్రమే కోర్టు మూలధనం తగ్గింపు కేసును కొట్టివేయదు. మూలధనం తగ్గింపులో (ఎ) చెల్లింపుకాని మూలధనంలో రుణబాధ్యత తగ్గితే లేదా (బి) ఎవరైనా వాటాదారుకు చెల్లించిన మూలధనం వాపసు ఉంటే లేదా (సి) ఏదైనా ఇతరత్రా కేసులో ఆ విధంగా కోర్టు ఆదేశిస్తే, మూలధనం తగ్గింపుకు ప్రతి రుణదాతా అభ్యంతరాన్ని తెలియజేయవచ్చు.

అభ్యంతరాలు చెప్పదగిన రుణదాతల జాబితాను కోర్టు పరిష్కరిస్తుంది. జాబితాలో ఉన్న రుణదాతలు ఆ జాబితాలో ఉండటానికి లేదా తమ పేర్లను అందులో నుంచి తొలగించడానికి ఫలానా రోజున గానీ, రోజుల్లో గానీ క్లెయిమ్ చేసుకోవాల్సిందిగా కోర్టు ఒక పబ్లిక్ నోటీసును జారీ చేస్తుంది.

జాబితాలో పేరుగల రుణదాత క్లెయిమ్‌ను పరిష్కరించకపోతే మూలధనం తగ్గింపుకు అతను ఒప్పుకోవచ్చు. అసమ్మతిని తెలియజేసే రుణదాతల క్లెయిమ్‌ను కంపెనీ పరిష్కరించిన తర్వాత లేదా వారి అప్పుల్ని చెల్లించడానికి సెక్యూరిటీ కల్పించిన తర్వాత అట్లాంటి రుణదాతల సమ్మతిని కోర్టు విరమింపజేయవచ్చు.

జాబితాకు తుది రూపం ఇచ్చినపుడు రుణదాతల అభ్యంతరాలను విన్నపుడు రుణదాతల సమ్మతిని పొందినట్లు, సెక్యూరిటీ వారికిచ్చినట్లు కోర్టు సంతృప్తిపడితే కొన్ని షరతుల మేరకు కంపెనీ మూలధనాన్ని తగ్గించడానికి పెట్టిన ప్రతిపాదనను కోర్టు ఖాయపరచవచ్చు. ఆ షరతుల్లో ఒకటి ఏమిటంటే కంపెనీ పేరు తర్వాత 'తగ్గించిన' అని కొంతకాలం వరకు చేర్చడం. కోర్టు ఉత్తర్వు రిజిస్ట్రేషన్‌ను, మినిట్స్‌ను ఖాయపరుస్తూ ఇతరత్రా వివరాలను నోటీసు ద్వారా ప్రచురించమని కంపెనీని అడగవచ్చు.

5. తీర్మానాన్ని కోర్టు ఖాయపరిచి తర్వాత, మూలధనాన్ని తగ్గించినట్లు కోర్టు ఉత్తర్వును రిజిస్ట్రార్‌కు దాఖలు చేయాలి. కోర్టువారి ధ్రువీకృత ప్రతిని, కోర్టువారు అంగీకరించిన మినిట్స్‌ను దాఖలు చేయాలి. అందులో మార్చిన మూలధనం తాలూకు కింది వివరాలను రిజిస్ట్రేషన్ కోసం సమర్పించాలి. 1) వాటా మూలధనం మొత్తం 2) ప్రతి వాటా మొత్తం 3) ఎన్ని వాటాలుగా విభజించినది. 4) రిజిస్ట్రేషన్ సమయంలో ప్రతి వాటా మీద చెల్లించినట్లు భావించిన మొత్తం మినిట్స్‌కు, కోర్టు ఉత్తర్వుకు సంబంధించి రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాన్ని రిజిస్ట్రార్ జారీ చేస్తాడు. మూలధనం తగ్గింపుకు సంబంధించి కంపెనీల చట్టం అంశాలన్నింటినీ పూర్తి చేయడమైందనే దానికి ధ్రువపత్రం నిశ్చాయక సాక్ష్యంగా పనికి వస్తుంది. రిజిస్ట్రేషన్ తర్వాత కంపెనీ సంస్థాపన. పత్రంలో అనురూపమైన భాగానికి ప్రత్యామ్నాయంగా పరిగణించడమవుతుంది. సంస్థాపన పత్రంలో మొదటగా ఉన్నట్లు గానే వాటిని మార్చవచ్చు. సంస్థాపన పత్రంలో భాగంగా ప్రత్యామ్నాయంగా

BRAOU

7. మిగతా మినహాయింపులు – వాటాల జప్తు, వాటాల వదులుకోలు, సెక్షన్ 402 కింద కోర్టు ఉత్తర్వు జారీ చేస్తే తన వాటాలు కంపెనీయే కొనుగోలు చేయడం.

## 24.7 లాభాల మూలధనీకరణ (బోనస్ వాటాలు)

డివిడెండ్లను నగదు రూపంలో చెల్లించే బదులు సంచిత లాభాల్ని వాటాల రూపంలో కంపెనీ చెల్లించవచ్చు. అట్లాంటి వాటాలను బోనస్ వాటాలంటారు. ఆ వాటాలను జారీ చేయడం బోనస్ జారీ అంటారు. దీనినే "మూలధనీకరణ జారీ" లేదా "స్క్రిప్ జారీ" అని కూడా అంటారు. అట్లాంటి జారీని సంచిత లాభాల నుంచిగానీ, మూలధన లాభాల గురించిగానీ, మూలధన రిజర్వుల నుంచిగానీ మూలధనం తిరిగి చెల్లింపు రిజర్వు నుంచిగానీ, వాటా ప్రీమియం ఖాతా నుంచిగానీ చేయవచ్చు. పైన పేర్కొన్న చివరి రెండు అంశాల పూర్తిగా చెల్లించిన బోనస్ వాటాలను మాత్రమే జారీ చేయడానికి వీలుంటుంది. బోనస్ వాటాలను ఏయే విధాలుగా జారీచేయవచ్చునో కింద పేర్కొనడం జరిగింది.

1. పాక్షికంగా చెల్లించిన వాటాలను పూర్తిగా చెల్లించిన వాటాలుగా చేయడం.
2. పాక్షికంగా చెల్లించిన వాటాలుగా జారీ చేయడం.
3. పూర్తిగా చెల్లించిన వాటాలుగా జారీ చేయడం.

అయితే అమలులో ఉన్న పాక్షికంగా చెల్లించిన వాటాలను పూర్తిగా చెల్లించిన వాటాలుగా చేసే వరకు తాజాగా బోనస్ వాటాలను జారీ చేయడానికి వీల్లేదు. అంతే కాకుండా కంపెనీ నియమావళి అనుమతిస్తేనూ, వాటాదారులు తీర్మానం చేస్తేనూ బోనస్ వాటాలను జారీ చేయడానికి వీలుంటుంది. ప్రతి బోనస్ జారీకి కంట్రోలర్ ఆఫ్ కాపిటల్ ఇష్యూస్ సమ్మతి కావాలి. బోనస్ జారీలన్నీ ఎప్పటికప్పుడు కంట్రోలర్ ఆఫ్ కాపిటల్ ఇష్యూస్ జారీ చేసే మార్గదర్శక సూత్రాలకు లోబడి ఉండాలి. ఒక్కొక్కప్పుడు ప్రోరేటా ప్రాతిపదికపై బోనస్ జారీ చేసినపుడు వాటాదారుకు వాటాలో ఒక భాగం కూడా రావచ్చు. అట్లాంటప్పుడు కొంత భాగపు సర్టిఫికెట్‌ను అతనికి జారీ చేయడం జరుగుతుంది. పూర్తి వాటాలను పొందేందుకు అతను కొంత భాగపు సర్టిఫికెట్లను ఇతరుల నుంచి కొనవచ్చు. ఒక్కొక్కప్పుడు ఆ కొంత భాగాల్ని కంపెనీలు నగదు రూపంలో చెల్లించవచ్చు. ప్రతి బోనస్ జారీ తర్వాత రిజిస్ట్రార్‌కు కేటాయింపు వివరణ పత్రాన్ని దాఖలు చేయాలి దానితో పాటు బోనస్ జారీ సందర్భంలో చేసిన కంపెనీ తీర్మానాలను కూడా రిజిస్ట్రార్‌కు దాఖలు చేయాలి.

B R A O U

## 24.8 సారాంశం

మూలధనం కలిగి ఉండే పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు తమ నియమావళి అనుమతిస్తే మూలధనాన్ని ఈ కింది విధంగా మార్చవచ్చును.

a. కొత్త వాటాల జారీ ద్వారా మూలధనాన్ని పెంచవచ్చు.
b. వాటాల ఏకీకరణ విభజన ద్వారా మూలధనం లో ఎక్కువ విలువ ఉన్న వాటాలుగా మార్చవచ్చు.
c. పూర్తిగా చెల్లించిన వాటాలను స్టాకుగా మార్చవచ్చు.
d. ఉప విభజన ద్వారా వాటా విలువను తక్కువ విలువగల వాటాలుగా మార్చవచ్చు.
e. చందా చేయని వాటాలను రద్దు చేస్తూ దాని అనుపాతం మేరకు వాటా మూలధనాన్ని తగ్గించవచ్చు.

**మూలధనాన్ని పెంచడం :**

**అదనపు వాటాల కేటాయింపు :** వాటా పరిమిత కంపెనీలు తమ నియమావళి అనుమతిస్తే కొత్త వాటాల జారీ ద్వారా మూలధనాన్ని పెంచవచ్చు (Sec.94(1)B) డైరెక్టర్లు వాటిని తమ ఇష్టానుసారం ప్రతిపాదించడానికి వీల్లేదు. అందుకు సంబంధించిన నియమనిబంధనలను సెక్షన్ 81 చెబుతుంది. హక్కుల జారీ – ఏదైనా నడుస్తున్న కంపెనీ కొత్తగా

మూలధనం జారీకి పోయేటట్లయితే ముందుగా పాత ఈక్విటీ వాటాదారులకు వారికి చెల్లించిన మూలధనానికి అనుపాతంగా ఉండేటట్లు కొత్త వాటాలను ఆఫర్ చేయాలి. అట్లా ప్రతిపాదించిన 15 రోజులలోపు వారి నుంచి అంగీకారం రాకపోతే అటువంటి వాటాలను వారు నిరాకరించినట్లుగా భావించాలి. అయితే ఇది రుణాలను కాని, డిబెంచర్లను కాని ఈక్విటీ లోకి మార్చే పరిస్థితిలో ఇది వర్తించదు.

**వాటామూలధనం తగ్గింపు :** సాధారణంగా కంపెనీ లా మూలధనం తగ్గింపును అనుమతించదు. ఇందుకు సంబంధించిన నిబంధనలను 100 నుంచి 105 కంపెనీల చట్టంలో పొందుపరచడమైనది. కంపెనీ నియమావళి అనుమతిస్తే ప్రత్యేక తీర్మానం ద్వారా మూలధనాన్ని తగ్గించవచ్చు.

a. చెల్లించని వాటాల మూలధనం మేరకు వాటాల బాధ్యతను తగ్గించవచ్చు.

b. వ్యాపారంలో నష్టపోయిన లేదా అందుబాటులో ఉన్న ఆస్తుల ప్రాతినిధ్యం వహించని చెల్లించిన మూలధనం రద్దు చేయడం.

c. కంపెనీ అవసరాల కంటె ఎక్కువగా ఉన్న మూలధనం తిరిగి చెల్లించడం.

**వాటాలను స్టాక్‌గా మార్చడం :** కంపెనీ నియమావళి అనుమతిస్తే, ప్రత్యేక తీర్మానం ద్వారా అన్నీ లేదా కొన్ని పూర్తిగా చెల్లించిన వాటాలను స్టాక్‌గా మార్చవచ్చు. స్టాక్ అనేది పూర్తిగా చెల్లించిన వాటాల సగటును సూచిస్తుంది. ఏకీకరణ చేసిన వాటాలను వివిధ భాగాలుగా విభజిస్తారు. స్టాకును తిరిగి వాటాలుగా మార్చవచ్చు.

**కంపెనీ తన వాటాలు :** ఏదైనా కంపెనీ సొంత వాటాలను కొనే వీలు లేదు.

**లాభాల మూలధనీకరణ :** కంపెనీలు లాభాల నుంచి, రిజర్వుల నుంచి డివిడెండ్లను పంచడానికి బదులుగా ఆ లాభాలను మూలధనీకరణ చేస్తూ కొత్త వాటాలను పూర్తిగా చెల్లించినవిగా బోనస్ వాటాలను జారీ చేయవచ్చు లేదా దీనికి బదులుగా చెల్లించనివాటా మూలధనాన్ని చెల్లించిన వాటాల మూలధనంగా పరిగణించవచ్చు.

## 24.9 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. a. రుణాలను/డిబెంచర్లను వాటాలలోకి మార్చడం ఈ కింది పరిస్థితిలో చెల్లుతుంది.

1. డిబెంచర్ల జారీ షరతులు, రుణాల జారీ షరతులు. అలాంటి మార్పిడి అవకాశాన్ని స్పష్టంగా తెలియజేసి ఉండాలి

2. వినియోగించుకునే అవకాశాలను ప్రభుత్వం ఆమోదించి ఉండాలి.

3. ప్రభుత్వం నుంచి లేదా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన సంస్థ నుంచి జారీ అయిన డిబెంచర్లు, రుణాలు తప్ప, మిగతా వాటి విషయంలో డిబెంచర్ల, జారీకి, రుణాలు ఇవ్వడానికి ప్రత్యేక తీర్మానం ద్వారా కూడా ఆమోదం పొంది ఉండాలి.

2. I. "పూర్తిగా చెల్లించిన వాటాల మొత్తమే స్టాకు" పూర్తిగా చెల్లించిన వాటాలను మాత్రమే స్టాకుగా మార్చవచ్చు. స్టాకును తిరిగి వాటాలుగా మార్చవచ్చును.

| II | వాటా | స్టాకు |
|---|---|---|
| a,. | వాటాకు ముద్రిత విలువ ఉంది. | ముద్రిత విలువ లేదు. |
| b. | వాటాలను ప్రత్యక్షంగా జారీ చేయవచ్చు. | స్టాకును ప్రత్యక్షంగా జారీ చేయలేము. |
| c. | వాటా పాక్షికంగా చెల్లించి ఉండవచ్చు. | స్టాకు ఎప్పుడు పూర్తిగా చెల్లించబడి ఉంటుంది. |
| d. | వాటా అనునది ఒక యూనిట్ | స్టాకు అంటే ఒక మొత్తం. |
| e. | ప్రతి వాటాకు ఒక నిర్దిష్టమైన నంబరుంటుంది. | స్టాకుకు ఏ నంబరూ ఉండదు. |

BRAOU

## 24.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**A. ఈ క్రింది వాటికి 15 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.**

1. వాటాకు స్టాక్‌కు మధ్యనున్న వ్యత్యాసమేమిటి ?
2. కంపెనీ ఎట్లా వాటాల ఏకీకరణ చేస్తుంది ? ఉన్న మూలధనాన్ని ఎట్లా రద్దు చేస్తుంది ?
3. ఋణాలు ఎట్లా వాటాలుగా మార్చవచ్చు?
4. కోర్టువారి మంజూరు అక్కర్లేకుండా కంపెనీ తన మూలధనాన్ని తగ్గించుకునే పరిస్థితుల్ని విశదీకరించండి.

**B. ఈ క్రింది వాటికి 30 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.**

5. వాటా మూలధనం మార్పిడి అంటే ఏమిటి ?
6. కంపెనీ తన వాటా మూలధనాన్ని తగ్గించవచ్చా. అయితే ఉన్న నిబంధన లేమిటి. కంపెనీ అధికారాలేమిటి.
7. కంపెనీ హక్కుల మార్పిడి చేయవచ్చా? అందుకు సంబంధించిన నిబంధన లేమిటి.

## 24.12 సిఫారసు చేసిన పుస్తకాలు


| | | | |
|---|---|---|---|
| 1. | తాళ్ళూరు వాగేశ్వరరావు అండ్ మాదాల కృష్ణారావు | – | కంపెనీ న్యాయశాస్త్రం, తెలుగు అకాడమి, హైదరాబాదు. |
| 2. | Principles of Company Law | - | M.C. shukla, S. Gulshan, s. Chand & Co. Chapter VIII. |
| 3. | Lectures on Company Law | - | S.M. Shah, N.N. Tripathi & Co. Pvt. Ltd., Bombay, Chapter VII. |


## 24.13 పదకోశం

| | |
|---|---|
| ఏకీకరణ | : వాటాలను కలిపి వాటాల విలువ పెంచుతూ వాటాల సంఖ్యను తగ్గించడం. |
| స్టాకు | : పూర్తిగా చెల్లించిన వాటాల సముదాయమే స్టాకు. |
| లాభాల మూలధనీకరణ | : లాభాలను డివిడెండ్లుగా పంచకుండా పూర్తిగా చెల్లించిన వాటాలుగా బోనస్ వాటాలను జారీ చేయడం. |
| డివిడెండు | : కంపెనీ లాభాలలో కొంత భాగం డివిడెండుగా వాటాదారులకుపంచేదే డివిడెండు. |

BRAOU

# భాగం – 25 : నిర్వహణ స్వరూపం – సమావేశాలు

## విషయక్రమం


25.0 ఉద్దేశాలు

25.1 పరిచయం

25.2 కంపెనీ నిర్వహణకు సంబంధించిన సాధారణాంశాలు

25.3 డైరెక్టర్లు- నియామకం – డైరెక్టర్ల సంఖ్య – అర్హతలు

25.4 డైరెక్టర్ల పదవిని ఖాళీ చేయడం

25.5 మేనేజింగ్ డైరెక్టర్ – మేనేజింగ్ సెక్రటరీ

25.6 డైరెక్టర్ల బోర్డు సమావేశాలు

25.7 సభ్యుల సమావేశాలు శాసనాత్మక – వార్షిక – సాధారణ అసాధారణ సమావేశాలు

25.8 సారాంశం

25.9 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

25.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు

25.11 సిఫారసు చేసిన పుస్తకాలు

25.12 పదకోశం


## 25.0 ఉద్దేశాలు

BRAOU

ఈ భాగం ముఖ్యోద్దేశం మీకు కంపెనీ నిర్వహణ పద్ధతి, డైరెక్టర్ల నియామకం, తొలగింపు, డైరక్టర్ల బోర్డు సమావేశాలు, సభ్యుల సమావేశాలు మొదలైన వాటిని గురించిన అవగాహన ఏర్పరచడం.

మీరు ఈ భాగం చదివిన తర్వాత కంపెనీ నిర్వహణకు అవసరమయిన వివిధ నిర్వాహకులకు సంబంధించిన సాధారణాంశాలను తెలుసుకోగలుగుతారు.

డైరెక్టర్ల న్యాయాత్మక స్థితిని వివరించగలుగుతారు.

డైరెక్టర్ల నియమకానికి సంబంధించిన పద్ధతిని వర్ణించ గలుగుతారు.

డైరెక్టర్లుగా వ్యవహరించడానికి అడ్డుపడే అనర్హతలను గురించి తెలుసుకోగలుగుతారు.

శాసనాత్మక సమావేశానికి, వార్షిక సాధారణ సమావేశానికి మధ్యనున్న వ్యత్యాసాన్ని గుర్తించగలుగుతారు.

## 25.1 పరిచయం

ఒకసారి కంపెనీ రిజిష్టరైతే, అది కల్పితవ్యక్తి అవుతుంది. ప్రత్యేక అస్తిత్వం దానికి ఉంటుంది. సొంత పేరు తోనే అది కాంట్రాక్టుల్లో ప్రవేశించవచ్చు. చట్టం సృష్టించిన వ్యక్తి కాబట్టి కంపెనీకి భౌతిక కాయంలేదు. మనస్సులేదు. ప్రకృతి సహజమైన వ్యక్తి లాగా అది తనంతట తాను వ్యవహరించలేదు.. కాబట్టి వ్యవహారాన్ని జరపడానికి మానవ ఏజన్సీ దానికి కావాలి. కంపెనీల వ్యవహారాన్ని నడపటానికి అప్పగించిన మానవ మాధ్యమం

డైరెక్టరు. అధికారముద్ర ద్వారా కంపెనీ అదృశ్యహస్తంతో సంతకం చేస్తుంది. అది డైరెక్టరు సంతకాన్ని బలపరుస్తుంది. అవాంఛనీయమైన వ్యక్తులు కంపెనీలను నిర్వహించకుండా కంపెనీల చట్టం, 1956 కొన్ని నియమనిబంధనల్ని ప్రవేశపెట్టింది.

## 25.2 కంపెనీ నిర్వహణకు సంబంధించిన సాధారణాంశాలు

సెక్షన్ 202 కింద, విడుదల పొందని దివాలాదారు డైరెక్టరుగా గాని, మరేదైనా నిర్వాహక పదవిలో వ్యవహరిస్తే, అతనికి రూ. 5,000/- వరకు జరిమానా, లేదా రెండేళ్ళ వరకు జైలు శిక్ష లేదా రెండూ విధించవచ్చు.

ఒక వ్యక్తి (కోర్టు అనుమతితో తప్ప) కింద పేర్కొన్న పరిస్థితుల్లో డైరెక్టరుగా ఉండటానికి, లేదా కంపెనీ నిర్వహణలో పాల్గొనడానికి 5 సంవత్సరాల వరకు అర్హుడు కాదు.

ఎ. అతను కంపెనీ స్థాపన, నిర్మాణం, నిర్వహణకు సంబంధించి, నేరానికి శిక్ష అనుభవిస్తే, లేదా

బి) కంపెనీ పరిసమాప్తి వరళిలో మోసపూరితమైన వర్తకానికి గానీ, లేదా కంపెనీకి సంబంధించి ఏదైనా మోసానికిగానీ, తప్పుడు ప్రవర్తనకు గానీ పాల్పడి ఉంటే.

కేంద్ర ప్రభుత్వపు ఉత్తర్వు ద్వారా ఒక వక్తి అవాంఛనీయమైన వ్యక్తిగా తొలగించబడితే, అట్లాంటి వ్యక్తిని అయిదేళ్లవరకూ నిర్వహణ సిబ్బందిలో నియమించరాదని సెక్షన్ 388 నిషేధిస్తున్నది.

పబ్లిక్ కంపెనీనిగాని, దాని ప్రయివేటు సబ్సిడియరీ గానీ ఏ సంస్థనైనా, కంపెనీనైనా (డిబెంచరుదార్లకు ట్రస్టీగా తప్ప) అయిదు సంవత్సరాలకు మించి ఒకసారి నియమించరాదని 204 సెక్షన్ తెలియజేస్తున్నది. అట్లాంటి నియామకాన్ని పది సంవత్సరాలకు మించకుండ కేంద్రప్రభుత్వపు ఆమోదంతో చేయవచ్చు. పరిశ్రమను స్థాపించేటప్పుడు దీర్ఘకాలిక అగ్రిమెంట్లు అవసరమవుతాయి.

నిర్వహణ సిబ్బందిని ఒకేసారి ఒకటి కంటె ఎక్కువసార్లు నియమించడాన్ని సెక్షన్ 197 ఎ నిషేధిస్తుంది. అంటే -

ఎ) మేనేజింగ్ డైరెక్టరు లేదా బి) మేనేజరు

ప్రస్తుతమున్న అంశాల ప్రకారం కింద పేర్కొన్న రకాల నిర్వహణ సిబ్బందిని కంపెనీ నియమించవచ్చు.

ఎ. పూర్తికాలపు డైరెక్టర్లు
బి. సాంకేతిక డైరెక్టర్లు
సి. ఇతర డైరెక్టర్లు
డి. సెక్రెటరీ
ఇ. మేనేజింగ్ డైరెక్టరు లేదా మేనేజరు

## 25.3 డైరెక్టర్లు – నియామకం – డైరెక్టర్ల సంఖ్య – అర్హతలు

కంపెనీ నిర్వహణ అధికారాలు వాటాదారుల ప్రతినిధుల సమిష్టి సంఘం అజమాయిషీలో ఉంటాయి. ఆ సంఘాన్ని డైరెక్టర్ల బోర్డు అంటారు. కంపెనీ కోసం సాధారణ సమావేశంలో నిక్షిప్తపరచబడితే తప్ప ఈ అధికారాలు డైరెక్టర్లకే ఉంటాయి. డైరెక్టర్లకు ఇచ్చిన అధికారాలను వెనక్కు తీసుకోవడానికి వీల్లేదు. అయితే కంపెనీ డైరెక్టర్ల నియామకాన్ని రద్దు చేయవచ్చు. కొత్త వ్యక్తుల్ని డైరెక్టర్లుగా నియమించవచ్చు.

BRAOU

డైరెక్టర్ల కిచ్చిన అధికారాన్ని డైరెక్టర్ల బోర్డు సమిష్టిగా వినియోగించాల్సి ఉంటుంది. నిర్దిష్టమైన ప్రయోజనాల కోసం కొన్ని అధికారాలను డైరెక్టర్ల కమిటీకి గాని, విడిగాగాని అప్పగించవచ్చు.

**నిర్వచనం**

డైరెక్టరు స్థానాన్ని ఆక్రమించిన వ్యక్తిని, ఏ పేరుతో పిలిచినప్పటికీ, డైరెక్టరుగా పిలుస్తారని చట్టం చెబుతున్నది. కంపెనీ వ్యవహారాల్ని నిర్వహించే పనిని అప్పగించిన వ్యక్తుల్ని డైరెక్టర్లుగా వర్ణించవచ్చు.

**భావిత డైరెక్టర్లు**

బోర్డువారి కోరిక ప్రకారం లేదా సూచనల ప్రకారం, లేదా ఎవరైనా డైరెక్టరు కోరిక ప్రకారం డైరెక్టరుగా వ్యవహరించడానికి అలవాటు పడిన వ్యక్తిని భావిత డైరెక్టరు అంటారు. వెనుక భాగాన ఉండి, విగ్రహాల్లాగా ఉండే డైరెక్టర్లను ప్రభావితం చేసే వారిపైన బాధ్యత నిర్ణయించడానికి ఆవిధంగా నిర్ణయించాల్సి వచ్చింది.

**డైరెక్టర్ల న్యాయాత్మక స్థితి**

డైరెక్టర్ల హోదాను న్యాయశాస్త్రం ఖచ్చితంగా నిర్వచించలేదు. వారిని తరచుగా ట్రస్టీలని, ఏజంట్లని, మేనేజింగ్ భాగస్తులని వర్ణించడం జరుగుతున్నదిగానీ, సరైన అర్థంలో వారావిధంగా కారు. వారు కంపెనీ సేవకులు గానీ ఉద్యోగులు కానీ కారు. కొన్ని అంశాల్లో వారు ట్రస్టీలను, ఏజంట్లను, మేనేజింగ్ భాగస్తులను పోలి ఉంటారు. ఈ వర్ణనల్ని వాస్తవ భావనతో తీసుకోరాదు.

1. **ట్రస్టీలుగా డైరెక్టర్లు :** ట్రస్టీ అంటే నమ్మకం మీద మరో వ్యక్తి ఆస్తిని నిర్వహించే వ్యక్తి. ఖచ్చితమైన న్యాయాత్మక అర్థంలో డైరెక్టర్లు ట్రస్టీలు కారు. అయితే వారికి ట్రస్టీలకుండే కొన్ని లక్షణాలు లేకపోలేదు. ఉదాహరణకు తమ ఆధీనంలో ఉన్న ఆస్తులకు తమ నియంత్రణలో, ఉన్న ఆస్తులకు వారు ట్రస్టీలుగా వ్యవహరించాలి. సభ్యులకు డివిడెండ్లు చెల్లించడానికైన వారు ఆస్తిని దుర్వినియోగ పరిస్తే, వారు కంపెనీకి బాధ్యులవుతారు. తమకు అప్పగించిన కంపెనీ నిధులకు వారు ట్రస్టీలు. ఆ విశ్వాసభంగానికి వారు విడిగానూ, సమిష్టిగానూ బాధ్యులవుతారు. తమ ఆధీనంలో ఉన్న కంపెనీ మూలధనానికి వారు విశ్వాసాశ్రిత స్థితిలో ఉంటారు. ఆస్తి అప్పుల పట్టీలో ఏదైనా తప్పుడు ప్రకటన చేస్తే కఠినమైన నేరం కిందికి వస్తుంది. తమ విధుల నిర్వహణకు వారు ట్రస్టీలుగా కూడ పరిగణించబడతారు. సామాన్య వివేచన గల వ్యక్తి తన సొంత ఆస్తుల్ని వ్యాపారాన్ని చూసుకున్నట్లుగా కంపెనీ ఆస్తులతోనూ, నిధులతోనూ వారు వ్యవహరించకపోతే, విశ్వాస భంగానికి వారు బాధ్యులవుతారు.

అయితే కచ్చితమైన అర్థంలో డైరెక్టర్లు ట్రస్టీలుగా బాధ్యులు కారు. ఎందుకంటే కంపెనీ ఆస్తికి వారు న్యాయబద్ధమైన యజమానులు కారు. అంతేకాకుండా విడిగా వాటాదార్లకు కంపెనీతో వ్యవహారాలు జరిపే మూడో పార్టీలకు, ఋణదాతలకు డైరెక్టరు ట్రస్టీలు కారు.

డైరెక్టర్ల విశ్వాసాశ్రిత స్థితివల్ల వారు కంపెనీ సమిష్టి శ్రేయస్సును కోరి వ్యవహరించాలిగానీ, సొంత ఆసక్తుల ప్రకారం వ్యవహరించరాదని విధికి లోబడవలసి ఉంటుంది. కంపెనీ పట్ల వారు విధేయతను, నైపుణ్యాన్నీ, తెలివితేటల్ని ప్రదర్శించాలి. డైరెక్టర్లు తమ అధికారాన్ని సదుద్దేశంతోనూ కంపెనీ మొత్తం శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని వినియోగించేటంతవరకు ట్రస్టీలుగా పరిగణించబడతారు. కాబట్టి అసలు అర్థంలో డైరెక్టర్లు ట్రస్టీలు కారు. కాని మరో అర్థంలో క్వాసి ట్రస్టీలు మాత్రమే.

2. **ఏజంట్లుగా డైరెక్టర్లు :** వాస్తవంగా, న్యాయశాస్త్రార్థంలో డైరెక్టర్లను ఏజెంట్లుగా పిలవడానికి వీల్లేదు. చట్టం, కంపెనీ నియమావళి విధించిన ఆంక్షలకు లోబడి ఏజన్సీ సాధారణ సూత్రాలు డైరెక్టర్లకు కంపెనీతో గల సంబంధాలకు వర్తిస్తాయి. కింద పేర్కొన్న సందర్భాలలో డైరెక్టర్లు కంపెనీ ఏజంట్లుగా పరిగణించబడతారు.

1. కంపెనీ తరపున కాంట్రాక్టుల్లో ప్రవేశించేటప్పుడు వారు కంపెనీకి ఏజంటేగాని, తమ సొంత బాధ్యతతో వ్యవహరించరు. వారు తీసుకొనే చర్య సంస్థాపన, నియమావళి పత్రాల పరిధిలో ఉన్నంతవరకు, ఆ చర్య కంపెనీకి బంధిస్తుంది. అది అధికారాతీతమైతే, మూడో పార్టీలకు వారు బాధ్యులవుతారు.

BRAOU

2. శాసనాత్మక ఆంక్షలకు లోబడి డైరెక్టర్లు కంపెనీ వ్యాపారాన్ని కొనసాగిస్తారు కాబట్టి వారు కంపెనీకి ఏజంట్లే.

3. సంస్థాపన, నియమావళి పత్రాల అధికారాలకు లోబడి వారు వ్యవహరించినంతవరకూ వారు కంపెనీ ఏజంట్లుగానే పరిగణించబడతారు. వారి చర్య అధికారాతీతమైంది. అయితే దానిని కంపెనీ ఆమోదించలేదు. డైరెక్టర్లు అధికారాతీతులైతే వారి చర్యను కంపెనీ ఆమోదించవచ్చు.

4. విడి వాటాదార్లకు వారు ఏజంట్లు కారు.

5. కొన్ని విషయాలలో వారికి గల అధికారాలు ఏజంట్ల కంటే విస్తృతమైనవి. డైరెక్టర్ల ప్రత్యేక చర్యలను వాటాదారు తెలుసుకోలేడు. నియంత్రించలేడు. అయితే డైరెక్టరు తన సొంత పేరుతో వచ్చిన నోటీసును స్వీకరించినప్పుడు, ఆ నోటీసును డైరెక్టర్ల హెూదాలో స్వీకరించినట్లుగా భావించరాదు. డైరెక్టరును కింది కారణాల వల్ల ఏజంటుగా పరిగణించడానికి వీలులేదు.

1. కొన్ని పరిస్థితుల ఇరకాటంవల్ల ఏజంటు నియమితుడు కావచ్చు. కాని డైరెక్టరు మాత్రం కంపెనీ చేసిన తీర్మానం ద్వారా నియమితుడవుతాడు.

2. అనుమోద సిద్ధాంతం (doctrine of ratification) ఏజంట్ విషయంలో పూర్తిగా వర్తిస్తుంది. అయితే డైరెక్టరు చేసిన అధికారాతీతమైన చర్యను కంపెనీ అనుమోదించలేదు.

3. వెల్లడి కాని ప్రిన్సిపల్ అనే సిద్ధాంతం ఏజన్సీకి వర్తిస్తుంది. బాధితుడైన మూడోపార్టీ ఏజంటు మీద కానీ ప్రిన్సిపల్ మీద కాని వెల్లడైన తరువాత దావా వేయవచ్చు. కంపెనీ విషయంలో ఈ సిద్ధాంతానికి అన్వయింపు లేదు.

లార్డ్ సెన్ బోరన్ డైరెక్టర్ల పాత్రను ట్రస్టీలుగా, ఏజంట్లుగా విడమర్చి చెప్పాడు. అతని అభిప్రాయం ప్రకారం "డైరెక్టర్లు అనేవారు కంపెనీకి కేవలం ట్రస్టీలు, ఏజంట్లు మాత్రమే. కంపెనీ డబ్బుకు ఆస్తికి ట్రస్టీలు. కంపెనీ తరపున ప్రవేశించే వ్యవహారాలకు ఏజంట్లు."

3. **మేనేజింగ్ భాగస్థులుగా డైరెక్టర్లు :** కంపెనీ వ్యవహారాలను తమ సొంత ప్రయోజనం కోసం, వాటాదార్ల కోసం డైరెక్టర్లు నిర్వహిస్తారు. ఈ పరిస్థితి వల్ల వారి స్థితి మేనేజింగ్ భాగస్థులుగా ఉంటుందని చెప్పవచ్చు. ఎందువల్లనంటే వారి పదవుల్లోకి వారిని వాటాదారులు నియమిస్తారు. ఏమైనప్పటికీ వారి అధికారాలు, రుణబాధ్యతల్ని భాగస్థుల కంటే అధికంగా పరిమితం చేయడమైంది. భాగస్థుల్లో ఒకరు చేసిన చర్యలకు మరొకరు బాధ్యులవుతారు. డైరెక్టర్లు అట్లాకాదు. అయితే ఒక డైరెక్టరుకు ఆ విధంగా వ్యవహరించే అధికారమిస్తే, మిగతా డైరెక్టర్లను బాధ్యులుగా చేయడమవుతుంది. ఉదాహరణకు మేనేజింగ్ డైరెక్టరు చేసే చర్యలకు మిగతా డైరెక్టర్లు బాధ్యత వహించాల్సి వస్తుంది.

4. **కంపెనీ ఉద్యోగులుగా డైరెక్టర్లు :** ఒక్కొక్కప్పుడు డైరెక్టర్లను కంపెనీ జీతం చెల్లించిన ఉద్యోగులుగా వర్ణిస్తారు. అట్లాంటప్పుడు మామూలు ఉద్యోగుల కంటే వారిస్థితి ఏమంత మెరుగ్గా ఉండదు. సెక్షన్ 314 ప్రకారం ప్రత్యేక తీర్మానం ఉంటేనే తప్ప డైరెక్టరు లాభం పొందే పదవిని నిర్వహించరాదు. తాను కంపెనీకి అందించిన సేవలకు గాను డైరెక్టరు ఇతరత్రా ఉద్యోగుల వలెనే జీతం తీసుకుంటాడు. ఈవిషయంలో అతను కేవలం కంపెనీ ఉద్యోగియే. కంపెనీకి సంబంధించిన డైరెక్టరు చర్యలను నిశితంగా కంపెనీ పరికిస్తుంది. అయితే డైరెక్టరుకూ ఉద్యోగికి ఉన్న సామ్యం అక్కడితోనే అంతమవుతుంది. కంపెనీ పరిసమాప్తి సందర్భంలో ఆధిక్యపు క్లెయిమ్‌ల విషయంలో ఉద్యోగులతో సమానంగా డైరెక్టర్లను పరిగణించరాదు. అందరూ అంగీకరించిన దృక్పథం ప్రకారం డైరెక్టరు అనే వ్యక్తి కంపెనీ సేవకుడు గానీ, ఉద్యోగి కానీ కాదు. అతని స్థితి అటు కంపెనీ ట్రస్టీకి, ఏజంటుకూ సమీపంలో ఉంటుంది.

డైరెక్టర్ల సంఖ్య

పబ్లిక్ కంపెనీకి కనీసం ముగ్గురు డైరెక్టర్లు ఉండాలి. ఇతర కంపెనీలకు కనీసం ఇద్దరు డైరెక్టర్లు ఉండాలి. డైరెక్టర్ల గరిష్ఠ సంఖ్యను కంపెనీ నియమావళి నిర్ణయిస్తుంది. నియమావళి నిశ్శబ్దంగా ఉంటే, సాధారణ సమావేశంలో

BRAOU

సాధారణ తీర్మానం చేయడం ద్వారా వాటాదారులు తమ కంపెనీ డైరెక్టర్ల సంఖ్యను మార్పు చేయవచ్చు. అయితే చట్టబద్ధమైన సంఖ్యకు తక్కువగా సంఖ్యను తగ్గించరాదు. నియమావళిలో ఉంటేనే తప్ప డైరెక్టర్లందరూ సాధారణ సమావేశానికి పదవీ విరమణ చేయనక్కరలేదు. చక్రీయ పద్ధతి ద్వారా 2/3 వంతుకంటె మించకుండా డైరెక్టర్లు పదవీ విరమణ చేయాలి. కింద పేర్కొన్న సందర్భాలలో తప్ప పబ్లిక్ కంపెనీగాని, దాని సబ్సిడియరీ ప్రైవేటు కంపెనీగాని అనుమతించిన గరిష్ఠ సంఖ్య కంటె డైరెక్టర్ల సంఖ్యను కేంద్రప్రభుత్వం అనుమతి లేనిదే పెంచరాదు. 1. జూలై 21, 1951 నాటికి కంపెనీ అమలులో ఉంటే; 2. ఆ తేదీ తరువాత కంపెనీని స్థాపించి ఉంటే 3. అనుమతించిన గరిష్ఠ సంఖ్య 12 లేదా అంతకంటె తక్కువగా ఉంటే, దానికంటే ఎక్కువగా ప్రతిపాదిత పెరుగుదల లేకపోతే.

### డైరెక్టర్ల నియామకం

విడి వ్యక్తిని మాత్రమే డైరెక్టరుగా నియమించవచ్చు. కింద పేర్కొన్న పద్ధతుల ద్వారా డైరెక్టర్లను నియమించవచ్చు.

### 1. మొదటి డైరెక్టర్ల నియామకం

కంపెనీ రిజిస్ట్రేషన్ లాంఛనాల్లో ఒకటి నియమావళిలో కంపెనీ మొదటి డైరెక్టర్ల పేర్లను చేర్చడం. ఖచ్చితమైన పేర్లు పేర్కొనపోయినా సంస్థాపన పత్రంలో సంతకం చేసిన వారికి డైరెక్టర్ల పేర్లను ఉదహరించే అధికారం ఇవ్వడమవుతుంది. ఈ విషయాన్ని కూడా నియమావళిలో పేర్కొనకపోతే, సంస్థాపన పత్రం మీద సంతకం చేసిన వారిని మొదటి డైరెక్టరుగా పరిగణిస్తారు. వాటా పరిమిత పబ్లిక్ కంపెనీకి ప్రత్యేకంగా కంపెనీ నియమావళి లేకపోతే, మొదటి డైరెక్టర్ల పేర్లను సంస్థాపన పత్రం మీద సంతకం చేసిన వారు నిర్ణయించాలని టేబుల్ ఎ చెబుతున్నది. తరవాత సాధారణ వార్షిక సమావేశం జరిగే వరకూ ఈ డైరెక్టర్లు పదవిలో ఉంటారు. వార్షిక సాధారణ సమావేశంలో డైరెక్టర్లను ఎన్నుకోవడం జరుగుతుంది. పాతడైరెక్టర్లను మళ్లీ నియమించవచ్చు.

నియమావళి రిజిస్టర్ చేయకముందు గాని, పరిచయపత్రాన్ని ప్రకటించకముందు గాని, ప్రత్యామ్నాయ పరిచయ పత్ర నివేదికను దాఖలు చేయకముందు గాని ఒక వ్యక్తిని మొదటిడైరెక్టరుగా నియమావళిలో పేర్కొనడానికి వీల్లేదు. పరిచయపత్రంలో గాని, ప్రత్యామ్నాయ పరిచయపత్రంలోగాని మొదటి డైరెక్టరుగా పేర్కొనరాదు. ఆ వ్యక్తి కింద పేర్కొన్న షరతుల్ని సంతృప్తి పరచాలి.

1. అతను తనంతట తాను గానీ, ప్రతినిధి ద్వారాగాని, డైరెక్టరుగా వ్యవహరిస్తానని సమ్మతిని రిజిస్ట్రారుకు దాఖలు చేయాలి.

2. ఎ. అర్హత వాటాలకు సంస్థాపన పత్రం మీద సంతకం చేయాలి. లేదా బి. అర్హత వాటాల్ని తీసుకొని ఉండాలి లేదా సి. అర్హత వాటాల్ని తీసుకుంటానని, అందుకు సొమ్ము చెల్లిస్తానని ప్రమాణ పత్రాన్ని దాఖలు చేసి ఉండాలి. లేదా డి. అర్హత వాటాలు తన పేరున రిజిష్టరై ఉన్నాయని రిజిస్ట్రారుకు ప్రమాణపత్రాన్ని దాఖలు చేసి ఉండాలి.

అయితే పై ఆంక్షలు కింది సందర్భాలలో వర్తించవు. ఎ. వాటా మూలధనం లేని కంపెనీకి బి. ప్రైవేటు కంపెనీకి సి.తర్వాత పబ్లిక్ కంపెనీగా మారినటువంటి ప్రైవేటు కంపెనీ డి. వ్యాపార ప్రారంభం తర్వాత ఒక సంవత్సరం గడిచిన తర్వాత పరిచయ పత్రాన్ని జారీ చేసిన కంపెనీ.

### 2. తరవాత డైరెక్టర్ల నియామకం

తరవాత డైరెక్టర్లను సాధారణంగా సాధారణ వార్షిక సమావేశాల్లో నియమిస్తారు. ప్రతి సాధారణ వార్షిక సమావేశంలో డైరెక్టర్లందరూ పదవీ విరమణ చేయాలని నియమావళి చెప్పకపోతే, పబ్లిక్ కంపెనీలు, పబ్లిక్‌కంపెనీల సబ్సిడియరీలైన ప్రయివేటు కంపెనీల విషయంలో డైరెక్టర్ల మొత్తం సంఖ్యలో 2/3 వంతుకు తగ్గకుండా చక్రీయ పద్ధతిని పదవీ విరమణ చేయాల్సి ఉంటుంది. చక్రీయ పద్ధతి ద్వారా పదవీ విరమణ కావడం వల్ల వచ్చిన ఖాళీలను సాధారణ సమావేశాల్లో భర్తీ చేయవలసి ఉంటుంది. ప్రతి వార్షిక సమావేశంలోనూ చక్రీయ పద్ధతి ద్వారా పదవీ విరమణ చేసేవారు చేస్తారు. పదవిలో దీర్ఘకాలం నుంచి ఉన్నవారు ముందుగా పదవీ విరమణ చేస్తారు. పదవీ విరమణ

చేసే డైరెక్టర్లు పునర్నియామకానికి అర్హులు. సమావేశంలో ఖాళీలను భర్తీ చేయకపోతే, సమావేశం వాయిదా పడినట్లుగా భావించడమవుతుంది. వాయిదాపడిన సమావేశంలో కూడా ఖాళీలను భర్తీ చేయకపోతే పదవీ విరమణ చేసే డైరెక్టర్లు పునర్నియమించబడినట్లు భావించడమవుతుంది. అయితే కింది పరిస్థితుల్లో అట్లా భావించరు.

1. పదవీ విరమణ చేసే డైరెక్టర్లను పునర్నియమిస్తూ చేసిన తీర్మానం ఆ సమావేశాల్లో పోతే ; లేదా

2. పదవీ విరమణ చేసే డైరెక్టర్లు లిఖితపూర్వకంగా పునర్నియామకానికి అసమ్మతి తెలియజేస్తే ; లేదా

3. డైరెక్టరుగా ఉండటానికి అర్హతను కోల్పోతే ; లేదా

4. అట్లాంటి నియామకానికి న్యాయశాస్త్ర రీత్యా ప్రత్యేక లేదా సాధారణ తీర్మానం అవసరమైతే.

పదవీ విరమణ చేసే డైరెక్టరు స్థానంలో కొత్త వ్యక్తిని నియమించాల్సివస్తే, తన కోరికను తెలుపుతూ ఆ వ్యక్తిగాని, అతని ప్రతినిధిగాని లిఖిత పూర్వకంగా కంపెనీకి నోటీసు ఇవ్వాలి. ఆ నోటీసును సమావేశానికి 14 రోజులు ముందుగా ఇవ్వాలి. అప్పుడు కంపెనీ ప్రతి సభ్యునికి సమావేశానికి ఏడు రోజులు ముందుగా అతని అభ్యర్థిత్వాన్ని గురించి నోటీసు ద్వారా తెలియజేస్తుంది. లేదా రెండు వార్తా పత్రికల్లో ప్రకటన జారీ చేస్తుంది. అందులో ఒకటి ఇంగ్లీషు, రెండోది ప్రాంతీయ భాషలో ఉండాలి. ఈ నియమాలు ప్రయివేటు కంపెనీకి వర్తించవు. పబ్లిక్ కంపెనీకి సబ్సిడియరీ అయితే వర్తిస్తాయి.

ఒక వ్యక్తి మొట్ట మొదటిసారిగా డైరెక్టరుగా నియామకమవుతూన్నపుడు ఆవిధంగా ఉండటానికి సమ్మతిని నియామకానికి 30 రోజుల ముందుగా రిజిస్ట్రార్‌కు దాఖలు చేయాలి. అట్లాంటి సమ్మతిని (ఎ) తిరిగి నియమించబడే డైరెక్టరు (బి) తాత్కాలిక ఖాళీలో నియమితుడైన అదనపు లేదా ప్రత్యామ్నాయ డైరెక్టరు (సి) నియమావళిలో పేర్కొనబడిన డైరెక్టరు (డి) స్వతంత్ర ప్రతిపత్తి గలిగిన ప్రైవేటు కంపెనీ డైరెక్టరు దాఖలు చేయనక్కర్లేదు.

## 3. తాత్కాలిక ఖాళీలను భర్తీ చేయడానికి డైరెక్టర్ల నియామకం

ఒక డైరెక్టరు (ఎ) చనిపోవడం వల్లగాని (బి) రాజీనామా ఇవ్వడం వల్లగానీ (సి) దివాల తీయడం వల్లగానీ ఆకస్మికంగా ఖాళీ ఏర్పడవచ్చు. అట్లాంటి ఖాళీని మామూలుగా బోర్డు మీటింగులో డైరెక్టర్లు బోర్డు భర్తీ చేయవచ్చు. అట్లాంటి ఖాళీలలో నియమించబడిన డైరెక్టరు అంతకు ముందు ఖాళీ చేసిన డైరెక్టరు మిగిలిన కాలం మేరకే పదవిలో ఉంటాడు. పబ్లిక్ కంపెనీలోగానీ, పబ్లిక్ కంపెనీ సబ్సిడియరీ అయిన ప్రైవేటు కంపెనీలోగానీ డైరెక్టరును నియమించవచ్చు. అట్లాంటి నియమకాన్ని నియమావళి స్పష్టంగా నిషేధించకుండా ఉండి ఉండాలి.

## 4. బోర్డు డైరెక్టర్లును బోర్డు నియమించడం.

కింద పేర్కొన్న రెండు సందర్భాలలో డైరెక్టర్లను బోర్డు నియమించవచ్చు.

1. పైన చర్చించినట్లు తాత్కాలిక ఖాళీలను భర్తీ చేయడానికి.

2. అదనపు డైరెక్టర్లను నియమించడానికి.

అదనపు డైరెక్టర్లను మూడు షరతులకు లోబడి నియమించవచ్చు. (ఎ) అట్లాంటి నియమాకానికి బోర్డుకు అధికారాలు ఇవ్వాలి. (బి) అట్లాంటి అదనపు డైరెక్టరు తరువాతి వార్షిక సమావేశం జరిగే వరకు పదవిలో ఉంటారు.(సి) అదనపు డైరెక్టర్లతో కూడి మొత్తం డైరెక్టర్ల గరిష్ఠ సంఖ్య నియమావళిలో ఉన్న సంఖ్యకు మించరాదు.

అట్లాంటి నియామకాన్ని బోర్డు సమావేశంలో చేసిన తీర్మానం అనుసరించే జరగాలిగానీ, సర్క్యులేషన్ ద్వారా చేసిన తీర్మానం ప్రకారం చేయరాదు. న్యాయబద్ధంగా ఏర్పరిచిన బోర్డు లేనప్పుడు వ్యవహరించడానికి బోర్డు సముఖంగా లేనప్పుడు ఆ అధికారం పోతుంది. బోర్డు సమావేశాలుజరిగే రాష్ట్రం నుంచి డైరెక్టర్లు 3 మాసాల

BRAOU

పాటు గైరుహాజరైతే, వారి స్థానంలో ప్రత్యామ్నాయ డైరెక్టర్లను నియమించవచ్చు. అట్లాంటి ప్రత్యామ్నాయ డైరెక్టరు అసలు డైరెక్టర్లు నియమించబడిన కాలం కంటే ఎక్కువ పదవిలో ఉండటానికి వీల్లేదు. అసలు డైరెక్టర్లు రాష్ట్రానికి రాగానే వారు వెంటనే పదవిని ఖాళీ చేస్తారు.

### 5.ఇతర పార్టీలు నియమించడం

నియమావళి అనుమతిస్తే డైరెక్టర్లలో మూడో వంతు మందిని డిబించరుదార్లు, ప్రభుత్వం ఆర్థిక సంస్థలు ఇతర పార్టీలు నియమించవచ్చు.

### 6. ప్రభుత్వం నియమించడం

ప్రభుత్వం తన డైరెక్టర్లను నియమించుకొనే అధికారం కంపెనీ నియమావళిలో ఉండవచ్చు. అంతేకాకుండా ప్రభుత్వం నియమించడానికి చట్టంలో అధికారముంది. కంపెనీలో 100 మందికి తక్కువ కాకుండా సభ్యులుగానీ, మొత్తం వోటింగ్ హక్కుల్లో 10 శాతానికి తక్కువ కాకుండా హక్కులు గలవారు గానీ దరఖాస్తు పెట్టుకుంటే ప్రభుత్వం డైరెక్టర్‌లను నియమిస్తుంది. అట్లాంటి డైరెక్టర్లు నియమావళి విధించిన గరిష్ట సంఖ్యకు మించి ఉండవచ్చు. ప్రభుత్వం నియమించిన డైరెక్టర్లు చక్రీయ పద్ధతిన పదవీ విరమణ చేయనక్కరలేదు. వారు అర్హత వాటాల్ని తీసుకోనక్కర్లేదు. వారు కంపెనీలో సభ్యులు కానక్కర్లేదు. వారు పదవీ కాలం ఒకేసారి 3 సంవత్సరాలకు మించి ఉండరాదు. ఆ కాల వ్యవధిలో వారి నియామకాల్ని ప్రభుతం రద్దు చేసి, కొత్తవారిని నియమించవచ్చు. కంపెనీ వ్యవహారాల్ని తప్పుడు దోవ పట్టించకుండా, మైనారిటీ వాటాదార్లను పీడించకుండా ఈ అధికాగాలను కేంద్రప్రభుత్వం వినియోగిస్తుంది.

కంపెనీ వ్యవహారాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి ప్రభుత్వపు డైరెక్టర్లు తెలియజేస్తూఉండాలి. ప్రభుత్వం ఒక డైరెక్టరును నియమించిన తర్వాత డైరెక్టర్ల బోర్డులో ప్రభుత్వం అనుమతి లేకుండా ఏదైనా మార్పుజరిగితే అది సక్రమం కాదు.

ఈ ప్రత్యేక అధికారమేకాకుండా, కంపెనీలకు వాటాదారులుగా డైరెక్టర్లను నియమించే అధికారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకుఉంది.

### జీవితకాలపు డైరెక్టర్లు

ఈ డైరెక్టర్లు చక్రగతిన పదవీ విరమణ చేయరు. పబ్లిక్ కంపెనీలోగానీ, పబ్లిక్ కంపెనీకి సబ్సిడియరీ అయినటువంటి ప్రైవేటు కంపెనీలోగానీ కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తే జీవితకాలపు డైరెక్టర్ల పదవుల్ని సృష్టించడానికి వీల్లేదు.

### డైరెక్టరు పదవిని అసైన్ చేయడం

ఏ పదవినైనా డైరెక్టరు ఇతరులకు అసైన్ చేయడం చెల్లదు.

### వాటా అర్హత

డైరెక్టర్లకు వాటా అర్హతను నియమావళి నిర్దేశిస్తే నియామకం జరిగిన తేదీనుంచి రెండు మాసాల్లో దానిని పొందాలి. అంతకు మించి తక్కువ కాలాన్ని నిర్ణయిస్తే అది చెల్లదు. అంతేకాకుండా గరిష్ఠ వాటా అర్హతరు. 5,000/-లకు మించరాదు. వాటా ముద్రిత విలువ రూ. 5,000/- మించితే ఒకవాటా, వాటా అర్హతకు వాటా వారెంటును పరిగణనలోకి తీసుకోరాదు. అయితే ట్రస్టీగా ఉన్న వాటాలు ఆ విధంగా రిజిష్టర్‌లో నమోదు చేయకపోతే సమిష్టి పేర్లతో ఉన్నవాటాల్ని వాటా అర్హత కిందికి తీసుకోవచ్చు. నియామకం జరిగిన రెండు మాసాలలోపల ప్రతి డైరెక్టరూ అర్హత వాటాలను గురించి ఒక ప్రకటనను రిజిస్ట్రారుకు దాఖలు చేయాలి. అయితే ఈ నిబంధన సాంకేతిక ప్రభుత్వం నియమించిన డైరెక్టర్లకు వర్తించదు. వాటాఅర్హతలకు సంబంధించిన అంశాలు ప్రైవేటు కంపెనీకి కూడా వర్తించవు. వాటా అర్హత ఏమైనా వుంటే కంపెనీ జారీచేసే పరిచయపత్రంలో పేర్కొనాలి. ఎవరైనా డైరెక్టరు అర్హతవాటాల్ని తీసుకోకపోతే నిర్ణీతకాలం కాగానే అతను తన పదవిని ఖాళీ చేయాలి. ఈ అంశాలను

B R A O U

మన్నించకుండాఎవరైనా డైరెక్టరుగా వ్యవహరిస్తే, అంతవరకు రోజుకు రూ. 50/-ల చొప్పున అతను అపరాధ రుసుమును చెల్లించాలి.

సబ్సిడియరీ కంపెనీ కానటువంటి ప్రైవేటు కంపెనీకి వాటా అర్హతలు ఉండనక్కర్లేదు. డైరెక్టరుకు అదనపు అర్హతల్నికూడా విధించవచ్చు.

**డైరెక్టరు పదవులు సంఖ్య :**

ఎవ్వరూ 20 కంపెనీలకు మించి డైరెక్టర్లుగా ఉండరాదు. ఇందులో స్వతంత్ర ప్రతిపత్తిగల ప్రైవేటు కంపెనీకి, అపరిమిత కంపెనీకి లాభధ్యేయంలేని కంపెనీకి, ప్రత్యామ్నాయ డైరెక్టరుగా వ్యవహరించే కంపెనీకి డైరెక్టరు పదవులు లెక్కలోకి రావు. ఈ నిబంధనను అతిక్రమిస్తే ప్రతి కంపెనీకి రు. 5,000/- అపరాధ సుంకాన్ని చెల్లించుకోవాలి.

**అనర్హతలు**

కింద పేర్కొన్న వ్యక్తులు డైరెక్టర్లుగా వ్యవహరించడానికి పనికిరారు.

1. మతిలేని మనిషి
2. చెల్లింపు చేయని దివాలాదారు లేదా దివాలా కోసం దరఖాస్తు పెట్టిన వ్యక్తి.
3. నైతిక నేరం కింద 6 మాసాలకు తక్కువకాకుండా జైలు శిక్ష అనుభవించిన వ్యక్తి; ఆ శిక్ష పడి అయిదు సంవత్సరాల కాలం ముగియకపోతే.
4. ఒక కంపెనీకి సంబంధించి మోసం, అక్రమవర్తనలపరంగాకోర్టు ఉత్తర్వుద్వారా ఒకవ్యక్తి అనర్హుడైతే, అట్లాంటి వ్యక్తి, ఈ అనర్హత 5 సంవత్సరాల వరకూ ఉంటుంది.
5. కంపెనీ లాబోర్డు చేత ఒకవ్యక్తి డైరక్టరు పదవి నుంచి తొలగించబడితే, ఈ అనర్హత 5 సంవత్సరాల మేరకు ఉంటుంది.
6. తన వాటాల మీద ఎవరైనా పిలుపు సొమ్ము చెల్లించకపోతే ఈ అనర్హతను కేంద్ర ప్రభుత్వం మన్నించవచ్చు.

## 25.4 డైరక్టర్ల పదవిని ఖాళీ చేయడం – తొలగింపు – రాజీనామా

కిందపేర్కొన్న పరిస్థితుల్లో డైరెక్టరు పదవి ఖాళీ అవుతుంది.

1. నిర్ణీ త కాలంలో అర్హత వాటాల్ని పొందకపోయినా లేదా ఎప్పుడైనా అర్హత వాటాల్ని కోల్పోతే.
2. సముచితమైన న్యాయస్థానం అతను మతిలేని వాడని ప్రకటిస్తే
3. దివాలాదారుగా ప్రకటించుమని అతను కోర్టుకుదరఖాస్తు పెట్టుకుంటే, దివాలాదారుగా కోర్టు ప్రకటిస్తే.
4. అతను 6 మాసాలకు తగ్గకుండా జైలు శిక్ష అనుభవిస్తే.
5. ఇచ్చిన గడువులో ఆరుమాసాల లోపల పిలుపుల మీద అతను సొమ్ము చెల్లించకపోతే.
6. గైరు హాజరుకు సెలవు లేకుండా అతను వరసగా మూడుసార్లు బోర్డు సమావేశాలకు గైరు హాజరైన, లేదా అన్ని సమావేశాలకు 3 నెలల పాటు రాకుండా ఉన్నా (ఏది ఎక్కువ అయితే ఆ కాలానికి).

BRAOU

7. ఒక సంస్థలో అతను భాగస్వుడైతే, లేదా ఒక కంపెనీలో అతను డైరెక్టరైతే, కేంద్ర ప్రభుత్వపు అనుమతి లేకుండా ఆ సంస్థనుంచి గానీ, కంపెనీ నుంచిగానీ, అప్పు తీసుకుంటే.

8. డైరక్టరు పదవిని స్వీకరించరాదని కోర్టు అతనిని బహిష్కరిస్తే.

9. డైరెక్టరు పదవి నుంచి అతనిని తొలగిస్తూ కంపెనీ తీర్మానం చేసినా, లేదా ప్రభుత్వం ఉత్తర్వుజారీ చేసినా.

10. అతను కంపెనీ అధికారిగా డైరక్టరు పదవిని నిర్వహిస్తూ ఆ అధికారిగా తొలగించబడితే.

11. చట్టానికి వ్యతిరేకంగా లాభాల్ని ఆర్జించే పదవితో కంపెనీలోఅతను ఉంటే.

12. కంపెనీ ఖాతా పుస్తకాల్ని తనిఖీ చేసిన తరువాత అతనుశిక్షను పొందితే

13. కంపెనీలు ఏవైనా కాంట్రాక్టులో తనకు గల ఆసక్తిని బోర్డుకుతెలియబరచకుండా అతను దాచిపెడితే.

డైరక్టరు పదవి ఖాళీకి సంబంధించి ప్రైవేటు కంపెనీ అదనపు కారణాలను విధించవచ్చు.

## డైరక్టర్ల తొలగింపు

కింద పేర్కొన్న విధంగా కంపెనీ డైరక్టర్ని తొలగించవచ్చు.

1. ప్రత్యేక నోటీసు ఇచ్చిన సమావేశంలో సాధారణ తీర్మానాన్ని చేయడం ద్వారా, నోటీసు రాగానే ప్రతిపాదిత తీర్మానం ప్రతిని ప్రతి సభ్యునికి డైరక్టరుకు పంపించాలి. లిఖితపూర్వకమైన విజ్ఞప్తిని ఆ డైరెక్టరు కంపెనీకి పంపించే హక్కు ఉంది. దానిని సభ్యులందరికీ పంపించి సాధారణ సమావేశంలో చదవాలి.

ఒక డైరక్టరును తొలగించడం వల్ల ఏర్పడ్డ ఖాళీని అదే సమావేశంలో భర్తీ చేయవచ్చు. అయితే ఆ మేరకు ప్రత్యేకమైన నోటీసును ఇవ్వాలి. అదే సమావేశంలో భర్తీ చేయకపోతే, తాత్కాలిక ఖాళీగా దానిని భర్తీ చేయవచ్చు. అయితే తొలగించిన డైరక్టరును తిరిగి నియమించరాదు. నియమావళిలో గానీ, అగ్రిమెంటులోగానీ ప్రతికూలంగా ఏమైనా అంశమున్నప్పటికి డైరక్టరును తొలగించవచ్చు. తొలగించబడిన డైరక్టరు తనను ముందుగా తొలగించినందుకు నష్ట పరిహారాన్ని క్లెయిమ్ చేయవచ్చు. లేదా అందుబాటులో ఉన్న ఉపశమన చర్యను క్లెయిమ్ చేయవచ్చు.

2. హైకోర్టు ఏదైనా ప్రతికూలమైన తీర్పు ఇస్తే కేంద్ర ప్రభుత్వం ఆ డైరెక్టరును తొలగించవచ్చు.

1) అయితే కేంద్రప్రభుత్వం నియమించినటువంటి డైరక్టరును 2) దామాషా ప్రాతినిధ్యపు సూత్రంపై నియమించబడిన డైరక్టరును కంపెనీ తొలగించడానికి వీలులేదు.

3. పీడన, దుర్నిర్వహణలను అరికట్టడానికి కోర్టుకు ఎవరైనా దరఖాస్తు పెడితే ఉపశమన చర్య కలిగించాలని కోర్టు భావించినట్లయితే ఎవరైనా డైరక్టరును తొలగించడానికిగాని అగ్రిమెంటును మార్చడానికి గానీ కోర్టుకుఅధికారముంది. ఆ విధంగా ఒక డైరక్టరును కోర్టు తొలగిస్తే అతను 5 సంవత్సరాల కాలం పాటు నిర్వహణ హోదాలో ఆ కంపెనీలో పని చేయడానికి వీల్లేదు. పదవి పోయినందుకు నష్ట పరిహారానికి కంపెనీపై అతను వ్యాజ్యం వేయడానికి వీల్లేదు.

## డైరెక్టర్ల బోర్డు అధికారాలు

కంపెనీ ఇచ్చిన అధికారాల ప్రకారం, చట్టం పరిధిలో బోర్డు వ్యవహరించడానికి వీలున్నది. కొన్ని అధికారాలను సాధారణ సమావేశంలో అధికారం పొంది వినియోగించాల్సింది. డైరెక్టర్లు తమ అధికారాలను చట్టానికి, సంస్థాపనా, నియమావళి పత్రాలకు లోబడి వినియోగించాల్సి ఉంది. డైరెక్టర్ల అధికారాలను పరిమితం చేస్తూ సాధారణ సమావేశంలో తీసుకున్న ఏనిర్ణయానికైనా డైరెక్టర్ల చర్యలను పూర్వానువర్తన అమలు ఉండదు.

BRAOU

## బోర్డు అధికారాలపై ఆంక్షలు

(1) బోర్డు ఈ కింది అధికారాలను బోర్డులో చేసిన తీర్మానాలను అనుసరించి వినియోగించాల్సిందే గానీ సర్క్యులేషన్ ద్వారా కాదు.

(ఎ) పిలుపులు పిలవడానికి

(బి) డిబెంచర్ల జారీకి

(సి) ఇతరత్రా పద్ధతుల ద్వారా డబ్బును అప్పు తెచ్చుకోవడానికి

(డి) కంపెనీ నిధులను పెట్టుబడి పెట్టడానికి

(ఇ) అప్పులు ఇవ్వడానికి

అయితే చివర పేర్కొన్న మూడు అధికారాలను డైరెక్టర్ల కమిటీకిగాని, మేనేజింగ్ డైరెక్టరుకుగానీ, మేనేజరుకుగానీ, కంపెనీ ఇతరముఖ్య అధికారికిగానీ కట్టబెట్టవచ్చు. అట్లా కట్టబెట్టిన అధికారాలకు కొన్ని పరిమితులున్నాయి. అప్పు తెచ్చుకొనే అధికారాన్ని దత్తం చేస్తూ బోర్డు చేసిన తీర్మానం మొత్తం చెల్లించాల్సినది ఎంత ఉందో, ఏ మేరకు అప్పు తెచ్చుకోవచ్చో తెలియజేయాలి. పెట్టుబడి పెట్టే అధికారాన్ని కట్టబెట్టేటప్పుడు చేసిన బోర్డు తీర్మానంలో ఎంతవరకు నిధుల్ని పెట్టుబడి పెట్టవచ్చునో, పెట్టుబడి స్వభావమేమిటో స్పష్టంగా తెలియజెప్పాలి. అప్పులు ఇవ్వడానికి బోర్డు చేసిన తీర్మానంలో రుణాల గరిష్ఠ సంఖ్యను, ఏయే ప్రయోజనాలకు అప్పులు ఇవ్వవచ్చునో ఒక్కొక్క ప్రయోజనానికి ఎంత గరిష్ఠ మొత్తం ఇవ్వవచ్చునో స్పష్టంగా తెలియజేయాలి.

బోర్డు దత్తం చేయగల ఇతర అధికారాలను కంపెనీ నియమావళి ఇట్లా పేర్కొంటున్నది.

ఇంతకు ముందు పేర్కొన్న అధికారాలుకాక కింద ఇచ్చిన అధికారాలను కూడా బోర్డు సమావేశాల ద్వారానే వినియోగించాల్సి ఉంది.

1. సాధారణ సమావేశంలో నియమించిన డైరెక్టరు పదవి ఖాళీ అయితే దానిని తాత్కాలికంగా భర్తీ చేయడానికి.
2. డైరెక్టరుకుగానీ, అతని సహచరులకుగానీ ఆసక్తిగల కాంట్రాక్టులను మంజూరు చేయడానికి.
3. మరో కంపెనీకి మేనేజరుగా లేదా మేనేజింగ్ డైరెక్టరుగా ఉన్న వ్యక్తిని మేనేజింగ్ డైరెక్టరుగా నియమించడానికి.
4. అదే గ్రూపుకు చెందిన మరో కంపెనీలో వాటాల్లో గానీ, డిబెంచర్లలోగానీ కంపెనీ నిధుల్ని పెట్టుబడి పెట్టడానికి.
5. మరో కంపెనీకి మేనేజరుగా లేదా మేనేజింగ్ డైరెక్టరుగా ఉన్న వ్యక్తిని మేనేజరుగా నియమించడానికి.

బోర్డుకు గల కింది అధికారాలను సాధారణ సమావేశం సమ్మతితో మాత్రమే వినియోగించాల్సి ఉంటుంది..

1. కంపెనీ యొక్క సంస్థను అమ్మడానికి, అద్దెకు ఇవ్వడానికి లేదా ఇతరత్రా విధంగా చేయడానికి.
2. డైరెక్టరు నుంచి రావల్సిన అప్పు తిరిగి చెల్లింపుకు కాల వ్యవధి ఇవ్వడానికి.
3. కంపెనీ ఆస్తుల అమ్మకం వల్ల వచ్చిన సొమ్మును ట్రస్ట్ సెక్యూరిటీలలో కాకుండా ఇతరత్రా పెట్టుబడిలో పెట్టడానికి.
4. చెల్లింపు మూలధనం, స్వేచ్ఛా యుత రిజర్వులకు మించి డబ్బును అప్పుగా పొందడానికి
5. కంపెనీ వ్యాపారానికి , ఉద్యోగుల సంక్షేమానికి ప్రత్యక్షంగా సంబంధంలేకుండా ధర్మాదాయ, ఇతర నిధులకు చందా ఇవ్వడం, ఈ మొత్తం రూ. 5,000/- లేదా గత మూడు సంవత్సరాల లాభాల సగటులో 5% ఏదిఎక్కువైతే దానికి మించకుండా.

BRAOU

### ఆసక్తిగల డైరక్టర్లు

కంపెనీతో గల కాంట్రాక్టుల్లో ఏదో ఒక రకంగాఆసక్తిగల ప్రతిడైరక్టరూ తన ఆసక్తిని డైరక్టర్ల సమావేశంలో వెల్లడించాలి. అట్లాంటి డైరక్టరు బోర్డు సమావేశంలో ఆ కాంట్రాక్టుకు సంబంధించి చర్చల్లో పాల్గొనరాదు. వోటింగ్‌లో పాల్గొనరాదు. కోరమ్ లెక్కింపుకు అతను హాజరు కావడాన్ని లెక్కించరు.

### లాభం వచ్చే పదవుల్ని డైరక్టర్లు స్వీకరించడం

ప్రత్యేక తీర్మానం సమ్మతితో తప్ప కంపెనీ ఏ డైరక్టరూ లాభం వచ్చే పదవినికంపెనీలో చేపట్టరాదు. ప్రత్యేక తీర్మానం కింద పేర్కొన్న వ్యక్తులు, వారి నెలసరి మొత్తం పారితోషికం రూ. 500/–లకుమించితే లాభం వచ్చే పదవుల్ని చేపట్టరాదు.

1. భాగస్థుడు, లేదా డైరక్టరు బంధువు
2. ఒక సంస్థలో అట్లాంటి డైరక్టరుగానీ, అతని బంధువుగానీ భాగస్థుడైతే.
3. అట్లాంటి డైరక్టరు సభ్యునిగాగానీ, డైరక్టరుగాగానీ ఉన్న ప్రైవేటు కంపెనీ
4. అట్లాంటి ప్రయివేటు కంపెనీ మేనేజరుగానీ డైరక్టరుగానీ

కింద పేర్కొన వ్యక్తులు కంపెనీ ప్రత్యేక తీర్మానం, కేంద్ర ప్రభుత్వపు ఆమోదం లేనిదే కంపెనీలో రూ. 3,000/- అంతకంటే ఎక్కువ నెలసరి పారితోషికం లభించే పదవుల్ని చేపట్టరాదు.

1. భాగస్థుడు, డైరక్టరు లేదా సభ్యుని బంధువు
2. అట్లాంటి డైరెక్టరు, మేనేజరు లేదా బంధువు భాగస్థునిగా ఉన్న సంస్థ.
3. అట్లాంటి డైరెక్టరు, అతని బంధువు లేదా మేనేజరు డైరక్టరుగా వున్న కంపెనీ.

లాభం వచ్చే పదవికి నియమితుడైన ప్రతివ్యక్తి, పైన పేర్కొన్న విధంగా నియామకానికి ముందుగానీ,తర్వాతగానీ లిఖితపూర్వకంగా డైరక్టరుతోగానీ, సంస్థతోగానీ సంబంధమున్నట్లు ప్రకటించాలి.

BRAOU

### పదవిపోయినందుకు నష్టపరిహారం

మేనేజరు, మేనేజింగు డైరక్టరు, పూర్తికాలపు డైరక్టరు అయితేతప్ప పదవిపోయినందుకు ఏ డైరక్టరుకూ నష్టపరిహారాన్నిచెల్లించరు. అట్లాంటి డైరక్టర్లకు కూడా కింది పరిస్థితుల్లో నష్టపరిహారాన్ని చెల్లించడానికి వీల్లేదు.

1. కంపెనీ సంయోగం, పునర్నిర్మాణం వల్ల అతను రాజీనామా చేస్తే, కొత్త కంపెనీలో అతను అధికారిగా గానీ, మేనేజరుగాగానీ, మేనేజింగ్ డైరక్టరుగాగానీ నియమితుడైతే.
2. మరేకారణం చేత అతను ఉద్యోగానికి రాజీనామా ఇస్తే.
3. కోర్టు ఉత్తర్వు వల్ల అతను పదవిని ఖాళీ చేస్తే, శిక్ష పడటం వల్లగానీ, మరేవిధంగానైనా పదవిని ఖాళీ చేసినట్లు పరిగణించబడితే.
4. కోర్టు ఉత్తర్వు వల్ల అతను కేంద్రప్రభుత్వం చేత తొలగించబడితే.
5. అతని నిర్లక్ష్యంవల్లగానీ, తప్పిదం వల్లగానీ కంపెనీ పరిసమాప్తి చెందితే,
6. కంపెనీ లేదా దాని సబ్సిడియరీ లేదాహోల్డింగ్ కంపెనీ వ్యవహారాల్లో అతను మోసంగా, లేదా నమ్మకానికి భంగంగా, లేదా దుర్నిర్వహణతో ప్రవర్తిస్తే.

నష్టపరిహారాన్నిచెల్లించాల్సివస్తే, మిగతాకాలానికి అయ్యే మొత్తాన్ని గానీ, సంవత్సరపు పదవి కాలానికి ఏది తక్కువైతే అంతమొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. పదవి పోయిన తేదీకి వెనుక మూడు ఆర్థిక సంవత్సరాలలో

స్వీకరించిన పారితోషికాల సగటు ప్రాతిపదిక మీదగానీ ఆఫీసు పదవి కాలానికిగానీ ఏది తక్కువ అయితే దాని ప్రాతిపదిక మీదగాని నష్టపరిహారాన్ని లెక్కిస్తారు.

### డైరెక్టర్ల రుణబాధ్యతలు

కంపెనీ తరపున డైరెక్టర్లు చేసుకొనే కాంట్రాక్టులపైన డైరెక్టర్లు వ్యక్తిగతంగా బాధ్యులుకారు. అయితే కింది పరిస్థితుల్లో వారు బాధ్యులవుతారు.

ఎ) అవిచ్ఛిన్న అధికార పూచీమీద

బి) కంపెనీ పరిచయపత్రంలోని అసత్యపు ప్రకటనలను నమ్మి వాటాలను,డిబెంచర్లు తీసుకున్న వ్యక్తులకు

సి) నిర్లక్ష్యానికి, అధికారాతీత చర్యలకు కంపెనీకి.

కేవలం తీర్పులోని తప్పులకు డైరెక్టర్లు బాధ్యులుకారు. డైరెక్టరు చిత్తశుద్ధితో సముచితంగా వ్యవహరించడాన్ని కోర్టు భావిస్తే అతనిని రుణబాధ్యత నుంచి విముక్తి చేయవచ్చు.

## 25.5 మేనేజింగ్ డైరక్టరు – మేనేజింగ్ సెక్రటరీ

కంపెనీ మేనేజింగ్ డైరెక్టరంటే –

1. కంపెనీ డైరక్టరు

2. కంపెనీని నిర్వహించడానికి తగిన అధికారాల్ని ఇచ్చిన వ్యక్తి కంపెనీ డైరెక్టర్ల బోర్డు నియంత్రణకు, నిర్దేశాలకు లోబడి వ్యవహరించే వ్యక్తి.

3. నిర్వహణ అధికారాలను అతను (ఎ) కంపెనీతో చేసుకున్న అగ్రిమెంట్ ద్వారాగానీ (బి) కంపెనీ లేదా బోర్డు చేసిన తీర్మానం ద్వారాగానీ (సి) సంస్థాపన లేదా నియమావళి పత్రాల ద్వారాగానీ పొందుతాడు.

పబ్లిక్ కంపెనీ లేదా దాని సబ్సిడియరీ ప్రయివేటు కంపెనీకి మేనేజింగ్ లేదా పూర్తికాలపు డైరక్టరును కింది షరతులకు లోబడి నియమించవచ్చు.

1. మేనేజింగ్ లేదా పూర్తి కాలపు డైరెక్టరు నియామకాన్ని కేంద్రప్రభుత్వం ఒప్పుకోవాలి. కింది అంశాల్లో కేంద్రప్రభుత్వం సంతృప్తి చెందితేనేగానీ ఆమోదాన్ని ఇవ్వదు.

ఎ) కంపెనీ శ్రేయస్సు దృష్ట్యా మేనేజింగ్ లేదా పూర్తికాలపు డైరెక్టరు ఉండాలనుకొంటే

బి) ప్రతిపాదిత వ్యక్తి తగినవాడనీ, సమర్థుడనీ, అతని నియామకం కంపెనీ శ్రేయస్సుకు భంగం కలిగిందనుకుంటే

సి) నియామకపు షరతులు సముచితంగా, సకారణంగా ఉంటే.

ప్రతిపాదించిన కాలానికి తక్కువగా ప్రభుత్వం మేనేజింగ్ డైరెక్టరు కాల వ్యవధిని ఆమోదించవచ్చు. ప్రభుత్వం ఆ నియామకాన్ని ఆమోదించకపోతే, ప్రభుత్వం ఆవిషయాన్ని తెలియజేసిన తేదీ నుంచి అతను ఆఫీసు పదవిని వదులుకోవాల్సి ఉంటుంది. అతను ఆఫీసును వదిలి వెళ్లకపోతే, రోజు ఒక్కింటికి రూ. 500/ చొప్పున అపరాధ రుసుమును చెల్లించాల్సి ఉంటుంది.

కింద పేర్కొన్న వ్యక్తుల్ని మేనేజింగ్ లేదా పూర్తికాలపు డైరెక్టరుగా నియమించడానికి వీల్లేదు.

ఎ) విముక్తి పొందని దివాలాదారు, లేదా ఎప్పుడైనా దివాలాదారుగాతీర్పు ఇవ్వబడిన వ్యక్తి.

BRAOU

బి)　రుణదాతలకు డబ్బు ఎగవేసిన లేదా ఆ వర్గంలోకి చేరిన వ్యక్తి.

సి)　నైతిక నేరానికి ఎప్పుడైనా కోర్టు చేత శిక్షపొందిన వ్యక్తి.

డి)　అంతకుముందే మరో కంపెనీకి మేనేజింగ్ డైరక్టరుగా గానీ, మేనేజరుగా గానీ ఉన్న వ్యక్తి. అయితే అతను అంతకు ముందు ఒక కంపెనీకి మాత్రమే మేనేజరుగా గానీ, మేనేజింగ్ డైరక్టరుగాగానీ ఉండిఉంటే, బోర్డు ఏకగ్రీవ తీర్మానం ద్వారా అతనిని నియమించవచ్చు. ఒకవ్యక్తిని ఒకేసారి 5 సంవత్సరాల కాలవ్యవధికి మించి నియమించరాదు.

## పూర్తికాలపు డైరెక్టర్లు

కంపెనీ పూర్తికాలపు సర్వీసులో ఉండే డైరెక్టరును పూర్తికాలపు డైరెక్టరంటారు. మేనేజింగ్ డైరెక్టరుకు వర్తించే నియమ నిబంధనలే పూర్తికాలపు డైరెక్టరుకు కూడా వర్తిస్తాడు. అయితే కాలవ్యవధికి సంబంధించిన నియమాలు వర్తించవు.

## మేనేజరు

కంపెనీ మేనేజరు అంటే (1) కంపెనీ మొత్తం లేదా ఎక్కువభాగం వ్యవహారాల్ని నిర్వహించే వ్యక్తి (2) డైరెక్టర్ల బోర్డు నియంత్రణకు, నిర్దేశాలకు లోబడి వ్యవహరించే వ్యక్తి (3) కంపెనీ సర్వీసు కాంట్రాక్టుచేసుకున్న లేదా చేసుకోనటువంటి వ్యక్తి.

## సెక్రటరీ

కంపెనీ సెక్రటరీ ఒక విడి వ్యక్తి. అతనికి నిర్ణీతమైన అర్హతలుండాలి. కంపెనీల చట్టం నిర్ణయించిన విధులను, ఇతరత్రా పరిపాలన విధులను అతను నిర్వహించాలి. రూ. 20/- లక్షలు లేదా అంతకంటే హెచ్చు చెల్లింపు మూలధనంగల ప్రతికంపెనీకి పూర్తికాలపు అర్హతలుగల కంపెనీ సెక్రటరీ ఉండాలి. కంపెనీ బోర్డుకు ఇద్దరు డైరెక్టర్లే ఉన్నపుడు, ఇద్దరిలో ఎవరైనా కంపెనీ సెక్రటరీగా ఉండొచ్చు

## కంపెనీ సమావేశాలు

సమావేశమంటే ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తుల ముందు నోటీసులో ఒకచోట కూడి ఉమ్మడి విషయాల్ని చర్చించుకోవడం. సాధారణంగా ఒకవ్యక్తి ఉండటాన్ని సమావేశాన్ని అనరు. అయితే కొన్ని సందర్భాల్లో కంపెనీలో ఒకే వ్యక్తి ఉండటాన్ని కూడా సమావేశంగా పరిగణించడంజరుగుతుంది. కింద పేర్కొన్న సందర్భాలలో ఒకే వ్యక్తి సమావేశంగా పరిగణించడమవుతుంది.

1.　సాధారణ వార్షిక సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కేంద్రప్రభుత్వం ఆదేశిస్తే ఒకవ్యక్తి వచ్చినప్పటికి సమావేశంగా పరిగణించమని చెప్పవచ్చు.

2.　కంపెనీని సమావేశాన్ని ఏర్పాటు (సాధారణ వార్షిక సమావేశం కాదు) చేయవలసిందిగా కంపెనీ లా బోర్డు ఆదేశిస్తే, ఒకవ్యక్తి వచ్చినా సమావేశం జరిగినట్లుగా భావించడమవుతుందని చెప్పవచ్చు.

3.　తరగతి సమావేశం జరిపితే, ఉదాహరణకు రుణదాతల సమావేశం కంపెనీకి ఒకే రుణదాత మాత్రమే ఉంటే, ఆ సమావేశపు వ్యవహారాల్ని ఆ ఒక్క వ్యక్తి జరపవచ్చు.

4.　బోర్డు కొన్ని అధికారాల్ని ఒకేవ్యక్తిగల కమిటీకి అప్పగించవచ్చు. అట్లాంటపుడు ఆ కమిటీ సమావేశపు తీర్మానాలు సక్రమవుతాయి.

5.　సాధారణ సమావేశం ప్రారంభమైన అరగంట లోపల కోరమ్ పూర్తికాకపోతే, తర్వాతివారం అదే అదే రోజుకు అదే స్థలానికి సమావేశాన్ని వాయిదా వేయవచ్చు. అట్లా వాయిదా వేసిన సమావేశంలోకూడా మొదటి అరగంటలో కోరమ్ పూర్తికాకపోతే, ఒకవ్యక్తి వచ్చినప్పటికి కోరమ్‌గా పరిగణిస్తారు.

BRAOU

## 25.6 డైరక్టర్ల బోర్డు సమావేశాలు

మూడు మాసాలకొకసారైనా బోర్డు తప్పకుండా సమావేశం కావాలి. క్యాలెండర్ సంవత్సరంలో నాలుగుసార్లు సమావేశం కావాలి. అయితే కంపెనీ లా బోర్డు ఏ తరగతి కంపెనీలకైనా ఈ నిబంధనలను సడలించవచ్చు.

సమావేశంలో వ్యవహారాల్ని సక్రమంగానడపటానికి అవసరమైన కనిష్ట సభ్యుల సంఖ్యను కోరమ్ అంటారు. బోర్డు సమావేశానికి కోరమ్ మొత్తం సంఖ్యలో మూడోవంతు లేదా ఇద్దరు డైరెక్టర్లు ఏ సంఖ్య ఎక్కువైతే అది. ముందుగా చెప్పినట్లు కంపెనీ కాంట్రాక్టులో ఆసక్తిగల డైరెక్టరు కోరమ్ లెక్కింపుకు పనికిరాడు.

బోర్డు తీర్మానాలను సమావేశాల్లోగానీ, సర్కులేషన్ ద్వారాగానీ చేయవచ్చు. పైన చర్చించినట్లు బోర్డు అధికారాల్ని కొన్నింటిని బోర్డు సమావేశాల్లో తీసుకున్న తీర్మానాల ద్వారానే వినియోగించాల్సి ఉంటుంది. సర్కులేషన్ ద్వారా తీర్మానాన్ని చేయవలసివస్తే, ఆ తీర్మానంతోపాటు సంబంధిత పత్రాలన్నింటినీ పంపించాలి. భారతదేశంలో ఉన్న డైరెక్టర్లందరికి ఆ తీర్మానాన్ని పంపించాలి. డైరెక్టర్లలో మెజారిటీ వంతు ఆ తీర్మానానికి అంగీకారం తెలిపితే , ఆ తీర్మానాన్ని చేసినట్లే భావించడమవుతుంది.

## 25.7 సభ్యుల సమావేశాలు – శాసనాత్మక – వార్షిక సాధారణ – అసాధారణ సమావేశాలు

సభ్యుల సమావేశాల్ని సాధారణ సమావేశాలంటారు. సభ్యుల సమావేశాల్లో నాలుగు రకాలున్నాయి. వాటిని క్లుప్తంగా వివరించడం జరిగింది.

### శాసనాత్మక సమావేశం

వాటాలుగల ప్రతి పబ్లిక్ కంపెనీ పూచీగల వాటా మూలధనంతో ఉన్న ప్రతి పబ్లిక్ కంపెనీ వ్యాపారాన్ని ప్రారంభించిన 6 నెలల లోపల సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. ఈ సమావేశాన్ని శాసనాత్మక సమావేశం అంటారు. ఈ సమావేశాన్ని డైరెక్టర్లు ఏర్పాటు చేయాలి. అట్లా ఏర్పాటు చేయకపోతే రూ. 500 అపరాధ రుసుమును చెల్లించుకోవాలి.

ఆ సమావేశంలో తనిఖీకిగాను సభ్యుల పేర్లను, వారి చిరునామాలను వృత్తులను, ఒక్కొక్కరికి గల వాటాలను చూపే జాబితాను అందరికీ అందుబాటులో ఉంచాలి.

కంపెనీ స్థాపనకు, శాసనాత్మక నివేదికలోని అంశాలను గురించి సభ్యులెవరైనా చర్చించవచ్చు. నోటీసు ఇస్తే తప్ప ఈ సమావేశంలో ఏ తీర్మానాన్ని చేయరాదు.

శాసనాత్మక సమావేశానికి కనీసం 21 రోజులముందుగా నోటీసు ఇవ్వాలి. అది శాసనాత్మక సమావేశమనే విషయాన్ని నోటీసు నిర్దిష్టంగా పేర్కొన్నాలి. ఆ నోటీసుకు శాసనాత్మక నివేదికను జతపరచాలి. శాసనాత్మక నివేదికలో కింది అంశాలు ఉండాలి.

1. కేటాయించిన వివిధ తరగతుల వాటాల సంఖ్య. నగదుకు ఎన్ని కేటాయించింది, ఇతరత్రా ప్రతిఫలానికిఎన్ని కేటాయించింది.

2. వాటలు కేటాయించినందుకు మొత్తం వచ్చిన నగదు.

3. నివేదికకు ఏడురోజులు ముందు తేదీ వరకు చెల్లింపులు, వసూళ్ల సంక్షిప్తి, దానితోపాటు ప్రాథమిక ఖర్చులు చందాపూచీ కమీషన్, వాటాలపై డిస్కౌంటులకు సంబంధించిన అంచనా.

4. డైరెక్టర్ల, ఆడిటర్ల, మేనేజరు, సెక్రటరీల పేర్లు, చిరునామాలు, వృత్తులు, కంపెనీ నమోదుఅయిన దగ్గర్నుంచీ ఏమైనా మార్పులుంటే, ఆ మార్పులు.

5 ఏదైనా కాంట్రాక్టుకు సవరణలు చేయాల్సి ఉంటే వాటి వివరాలు

6. ఏదైనా చందా పూచీ కాంట్రాక్టును నెరవేర్చకపోతే, ఎంత మేరకు నెరవేర్చలేదు.

7. ఏ డైరెక్టరు నుంచిగానీ, మేనేజరు నుంచిగానీ పిలుపు సొమ్ము బకాయి ఉంటే, ఆ వివరాలు

8. డైరెక్టరుకుగానీ, మేనేజరుకుగానీ వాటాల మీద, డిబెంచర్ల మీద చెల్లించాల్సిన కమీషన్ లేదా బ్రోకరేజి వివరాలు.

శాసనాత్మక నివేదికపై కనీసం ఇద్దరు డైరెక్టర్లు సంతకాలు చేయాలి. అందులో ఒకరు మేనేజింగ్ డైరెక్టరై ఉండాలి. (ఒకవేళ ఉంటే) వాటాల పరంగా చెల్లింపులు, వసూళ్లకు సంబంధించి ఖచ్చితంగా ఉన్నాయని ఆడిటర్ ధ్రువీకరించాలి.

సభ్యులకు నోటీసు పంపించిన కాలంలోనే శాసనాత్మక నివేదిక ప్రతిని రిజిస్ట్రార్‌కు దాఖలు చేయాలి.

## వార్షిక సాధారణ సమావేశం

ప్రతి కంపెనీ వార్షిక సాధారణ సమావేశాన్ని జరపాలి. ఆ విషయాన్నినోటీసులో స్పష్టంగా పేర్కొనాలి. ప్రతి సంవత్సరం జరిగే ఈ సమావేశానికి రెండు సమావేశాలమధ్య 15 నెలలకు మించి కాల వ్యవధి ఉండరాదు. మొదటి వార్షిక సాధరణ సమావేశాన్ని కంపెనీ నమోదైన 18 మాసాలలోపుగా ఏర్పాటు చేయాలి. కంపెనీ ఆర్థిక సంవత్సరం ముగిసిన 6 మాసాలలోగా సాధారణ వార్షిక సమావేశం జరగాలి. ఈ సమావేశాన్ని జరుపుకోవడానికి రిజిస్ట్రార్ 3 మాసాల మేరకు కాల వ్యవధిని ప్రత్యేక కారణాల దృష్ట్యా పొడిగించవచ్చు. మొదటి సాధారణ వార్షిక సమావేశానికి మాత్రం కాలాన్ని పొడిగించడం జరగదు.

సాధారణంగా వార్షిక సమావేశాన్ని ప్రభుత్వపు సెలవు దినాల్లో పెట్టరాదు. దానిని కంపెనీ రిజిష్టర్డు ఆఫీసులోగానీ, ఆ ఆఫీసుగల అదే నగరంలో,పట్టణంలో గ్రామంలో మరోచోటగానీ, వ్యాపారవేళల్లో పెట్టాలి.

సాధారణ వార్షిక సమావేశాన్ని జరపకపోయినట్లయితే డైరెక్టరు రు. 5,000/- మేరకుగానీ, తప్పిదం జరిగిన రోజుకు రు. 50/- చొప్పున అపరాధ రుసుం చెల్లించుకోవాలి.

సాధారణ వార్షిక సమావేశం జరగకపోతే, కంపెనీ సభ్యుల్లో ఎవరైనా కేంద్రప్రభుత్వానికి దరఖాస్తు పెడితే ఆ సమావేశాన్ని ఏర్పాటు చేయవలసినదిగా కేంద్రప్రభుతం ఆదేశమిస్తుంది. ఆ సమావేశానికి ఒక్కరు హాజరైనాచాలు ఆ సమావేశాల నిర్వహణకు ఇతరత్రా ఆదేశాలను కూడాఇవ్వవచ్చు.

సాధారణ వార్షిక సమావేశంలో కింద పేర్కొన్న వ్యవహారాన్ని నడుపుతారు.

1. వార్షిక ఖాతాలపరిశీలన
2. డివిడెండ్ల ప్రకటన
3. డైరెక్టర్ల ఎన్నిక
4. ఆడిటర్ల నియామకం, వారి పారితోషికాన్ని నిర్ణయించడం.

ఇతరత్రా వ్యవహారమేమైనా సమావేశంలో వస్తే అవి ప్రత్యేకమైనవి. ఆ ప్రత్యేక వ్యవహారాలను గురించి సమావేశపు నోటీసులో స్పష్టంగా సభ్యులకు తెలియబరచాలి.

BRAOU

## అసాధారణ సమావేశాలు

సాధారణ వార్షిక సమావేశం కాని సభ్యుల ఏ సమావేశమైనా అసాధారణ సమావేశం. అట్లాంటి సమావేశాల్ని ఏర్పాటు చేయడానికి నియమావళి అవకాశాన్ని కల్పిస్తుంది. ఎప్పుడు అవసరమనుకుంటే అప్పుడు డైరెక్టర్లు ఆ సమావేశాన్ని పిలుస్తారు.

1/10 చెల్లించిన వాటా మూలధనం కలిగి వోటు హక్కు గల సభ్యుల లేదా 1/10 వోటింగ్ శక్తిగల సభ్యులు (వాటామూలధనం లేనప్పుడు) సాధారణ సమావేశాన్ని ఏర్పాటు చేయమని అభ్యర్థన చేయవచ్చు. అట్లాంటి అభ్యర్థన వచ్చిన 40 రోజులలోగా డైరెక్టర్లు అసాధారణ సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. అట్లాంటి సమావేశాల్ని ఏర్పాటు చేయడంలో డైరక్టర్లు 21 రోజుల్లో విఫలమైతే అభ్యర్థనదారులే అభ్యర్థన ఇచ్చిన 3 మాసాల లోపల సమావేశాన్ని ఏర్పాటు చేయవచ్చు. అట్లాంటి సమావేశాన్ని ఏర్పాటు చేయడంలో అభ్యర్థనదారులు పెట్టిన సముచితమైన ఖర్చుల్ని కంపెనీ నుంచి పొందవచ్చు. ఆ ఖర్చు సొమ్మును అందుకు బాధ్యులైన డైరెక్టర్లకు చెల్లించే పారితోషికంనుంచి కంపెనీ రాబట్టుకుంటుంది.

ఏదైనా కారణం చేత సమావేశాన్ని ఏర్పాటు చేయడం (సాధారణ వార్షిక సమావేశం కాకుండా) సాధ్యంకాకపోతే, కంపెనీ లా బోర్డు తనంతట తానుగానీ, ఎవరైనా డైరెక్టరు, సభ్యుడు దరఖాస్తు పెట్టడం వల్లగానీ, సమావేశం జరపడానికి ఆదేశాలు జారీ చేయవచ్చు. ఎవరైనా ఒక సభ్యుడుగానీ, ప్రాక్సీగానీ వచ్చినా కోరమ్ పూర్తవుతుందని కూడా ఆదేశాలు జారీ చేయవచ్చు. అసాధరాణ సమావేశంలో జరిగే వ్యవహారాలు ప్రత్యేకమైనవి. అసాధారణ సమావేశాలలో మామూలు వ్యవహారాల్ని చర్చించరు.

## తరగతి సమావేశాలు

ఒక తరగతికి చెందిన వాటాదార్ల సమావేశాల్ని వారి ఆసక్తులు ప్రభావితమయ్యేటప్పుడు ఏర్పాటు చేయవచ్చు. సభ్యులతో కంపెనీ రాజీగానీ, ఏర్పాటుగానీ చేసుకొనే సందర్భం వచ్చినపుడు అట్లాంటి సమావేశం ఏర్పాటుకు కోర్టు ఆదేశమివ్వవచ్చు.

---

## అవగాహన ప్రశ్నలు -1

---

1. ఒకవేళ విడుదల పొందని దివాలాదారు డైరెక్టరుగా వ్యవహరిస్తే అతనికి విధించే శిక్ష ( )

   a) 2 సంవత్సరాల కారాగారం b) రూ. 5000/-వరకు జరిమానా

   c) రెండుకలిపి d) పైవాటిలో ఏ ఒక్కటైనా

2. కంపెనీ నిర్వహణాధికారాలు కలిగిఉండే వ్యక్తులు ( )

   a) వాటాదారులు

   b) బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు

   c) ఉద్యోగులు

3. డైరెక్టర్ల న్యాయాత్మక స్థితి ( )

   a) ట్రస్టీస్, ఏజెంట్లుగా

   b) మేనేజింగ్ పార్ట్నర్‌గా

   c) ఉద్యోగులుగా

   d) పై పాత్రలన్నీను

BRAOU

4. పబ్లిక్ కంపెనీ, ప్రయివేటు కంపెనీలలో కనీసం . . . డైరెక్టర్లు ఉంటారు ( )

a) 3 - 2

b) 2 - 3

c) 2 - 7

5. డైరెక్టర్లు బోర్డు కలువవలిసిన కనీసవ్యవధి. ( )

a) సంవత్సరంలో ఒకసారి

b) 6 మాసాలకొకసారి

c) 3 మాసాలకొకసారి

6. శాసనాత్మక సమావేశాన్ని తప్పనిసరిగా ఏర్పాటు చేయవలిసిన అవసరం ఎవరికుంటుంది. ( )

a) ప్రతికంపెనీకి జీవితకాలంలో ఒకసారి

b) వాటామూలధనమున్న పబ్లిక్ కంపెనీలు మాత్రమే వ్యాపార ప్రారంభ ధ్రువపత్రం పొందిన ( ఒక నెలకు తక్కువ కాకుండా, 6 నెలలకు ఎక్కువ కాకుండా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. )

c) వాటామూలధనమున్న ప్రయివేటు కంపెనీలు మాత్రమే

7. రెండు వార్షిక సాధారణ సమావేశాల మధ్య కంటే ఎక్కువ వ్యవధి (గ్యాప్) ఉండరాదు. ( )

a) 15 నెలలు

b) 18 నెలలు

c) 21 నెలలు

8. అసాధారణ సమావేశమంటే ( )

a) వ్యాపార ప్రారంభధ్రువపత్రాన్నిపొందిన 6 నెలలోపు ఏర్పాటు చేసేది.

b) నమోదు తర్వాత 18 నెలలలోపు ఏర్పాటు చేసేది.

c) శాసనాత్మక వార్షిక సాధారణ సమావేశాలకు అదనంగా ఏర్పాటు చేసే మరేసమావేశమైనా సరే.

## 25.8 సారాంశం

కంపెనీ తన వ్యాపార వ్యవహారాలను డైరెక్టర్లు అని పిలువబడే వ్యక్తుల ద్వారా కొనసాగిస్తుంది. వారందరిని సమిష్టిగా డైరెక్టర్ల బోర్డు అంటారు. పబ్లిక్ కంపెనీ అయితే 3, ప్రయివేటు కంపెనీ అయితే 2, కు తక్కువ కాకుండా డైరెక్టర్లను కలిగి ఉండాలి.

**డైరెక్టర్ల నియామకం :**

**మొదటి డైరెక్టరు :** కంపెనీ మొదటి డైరెక్టర్లను నియమావళిలో పొందుపరుస్తారు. ఒకవేళ ఏమి వ్రాయనట్లయితే, సంస్థాపన పత్రంలో సంతకం చేసిన వారిని డైరెక్టర్లుగా కొనసాగటానికి నియమావళి అనుమతిస్తుంది.

B R A O U

**తరువాతి డైరెక్టర్లు :** సాధారణ సమావేశంలో వోటింగు పద్ధతిద్వారా డైరెక్టర్లనుఎన్నుకుంటారు. విరమించే డైరెక్టర్లు కూడా తిరిగి నియమకానికి అర్హులు.

**బోర్డు మీటింగ్ నియామకం :** తాత్కాలిక డైరెక్టర్లను అదనపు డైరెక్టర్లను డైరెక్టర్ల బోర్డు సమావేశంలో నియమిస్తారు. వారు వార్షిక సమావేశం ఏర్పాటు అయ్యేంతవరకు పదవిలో కొనసాగుతారు.

**గవర్నమెంట్‌చే నియామకి :** ఒక్కొక్కసారి లిఖిత పూర్వకమైన ఉత్తర్వుద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం డైరెక్టర్లను నియమించవచ్చు. వీరిపదవీ కాలం 3 సంవత్సరాలు వీరికి అర్హతవాటల అవసరంలేదు.

**ఇతరపార్టీలద్వారా నియామకం :** నియమావళి అనుమతిస్తే 1/3 వంతు డైరెక్టర్లు డిబెంచరుదారులు, రుణదాతల వల్ల నియామకం కావచ్చు.

**డైరెక్టర్లకు వాటాల అర్హత :** ఎవరైనా డైరెక్టరు కావాలనుకునే వ్యక్తి లిఖితపూర్వకమైన సమ్మతి తాను డైరెక్టరుగా నియమించబడిన 2 నెలలలోపు అర్హత వాటాలను తీసుకుంటానని ఇవ్వాలి.

**డైరెక్టర్ల పదవి పై ఆంక్షలు :** ఒక వ్యక్తి 20 కంపెనీలకంటే ఎక్కువ కంపెనీలకు డైరెక్టరు పదవిని స్వీకరించరాదు.

**డైరెక్టర్ల తీసివేత :** I. వాటాదారులు సాధారణ సమావేశంలో ఒక సాధారణ తీర్మానం ద్వారా ఎవరైనా డైరెక్టరును పదవి నుంచి తీసివేయవచ్చు. ఆ తర్వాత అతనికి తీసివేస్తున్నట్లు నోటీసు పంపవచ్చు.

II. హైకోర్టు ఇచ్చిన ప్రతికూల నిర్ణయం ఆధారంగా కేంద్ర ప్రభుత్వం డైరెక్టర్లను తీసివేయవచ్చు.

III. **వ్యాపార విధి, దుర్నిర్వహణ :** ఆధారంతో ఏ సభ్యుడైనా డైరెక్టర్ల తీసివేతకై కోర్టుకు దరఖాస్తు చేసుకోవచ్చు.

**పదవిని ఖాళీ చేయటం :** సెక్షన్ 283 వివరించిన ఏ పరిస్థితిలోనైనా ఆపీసుఖాళీ కావచ్చు.

**డైరెక్టర్ల అనర్హతలు :** సెక్షన్ 274 ప్రకారం వివరించే ఏ అనర్హతలు ఉన్నా డైరెక్టరుగా నియమించడానికి వీలు లేదు. డైరెక్టర్లు కంపెనీకి ట్రస్టీలు, ఏజెంట్లు, మేనేజింగ్ భాగస్థులు గాను, ఉద్యోగులు గాను అవసరాలను బట్టి సంస్థ బాగోగులకోసం పాటుపడాలి.

**డైరెక్టర్ల అధికారాలు :** కంపెనీల చట్టం వల్ల నియమావళి వల్ల సాధారణ సమావేశంలోని తీర్మానాల ద్వారా డైరెక్టర్లకు బోర్డు అధికారాలు సంక్రమిస్తాయి. బోర్డు తన అధికారాలను వాటాలపై పిలుపులు చేయడానికి రుణపత్రాలజారీకై, బయటినుంచి అప్పులు చేయడంకోసం కంపెనీకి బయట ఎక్కడైనా పెట్టుబడి పెట్టడానికి వినియోగిస్తారు. ఒకవేళ డైరెక్టర్ల విధి నిర్వహణలో ఏదైనా జాప్యం జరగడం వల్ల కంపెనీకి ఏదైనా నష్టం వాటిల్లినట్లయితే దానికి డైరెక్టర్లే బాధ్యత వహించాలి. ఈ బోర్డు కనీసం 3 మాసాలలో ఒకసారి సమావేశం కావాల్సి ఉంటుంది.

**శాసనాత్మక సమావేశం :** మూలధనం కలిగి ఉండే ప్రతి పబ్లిక్ కంపెనీ వ్యాపార ప్రారంభ ధ్రువపత్రాన్ని పొందిన తర్వాత ఒకనెల తర్వాత కాని 6 నెలల లోపు ఎప్పుడైనా శాసనాత్మక సమావేశాన్ని ఏర్పాటు చేయవచ్చు. సమావేశానికి కనీసం 21 రోజులు ముందుగా, చర్చనీయాంశాల పట్టిక తోపాటు నోటీసును వాటాదారులందరికీ పంపవలసి ఉంటుంది. ఆ తర్వాత డైరెక్టర్లబోర్డు శాసనాత్మక సమావేశం నివేదికను కంపెనీల రిజిస్ట్రార్‌కు సమర్పించవలసి ఉంటుంది.

**వార్షిక సాధారణ సమావేశం :** ప్రతి కంపెనీ ప్రతి సంవత్సరం ఇతర తరహా సమావేశాలకు అదనంగా వార్షిక సాధారణ సమావేశాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. మొదటి వార్షిక సాధారణ సమావేశాన్ని కంపెనీ నమోదు జరిగిన తర్వాత 18 నెలలలోపుగా ఏర్పాటు చేయాలి. ఆ తర్వాత ఒక వార్షిక సాధారణ సమావేశానికి మరో వార్షిక సాధారణ సమావేశానికి 15 నెలలకంటే ఎక్కువ వ్యవధి ఉండకూడదు. దీనికి కూడా సభ్యులకు 21 రోజులు ముందుగా నోటీసు పంపాలి. వార్షిక సాధారణ సమావేశంలో సభ్యులు కంపెనీ అకౌంట్లు, ఆడిటర్ల నియమాకం, ప్రతి ఫలం, డైరెక్టర్ల నియామకం మొదలైన విషయాలను చర్చిస్తారు.

**అసాధారణ సమావేశాలు :** శాసనాత్మక సమావేశం, వార్షిక సాధారణ సమావేశం కాకుండా ఏర్పాటు చేసే ఏ ఇతర సమావేశాన్ని అయినా అసాధారణ సమావేశం అంటారు. ఇందులో చర్చించిన అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది. దీనిని బోర్డు ఆఫ్ డైరెక్టర్లు చెల్లించిన మూలధనంలో 1/10 సభ్యుల అభ్యర్థన మేరకు, 21 రోజుల ముందు నోటీసుతో అలాంటి అభ్యర్థన తరవాత 45 రోజులలోగా ఏర్పాటు చేస్తారు.

**తరగతి సమావేశాలు :** ఎప్పుడైతే ఆధిక్యపు, ఈక్విటీ వాటాదారుల హక్కులకు ఏదైనా భంగం వాటిల్లే పరిస్థితిలో దీనిని ఏర్పాటు చేస్తారు.

BRAOU

## 25.9 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

| | | | |
|---|---|---|---|
| 1.D. | 2.B | 3.D. | 4 A |
| 5.C | 6.B | 7.A | 8.C. |

## 25.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**A. ఈ క్రిందివాటికి 15 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.**

1. శాసనాత్మక నివేదికలో పొందు పరిచే అంశాలేమిటి?
2. డైరెక్టర్ల అర్హత వాటాలు అంటే ఏమిటి? దానికి సంబంధించిన షరతులను ఎవరికి మినహాయిస్తారు.
3. తాత్కాలిక ఖాళీలను భర్తీ చేయడానికి డైరెక్టర్లను ఎట్లా నియమిస్తారు?

**B. ఈక్రిందివాటికి 30 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.**

4. డైరెక్టర్ల న్యాయాత్మక పరిస్థితిని వివరించండి?
5. డైరెక్టర్ల నియామకం, తొలగింపు ఎట్లా జరుగుతుంది?
6. శాసనాత్మక సమావేశం అంటే ఏమిటి? దానిని ఎప్పుడు ఏర్పాటు చేస్తారు? దాని ప్రాముఖ్యం వివరించండి?

## 25.11 సిఫారసు చేసిన పుస్తకాలు


1. కంపెనీ న్యాయశాస్త్రం : శ్రీ తాళ్ళూరు నాగేశ్వరరావు అండ్ మాదల కృష్ణారావు తెలుగు అకాడమి, హైదరాబాద్
2. Principles of Company Law : S.C. Shukla & Gulshan, S. Chand & Co, New Delhi, Chapters XV, XVIII & XIX.
3. Lectures on Company Law S.M.Shah N.M. Tripathi Pvt. Ltd., Bombay, Chapters X,XI, XII.


## 25.12 పదకోశం

**అర్హత వాటాలు** : డైరెక్టరుగా నియమించబడడానికి తీసుకోవలసిన వాటాలు

**కోరం** : ఒక సమావేశానికి కావలసిన కనీస సభ్యుల సంఖ్య

**ఎజెండా** : చర్చనీయాంశాల పట్టిక

**ప్రాక్సీ** : ఎవరైనా సభ్యుడు సమావేశానికి హాజరు కాలేని పరిస్థితిలో తనకు బదులుగా పంపేవ్యక్తి.

**ప్రత్యేక తీర్మానం** : ఏదైనా తీర్మానం నాలుగింట మూడు వంతుల మెజారిటీతో ఆమోదిస్తే దానిని ప్రత్యేక తీర్మానం అంటారు.

**సాధారణ తీర్మానం** : ఏదైనా 51% సభ్యుల మెజారిటీతో ఆమోదించినది.



BRAOU

# భాగం – 26 : కంపెనీ పరిసమాప్తి స్వరూపాలు పద్ధతులు

## విషయక్రమం


26.0 ఉద్దేశాలు

26.1 పరిచయం

26.2 పరిసమాప్తి పద్ధతులు

26.2.1 కోర్టుద్వారా పరిసమాప్తి

26.2.2 స్వచ్ఛంద పరిసమాప్తి

26.2.3 కోర్టుపర్యవేక్షణలో పరిసమాప్తి

26.3 అఫీషియల్ లిక్విడేటర్ – అధికారాలు – విధులు

26.4 సారాంశం

26.5 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు.

26.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు

26.7 సిఫారసు చేసిన పుస్తకాలు

26.8 పదకోశం


## 26.0 ఉద్దేశాలు

ఈభాగం ముఖ్యోద్దేశమేమిటంటే మీకు కంపెనీ పరిసమాప్తి అంటే అర్థం, పరిసమాప్తి చేసే వివిధ పద్ధతులను, ఆఫీషియల్ లిక్విడేటరు అధికారాలను, విధులను తెలియజేయడం.

ఈ భాగంచదివిన తర్వాత మీరు :

- కంపెనీ పరిసమాప్తి యొక్క అర్థాన్ని వివరించగలుగుతారు.
- కంపెనీని పరిసమాప్తి చేసే పద్ధతులను విశదీకరించ గలుగుతారు.
- కంపెనీ పరిసమాప్తి కోసం ఎవరెవరు అప్పీలు చేసుకోవచ్చునో తెలుసు కొంటారు.

## 26.1 పరిచయం

కంపెనీ వ్యవహారాన్ని న్యాయబద్ధంగా ముగింపు దశకు తీసుకు రావడాన్ని పరిసమాప్తి అంటారు. కంపెనీకి నికర ఆస్తులేమైనా ఉంటే, వారసుల వలె వాటిని సభ్యులకు పంపిణీ చేయడం జరుగుతుంది. కంపెనీ చట్టాం నిర్ణయించిన ప్రాధాన్యతల ప్రకారం అప్పుల్ని తీర్చడం, ఆస్తుల్ని సమీకరించడం, పంపిణీ చేయడం మొదలైన వ్యవహారాల్ని జరిపించడానికి 'లిక్విడేటర్' ను నియమించగానే కంపెనీ ముగింపుకు వచ్చిందని చెప్పవచ్చు.

కంపెనీ దివాలా తీసినప్పుడే పరిసమాప్తి చెందాలని లేదు. పరిసమాప్తి కొంతమేరకు దివాలాను పోలిఉన్నప్పటికీ, దివాలాకూ దానికి తేడా లేకపోలేదు. దివాలా విషయంలో, తీర్పు ఇచ్చిన మరుక్షణంలోనే కంపెనీ ఆస్తుల్ని ఆఫీషియల్ రిసీవర్ ఆధ్వర్యంలో ఉంచడం జరుగుతుంది. కంపెనీ పరిసమాప్తిలో కంపెనీ ఆస్తులకు లిక్విడేటరు యజమాని కాదు. కంపెనీ తరపున వ్యవహరించే సేవకునిలాగే పరిగణించబడతాడు. లిక్విడేటర్ కంపెనీని తన

స్వాధీనంలోకి తీసుకుంటాడు. ఆస్తుల్ని సమీకరిస్తాడు. అప్పుల్ని చెల్లిస్తాడు. ఏదైనా మిగిలితే సభ్యులకు వారివారి హక్కుల ప్రకారం పంపిణీ చేస్తాడు. పరిసమాప్తి చెందిన తరువాత కోర్టు ఉత్తర్వుద్వారా రద్దు అయినప్పుడే కంపెనీ ముగింపుకు వస్తుంది.

కంపెనీ పరిసమాప్తి ఉద్దేశం – ఆస్తుల్ని వసూలు చేసి, అప్పుల్ని సత్వరమే న్యాయశాస్త్రాంశాల ప్రకారం తీర్చడం. ఒకే తరగతి వ్యక్తులు పరిస్థితుల్ని ఆర్థిక ప్రయోజనాలకు అనుకూలంగా మలచుకోరాదు. అట్లా జరిగితే దరఖాస్తును స్వీకరించడానికి కోర్టు విముఖత చూపవచ్చు. లేదా పరిసమాప్తి వ్యవహారాల్ని ప్రాసెస్ చేయవలసిందిగా దరఖాస్తుదారును ఆదేశిస్తూ కంపెనీకి నోటీసు ఇవ్వవచ్చు. అట్లాంటి విచక్షణాధికారం కోర్టుకు ఉంది.

## 26.2 పరిసమాప్తి పద్ధతులు

పరిసమాప్తిలో ముఖ్యంగా మూడు పద్ధతులున్నాయి.

26.2.1 నిర్బంధ పరిసమాప్తి లేదా కోర్టుద్వారా పరిసమాప్తి.

26.2.2 స్వచ్ఛంద పరిసమాప్తి

26.2.3 కోర్టు పర్యవేక్షణలో పరిసమాప్తి

స్వచ్ఛంద పరిసమాప్తిని రెండు రకాలుగా విభజించవచ్చు.

1. సభ్యుల స్వచ్ఛంద పరిసమాప్తి

2. రుణదాతల స్వచ్ఛంద పరిసమాప్తి

కోర్టుద్వారా పరిసమాప్తి అనేది నేరస్తునికి మరణ శిక్షలాంటిది. స్వచ్ఛంద పరిసమాప్తి అనేది వ్యక్తి సహజమైన మరణం లాంటిది. కంపెనీ స్వచ్ఛందగా దివాలా తీస్తే కంపెనీల రిజిస్ట్రార్ రిజిస్టర్‌నుంచి ఆ కంపెనీ పేరును తొలగించడం జరుగుతుంది. తరువాత కోర్టు ఉత్తర్వుద్వారా ఆ పేరును మళ్ళీ వ్రాయడం జరుగుతుంది. తర్వాత పరిసమాప్తి చేయమని కోర్టు మళ్ళీ ఉత్తర్వు జారీ చేయవచ్చు. అట్లాంటప్పుడు అది స్వచ్ఛంద పరిసమాప్తి కాదు. కోర్టుద్వారా దివాలా అవుతుంది. ఒక కంపెనీకి అవిచ్ఛిన్నంగా నష్టాలు వస్తూ ఉంటే దాని సభ్యులు స్వచ్ఛందంగా ఆ కంపెనీని పరిసమాప్తి చేయడానికి ఒప్పుకోవచ్చు. దాని ఆస్తుల్ని అమ్మడానికి ఏకగ్రీవంగా తీర్మానం చేయవచ్చు. అయితే మెజారిటీ ఓట్లు గల సభ్యులు తమ మనస్సును మార్చుకొని కంపెనీని పునరుజ్జీవింప చేయవచ్చు.

B R A O U

### 26.2.1 కోర్టుద్వారా పరిసమాప్తి

కింద పేర్కొన్న పరిస్థితుల్లో ఒక కంపెనీని కోర్టు పరిసమాప్తి చెందించవచ్చు.

ఎ) ఆ మేరకు కంపెనీ ప్రత్యేక తీర్మానం చేసి ఉంటే,

బి) శాసనాత్మక సమావేశాన్ని సకాలంలో పెట్టకపోతే లేదా శాసనాత్మక నివేదికను రిజిస్ట్రారుకు దాఖలు చేయకపోతే (పబ్లిక్ కంపెనీలకుమాత్రమే ఇది వర్తిస్తుంది).

సి) నమోదు తర్వాత ఒక సంవత్సరంలో కంపెనీ వ్యాపారాన్ని ప్రారంభించకపోతే లేదా ఒక సంవత్సరంపాటు వ్యాపారాన్ని నిలిపి ఉంచిత.

డి) మొత్తం కనిష్ఠ సంఖ్య కంటె సభ్యుల సంఖ్యతగ్గిపోతే (పబ్లిక్ కంపెనీలకు 7గురు, ప్రయివేటు కంపెనీలకు ఇద్దరు).

ఇ) తన అప్పుల్ని చెల్లించే పరిస్థితిలో కంపెనీ లేకపోతే

ఎఫ్) కంపెనీని మూసి వేయడం న్యాయమూ, ధర్మబద్ధమూ అని కోర్టుభావిస్తే.

కోర్టుద్వారా కంపెనీని పరిసమాప్తి చెందించాలనే తీర్మానాన్నిచాలా అరుదుగా కంపెనీ చేస్తుంది. క్లాజు (బి) సాంకేతిక లోపం, దీనికింద పిటీషన్ పెట్టే హక్కు వాటాదారులకు గానీ, రిజిష్ట్రారుగానీ ఉంటుంది. సాధారణంగా శాసనాత్మక సమావేశాన్ని నిర్వహించాల్సిందిగా కోర్టు ఆదేశాన్ని జారీ చేస్తుంది. ఈక్లాజు కింద దరఖాస్తును శాసనాత్మక సమావేశం జరిగి ఉండాల్సిన తేదీ తర్వాత 14 రోజుల లోపల పెట్టుకోవాలి.

క్లాజు (సి) కింద కంపనీ పరిసమాప్తి చేయడానికి ఉత్తర్వును జారీ చేసే ముందు కంపెనీ ఉద్దేశాన్ని కోర్టు పరిశీలిస్తుంది. కంపెనీకి తన వ్యాపారాన్ని కొనసాగించే ఉద్దేశం లేదని కోర్టు గ్రహించినప్పుడే అట్లాంటి ఉత్తర్వును జారీ చేస్తుంది. కంపెనీని ఒక సంవత్సరంపాటు మూసి వేయడానికిగల పరిస్థితుల్ని సంతృప్తికరంగా వివరిస్తే కోర్టు వాటిని విశ్వశిస్తే పరిసమాప్తి ఉత్తర్వును జారీ చేయదు.

క్లాజు (ఇ) కింద కంపెనీ పరిసమాప్తికి కోర్టు ఉత్తర్వు జారీ చేస్తుంది. అయితే కంపెనీతో సంబంధాలు పెంచుకొనే ఉద్దేశంతో ఎవరైనా సభ్యుడు తన సభ్యత్వాన్ని విరమించుకొంటే కోర్టు తన ప్రొసీడింగులను వాయిదా వేస్తుంది. కంపెనీ తన పరిస్థితిని మెరుగుపరుచుకొనేందుకు కొంత కాల వ్యవధిని కోర్టు అనుమతిస్తుంది.

క్లాజు (డి) కింద, కింద పేర్కొన్న సందర్భాలలో కంపెనీ తన అప్పులను చెల్లించలేదని భావించడమవుతుంది.

1. రూ. 500/- మించి కంపెనీ ఎవరికైనా సొమ్ము బాకీ ఉంటే ఆ మొత్తం మేరకు బాకీదారు నోటీసు ఇస్తె ఆమొత్తాన్ని చెల్లించడానికి గానీ, రుణదాత సంతృప్తి మేరకు పరిష్కారం మూడు వారాల లోపల చేసుకోలేకపోతే గానీ, లేదా

2. డిక్రీని సంతృప్తి కరంగా అమలు పరచకపోతేగానీ,లేదా

3. కంపెనీ సంభావిత రుణ బాధ్యతలను పరిగణనలోకి తీసుకొని కంపెనీ తన అప్పులను తీర్చలేని స్థితిలో ఉన్నట్లు నిరూపితమైతేగానీ.

కంపెనీ వ్యాపారపరంగా దివాలా తీసిఉండాలి. అంతేగాని నైతిక పరంగాకాదు. కంపెనీ దివాలా తీయవచ్చు. కాని దానికి ఆస్తులు పుష్కలంగా ఉండవచ్చు. దానికి ఆస్తుల రూపంలో పెట్టుబడులు ఉండవచ్చు. కాని ఆ పెట్టుబడులను త్వరితంగా ధనరూపంలో మార్చుకోలేకపోవచ్చు. అట్లాంటి పరిస్థితులలో వర్తమాన రుణబాధ్యతలను తీర్చడానికి కంపెనీ వద్ద ద్రవ్యాస్తులు లేకపోతే ఆ కంపెనీ వ్యాపారపరంగా దివాలా తీసినట్లు భావించడం జరుగుతుంది. కంపెని రుణదాతలు కంపెనీ పరిసమాప్తికి పెట్టుకున్న దరఖాస్తును ఆ రుణదాతలు చేసిన క్లెయిమ్‌ను కంపెనీ తిరస్కరిస్తే కోర్టు ఆ దరఖాస్తును స్వీకరించదు. అంతేకాకుండా, కింద పేర్కొన్న సందర్భాల్లోకూడా కంపెనీ పరిసమాప్తి కోర్టు ఉత్తర్వును జారీ చేయదు.

ఎ) కంపెనీ (తప్పుగానైనా సరే) సొమ్ము చెల్లించడానికి తిరస్కరించడం న్యాయమని భావిస్తే.

బి) అప్పుకానటువంటి ఆగంతుక వ్యయంపైసొమ్ము చెల్లించాల్సివస్తే.

కింద పేర్కొన్న సందర్భాలలో కంపెనీ తన అప్పులను చెల్లించలేని స్థితిలో ఉన్నట్లు భావించడంమవుతుంది.

1. చెల్లించాల్సిన ఋణబాధ్యత వివాదంలో ఉన్నప్పుడు, ఆ వివాదం కేవలం ఒక మిష అయినప్పుడు.

2. ఒక అవిభక్త కుటుంబానికి చెల్లించాల్సిన మొత్తం ఎంతో తెలియనప్పుడు, అది అవిభక్త కుటుంబపు మేనేజరు, కంపెనీ ఒకటై దురుద్దేశంతో చేసిన కుట్ర ఫలితమైనప్పుడు.

3. కంపెనీ ఆస్తి, అప్పులపట్టీలో ఆస్తుల కంటె అప్పుల మొత్తం ఎక్కువగా ఉన్నట్లు చూపడంజరిగితే న్యాయశాస్త్ర ప్రకారం ఆ విషయాన్ని గురించి డైరెక్టర్లు ఏమాత్రం పట్టించుకోక పోతే, కంపెనీ ఆర్థికంగా దెబ్బతిన్నట్లు భావించడమవుతుంది.

4. ఎన్నిసార్లు జ్ఞాపికలు పంపినప్పటికి కంపెనీ ఆస్తి, అప్పుల పట్టీలను దాఖలు చేయమని కోర్టువారడిగినా దాఖలుచేయకపోతే ఆ కంపెనీ ఆస్తి అప్పుల పట్టీలు కంపెనీ ఆర్థిక దుస్థితిని ప్రతిబింబిస్తూన్నాయని చెప్పవచ్చు.

## న్యాయము – ధర్మం

ఒక కంపెనీని న్యాయం ధర్మం అనే అంశాలపై పరిసమాప్తి చేయాలని కోర్టు ఉత్తర్వు విచక్షణా ధికారానికి సంబంధించినటువంటి కింద పేర్కొన్న సందర్భాలలో కంపెనీ పరిసమాప్తికి కోర్టు ఉత్తర్వులను జారీ చేసింది.

ఎ) కంపెనీ ముఖ్యోద్దేశాలు, అనుబంధ ధ్యేయాలు విఫలమైనప్పుడు,

బి) కంపెనీ నిర్వహణలో ప్రతిష్టంభన ఏర్పడినప్పుడు.

సి) కంపెనీ మోసాలకు పాల్పడే దురుద్దేశంతో ఏర్పడినప్పుడు

డి) కంపెనీకి వాస్తవంగా ఎట్లాంటి వ్యాపారము, ఆస్తులు లేనప్పుడు.

ఇ) డైరెక్టర్లు కంపెనీ నిర్వహణను దుర్వినియోగం చేస్తున్నప్పుడు.

ఎఫ్) ఒక డైరెక్టరుకు ఓటింగు కంట్రోల్ ఉండి, సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి, ఖాతాలను చెప్పడానికి డివిడెండ్లను చెల్లించడానికి నిరాకరిస్తే.

కంపెనీ పరిసమాప్తికి ఎవరు దరఖాస్తు పెట్టవచ్చు.

కింద పేర్కొన్న పార్టీలలో కంపెనీ పరిసమాప్తికి ఎవరైనా కోర్టుకు దరఖాస్తు సమర్పించవచ్చు.

1. ఆ కంపెనీ, 2. కంపెనీ ఋణదాతలు, 3. కంట్రిబ్యూటరీలు 4. పైన పేర్కొన్న అందరూ గానీ లేదా ముగ్గురు పార్టీలు గానీ, సమిష్టిగా గానీ, విడివిడిగా గానీ, 5. రిజిస్ట్రారు 6. కేంద్ర ప్రభుత్వం చేత అధికారం పొందిన ఏ వ్యక్తియైనా

**1. కంపెనీ పెట్టేదరఖాస్తు :** కోర్టు ద్వారా కంపెనీ పరిసమాప్తికి ప్రత్యేక తీర్మానాన్ని కంపెనీ చేయవచ్చు. డైరెక్టర్లు తమంతట తామే స్వతంత్రించి దరఖాస్తు పెట్టవచ్చు. ఐతే ప్రత్యేక తీర్మానం ద్వారా అట్లాంటి అధికారాన్ని డైరెక్టర్లకు సభ్యులే ఇవ్వాలని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**2. ఋణదాతల దరఖాస్తు :** ఋణదాతల జాబితాలో ఎ) సెక్యూరిటిగల ఋణదాతలు బి) డిబెంచరుదారులు సి) డిబెంచరుదారులకు ట్రస్టీలు డి) ప్రకటించిన డివిడెండ్లకుగాను కంపెనీ నుంచి రావలసిన మొత్తానికిగాను సభ్యులు, ఋణదాతలు దరఖాస్తు పెట్టాలంటే ముందుగా కోర్టు నుంచి అనుమతి పొందాలి. కంపెనీని పరిసమాప్తి చేయడానికి ప్రాథమికంగా కేసు ఉన్నదనీ ఖర్చులకయ్యే మొత్తాన్ని కోర్టుదగ్గర డిపాజిట్ చేయడమైందనీ తెలియవచ్చిన మీదట అట్లాంటి అనుమతిని కోర్టు మంజూరు చేస్తుంది.

**3. కంట్రిబ్యూటరీల దరఖాస్తు :** కంట్రిబ్యూటరీ అంటే కంపెనీ పరిసమాప్తి చెందిన సందర్భంలో కంపెనీ ఆస్తులకుచందా ఇవ్వాల్సిన వ్యక్తి. ఈ జాబితాలో పూర్తిగా చెల్లించిన వాటాదారుకూడా చేరుతాడు. కోర్టుకు దరఖాస్తు పెట్టేనాటికి తాను కంపెనీ సభ్యుడనని కోర్టుకు కంట్రిబ్యూటరీ నివేదించాలి. దరఖాస్తు పెట్టేనాటికి 18 మాసాల కాలవ్యవధిలో 6 మాసాల పాటు ఆ కాంట్రిబ్యూటరీ సభ్యుడై ఉంటే తప్ప ఆ దరఖాస్తును పెట్టడానికి వీల్లేదు. ఇందుకు కింద పేర్కొన్న మినహాయింపులున్నాయి.

1. అతను అసలు కేటాయింపుదారై ఉండాలి.

2. అంతకుముందు వాటాదారు మరణంతో ఆ వాటాలు అతనికి సంక్రమించి ఉండాలి.

3. చట్టబద్దమైన కనీసపు సంఖ్యకు సభ్యుల సంఖ్య తక్కువై ఉండాలి.

4. **రిజిస్ట్రార్ దరఖాస్తు:** కిందపేర్కొన్న కారణాలపై కంపెనీ లా బోర్డు వారి మంజూరును పొంది రిజిస్ట్రార్ కోర్టుకు దరఖాస్తు పెట్టవచ్చు.

   1. శాసనాత్మక నివేదికను దాఖలుచేయడంలో శాసనాత్మక సమావేశాన్ని ఏర్పాటు చేయడంలో కంపెనీ విఫలమైతే.

   2. కంపెనీ నమోదైన తేదీనుంచి ఒక సంవత్సరంలోగా వ్యాపారాన్ని ప్రారంభించకపోయినా లేదా ఒక సంవత్సరంపాటు కంపెనీ తన వ్యాపారాన్ని నిలుపుదల చేసినా.

   3. ఆస్తి, అప్పుల పట్టీలో చూపిన అప్పులను కంపెనీ చెల్లించలేకపోతే

   కంపెనీ లా బోర్డు నుంచి మంజూరు వచ్చిన సముచిత కాలంలో (సంవత్సరంలోపల) రిజిస్ట్రారు దరఖాస్తును కోర్టుకు దాఖలు చేయాలి.

5. **కేంద్ర ప్రభుత్వం దరఖాస్తు:** కంపెనీల చట్టం సెక్షన్ 243 ప్రకారం కంపెనీ పరిసమాప్తికి దరఖాస్తు పెట్టే చొరవను కేంద్రప్రభుత్వం తీసుకోదు. తనిఖీదారు నివేదికననుసరించి కంపెనీ మీద పెట్టిన అభియోగాలను తీవ్రమైనవని కేంద్రప్రభుత్వం భావిస్తే కంపెనీ పరిసమాప్తికి ఎవరినైనా (రిజిస్ట్రారుతో సహా) కోర్టుకు దరఖాస్తు పెట్టవలసిందిగా కేంద్రప్రభుత్వం నియమించవచ్చు.

6. **ఏ వ్యక్తి అయినా పెట్టే దరఖాస్తు:** ఒక కంపెనీ స్వచ్ఛందంగా పరిసమాప్తి చెందేటప్పుడు లేదా కోర్టు పర్యవేక్షణ కింద పరిసమాప్తి చెందేటప్పుడు కోర్టుద్వారా నిర్బంధ పరిసమాప్తికి సెక్షను 439లో నిర్దేశించిన ఏ వ్యక్తి అయినాగానీ ఆఫీషియల్ లిక్విడేటరుగానీ కింద పేర్కొన్న కారణాలపై దరఖాస్తు పెట్టవచ్చు.

1. స్వచ్ఛంద పరిసమాప్తిగానీ,కోర్టు పర్యవేక్షణ కింద పరిసమాప్తిగానీ, ఋణదాతల అప్పులకు ప్రాధాన్యమిచ్చి చేయరాదు.

2. అట్లాంటి పరిసమాప్తి కంట్రిబ్యూటరీల ఆసక్తులకు భంగం కలిగిస్తుంది.

3. ఋణదాతల కంట్రిబ్యూటరీల హక్కులను ప్రభావితం చెయ్యకుండా అట్లాంటి పరిసమాప్తిని చేయడానికి వీల్లేదు.

B R A O U

### పరిసమాప్తి ప్రారంభం

దరఖాస్తు పెట్టిన దగ్గర్నుంచి కంపెనీ పరిసమాప్తి ప్రారంభమైందని చెప్పవచ్చు. దరఖాస్తులు ఒకటికి మించి ఎక్కువ ఉంటే, మొదటగా వచ్చిన దరఖాస్తునుంచి అది ప్రారంభమవుతుంది.

### కోర్టు అధికారాలు

పరిధికి లోబడి చట్టం కట్టబెట్టిన అధికారాలనన్నింటినీ కోర్టు వినియోగించవచ్చు. పరిసమాప్తి ఉత్తర్వును జారీ చేయడానికి లేదా జారీ చేయకుండా ఉండటానికి కోర్టుకు విస్తృతాధికారాలున్నాయి. దురుద్దేశంతో ఎవరైనా దరఖాస్తు పెట్టదలుచుకుంటే కోర్టు అడ్డుపడవచ్చు.

కింద పేర్కొన్న సందర్భాలలో పరిసమాప్తి ప్రొసీడింగులనుకోర్టు నిలిపివేయవచ్చు.

1. హైకోర్టుముందుగాని, సుప్రీమ్‌కోర్టుముందుగానీ కంపెనీ మీద ఏదైనా వ్యాజ్యంగానీ, ప్రొసీడింగుగానీ పెండింగ్‌లో ఉన్నప్పుడు.

2 ఇతరత్రా కోర్టు ముందు కంపెనీపై ఏదైనా వ్యాజ్యం పెండింగ్‌లో ఉన్నప్పుడు.

కోర్టు సమ్మతితో పరిసమాప్తి ప్రొసీడింగులను తనకు సబార్డినేట్‌గా ఉన్న జిల్లా కోర్టుకుగానీ, మరేదైనా హైకోర్టుకుగానీ బదిలీ చేయవచ్చు.

**అర్జీని వినడం**

అర్జీని లేదా దరఖాస్తు పెట్టిన ప్రతివ్యక్తి దాని ప్రొసీడింగులను వినవచ్చు. వినదలుచుకున్నవారు అర్జీదారుకుగానీ అతని అడ్వకేట్‌కు గానీ తాము వినదలుచుకున్నామనే నోటీసును ఇవ్వాలి. అర్జీని వినగానే కింద పేర్కొన్న విధంగా కోర్టు ఉత్తర్వును ఇవ్వవచ్చు.

1. ఖర్చులతోగానీ, ఖర్చులు లేకుండాగానీ అర్జీని డిస్‌మిస్ చేయవచ్చు.

2. షరతు పూర్వకంగాగానీ, బేషరతుగాగానీ వినడాన్ని వాయిదా వేయవచ్చు.

3. అవసరమైతే మధ్యకాలిక ఉత్తర్వును జారీ చేయవచ్చు.

4. ఖర్చులతోగానీ, ఖర్చులు లేకుండాగానీ కంపెనీ పరిసమాప్తికి ఉత్తర్వును జారీ చేయవచ్చు.

5. భావ్యమని తోస్తే ఏదైనా ఉత్తర్వును జారీ చేయవచ్చు.

కోర్టు ఇచ్చిన ఏ ఉత్తర్వుకైనా అదే కోర్టుకు అప్పీలు చేసుకోవచ్చు.

**పరిసమాప్తి ఉత్తర్వు ఫలితాలు**

1. అఫిషియల్ లిక్విడేటరుకు కోర్టు వెంటనే వర్తమానం పంపించాలి. అప్పుడతను కంపెనీకి లిక్విడేటర్ అవుతాడు.
2. ఉత్తర్వు వచ్చిన 30 రోజుల లోపల ఉత్తర్వు ధ్రువీకృత ప్రతిని రిజిస్ట్రార్‌కు కంపెనీ రిజిస్ట్రార్ పంపించాలి. రిజిస్ట్రార్ తన రిజిస్టర్‌లో నమోదు చేసి, అట్లాంటి ఉత్తర్వు వచ్చినట్లు అఫిషియల్ గెజిట్‌లో ప్రకటించాలి.
3. కంపెనీ వ్యాపారాన్ని కొనసాగిస్తే తప్ప, పరిసమాప్తి ఉత్తర్వు కంపెనీ అధికారుల్ని, ఉద్యోగుల్ని తన విధులనుంచి విముక్తుల్ని చేస్తుంది.
4. కోర్టు అనుమతితో తప్ప కొత్తగా వ్యాజ్యాన్ని కంపెనీ పై వేయరాదు. పెండింగ్‌లో ఉన్న వ్యాజ్యాన్ని నడిపించరాదు.
5. కంపెనీని పరిసమాప్తి చేస్తూ ఉత్తర్వు జారీ చేసిన కోర్టు కంపెనీ మీదగానీ, కంపెనీ వేసిన దావాల్ని విచారించవచ్చు. పెండింగ్‌లో ఉన్న దావాల్ని బదిలీ చేయవచ్చు.
6. కంపెనీ పరిసమాప్తి అర్జీ దాఖలు చేయడానికి ముందు ఆరుమాసాలలోపల ఏదైనా ఆస్తిని బదిలీ చేసినా, చెల్లింపు చేసినా దానిని మోసంతో కూడుకొన్న అధికృతగా కొట్టివేయవచ్చు.
7. పరిసమాప్తి ఉత్తర్వు రుణదాతలు, కంట్రిబ్యూటర్లందరికి అనుకూలంగా వ్యవహారంలో ఉంటుంది.
8. కోర్టు మరో విధంగా ఉత్తర్వు జారీ చేస్తే తప్ప పరిసమాప్తి ఉత్తర్వు జారీ చేసిన తర్వాత కంపెనీ ఆస్తిని అమ్మడంగానీ, కంపెనీ వాటాల్ని గాని బదిలీ చేస్తే అది చెల్లనిదవుతుంది.
9. కోర్టు అనుమతిలేనిదే కంపెనీ ఆస్తిని జప్తు చేయడంగాని, అమ్మడంగాని చేస్తే అది చెల్లనిదవుతుంది.
10. పరిసమాప్తి ప్రభావమేమిటంటే కంపెనీకి అనుకూలంగా కాలపరిమితి చట్టం కింద కాలాన్ని స్తంభింపజేయడం.

BRAOU

### 26.2.2 స్వచ్ఛంద పరిసమాప్తి

కింద పేర్కొన్న పరిస్థితుల్లో కంపెనీని స్వచ్ఛందంగా పరిసమాప్తి చెందించవచ్చు.

1. కంపెనీ మనుగడకు నిర్ణయించిన కాలవ్యవధి పూర్తి అయిపోయినాగాని, ఫలానా సంఘటన జరిగాక కంపెనీ ముగించాలని ఉంటే ఆ సంఘటన జరిగాకగానీ, సాధారణ సమావేశంలో కంపెనీ పరిసమాప్తికి సాధారణ తీర్మానం చేస్తేగానీ కంపెనీ స్వచ్ఛందంగా పరిసమాప్తి చెందవచ్చు.
2. ఏదైనా కారణంతోగాని కంపెనీ స్వచ్ఛంద పరిసమాప్తికి ప్రత్యేక నిర్దిష్టమైన కారణాన్ని పేర్కొనక్కర్లేదు.

అట్లాంటి తీర్మానం చేసిన 14 రోజులలోపల అఫిషియల్ గెజిట్‌లోనూ కంపెనీ రిజిస్టర్డ్ ఆఫీసుగల జిల్లా స్థానిక పత్రికలోనూ ప్రకటించాలి. ఆవిధంగా చేయడంలో విఫలమైతే అందుకు బాధ్యులైన అధికార్లు రోజు ఒక్కింటికి రు. 50/- అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుంది.

తీర్మానం చేసిన రోజు నుంచి పరిసమాప్తి ప్రారంభమవుతుంది.

**స్వచ్ఛంద పరిసమాప్తి ఫలితాలు**

స్వచ్ఛంద పరిసమాప్తి వల్ల కింద పేర్కొన్న ఫలితాలు ఏర్పడతాయి.

1. పరిసమాప్తి వ్యవహారాలకు తోడ్పడటానికి తప్ప తన వ్యాపారాన్ని కొనసాగించడాన్ని కంపెనీ మానుకుంటుంది.
2. లిక్విడేటర్ మంజూరు లేనిదే వాటాల బదిలీ సక్రమం కాదు.
3. సభ్యుని హోదాలో ఏదైనా మార్పు చెల్లనిదవుతుంది.
4. కంపెనీ కార్పొరేట్ హోదా, అధికారాలు కొనసాగుతాయి.

**స్వచ్ఛంద పరిసమాప్తిలో రకాలు**

స్వచ్ఛంద పరిసమాప్తి రెండు రకాలు :

1. సభ్యుల స్వచ్ఛంద పరిసమాప్తి 2. ఋణదాతల స్వచ్ఛంద పరిసమాప్తి

సభ్యుల స్వచ్ఛంద పరిసమాప్తిలో ముఖ్యాంశం ఆర్థిక స్తోమత ప్రకటన పత్రాన్ని పూర్తి చేయడం. ఋణదాతల స్వచ్ఛంద పరిసమాప్తిలో పత్రాన్ని పూర్తి చేయనక్కరలేదు.

**సభ్యుల స్వచ్ఛంద పరిసమాప్తి**

సభ్యుల స్వచ్ఛంద పరిసమాప్తిలో అనుసరించాల్సిన పద్ధతిని కింద తెలియజేయడమైంది.

1. కంపెనీ ఆర్థిక స్తోమత ప్రకటన పత్రాన్ని పూర్తి చేసిన తర్వాత లిక్విడేటర్‌ను గాని, లిక్విడేటర్లను గాని కంపెనీ నియమించి, వారి పారితోషికాన్ని నిర్ణయిస్తుంది. వారి నియామకం జరగగానే కంపెనీ డైరెక్టర్ల, ఇతర అధికారుల అధికారాలు లిక్విడేటర్లకు సంక్రమిస్తాయి. ఎవరైనా లిక్విడేటర్ ఖాళీ వస్తే సాధారణ సమావేశంలో ఆ ఖాళీని పూర్తి చేయడం జరుగుతుంది. ఆ విషయాన్ని గురించి రిజిస్ట్రార్‌కు తెలియజేయాలి.
2. కంపెనీకి లిక్విడేటర్ వ్యవహారాల నివేదికను సమర్పించాలి.
3. కంపెనీ ప్రత్యేక తీర్మానాన్ని చేసినట్లయితే మరో కంపెనీకి వాటాలన్నింటిని బదిలీ చేసే అధికారాన్ని కంపెనీకి బదిలీ చేయడం జరుగుతుంది.

BRAOU

4. కంపెనీ పరిసమాప్తి, ఒక సంవత్సరానికిపైగా కొనసాగితే ప్రతి సంవత్సరం చివర సాధారణ సమావేశాన్ని ఏర్పాటు చేసి, పరిసమాప్తి ప్రగతిని సమీక్షించాలి.

5. కంపెనీ వ్యవహారాలనన్నింటిని ముగించిన తర్వాత, వ్యవహారాల్ని ఎట్లా పరిసమాప్తి చేసినదీ, నివేదిక వివరణ లిక్విడేటర్ ఇవ్వాల్సి ఉంటుంది. లిక్విడేటర్ తుది నివేదికను పరిశీలించడానికి తుది సమావేశాన్ని ఏర్పాటు చేయవలసి ఉంటుంది.

6. రిజిస్ట్రార్‌కు, అఫీషియల్ లిక్విడేటర్‌కు సమావేశం జరిగే వారం రోజుల లోపల ఖాతాల నివేదికను వివరణకు లిక్విడేటరు పంపించాలి. తగిన పద్దుల్ని రిజిస్టరులో నమోదు చేసుకుంటాడు.

7. ఖాతా పుస్తకాన్ని అందుకు సంబంధించిన కంపెనీ పత్రాల్ని పరిశీలించిన తరవాత అఫీషియల్ లిక్విడేటరు కోర్టుకు నివేదికను సమర్పిస్తాడు. ఆ నివేదికలో పరిసమాప్తి వ్యవహారాల్ని గురించి ప్రతికూలంగా రిమార్కులు లేకపోతే, కోర్టుకు నివేదికను సమర్పించిన తేదీ నుంచి కంపెనీ రద్దు అయినట్లు భావించడమవుతుంది. నివేదికలో ప్రతికూలమైన రిమార్కులు ఉంటే, కంపెనీ వ్యవహారాలను శోధించి, మళ్లీ నివేదికను సమర్పించవలసిందిగా అఫీషియల్ లిక్విడేటర్‌ని కోర్టు ఆదేశిస్తుంది. ఆ నివేదిక రాగానే కంపెనీని పరిసమాప్తి చేయవచ్చుననిగాని, ఇతరత్రా విధంగాగానీ కోర్టు ఉత్తర్వు జారీ చేయవచ్చు.

8. కంపెనీ వ్యవహారాలన్నీపూర్తిగా ముగిసాక, దానిని రద్దు చేసే ముందు, సాధారణ సమావేశంలో ఖాతా పుస్తకాల్ని, ఇతరత్రా పత్రాలను ఎట్లా వినియోగం చేయాలో చర్చించడమవుతుంది.

**ఋణదాతల స్వచ్ఛంద పరిసమాప్తి**

ఋణదాతల స్వచ్ఛంద పరిసమాప్తిలో అనుసరించే పద్ధతి కింది విధంగా ఉంటుంది.

1. స్వచ్ఛంద పరిసమాప్తికి ప్రత్యేక తీర్మానం చేయడానికి సభ్యుల సమావేశాన్ని ఏర్పాటు చేసిన రోజుగాని, ఆ మరునాడుగానీ ఋణదాతల సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. ఋణదాతల జాబితాతో పాటు ఋణదాతల ముందు కంపెనీ ఆర్థిక స్థితిని తెలియజేసే నివేదికను డైరెక్టర్లు ఉంచాలి.

2. ఋణదాతలు, సభ్యులు వారి వారి సమావేశాల్లో లిక్విడేటర్ని నియమించవచ్చు. ఋణదాతలు నియమించిన లిక్విడేటర్ని కోర్టు ఉత్తర్వుకు భిన్నంగా లేకపోతేనే గుర్తించడమవుతుంది.

3. నిర్బంధ పరిసమాప్తి విషయంలో అఫీషియల్ లిక్విడేటర్ సమర్పించే వ్యవహారాల నివేదిక లాంటిదే లిక్విడేటర్ వ్యవహారాల నివేదికను సమర్పించాలి.

4. అయిదుగురు సభ్యులకు మించకుండా తనిఖీ కమిటీని ఋణదాతలు నియమించవచ్చు. ఆ మీదట కంపెనీకి కూడా సాధారణ సమావేశంలో అయిదుగురికి మించకుండా తనిఖీ కమిటీని నియమించవచ్చు.

5. లిక్విడేటరు పారితోషికాన్ని ఈ కమిటీ నిర్ణయించవచ్చు.

6. కోర్టు మంజూరుతోనూ, తనిఖీ కమిటీ ఆమోదంతోనూ కంపెనీ మొత్తం ఆస్తులను మరో కంపెనీకి వాటాల ప్రతిఫలంగా బదిలీ చేయవచ్చు.

7. పరిసమాప్తి వ్యవహారాలు సంవత్సరానికి మించి కొనసాగితే, సభ్యులు, ఋణదాతలు వేర్వేరు సమావేశాలు జరుపుకోవాల్సి ఉంటుంది. అందులో లిక్విడేటర్ తీసుకొన్న చర్యలు, పరిసమాప్తి వ్యవహారాల ప్రగతి మొదలైన అంశాల్ని పరిశీలించడం జరుగుతుంది.

8. పరిసమాప్తి వ్యవహారాలు పూర్తికాగానే ఖాతాల తుది నివేదికను లిక్విడేటర్ సభ్యుల, ఋణదాతల సమావేశానికి సమర్పించాలి.

BRAOU

9. సమావేశం జరిగిన ఒక వారం రోజుల లోపల ఖాతాల నివేదిక నకలును సమావేశపు వివరణ పత్రాన్ని రిజిస్ట్రారుకు దాఖలు చేయాలి. ఖాతాల నివేదిక ప్రతిని ఒక అఫీషియల్ లిక్విడేటర్‌కు కూడా పంపించాలి. ఖాతాల నివేదికను, వివరణను రిజిస్ట్రార్ నమోదు చేసుకుంటాడు.

10. తనకు సమర్పించిన ఖాతా నివేదికను, ఇతరత్రా పత్రాలను అఫీషియల్ లిక్విడేటర్ నిశితంగా పరిశీలించి, తన వ్యాఖ్యానాలతో ఆ నివేదికను కోర్టుకు సమర్పిస్తాడు. ఆ నివేదికపై అఫీషియల్ లిక్విడేటర్ ప్రతికూలంగా రిమార్కులు ఏమీ వ్రాయకపోతే, కోర్టుకు నివేదిక సమర్పించిన నాటినుంచి కంపెనీ రద్దయినట్లు భావించడమవుతుంది. ప్రతికూలంగా రిమార్కులేమైనా ఉంటే కంపెనీ వ్యవహారాలపై అఫీషియల్ లిక్విడేటర్ శోధించి రెండో నివేదికను సమర్పించాలి. రెండో నివేదిక వచ్చాక సముచితమైన రీతిలో కోర్టు ఉత్తర్వును జారీ చేస్తుంది.

సభ్యుల స్వచ్ఛంద పరిసమాప్తికి రుణదాతల స్వచ్ఛంద పరిసమాప్తికి గల వ్యత్యాసాలు

1. ఆర్థికస్తోమత ప్రకటన సభ్యుల స్వచ్ఛంద పరిసమాప్తిలో తప్పకుండా ఉండాలి. రుణదాతల స్వచ్ఛంద పరిసమాప్తిలో అట్లాంటి ప్రకటన అక్కర్లేదు.

2. పరిసమాప్తి మొదలు పెట్టడానికి సాధారణ సమావేశంలో సాధారణ తీర్మానాన్ని చేయాలి. రుణదాతల పరిసమాప్తిలో మాత్రం పరిసమాప్తి వ్యవహారాల్ని ప్రారంభించడానికి ప్రత్యేక తీర్మానం కావాలి.

3. సభ్యుల పరిసమాప్తిలో సభ్యుల సమావేశం జరిగిన వెంటనే రుణదాతల సమావేశాన్ని ఏర్పాటు చేయనక్కర్లేదు. రుణదాతల పరిసమాప్తిలో మాత్రం అట్లాంటి సమావేశాన్ని ఏర్పాటు చేయాలి.

4. సభ్యుల పరిసమాప్తిలో లిక్విడేటర్ని సభ్యులు నియమించి, అతని పారితోషికాన్ని నిర్ణయిస్తారు. రుణదాతల పరిసమాప్తిలో రుణదాతలు, సభ్యులు వేర్వేరుగా లిక్విడేటర్లను నియమిస్తారు. రుణదాతల పరిసమాప్తిలో తనిఖీ కమిటీని ఏర్పాటు చేయకపోతే, లిక్విడేటర్ పారితోషికాన్ని రుణదాతలు నిర్ణయిస్తారు.

5. తనిఖీ కమిటీని ఏర్పాటు చేయడానికి చట్టబద్ధమైన అంశం ఏమీ సభ్యుల పరిసమాప్తిలో లేదు. అయితే అట్లాంటి అంశం రుణదాతల పరిసమాప్తిలో ఉంది.

### 26.2.3 కోర్టు పర్యవేక్షణలో కంపెనీ పరిసమాప్తి

స్వచ్ఛంద పరిసమాప్తికి కంపెనీ తీర్మానాన్ని చేసిన తర్వాత, ఆ స్వచ్ఛంద పరిసమాప్తి కోర్టు పర్యవేక్షణలో జరగాలని కోర్టు ఉత్తర్వును జారీ చేయవచ్చు. అట్లాంటి ఉత్తర్వు కోసం రుణదాతగానీ, కంట్రిబ్యూటరీ గానీ, లిక్విడేటర్‌గానీ కోర్టుకు దరఖాస్తు పెట్టుకోవచ్చు. పరిసమాప్తి వ్యవహారాలు-మోసాలు, దగాలు జరగవచ్చునను అనుమానం ఉన్నప్పుడు అట్లాంటి దరఖాస్తును పెట్టుకోవడం జరుగుతుంది.

అట్లాంటి పరిస్థితుల్లో నిర్బంధ పరిసమాప్తిలో కోర్టుకు గల అధికారాలు అప్పుడు కూడా ఉంటాయి. కోర్టు అదనపు లిక్విడేటర్ని నియమించవచ్చు. పాత లిక్విడేటర్ని తొలగించి అతని స్థానంలో కొత్త లిక్విడేటర్ని నియమించవచ్చు. కోర్టు ఏవైనా ఆంక్షలు విధిస్తే తప్ప లిక్విడేటరుకు అంతకుముందు ఉండే అధికారాలే ఉంటాయి.

### కోర్టు పర్యవేక్షణ వల్ల లాభాలు

1. కోర్టు ఉత్తర్వు భిన్నంగా లేకపోతే కంపెనీ ఆస్తుల అమ్మకాలను, వాటాల బదిలీలు, జప్తులు మొదలైన వాటిని పరిసమాప్తి వ్యవహారాలు ప్రారంభమయ్యాక అరికట్టవచ్చు.

2. ముందు ఉత్తర్వుల వరకూ పరిసమాప్తి వ్యవహారాలను కోర్టు నిలిపివేయవచ్చు.

4. అదనపు లిక్విడేటర్ని నియమించవచ్చు.

4. కోర్టు మంజూరు ఉంటేనే తప్ప ఖర్చులుగానీ పారితోషికాన్ని గానీ చెల్లించడం జరగదని కోర్టు ఉత్తర్వులో ఉంటుంది.



BRAOU

## 26.2 పరిసమాప్తి పద్ధతులు

### అవగాహన ప్రశ్నలు – 1

1. పరిసమాప్తి అంటే ఏమిటి ?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

2. కోర్టు ద్వారా పరిసమాప్తి ఎప్పుడు జరుగుతుంది ?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

3. కంపెనీ పరిసమాప్తి కోసం ఎవరెవరు పిటిషన్ పెట్టుకోవచ్చు ?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

4. ఏ పరిస్థితిలో స్వచ్ఛంద పరిసమాప్తి జరుగుతుంది ?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## 26.3 అఫీషియల్ లిక్విడేటర్ అధికారాలు – విధులు

కోర్టు మంజూరుతో కింద పేర్కొన్న అధికారాల్ని అఫీషియల్ లిక్విడేటర్ వినియోగించవచ్చు.

1. కంపెనీ పేరు మీద, కంపెనీ తరపున సివిల్, క్రిమినల్ దావా చర్యల్ని తీసుకోవచ్చు. వాద ప్రతివాదనలు చేయవచ్చు.
2. కంపెనీ ఆస్తుల్ని పబ్లిక్ ఆక్షన్ ద్వారాగాని ప్రయివేట్ కాంట్రాక్టు ద్వారాగాని అమ్మవచ్చు, బదిలీ చేయవచ్చు.



BRAOU

3. కంపెనీ పరిసమాప్తికి లాభం చేకూర్చే విధంగా కంపెనీ వ్యాపారాన్ని కొనసాగించడం.

4. కంపెనీ సెక్యూరిటీలపై సొమ్మును సేకరించడం.

5. కంపెనీ వ్యవహారాల్ని సమాప్తి చేయడానికి ఆస్తుల్ని పంపిణీ చేయడానికి అవసరమైన చర్యల్ని తీసుకోవడం.

6. తన విధుల నిర్వహణలో సహాయపడేందుకు కోర్టుకు వెళ్లేందుకు అడ్వకేటును లేదా అటార్నీని నియమించడానికి.

కోర్టు అనుమతి లేనిదే కింది అధికారాలను అఫీషియల్ లిక్విడేటర్ వినియోగించవచ్చు.

1. కంపెనీ తరపున పత్రాలు, దస్తావేజుల్ని వ్రాయడానికి, సీల్ వేయడానికి.

2. ఎవరైనా కంట్రిబ్యూటర్ దివాలా తీసినపుడు అతని ఆస్తి నుంచి రావలసిన మొత్తాన్ని స్వీకరించడానికి.

3. కంపెనీ తరపున వ్యాపార సరళిలో బిల్లుల్నిగానీ, హుండీలకు గానూ వ్రాయడానికి స్వీకృతి తెలియజరచడానికి ఎండార్స్ చేయడానికి.

4. చనిపోయిన కంట్రిబ్యూటరీకి తన సొంత పేరు మీద అడ్మినిస్ట్రేషన్ లేఖల్ని తీసుకోడానికి.

5. తాను చేయలేని వ్యాపారాన్ని చేయడానికి, తన తరపున ఏజెంట్‌ను నియమించడానికి.

6. రిజిస్ట్రార్ ఫైలులోంచి కంపెనీ రికార్డులను, వివరణ పత్రాలను ఫీజు లేకుండా తనిఖీ చేయడానికి.

లిక్విడేటర్‌కు మరికొన్ని అధికారాల్ని వినియోగించడానికి అధికారం ఇవ్వడమైంది. కోర్టువారి మంజూరుతో కోర్టు పర్యవేక్షణకు లోబడి పరిసమాప్తి జరిగినపుడుగానీ, ప్రత్యేక తీర్మానం ప్రకారం పరిసమాప్తి జరిగినపుడు గానీ కింది అధికారాల్ని కూడా చెలాయించవచ్చు.

1. ఏ తరగతికి చెందిన రుణదాతలకైనా పూర్తిగా చెల్లించడం.

2. రుణదాతలతో ఏదైనా రాజీ ఏర్పాటు చేసుకోవడానికి.

3. కంపెనీకి కంట్రిబ్యూటరీకి మధ్యనగల పిలుపు, పిలుపు సొమ్ము రుణ బాధ్యత, అప్పు, ఇతరత్రా క్లెయిమ్‌లకు సంబంధించి రాజీ చేసుకోవడం.

## అఫీషియల్ లిక్విడేటర్ విధులు

తన విధుల నిర్వహణలో లిక్విడేటర్ ఎంతో మెలకువగా ఉండాలి. ముఖ్యమైన విధుల్ని కింద పేర్కొనడమైంది.

1. కంపెనీ అన్ని ఆస్తుల్ని, క్లెయిమ్‌లను స్వాధీనంలోకి తీసుకోవడం.

2. కంపెనీ వ్యవహారాల్ని గురించి కోర్టుకు నివేదిక సమర్పించడం.

3. పరిస్థితుల ప్రకారం అవసరమైతే మరో నివేదికను కోర్టుకు సమర్పించడం.

4. తాను కోర్టుకు నివేదిక సమర్పించిన సందర్భంగా కంపెనీ అధికారుల తనిఖీలో పాల్గొనడం.

5. నిర్దేశించిన విధంగా పుస్తకాలను, రికార్డులను ఉంచడం.

6. కోర్టు అనుమతితో రుణదాతలనుగానీ కంట్రిబ్యూటరీని గాని పుస్తకాలని తనిఖీ చేయడానికి వీలు కల్పించడం.

7. నిర్ణీత రూపంలో కనీసం సంవత్సరానికి రెండుసార్లు వసూళ్లు చెల్లింపుల ఖాతాని కోర్టుకు సమర్పించడం.

8. తనిఖీ కమిటీని ఏర్పాటు చేయడానికి రుణదాతల కంట్రిబ్యూటరీల సమావేశాన్ని ఏర్పాటు చేయడం

9. ఆస్తుల్ని వసూలు చేసి రుణదాతలకు, కంట్రిబ్యూటరీలకు వారివారి హక్కుల ప్రకారం చెల్లింపు చేయడం.

10. ప్రకటించిన తర్వాత ఆరు నెలల్లో చెల్లించకుండా ఉన్న డివిడెండ్లను చెల్లించడం, వాపసు చెయ్యాల్సిన ఆస్తుల్ని కంట్రిబ్యూటరీలకు వాపసు చేయడం.

11. తీర్మానం ద్వారాగానీ 1/10 వంతు విలువగల రుణదాతలు, కంట్రిబ్యూటరీలు అడిగినప్పుడుగానీ రుణదాతల కంట్రిబ్యూటరీల సమావేశాన్ని ఏర్పాటు చేయడం.

12. కంపెనీ ఆస్తుల్ని నిర్వహించడంలో, పంపకాలు రుణదాతలు, కంట్రిబ్యూటరీలు లేదా తనిఖీ కమిటీ వారు ఇచ్చే ఆదేశాలను మన్నించడం.

13. తనిఖీ కమిటీవారి తనిఖీ కోసం ఖాతాలను సమర్పించడం.

14. తాము చేసిన రహస్య లాభాన్ని లెక్కచెప్పడం.

15. కంపెనీ ఆస్తుల్ని అమ్మడంలో కోర్టు ఆదేశాల్ని మన్నించడం.

16. కోర్టుకు నియతకాలిక నివేదికల్ని సమర్పించడం.

17. చట్టంలోని అంశాలను పూర్తి చేయడం.

18. కోర్టు చేసిన రద్దు తీర్మానాన్ని రిజిస్ట్రారుకు పంపించడం.

19. ఖాతాలను ఆడిట్ చేసినప్పుడు, సంగ్రహంగా అచ్చువేసినప్పుడు, దాని ప్రతిని ప్రతి రుణదాతకూ, కంట్రిబ్యూటరీకి పంపించే ఏర్పాటు చేయించడానికి.

## 26.4 సారాంశం

కంపెనీ అనేది చట్టం వల్ల సృష్టి అయినటువంటిది. దాని ముగింపు కూడ చట్టపరమైన పద్ధతి ద్వారానే జరుగుతుంది. చట్టపరంగా కంపెనీ వ్యవహారాలను ముగించడాన్నే కంపెనీ పరిసమాప్తి అంటారు. కంపెనీ మూసివేతలో వివిధ పద్ధతులున్నాయి. కంపెనీ పరిసమాప్తి దివాలా తీసిన కంపెనీలకే కాకుండా కొన్ని సమయాలలో మంచిగా సాగుతున్న కంపెనీలను కూడా వర్తిస్తుంది.

కంపెనీ పరిసమాప్తి పద్ధతులు.

1. నిర్బంధ లేదా కోర్టు ద్వారా పరిసమాప్తి : ఈ కింది పరిస్థితిలో నిర్బంధపు పరిసమాప్తి కోసం దరఖాస్తు కోర్టుకు సమర్పించడం జరుగుతుంది.

ఎ. ఒకవేళ కంపెనీ ప్రత్యేక తీర్మానం ద్వారా నిర్ణయిస్తే

బి. శాసనాత్మక సమావేశాన్ని ఏర్పాటు చేయడంలో ఏదైనా జాప్యం జరిగితే.

సి. ఒకవేళ కంపెనీ వ్యాపారాన్ని సంవత్సరంలోగా ప్రారంభించకపోతే.

డి. ఒకవేళ కంపెనీలోని కనీసం సభ్యుల సంఖ్య పబ్లిక్ కంపెనీ అయితే 7 కంటే, ప్రయివేటు కంపెనీ అయితే 2 కంటే తక్కువైనప్పుడు.

ఇ. ఒకవేళ కంపెనీ అప్పులను తీర్చలేకపోతే.

ఎఫ్. కంపెనీని మూసివేయడం న్యాయమూ, ధర్మబద్ధమూ అని కోర్టు భావిస్తే.

BRAOU

ఈ క్రింది వ్యక్తులెవరైనా సరే కంపెనీ పరిసమాప్తి కోసం దరఖాస్తు పెట్టుకోవచ్చును.

1. కంపెనీ తనకు తానే
2. రుణదాతలు
3 కాంట్రిబ్యూటరీలు
4. పై వారిలో ఒక్కరుకాని, అందరు కలిసి కాని
5. కంపెనీల రిజిస్ట్రారు కాని
6. కేంద్ర ప్రభుత్వం నుండి అధికారం పొందిన ఏ వ్యక్తి అయినా సరే.

2. స్వచ్ఛంద పరిసమాప్తి : ఈ కింది పరిస్థితిలో స్వచ్ఛంద పరిసమాప్తి జరుగుతుంది.
   1. ఏదైనా నిర్ణీత కాలం ఉంటే అది ముగిసిన తరువాత
   2. కంపెనీ ప్రత్యేక తీర్మానం ద్వారా పరిసమాప్తి చేయదలిస్తే, అది ఈ కింది విధంగా జరగవచ్చు.
      ఎ. కంపెనీలోని సభ్యులు స్వచ్ఛంద పరిసమాప్తి
      బి. రుణదాతల స్వచ్ఛంద పరిసమాప్తి

3. కోర్టు పర్యవేక్షణలో పరిసమాప్తి : కంపెనీ స్వచ్ఛందంగా పరిసమాప్తి చెందే పరిస్థితిలో, స్వచ్ఛంద పరిసమాప్తిని కోర్టు పర్యవేక్షణలో కొనసాగించవలసిందిగా కోర్టు ఉత్తర్వులను జారీ చేయవచ్చు.

కోర్టు ద్వారా పరిసమాప్తి చేసినప్పుడు వ్యవహారాల్ని చూడటానికి ప్రతి హైకోర్టు కింద అఫీషియల్ లిక్విడేటర్ ఉంటాడు.

ఏదైనా కంపెనీకి పరిసమాప్తి ఉత్తర్వు జారీ చేయగానే ఇతడు ఆ కంపెనీకి లిక్విడేటర్ అవుతాడు.

## 26.5 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. కంపెనీ చట్టం వల్ల కల్పించబడిన కృత్రిమమైన వ్యక్తి. అలాగే కంపెనీని మూసివేయటానికి ఒక ప్రత్యేకమైన చట్టపరమైన పద్ధతి ఉంది. కంపెనీ కార్యకలాపాలను ముగించడాన్నే కంపెనీ పరిసమాప్తి అంటారు.

2. ఎ. కంపెనీ ఒక ప్రత్యేక తీర్మానం ద్వారా పరిసమాప్తి చేయవచ్చు.
   బి. శాసనాత్మక సమావేశాన్ని ఏర్పాటు చేయడంలో ఏదైన జాప్యం జరిగినట్లయితే
   సి. కంపెనీ నమోదు తర్వాత సంవత్సరంలోగా వ్యాపారాన్ని ప్రారంభించకపోతే.
   డి. కంపెనీలోని కనీస సభ్యుల సంఖ్య చట్టం వల్ల నిర్ణీతమైన దాని కంటే తగ్గినప్పుడు.
   ఇ. ఒకవేళ కంపెనీ అప్పులను తీర్చలేకపోతే.
   ఎఫ్. కంపెనీని మూసివేయడం న్యాయమూ ధర్మబద్ధమూ అని కోర్టు భావిస్తే.

3. ఎ. కంపెనీ తనకు తానే
   బి. రుణదాతలు
   సి. కాంట్రిబ్యూటరీలు
   డి. పై వారు ఎవరైనా సరే లేదా అందరు కలిసి
   ఇ. కంపెనీల రిజిస్ట్రార్
   ఎఫ్. కేంద్రప్రభుత్వం నుంచి అధికారం పొందిన ఏ వ్యక్తి అయినాసరే.

BRAOU

4. ఎ. నిర్ణయించిన కాలం ముగిసిపోతే లేదా అనుకున్న లక్ష్యాలను సాధిస్తే ఒక ప్రత్యేక తీర్మానం ద్వారా కంపెనీని పరిసమాప్తి చేయవచ్చు.

బి. ఎప్పుడైనా ఏ కారణం లేకుండా ఒక ప్రత్యేక తీర్మానం ద్వారా పరిసమాప్తి చేయవచ్చు.

## 26.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**A. కిందివాటికి 30 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.**

1 కంపెనీ పరిసమాప్తి అంటే ఏమిటి ? ఏ పరిస్థితిలో కోర్టు ద్వారా పరిసమాప్తి చేయడం జరుగుతుంది ?

2. సభ్యుల స్వచ్ఛంద పరిసమాప్తికి, రుణదాతల స్వచ్ఛంద పరిసమాప్తికి గల వ్యత్యాసమేమిటి ? రెండింటికి అనుసరించే పద్ధతులేమిటి ?

3. ఒక కంపెనీ పరిసమాప్తి కోసం ఎవరెవరు దరఖాస్తును పెట్టుకోవచ్చు ?

4. అఫీషియల్ లిక్విడేటర్ అధికారాలు, విధులేవి ?

**B. ఈ కింది వాటికి 15 పంక్తులలో సమాధానాలు రాయండి**

5. ఏ పరిస్థితిలో కంపెనీ అప్పులను తీర్చలేక పోయిందని భావించడమవుతుంది ?

6. కోర్టు పర్యవేక్షణ ద్వారా కంపెనీ పరిసమాప్తి వల్ల ప్రయోజనాలేమిటి ?

7. ఎప్పుడు కంపెనీ స్వచ్ఛందంగా పరిసమాప్తి చెందుతుంది ?

## 26.7 సిఫారసు చేసిన పుస్తకాలు

| | | |
|---|---|---|
| 1. కంపెనీ న్యాయ శాస్త్రం | : | శ్రీ తాళ్ళూరు నాగేశ్వరరావు అండ్ శ్రీమాదల కృష్ణారావు, తెలుగు అకాడమి, హైదరాబాద్. |
| 2. Principles of Company Law | : | M.C. Shukla & S.S. Gulshan, S.Ch and & Co. New Delhi, Chapters XXVI & XXVII |
| 3. Lectures on Company Law | : | S.M. Shaw, N.M. Tripathi, (Pvt. Ltd., Chapter XVII |

BRAOU

## 26.8 పదకోశం

| | | |
|---|---|---|
| పరిసమాప్తి | : | కంపెనీ కార్యకాలాపాలను చట్టబద్ధంగా మూసివేయడాన్ని పరిసమాప్తి అంటారు. |
| స్వచ్ఛంద పరిసమాప్తి | : | ఏదైనా కంపెనీకి వరుసగా నష్టాలు వస్తున్నట్లయితే, సభ్యులు కాని, రుణదాతలు కాని, స్వచ్ఛందంగా మూసివేయడానికి ఒక ప్రత్యేక తీర్మానం ద్వారా నిర్ణయించవచ్చు. |
| నిర్బంధపు పరిసమాప్తి | : | కంపెనీ ఎప్పుడైనా చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘించి నప్పుడు పరిసమాప్తి చేయమని కోర్టు ఉత్తర్వులను జారీ చేయవచ్చు. |

BRAOU

# FACULTY OF COMMERCE
# B.COM. II YEAR (3 YDC) EXAMINATION
# MODEL QUESTION PAPER
# GROUP - B : COURSE II : BUSINESS LAW

MAX. MARKS : 100
TIME : 3 hours.

## SECTION - A

ఈ కింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబు రాయుడు.

Answer any Four Questions.
ఏవైన 4 ప్రశ్నలకు జవాబు రాయుడు.

1. అన్ని కాంట్రాక్టులు అగ్రిమెంట్లే అయితే అన్ని అగ్రిమెంట్లు మాత్రం కాంట్రాక్టులు కావు చర్చించండి.
2. షరతులకు పూచీలకు గల తేడాలను వివరిస్తూ, సరకుల అమ్మకానికి కాంట్రాక్టు ప్రకారం ప్రచ్ఛన్నమైన షరతులను రాయండి .
3. ఫ్యాక్టరీల చట్టం 1948 ప్రకారం వేతనాలతో వార్షిక సెలవులకు సంబంధించిన నిబంధనలను గురించి చర్చించుము.
4. రాజీ అధికారులు ఏలా నియమించబడతారు ? వారి అధికారాలు, విధులేవి ?
5. కంపెనీని నిర్వచించి, కంపెనీ లక్షణాలను గురించి రాయండి.
6. కంపెనీల వాటా మూలధనం వర్గీకరణను గురించి క్లుప్తంగా వ్రాయండి.
7. కంపెనీ డైరెక్టర్ల న్యాయాత్మక స్థితిని గురించి క్లుప్తంగా వివరింపుము.
8. కంపెనీ పరిసమాప్తి అనగా నేమి ? వివిధ పరిసమాప్తి పరిస్థితులను వివరింపుము.

B R A O U

## SECTION - B

ఈ కింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి

ఏవైన 5 ప్రశ్నలకు సమాధానం రాయండి.

1. క్రమబద్ధమైన ప్రతిఫలానికి సంబంధించిన ముఖ్యాంశాలేవి ?
2. ఒక అగ్రిమెంటు ఎపుడు చెల్లనిదవుతుంది. నాలుగు చెల్లని అగ్రిమెంట్లను ఉదహరించండి.
3. ఇండెమ్నిటీ కాంట్రాక్టు , గ్యారంటీ కాంట్రాక్టుల మధ్య గల భేదమేమిటి ?
4. ఒక స్త్రీ కొన్ని నగల్ని ఒక స్వర్ణకారునికి ఇచ్చి వాటిని కరగించి క్రొత్త నగలు చేయమంది. ప్రతి సాయంకాలం, ఆరుకు స్వర్ణకారుని పని అయిపోగానే అంతవరకు తయారైన నగల్ని ఆ స్త్రీ స్వీకరించి ఒక పెట్టెలో పెట్టి, ఆ పెట్టెను ఆ స్వర్ణకారుని గదిలో వుంచి, పెట్టెకు తాళం వేసి చెవిని మాత్రమే తాను తీసుకెళుతూ వుండేది. ఒక రోజు రాత్రి ఆ బంగారు నగలు ఎవరో దొంగలు తీసుకెళ్లారు.

ఇది ఏరకమైన కాంట్రాక్టు ? పోయిన నగలకువెవరు బాధ్యులు ? సరియైన కారణాలతో వివరింపుము.

5. స్త్రీల నియామకానికి సంబంధించిన నిబంధనలను విశదీకరించండి.

6. ఈ పదాలను వివరింపుడు

   ఎ. పాక్షిక అంగవైకల్యము

   బి. పూర్తి అంగవైకల్యము

7. కంపెనీ సమోదుకై రిజిస్ట్రార్ వద్ద దాఖలు చేయవలసిన పత్రాలేవి ?

8. నియమావళి, సంస్థాపనా పత్రంనకు మధ్య కల వ్యత్యాసము లేవి ?

9. ఎ. A అనే వ్యక్తి ఆంధ్రప్రదేశ్‌లోని 20 కంపెనీలకు డైరెక్టరు. అతను 21వ డైరెక్టరుగా బొంబాయిలోని ఒక కంపెనీకి ఎన్నిక కావాలనుకొంటున్నాడు. అతను అలా చేయవచ్చా ? కారణాలతో వివరింపుము.

   బి. అసాధారణ సమావేశం అనగా నేమి ?

   సి. రాజీ, ఏర్పాటు పథకం మంజూరు కోసం కోర్టుకు ఎవరు దరఖాస్తు చేయవచ్చు.

BRAOU

# Dr. B.R.Ambedkar Open University

## UNDER GRADUATE COURSE - II YEAR

## SUBJECT : COMMERCE

## COURSE : BUSINESS LAW

## ASSIGNMENT – I

N.B.

1. Do not copy the answer directly from any of the books
2. As far as possible try to answer the questions independently in your own words.
3. If it is necessary to quote from any source, give the correct reference
4. Use your own foolscap pages for writing the assignment
5. Leave sufficient margin for the comments of the evaluater
6. Completion of this assignment normally should not take more than two hour's time.

## PART – A

ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.

1. "న్యాయరీత్యా అమలుపరచదగిన అగ్రిమెంటు కాంట్రాక్టు అవుతుంది" చర్చించండి.
2. బెయిల్‌మెంటు అనగానేమి ? బెయిలర్, బెయిలీ హక్కులేవి ?
3. వస్తువుల అమ్మకం చట్ట ప్రకారం ఇమిడి ఉన్న ప్రచ్ఛన్నమైన షరతులు, పూచీలు ఏవి ?

## PART – B

ఈ కింది ప్రశ్నలకు 16 పంక్తులలో సమాధానాలు రాయండి.

1. హామీదారు యొక్క బాధ్యత అనుషంగికమైనది చర్చించండి.
2. ఏజెంటు యొక్క విధులను వివరింపుము ?
3. కొనుగోలుదారుని హక్కులేవి ?

BRAOU

BRAOU

# Dr. B.R.Ambedkar Open University

## UNDER GRADUATE COURSE - II YEAR
## SUBJECT : COMMERCE
## COURSE : BUSINESS LAW

## ASSIGNMENT – II

N.B.

1. Do not copy the answer directly from any of the books
2. As far as possible try to answer the questions independently in your own words.
3. If it is necessary to quote from any source, give the correct reference
4. Use your own foolscap pages for writing the assignment
5. Leave sufficient margin for the comments of the evaluater
6. Completion of this assignment normally should not take more than two hour's time.

## PART – A

ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.

1. ఫ్యాక్టరీల చట్టం 1948 ప్రకారం కార్మికుల ఆరోగ్య సంబంధమైన అంశాలను వివరింపుము.
2. కార్మికుని వ్యక్తిగత గాయానికి నష్టపరిహారాన్ని చెల్లించడానికి యజమాని ఎపుడు బాధ్యుడు ? ఎపుడు బాధ్యులు కాదు ?
3. సంస్థాపనా పత్రం యొక్క నమూనా మరియు అది కలిగి వుండే ముఖ్యాంశాలు ఏవి ?

## PART – B

ఈ కింది ప్రశ్నలకు 15 పంక్తులలో సమాధానాలు రాయండి.

1. పని నిలిపివేత, లాకౌట్ అనే పదాలను నిర్వచించండి ?
2. కంపెనీ యొక్క లక్షణాలను తెలపండి ?
3. పబ్లిక్ కంపెనీకి, ప్రయివేటు కంపెనీకి మధ్యగల వ్యత్యాసాలు ఏమి ?

B R A O U

BRAOU

# Dr. B. R. AMBEDKAR OPEN UNIVERSITY

## UNDER GRADUATE COURSE - II YEAR

## SUBJECT : COMMERCE

## COURSE : BUSINESS LAW

## ASSIGNMENT – III

N.B.

1. Do not copy the answer directly from any of the books
2. As far as possible try to answer the questions independently in your own words.
3. If it is necessary to quote from any source, give the correct reference
4. Use your own foolscap pages for writing the assignment
5. Leave sufficient margin for the comments of the evaluater
6. Completion of this assignment normally should not take more than two hour's time.

## PART – A

ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.

1. పరిచయ పత్రం అనగానేమి ? అందులో పొందుపరచే అంశాలేవి ?
2. వాటాలను స్టాకుగా ఎలా మార్చగలవు ? వాటాలకు స్టాక్‌కుగల తేడాలేవి ?
3. అఫీషియల్ లిక్విడేటర్ ఎపుడు నియమించబడుతారు ? అతని విధులేవి ?

## PART – B

ఈ కింది ప్రశ్నలకు 15 పంక్తులలో సమాధానాలు రాయండి.

1. ఆధిక్యపు వాటాలకు ఈక్విటీ వాటాలకు గల తేడాలను వివరింపుము ?
2. ఖాళీ బదిలీ అనగానేమి ? దాని దుర్గుణాలేవి ?
3. శాసనాత్మక నివేదికలో పొందు పర్చవలసిన అంశాలేవి ?

BRAOU

BRAOU